శ్రీ ర స్తు.

రా వ ణ ద మ్మీ య ము

అను నామాంతరముగల

లంకావిజయము.

శ్రీ పిండిప్రోలు. లక్ష్మణకవి ప్రణీతము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేం

ప్రకటితము.

1927.

All Rights Reserved.

Printed at
the "VAVILLA" PRESS,
Madras.—1927.

పీఠిక.

ఈ లంకావిజయ మనెడి ద్వ్యర్థి కావ్యమును, పిండిప్రోలు లక్ష్మణకవి రచియించెను. గోదావరీమండలములోని సప్తగోదావరక్షేత్ర మగు ద్రాక్షారామపురమునకు సమీపమం దున్న కుయ్యేరు ఈతని నివాసగ్రామము. ఇతఁ డార్వేల నియోగిబ్రాహ్మణుఁడు, ఆపస్తంబసూత్రుఁడు, భారద్వాజగోత్రుఁడు, రామాంబాగోపాలార్యులకుఁ బుత్రుఁడు, శంకరాంబారామకృష్ణులకుఁ బౌత్రుఁడు. ఇతఁడు గ్రంథావతారికయందు—"అని యిష్టదేవతావందనంబును కుయ్యేరుపురవర్ణనంబును...గావించి యే నొక్క ప్రబంధంబు నవరసభావార్థలక్షణానుబంధంబుగా నూహించి కల్యబ్దములు 4898.....ఇంగ్లీషు సంవత్సరములు 1797..నగు పింగళసంవత్సర శ్రావణమాసములో రచియింప నుద్యోగించి యున్నసమయంబున" అని వ్రాసికొనినదానిం బట్టి యీకావ్యము క్రీ. శ. 1797 లో నారంభింపఁబడినట్లు తెలియుచున్నది. కాని యితఁ డిది యౌవనముననే రచియించి నట్లును చిరకాలము జీవించినట్లును నితని దౌహిత్రసంతతివా రిప్పటికిని జెప్పుచుండుటచే నిక్కడి 1840 ప్రాంతమునవఱకును జీవించి యున్నమాట సత్యము.

కావున నీ ప్రాచీనకవుల తిట్టుకవిత్వము చాటుధారగానే నిలిచి పోయినదిగాని గ్రంథరూపమును దాల్ప లేదు. తరువాతివారిలో నెవరయి నిట్టి కవిత్వమున గ్రంథములు రచియించినవా రితఁ డొకఁడును కూచిమంచి జగ్గకవి యొకఁడును గాన వచ్చుచుండిరి. జగ్గకవి చంద్రరేఖావిలాపమువలె నీలంకావిజయము ప్రత్యక్షదూషణపరము గాక రాఘవార్థమును మాటుపెట్టుకొని తిట్టినట్లు కనఁబడును. ఇందులకుఁ దనతండ్రి కలలోఁ గనఁబడి చెప్పినట్లుగాఁ గవి యవతారికలో వ్రాసికొనిన యీక్రిందిపద్యమే ప్రమాణము.

సీ. ఆరెవెట్టం బన్నయూర నుండెడురావు
బుచ్చయ్య నరసమాపుత్రకుండు
దమ్మనరా వన ధర్మరాయం డన
నిరుపేళ్ల లోడుత నెసఁగు వెలను
ఆరయ భద్రయ్య జగ్గయ్య తమ్మయ్య భా
వయ్య లన్నలుపుర కగ్రజుండు
పుత్రాదిసంపత్తిఁ బొసఁగునతఁడు మన
కుయ్యేరు ప్రీతితో గుత్తచేసి
గీ. నీదులంకమాన్యము బల్మికిఁ గాఁ హరించెఁ
గానఁ దత్ప్రతిష్ఠకై రామకథయును మన
కథయును జతగాఁగ నర్థంబు ఘటనపఱిచి
కృతి రచించి గోపాలున కిమ్ము తనయ.

ఇతఁడు రెండర్థములను జతపఱుచుటలో నతిక్లేశపడి సంస్కృతాంధ్ర భాషాసమ్మేళనంబునను సలక్షణపదప్రయోగంబునను సుభగార్థప్రకటనంబునను గొన్నిచోట్లఁ బొరపాటుపడి యీశ్లేషకావ్యము రచియించుటకుఁ గారణము కూచిమంచి జగ్గకవివలె నితఁడు ప్రతినాయకునెదుటఁ దిట్టఁదగిన దిట్టతనముగలవాఁడు కాక పోవుటయో లేక యాంగ్లేయప్రభుత్వము వచ్చిన యాకాలములో నట్టికృత్యము సాధ్యపడరామియో కావచ్చును.

ఈలంకావిజయము రాఘవపాండవీయాదులవలె నిర్దుష్టసుగమశ్లేషభాసురంబు గాక నిర్బంధశ్లేషబంధురమై కానవచ్చును. దీనికి రావణదమ్మీయమనునామాంతరము గలదు. పూర్వోదాహృతపద్యములోఁ జెప్పఁబడినట్లుగా ధర్మారాయని రావణునితోఁ బోల్చి లక్ష్మణకవి యీగ్రంథమును రచించి దీనికి రావణదమ్మీయ మనియే మొదటఁ బేరు పెట్టినట్లును పిదప నొకన్యాయశిష్టు కృష్ణమూర్తినామకవిద్వత్కవి "అల్పాచ్చులు గలపదము పూర్వముండవలసివచ్చుటచే దమ్మరావణీయ మని యుండవలయు" నని యాక్షేపింపఁగాఁ దరువాత లంకావిజయ మని పేరు పెట్టినట్లును వదంతి గలదు.

ఉత్తమవిద్వత్కవులకును బండితులకును విశేషరాజావలంబనము గలిగినయట్టికాలమందు విశేషించి విద్వజ్జనపరిశ్రమ మెఱింగిన రేచర్లగోత్రజనితులగు రావువంశప్రభువులతో వైరము దెచ్చికొన్నయీకవి యెంతటిలౌకికశిరోరత్నమో వేఱుగాఁ జెప్ప నక్కఱలేదు. ఈకవి చెప్పిన వింకనుగొన్నిచాటువులగుదూషణభూషణపద్యములు గలవుగాని కావ్యము మాత్ర మిది యొక్కటియే. ఇందు రెండే యాశ్వాసములు గలవు. ఇందు రామాయణకథను దన లంకగోపకనుగుణముగాఁ గవి సంగ్రహించుకొనెను. ఇందు రాఘవపరముగాను లక్ష్మణకవిపరముగాను వేఱువేఱర్థములను దెల్పుపద్యగద్యములు సుమారు రెండువంద లుండును.

ఇతనిది మఱియొకగ్రంథము లేకపోవుటచేతను, ఇది శ్లేషకావ్యమగుటచేతను నితనికవిత్వమును గూర్చి విశేషించి వ్రాయ వలనుపడకున్నది గాని దీనిం బట్టిచూడఁగా నితనికవిత్వ మంత ప్రౌఢమైనదియుఁ నిర్దుష్టమైనదియుఁ గాదని విమర్శకులకుఁ దోఁచక పోదు. అయినను గొన్నికొన్నిపద్యములశైలి ధారాళముగానే కనవచ్చును. సహృదయరంజకం బగుశైలిని నిర్దుష్టముగ ద్వ్యర్థికావ్యములు రచియించి వన్నెకెక్కిన రామరాజభూషణుఁడు పింగళి సూరన్న మొదలగువారి కవితాపద్ధతి యిందిసుమంతయుఁ గానరాకపోవుటకుఁ గారణ మిది లోకమున కుపకరింపవలె నన్నసదుద్దేశముతోఁ గాక కేవల మొక్కని నిందింపవలె నన్నతలంపుతో రచియింపఁబడుటయే కాక వేఱు గాదు. ప్రాచీనులకవితాధార యర్వాచీనులకృతులయందుఁ గానరాదనుట కూడ నొకకారణమే యని చెప్పవచ్చును గాని శ్లేషబద్ధము గాని కేవలపుఁ దిట్టుకవిత్వమైనను, లోకోపకారబుద్ధితో రచియింపఁబడినశ్లేషకవిత్వమైనను నింతకంటెఁ గొంత రమ్యముగా నుండునని యూహింపవచ్చును. కాని యితండు తిట్టుకవిత్వమున వాక్ఛుద్ధి గలవాఁ డని లోకప్రతీతియే కాక గ్రంథాంతమందలి పద్యములును దెల్పుచున్నవి గాని యదియెంతవఱకు సత్యమో తెలియరాదు. కాని యితండు తనలంకను మరలఁ గైకొనె ననుట మాత్రము సత్యమని తెలియుటం బట్టి యాప్రతీతి గూడ సత్యమనియే తోఁచుచు

న్నది. ఇతఁడే గ్రంథమధ్యమున నుభయార్థకముగాఁ దిట్టు కవిత్వమందలి తన సామర్థ్యము నిట్లు వర్ణించికొనెను.

క. తెలియ విను రామకవ్యా, దులు సూరకవిప్రముఖపృథుప్రతిభావం
  తులు భీమశ్రీనాథు, ల్వెలయఁగ నాకరణి దిట్ట లేరూఘమతిక్.

పింగళిసూరనార్యు ననుకరించి యితఁ డెట్లో యతిక్లేశపడి గ్రంథాంతమున నొకయుభయభాషా కందము † చేర్చినట్లు కనఁబడుచున్నది. గాని మొత్తముమీఁద నితనికి సంస్కృతసాహిత్య మంతగానున్నట్లు తెలియరాదు. ఆంధ్రభాషలో విశేషపరిచితిగలవాఁడని చెప్పవచ్చునుగాని యందందు నలాక్షణికములైన ప్రయోగములు మాత్రము గానవచ్చుచున్నవి. శ్లేషకవిత్వముగుటచే నంతగాఁ బరిగణింపఁ దగనికొన్నియపప్రయోగములమాట యటుంచి నను వ్యాకరణజ్ఞానముతక్కువ యనిపించెడు ప్రయోగములుగూడఁ గొన్ని యిందు లేక పోలేదు. ఇందుఁ గొన్నిపద్యములు కుంటుచు నడచుచున్నలోపమును వడిగాఁ బరువెత్తుచున్నకొన్నిపద్యములు తీర్చుచున్నవి. రాఘవకథయందుఁ గనఁబడుచున్న వెలితిని ప్రధానంబగు నిజకథాపోషణము మఱుఁగుపఱుచుచున్నది. విశేషించి కల్పనములు వర్ణనములు లేనిలోటును దిట్టుటయందలిగడుసుఁదనము పూరించుచున్నది. చదువరులు రెండర్థములను దెలిసికొనుటయందలి విసుగును జాలవఱకు నేకార్థబోధకములై యెడనెడ వచ్చుపద్యములు తొలఁగించుచున్నవి. శ్లేషసంబంధమునఁ గొన్నిచోట్లఁ గానవచ్చుశబ్దార్థవైరస్యమును మఱికొన్నిచోట్లఁ గానవచ్చు చక్కనిపదముల విఱుపునందలిసారస్యము క్రమ్ముచున్నది. ఎంతైననిట్టి కొన్నియోగులు కొన్నిబాగులునుండుట సహజమే కావున మొత్తముమీఁదఁ దిట్టుకవిత్వమునకు బెట్టినపేరైన యీగ్రంథము పాఠకులహృదయము నాకర్షించు ననుటకు సంశయములేదు. ఇట్టిగ్రంథ మొక్కచంద్రరేఖావిలాపముగాక మఱియొకటి యాంధ్రభాషలో లేదనియే

---

† ఉభయభాషాకందము.

రామము దేవరకావవ, యామాక్షే జేయనయమయామున్నల జే
శేమదినినారదే మయి, తే ముద్దామోదరయదితేలం జానిక్.

చెప్పవచ్చును. పరదూషణ మనెడిదోషమీరెంటియందు సమానమే యైనను శృంగారరసాభాసబోధకం బగుదానికంటెఁ బావనంబగు రామచరిత్రమునుగూడఁ దెల్పుచు, వీరరసము ముఖ్యముగాఁ గలిగినయిదియే కొంతమంచిదనుట నిక్కము. కావున నిది కోపావేశంబున వెడలినదైనను గావ్యత్వమునఁ దన కవకాశము గల్పించుకొను చున్నది. మఱియుఁ గోపావిష్టులగు నితరనాయకులమనోధర్మములను గవులమూలముగాఁ బరోక్షముగా నెఱుఁగుటకంటె మాత్సర్యగ్రస్తుఁడును గథానాయకుఁడును నగు కవియొక్క మానసధర్మములను ప్రత్యక్షముగాఁ దెలిసికొనుట యనెడివిశేష మిం దధికముగాఁ గన్పట్టును. ఇంకను స్వీయచరిత్ర మనుకారణమున లేనిపోని గొప్పలుచెప్పికొనుటయుఁ గార్యశూరత్వమును వెల్లడించుకొనుటకై యహంకారదోషంబున నసత్యములు వ్రాసికొనుటయు నిందుఁ గానవచ్చును. ఇఁక నీతనికావ్యరచనం గూర్చి యించుక విమర్శింపఁదగి యున్నది.

ఇతఁడు గ్రంథాదియందుఁ దన్నును దనసోదరులను దనభార్యలను రామభరతాదులతోను వారభార్యలగు సీతాదులతోను బోల్చి వర్ణించి కథ కొక యందము తెచ్చికొనెను.

రామపర మయినయర్థమున కనుగుణముగా శరదృతువర్ణనము గావించి యాసందర్భమునఁ జెప్పినపద్యములలోఁ గవి తనయర్థము నప్రకృతశ్లేషచే నతిక్లేశపడి పూరించి రాఘవార్థమును నిలుపఁ బెట్టెను. అందలిదొక్కపద్యము.

గీ. బహులవారివాహినులు నభ్రభావమునను
హత్తె నప్పతి సుక్కలికాంతిఁ జేర
హంససంతతి ఘనమార్గ మంత దెల్పె
నయగతుల్ చూపె వాన రాలి యటు పోవ.

రావణునితో ధర్మారాయనిఁ బోల్చుటయే యిందుఁ బ్రధానముగాఁ గనఁబడును గాని మిగిలినరామాయణపాత్రములకుఁ దుల్యము లయినపాత్రము లిందు సరిగాఁ గానరావు. అందలికథాక్రమమును బోలినకార్యక్రమము

నిందుఁ గానరాదు. ధర్మారాయఁడు రావణుఁ డయినపుడు తాను రాముఁడు గావలయును. లంక సీత గావలయును. ఆంజనేయాదిపాత్రములకుఁ దగిన పాత్రములు వేఱుగానుండవలయును. ఈపాత్రసామ్య మొక్కచోఁ, గనఁబడి వేఱొక్కచోఁ గానరామి కథౌచిత్యమునకు హానిని గల్గించు ననిన నబ్బుర మేమి? ఆంజనేయుఁడు లంకాపురము నేరి సీతను జూచి మాటలాడినట్లుగా ధర్మారాయనిఁ జూచి మాట లాడినదూతయుఁ లక్ష్మణకవియే. మారుతి రావణునకు బుద్ధిసెప్పినట్లుగా దమ్మన్నకు బుద్ధి సెప్పినవాఁడును గవియే. రాముఁడు లంక గెలిచినట్లుగా లంకను గెలిచినవాఁడును లక్ష్మణకవియే. “అలలంకాపతి కవిశిష్యులచేత నవ్వార్త యంతయున్ విని”ఇత్యాదులయందు లంకాపతియై రావణుఁ డైనవాఁడును లక్ష్మణకవియే. సీతాలంక లొకప్పుడు క్షేత్రశబ్దమున శ్లేషింపఁబడుచుండ మఱొక్కపుడు పురమాన్యములు లంకాపదమున శ్లేషింపఁబడును. ఇట్లె పాత్రములపోలిక యస్థిరమై యథేష్టముగా నున్నది గాని యుచితముగా లేదు. పైసందర్భమందలిది లోక మెఱిఁగిన దొక్కపద్యము.

క. లేదమ్మా కష్టము నీ, కేదమ్మా నేఁగి భీతి ఘృణ నీ వొందన్
రాదమ్మా యిఁక మిన్నక, పోదమ్మ మదుక్తి నిజము పొలుపు గదమ్మా.

విభీషణుఁ డైనభద్రయ్య యన్నకుహితము సెప్పుటయుఁ నతఁ డాగ్రహించుటయుఁ నిం దుచితముగా వర్ణింపఁబడినవి గాని యెంతశ్లేషసంబంధము గలిగినను, ఎంత యొరులమాటలు గా నున్నను దనవిషయమును దానే వర్ణించుకొను పైసందర్భమున “నతఁడు (లక్ష్మణకవి) కాళిదాసుఁడే. బాణభారవి సుబంధుభవభూత్యాదులకంటె విద్యయందు సూక్ష్మబుద్ధి గలవాఁడు” అని గొప్పచెప్పికొనుట మాత్ర ముచితము గాలేదు. ఇంకను బరిశీలించినచో

గీ. ఒనర మద్వాక్కులం దెలుంగునకు బద్ధుఁ
డగును వాగనుశాసనుఁ డైన నమ్మ
మలఘుమద్దివ్యగోచయంబులకు బద్ధుఁ
డగును శ్రీమనోవసుచోరుఁ డైన నిజము.

అనుపద్యమునందుఁ దనకు నన్నయచోరకవులు బద్ధు లగుదు రని చెప్పి కొన్నట్లున్నను వాగనుశాసన శ్రీమనోవసుచోరపదము లీకవులయందు రూఢ ములు గాక రెండర్థములకు సరిగా నన్వయించుటం జేసి యిది యాత్మస్తుతి గాదని చెప్పవచ్చును గాని,

ఉ. బాణుని భారవిన్ ఘనసుబంధుని నాభవభూతి సర్వగీ
ర్వాణపదంబులం గొనినవారిఁ దదన్యుల విందుమే కదా
క్షోణిని వారికన్న మతిసూత్త్రుఁ డవారణ విద్య నిన్ను ని
ష్ప్రాణునిఁ జేయు నాతఁ డరయన్ బురుషోత్తముఁ డేకతంబునన్.

అని యెంతశ్లేషవశంబుననైనను రామాయణార్థమున నతిక్లిష్టముగా నన్వయించు నట్లు సుప్రసిద్ధకవి రూఢపదంబులు గైకొని పైవిధముగా వర్ణించుకొనుట లేనిపోని గొప్పచెప్పికొనుట యని సహృదయుల కెట్లు తోఁచక పోవును ? మఱియుఁ బైపద్యమందలి "మతిసూత్త్రుఁడు" అనువిశేషణమే యట్లు వర్ణించి కొనుటలో మతిలేనివాఁ డని తెల్పుచుండ నిఁక దానిఁ జర్చింపనేల ? కాని కొన్నికొన్నిచోట్ల రెండర్థములు గూడ సుగమములై యొప్పును. ఇందులకు,

గీ. ఏడుపందు ముల్లోకంబు లెఱుఁగ లంక
నేలకొల్ల పరతేత్రాస్తి మేలు గాదు
నాదుపల్కు వే దమ్మని రూఢి నమ్ము
... ...

ఉ. గాసిగ నెల్లలోకములఁ గాఱియ పెట్టుట నీతిగాదు రా
కాసులబల్మి ధర్మహితకార్యము లొప్పఁగఁ జేసి నీవనం
తాసురకోటిఁ బ్రోచుచు నుదారమహావిభవం బెలర్ప నెం
తే సుఖలీల నుండుటయె నీతియుఁ ఖ్యాతియుఁ భూరిహేతువున్.

ఇతఁడు నన్నయభట్టారకునితోఁ దన్ను రెండుమూఁడుచోట్లఁ బోల్చి కొన్నందులకు నీక్రిందిపద్యములో "ఆతనితోఁ దఁబుట్టువం తమ్మిహికాంతుఁడు"

అన్నచోఁ బ్రాసమును సమర్థించుకొనుటకువలనుపడునేమో కాని ''ఆతపకతంబున'' అనుచో మువర్ణకలోప మెట్లుసమర్థించుకొనవచ్చును ? శ్లేషసంబంధమయిన లేని పైప్రయోగము చూడఁగా నితఁడు 'కతము' అనునది తత్సమమని భ్రాంతి పడినట్లు తోఁచక పోదు. పద్యము చూడుఁడు.

ఉ. అమ్మెయి నాతఁ డేగ నిట నప్పుడ యాతనితోడఁ బుట్టువం
తమ్మిహి కాంశుఁ డాతపకతంబున వాఁడినరీతి దోఁప వ
క్త్రమ్ము వికాసభావదశ నైకొనఁ జేరఁగ డాసి యూరుపుల్
గ్రమ్మఁగ లక్ష్మణాగ్రజుఁడు కాతరతన్ గడునిర్విచేష్టుఁడై.

మఱియు:—

1 నాకరణిదిట్ట లే రూఢమతిన్.
2 రూఢి దిట్టగా నన్వర్థము లే పఁగఁ బూనుట లేఁడు...
3 పట్టుగ నంగ దా నలకుమారకముఖ్యుల.

ఇత్యాదిస్థలములయందు నొకయర్థమున నరసున్నలు గావలసివచ్చును. ఒకయర్థమునఁ బోవలసి వచ్చును. ఇది శ్లేషధర్మమని కొందఱు తలంతురు గాని,

''ఆశబర్యాప్తమై యున్నయాశ్రమమును'' అన్నచో ఆశ+పర్యాప్తము, ఉన్నన్+ఆశ్రమము, అని లక్షణకవిపర మయినయర్థమునఁ ద్వైవిధ్యముగా సంధులకలయిక యెట్లుండఁదగునో యూహింపరాదు.

మఱియు ''క్రమసుస్థితి న వ్వానరసమాజమణి'' ఇత్యాదిస్థలములయం దొకయర్థమునఁ ద్వ్యర్థకేకారసంధి శ్లేషమూలమున వచ్చిన దనవచ్చునుగాని యాక్రిందివానిగతి యేమి ?

''మానక నాయుర్వరసంపదున్నతి''
''తప్పకం బనివడి నడిచారులు''

అను చోట్ల వ్యతిరేకక్త్వార్థకము ప్రత్యాంతము 'పత్రిక నంతరయంబునక్' అను చోట నొకయర్థమున కను+అంత, కనునంత, యని కాఁదగియుండఁగా నై విధముగాఁ బ్రయోగింపఁ బడినది.

"మునిజనంబు చేరువను సంచరించుచు
నుందువకుల దాఘువోన్నతముగ"

ఇందు రాఘవార్థమున 'దా' అనిగ్రామ్యపదము 'రమ్ము అను' నర్థమును దెలుపుచున్నది. ఇఁక లక్ష్మణార్థమున, హా+ఉన్నతము, అని పదవిభాగము చేయవలసియున్నది. ఈసంధి యెంతచిత్రముగా నున్నదో చూడుఁడు. సాంస్కృతికసంధి నొందినహాపదము వేఱుపడి యాశ్చర్యార్థమును దెల్పఁగలదు. వెనుకఁ జూపిన మతిసూక్ష్మపదమువలెనే యచ్చెరువు గలిగించువోన్నత పదమును వీనికిం దోడు "మ, జ్జనకుం డటు గాన నహఁడె దైవము మనకున్" ఇత్యాదులయందలి పరామంబులును బూర్వోదాహృత వివిధ ప్రయోగంబులును గలసి యుభయభాషలయం దీతనికిఁ గలసామర్థ్యమును దెల్పుచుండఁగా నితఁడు నడుమనడుమ "దూషణఖరముఖ్యులగు విరోధులం దనశాస్త్రబలసంపత్తిచేత జయించి, పాణిబహీంతం బగుచట్టిసుదర్శనంబుచేఁ బరుల జయించు ప్రౌఢ" అని శ్లేషవశంబున నైనను దా నెట్లు ప్రాసికొనెనో యని యెవ్వనికైనను సంశయము గలుగకపోదు.

పైవిధంబున నితనియుభయభాషా వైదుష్యము వెల్లడియగుచుండఁగా నాంధ్రకవిజీవితము నాంధ్రకవులచరిత్రయుఁ గూడ నితనిచరిత్రమును శిష్టు కృష్ణమూర్తిశాస్త్రి జీవితమును దెలుపుసందర్భమున నప్రస్తుతముగా వీరి నిరువురను బోల్చుచు నీతనిఁ బురస్కరించికొని యావిద్వత్కవిశేఖరు నగౌరవమును జూపుట యెంతవఱకుచితమో యందులకుఁ గారణమేమో లోకమె యెఱుఁగఁ గలదు. లోకమున కాప్రాంతలయందలి విశ్వాసమును దొలఁగించుటకై యిం దావిషయము నించుక చర్చించుట యప్రస్తుతము గాక యుపయోగకరమే యగునని తలంపనగును.

కాకర్లపూడి జగన్నాథరాజున కంకితముగా రచియించిన సర్వకామదా పరిణయమును శిష్టు కృష్ణమూర్తికవి యా రాజసభలోఁ జదువునపుడు మన లక్ష్మణకవి యనాహూతుఁ డయ్యు నాసభకు దయచేసి, యందలి,

చ. తరణికళాంకు లాభరణదంభమున న్వదనాత్మకైతవాం
కురుడసితోత్పలాగ్రమున ముద్దియకుంతలదేశ మాక్రమిం
చి రౌకఫలంబు గాన నగుఁజివ్వనుచుం బరరూపయుక్తి ని
బ్బరముగ నంతసాంతముగ బ్రహ్మ యొనర్చినసీమ పొల్పగున్.

అనుపద్యమున లేనిపోనికుశంకలుచేసె ననియు నందుచే జగన్నాథరాజాకృతి నంద నిష్టపడనందునఁ గృష్ణమూర్తికవి యవమానితుఁడై వెడలె ననియు వ్రాయుందు "నివి సరళములైన సదాక్షేపణములు గాకపోయినను" అని కూడ లక్ష్మణకవిచరిత్రమునఁ గవులచరిత్రము తెల్పుచున్నది. కాని యిదియే లక్ష్మణకవి కృష్ణమూర్తికవిని జయించుట యని చాలమంది యాశయము. మఱియు నీ కవులచరిత్రమే కృష్ణమూర్తిశాస్త్రిగారికిఁ గల సంస్కృతాంధ్రములయందలి యనర్గళపాండిత్యమును, ఉభయభాషలయందలి కవనసైపుణిని సంగీతమందలి నిరుపమానసామర్థ్యమును వక్కాణించుచు నితనిచరిత్రమున లక్ష్మణకవిని మరల నెక్కించి "(లక్ష్మణకవి) అతఁ డాంధ్రకవిత్వమునం దాఱితేఱిన ప్రౌఢుఁడు. తనకున్న సంస్కృతపాండిత్యము లే దనియాతని నధిక్షేపించి కృష్ణమూర్తికవి విఱ్ఱవీఁగుచుండెను; తనవలె నాంధ్రకవిత్వము చెప్ప నేరఁడని యాతని నధిక్షేపించి లక్ష్మణకవి తృణీకరించుచుండెను. కృష్ణమూర్తికవి పాండిత్యమెంత యెక్కువ గలవాఁ డయినను లౌకికజ్ఞాన మధికముగా లేని శుద్ధశ్రోత్రియశిఖామణి. లక్ష్మణకవి యల్పపాండిత్యము గలవాఁడే యైనను లోకానుభవమును యుక్తిచమత్కారమును నధికముగాఁ గల లౌకికశిరోరత్నము. అట్లగుటచే నిరువురుఁ దారసించినపు డెల్ల లక్ష్మణకవియే మేలుచేయి యగుచుండెను." అనెడి వ్యంగ్యప్రధాన మగునీవ్రాఁతయందలి వాస్తవ మిట్లు లోక మెఱుంగుఁగాక.

కృష్ణమూర్తికవి కున్నంత సంస్కృతపాండిత్యము గాదు సరిగదా యందుఁ గొంచె మయినపరిజ్ఞానము కలదో లేదోయని పూర్వోక్తవిమర్శనమే తెలుపఁగలదు. అయిదు సంస్కృతకావ్యములుగాక తెలుఁగున సర్వకామదాపరిణయము, వీక్షారణ్యమాహాత్మ్యము, వేంకటాచలమాహాత్మ్యము, పంచతంత్రము, స్త్రీనీతిశాస్త్రమును వ్రాసినకృష్ణమూర్తికవి, తనజన్మమున కెల్ల నీతిట్టు కావ్య మెట్టో గట్టెక్కించిన లక్ష్మణకవివలె నాంధ్రకవిత్వము చెప్ప నేరఁడనుట యెంత విశ్వసనీయమో లోక మెఱుంగకపోదు. ఇట్టియెడ నుభయభాషాపారంగతుఁ డగు కృష్ణమూర్తికవి విఱ్ఱవీఁగినను విఱ్ఱవీఁగునేమో కాని యల్పపాండిత్యము గలయా తెలుఁగుకవి యాతని నెట్లు తృణీకరింపఁగలఁడో యాలోచింపుఁడు.

మఱియుఁ గృష్ణమూర్తికవి వైదికజాతియందుఁ బుట్టినంతమాత్రమున శుద్ధశ్రోత్రియశిఖామణి గాఁడగఁడు. శ్రోత్రియుఁ డనఁగా వేదము చదివిన వాఁ డనియర్థము. ఇతఁడు వేదము చదివినవాఁడు గాఁడు. ఈజాతియందు వైదికశబ్దము రూఢమైనట్లు శ్రోత్రియపదము గాదు. ఇఁక నట్లే నియోగిజాతియందుఁ బుట్టినంతమాత్రమున లక్ష్మణకవి లౌకికశిరోరత్నము గాఁ డగఁడు. లోకము నెఱింగినవాఁడు లౌకికుఁడు. అనఁగా బహువిధ మయినప్రపంచజ్ఞానము లోకానుభవమును గలవాఁ డని తెలియు నగును. కావున నీజాతియందు నియోగిశబ్దము రూఢమైనట్లు లౌకికపదము గాదనుట స్పష్టము. కావున వేదము చదివిననియోగియుఁ శ్రోత్రియుఁడు గావచ్చును. లోక మెఱింగినవైదికుఁడును లౌకికుఁడు గావచ్చును. ఈలౌకికజ్ఞానమున నుభయభాషలయందలి యసాధారణవైదుష్యము ననేకరాజసభలకుఁ బోవుటయుఁ దోడ్పడ వేమో యెఱుఁగరాదు. ఇది యిట్లుండఁగా, లక్ష్మణకవి లౌకికశిరోరత్నత్వమునకు మూలము కుయ్యేరులో జన్మించుట, తన ప్రభువులు నుదారులు రసికులునగు రావువంశపు దొరలతో వివాదపడుట, తనకు సమీపగ్రామమున నున్న జగన్నాథరాజు సభ కనాహూతుఁడై వెళ్లుట, వివాహాదులకుఁ బోయి కవీశ్వరసంభావనలు గొనుట, తనమేనల్లునివైద్యము గొట్టివేసిన శంకరమంచియనంతశాస్త్రిని దిట్టుట

బ్రౌనుదొరగారిని స్తుతించుట యనునవియాదిగాఁ గవులచరిత్రమే తెల్పుచున్నది. ఈచరిత్రమే కృష్ణమూర్తికవి శుద్ధశ్రోత్రియశిఖామణిత్వమును గూర్చి యితఁడు తనపాండిత్యమునకు సంతసించిన కాకర్లపూడి వేంకటకృష్ణరాజుగారి వలనఁ బదిపుట్లభూమిని సంపాదించుట, సేతుయాత్రాసందర్భమునఁ గాళహస్తి ప్రభువులగు దామెర వేంకటపతిరాయనింగారిచేఁ గోరఁబడి వారియాస్థానమునఁ జిరకాలము విద్వత్కవిగానుండుట శ్రీపీఠాపురీరాజులగు రావుగంగాధర రామారావుగారివలన గొప్పబహుమానమందుట పిదప రావు వేంకటరాయఁడు గారివలన మంచిమాన్యమును సంపాదించుట తరువాత మాడుగల్లుసంస్థానాధీశులగు శ్రీకృష్ణభూపతిగారివలన సంవత్సరమునకు వేయిరూప్యములువచ్చు మాన్యమును గైకొని వారియాస్థానమునఁ గవిపండితశిరోభూషణుఁడై యుండుట మొదలుగా నభివర్ణించినది. దీనిం బట్టి చూచినను జనరంజకము రాజరంజకము నయినపాండిత్యమును లోకజ్ఞానమును గలవిద్వత్కవియెవఁడో లోక మెఱింగిన వారికిఁ దెలియకపోదు. కాకర్లపూడి జగన్నాథరాజు కృతి నందినయెడలఁ దానన్నప్రకారమునాలుగుపుట్లమాన్యమీయవలసివచ్చునని యేదో యొక నెపము వెదకుచుండ నీలక్ష్మణకవిశంకలు దొరకెను గాని యీతనియాక్షేపణమే యాతఁడు కృతినందకపోవుటకుఁ బ్రధానకారణము గాదని యిప్పటికిని గర్ణాకర్ణికగా వినవచ్చును. కావున నిది యాతని నితఁడు జయించుట యని నిష్పక్షపాతబుద్ధిగలసహృదయులు తలంప రనుట నిక్కము. అయిన నాతనిసర్వకామదాపరిణయాదులు నీతనిరావణదమ్మీయమును జదివినవారికి నిరువురసామర్థ్యము తెలియకపోదు. ఇఁక "మీరుమాలా—ఔమాదిగా, కృష్ణమూర్తికా—అవు లక్ష్మణకవి, మాయింటికి వచ్చునపుడు తలవంచికొని రావలయును—మీదింత తలపంపులకోంప యని నే నెఱుఁగను." ఇత్యాదు లైనలౌకికయుక్తు లే వైన లౌకికశిరోరత్నత్వమును బోషింపఁగలవేమో కాని, వారిశిఖామణిత్వశిరోరత్నత్వములు మాత్రము పైవిధముగా నున్నవి. సందర్భవశమున వచ్చినపైవ్రాత యందలి యాథార్థ్య మిట్లెఱిఁగింపవలసివచ్చినది గాని మొత్తముమీఁద నీతని లంకావిజయము చక్కఁగా నేయున్నది. సమకాలికులను కారణమున నీయిరువురనుబోల్చి విమర్శించుట యుక్తము గాదనియు వారిలో నంత యంతరము

గలదనియుఁ జైవిమర్శనము నభిప్రాయము. అంతియ కాని లక్ష్మణకవియందు వేఱభిప్రాయ మేదియును గాదు. శ్లేషమార్గమును విస్తరింపఁజేసిన యాతఁడున్న భాష కొకయుపకారము గావించినాఁ డనుట నిర్వివాదము.

ఈగ్రంథ మిదివఱకు 1877-సంవత్సరమునఁ గాకినాడలో ముద్రింపఁబడినది. ఆముద్రణము తప్పులతో నిండి యుండుటయే కాక యిప్పటి పుస్తకములు లోకములో విశేషముగా వ్యాపించినట్లుగానరాదు. కావున దానిని వ్యయప్రయాసమున కోర్చి సాధ్యమయినంతవఱకు నిర్దుష్టముగా ముద్రించితిమి. వ్యాఖ్యానమును సుబోధక మగునట్లుగాఁ గొంచెము సవరింపఁబడినది. సంగ్రహముగా భావమును వ్రాయఁబడినది. అయిన నెందయిన ముద్రణలోపము లుండవచ్చును. అట్టివానిని బునర్ముద్రణమున సవరించికొనఁగలము. ఆంధ్రభాషాభిమానులప్రోత్సాహముచే నీగ్రంథము విశేషవ్యాప్తిని జెందును గాక యని కోరుచున్నారము.

శ్రీ ర స్తు.

2C-14-7

లంకావిజయము.

(రావణదమ్మీయము).

పీఠిక.

ఇష్టదేవతాదిస్తుతి.

లక్ష్మీ స్తనకుంకుమాంక మొకొ నాఁ
జెల్వై యొదం గౌస్తుభం
బొలిం గ్రాల దయారసం బురివి పై
గుప్పంగ నా నెమ్మెయిన్
మేలౌ గందపుఁబూఁత యొప్పఁ దగుల
క్ష్మీజాని కుయ్యేటిగో
పాలుం డైహికసౌఖ్యముం బరము సొం
భల్లీల మా కీవుతన్. 1

మ. తనయుద్వాహమునందు శైలసుత మోదస్వాంతయై మ
స్తకం, బున నిం పొందెడు ముత్తియంపుఁదలఁబ్రా లొవ్వ
యంగ భావించి చ, య్యనఁ దాం ప్తిని గంటి నే ననుచు
హర్షాయత్తుఁ డౌచంద్రుఁ గ, న్గొని హాసం బొనరించు శంభుఁ
డిడు మాకు న్నిత్యకల్యాణముల్. 2

చ. సుమహితశాఖలం దనరి శోభిలుచుండెడునంచితాఖిలా
గమములు జన్మభూమి లనఁగాఁ దగుమీవదనంబు లెన్నిచం
దములఁ దలంచిచూచినసుదారహితత్వమునొందియుండుట
బ్రమెయనువాణివాక్యచతురత్వము మెచ్చునజృంభజించెదన్.

సీ. హరిరాగసంప్రాప్తి సురుచిరత్వముఁ దాల్చి
　　కమలాహ్వయంబునఁ గ్రాలురమణి
విధుకరస్పర్శనవికసనంబు వహించి
　　యిందీవరఖ్యాతి నెసఁగువనిత
చక్రిభోగస్థితి స్వస్థతఁ గైకొని,
　　యుర్వీసమాఖ్యఁ జెన్నొందుతరుణి
యలగజేంద్రవరదేహానుగుణ్యము నొంది,
　　పద్మాఖ్యచేతను బ్రబలునతివ

గీ. త్రిజగములతల్లి దివ్యసాధ్వీమతల్లి
యర్ణవవరేణ్యపుత్త్రి సువర్ణగాత్రి
సత్కృపావీక్షణంబున సకలశుభము
లొసఁగి యనిశంబు మముఁ బ్రోచుచుండుఁగాత.

సీ. వరగోత్రజాత యైనవఱలినగౌరి యా,
　　ర్యాభిధానముఁ గాంచు టబ్బురంబె!
సర్వమంగళ నానెసఁగుసతి శివ యన,
　　విఖ్యాతి నొందుట విస్మయంబె!
హైమవతి యనంగ నలరుచుండునపర్ణ,
　　నన్నపూర్ణ యనంగ నద్భుతంబె!
కాత్యాయనీసంజ్ఞఁ గాంచునంబిక వృష,
　　గతికుమారునిఁ బెంపఁగనుట యరుదె!

గీ. యంచు సుమనసగకదంబంబు లెంచుచుండ
భాసిలి సమస్తసద్గుణప్రౌఢి మెఱయు
నట్టిసర్వజ్ఞుభామిని యస్మదీయ
కామితార్థంబు లీవుతఁ గరుణతోడ. 5

క. అతినిర్మలశుభకరగుణ
వతిని సుధాహారహీరవారవలక్షా
కృతిని సరసిజాతాసన
సతిని సరస్వతిని గొల్తు సమ్మోదమతిన్. 6

ఉ. శ్రీయమలరాగ సన్నుతులు సేసి నిరంతరభక్తిఁ గొల్తు దా
క్షాయణిసత్కుమారకు భుజంగమసంచయహారకున్ లస
త్కాయవిభావిశేషజితగైరికుఁ దుండకృతాహికారికున్
న్యాయవిచార సత్పథవిహారువినాయకుఁగామ్యదాయకున్.

నవగ్రహస్తోత్రము.

చ. పరమహిమాధికత్వమును భాసురమైనప్రతాపవృత్తిచే
హారణము నొందఁజేయుచు నయంబలరంగమలానిశప్రమో
దరతిఁ దవర్చి చక్రసహితత్వమున న్వెలుఁగొందుచుండునా
హారిమముఁబ్రోచుఁగావుతదయారసపూరమునించి పెంపుగన్.

మ. ప్రకటంబైనకురంగలాంఛనముతో భాసిల్లి దాక్షాయణీ
సకలాభీష్టఫలప్రదుం డగుచొగిన్ సౌమ్యాఖ్యఁ జెన్నొందిపా
ల్పుకుమారుం గని దేహశుభ్రరుచితో శోభిల్లునాసోమనా
మకుఁడశ్రాంతశుభప్రదాయియగుచున్మమ్ముం గృపంబ్రోవుతన్.

ఉ. మేదురవృత్తి నాకముసమీపమునందు వసించుచుం బ్రవా
ళోదితకాంతితోఁ గడఁగి యొప్పి ద్విజాదిసదాశ్రితాళి కా

మోదమునన్ రుచుల్ దనరఁబొల్పుగఁగావ్యఫలంబు లెల్లస
త్త్వాదరలీల నిచ్చుమహిజాధికత న్మదిలో నుతించెదన్. 10

మ. ఘనమార్గంబున సంచరించుచు సదా కావ్యప్రియై కాత్ముఁడై
యనయంబున్ బలభద్రుఁడంచు నుబుధుండంచున్ సమస్తావనీ
జనము ల్వర్ణనసేయఁ బొల్చియుచితజ్ఞత్వంబునుం గల్గియుం
దనరంగాఁ జనురౌహిణేయుని మదాత్మన్ నిల్పివర్ణించెదన్.

మ. అరయ న్వర్ణనసేతుఁ దారకపదవ్యాక్రాంతవర్తిన్ గురున్
స్ఫురదుత్తుంగబలాతిరేకకలుషీభూతారిజీవున్ ఘనాం
గిరసాఖ్యాతు బుధౌఘపూజితపదున్ క్షేమంకరాంచత్తపో
భరసంతోషితసర్వమానిధిషణున్ వాచస్పతి న్నార్యునిన్.

ఉ. పుణ్యజనప్రకాండపరిపూజితమంజుపదద్వయాద్భుతా
రుణ్యగుణప్రభావములరూఢిగ శుక్రసమాఖ్యయున్ మహా
ద్గణ్యత మిత్రజాతవిహితంబును గల్గి చెలంగుచుండు న
ప్పుణ్యుఁగవిన్ ముదంబొదవఁబొల్పుగ నెమ్మదిలోనుతించెదన్.

క. తనరఁగ నంజలి సేసెద
మనమున హర్షంబుతోడ మార్తాండతనూ
జునికిన్ సద్గుణఖనికిన్
శనికిం బరిపంథిగోత్రసంఘాశనికిన్. 14

క. తమునిం గాఢద్యుతిజితఁ
తముని న్నిర్వార్యశౌర్యధైర్యాదిగుణో
త్తమునిన్ భాసురమంగళ
తముని న్నుతి సేతు సంతతము నిం పమరన్. 15

క. చేతోవీథిన్ సన్నుతి
సేతు న్విక్రమసమేతు శ్రీకరగుణసం

ధూర్తుఁ భవ్యామేయుని
కేతుఁ రిపువిపినధూమకేతుం గేతున్.

సంస్కృతాంధ్రకవిస్తుతి.

సీ. వరతపగపరిపూతు వల్మీకసంజాతు,
సన్మునిస్తుతిపాత్రు శక్తిపౌత్రు
నసమానపదగుంభనానుసారి మురారిఁ,
గల్పితారోల్లాసుఁ గాళిదాసు
సరసమనోహరాంచత్ప్రబంధు సుబంధు,
సూరిసన్నుతసద్విహారుఁ జోరు
సతతకావ్యరచనాహితవిచారు మయూరు,
మాన్యతకవితాసమాను భాను

గీ. శ్రీకరాఖిలవిద్యాధురీణు బాణు
మృదువచోమృతదానైకమేఘు మాఘు
మఱియు సంస్కృతసుకవిసమాజములను
మానసంబునఁ దలఁచి నమస్కరింతు.

సీ. ఆర్యావతర్యుని నన్నపార్యుని రమ్యయ,
శౌరాజిఁ దిక్కనసోమయాజి
రమణీయసుగుణాభిరాము నాచనసోము,
రసికతత్వసాంద్రు నెఱ్ఱసుకవీంద్రు
సకలకవినుతయశస్కరు భాస్కరు,
గీతగుణసమాజుఁ బోతరాజు
భూనుతవాక్యభాషానాథు శ్రీనాథుఁ,
బృథుకకవిస్వాంతభీము భీము

గీ. సూక్తిచాతుర్యుఁ బింగళిసూరనార్యుఁ
బ్రీతబుధముఖ్యు నలసానిపెద్దనాఖ్యు
నాంధ్రభాషావిశారదు లైనయట్టి
సకలసత్కవివర్యుల సన్నుతింతు. 18

క. సేవింతు సద్గురుని య
శోవిలసితవిమలచిత్తు సురుచిరవిద్యా
ప్రావీణ్యుఁ గీర్తికులజు మ
హావినుతచరిత్రు నయ్యనంతాఖ్యుఁ దగన్. 19

క. కవివరులఁ జూచినంతనె
జవమునఁ బఱతెంచి తఱుమసాగెద రెపుడున్
భువిఁ గవుల మనుచుఁ గొందఱు
తవులగ వారలకు నిడుదు దండంబు తగన్. 20

— కవిజన్మస్థానవివరణము. —

వ. మజ్జన్మస్థలం బైనకుయ్యేరు పురవరం బెట్టి దనిన. 21

మ. పురమధ్యస్థితవిష్ణుదర్పణము నాఁ బూర్వాశనాత్రేయి భా
స్కరి దూతం బురిఁ జేరనీనికరణిం గాలాశమల్లీశుఁ డ
ప్పురలక్ష్మీసఖు లొక్కనాఁ బడమరం బొల్లమ్మతాళ్లమ్మ లు
త్తరదిగ్భూమిఁ ద్వారాలక్షో దుదధిచందం బొప్పఁ గుయ్యే
టికిన్. 22

శా. భవ్యక్రోశయుగాతిదూరయమదిగ్భాగస్థమాసంగతా
చ్ఛవ్యాకీర్ణతరంగశీకరసమంచద్గౌతమీనామస
ద్దివ్యద్వీపవతీభవాదిమదిశాత్రేయీసుసంగోల్లస
ద్గవ్యూతిద్వయదూరసంస్థితమహాకల్లోలి కుయ్యే రిలన్. 23

శా. దక్షారామపురీవినిర్మితగుహాంతస్థాయి భీమేశసం
జ్ఞక్షోణీధరకార్ముకాంతికవిరాజత్సప్తగోదావరా
శుక్షేమంకరనిర్ఝరానుగతసంశుద్ధోత్తరాశీకకు
ల్యాక్షీణోదకసంయుతాదిమదిశాస్థాత్రేయి కుయ్యేరిలన్.

క. ఏటికిఁ బర్వ మొకటఁ గు
య్యేటికిఁ దరి నత్రినది రహి న్మునిఁగిన వే
యేటికిఁ దత్ఫల మామి
న్నేటికిదిగి మునిఁగినట్టు లెంతయు నొప్పున్. 25

క. కుయ్యేరు ధనసమగ్రం
బయ్యేరటఁ గట్టి దున్నిరఁట పంటల నిం
డయ్యేరు పెన్నుదాల్పులు
పయ్యేరుపడంగ భక్తి పరఁగుచు నొప్పున్. 26

కవివంశప్రకారము.

శా. శ్రీరమ్యోరుతపోగరిష్ఠుఁడు మహార్షిశ్రేష్ఠుఁ డవ్యాజుఁ డై
భారద్వాజుఁడు భూరితేజుఁ డగుచు న్భాసిల్లఁ దద్గోత్రజుం
డై రాజిల్లెను పిండిప్రోలికులవీరామాత్యుఁ డుద్యత్ప్రభా
సారాదిత్యుఁడు నిత్యసత్యుఁడు సమస్తత్త్వావరస్తుత్యుఁడై.

శా. కుయ్యేటం గలపిండిప్రోలుకులు లేకూటస్థుచే నుద్భవం
బయ్యభ్యున్నతి నొంది రట్టికమనీయాకారనాసత్య వీ
రయ్యామాత్యు జగన్నుతప్రబలదానౌన్నత్యు సంబోధిరా
ట్ఛాయ్యంఘ్రిద్వయభృత్యుఁ గేవలునిగాఁ జర్చింపఁగా న
ర్హమే. 28

క. విదితయశుం డావీరయ
కుదయించిరి సుతులు సౌమ్యు లురుకీర్తియుతుల్
పెదవేంకటమంత్రియు శౌ
మ్యదరాతి యగుచినవేంకటామాత్యుండున్. 29

ఉ. వీరయసూనులందుఁ బెదవేంకటధీమణి వీరభద్రునా
ధీరుఁడు గోపరాజనకృతిన్ మఱి యాతఁడు భద్రిరాజు స
బ్భీరహితాత్ముఁ డిద్దఱను వేంకటరాముని సర్వమంత్రినిన్
వారలు నల్వురేసిగను బాపయముఖ్యులఁ గాంచిరిర్వురన్.

క. పటుతరమతి యగుచినవేం
కటధీమణిసూనుఁ డమలఘనకీర్తివిభా
పటలీహిమభానుం డు
త్కటదానుఁడు వీరయాభిధానుం డెన్నన్. 31

క. ధీవీరతాదిగుణముల
ప్రోవీరసికుఁ డనఁ బిండిప్రోలికులీనుం
డావీరమంత్రి వెలసెను
సావీరాంధ్రాదిదేశసన్మంత్రులలోన్. 32

క. ఆవీరన పెండ్లాడెన్
భూవినుతగుణావలంబ ముఖనిర్జితరా
కావిధుబింబన్ హారికరు
ణావర్ధితనిజకుటుంబ నరసాంబ నొగిన్. 33

క. వీరనఘు లనఁగ నెగడిరి
వీరనయుఁ బతివ్రతాత్వవిజితోమా దే
వీరనరసాంబయును యదు
వీరనలినశరజననుల విధమున జగతిన్. 34

ఉ. ఆమిథునంబునం దుదయమై విలసిల్లిరి సింగమంత్రియుం
శ్రీమహనీయుఁ డై వెలయు కృష్ణసుధీమణియుం లసద్యశో
ధాములు దీప్తధామహిమధాములయట్లు విభాకళాఢ్యులై
హైమమహీధ్రమంధరము లట్లు సమంచితధైర్యసారులై.

క. అందగ్రజుండు శాత్రవ
బృందారణ్యాన్యనలుఁడు పృథుబలుఁ డురుధీ
బృందారకగురుఁ డతిధృతి
మందరుఁ డన నెగడె సింగమంత్రి నిపుణతన్. 36

క. ఆసింగవిభువరుండుమ
హాసిం గదనమున రిపుల నణఁచును లంకా
వాసిం గకుత్స్థకులజుఁడు
వాసిం గడతేర్చినట్లు వరుస దలిర్పన్. 37

సీ. ప్రకటమౌ గణపతిరాజువారిజమీఁది,
వాన్గిరీ చేసె నేవరవిభవుఁడు
బహుదేశభూపసభాపూజ్యుఁ డగుచు నం,
దలమెక్కి తిరిగె నేతరణితేజుఁ
డన్నపానీయవస్త్రాదుల నర్థులఁ,
దృప్తులఁ జేసె నేదీప్తయశుఁడు
సంగీతసాహిత్యసరసవిద్యలకు నా,
శ్రయుఁ డనఁ దనరె నేచతురబుద్ధి

గీ. యతఁడు హరిభక్తుఁ డర్హధర్మానురక్తుఁ
డార్యజనహితుఁ డతులగాంభీర్యయుతుఁడు
చారురూపస్మరుఁడు సదాచారపరుఁడు
రుచిరగుణపాలి సింగనసచివమౌళి. 38

ఉ. మ్రింగఁడు దేవభూసురవరేణ్యధనంబుల నీతిచేత ను
ప్పొంగఁడు సజ్జనుల్ తనదుభూరిగుణంబులు లెక్కవెట్టుచో
లొంగఁడు వైరు లెంద అనిలోన నెదిర్చిన మించె వన్నెవా
సిం గడుఁ బిండిప్రోలికులసింగఁడు మంత్రులలోన నెంతయున్.

క. ఆతనితమ్ముఁడు బుద్ధివి
ధాత నితాంతసువిభూతి ధరణీధరజా
మాత నిరూఢదయాశ్రీ
నేత నియతిఁ గృష్ణమంత్రి నెగడెం ధరణిన్. 40

సీ. కుద్యోటి కీశాన్య మయ్యున్నతోరాల,
కోటిచెంత రచించెఁ దోఁట యొకటి
గ్రామస్థపాంథతర్పణమధురోదక,
ప్రప నిజావాసాజిరమునఁ గట్టె
నలఘుపుణ్యక్షేత్రముల దనని క్షేప,
మమరఁ జేసెను రమేశార్పణముగ
నుర్వీసురులకు గృహోపకరణధన,
క్షేత్రాదిదానముల్ సేసె మిగుల

గీ. భూరిదివ్యాలయతటాకములు ఘటించెఁ
గృతిముఖంబున నత్యంతకీర్తి వడసె
మంత్రిమాత్రుఁడె లోకైకమాన్యపిండి
ప్రోలి శ్రీకృష్ణవిభుఁ డుషర్బుధనిభుండు. 41

ఉ. ప్రేమను బిండిప్రోలికులకృష్ణసుధీమణి పెండ్లియాడె శ్రీ
రామను బోలినట్టిదగు రామను సద్వనితాలలామ నా
నామనుముఖ్యతారకసునామనుతిస్ఫుటకామ సద్యశ
స్తోమను వక్త్రకాంతిజితసోమను సద్గుణధామ నున్నతిన్. 42

చ. సరసత నొప్పుకృష్ణునకు సాధ్వికి రామకుఁ దిమ్మమంత్రియున్
స్థిరమతివీరరాఘవుఁడుసింగయయున్ వరదయ్యమంత్రియున్
నెరసయ్యమంత్రి చంద్రుఁడు ననందగు నేగురు పుత్రకుల్ జనిం
చిరి కలశాబ్ధి వేలుపులచెట్టులయ ట్లురుదానశీలురై. 43

మ. ఘనుఁ డాతిమ్మయమంత్రి కిత్తమయనం గా నొప్పుభవ్యాం
గనా, జనచూడామణియందుఁ గాంచె సుతులన్ సన్మాన్యుల
న్రామకృ, ష్ణునిఁ దిమ్మయ్యను బుచ్చి వేంకటసుధీంద్రున్ బ్రహ్మా
విష్ణీశు లి, ట్లొనరం ధాత్రి జనించి రౌళ్యా! యనిగ్మా
ర్యుల్ సన్నుతుల్ సేయఁగన్. 44

వ. అందు. 45

మ. దళితామిత్రుఁడు రామకృష్ణసచివోత్తంసంబు శ్రీశాంకరి
కులకాంతామణియందుఁ గాంచె సుతులన్ గోపాలునిం దిమ్మ
మం, త్రిలలామున్ ఘనుఁ బద్మనాభసచివున్ ధీరత్నము
న్వేంకటా, చలమున్ రామయమంత్రి నేగుర యశస్సం
ఛాదితాశాళులన్. 46

ఉ. శ్రీలుఁడు సత్కృపాళుఁడు హరిస్మృతశీలుఁడు పిండిప్రోలిగో
పాలుఁడు రాజమాంబికయు బాగుగఁ గాంచిరిమమ్ము నల్వురన్
ధీలలితుండు శ్రీతిరుపతిప్రభుచంద్రుని రామకృష్ణునిన్
శ్రీలలనేశ్వరాంఘ్రియుగసేవకు లక్ష్మణు నన్ను రామునిన్.

చ. పెనుపుగ వీరమంత్రి చినవేంకటధీమణిఁ గాంచె వీరమం
త్రినతఁడు సింగకృష్ణులను గృష్ణయ యేగురనందుఁ దిమ్మ
జనఘుల రామకృష్ణముఖులొముగురన్ మఱి రామకృష్ణుఁడిం
పెనయఁగ గోపయప్రభృతులేగుర గోపయమమ్ము నల్వురన్.

ఉ. వీలుగఁ బిండిప్రోలికులవీరయధీమణి చిన్నవేంకట, శ్రీలలి
తాఖ్య వీరవిభుఁ గృష్ణుని దిమ్మని రామకృష్ణు గో, పా
లుఁడు రాజమాంబ యను భామయుఁ గాంచిరి తిర్పతిన్సుధీ,
లాలితు రామకృష్ణునిని లక్ష్మణుఁ డన్నను రాము నల్వురిన్.

వ. అని యిష్టదేవతావందనంబును, నవగ్రహధ్యానంబును, మద్గురుసేవనంబును, సుకవిజనస్తుతియుఁ, గుకవిప్రతారణంబును, మజ్జన్మస్థలం బైనపుణ్యోరుపురవర్ణనంబును, మద్వంశసూచనంబునుం గావించి, యే నొక్కప్రబంధంబు నవరసభావార్థలక్షణానుబంధంబుగా నూహించి కల్యబ్దములు ౪౯౫౩ శాలివాహనశకాబ్దములు ౧౭౭౪ ఇంగ్లీషుసంవత్సరములు ౧౮౫౨ ఫసలీ ౧౨౬౨ నగు పింగళసంవత్సరశ్రావణమాసములో రచియింప నుద్యోగించి యున్న సమయంబున.

సీ. పాత్ర భారద్వాజగోత్రుఁ డాపస్తంబ,
మునిసూత్రుఁ డగుపిండిప్రోలి రామ
కృష్ణమంత్రికి శాంకరీసాధ్వికిని బెద్ద,
పట్టి శ్రీతిమ్మయపద్మనాభ
వేంకటాచలరామవిభులకగ్రభ్రాత,
కీర్తి సీతారామకృతికి లక్ష్మి
యనుసతికిఁ దనూజ యగు రాజమకుఁ బతి
ప్రథితుఁడౌ తిరుపన్న రామకృష్ణ

గీ. నామలక్ష్మణాఖ్యుని నను రాముఁ గన్న
తండ్రి గోపాలమంత్రి సన్మతివిశేష
దేవతామంత్రి ద్యుతిభాసి త్రిదివవాసి
కరుణ నొకనాఁడు నాకలఁ గాన నయ్యె. 51

కృతికారణము.

క. అటు గనిపించిన నేను
త్కటసంతోషమున లేచి తత్పదములకుం
బటుభక్తి మ్రొక్కుచు నిటల
ఘటితాంజలి నైన నన్నుఁ గని యిట్లనియెన్. 52

సీ. ఆరెవెట్టంబన్నయూర నుండెడు రావు,
బుచ్చయ్య నరసమాంపుత్రకుండు
దమ్మన్న రావన ధర్మరాయం డన,
నిరుపేళ్లతోడుత నెసఁగు వెలమ
యరయ భద్రయ్య జగ్గయ్య తమ్మయ్య భా,
వయ్య లన్నలుగురి కగ్రజుండు
పుత్రాదిసంపత్తి బొసఁగునతఁడు మన
కుయ్యేరు ప్రీతితో గుత్తసేసి

గీ. *నీదులంకమాన్యము బల్మిని హరియించెఁ
గానఁ దత్ప్రాప్తికై రామకథయును మన
కథయు జతగాఁగ నర్థంబు ఘటనపఱచి
కృతి రచించి గోపాలున కిమ్ము తనయ. 53

క. మనకుయ్యేరున నెలమిం
బెనఁగొనుగోపాలమూర్తి పేరనె సుమ్మీ
మును నా పేరిడిరెను మ
† జ్జనకుం డటు గాన నతఁడె దైవము మనకున్. 54

క. ఆతనిఁ గృతిపతిఁ జేసిన

---

* 'మనదు లంక మాన్యమ్ము బల్మిని హరించె' అని పాఠాంతరము.

† యతివిచార్యము.

ఖ్యాతి యగుం గార్యసిద్ధి యగుఁ గైవల్యం
బే తుది నబ్బును మనకుల
జాతుల కందఱకు నిది నిజము లక్ష్మణుఁడా! 55

ఉ. కొందఱు శబ్దసౌష్ఠవముఁ గొందఱు భావముఁ గొంద ఱర్థ
ముం, గొందఱు సంధిసంఘటనఁ గొంద ఱలంకృతివృత్తిఁ
గొందఱుం, గొందఱు తెన్గు సంస్కృతముఁ గొందఱు ఛం
దముఁ గొంద ఱన్వయముం, గొందఱు జాతు రెల్లకవికోటి
బళీ యనఁ జేయుమీ కృతిన్. 56

వ. తత్కృతియందు. 57

గీ. లక్ష్మణుండు లంకాపతి లక్ష్మణాగ్ర
జుఁడు కవనచారి గోపాలసూనుఁ డజసు
వంశజాతుఁడు రాజాంబవత్స పిండి
ప్రోలికవివరుఁ డనుపేళ్లఁ బొదలు మీవు. 58

క. అని పలికి యమ్మహాత్ముఁడు
సన నే మేలుకొని సంతసము నాశ్చర్యం
బును బటుభక్తియు ముప్పిరి
గొనుమదితో మ్రొక్కు లిడితి గోపాలునకున్. 59

ఆ. అట్లు మ్రొక్కి హితుల కందఱ కీవార్త
సెప్పి యర్థయుగము సేరఁ గబ్బ
మే రచింపవలతినే మున్ను పింగళి
సూరనాదు లైనసుకవు లట్లు. 60

వ. అనిన వార లి ట్లనిరి. 61

చ. గణుతికి నెక్కునట్టి ఘనకావ్యము లొప్పుగఁ జేయ శాస్త్రవి
ద్గణములు మెచ్చుభావములు కల్పన సేయ రసంబు లొప్ప భా

షణముల కర్థగుంభనము సమ్మతిసేయఁగఁ బిండిప్రోలి ల
క్ష్మణకవివర్య నీవె తగుజాణుఁడ వన్యులు నీసమానులే. 62

క. శ్రీమన్నారాయణకరు
ణామహిమప్రాప్తసహజనవరసభావా
స్థామలవాగ్విలసనుఁడవు
సామాన్యకవీశ్వరుఁడవె చర్చింపంగన్. 63

మ. అనిన న్వారలప్రేరణంబునను ము న్నత్యంతసంప్రీతి మ
జ్జనకుం డానతి యిచ్చుటందుదిని మోక్షంబిప్పుడిష్టార్థముల్
గొనసాఁగంగ నొనర్చు శ్రీవిభునకుం గుర్వేటిగోపాలదే
వునకీఁ గోరుటఁ జెప్పఁబూనితిసుకావ్యుల్ మెచ్చనీ కావ్యమున్

ఉ. పారములేని రామనరపాలకదేవుకథాసుధాబ్ధితో
గోరిక మత్కథామధురరూపమునుం జతగా రచించుటల్
తోరపుమేల్మిపైఁడిమలతోఁ దగ బంగరుపూదియం జతం
జేరిచినట్లకాదె బుధశేఖరులార! తలంచి చూడఁగన్. 65

వ. కావున. 66

క. ఒప్పుని తోఁచిన మెచ్చుఁడు
తప్పని తోఁచినను జాలఁ దఱచుం దొప్పం
దప్పని యుపేక్షసేయకుఁ
డెప్పుడు నోసుమతులార! యేఁ బ్రార్థింతున్. 67

క. అని బుధుల వేఁడికొని నా
మనమున గోపాలబాలు మాధవు భక్తా
వను దురితదూరుఁ దలఁచుచు
ననుమోదముతోడ నమ్మహాదేవునకున్. 68

షష్ఠ్యంతములు.

క. ప్రకటమహోన్నతనిజమ
స్తకమకుటాగ్రప్రదేశసంస్థాపితర
త్నకిరణనికరధగద్ధగి
తకకుద్భాగునకు భూరితరభోగునకున్. 69

క. కరుణామృతకలితాంతగ
కరణునకు నురస్స్థితాచ్ఛకౌస్తుభరత్నా
భరణునకుం గిల్బిషసం
హారణునకుఁ బాటకాంబరావరణునకున్. 70

క. త్రితలోకగాఢతరదు
ష్కృతసంచయతిమిరతీక్ష్ణకిరణునకుఁ సం
తతపాకశాసనాది
క్రతుభుగ్గణవినతభవ్యకరచరణునకున్. 71

క. నవనీతచోరునకు దా
నవమదసంహారునకుఁ గనద్వల్లవమా
నవతీజారునకును ధ్యా
నవదాత్మవిహారునకు ఘనవిచారునకున్. 72

క. సురుచిరసద్గుణజాలున
కురుతరమృగనాభితిలకయుతఫాలునకుఁ
శరధిసుతాలోలునకుఁ
గురుకీర్తివిశాలునకును గోపాలునకున్. 73

వ. సమర్పణంబుగా నాయొనర్పంబూనిన లంకావిజయం బను
ద్వ్యర్థిప్రబంధంబునకుం గథాప్రారంభం బెట్టి దనిన. 74

లంకావిజయము

ప్రథమాశ్వాసము.

కథాప్రారంభము.

ఆ. అమరు సకలలోకసమితి కు య్యేరీతి
రహితముగను సిరి కిరవును విబుధ
విలసితంబు నగుచు విపులం బయోధ్య య
నునగరము సురపురి ననుకరించి. 1

[ఈపద్యము మొదలు రెండర్థములు వచ్చునట్లు చెప్పుచున్నాఁడు. నియమప్రకారము మొదటియర్థమున రామకథయును, రెండవయర్థమున లంకమాన్యమును ధర్మగాపు హరించుట మొదలగు లక్ష్మణకవిపక్షమైన యర్థమును దోఁచుచుండును.]

రాఘవార్థము.-సకలలోకసమితికుయ్యి=సకలజనసముదాయముయొక్క మొఱ్ఱ, ని. "లోకస్తుభువనేజనే" అని యమరము. ఏరీతిన్=ఏప్రకారముచేతను, రహితముగను=లేనట్లుగా, ఇక్కడఁ గుయ్యిశబ్దములోని యికారమునకు "కిమాదికస్యేతః" అను నాంధ్రశబ్దచింతామణి సూత్రముచేత లోపము. సిరికి=లక్ష్మికి, ఇరవును=స్థానమును, విబుధవిలసితంబును=పండితులచేఁ బ్రకాశింపఁ జేయఁబడినదియును, అగుచు=ఒప్పుచు, విపులంబు=విశాలమైన, అయోధ్యయను=అయోధ్యయనుపేరుగల, (ఇచ్చట, అనుశబ్దములోని అకారమునకు, ఆం. శ. చిం. "యత్రశ్రుతిమార్యా లఘుయం ప్రవదంతి" యను సూత్రమువలన యకారము.) నగరము=పట్టణము, సురపురిని=అమరావతిని, అనుకరించి=పోలినదియై, అమరున్=వెలయును,

తా. జనులకు సౌఖ్యకరమయినది, సంపదలచే నొప్పునట్టిది, విబుధులు గలిగి స్వర్గముంబోలినది యయోధ్యయనుపట్టణ ముండెను.

లక్ష్మణార్థము.—(అనఁగా లక్ష్మణకవిపక్షమున వచ్చునర్థము) సకలలోక సమితి-సకల=విద్యలతోఁగూడుకొనిన, లోక=జనమునకు, సమితి=సభాస్థాన మైన, "సంఘే సభాయాం సమితిః" అని యమరము. కుయ్యేరు=కుయ్యేరను గ్రామము, ఈతిరహితముగను=ఈతిబాధలు లేకరీతిని, "అతివృష్టి రనావృష్టి ర్మూషికా శ్శలభా శ్శుకాః, అత్యాసన్నాశ్చ రాజానః షడేతే ఈతిబాధయః" సిరికి=సంపత్తికి, లక్ష్మికి, ఇరవును=నివాసస్థానమును, విబుధవిలసితంబును = పండితులచేఁ బ్రకాశింపఁజేయఁబడినదియును (విబుధశబ్దమున దేవతలనియైనఁ జెప్పవచ్చును), అగుచు, విపులన్=భూమియందు "విపులాగహ్వరీ ధాత్రీ" యని యమరము. విపులశబ్దములోని దీర్ఘమునకు, ఆం. శ. చిం. "దీర్ఘాణాం హ్రస్వస్స్యాత్" అను సూత్రముచే హ్రస్వమైన-ప్రథమమీఁద - ఆం. శ. చిం. "కూర్చిలను నయో భవేద్ద్వితయ్యాతు" అనుసూత్రముచే నుకారము రాఁగా ఆం. శ. చిం. "బిందుం ప్రవదంతి తం క్వచిత్కేచిత్" అను సూత్రముచే బిందువు రాఁగా, "ఇతరత్ర చద్వితీయా" అనుసూత్రముచే సప్తమ్యర్థము వచ్చినది.] పయోధ్యయను-పయోధి=సముద్రము, అయను=స్థానముగాఁ గల విష్ణువుయొక్క, హా "ఇకోయణచి" యనుసూత్రము ఇచ్చట "పరుషాద్ద్రుత ప్రకృతికాత్సరళాస్యుః" అను ఆం.శ.చిం. సూత్రముచేఁ బత్వము వచ్చినది. పయోధ్యయను, అను ద్వితీయకు "షష్ఠీభవేద్ద్వితీయాతుల్యా" అనుసూత్రమువలన షష్ఠ్యర్థము వచ్చినది. నగరము=వైకుంఠము(పయోధ్యయనునగరము=వైకుంఠము), "నిరమో మహాతాం లుక్చస్యాత్" అను సూత్రముచే నుకార లోపము. సురపురిని=స్వర్గపట్టణమును, అనుకరించి=పోలి, అమరు=ప్రసిద్ధ మగును.

తా. పండితులు గలిగినది, ఈతిబాధలులేనిది, సిరిసంపదలుగలది, వైకుంఠమును స్వర్గమును మించినది కుయ్యేరను గ్రామము గలదు.

ఆ. తత్పురమున నియతి దశరథకుంభినీ
పతి భటాశ్వముఖ్య బలచయాప్తిఁ
దగు మహీపతిసమితిఁ దనపేరు వెలయ గో
పాలమంత్రి బుద్ధిపటిమ నమరు. 2

రాఘ.—తత్పురమున = ఆయయోధ్యాపట్టణమున, నియతిన్ = నియమమున, దశరథకుంభినీపతి = దశరథమహారాజు, భటాశ్వముఖ్యబలచయాప్తిన్ దగు మహీపతిసమితిన్ = చతురంగబలయుతరాజసముదాయమునందు, తన పేరు వెలయన్ = తనపేరు ప్రసిద్ధికెక్కునట్లు, గోపాలమంత్రిబుద్ధిపటిమన్ — గోపాల = ఇంద్రునియొక్క, మంత్రి = బృహస్పతియొక్క, బుద్ధిపటిమన్ = బుద్ధిపటిమవంటి బుద్ధిపటిమచేతను, "స్వర్గేషు పశు వాగ్వజ్ర దిఙ్నేత్రఘృణి భూజలే, లక్ష్యదృష్ట్యా స్త్రియాం పుంసి గౌః" అని యమరము. అమరును.

తా. ఆపట్టణమందు దశరథుఁడను రాజు గలఁడు. బుద్ధిని బృహస్పతి వంటివాఁడు. చతురంగబలము కలవాఁడు.

లక్ష్మ.—తత్పురమున = ఆకుద్యోటియందు, నియతిదశ = నియమావస్థచే రథకుంభినీపతిభటాశ్వముఖ్యబలచయాప్తిన్ = రథములు, పురుషగజములు (మగయేనుఁగులు), భటులు, అశ్వములు మొదలగు బలసముదాయముచేతను, తగు = ఒప్పునట్టి, మహీపతి = మహీపతిరావుయొక్క, సమితిన్ = సభయందు, తన పేరు వెలయన్, గోపాలమంత్రి = గోపాలుఁడను నియోగి, బుద్ధిపటిమన్ = అతిశయమైన బుద్ధిగలిగి, అమరున్.

తా. కుద్యోరను గ్రామములో, మహీపతిరా వనునధికారిసభలో గోపాలమంత్రి యనుబ్రాహ్మణుఁడు గలఁడు.

క. ఎన్న మహాభోగరమా
భ్యున్నతి దనుజారిపిండిప్రోలివిభుఁ డనన్
సన్నయుఁ డాగోపాలుఁడు
వన్నెయు వాసియును గల్గి వర్తిలె ధరలోన్. 3

కుండు-దేవలోకపటుచేతోహర్ష = దేవతల సంతోషమును, దా=ఖండించు నట్టి, అహీన- (అహి+ఇన) అహి = క్షుద్ర శత్రువులలో, ఇన + ప్రభువు లగు తిమిధ్వజాదిరాక్షసులను, దాన = కొట్టివేయుటయందు, నిరూఢ = తప్పి పోవని, ఉజ్జ్వల=వాఁడిగల, పత్రికుండు=బాణములు గలవాఁడు, అతఁడు = ఆదశరథుఁడు, సన్మాన్యుఁడుగాక, యల్పుఁడా! కాఁడనుట. "అహిర్వృత్రే క్షుద్రశత్రౌ" అనియుం, "ఇనస్సూర్యే ప్రభౌ" అనియుం నమరము.

తా. ఆదశరథుఁడు పూర్వము తన సూర్యవంశస్థులైనరాజులందఱి కంటె మంచివాఁడను పేరునుసంపాదించినాఁడు.శిష్టరక్షణమునందునిపుణుఁడు.

లక్ష్మ.—తనభాస్వత్కులమందు=తన ప్రకాశించెడు వంశమందు,ఆద్యు లగు=ఆద్యులైన, మేధాశాలి సద్రాజులందునను- మేధా=బుద్ధిచే, శాలి=ప్రకా శించినవారు అయిన,సద్రాజులందునను = (సత్+రాజి=సజ్జన సముదాయము) సత్పురుషపంక్తులయందు, రాజిక్ శబ్దమునకు "ఉద్వహుల్యే" యనుసూత్ర ముచే నుత్వము. ప్రబలుండితండని, జనుల్, స్తోత్రంబు సేయంగ, కాందు, కొసంగుక్, మహిదేవ...పత్రికుండు-మహిదేవలోక= బ్రాహ్మణసముదాయము నకు, పటుచేతోహర్షదా=సమర్థమైన మనస్సంతోషమును గావించెడు, అహీన =తక్కువ కాని, దాన=దానములయందు, నిరూఢ=రూఢముచేయుం, ఉజ్జ్వల = స్పష్టమయిన, పత్రికుఁడు=దానపత్రములు గలవాఁడు, అతఁడు = ఆమంత్రి, సన్మాన్యుఁడుగాక, యల్పుఁడే!

తా. ఆగోపాలమంత్రి తనపూర్వులకంటె బుద్ధిమంతుఁడను పేరు వడసెను. బ్రాహ్మణులకు భూదానాదిదానములు చేయుచుండెను.

ఆ. సరభసముగఁ బూని పరులజీవనములు
పిండి ప్రోలివారి నిండువేడ్క
నొందఁ జేసె నాతఁ డుదయించినది మొద
ల్గాఁగ నతని నెన్నఁగా వశంబె. 5

రాఘు.—అతఁడు, ఉదయించినది మొదల్గాఁగక్ = పుట్టినది మొదలు కొని, సరభసముగక్ =వేగముతో, పూని=పట్టుపట్టి, పరులజీవనములు=శత్రు

ప్రాణములను, పిండి=పిండిపైచి, ప్రోలివారిన్=పురవాసులను, నిండువేడ్కన్ొందఁజేసెన్=మిక్కిలి యానందింపఁజేసెను. అతని, నెన్నఁగా, వశంబె!

తా. శత్రువులను సంహరించి జనులను సంతోషపెట్టుటకే యాతఁడు పుట్టినదిమొదలు యత్నించెను.

లక్ష్మ.—సరభసముగ=సంతోషముతో, పూని, పరులజీవనములు=అన్యులజీవనములను, పిండి ప్రోలివారిన్, నిండువేడ్కన్, ఒందఁజేసెను, (పుట్టినది మొదలు చేసికొని) అతని, నెన్నఁగా, వశంబె, పొగడఁ దరముకాదని భావము.

తా. గోపాలమంత్రి పుట్టినదిమొదలు, పిండి ప్రోలివారిని యితరులను సంతోషపెట్టెను.

క. గణుతింతు రెపుడు నాతని
గుణములు సత్కృతులలోను గోవిదులు సుధీ
గణకవితతులందున ను
ల్బణతం గనువిద్యల న్వలంతియగుటచేన్. 6

రాఘ.—కోవిదులు = విద్వాంసులు, సుధీగణకవితతులందునన్ = విద్వత్కవిసముదాయమునందును, ఉల్బణతంగనువిద్యలన్ = అతిశయించిన విద్యలయందు, వలంతియగుటన్=సమర్థుఁడగుటను, అతనిగుణములు=ఆ దశరథునిగుణములు, సత్కృతులలోన=రామాయణాది సత్కావ్యములలో, ఎపుడున్=ఎల్లకాలమును, గణుతింతురు=ఎన్నుదురు.

తా. దశరథుఁడు విద్యావంతుఁ డని యాతని గుణములను రామాయణాదిగ్రంథములలోఁ బొగడుచుండిరి.

లక్ష్మ.—కోవిదులు, సుధీ...లందున్ - సుధీ=మంచిబుద్ధిగల, గణకవితతులందున్=కరణముల సముదాయములోను, సత్కృతులలోను=యోగ్యులగు నేర్పరులలోను (సత్ + కృతులు), "సత్యేసాధౌవిద్యమానే ప్రశస్తేభ్యర్హితేచసత్" అని యమరము. ఆతనిగుణములు = ఆగోపమంత్రిగుణములు, ఎపుడును, గణుతింతురు. ఏల? ఉల్బణతంగనువిద్యలన్, వలంతి, యగుటచేతన్—

తా. బుద్ధిమంతు లగుకరణములలోఁ, యోగ్యజనులలో నధికుఁడనియూ గోపాలమంత్రి గుణములను గొనియాడుచుందురు.

భుజంగప్రయాతము. హరించెం దగన్ దుర్జనాత్యానురక్తిన్
భరించెన్ రమానాథపాదాబ్జభక్తిన్
వరించెన్ జనంబెల్ల వర్ణించుయుక్తిన్
ధరించె న్మహామంత్రతంత్రాదిశక్తిన్. 7

తా. దుర్మతుల యతిశయమును హరించెను. విష్ణుభక్తిని భరించెను. జనులందఱుఁ దన్నుఁ బొగడునట్టియుపాయమును గలిగియుండెను. మంత్రతంత్రములయొక్క శక్తిని ధరించెను.

ఈపద్యమున రెంటికి సమానార్థము.

గీ. అతఁడు రాజమందారాచ్ఛవితతకీర్తి
వంశశుక్తిముక్తామణి వరుస శోభఁ
గ్రాలువారి ముగురఁ గాళికాసమాన
వేణికల సమ్మదం బొప్పఁ బెండ్లియాడె. 8

రాఘ.—రాజమందారాచ్ఛవితతకీర్తి-రాజ=చంద్రునివలె, మందార=కల్పవృక్షమువలెను, అచ్ఛ=స్వచ్ఛమైన, వితత=విస్తారమైన, కీర్తి=యశస్సుగలవాఁడు, వంశశుక్తిముక్తామణి=కులమను ముత్తెపుఁజిప్పకు మణియుఁ (ఐన), అతఁడు=ఆదశరథుఁడు, కాళికాసమానవేణికలన్=మేఘపఙ్క్తితో సమానమైన జడలుగలవారిని, శోభఁగ్రాలువారిన్=సౌందర్యముచేఁ బ్రకాశించువారిని, ముగురన్=ముగ్గురు కన్నెలను, వరుసన్=క్రమముగా, సమ్మదంబొప్పన్, పెండ్లియాడె. "మేఘజాలేపి కాళికా" యని యమరము.

తా. ఆదశరథుఁడు యశస్సు, సత్కులము, సౌందర్యము గల ముగ్గురు కన్యలను బెండ్లియాడెను.

లక్ష్మ.—అతఁడు=గోపాలుఁడు, రాజమన్=రాజమ్మయనుదాని, తారాచ్ఛ=నక్షత్రములవలె స్వచ్ఛమైన (ముత్యాలవలె నని యైన)దానిని, వితతకీర్తి

వంశశుక్తికా-వితత=ప్రసిద్ధమైన, కీర్తి=కీర్తియను నింటిపేరుగల, వంశ=కులము నెడు, శుక్తి=ముత్తెపుఁజిప్పను, ముక్తామణివరుసకా=ముత్తెముభంగిని, శోభఁ గ్రాలు=శోభయతిశయించిన, వారిము... వేణికకా-వారిముక్కా=మేఘములయొక్కయుం, ఉరగ=సర్పములయొక్కయుం, అళికా=పఙ్క్తితో, సమాన=సమానమైన, వేణికకా=జడగలదానిని, సమ్మదంబొప్పఁ బెండ్లియాడెకా=సంతోషపూర్వకముగ వివాహము చేసికొనియెను.

తా. గోపాలమంత్రి, కీర్తియనునింటిపేరుగలవారి వంశమాణిక్యమయిన రాజమ్మ యను సుందరాంగిని వివాహము చేసికొనియెను.

వ. మఱియు. 9

అర్థము రెంటికి సమానము.

సీ. సరసరామాజనవరకోసలేశజ,
యాత్మహర్షముగ మాటాడు మనుజ
గైక రమ్మా నను గదియించి మది నాత్మ,
భూలీలఁ బ్రోవు మం చోలిఁ బల్కు
స్తోత్రార్హభావ సుమిత్రాబ్జనయన న,
న్నాదరించు మటంచు నాశ్రయించు
నట్లు రహస్యంబునం దాత్మదేవుల
నిష్టార్థసిద్ధికై యెపుడు వేఁడు
గీ. ననఘుఁ డతఁ డజసంతతిఘనుఁడు ధైర్య
మునను గాంభీర్యమున నీతి భూతిఁ గీర్తి
మూర్తి మానమునను దానమున ద్యుతి మతి
శాంతి దాంతి నరయ నెందు సవతులేక. 10

రాఘ.—సరస...లేశజ-సరస=రసికురాండ్రయిన, రామాజన=స్త్రీలకో, వర=శ్రేష్ఠురాలవైన, కోసలేశజ=కోసలరాజపుత్త్రీ! ఆత్మహర్షముగ=మన

ప్పునసంతోషముగ, మాటాడుము=పల్కుము, అనును = కోరును. కైక=కేకయరాజపుత్త్రి! రమ్మా=ఇందురమ్ము, ననున్, కదియించి = కౌఁగిలించి, మదిన్, ఆత్మభూలీలన్ = మన్మథలీలయందు, ప్రోవుము=రక్షింపుము. అంచున్, ఓలి=వరుసఁగా, పల్కున్=అనును. స్తోత్రార్హభావ=స్తుతింపఁదగినభావముగల, సుమిత్రాబ్జనయన = సుమిత్త్రయను సుందరి, నన్ను, ఆదరించును. అటంచున్, ఆశ్రయించున్=చేరును. అట్లు, రహస్యంబునందు, ఆత్మదేవులన్=తనభార్యలను, ఇష్టార్థసిద్ధికై=కోరికఁ దీరుటకై, ఎపుడున్, వేఁడున్, అనఘుఁడు = పాపరహితుఁడు, అతఁడు (దశరథుఁడు), అజసంతతి = అజమహారాజు కొడుకు, ఘనుఁడు=గొప్పవాఁడు, ధైర్యమునను, గాంభీర్యమున, నీతిన్, భూతిన్=ఐశ్వర్యమున, కీర్తిన్, మూర్తిన్=ఆకారమున, మానమునను=పౌరుషమున, దానమున, ద్యుతిన్=కాంతిచే, మతిన్=బుద్ధిని, శాంతిన్=కామక్రోధాదిరాహిత్యమున, దాంతిన్=తపఃక్లేశాదులనోర్చుటయందు, అరయన్=వెదుకఁగా, ఎందున్=ఏతావునను, సనతులేక=ఈడు లేనివాఁడుగానుండి (వక్ష్యమాణవచనముతో నన్వయము).

తా. దశరథుఁడు కౌసల్యా నాతో సంతోషముగ మాటాడుము. కైకా నన్ను గదియుము. సుమిత్త్రా నన్నాదరించు మని రహస్యమున భార్యలను వేఁడును. ధైర్యగాంభీర్యదానాదుల నతని కొదుబు సమానులు లేరు.

లక్ష్మ.—సరస=సరసుఁడా! రామా! జనపర=రాజా! కోసలేశ! జయాత్మ = జయస్వభావముగలవాఁడా! ఆత్మహర్షముగ మాటాడుము అనును. కై = చేయి, కరమ్ము = చేయిని, అనను = అనునట్లు, కదియించి = కూర్చి, మదిని, ఆత్మభూ=బ్రహ్మదేవుఁడా! లీలఁ బ్రోవుము = విలాసముగా రక్షింపుము. అంచు, ఓలిన్, పల్కున్=కొనియాడుననుట. స్తోత్రార్హభా=స్తుతించుట కర్హమైనకాంతిగల, వసుమిత్త్రాబ్జనయన = అగ్నియు, సూర్యుఁడు, చంద్రుఁడును నేత్రములు గలవాఁడా! నన్నాదరించుమటంచున్, ఆశ్రయించున్ = శివుని భజించును. (వసు=అగ్ని, మిత్త్ర=సూర్యుఁడు, అబ్జ=చంద్రుఁడు) "దేవభేదేన లే రశ్మౌవసుః" అమరము. అట్లు, రహస్యంబునన్ = మనస్సులోననుట. ధ్యాన

విశేషమునందు, ఆత్మదేవుల౯ = తనయిష్టదేవతలను, అజసంతతిఘనుఁడు = బ్రాహ్మణశ్రేష్ఠుఁడు (అజ=బ్రహ్మ, సంతతి=కులము), ఇష్టార్థసిద్ధికై, ఎపుడు౯, వేఁడు౯, అతఁడు, అనఘుఁడు, ధైర్యమునను......నెందునవతులేక. (ముందఱికన్వయము.)

తా. గోపాలరామా! నన్ను రక్షింపుము. బ్రహ్మదేవుఁడా! కరుణింపుము. ఈశ్వరా! యాదరింపుము. అని యాత్మదైవతములను బ్రార్థించును. ఎందును నతని కితరు లీడురారు.

వ. ఇవ్విధంబున నిచ్ఛానువర్తనంబులు బ్రవర్తిల్లుచు నొక్కనాఁడు. 11

దీనియర్థము రెండుపక్షముల స్పష్టము.

చ. అతులితరూపనిర్జితసుమాంబకుఁ డాతఁడు సర్వలోకస
మ్మతిని సుమంత్రముఖ్యు లగుమంత్రులగోష్ఠి గురూపదేశసం
గతిఁ దనయాలినొందు మదిఁ గాంక్ష దనర్చి సదధ్వరక్షణా
దృతినిబురోహితున్సుమతిధీరుని శాంతవరుం బ్రియాన్వితున్.

రాఘ.—అతు...సుమాంబకుఁడు - అతులిత = ఉపమానరహితమైన, రూప = సౌందర్యముచే, నిర్జిత = జయింపఁబడిన, సుమాంబకుఁడు = పుష్పాస్త్రుఁడు (మన్మథుఁడు) గల, ఆతఁడు = దశరథుఁడు, సుమంత్రముఖ్యు లగు మంత్రులగోష్ఠి౯, గురూపదేశసంగతి౯ = వసిష్ఠోపదేశమున, సర్వలోకసమ్మతిని = సర్వజనుల సమాధానముతో, తనయాలినొందు = పుత్రసముదాయమును గనునిమిత్తమై, సదధ్వరక్షణాదృతిని-సత్ = శ్రేష్ఠమైన, అధ్వర = యజ్ఞమనెడు, క్షణ=ఉత్సవమునందలి, ఆదృతిని = ఆదరణముచే, పురోహితు౯-పురా = ఇంతకుముందే, ఊహితు౯ = ఊహింపఁబడియున్న, శాంతవరు౯ = శాంతాదేవీభర్తయైన ఋష్యశృంగుని, ప్రియాన్వితు౯ = భార్యాసహితుని.

తా. ఆదశరథుఁడు సుమంత్రాదిమంత్రులతో నాలోచించి సంతానము కలుగుటకై యొకయజ్ఞము చేయవలయు ననిని శాంతపెనిమిటి యగు ఋష్యశృంగుఁడను మునీంద్రుని (పిలిచెను).

లక్ష్మ.—ఆతఁడు = గోపాలమంత్రి, అతులితరూపనిర్జితసుమాంబకుఁడు, సుమంత్రముఖ్యులగు=సుష్ఠువులైన యాలోచనములు ముఖ్యముగాఁ గలిగిన, మంత్రులగోష్ఠిన్ = నియోగుల గోష్ఠిలో (గోష్ఠి=సభ), గురూపదేశసంగతిన్=గురువులుపదేశించినరీతిని, తనయాలిన్=తనభార్యను, ఒందు=పొందుకొఱకు, సదధ్వరక్షణాదృతిని-సదధ్వ=మంచిమార్గముగలవానిని, రక్షణ=రక్షించుటయందైన, ఆదృతిని=ఆదరణముచే, శాంతవరున్ = శాంతులలో శ్రేష్ఠుఁడయిన, ప్రియాన్వితున్ = ఇష్టముతోఁ గూడిన, పురోహితున్ = పురోహితుని.

తా. పెద్దలు చెప్పినరీతిని, తనవారియనుమతిపై పునస్సంధాన కార్యము జరగించుకొన వలయునని శాంతుని బుద్ధిమంతుని బురోహితుని (బిలిపించెను.)

వ. ప్రార్థనాపూర్వకంబుగా రప్పించి యతనికిం దగువిధంబునం
బూజలొనర్చి. 13

అర్థము రెండింటికి స్పష్టము.

ఉ. ఆప్తత గానిపింపఁ దనయాశయముం దెలియంగఁ జేసి త
త్ప్రాప్తికిఁ దొల్తనోయనఘభవ్యశుచిక్రియయుష్మదాత్మని
క్షిప్తములైనమంత్రములఁ జేయుముమన్యువుఁ బాపహారి ధ
ర్మాప్తినొనర్ప నాకుగురువారయనీవనుటంచుఁ బల్కుచున్.

రాఘ.—ఆప్తత = స్నేహభావము, కానిపింపన్ = తోఁచునట్లు, తనయాశయమున్ - (తనయ+ఆశయము) తనయ=పుత్రులను గూర్చిన, ఆశయమున్ = అభిప్రాయమును, తెలియంగఁ జేసి, తత్ప్రాప్తికిన్=ఆతనయులు కలుగుటకు, తొల్తన్ = ప్రథమమున, ఓయనఘ, భవ్యశుచిక్రియన్ - భవ్య=ఉత్తమమైన, శుచిక్రియన్=అగ్నికార్యము (హోమము మొదలైనది), యుష్మదాత్మనిక్షిప్తములైన మంత్రములన్ - యుష్మత్ = నీయొక్క, ఆత్మ=మనస్సులో, నిక్షిప్త = ఉంచఁబడిన, మంత్రములన్ = మంత్రములచేత, మన్యువున్ = యజ్ఞమును, చేయుము. పాపహారి = పాపమునడంచి,

ధర్మాప్తినొనర్పన్ = ధర్మమును బొందునట్లొనర్చుటకు, నాకు, అరయన్, గురువు, నీవ=నీవే, అటంచున్, పల్కుచున్.

తా. ఋశ్యశృంగమునీంద్రా! మీరలే నాకు గురువులు, పుత్రులు కలుగునట్లనుగ్రహించి యొక పాపహారియైన యజ్ఞకార్యమును జేయుం డని కోరెను.

లక్ష్మ.—ఆప్తత, కానిపింపన్, తనయాశయమున్ = తనయభిప్రాయమును (తన + ఆశయము) దెలియంగఁ జేసి, తత్ప్రాప్తికిన్ = తనయభిప్రాయమును పొందుటకు, తొల్తన్, ఓయనఘ = ఓపాపరహితుఁడా! భవ్యశుచిక్రియన్ = ఔపాసనాదికమును, మన్యువుఁబాప = కోపమును బోఁగొట్టుకొఱకు, హారిధర్మాప్తిన్ = మనోహరమైన పుణ్యప్రాప్తిని, ఒనర్పన్ = ఒనరించుటకు, యుష్మదాత్మ...మంత్రములన్, జేయుఁము ఆరయ, నాకు, గురువు, నీవ, యటంచున్, పల్కుచున్.

తా. గోపాలమంత్రి పురోహితునితోఁ దనయభిప్రాయముం జెప్పి ఔపాసనాదిక్రియలు చేయించుమనియెను.

వ. అతని నొడంబఱిచి. 15

అర్థము రెండుతావుల స్పష్టము.

గీ. తదనుమతి నొక్కశుభముహూర్తమున దార
సహితముగఁ బ్రాతమంగళస్నాన మొగి నొ
నర్చి సముచితకృత్యమంతయును నడపె
శుచిగురుసపర్య మున్నుగాఁ బ్రచురవిధిని. 16

రాఘ.—తదనుమతిన్ = ఋశ్యశృంగునియిష్టము ననుసరించి, ఒక్కశుభముహూర్తమున, దారసహితముగన్ = భార్యలతోఁ గూడ, ప్రాత మంగళస్నానము, ఒగిన్ = క్రమముగ, ఒనర్చి = చేసి, ప్రచురవిధిని = ప్రకటప్రకారముగ (స్పష్టముగ), శుచిగురుసపర్యమున్నుగాన్ = శుచిర్భూత

న్, గురుపూజ మొదలుగాని, కృత్యము=చేయఁదగినదానిని, అంతయున్,నడపెన్=జరగించెను.

తా. ఋష్యశృంగుఁడు చెప్పినట్లు శుభముహూర్తమున మంగళస్నానముచేసి భార్యలతోఁ గూడి దానికిఁదగినవిధానము నడపెను.

లక్ష్మ.—తదనుమతిన్=ఆపురోహితునియిష్టముచొప్పున, శుచిగురుసపర్యమున్నుగాన్-శుచి=అగ్నిహోత్రుని, గురు=గురుని, సపర్య=పూజ, మున్నుగాన్=ముందుగా, తక్కినది సామాన్యముగానున్నది.

తా. ఒక్కసుముహూర్తమునఁ బురోహితుఁడు చెప్పినట్లు భార్యలతోఁ గూడ, స్నానముచేసి యగ్నికార్యాదు లొనర్చెను.

వ. తదనంతరంబ. 17

సీ. శాంతాంచితద్విజసన్మనూజ్జ్వలఘనా,
ధ్వరచితగతివిభావసుఁడు వెలుఁగ
నప్పుడు తన్మధ్యమందుండి దివ్యభూ,
షణభూషితుఁడు సులక్షణయుతుండు
నగుచు నొప్పారుకృష్ణాభిఖ్యఁ దగుదివ్య,
పురుషుఁడు దృష్టిగోచరత నొంద
నంత నాగోపాలుఁ డతిభక్తిఁ గేల్మోడ్చు,
చున్నవరవిభాప్రసన్నమూర్తి
ఆ. భవ్యపరమభక్తపాత్రి కాలసదరు
శ్రీకరస్థిత శుభకృద్గతియను
గుణమహిమయుతుండు గురుబుద్ధి యాతఁడు
హితతఁ జేరి పేర నతనిఁ బిలిచె. 18

రాఘు—శాంతాం—గతి-శాంతాంచితద్విజ=శాంతాదేవితోనొప్పుచుండినఋష్యశృంగునియొక్క, సన్మనూజ్జ్వల=సన్మంత్రములచేఁ బ్రకాశిం

చెడు, ఘనాధ్వర=పుత్రకామేష్టియందు, చితగతి=వ్యాపించినగతిగల, విభావసుఁడు=అగ్నిహోత్రుఁడు, వెలుఁగన్, అప్పుడు, తన్మధ్యమందుండి=ఆయగ్నిలోనుండి, కృష్ణాభిఖ్యుఁడగు=నీలవర్ణముగల, దివ్యపురుషుఁడు = ప్రాజాపత్యపురుషుఁడు, దివ్యభూషణభూషితుఁడు, సులక్షణయుతుండు, దృష్టిగోచరతనొందన్=కనఁబడఁగా, అంతన్, ఆగోపాలుఁడు=నరపాలుఁడు, అతిభక్తిన్=మిక్కుటమైనభక్తితో, కేల్మోడ్చుచున్నన్=నమస్కరించుచుండఁగా, నవవిభా ప్రసన్నమూర్తి=శ్రేష్ఠకాంతిచే నిర్మలమైనయాకారముగల, భవ్య...స్థితి-భవ్య=శుభప్రదమైన, పరమభక్తపాత్రికా=పరమాన్నపాత్రతో (భక్తం=అన్నము, పరమ+భక్త=పరమాన్నము), "భిస్సా స్త్రీ భక్తమంధోన్న" అమరము. లసత్=ప్రకాశించుచున్న, ఉరుశ్రీ=గొప్పశోభకల, కరస్థితి=చేతులయొక్కస్థితిగలిగినట్టియు, శుభకృద్గతి=శుభముచేసెడునడకగలిగినట్టియు, అనుగుణమహిమయుతుఁడు=తగినమహిమతోఁగూడినట్టియు, గురుబుద్ధి=శ్రేష్ఠబుద్ధిగల, ఆతఁడు=అప్పురుషుఁడు, హితతన్=స్నేహభావముగ, చేరి=సమీపించి, పేరన్=పేరుపెట్టి, (దశరథుఁడాయని) అతనిన్, పిలిచెను.

తా. ఋష్యశృంగుఁడు చేయించుయజ్ఞమునం దగ్ని ప్రజ్వరిల్లుచుండ నందుండి యొకదివ్యపురుషుఁడు నల్లనిమేనివాఁడు వెలువడెను. దశరథుఁ డాతనికి భక్తిపూర్వకముగ నమస్కరించుచుండఁగా నొకపాయసపాత్రఁ జేతఁ బట్టుకొని యాదివ్యపురుషుఁడు దశరథునిఁ బిలిచెను.

లక్ష్మ.—శాంతాం...గతి-శాంతా=శాంతముచే, అంచిత=పూజ్యులైన, ద్విజ=బ్రాహ్మణుల, సన్మను=సన్మంత్రములచే, ఉజ్జ్వల=ప్రకాశించెడువాఁడుకావున నే, ఘనాధ్వ=అంతరిక్షమందు, రచితగతి=చేయఁబడిననడకగల, విభావసుఁడు=సూర్యుఁడు, వెలుఁగన్, అప్పుడు, తన్మధ్యమందుండి=ఆసూర్యమండలములోనుండి, ఒప్పారు, కృష్ణాభిఖ్యుఁడగు=కృష్ణనామముగల, దివ్యపురుషుఁడు=నారాయణమూర్తి, దివ్యభూషణభూషితుఁడు, సులక్షణయుతుఁడు, అగుచు, దృష్టిగోచరతనొందన్, అంతన్, గోపాలుఁడు=గోపాలమంత్రి, అతిభక్తిన్, కేల్మోడ్చుచున్, నవ...మూర్తి-నవ=నూతనమైన, రవిప్రభా=సూర్యకాంతియు గెడు,

ప్రసన్నమూర్తి=నిర్మలమైన దేహముకలవాఁడా! భవ్యపరమభక్తపా-భవ్య=శుభులైన, పరమ=ఉత్కృష్టులైన, భక్త=భక్తులను, పా=పాలించువాఁడా! త్రికా...స్థితి-త్రికాల=మూఁడుకాలములయందు, సత్, ఉరు, శ్రీకర=శుభకరమైన, స్థితి=ఉనికిగలవాఁడా! శుభకృద్గతి=శుభప్రదగమనముగలవాఁడా! అను=అనునట్టి, గుణమహిమయుతుఁడు=గుణమహిమతోఁ గూడుకొనినట్టియు, గురుబుద్ధి=బృహస్పతిబుద్ధివంటిబుద్ధిగల, అతఁడు=గోపాలుఁడు, హితత్వశౌరి, పేరను, అతని=నారాయణమూర్తిని భజించెను.

తా. సూర్యబింబము ప్రకాశించుచుండఁగా నాబింబమధ్యమున గృష్ణనామముగల యొక్క దివ్యభూషణభూషితుఁడైనపురుషుఁడు తనకన్నులకుఁ బొడకట్ట, గోపాలమంత్రి నమస్కారము చేయుచు, ఓప్రసన్నమూర్తీ! భక్తపాలక! శుభకర! మహిమాన్వితా! యని (సూర్యమండలవర్తియైన) నారాయణుని స్తుతించెను.

క. శ్రీపాయసంబుతోడుత
నేపగుకల్యాణపాత్రి మిదె కొను మం
చోపిక నొసంగె నతివాం
ఛాపూరణకారణముగ సరసోక్తులతోన్. 19

రాఘ.—శ్రీపాయసంబుతోడుతన్=శోభాయుక్తమైనపరమాన్నముతో, ఏపగు=హెచ్చయిన, కల్యాణపాత్రము=సువర్ణపాత్రము, ఈవు=నీవు, ఇదె=ఇదిగో, కొనుము=పుచ్చుకొమ్ము. అంచు=అనిపలుకుచు, ఓపికన్, అతివాం...ముగ-అతి=విస్తారమైన, వాంఛా=కోరికను, పూరణ=పూర్తిచేయుటకు, కారణముగ, సరసోక్తులతోన్, ఒసంగెను.

తా. పరమాన్నముతో నిండినయొకబంగారుగిన్నెను, ఇదిగో నీవు పుచ్చుకొమ్మని దశరథునికోరిక తీరుటకుఁ గారణమయినదాని ప్రాజాపత్యపురుషుఁడిచ్చెను.

లక్ష్మ.-శ్రీపా=లక్ష్మీపతీ! యసంబుతోడుతన్=కీర్తితో, ఏపగు, కల్యాణపాత్రము=శుభమునకు యోగ్యమైనవాఁడవు, "యోగ్యభాజనయోః పాత్రం"

అమరము. ఈవు, ఇదె, కొనుమంచున్, ఓశ్రీశ, నతిన్=నమస్కారమును, వాంఛాపూరణకారణముగన్, సరసోక్తులతోన్, ఒసంగెన్.

తా. ఓలక్ష్మీపతీ! శుభాకరుఁడవు. ఇదె స్వీకరింపు మని గోపాలమంత్రి యాతనికిఁ దనకోర్కులు నెఱవేఱుటకై నమస్కారము చేసెను.

వ. అట్లొసంగి మఱియు నిట్లనియె. 20

అర్థము తేటస్పష్టము.

క. అలయకమున్ బాయసమున్
లలితామృతమూర్తినిన్ ఘనశ్యామలు భా
మలు సేవింపఁగ నిమ్మిఁక
నలఘుమతిన్ దీనఁ గోర్కులన్నియు నమరున్. 21

రాఘ.—అలయకమున్=అలయకమునుపు (ప్రాతఃకాలమందు), లలితామృతమూర్తినిన్-లలిత=సుందరమైన, అమృతమూర్తినిన్=అమృతస్వరూపమైన, పాయసమున్=పరమాన్నమును, ఘనశ్యామలు = మంచిపయస్సుగల, భామలు=స్త్రీలు (కౌసల్యాదులు), సేవింపఁగన్=భుజించుటకై, ఇమ్ము, ఇఁకన్=ఇంకమీఁద, అలఘుమతిన్=యోగ్యమైనమనస్సుతో, దీనన్=ఈపాయసముతో, కోర్కులన్నియున్, అమరున్=ఒనగూడును.

తా. అమృతస్వరూపమైనయీపాయసమును నీభార్యలకుఁ బ్రాతఃకాలమందు భుజింప నిమ్ము. దీనివలన నీకోర్కులు సిద్ధించును.

లక్ష్మి.—అల...బాయన్-అల=ఆ, అకమున్=పాపమును, పాయన్=పాపుకొనుటకు "అకంపాపే దుఃఖేన" అని విశ్వప్రకాశము. సమున్=సముఁడవైనట్టియు, లలితామృతమూర్తిన్=సుందరమైన మోక్షస్వరూపుఁడవైనట్టియుం, ఘనశ్యామలున్=మేఘముభంగి శ్యామల (నీల) వర్ణుఁడవైనట్టియుం, భామలున్-భా=కాంతిచే, అమలున్=స్వచ్ఛమైనట్టియుం, నిన్=నిన్ను, సేవింపఁగ నిమ్ము=కొలువనిమ్ము, "అలఘుమతిన్, దీనన్=ఈసేవవలన, కోర్కులన్నియుం, అమరున్=సమకూరును.

తా. పాపపరిహారమునకై యమృతస్వరూపుండవైన, మేఘవర్ణముగల కాంతియుతుని నిన్ను నాకోర్కులు ఫలించునిమిత్తమై నన్ను సేవింపనిమ్ము.

గీ. అనుచుఁ బలికి యాతఁ డక్షిగోచరుఁడుగాఁ
కుంటఁ దెలిసి యజకులోద్వహుండు
గురుతరప్రతిభుఁడు గోపాలుఁ డప్పుడు
వేడ్కతోడ నొక్కవెరవు పట్టె. 22

రాఘ.—అనుచున్, పలికి, అతఁడు=ఆదివ్యపురుషుఁడు, అక్షిగోచరుండు, కాకుంట=కనఁబడక పోవుటను, తెలిసి=తెలిసికొని (అంతర్ధానమగుటఁ గనిపెట్టి), గురుతరప్రతిభుఁడు=గొప్పదైన ప్రభావముగలిగిన, గోపాలుఁడు=జనపతియగు, అజకులోద్వహుండు=దశరథుఁడు, అప్పుడు, వేడ్కతోడన్, ఒక్క వెరవు=ఒకయుపాయమును, పట్టె.

తా. ఇట్లని చెప్పి యాదివ్యపురుషుఁ డంతర్ధానము నొందిన, దశరథుఁడు సంతోషముతో.

లక్ష్మ.—అనుచున్, పలికి, అతఁడు=ఆనారాయణమూర్తి, అక్షిగోచరుఁడుగాకుంటఁ దెలిసి, గురుతరప్రతిభుఁడు, అజకులోద్వహుఁడు=బ్రాహ్మణశ్రేష్ఠుఁడు, గోపాలుఁడు=గోపాలమంత్రి, అపుడు, వేడ్కతోడన్, ఒక్కవెరవు పట్టె.

తా. ఇట్లని గోపాలుఁడు స్తుతించి సూర్యబింబములోని నారాయణుఁడు కనఁబడకుండుటఁ దెలిసికొని.

క. వెలయ మనం బాయసమున్
లలి సామాదిప్రియకరలలితామ్నాయో
క్తుల కేకయసంభవ కిం
పలరు రసజ్ఞ కమృతంబునట్టు లొసంగున్. 23

రాఘు.—వెలయన్=ప్రకాశించునట్లు, మనన్=మన్నెదురౌ ఆకు,పాయసమున్, లలి=మిక్కిలి, సాను=సగము, ఆదిప్రియకు = మొదటిభార్యకు (కౌసల్యకు), అర=సగము, లలితా...నందనకున్-లలిత=ఒప్పుచున్నందు, ఆమ్నాయోక్తుల=సంప్రదాయవాక్యములుగల "ఆమ్నాయస్సంప్రదాయః" అమరము. కేకయనందనకు = కైకకు, ఇంపలరు, రసజ్ఞకు = జిహ్వకున్, అమృతంబునట్టు లొసంగెన్.

తా. పెద్దభార్యకును, కైకకును, జిహ్వకమృతమువంటి రుచిగలపాయసమును బెట్టెను.

లక్ష్మి.—మనంబు=మనస్సు, వెలయన్, ఆయసమున్=అసమానుడు లేని విష్ణుమూర్తిని, లలిన్, సామాది... క్తులకు - సామాది=సామ వేదము మొదలగు, ప్రియకర=ప్రియముంగావించు,లలిత=మనోహరములైన,ఆమ్నాయోక్తులకు=శ్రుతివాక్యములకు, ఏక యనన్=ముఖ్యమైనది యనునట్లుగ, తనకు ఇంపలరురసజ్ఞకు, అమృతంబునట్టులొసంగున్ (స్తుతిచేసెననుట.)

తా. సంతసముచే నాయసమానుఁడైనవిష్ణుదేవుని సామాదివేదోక్తులచే తననోటి కమృతప్రాయమైన స్తోత్రము గావించెను.

వ. అట్లొసంగి యంతలోన మఱియొకతలంపు పుట్టుటయుం ద దధీముఖుండై యిట్లనియె. 24

అర్థము రెంటికిని స్పష్టము.

మ. నలి దేవుల్మగు రేకమైన మిము నానందంబుగాఁ జూడ నేఁ
దలఁతుం గావున గోతులారహితతం దద్దివ్యసద్భక్తరా
సులలోనం దగనుంచిసాములు బుధస్తుత్యస్థితుల్మీరు వే
డ్కలమీఱంగసుమిత్రభద్రపదమెక్కం జేయుట ర్థాంబగున్.

రాఘు.—నలి=మిక్కిలి, దేవుల్మగురు=భార్యలుముగ్గురును,ఏకమైనన్=భేదభావము లేకయుండిరేని, మిమున్, ఆనందంబుగాఁ జూడ నేఁ దలఁతున్

గావున, గోకులారా = ఓ స్త్రీలారా! హితతన్ = ఇష్టము చేత, తద్ది... లోనన్ - తత్ = ఆ, దివ్య = దేవతాసంబంధమైన, సద్భక్తరాసులలోనన్ = శ్రేష్ఠమైన పరమాన్నపు ముద్దలలో, స్థాములు = సగములు, తగనుంచి, బుధస్తుత్యస్థితుల్ = పండితులు స్తుతింపఁదగిన స్థితులుగల, మీరు, వేడ్కల, మీఱంగ, భద్రపద = శుభములకు స్థానమైన, సుమిత్రన్ = సుమిత్రాదేవిని, మెక్కంజేయుట = భక్షించునట్లుల చేయుట, అర్హాంబగున్ = తగును.

తా. నాభార్యలైనమీరు ముగ్గురు నొక్కటిగా మెలఁగుట నా కెంతయు నిష్టము కావున, మీకు నే నిచ్చినపాయసములోని సగము సగము భాగములు సుమిత్రకుఁ గూడఁ బెట్టుఁ డని దశరథుఁడు కౌసల్యను కైకను గోరెను.

లక్ష్మి.—నలి, దేవుల్లుగురేకమైనమిమున్ = త్రిమూర్త్యాత్మకమైనమిమ్మును, ఆనందంబుగాఁ జూడనేఁదలఁతున్, గో = భూమియందు, కులారహితతన్ = సామ్యము లేనట్టుగా, తద్దివ్యసద్భక్తిరాసులలో = ప్రసిద్ధమైన భక్తసముదాయమునందు, నన్ = నన్ను, తగనుంచి, సాములు = స్వాములు, బుధస్తుత్యస్థితుల్ మీరు, సుమిత్రభద్రపదము - సు = శ్రేష్ఠమైన, మిత్ర = సూర్యునియొక్క, భద్రపదము = శుభస్థానమును, ఎక్కంజేయుట = ఎక్కునట్లుగానించుట, అర్హాంబగున్.

తా. త్రిమూర్త్యాత్మకమైనమిమ్ము నేఁ జూడఁ గోరెదను. ఈభూలోకమున, ననుపమానులైనభక్తకోటిలో నన్నుఁ గూడ నొకనిఁగఁ జేర్చుకొని స్వాములవారలు నన్ను సూర్యపదప్రాప్తిని జేయవలయును. అని గోపాలుఁడు స్తుతించెను.

గీ. అనుచుఁ బల్కి యాతఁ డపుడే తదనుమతి
మిళితవాంఛితోక్తికలితుఁ డగుచు
వసతి ననుపమాన పాయసరససుఖా
నుభవదారయుతత శుభత దాల్చె. 26

రాఘ.—అనుచుఁ బల్కి, ఆతఁడు = ఆదశరథుఁడు, అపుడే, తదను... డగుచున్ - తదనుమతిమిళిత = ఆయిద్దఱుభార్యలయిష్టముతో మిళితమైన, వాంఛి

తో౯ కిళలితుఁడగుచుఁ౯, (సుమిత్రకుఁ దమతమపాయసభాగములను బెట్టుటకు సమ్మతింపఁగా) వసతిఁ౯=గృహమునందు, "వసతీ రాత్రి వేశ్మనోః" అమరము. అనుప... యుతశ౯-అనుపమాన=ఉపమానములేని, పాయసరస=పరమాన్నరసమును, సుఖానుభవ=సుఖముగాభుజించిన, దార=భార్యలతో, యుతత౯=కూడుకొనుటచేతను, శుభత౯, తాల్చె౯.

తా. తాను గోరిన ట్లాయిద్దఱును సుమిత్రకుఁ గూడఁ బాయసము బెట్టఁగా, దానిని భుజించిన భార్యలతోఁ గూడి శోభాయుక్తుఁడై యుండెను.

లక్ష్మ.—ఏతదనుమతిమిళిత వాంఛితో౯ కిళలితుఁడు = పూర్వోక్తవాంఛితోక్తితో నొప్పుచున్నవాఁడై, వసతి౯=రాత్రియందు, అనుప.. తత౯—అనుపమ=సాటిలేని, అనపాయి = అపాయశూన్యమైన, పరసుఖానుభవము గలిగిన, దారయుతత౯=భార్యతోనుండుటచే, శుభతదాల్చె౯=శోభిల్లెను.

తా. పూర్వోక్తపాస్తిచే నానందించుచు గోపాలమంత్రి రాత్రులయందు భార్యతో పరసుఖానుభవముల నొప్పుచుండెను.

వ. ఇవ్విధంబున నిష్టవినోదంబుల నుండి కొన్నిదినంబులకు గర్భిణీత్వంబునఁ జెన్నొందుభార్యల సద్రూపంబు గనుంగొని ప్రీతాత్ముండై యుండె నంత. 27

రాఘ.— భార్యల+సద్రూపము, అని పదచ్ఛేదము.

లక్ష్మ.—భార్య+లసద్రూపము, అని తక్కినది సమము సులభము.

శా. ఆరె౯ రాజమహేలలందునను బెద్దైయొప్పుసత్పుణ్య సు
శ్రీరాజద్వరపాదభక్తిఁ గనియె౯ శ్రీరామనామున్నుతుల్
సేరన్ భార్గవు రేణుకాతరుణిపోల్కి౯ భవ్యనానాతప
శ్శ్రీరక్తాత్మమరీచిజాతు నదితిస్త్రీలాగున౯ బాగుగ౯. 28

రాఘ —ఆరె౯=వృద్ధిఁబొందునటుల, రాజమహేలలందునను=రాజస్త్రీలయందు, పెద్దైయొప్పు=జ్యేష్ఠురాలైన, సత్పుణ్య=పుణ్యాత్మురాలు, (కౌసల్య

యనుట) ''మహేంద్రమహిళాపిస్యాత్'' అని ద్విరూపకోశము. సుశ్రీరాజద్వర పాదభక్తిన్ - సు=సౌభాగ్యమైన, శ్రీ=శోభచే, రాజత్=ప్రకాశించెడు, పర=భర్త యొక్క, పాదభక్తిన్=పదభక్తిచేత, శ్రీరామునామున్=శ్రీరాముఁడనుపేరు గలవానిని, సుకులన్ నేరంగనియెన్, భార్గవు రేణుకాతరుణిపోల్కెన్=పరశురాముని రేణుక కనినయట్లును, భవ్య...జాతున్-భవ్య=శుభదమైన, నానాతపశ్శ్రీ=నానావిధ ప్రకాశసంపత్తి కలిగిన, రక్తమరీచిజాతున్ = ఎఱ్ఱనికిరణసముదాయముగలవానిని (సూర్యుని), అదితిస్త్రీలాగునన్, బాగుగన్.

తా. పెద్దభాగ్యమైనకౌసల్య పతిపాదభక్తివలన, శ్రీరాముఁడనుకొమరుని, రేణుక పరశురాము గనినయట్లు అదితి సూర్యుని గనినయట్లు కనియెను.

లక్ష్మి.—ఆరన్, రాజమ=రాజమ్మయను స్త్రీ, హేలలందునను=విలాసములందున, పెద్ద=శ్రేష్ఠురాలై, ఒప్పు=తగునట్టి, సత్పుణ్య...భక్తిన్—సత్పుణ్యసుశ్రీ=పుణ్యముయొక్క శ్రేష్ఠమైనశోభచే, రాజద్వరపాదభక్తిన్=ప్రకాశించు పెనిమిటియొక్క పాదసేవను, మున్=పూర్వము, శ్రీరామరా=లక్ష్మీకాంతవలె, భార్గవు రేణుకాతరుణిపోల్కెన్=జమదగ్ని రేణుకవలె, భవ్యనానా...లాగునన్-భవ్య=శుభకరమైన, నానాతపశ్శ్రీ=నానావిధతపస్సంపత్తియందు, రక్త=ఆసక్తమైన, ఆత్మ=బుద్ధిగల, మరీచిజాతున్=కశ్యపుని, అదితిస్త్రీలాగునన్=అదితివలె, బాగుగన్, నుతుల్ నేరన్, కనియెన్=పొందెను.

తా. గోపాలునిభార్య రాజమ్మ, తన పెనిమిటిని, పూర్వము, లక్ష్మీదేవివలె, భృగుసుతాగ్ని రేణుకవలె, కశ్యపుని అదితివలె సేవించెను.

వ. మఱియును. 29

అర్థము సమము.

క. శ్రీకేకయనందన భ
వ్యాకృతి భరతసుసమాఖ్య నలరుకొమరు ము
ల్లోకములు మెచ్చఁ గాంచెను
శ్రీకరసుమవల్లి తావిరీతిం బ్రీతిన్. 30

రాఘ.—శ్రీకేకయనందన = శోభతోఁగూడినకైకేయి, భవ్యాకృతిన్ =శుభాకారముగల, భరతసుసమాఖ్య నలరుకౌమరున్ =భరతుఁడనుశ్రేష్ఠనామము గలకుమారుని, ముల్లోకములు మెచ్చ, శ్రీకరసుమవల్లి=శోభాయుక్తమైన పుష్పలతికఁగ, తావిరీతిన్ = పరిమళమును వలెనే, ప్రీతిన్ =ప్రేముడిచే, గాంచెను=కనియెను.

తా. కైక, పుష్పఁదీఁగె పరిమళమును గాంచినట్లు భరతుఁడను పుత్త్రుని బడసెను.

లక్ష్మ.—శ్రీకేకయనన్ =సంపత్తికి ముఖ్యమైనది యనునట్టుల, తనభవ్యాకృతిభరతన్ =తనశుభాకారభరణముచేత, సుసమాఖ్యనలరు కౌమరున్-సుసమాఖ్యనలరు = సత్కీర్తిసహితమైన, కౌమరున్ - లేటను (సౌందర్యమును), శ్రీకరసుమవల్లితావిరీతిన్, ముల్లోకములు మెచ్చన్, ప్రీతిన్ =ప్రేముడిచే, గాంచెను=పడసెను.

తా. రాజిమ్మ పతిసేవవలన సంపత్తికి ముఖ్యమైన తనశరీరకాంతిచేత నొకవిధమైన సౌందర్యమును వహించెను.

వ. తదనంతరంబ. 31

స్వప్నము.

మ. గణనాతీతమనోరథాళి స్వకుచాగ్రత్విడ్జితామర్త్యరా
ణ్మణిశుభ్రాస్యజితాబ్జరాజమముహుర్మందాంఘ్రివిన్యాసయై
ప్రణుతింపంబడుచున్ సుమిత్రహితగర్భశ్రీ విశేషాప్తిల
క్ష్మణుశత్రుఘ్నునిఁగాంచెఁబుత్త్రకులసత్సంతోష మేపారఁగన్.

రాఘ.—గణనాతీతమనోరథాళి = లెక్కకుమించిన దౌహృదములు కలిగినట్టియును, స్వకు...రాణ్మణి - స్వ=తన, కుచాగ్ర=చూచుకములయొక్క, త్విట్=కాంతిచే, జిత=జయింపఁబడిన, అమర్త్యరాణ్మణి= ఇంద్రనీలమణులు కలిగినట్టియును, శుభ్రాస్యజితాబ్జరాజమ-శుభ్ర=తెల్లనైన, ఆస్య=ముఖముచే, జిత=జయింపఁబడిన, అబ్జ=పద్మములయొక్క, రాజ=చంద్రునియొక్క, మ= శోభకలిగినట్టియును, సుమిత్ర, ముహుర్మందాంఘ్రివిన్యాసయై-ముహుః=మాటి

మాటికి, మంద=మందమైన, అంఘ్రివిన్యాస=అడుగులుపెట్టునది, ఐ, ప్రణుతింపంబడుచున్=స్తుతింపఁబడుచు, హిత...ప్రాప్తిన్-హిత=ఇష్టమైన, గర్భశ్రీ=గర్భసంపదయొక్క, విశేషప్రాప్తిన్ = అతిశయప్రాప్తిచేత, లక్ష్మణు, శత్రుఘ్నునిన్, పుత్రకుల, సత్సంతోషము = సత్పురుషులకానందము, ఏపారఁగన్=వృద్ధియగునట్లు, కాంచెన్=కనియెను.

తా. అనేకములయినమనోరథములు గలిగి నల్లనైన స్తనాగ్రములు గలిగి నడకమందగించినసుమిత్ర లక్ష్మణుని శత్రుఘ్నుని గనియెను.

లక్ష్మ.—శుభ్రాంశ్వజితాబ్జ=తెల్లనిముఖముచేజయింపఁబడినచంద్రుఁడుగల, రాజమ=రాజమ్మ, సుమిత్ర...ప్రాప్తిన్-సు, మిత్ర, హిత, గర్భశ్రీవిశేషప్రాప్తిన్, లక్ష్మణున్=లక్ష్మీవంతుఁడును, శత్రుఘ్నునిన్ = శత్రునాశకుఁడును, అయిన పుత్రకున్=కొడుకును, లసత్సంతోషమేపారఁగన్, కాంచెన్.

తా. రాజమ్మ, తనబాంధవులకు స్నేహితులకుఁ బ్రియమగునట్లు గర్భముదాల్చి లక్షణవంతుఁడైనయొకకొడుకును గనియెను.

వ. అంత. 33

సీ. కన్నమ్మ కోసలక్ష్మావరసుత ప్రీతి
నిలఁ బురుషోత్తమ కలిగి తనుచు
భయదారి పీవు గోపాలజుండౌట సు
శ్రీకైకవాంఛ రాజిలె నటంచు
భోగీంద్రు నిన్ను నేఁ డీగతిఁ గనుట సు
మిత్ర మోదస్థితి మించె ననుచుఁ
బితృకృతాతిసుకృతోన్నతి వలనురి పురు
షాకృతిహరిపీవయ్యె ననుచు
గీ. నలినియోగులు బుధులు నెన్నఁగ నలుగురు
రూపమున మీఁటి రమలసద్రుచిబలమున

నొప్పెనయ లీల లభివృద్ధి నొంద నెసఁగు
నాయనఘనయశోభానియతు లెదుగఁగ. 34

రాఘ.—పురుషోత్తమ = విష్ణుమూర్తివైన శ్రీరామా! కన్నమ్మ=కన్నతల్లియైన, కోసలక్ష్మాపరసుత=కౌసల్య, ప్రీతిన్, నిలన్=నిలుచుకొనుటకు, కలిగితనుచు=పుట్టితివనియు, సుశ్రీ = మంచిశోభగలభరతుఁడా! భయదారివి-భయ=భయమును, ద=ఖండించు, అరివి=విష్ణుచక్రమైన, ఈవు=నీవు, గోపాలుండౌటన్ = దశరథపుత్రుఁడవౌటచే, కైక = కైకయొక్క, వాంఛ = కోరిక, రాజిలెనటంచున్=ప్రకాశించె ననియును, భోగీంద్రున్=ఆదిశేషుఁడవైన (లక్ష్మణుఁడు), నిన్ను, నేఁడు, ఈఁగతిన్ (పుత్రుఁగాన్), కనుట, సుమిత్ర=సుమిత్రదేవియొక్క, మోదస్థితి = సంతోషము, మించెన్=ఎక్కుడయ్యె, ననుచున్, పితృ...న్నతిన్ — పితృ=తలిదండ్రుల = సుకృత=పూర్వపుణ్యముయొక్క, ఉన్నతిన్ = అతిశయముచే, వలముగి = విష్ణుశంఖము, పురుషాకృతిన్ = పురుషరూపముచేత, హారివి = మనోహరుఁడవైన, ఈవు=శత్రుఘ్నుఁడవైననీవు, నలిని=అత్యంతము, యోగులు = తపస్వులును, బుధులు = దేవతలును, ఎన్నఁగన్=మెచ్చఁగా, నలుగురు=ఆనలుగురుకుమారులు, రూపమున మీఱిరి=చక్కఁదనము గలవారైరి. అమలస్ఫురదిబలమునన్ = స్వచ్ఛమైన దొడ్డతేజస్సుయొక్కసామర్థ్యమున, ఒప్పెనయన్ = సొగసుహెచ్చునట్లు, లీలలభివృద్ధినొందన్=విలాసములభివృద్ధినందునట్లు, ఎసఁగు= ప్రకాశించెడు, ఆ, యనఘ=నిర్దోషమైన, నయ=నీతి, శోభ = శోభలయొక్క, నియతులు=నియమములు, ఎదుగఁగ=వృద్ధిపొందుకొఱకు, అని వెనుకకన్వయము.

తా. కౌసల్యసంతోషమునకై! ఓరామా, విష్ణుమూర్తివి నీవిట్లుపుట్టితివని, కైకవాంఛతీర విష్ణుచక్రమవైనభరతుఁడా! నీవు పుట్టితివని, సుమిత్ర సంతోషించునట్లాదిశేషుఁడా! నీవులక్ష్మణుఁడవై పుట్టితివని, తండ్రి చేసినపుణ్యవశమున విష్ణుశంఖాంశమున శత్రుఘ్నా! నీవు జన్మించితి వని మునీంద్రులు మన్నగువారు స్తుతింప, రూపమున బలమున నసమానులై నల్వురుకొమరు లెదిగిరి.

లక్ష్మ. — కన్నమ్మకు = రాజమ్మకు, ఓసలక్ష్మా=శుభలక్షణసహితుఁడా! వరసుత = జ్యేష్ఠపుత్త్రుఁడా! ప్రీతినిఁక్ = సంతోషస్థితిగాఁ ఇక, పురుషోత్తమ = ఉత్తమపురుషుఁడా! కలిగితి, అనుచున్, భయదారివి = భయమును బోఁగొట్టువాఁడవు,అయిన, ఈవు=నీవు, గోపాలజుండౌటన్ =గోపాలమంత్త్రికిఁ పుత్త్రుఁడవౌటచే, సుశ్రీకైక - సుశ్రీ = సుసంపత్తిగలవారిలో, ఏక = ముఖ్యుఁడా! వాంఛ=మాకోరిక, రాజిలెన్, అటంచున్, భోగీంద్రున్ = భోగవంతులలో మిన్నవైన, నిన్ను, నేఁడు, ఈక్షింగనుటన్ =ఈచొప్పునఁ జూచుటచే, సుమిత్త్రమోదస్థితి=మంచిమిత్త్రులసంతోషము, మించెన్, అనుచున్, పితృకృతసుకృతోన్నతి (యొక్క), వశము=బలము, రిపురుషాకృతిహారివి - రిపు = శత్త్రువుల, రుషా = రోషముయొక్క, ఆకృతి = ఆకారమును, హారివి - హరించువాఁడవు, (అయిన) నీవు, అయ్యెననుచున్ (తల్లిదండ్రుల పుణ్యబలమే నీరూపముగ నయ్యెననుట), నలి, నియోగులు = స్వశాఖీయులయినబంధుగులు, బుధులు= పండితులు, ఎన్నఁగ = గణింపఁగా, నలు = నలునియొక్క, గురు = గౌరవమైన, రూపమున = ఆకారమున, మీఱి, రమన్ = లక్ష్మిచే, లసద్రుచిన్ = శోభచే, బలమునన్, ఒప్పెను. అయలీలలు = భాగ్యవిలాసములు, అభివృద్ధినొందన్, ఎసఁగున్, అయినన్=ఆచిన్నవాఁడు, (నాయన = తండ్రియొక్క) ఘనయశోభానియతులెసఁగఁగన్ = సుకీర్తిప్రభాసియమవృద్ధిగాఁ ఇక, అని, వెనుకక్రియతో నన్వయము.

తా. రాజమ్మకు నీవు సలక్షణుఁడవు పురుషోత్తముఁడవు కలిగితివి. భయమును బోఁగొట్టువాఁడవు, ఇంద్రభోగము లనుభవించు ని న్నీగతిఁ జూచుచున్న స్నేహితులసంతోషము మించుచున్నది. నీతండ్రి చేసినపుణ్యమే నీవై పుట్టెనని నియోగులు, పండితులు నెన్న, నలరాజువంటిసౌందర్యముతో గోపాలమంత్రికుమారుఁ డుండెను.

వ. అంత నగ్గోపాలుండు తత్సంతానంబుఁ గాంచి పెన్నిధిఁగన్న పేదచందంబున సంతసించి పుత్త్రమహోత్సవం బొనర్చి సమస్త జనంబులభినందింప భూసురప్రముఖుల నానావిధంబులం

దనిపి సముచితసమయంబునఁ బుణ్యాహవాచనపూర్వకంబు
గా జాతకర్మనామకరణంబులు గావించె నివ్విధంబున.

రాఘ.— అగ్గోపాలుండు = ఆదశరథుఁడు - తత్సంతానంబున్ = ఆనలుగురుపుత్రులను, కాంచి = కని.

లక్ష్మి.—అగ్గోపాలుండు= ఆగోపాలమంత్రి -తత్సంతానంబున్ =ఆకు మారుని. తక్కినది సమము స్పష్టము.

సీ. క్షమరుచిరాజిసుసంతతి యట్లు నా
    నాఁటికి మెఱయ నేఁటేఁట నొకొక
కొమరు గామితలక్షణము లొప్పఁగాంచె మా
    తల సత్సుధాంశుమండలముఖులను
ముప్వురఁ దండ్రిని ముదమందఁ జేయుచు
    నందగ్రజుండు గుణాధికతను
బొలిచె నారీతిఁ దత్పుత్రులు నల్వురు
    నచ్యుతభుజములయట్లు బల్మి
గీ. వేదములచందమునను బవిత్రతలను
గమలసంభవుముఖములగతిఁ జదువుల
జలధులపగిది గాంభీర్యములను గాంచఁ
దగుటలుజనంబు వినుతింప నెగడి రంత. 36

రాఘ. —క్షమ ... సంతతి—క్షమ=సమర్థమైన,రుచిర=సుందరమైన,అజి సంతతి=దశరథపుత్రులు (అజుఁడనురాజుకొడుకు–ఆజి, దశరథుఁడు. అజిసంత తి=దశరథుని సంతానము), అట్లు, నానాఁటికిన్, మెఱయన్, ఏఁటేఁటన్= ప్రతిసంవత్సరము, ఒకొకకొమరున్ = ఒక్కొక్కకేటను, కామితలక్షణము లొప్పన్ = కోరఁబడినచిహ్నములు ప్రకాశించునట్లుగా, కాంచెన్. సత్సు ధాంశుమండలముఖులన్ = చంద్రబింబములవంటిముఖములుగల, మాతలన్ =

తల్లులను, మువ్వురన్ = కౌసల్య, కైక, సుమిత్రలను, తండ్రిన్ = దశరథుని, ముదమందఁ జేయుచున్ (వెనుకకన్వయము); అందు=ఆనలువురుకొడుకులలో,* అగ్రజుండు=పెద్దవాఁడు (రాముఁడు), గుణాధికతను=విశేషగుణములచే, పొలిచెన్ = ప్రకాశించెను. ఆరీతిన్ = అట్లు, తత్పుత్రులు నల్వురున్=రామలక్ష్మణభరతశత్రుఘ్నులు, అచ్యుతభుజములయట్లు=విష్ణుదేవుని నాలుగుభుజములవలె, బల్మి=బలమును, వేదములచందమునను = చతుర్వేదములవలె, పవిత్రతలను, కమలసంభవుముఖములగతిన్=బ్రహ్మదేవుని నాల్గుమోములరీతిని, చదువులన్=విద్యలను, జలధులపగిదిన్=నాలుగుసముద్రములయట్లు, గాంభీర్యములను,= గంభీరభావములను, కాంచన్ తగుటలు=తగియుండుటలు, జనంబు వినుతింప, నెగడిరి. అంత.

తా. రామలక్ష్మణభరతశత్రుఘ్నులు ఓర్పున, కాంతిని, నానాఁటికి, ఏఁటేఁట నొకవింతచెలువము గానుపింప, తల్లిదండ్రుల కానందముం గల్పించుచుండిరి. అందుఁ బెద్దవాఁడు గుణాధిక్యమునువహించెను. ఆనలుగురు, విష్ణుదేవునిబాహువులవలె బలిమిని, వేదములవలెఁ బవిత్రతలను, బ్రహ్మముఖమువలె విద్యలచేతను, సముద్రములవలె గాంభీర్యముల జనులు పొగడఁ బెరిఁగిరి.

లక్ష్మ.—క్షమన్=భూమియందు, రుచిరాకృతిన్=కాంతిపత్తిగల, సుసంతన=ఆగోపాలునిచక్కనికుమారుఁడు(తిరుపతిమంత్రి). అట్లు, నానాఁటికిన్=దినక్రమమున, మెఱయన్=ప్రకాశించుచుండఁగా, ఏఁటేఁటన్, ఒకొకకొమరుగాన్= ఒక్కొక్కకొమారునిచొప్పున, మితలక్షణము లొప్పన్ = శాస్త్రోక్తలక్షణములుకలుగునటుల, కాంచెన్. మాత=తల్లియైనగాజమ్మ, లసత్+సుధాంశుమండలముఖులన్=వెలుంగుచున్న చంద్రమండలములవంటి మోములుగల, మువ్వురన్=ముగ్గురు కుమారులను, కనియెననుట. తండ్రిన్= గోపాలమంత్రిని, ముదమందఁజేయుచు, అందగ్రజుండు=తిరుపతియనుపుత్రుఁడు, గుణాధికతను, పొలిచెను. ఆరీతిన్, తత్పుత్రులు నల్వురు = తిరుపతి, రామకృష్ణ, లక్ష్మణ, రామనామములుగలనల్గురు, కాంచఁదగుటలు=పొందఁదగియుండుటలు, జనంబు వినుతింపన్, నెగడిరి=వృద్ధినొందిరి.

తా. గోపాలమంత్రి పెద్దకొడుకు కట్లు దినదినాభివృద్ధి నొందుచుండఁ బ్రతిసంవత్సరము నొక్కొక్కకుమారునిగా మఱిముగ్వురను రాజమ్మ సలక్షణములు గలవారిని గనియె. వారిలోఁ బెద్దవాఁడైన తిరుపతి, తండ్రి కానందము గలిగించుచు గుణవంతుఁ డనిపించుకొనియెను. ఇట్లు నలుగురుపుత్రులు, తిరుపతి, రామకృష్ణ, లక్ష్మణ, రామ,నామములుగలవారు వర్ధిల్లుచుండిరి.

వ. అట్లు క్రమక్రమంబున.

క. తారాగ్రహములు తమలోఁ
దారాగ్రహములు వదలియుఁ దద్దయు శుభసం
చారులగు వేళఁ బుట్టిరి
మారసమాకారు లక్కుమారులు ధీరుల్. 38

రాఘ.— తారాగ్రహములు=నక్షత్రములు, గ్రహములు, తమలోన్, తారు=తమరు, ఆగ్రహములు = విరోధభావములు, వదలి, తద్దయున్=ఎంతయున్, శుభసంచారులగు వేళన్, మారసమాకారులు-మా=లక్ష్మిని, ర=గ్రహించిన (విష్ణువుతో), సమాకారులు=సమానమైనయాకారములుగల, ఆకుమారులు= రామాదులు, ధీరుల్, పుట్టిరి.

లక్ష్మ.—మారసమాకారులు=మన్మథాకారులు, తక్కినది సమానము.

తా. నక్షత్రములు గ్రహములు మంచిస్థితియందుండఁగా, శుభసంచారములు చేయుచుండఁగా నానల్వు రుదయమందిరి.

సీ. రుచిరతాస్పదముదిరుపతి నా భాసితు
క్షేమమానయశోభి రాము జ్యేష్ఠు
శ్రీల నేలుమనియును రెండవసుతుఁ గీర్తి
జితరూప్యగిరిశు భరతుని రామ
కృష్ణుని మహనీయవృత్తిని విలసిల్లు
మనియును మూఁడవయతని లక్ష్మ

ణుని సుమిత్రానందనుని సమస్తజనమా
న్యప్రవర్తనలఁ జెన్నుమఁరు మనియు
గీ. రూఢిగా రాముబలిమి శత్రుఘ్ను నాల
వకొమరుని ఘనవృత్తిని వఱలు మనియు
ధరణిజనులెల్ల మెచ్చనల్వగను దద్గు
రుండు దీవించి పలికె నిరూపణముగ. 39

రాఘు.—రుచిర... పతినా—రుచిరతా = సుందరత్వమునకు, ఆస్పద= స్థానమైన, ముదిర=మేఘునియొక్క, "ఘనజీమూతముదిరజలముగ్ధూమయోనయః" అమరము. పతినా=ప్రభువైన యింద్రునివలె, భాసితుక్ = ప్రకాశించుచున్నవానిని, పతినా = ప్రతియనునట్టులు, (ప్రతిశబ్దగర్భ్యమము, పతి. జేశ్యమని కొందఱందురు.) క్షేమమానసుశోభి = శుభసంపత్తి, నీతులచేఁ ప్రకాశించువానిని (క్షేమమా+నయ+శోభి), రామక్ =రాముని, జ్యేష్ఠక్ = మొదటివానిని, శ్రీలసేలుమనియుం = సంపదలనేలుమనియు, కెండసహితుక్ = కెండవకొడుకును, కీర్తిరజతరూప్యగిరిశుక్ - కీర్తి=యశస్సుచే, రజత=జయింపఁబడిన రూప్య = వెండియు, గిరిశుక్ = శివుఁడును గలిగినట్టివానిని, రామనిభ్రష్టుక్ = రామునివలెనల్లని కాంతిగలవానిని, భరతుని, మహానీయవృత్తిని మించెల్లుమనియు, మూఁడవయతనిక్, సుమిత్రానందనుని, లక్ష్మణుని, సమస్తజనమాన్యప్రవర్తనలఁ జెన్నలరుమనియు, నాలవకొమరుని, రూఢి... త్రుఘ్ను-రూఢిగా రాము=ముద్దుచేత, బలియుం=ప్రబలు, శత్రుఘ్నుని, ఘనవృత్తిని వఱలుమనియుం, తద్గురుండు= వారిగురువైన వసిష్ఠుఁడు, నిరూపణముగ ధరణిజనులెల్ల మెచ్చ, దీవించిపలికెను.

తా. మేఘశ్యాముఁడైనరాముని రామునిం బోలినభరతుని, లక్ష్మణుని, శత్రుఘ్నుని శ్రీల నేలుమనియుం, కీర్తిచే వర్ధిల్లుమనియు, జనమాన్యప్రవర్తనము గలిగియుండు మనియు ఘనుఁడవై యలరుమనియుఁ గురువైన వసిష్ఠుఁడు వారి దీవించెను.

లక్ష్మ.—రుచిరతాస్పదముఁ = సౌందర్యస్థానమైనవానిని, దిరుపతినా = తిరుపతిమంత్రియన, భాసితుఁ, క్షేమ+మాన+యశోభిరాముఁ, జ్యేష్ఠుని, శ్రీరిజితరూప్యగిరిఁ, శుభరతునిఁ = శుభాసక్తుని, రామకృష్ణునిఁ = ఆ పేరుగల వానిని, లక్ష్మణునిఁ = లక్ష్మణనామముగలవానిని, సుమిత్రానందనుఁ, మంచి స్నేహితులకానందము గల్గించువానిని, రూఢిగా = నిర్ణయముగ, రాముఁ = ఈ పేరిటివానిని, ప్రబలుఁని, శత్రుఘ్ను ని = శత్రునాశకుని, తద్గురుండు = వారి తండ్రి గోపాలమంత్రి, దీవించి పలికెను.

తా. గోపాలమంత్రి, తిరుపతిని, రామకృష్ణుని, లక్ష్మణుని, రాముని (తనవలువురుకొడుకులను), దీవించెను.

వ. అంత. 40

ఉ. తాతను గన్నతండ్రి నుచితస్థితిఁ బోలిన పెద్దచిన్నవాఁ
డాతతబుద్ధిశాలి యగు చాత్మమునందలపోయ బాల్యమం
దే తెలివిఁ ఘనుం డగుట నెంతయు విస్మయ మొప్పసజ్జన
వ్రాతముఁ బ్రోవ దుష్టజనవర్గము చేవయడంపఁ బెంపునన్.

రాఘ.—తాతను = బ్రహ్మను, కన్నతండ్రిఁ = కనినతండ్రియైనవిష్ణుదేవుని, ఉచితస్థితిఁ = తగినరీతిని, పోలిన = అనుకరించిన, పెద్దచిన్నవాఁడు (రాముఁడు), ఆతతబుద్ధిశాలియగుచు = విస్తారమైనజ్ఞానవంతుఁడై, ఆత్మమునందలపోయఁ = మనస్సునఁనాలోచింపఁగా, బాల్యమందే = చిన్నప్పుడే, తెలివిఁ, ఘనుండగుటఁ, ఎంతయుఁ = మిక్కిలి, విస్మయ మొప్పు = ఆశ్చర్యకరముగాఁగ, పెంపునన్ = అతిశయముచే, సజ్జనవ్రాతముఁ బ్రోవఁ = శిష్టజనసమూహమునురక్షించుటకును, దుష్టజనవర్గము చేవ = దుర్జనులగర్వమును, అడంపఁ = తగ్గించుటకును.

తా. విష్ణుమూర్తివలె రాముఁడు చిన్నతనమునందే బుద్ధిశాలియై దుష్ట శిక్షణశిష్టరక్షణములయందు నేర్పరియై జనులకు విస్మయముంబుట్టించె ననుట.

లక్ష్మ.—తాతను = తాతగారిని, కన్నతండ్రిని = తండ్రిగారిని, ఉచిత స్థితిఁ = వారివారిగుణములచేత, పోలిన పెద్దపిన్నవానిని, తక్కినవి సులభము.

గీ. అన్నగారిభోగోన్నతి వన్నెమీఱు
చుండ రెండవయాతఁ డక్కొండికలిరు
వురును భక్తియు భయముగదురఁగఁ జేరి
కొలుచుచుండ గభీరతఁ బొలుచుచుండు. 42

కులకము, నాల్గుపద్యములు.

రాఘ.—ఆ+నగారిభోగోన్నతి-అ, నగారి=ఇంద్రునియొక్క, భోగోన్నతి=భోగాతిశయమువంటిభోగాతిశయము, వన్నెమీఱుచుండఁగ, రెండవయాతఁడు=భరతుఁడును, అక్కొండికలిరువురుఁగ = ఆగమ్ములిద్దఱును (లక్ష్మణశత్రుఘ్నులు), భక్తియుం, భయముఁగ, కదురఁగఁగ, చేరి, కొలుచుచుండఁగ, గభీరతఁగ=గాంభీర్యముచే, పొలుచుచుండు.

రాముఁడు, ఇంద్రభోగము లనుభవించుచు భరతలక్ష్మణశత్రుఘ్నులు తన్నుఁ బరివేష్టింపనుండును.

లక్ష్మ.—అన్నగారి=తిరుపతియొక్క, భోగోన్నతి=భోగాతిశయము, వన్నెమీఱుచుండఁగ, రెండవయాతఁడు=రామకృష్ణుఁడు, కొండికలిరువురును=చిన్నవాండ్రైన లక్ష్మణరాములు, కొల్చుచుండఁగ, గభీరతఁ బొలుచుచుండును.

తా. అన్నగారైన తిరుపతిని తక్కినముప్వురును గొలుచుచుండిరి.

క. తన కందమ్ములు నెఱయఁగఁ
గనుఁగొన సిరులీనునట్లు గ్రాలుచునుండుం
బెనుపొంద లక్ష్మణాఖ్యుఁడు
ఘనమతి జోడగుచు నుండఁగా నిత్యంబుఁగ. 43

రాఘ.—తనకుఁగ-రామునకు, అందమ్ములు నెఱయఁగన్=చెలువములు విస్తరించునట్లు, కనుఁగొన=కంటిచూడ, సిరులీనునట్లు=సంపదలిచ్చునట్లుగ, గ్రాలుచునుండుఁగ, పెనుపొందఁగ, లక్ష్మణాఖ్యుఁడు=లక్ష్మణుఁడను, ఘనమతి=బుద్ధిమంతుఁడు, తోడగుచునుండఁగ=జతకాఁగా, నిత్యంబుఁగ=ప్రతిదినమును.

తా. రామునకు లక్ష్మణుఁడు జతయయ్యెను.

లక్ష్మి.—తనకందమ్ములు=తన నేత్రపద్మములు, నెఱయఁగఁగనుఁగొనన్=లేటిచూడఁగా, సిరులీనునట్లు, లక్ష్మణుఁడను కుమారుఁడు, ఘనమతి=మంచిబుద్ధియే, జోడు=కవచము, అగుచునుండఁన్ = కాఁగా, నిత్యంబున్=ప్రతిదినము, వ్రాలుచునుండున్=ప్రకాశించుచుండును.

తా. గోపాలమంత్రి తనయులలోని లక్ష్మణుఁడు (ఈతఁడే) యీ గ్రంథకర్త లక్ష్మణకవి), తనకు బుద్ధియే కవచముగా వెలుంగుచుండెను.

ఉ. అన్నలసుందరత్వము సమంచితధర్మవిచక్షణత్వసం
పన్నత హెచ్చుగా వెలసె బాలుఁడు రాముఁడు బాహుశక్తిన
త్యున్నతికెక్కి మిక్కిలి సముజ్జ్వలతం దనతేజమొప్పఁగాఁ
బిన్నలుఁ బెద్దలందఱును బెద్దగఁ దన్గని ముద్దుసేయఁగన్.

రాఘ.—అ+నలసుందరత్వము=ప్రసిద్ధమైన నలమహారాజు సౌందర్యమువంటి సౌందర్యమును, ఇక్కడ (అ+నల=అన్నల) "ఊష్మరేఫాత్ పరిత్యజ్య ద్విత్వం సర్వహలాంమతం" అనుకారికవలన ద్విత్వము. సమంచి... సంపన్నత-సమంచిత=ఒప్పుచున్న, ధర్మ= ధనుస్సునుపయోగించుటయొక్క, విచక్షణత్వసంపన్నత=ప్రవీణతయొక్క యతిశయమును, బాహుశక్తిన్ = బాహుబలమున, అత్యున్నతికెక్కి=మిక్కిలి ప్రసిద్ధుఁడై, తనతేజము= తనపరాక్రమను, సముజ్జ్వలతన్ =ప్రకాశమానమై, ఒప్పఁగా, పిన్నలు, పెద్దలు, అందఱును, తన్నుగని, ముద్దుసేయఁగన్, బాలుఁడు, రాముఁడు, మిక్కిలి, వెలసెను.

తా. నలునిమించిన రూపమున, ధనుర్విద్యావిలాసమున, బాహుశక్తిని, ప్రతాపమునఁ, బిన్నపెద్దలు తన్ను, ముద్దుచేయుచుండఁగా రాముఁడు సర్వోత్కృష్టుఁడై యుండెను.

లక్ష్మి.—అన్నల=ముగ్గురన్నలయొక్క, సుందరత్వము=సౌందర్యమును, సమంచిత ధర్మవిచక్షణత్వ సంపన్నత=ధర్మము నెఱుంగుటయందలి నేర్పును (న్యాయమును దెలిసికొనుట), బాలుఁడు, రాముఁడు=రాముఁడను నాలుగవ పుత్రుఁడు ప్రకాశించెను. తక్కినది సమానము.

తా. రాముఁడను గోపాలుని నాల్గవకుమారుఁడు న్యాయాన్యాయ విచారణదక్షుఁడై యెల్లవారికి ముద్దుగ నెగడెను.

ఉ. అవ్విధిఁ బుత్రవంతుఁ డగు చయ్య మహీపతియాజ్ఞ నెల్లెడన్
నెవ్వఁగ లెల్ల వీడఁగను నేర్పు మెయిన్ బురి నెల్ల వేడుకల్
నివ్వటిలన్ బ్రజాతతి వినీతిని రక్షణమొందఁ జేయుచి
ట్లవ్వనజాయతాక్షునికటాక్షమునన్ ధృతిబల్మి నొప్పుచున్.

రాఘు.—అవ్విధిన్=ఆప్రకారమున, పుత్రవంతుఁడు=పుత్రసంతానము బొందిన, అయ్య=తండ్రియైన, మహీపతి=దశరథుఁడు, ఆజ్ఞన్=తనయానతిచే, ఎల్లెడన్=అన్ని తావులను, ఎల్ల నెవ్వగలు=దుఃఖములన్నియు, వీడఁగన్=పోవునట్లు, నేర్పు మెయిన్=నైపుణ్యమున, పురిన్=అయోధ్యలో, ఎల్ల వేడుకల్=సమస్తవినోదములు, నివ్వటిలన్=జరుగఁగా, వినీతిని=న్యాయమార్గమున, ప్రజాతతిన్=జనసముదాయమును, రక్షణమొందఁ జేయుచు=కాపాడుచు, ఇట్లు, అవ్వనజాయతాక్షునికటాక్షమునన్=నారాయణునిదయవలన, ధృతిన్=ధైర్యమున, బల్మిన్=బలమున, ఒప్పుచున్.

తా. సులభము.

లక్ష్మీ.—అవ్విధిన్, పుత్రవంతుఁ డగుచు, అయ్య=జనకుఁడైన గోపాలమంత్రి, మహీపతియాజ్ఞ=మహీపతిరావుగారియాజ్ఞచే, ఎల్లెడన్, నెవ్వగలెల్ల వీడఁగను, పురిన్=ఉయ్యూరను గ్రామమందు, ప్రజాతతిన్=జనులను, రక్షణమొందఁ జేయుచు, అవ్వనజాయతాక్షుని కటాక్షమునన్, ఒప్పుచున్.

తా. గోపాలమంత్రి మహీపతిరావనునధికారిక్రిందఁ ఉయ్యూరుగ్రామమునందలి జనులను నిర్బాధముగ, వేడుకలుపుట్టునట్లు న్యాయమార్గమున నేర్పునఁ బాలించుచుండెను.

క. తదనంతరంబ సుతులకు
విదితముగాఁగ నుపనయనవిధిఁ గావింపన్

మదిఁ దలఁచి సర్వసమ్మతి
గదురఁగ శుభవేళ నట్లు గావించెఁ దగన్. 46

టీ. తదనంతరంబ=పిమ్మట, సుతులకున్=కొడుకులకు, విదితముగాఁగన్=ఎల్లవారికిఁ దెలియునట్లు, ఉపనయనవిధి గావింపన్ = వడుగులు చేయుటకు, మదిఁదలఁచి=ఎంచి, సర్వసమ్మతిన్=అందఱియిష్టమునుగొని, శుభవేళన్=శుభలగ్నమున, అట్లు గావించెన్=తాను దలఁచిన ట్లుపనయనములు చేసెను.

రాఘవార్థమున, లక్ష్మణార్థమున రెంటికి నర్థము తాత్పర్యము సమానము.

వ. అంత. 47

సీ. రాముఁడును లక్ష్మణుండు గారాముమీఱ
నున్నవారిద్దఱును గూడి యుచితవిద్య
లభ్యసించుచు నిజగురు నానతిం జ
రింపుచుండిరి మిక్కిలి పెంపుతోడ. 48

రాఘ.—రాముఁడును లక్ష్మణుండును=రామలక్ష్మణులిరువురును, ఉన్నవారిద్దఱును=మిగిలిన భరతశత్రుఘ్నులిద్దఱును, గారాము మీఱన్, గూడి=జతలు గూడి, ఉచితవిద్యలు = వేదము ధనుర్విద్య మొదలైనవిద్యలను, నిజగురునానతిన్=తమయొజ్జలు చెప్పునట్లు, అభ్యసించుచు = నేర్చుచు, మిక్కిలి పెంపుతోడ, నుండిరి.

లక్ష్మ.—రాముఁడును = సాల్గవకుమారుఁడును, లక్ష్మణుండు = మూఁడవకుమారుఁడును, ఉన్నవారిద్దఱును, తిరుపతి, రామకృష్ణులును, గారాముమీఱన్, కూడి=కలసి, ఉచితవిద్యలన్ = తగినవిద్యలను, నిజగురునానతిన్=తమయుపాధ్యాయులు చెప్పినరీతిని, అభ్యసించుచు, చరింపుచుండిరి.

తా. గోపమంత్రి నలువురుపుత్రులును గూడి సకలవిద్యలు నేర్చుచుండిరి.

క. తాలిమి సద్విద్యలు గడు
మేలగుగుణములును గలిగి మెలఁగెడునగ్గో
పాలాంశభవుల యినకుల
పాలకు లనువాంఛఁ జూచి ప్రజలెంచి రొగిన్. 49

రాఘు.—తాలిమి=ఓర్పు, సద్విద్యలు=మంచివిద్యలు, కడుమేలగు గుణములను=శ్లో. "శౌర్యం తేజోధృతిర్దాక్ష్యం యుద్ధేచా ప్యపలాయనం, దాన మీశ్వరభావశ్చ క్షాత్రం కర్మ స్వభావజం" అనునట్టి మేలిగుణములను, కలిగి మెలఁగెడు, అగ్గోపాలాంశభవుల=ఆవిష్ణువునంశమున జనించినవారల, ఇనకుల పాలకులు=సూర్యకులపాలకులు, అనువాంఛన్=అనునట్టికాంక్షతో, చూచి, ప్రజలెంచిరి, (ఒగిన్.)

తా. శాంత్యాదిగుణములు, విద్యలు, గలిగిన నారాయణాంశసంభూతులైన యాసూర్యవంశపు రాజపుత్రులను జనులు పొగడిరి.

లక్ష్మ.—తాలిమి, సద్విద్యలు, కడుమేలగుగుణములును గలిగి మెలఁగెడు, అగ్గోపాలాంశభవులయిన=ఆగోపాలమంత్రియొక్క యంశమున సంభవులైనవారిని, కులపాలకులను=కులము నుద్ధరించువారిని, ప్రజలు, వాంఛన్=కోరికతో, చూచి, ఒగిన్, ఎంచిరి.

తా. సద్గుణములు సద్విద్యలుగల గోపాలమంత్రిపుత్రులను జనులు వంశవర్ధను లని యెంచిరి.

వ. తదనంతరంబ. 50

సీ. స్థిరపరభాద్రికౌశికుఁ డయ్యజనరక్ష
కై నియోగింపఁ దదగ్రసూతి
సుందరమణి సుబాహుం దక్కఁగలవారి
నిజవిద్యఁ దగుశిక్ష నేరయఁజేసి

తా నహల్యను జాతదయ శుద్ధినొంది యా
 త్మవరసౌఖ్యంబు నొందఁగ నొనర్చి
సకలజను ల్మెచ్చ సంప్రీతితోడుత
 నుగ్రధర్మ మడంచి యొప్పుమీఱ
గీ. నంత నాతండ్రి తనపెద్దయాత్మజునకు
 సొంపుతో నేలబొట్టె నిచ్చుట నిజ మిఁకఁ
 బెండ్లి కేతెం డటంచును బిల్వవచ్చి
 నట్టివారల మన్నించి యాదరించె. 51

రాఘ.—స్థిరపరభాద్రి-స్థిర=స్థిరమైన, పర=శ్రేష్ఠమైన, భా=కాంతిచేతను, అద్రి=సూర్యుఁడైన, "రవిరద్రిరవిర్హైళిః" అనియమరశేషము. కౌశికుఁడు=విశ్వామిత్రుఁడు, అయ్యజనరక్షకై = ఆయజ్ఞమునురక్షించుటకై, నియోగింపన్=నియమింపఁగా, తదగ్రసూతి=ఆదశరథుని పెద్దకొడుకైనరాముఁడు, సుందరమణిన్ - సుంద = సుందుఁడనురాక్షసుని, రమణిన్ = భార్యయైన తాటకను, సుబాహున్ = సుబాహుఁడనురాక్షసుని, తక్కుఁగలవారిన్ = మిగిలినరాక్షసులను, నిజవిద్యన్=తనవిలువిద్దచేతను, తగుశిక్షనెరయఁజేసి = తగినశిక్షయొనర్చి (చంపి), తాన్=తాను, అహల్యను=అహల్యాదేవిని, జాతదయన్=పుట్టినదయతో, శుద్ధినొంది=పవిత్రురాలై, ఆత్మవరసౌఖ్యంబునొందఁగన్=తనపెనిమిటితోడిసుఖములనుపొందునట్లు, ఒనర్చి=చేసి, సకలజనుల్, మెచ్చ, సంప్రీతితోడుతన్, ఉగ్రధర్మము=శివధనుస్సును, అడంచి = విఱిచి, ఒప్పుమీఱన్, అంత=అంతట, ఆతండ్రి=దశరథుఁడు, తనపెద్దయాత్మజునకున్=తనపెద్దకొడుకునకు (రామునకు), నేలబొట్టెనిచ్చుట=భూపుత్రికయైన సీతనిచ్చుట, ఇఁక నిజము, పెండ్లికి, ఏతెండు=రండు, అటంచును = అనిచెప్పుచు, పిల్వవచ్చినట్టివారలను=పిల్వవచ్చినవారలను, మన్నించి = గౌరవించి, ఆదరించె.

తా. రాముఁడు విశ్వామిత్రునియాగమును రక్షించుటకై చని తాటకను సుబాహుఁడు మొదలైన రాక్షసులను జంపి అహల్యను రాతి రూపము నుండి కాంతంజేసి శివునివిల్లు విఱిచినందున సీతను రామునకుఁ బెండ్లిసేసెదము రమ్మని పిలువవచ్చిన జనకరాజుపక్షమువారిని దశరథుఁ డాదరించెను.

లక్ష్మ.—స్థిర...కౌశికుఁడు - స్థిర=స్థిరమైన, పరభా = శత్రుతేజమును, అద్రి=పర్వతములకు, కౌశికుఁడు = ఇంద్రుఁడైన, "మహేంద్రగుగ్గులూలూక వ్యాళగ్రాహిషు కౌశికః" అమరము. అయ్య = తండ్రి, జనరక్షకై = ప్రజాపాలనమునకు, నియోగింపన్ = ఏర్పఱచుటకు, సుందరమణిన్ = సుందరులలో శ్రేష్ఠుఁడును, సుబాహున్ = మంచిబాహువులు గలిగినవాఁడునైన, తదగ్రసూతిన్ = ఆనలువురుపుత్రులలోఁ బెద్దవాఁడైన తిరుపతిని, తక్కుఁగలవారిన్=తక్కినముగ్గురను, నిజవిద్యన్ = తననియోగవిద్యయందు, తగుశిక్షన్ = తగినయుపదేశము చేసి, తాన = తానే, హల్యనుజాతదయన్-హలి = బలరాముని, అనుజాత=తమ్ముఁడైన శ్రీకృష్ణుని, దయన్ = దయచే, శుద్ధినొంది= పవిత్రుఁడై, ఆత్మ=మనస్సును, వరసౌఖ్యంబునొందఁగనొనర్చి=శ్రేష్ఠసుఖమును బొందింపనెంచి, ఉగ్రధర్మము=తీక్ష్ణమైనధర్మమును, అడంచి=విడిచి, అంతన్, ఆతండ్రితనపెద్దయాత్మజునకు, సొంపుతోనేలన్ = చక్కఁగాఁ గాఁపురము చేయుటకు, బోట్లైనిచ్చుటనిజము = మాబిడ్డనిచ్చుటసత్యము. ఇఁకఁ బెండ్లికై తెండటంచునుఁ బిల్వవచ్చినట్టివారల మన్నించి యాదరించె.

తా. గోపాలమంత్రి తాను దైవధ్యానమున మనస్సునకు సుఖపెట్ట దలఁచి పెద్దకుమారునకుఁ దక్కినవారికిని,తనప్రజాపాలనభారము నీయ నిశ్చయించుకొనియుండఁగా, బెద్దకొడుకు తిరుపతి మంత్రికొకరు కన్య నిచ్చెదమని చెప్పవచ్చిరి.

వ. అట్లాదరించిన యతండు తత్కన్యకావృత్తాంతం బాతఁ జేయగు నచ్చుటి వర్తనం బంతయు సవిస్తరంబుగా వినువాఁడై యడిగిన వారలాదినుండియుం గలుగు తత్ప్రవృత్తి యేర్పడం జెప్పి రెట్లనిన. 52

అర్థము తాత్పర్యము రెండుపక్షములు సమానము సులభము.

ఉ. భూమిజనించి మించువిరిఁబోఁణులలోఁ నుతిగాంచినట్టియ
బ్భామిని కచ్ఛపప్రపదభాగయుమన్ మకరేంద్రజంఘయుం
గోమలశంఖకంఠియును గుందరదాళియుఁ బద్మవక్త్రదీ
ప్తామలనీలవేణియు వరాంగియు నై నిధిరీతి నొప్పఁగన్. 53

రాఘ.—భూమిజనించి=భూమిలోఁబుట్టి, మించువిరిఁబోఁణులలోన్=మెఱుపులయొక్కయుం పుష్పములయొక్కయుఁ గాంతిగలిగిన స్త్రీలలో (మించుఁబోఁణులు - విరిఁబోఁణులలో), కచ్ఛపప్రపదభాగయుమన్ - కచ్ఛప=తాఁబేళ్లవంటి, ప్రపదభాగయు = మీఁగాళ్లుగలదియు, మకరేంద్రజంఘయున్ = శ్రేష్ఠమైన మొసళ్లవంటి పిక్కలుగలదియు, కోమలశంఖకంఠియును=సుందరమైనశంఖమువంటికంఠముగలదియు, కుందరదాళియున్ = మొల్లమొగ్గలవంటి దంతపఙ్క్తిగలదియు, పద్మవక్త్ర=పద్మమువంటి ముఖముగలదియు, దీప్తామలనీలవేణియున్=ప్రకాశించెడు చక్కనినల్లనిజడగలదియు, వరాంగియున్=శ్రేష్ఠావయవములుగలదియు నై, నిధిరీతిన్ = నవనిధులవలె, ఒప్పఁగన్, నిధి యనుటచే భూమిలోఁబుట్టినదనియు, కచ్ఛప, మకర, శంఖాదులగునవనిధుల రీతి నున్నదనియు ధ్వనించుచున్నది.

తా. (సీత) భూమిలోఁబుట్టి, యందఱుస్త్రీలనుమించి, సర్వాంగసుందరియై యున్నది.

లను.—భూమిజనించి మించు=భూలోకమునం బుట్టి యతిశయించిన విరిఁబోఁణులలోన్ = స్త్రీలలో, ప్రసిద్ధికెక్కినకన్యయై యున్నది. తక్కినది సమానము.

తా. తెరుపతన్న కిచ్చెదమన్నకన్యక లోకములోనున్న యువిదలలో నున్నతమైనది యనుట.

చ. గొనకొని పెండ్లికూఁతుజనకుండువివాహముసేయఁగోరి పూ
నెను దమయింటము న్నొగి ననేకతరంబులనుండి పూజ్యతం

గను శివధర్మముఁ గుణము గైకొని యాశ్రుతిమార్గవర్తనం
బొనరఁగఁ దాల్చునట్టి పురుషోత్తమునితోఁ దనకూఁతుఁ గూ
ర్పఁగన్. 54

రాఘు.—నోనోని=ఆరంభించి, జనకుండు=జనకమహారాజు, తనకూఁతున్=జానకిని, వివాహముసేయఁగోరి, మున్ను=పూర్వము, ఒగిన్=క్రమమున, అనేకతరంబులనుండి=తరతరములనుండి, తమయింట=తమగృహమున, పూజ్యతంగను=పూజింపఁబడుచున్న, శివధర్మమున్=శివధనుస్సును, గుణము గైకొని=నారిని గ్రహించి, ఆశ్రుతిమార్గవర్తనం బొనరఁగఁదాల్చునట్టి=ఆకర్ణాంతము దిగదీసిన, పురుషోత్తమునితోన్=పురుషశ్రేష్ఠునితో (విష్ణ్వంశగలవానితో), తనకూఁతున్, కూర్పఁగన్, పూనెన్=ప్రతిజ్ఞ చేసెను.

తా. జనకుఁడు తనయింటనున్న శివుని విల్లెవ్వరెక్కుపెట్టెదరో వారికి సాజానకి నిచ్చెదనని ప్రతిజ్ఞ చేసెను.

లక్ష్మీ.—పెండ్లికూఁతున్=కన్యను, జనకుండు=తండ్రి, వివాహము సేయఁగోరి, తమయింటన్, మున్నొగిన్, అనేకతరంబులనుండి=బహుతరంబులనుండి, పూజ్యతంగను=ఆదరింపఁబడుచువచ్చిన, శివధర్మమున్=శిష్టాచారమును, గైకొని=స్వీకరించి, ఆ=ప్రసిద్ధమైన, శ్రుతిమార్గవర్తనంబు=వేదమార్గప్రవర్తనమును, ఒనరఁగదాల్చునట్టి=విడువకుండఁ బూనునట్టి, పురుషోత్తమునితోన్=మంచి పురుషునితో, తనకూఁతున్, కూర్పఁగన్=పెండ్లి చేయవలయునని, పూనెన్=యత్నించెను.

తా. తనయింట ననుగతమై వచ్చుచున్న యాచారప్రకారము వేదోక్తాచారప్రవర్తకుఁ డైన యొక్కచక్కని పురుషునకుఁ దనబిడ్డ నీయవలయునని పెండ్లికూఁతుతండ్రి యత్నము చేసెను.

వ. అట్లు పూని యున్నంత. 55

క. ధరణీవరు లెందఱేనియు
నరుదుగఁ దత్కన్యఁ బెండ్లియాడుటకై వ

త్తురు తజ్జనకుఁడు సెప్పిన
సరణిన్ మెలఁగంగ నొకఁడుఁ జాలఁ డనయమున్. 56

రాఘ.—ధరణివరులు = రాజులు, ఎందఱేనియున్ = ఎందఱైనను (అనేకులు), అరుదుగన్ = ఆశ్చర్యముగ, తత్కన్యన్ = సీతను, పెండ్లియాడుటకై వత్తురు. తజ్జనకుఁడు = సీతతండ్రి, చెప్పినసరణిన్ = చెప్పినచొప్పున, మెలఁగంగన్ = వర్తించుటకు (విల్లెక్కు పెట్టుటకు,) అనయమున్, ఒకఁడుఁ జాలఁడు = ఒక్కఁడును దగినవాఁడు కాఁడయ్యెను. (సమర్థుఁడు లేఁడు.)

తా. ఎంతమంది రాజులో వత్తురుగాని విల్లెక్కు పెట్టుట యొక్కనికిని సాధ్యముకా దయ్యెను.

లక్ష్మి.—ధరణిన్ = భూమియందు, వరులు = పెండ్లికొడుకులు, ఎందఱేనియున్ = ఎంతమందియో, అరుదుగఁ దత్కన్యఁ బెండ్లియాడుటకై, వత్తురు. కాని, తజ్జనకుఁడు సెప్పినసరణిన్ మెలఁగంగన్, ఒకఁడున్, చాలఁ డనయమున్.

తా. ఎంతమంది పెండ్లికొడుకులైన వచ్చెదరుగాని యాకన్యతండ్రి చెప్పినట్లు, వేదమార్గప్రవర్తకుఁ డొకఁడును లేకపోయెను.

వ. అట్లప్రాప్తమనోరథుండై యుండఁ గొంతకాలం బరిగె నంత
నొక్కనాఁడు. 57

రెంటికి స్పష్టము.

క. అతనికి నభిరతిఁ దోఁచెన్
జతయై యొప్పారుమీసుసంతతితో నం
చితసంబంధము గలుగఁగ
రత రా గాధేయమౌని రూఢాత్మధృతిన్. 58

రాఘ.—అతనికిన్ = ఆజనకమహారాజునకు, అభిరతిన్ = ఆసక్తిచేత, జతయై యొప్పారుమీసుసంతతితోన్ = జంటలై యున్న మీపుత్రులతో, అంచితసంబంధముగలుగన్ = ఒప్పుచుండెడు సహవాసము గలుగుకొఱకు, గురుతరా=

గౌరవమువచ్చుటకు, గాధేయమౌని = విశ్వామిత్రుఁడు, రూఢాత్మధృతిన్ - రూఢ=రూఢమైన, ఆత్మధృతిన్ = ఆత్మధారణచేత, తోఁచెన్ = కనఁబడియెను.

తా. జనకమహారాజునకు మీపుత్రులతో సంబంధముగలుగుటకును గౌరవమబ్బుటకును విశ్వామిత్రమహర్షి యొకఁడు దొరకెను.

లక్ష్మ.—అతనికిన్ = అకన్యాప్రదాతకు, జతయై యొప్పారు = సమానమైయొప్పుచున్న, మీసుసంతతితోన్ = మీమంచివంశముతో, అంచితసంబంధముగలుగన్ = బంధుత్వము కలుగుకొఱకు, గురుతన్ = గురుత్వముచేతను, రాగాధేయమా = అనురాగమాధేయముగాఁగలిగిన, నిరూఢాత్మధృతిన్ = నిశ్చయమైన మనోధైర్యముచేతను, అభిరతి=ఆసక్తి, తోఁచెన్ = ఉదయించెను.

తా. ఆకన్యాప్రదాతకుఁదనవంశముతో సమానమైన మీవంశముతో బాంధవ్యము సంపాదించుటకై యనురాగము, గౌరవములోఁ గూడిన యాసక్తి కలిగినని.

వ. అమ్మహాత్ముండు. 59

సీ. మును మిమ్ముఁ బ్రీతిఁ గాంచి నుతించి యాత్మమ
ఘక్రియ కహితత గాంచఁగా మె
లంగునాకారాతులకు మారకుం గన్న
తండ్రి వీవని నినుఁ దనర నెంచి
తనదుహితమ్ముదూక్తిఘనత నీసూను లీ
లను గూర్ప నుడివి గుర్వనుమతిఁ గడు
నెమ్మిఁ గొమరు నొప్ప నీవియ్యమౌని కా
మోన్నతమతి నేమమున్నడువఁగఁ
గీ. జేసె నచ్చుటనుండి నీజ్యేష్ఠసుతు స
లక్ష్మణుని దోడుకొని యింపలరఁ గరమ్ము

ప్రేమ జనకు గోపాలునిం బేర్మిఁ జూడ
జేరె వేగ మామోదసుస్థితిదృఢతను. ౬౦

రాఘ.—మును = పూర్వమందు, మిమ్ము = మిమ్మును, ప్రీతిఁగాంచి = సంతోషముతోఁజూచి, నుతించి = స్తోత్రముచేసి, ఆత్మమఖక్రియకు = స్వయజ్ఞకార్యమునకు, అహితతఁగాంచఁగా మెలంగు = అపకృతి నొనర్పుటకై సంచరించు, నాకారాతులకున్ = రాక్షసులకు, మారకున్ = నాశకుని, కన్నతండ్రివి, ఈవు = నీవు, అని, నిన్ను, తనరసెంచి = చక్కఁగనాలోచించి, తనదుహితమృదూక్తిఘనతన్ = తనయొక్క యిష్టమైనమృదు వాక్యాతిశయముచేతను, నీసూనున్ = నీపుత్త్రుఁడైనరాముని, లీలను, ఘూర్పనుడివి = ఇచ్చ్పొఱకుఁబలికి, గుర్వనుమతిన్ = గురువగువసిష్ఠునియనుమతిచే, కడునెమ్మిన్ = మిక్కిలిప్రీతిచేత, కొమరుని = కుమారుని, ఒప్పన్, నీవియ్యన్ = నీవిచ్చుట వలన, మౌని = విశ్వామిత్త్రుఁడు, కామోన్నతమతిన్ = కోరికచేనున్నతమైన బుద్ధిచే, నేమమున్నడుపఁగఁజేసెన్ = యజ్ఞనియమములను జరపించెను. అప్పట నుండి = యజ్ఞశాలనుండి, నీజ్యేష్ఠసుతున్ = నీపెద్దకొడుకును, సలక్ష్మణునిన్ = లక్ష్మణసహితుని, తోడుకొని = వెంటఁగొని, ఇంపలరన్, కరమ్ము = మిక్కిలి, జనకున్ = జనకుఁడను, గోపాలునిన్ = రాజును, వేగము = త్వరగా, ఆమోద సుస్థితిదృఢతను = సంతోషస్థితియొక్క దృఢత్వముచేతను, పేర్మిన్ = గొప్పఁగా, చూడన్ = చూచుటకు, చేరెను = సమీపించెను. (మిథిలాపట్టణమునకు వెళ్లెననుట.)

తా. విశ్వామిత్త్రుఁడు మీయొద్దకువచ్చి మీరీయఁగాఁ దనయజ్ఞభంగముచేయు రాక్షసులను జంపుటకై మీకొమరుని గొనిపోయి యజ్ఞము నిర్వర్తించి యక్కడనుండి, లక్ష్మణునితోఁ గూడినరాముని జనకునియొద్దకుఁ గొనిపోయెను.

లక్ష్మ.—అమ్మహాత్ముఁడు = అకన్యాప్రదాత, మును = తొల్లి, మిమ్మున్, ప్రీతిఁగాంచి = ప్రీతినొందించి, ఆత్మము = మనస్సు, అఘక్రియకున్ =

పాపకార్యమునకు, అహితతఁగాంచఁగా = అనిష్టమును బొంది, మెలంగు, ఆకారాతులకుమారకున్ - ఆకార = రూపముచే, అతుల = అసమానుఁడైన, కుమారకున్ = పుత్త్రుని, కన్నతండ్రివి, ఈవు, అని నిన్నుఁ దనరపెంచి, మృదూక్తిన్ = మృదువాక్యములుగల, తనదుహితన్ = తనకొమార్తెను, ఘనతన్ = అతిశయముచే, నీసూనులీలనుగూర్పనుడివి = నీకుమారునివిలాసమునకుఁగూర్ప వలయుననిపలికి, గుర్వనుమతిన్ = పెద్దలయనుమతిచే, కడుసొమ్మిన్ కొమరు నొప్పు, నీవియ్యమా = నీవియ్యంకుఁడైన (కన్యాప్రదాత), నికామోన్నతమతినే = అత్యంతాతిశయబుద్ధిచేతనే, మమున్ = మమ్ములను, అచ్చటనుండి, నడువఁగఁజేసెన్ = ఇక్కడికివచ్చునట్లుచేసెను. (పంపెను) సలక్షణుని = శుభలక్షణయుక్తుఁడైన, నీజ్యేష్ఠసుతున్ = నీపెద్దకుమారుఁడైన తిరుపతన్నను, తోడుకొని = తీసికొని, ఇంపలరఁగన్, రమ్ము, ప్రేమజనకున్ = ప్రేమనుగలిగించు, గోపాలునిన్ = గోపాలుఁడనుపేరుగల, నిన్ = నిన్ను, పేర్మిఁజూడన్ = మిక్కిలిచూడఁగా, వేగ=త్వరగా, మామోదసుస్థితి = మాసంతోషస్థితి, దృఢతనుఁజేరన్ = స్థిరతను బొందెను.

తా. ఆకన్యాప్రదాత నిన్నెంతయో కొనియాడెను. చక్కనిపుత్త్రుని గన్నవాఁడని నిన్నెంచి పెద్దలయనుజ్ఞచే నీకుమారుఁడు తిరుపతిమంత్రిఁ దన కూఁతు నీయవలయునని మమ్మిక్కడికిఁ బంపినాఁడు. కాఁబట్టి పుత్త్రునిఁగొని రమ్ము. నిన్నుఁ జూడఁగానే మామనస్సులు సంతోషమును బొందినవి.

క. అనివారితసంతోషం
బొనరఁగ నట్లటకు వచ్చి యుచితోక్తుల దీ
వనలిడ నాగోపాలుం
డనుపమవినయముగఁ బూజ లమరఁగఁ జేసెన్. 61

రాఘు.—అనివారితసంతోషంబు=నివారింపఁబడనియానందము, ఒనరఁగన్ = ఒప్పునట్లు, అట్లు=ఆప్రకారము, అటకువచ్చి, ఉచితోక్తులన్=దగిన మాటలతోన్, దీవనలిడన్ = విశ్వామిత్రుఁడు దీవింపఁగా, ఆగోపాలుండు=

జనకమహారాజు, అనుపమవినయమున = ఉపమానరహితమైన వినయముతో, పూజలు = సపర్యలు, అమరఁగఁజేసెన్ = కావించెను.

తా. అక్కడకు రామలక్ష్మణులతో వచ్చినవిశ్వామిత్రుఁడు దీవింపఁగా జనకుఁడు వినయముతోఁ బూజచేసెను.

లక్ష్మ.—అని = ఇట్లని, వారు = ఆపిల్వవచ్చినవారు, ఇతసంతోషం బొనరఁగన్ = పొందఁబడినసంతోష మొప్పుచుండఁగా, ఉచితోక్తుల దీవన లిడఁగా, ఆగోపాలుఁడు = గోపాలమంత్రి, పూజలు, అమరఁగఁ జేసెను.

తా. పెండ్లికిఁ బిల్వవచ్చినవారిని పిండిప్రోలి గోపాలము గారు పూజించిరి.

వ. తదనంతరంబ. 62

గీ. తగుజనములు మేలన శివధర్మ మొప్పఁ
జూపఁ జూచెను లేఖనృస్తుతుఁడు రామ
విభుఁడు గోపాలమంత్రిసద్విమలబుద్ధి
యంత దానిపై కప్పురయమున విప్పి. 63

రాఘ.—తగుజనములు మేలనన్ = సమర్థులందఱును మేలనిపొగడ, శివధర్మము=శివధనుస్సును, ఒప్పన్, చూపన్=చూపఁగా, లేఖనృస్తుతుఁడు-లేఖ=దేవతలచేతను, నృ=నరులచేతను, స్తుతుఁడు=స్తోత్రముచేయఁబడినట్టియుఁ, గోపాలమంత్రిసద్విమలబుద్ధి - గోపాల = ఇంద్రునకు, మంత్రి=మంత్రియైన బృహస్పతియొక్క, సద్విమలబుద్ధి = సద్బుద్ధివంటి బుద్ధిగలిగినట్టియుం, రామ విభుఁడు=శ్రీరాముఁడు, అంతన్, దానిపైకప్పు=అవింటిగవిసెన, రయమున విప్పి.

తా. శివునివిల్లును జనకుఁడు చూపఁగా రాముఁడు దానిపైనున్నయొఱ విప్పివైచి.

లక్ష్మ.—తగుజనములు మేలనన్, శివధర్మము=శుభాచారము, ఒప్పన్ = ఒప్పునట్లు, లేఖన్ = శుభలేఖను, చూపన్ = కనఁబఱుపఁగా, నృస్తుతుఁడు=నరులచే స్తోత్రముచేయఁబడినట్టి, రామవిభుఁడు-రామ=మనోహరమైన, విభుఁడు=

తేజస్సుగల, సద్విమలబుద్ధి, గోపాలుఁడు = గోపాలమంత్రి, చూచెను. అంత దానిపైకప్పురయమున విప్పి = లేఖను జుట్టియున్న దానివిప్పి.

తా. శుభాచారప్రకారము పెండ్లికివ్రాసిన శుభలేఖను వారుచూడఁగా గోపాలమంత్రి చూచి చదువుటకై దానిని విప్పి.

క. తగఁ జేకొని స్ఫుటరవమొం
దఁగ వింటన్ బాటవరహితతఁ జెందెడున
ట్లుగఁ జేసె వినియుఁ గనియున్
నగుమొగముల సకలభూజనంబులు వొగడన్. 54

రాఘ.—తగన్ = తగునట్లు, చేకొని = విల్లుచేతఁబట్టుకొని, స్ఫుటరవమొందఁగన్ = స్పష్టమైనధ్వని వ్యాపించునట్లు, వింటన్ = వింటియందు, పాటవరహితతఁజెందెడునట్లుగన్ = పటుత్వము లేకుండునట్లుగా, నగుమొగములన్ = నలుకట్టులనున్న, సకలభూజనంబులు = సమస్తప్రజయు, వినియున్ = ధ్వనినివినియు, కనియున్ = విఱుచుటఁజూచియు, పొగడన్ = స్తుతించునట్లుగా, చేసెన్ = ఒనర్చెను. (అనఁగా విఱిచెను.)

తా. రాముఁడాధనుస్సునుబట్టి వినినవారు కనినవారు పొగడునట్లుగాఁ బెద్దశబ్దము పుట్టునట్లుగా విఱిచివైచెను.

లక్ష్మ.—తగఁజేకొని = శుభలేఖంగొని, స్ఫుటరవమొందఁగన్ = స్ఫుటోచ్చారణము కలుగునట్లుగా, వింటన్ = వినుటచే, పాట = పఠించుట, వర - శ్రేష్ఠమైన, హితతఁజెందెడునట్లుగన్, వినియుఁ గనియు సకలభూజనులు, నగుమొగముల = నవ్వుగలముఖములతో, పొగడన్, చేసెన్ = చదివెను. ''ఔపవిభక్తికనామ్నామత్వంస్యాత్సప్తమీతృతీయార్థే'' యనుసూత్రము వింటయనుచోటవర్తించును.

తా. శుభలేఖ నందఱు వినునట్లు చదివెను.

వ. అప్పుడు. 65

క. ఘనతరసుజ్ఞాననియతి
జనకుఁడు గోపాలమంత్రి సన్మతి మోదం
బెనయఁగ నలరామవిభుఁడు
తనతనయ వరుం డటంచుఁ దగ నియమించెన్. 66

రాఘ.—ఘనతరసుజ్ఞాననియతి - ఘనతరము, సుజ్ఞాననియతి=మంచి జ్ఞానవిధిగల, గోపా...మతి - గోపాలమంత్రి = బృహస్పతివంటి, సన్మతి = సద్బుద్ధిగల, జనకుఁడు = జనకచక్రవర్తి, మోదంబెనయన్, అలరామవిభుఁడు = ఆ శ్రీరామదేవుఁడు, తనతనయవరుండటంచున్ = తనకూఁతురగు సీత పెనిమిటియని, తగన్, నియమించెన్.

తా. సుజ్ఞాననిధియైనజనకుఁడు రామునకు సీత నిచ్చెదనని సంతోష ముగ నిశ్చయించెను.

లక్ష్మ.—ఘనతరముసుజ్ఞాననియతిన్ = అధికమైన జ్ఞాననిష్ఠచే, జనకుఁడు = జనకమహారాజువంటి, గోపాలుఁడు = గోపాలమంత్రి, సన్మతిన్, మోదంబెనయఁగన్, తనతనయవరుండు = తనయొక్క కొడుకులలో శ్రేష్ఠుఁడగు తిరుపతన్న, అలరామవిభుఁడు = ఆకన్యపెనిమిటి, అంచున్, తగన్, నియమించెన్.

తా. గోపాలమంత్రి తనపెద్దకొడుకునకుఁ, బిడ్డనిచ్చెదమని వచ్చిన వారిపెద్దకూఁతురు తగు నని నిశ్చయించెను.

క. అని శమహితవర్తను ల
త్యనఘులైనవారు పెండ్లికై యుచితోక్తుల్
వినిపింపఁగ నజసంతతిఁ
ఘనుఁ డాగోపాలుఁ డధికకౌతుక మెసఁగన్. 67

రాఘ.—అని, శమ...నులు - శమహిత = శాంతముతోఁగూడిన, వర్తనులు = నడవడిగలట్టియు, అత్యనఘులునైనవారు = జనకునిచేఁ బంపఁబడినవారు, పెండ్లికై, యుచితోక్తుల్ = తగినమాటలు, వినిపింపఁగన్, అజసంతతి = అజునికుమారుఁడును, ఘనుఁడునైన, ఆగోపాలుఁడు = దశరథుఁడు, అధికకౌతుకమెసఁగన్.

తా. జనకమహారాజుపంపున దశరథునియొద్దికి వచ్చిన పెద్దమనుష్యులు పెండ్లికై తగినమాటలాడఁగా దశరథుఁడు సంతోషించెను.

* లక్ష్మ—అనిశ + మహితవర్తనులు = అత్యంతము పూజ్యవర్తనముగల, అనఘులైన వారు = చెప్పవచ్చినవారు, పెండ్లికై, ఉచితోక్తుల్, వినిపింపఁగన్ = పొత్తుపడుమాటలాడఁగా, అజసంతతిఘనుఁడు = బ్రాహ్మణశ్రేష్ఠుఁడు (అజ = బ్రహ్మయొక్క, సంతతి = వంశస్థుఁడైన బ్రహ్మవంశస్థులు బ్రాహ్మణులు), ఆగోపాలుఁడు = గోపాలమంత్రి, అధికకౌతుకమెసఁగన్ = మిక్కిలిసంతోషము వృద్ధిపొందఁగా.

తా. గోపాలమంత్రి యాపెండ్లివారిమాటలకు సంతోషపడెను.

ఉ. అప్పుడె పౌరలోకమున కాశుభదం బగువార్త యేర్పడం
జెప్పి వినిర్మలాంబరవిచిత్రసువర్ణమణీవిభూష లిం
పొప్ప నలంకరించుకొని యుజ్జ్వలగంధసమగ్రమాలికల్
విప్పగు శోభలీనఁగ నవీనవిశేషవిభూతి యొప్పఁగన్. 68

తా. దశరథుఁడు (గోపాలమంత్రియు) తక్షణమె యాశుభవార్త యెల్లరకు తెలియించి, శుభవస్త్రములు భూషణములు నలంకరించుకొని గంధమాల్యములు ధరించి నూతనశోభ యతిశయించునట్లు. (రెంటికి సమము)

క. హితులున్ బంధులును బురో
హితులు సకలమంత్రులును గవీంద్రులు మఱియుం
బ్రతిభావంతులు గురుజను
లతులితముగ నెన్నఁ దగిన యందఱుఁ గొలువన్. 69

రాఘవార్థమున, మంత్రులు=సుమంత్రుఁడు మొదలైనవారు. లక్ష్మణార్థమున, మంత్రులు = నియోగులు.

తా. తగుపరివారము స్నేహితులు, బంధువులు కవులు, గురువులు, పెద్దలు, మఱియురావలసినయందఱును వెంటఁ బెట్టుకొని; (రెంటికి సమానము

క. తనసన్నిధి నెసఁగుతనయు
లనుపమభద్రవరవాహనారూఢులునై
చనుదేరఁగఁ దమచుట్టును
మునుకొని పున్నాగకాండములు నడతేరన్. 70

రాఘ.—తనసన్నిధి నెసఁగుతనయులు = (ప్రస్తుతము) తనయొద్దనున్న భరతశత్రుఘ్నులిద్దఱును, అను...రూఢులునై - అనుపమ = ఉపమలేని, భద్రవర = గజశ్రేష్ఠములను, వాహనారూఢులు = వాహనముల నెక్కినవారు, ఐ, చనుదేరఁగన్ = రాఁగా, తమచుట్టును = తమయందఱచుట్టును, పున్నాగకాండములు - పున్నాగ = యేనుఁగులు, కాండములు = గుఱ్ఱములును, నడతేరన్ = వెలువడఁగా, "కాండో౽స్త్రీదండబాణార్వవర్గావసరవారిషు" అమరము.

తా. రామలక్ష్మణులు మిథిలాపురమునను న్నారు. కావున తనయొద్దనున్న భరతశత్రుఘ్నుల నేనుఁగులపైఁ గూర్చుండఁ బెట్టి, యేనుఁగులు గుఱ్ఱములు బలసిరాఁగా.

లక్ష్మ.—తనసన్నిధిని = తనసమీపమం, ఎసఁగుతనయులు = ప్రకాశించెడుకుమారులునల్వురు, అనుపమ, భద్ర = శుభప్రదములును, వర = శ్రేష్ఠములును ఐన, వాహనారూఢులునై = వాహనములలోఁ గూరుచుండి, చనుదేర, తమచుట్టును, మునుకొని = మునుముగట్టి, పున్నాగకాండములు=శ్రేష్ఠులైనపురుషులసముదాయములు, నడతేరన్ =రాఁగా.

తా. తిరుపతన్న మొదలైనకుమారులను వాహనములలో నెక్కించి తమతోఁ బెద్దమనుష్యులను బలుపురను వెంటఁదీసికొని బైలుదేఱి.

సీ. వందిమాగధసూతవర్గస్తుతులతోన
బుధజనాశీర్వచస్స్ఫూర్తు లెసఁగ
వేణువీణాశంఖ వివిధధ్వనులతోన
గాణలపాటలు గ్రందుకొనఁగ

ఘనకాహళీమృదంగనినాదములతోన
నాగవాసంబుల నటన లమర
ముత్తెంపుగొడుగుల మొత్తంపురుచులతో
విసరుచామరముల మిసిమి గలయ
గీ. దారి దొలఁగు మటంచు ముందఱను వేత్ర
హస్తు లొకకొందఱు నడువ నప్పుడు గూడి
పౌరకాంతామణులు సేసఁబ్రాలుచల్లఁ
గొందఱు నివాళులివ్వ నానందలీల.

రాఘు. — } గాణలు=గాయకులు, నాగవాసము = వేశ్యాజనుల
లక్ష్మ. — } మేళము.

తా. వందిమాగధులు పొగడుచుండఁ, బెద్ద లాశీర్వదించుచుండ నానా విధవాద్యములు మ్రోయుచుండ, వేశ్యలనృత్యము, సంగీతవిద్వాంసుల పాటలు, ముత్తెంపుగొడుగులు ఛత్రచామరములుం గలిగి వేత్రహస్తులు,తొలఁగుఁడు దారియిండని ప్రజనొత్తిగించుచుండ, పుణ్యాంగనలు, సేసలు చల్ల హారతులిచ్చుచుండఁగా. (రెంటికి సమానము.)

వ. ఇవ్విధంబునఁ బురంబు నిర్గమించి యెడనెడ గ్రామంబులు పురంబులు సరోవరంబులు నుపవనంబులు మొదలుగా నన్నియుం జూచుచుం జనునప్పుడు పురసమీపంబునకు వచ్చినవార్త యెఱింగి యచ్చటివారునుం దగురీతి నెదుర్కొనిరి. అప్పుడిరుగడలయందునుదీపించుకరదీపికలప్రభలు సంధ్యారాగప్రభలను మునుమున్నుగాఁ గాల్చినకొమ్ముల బయలుదేఱి పొగలుఁ జీకట్లును మఱియు నందు వెడలి పై కెగసి పువ్వులుం జువ్వలును నానావిధంబు లగు నుడుగణంబులును జూచువారల నేత్రోత్పలంబులకు వికాసంబు

సేయుచున్న మతాబాదీధితులు చంద్రదీధితులునుంగా వెలయుచుండ నారాత్రికి రాత్రి వచ్చినట్లు తోఁచె వెండియు నెసంగు చిచ్చుబుడ్లు నగాదునాళంబులును జక్రబాణంబులును లంకాపురులు నాదిగాఁ గలుగు ప్రకాశంబువలన రాత్రియయ్యును బవలుగాఁ దోఁచి యొప్పుచుండెఁ దదనంతరంబ

తా. సకలసన్నాహములతోఁ బెండ్లివారు బైలుదేఱి రాఁగా పట్టణము వెలుపటఁ బెండ్లికూఁతువారెదుర్కొనిరి. అక్కడ ననేకవిధములగు చమత్కారములు చేయఁబడినవి. బాణాసంచు కాల్పఁబడియెను.

క. తగువిడిదల వారలు సూ
పఁగ నచ్చటికేగఁ బూని ప్రౌఢత్వమ్ముల్
మిగులఁగఁ బరిజనసహిత
మ్ముగ మంగళతూర్యఘోషములు మ్రోయంగన్. 73

వ. విడిదలు ప్రవేశించిరి.

క. ఇదె లగ్నము చేరువగాఁ 74
గదిసెను వేగంబె పెండ్లి గావింపఁగ నె
మ్మదిని దలఁపుఁ డాలస్యం
బదియేటికటంచుఁ బెద్ద లందఱుఁ బల్కన్. 75

సీ. జలిబిలివలపులు గులికెడు పన్నీరు
చల్లినవీథివాకిండ్లు దాఁటి
కరమొప్పుమృగమదకర్దమం బలఁదిన
పెల్లైన కొల్వుసావిళ్లు దాఁటి

యరుణకాంతుల మీఱు నామ్రపల్లవపుఁదో
రణములుగల్గు ద్వారములు దాఁటి
విలువఁజెప్పఁగరాని తెలిముత్తియపుమ్రుగ్గు
లమరిన కక్ష్యాంతరములు దాఁటి
గీ. భాసురస్తంభవిపులము భద్రకుంభ
యోగ్యమఖిల భవ్యద్రవ్యయుతము నగుచు
మాన్యతగను చతుర్గృహమధ్యమాంగ
ణప్రదేశము సేరి రందఱును గడఁగి. 76

వ. అప్పుడు. 77

సీ. పెండ్లికొడుకువారిఁ బేర్కొని సుగుణాఢ్యుఁ
డగుపురోహితుఁడు మహాతపఃప్ర
శస్తి వసిష్ఠుండు సారసహితకులా
చారక్రమములు హర్షమునఁ జెప్పఁ
దత్పురోహితుఁడు శతానందుఁడాదిగాఁ
గలిగినవంశకర్తలను బేరు
కొనిచెప్పె నుభయులకులగోత్రలక్షణం
బులు విని సర్వజనులును మెచ్చఁ
గీ. ప్రీతిఁ బెండ్లికొమరుఁ బెండ్లికూఁతు నపుడు
మంగళస్నానముల నొనర్పంగఁజేసి
యధికమాల్యాంబరవిభూషణాదికము ల
లంకరింపఁగ జేసి నిశ్శంకవృత్తి. 78

టీక— పెండ్లికొడుకువారిన్, పేర్కొని=పేరుకొని, సుగుణాఢ్యుఁడు అగుపురోహితుఁడు, మహాతపఃప్రశస్తి=గొప్ప తపఃప్రభావము గలిగినవసిష్ఠ

ష్ఠుండు, సారసహితకులాచారక్రమములు = సూర్యవంశకులాచారమర్యాదలు, పార్శ్వమునఁ జెప్పన్, తత్పురోహితుఁడు = జనకపురోహితుఁడగు, శతానందుఁడు, ఆదిగాఁగలిగిన = నిమి మొదలగు వంశకర్తలను, పేరుకొని చెప్పెను. సర్వజనులు, నా రెండువంశముల పూర్వులగోత్రములు పేరులు విని మెచ్చిరి.

తా. పెండ్లికొడుకును పెండ్లికూఁతు మంగళస్నానముచేయించి వివిధ భూషణాదు లలంకరింపించి వసిష్ఠుఁడు, శతానందుఁడు రెండువైపులవారి ప్రవరలు చెప్పిరి.

లక్ష్మి.—మహాతపఃప్రశస్తిన్ = తపఃప్రాశస్త్యమున, వసిష్ఠుండు = వసిష్ఠమహర్షి వంటి, పురోహితుఁడు = గోపాలుని పురోహితుఁడు, సార = న్యాయముతో, సహిత = కూడుకొనిన, కులాచారక్రమములు = వంశమర్యాదలను, తత్పురోహితుఁడ = పెండ్లికూఁతువారి వైపు పురోహితుఁడు, శతానందుఁడాదిగా = బ్రహ్మ మొదలుఁకొని పేరుఁకొని చెప్పెను. తక్కినది సులభము.

తా. సులభము.

క. కమనీయము లగుమధుప
ర్కము లిడి యప్పెండ్లికొడుకు కాళ్లుగడిగి నె
య్యముగదుర ధారవోసెన్
సుమేరుధైర్యుండు మామ సుతనుమణి సుతన్. 79

రాఘ.— } లక్ష్మి.— } కమనీయములగు = మనోహరములైన, మధుపర్కము లిడి = మధుపర్కములిచ్చి, (మధుపర్కము = తేనెతోఁ గూడిన పెరుఁగు మున్నారు పెట్టి) అప్పెండ్లికొడుకు కాళ్లు గడిగి, = మామ = మామగారు, సుతను = స్త్రీలయందు, మణిన్ = శ్రేష్ఠురాలగు, సుతన్ = కూఁతును, ధారవోసెన్ = ధారాపూర్వకముగ నిచ్చెను.

తా. సాధారణముగా మనలో మధుపర్కములనినఁ గన్నను ధారవోయుసమయమున నిచ్చు నూతనవస్త్రముల కర్థము చేయుచున్నారు. ఈపేరు శాస్త్రసిద్ధముగాదు. మధుపర్కములు అను బహువచనము, తేనెగలిసిన

పెరుఁగు మూఁడుసారులు పెట్టుట చేవచ్చినది. పెండ్లికొడుకు కాళ్లుగడిగి మామ మధుపర్కము లిచ్చి తనసుతను ధారాదత్తముచేసెను. కవి, పెండ్లివిషయమిందు సూత్రక్రమముగా వర్ణింపలేదు. అనఁగా జరుగవలసిన విధానములం క్రమముగాఁ జెప్పలేదు. ప్రవరలు చెప్పించి మంగళస్నానములు చేయించినాఁడు. ఈక్రిందిపద్యములో మంగళసూత్రధారణము. దీనితర్వాత గౌరీపూజ మొదలైనవి.

వ. అప్పుడు. 80

చ. మదనజయంతులం దెగడుమానితరూపవిలాసలీల లిం
పొదవఁగ నున్న పెండ్లికొడు కొప్పెడియొప్పులకుప్పయైనయ
మ్మదవతికంఠమం దిడిరె మంగళసూత్రముసర్వపుణ్యయో
షిదురుగళాగ్రసంగతి విశేషగుణాశ్రయసచ్చరిత్రముల్. 81

రాఘు.—
లక్ష్మి.— } మదనజయంతులన్=మన్మథునిజయంతుని, తెగడు=తిరస్కరించు, మానిత=ఒప్పయిన, రూప విలాసలీల లింపొందవఁగ నున్న పెండ్లికొడుకు, అమ్మదవతికంఠమందు = ఆవధువుగళమున, సర్వపు...సచ్చరిత్రముల్—సర్వ=సమస్తమైన, పుణ్యయోషిత్ = పుణ్యస్త్రీల ఉరు, గళాగ్రసంగతిన్=కంఠములందుఁ దగిలించుటవలన, విశేషగుణాశ్రయ సచ్చరిత్రముల్=అధికగుణముల కాలవాలమైన, చారిత్రముగల; మంగళ సూత్రమును, ఇడిరెన్=కట్టెను.

తా.(చిరకాలసువాసినులకంఠములందలి సూత్రమును దెచ్చి కట్టుటకు బదులు, సువాసినులకంఠమం దొక నూతనసూత్రముంచిదానిని గట్టుట యాచారమైనది). పెండ్లికొడుకు పెండ్లికూఁతుకంఠమునఁ దాలి గట్టెను.

క. గౌరిపూజావిధి కడుఁ
గారిమి నొప్పారుపెండ్లికూఁతు న్వేడ్కన్
జేరంగ సప్తపాదము
లారూఢిం ద్రొక్కఁజేసె నాత్మేశుండున్. 82

తా. గౌరీపూజచేయుటచేఁ బ్రకాశించు పెండ్లికూఁతుం జేరదీసి పెండ్లికొడుకు సప్తపాదములు త్రొక్కించెను. (కంటికి సమము).

క. రాజితమతులు ధ్రువంతే
రాజావరుణో యటంచు రభసము మీఱం
గా జగతీసురవర్యులు
తేజంబుగ వేదవాక్తతిఁ దీవింపన్. 83

రాఘ.— } లక్ష్మ.— } రాజితమతులు=వేదపఠనముచేఁ బ్రకాశించెడు హృదయములుగల, జగతీసురవర్యులు=బ్రాహ్మణశ్రేష్ఠులు, తేజంబుగన్, 'ధ్రువంతేరాజావరుణః' అటంచు, వేదవాక్తతిన్=వేదవాక్యములచే దీవింపన్=ఆశీర్వదింపఁగా.

క. ఇరువురు నొండొరులపయిం
ద్వరితగతిన్ ముత్తియంపుఁదలఁబ్రాల్ జనుల
చ్చెరువంది చూడఁగాఁ బో
సిరి సిరిగలమొగములందుఁ జిఱున వ్వాలయన్. 84

తా. జనులందఱు నచ్చెరువునఁ జూచుచుండఁ జిఱునవ్వులతో ముత్యాలతలంబ్రాలు నొకరిపైనొకరు పోసికొనిరి. (కంటికి సమానము).

మహాస్రగ్ధర. అమరెన్ హృత్ప్రీతిగాఁ బణ్యయువతిమణి నా
ట్యప్రకారంబు లత్యు
త్తమభేరీకాహళీమర్దలపణవముఖ
ధ్వానముల్ వెల్లువెల్లన్
రమణీయం బై నసద్విప్రసముదయసమ
గ్రస్థిరాశీర్వచోబృం
దము లొప్పన్ వందిలోకస్తవములు చెలఁగెం
దద్ద తత్కాలమందున్. 85

రాఘు.—} తత్కాలమందున్ = ఆవివాహసమయమున, వణ్యా
లక్ష్మి.—} ...కారంబులు=వేశ్యాజననర్తనంబులును, అమరెన్, అ
త్యుత్త...ధ్వానముల్=శ్రేష్ఠములైన భేరులు, బూరలు, మద్దెల మొదలైన వాద్యవిశేషములచప్పుడులును, పెల్లు=అతిశయము, చెల్లన్ వర్తిల్లఁగా, రమణీయంబైన, సద్విప్రసముదయ=బ్రాహ్మణబృందముయొక్క, సమగ్రస్థిరాశీర్వచోబృందములు=పూర్ణములు స్థిరములునైన దీవనపలుకులు, ఒప్పెన్. వందిలోకస్తవము=వందు లనుపొగడెడు జాతివారియొక్క, స్తవములు=స్తోత్రములు చెలంగెన్. హృత్ప్రీతిగా=హృదయానందముగా.

వ. అంత నవవధూవరులు ప్రదక్షిణపూర్వకంబుగా వైశ్వానరున కరుంధతీవసిష్ఠులకు సకలగురుజనంబులకు మఱియుఁదగిన వారలకు నమస్కరించి వారలచే దీవనలు వడసి యత్యంతానురాగరీతులం దేజరిల్లుచుండి రవ్విధంబున. 87

తాత్పర్యము, అర్థము, సుగమము.

గీ. రమణమనువంశదీపిక రాజవదన
ధరణిజను లసమానవైఖరి నుతింపఁ
దగినరీతి గోపాలుఁ డెంతయు ముదమునఁ
బెద్దసుతునకు నాగతిఁ బెండ్లిచేసె. 87

రాఘు.—రమణమనువంశదీపికన్-రమణ=పెనిమిటిసంబంధమైన, మనువంశ=వైవస్వతమనువంశమునకుఁ, దీపికన్=దీపమువంటిదానిని, రాజవదనన్=చంద్రునివంటి మొగముగలిగినసీతను, ధరణిజనులు, అసమానవైఖరిన్, నుతింపఁదగినరీతిన్, గోపాలుఁడు=దశరథమహారాజు, ఎంతయుముదమునన్, పెద్దసుతునకున్=రామునకు, ఆగతిన్=పైనఁజెప్పఁబడిన విధమున, పెండ్లిచేసెను.

తా. మనువంశదీపిక యగుసీతను రామునకుఁ బెండ్లిచేసెను.

లక్ష్మ.—వంశదీపికన్ = వంశమునకు దీపమువంటిదానిని, రాజవదనన్ = చంద్రముఖిని, రమణమను = రమణమ్మ యను పేరుగలకన్యను, గోపాలుఁడు = గోపాలమంత్రి, పెద్దసుతునకున్ = తిరుపతన్నకు, పెండ్లిచేసెను.

తా. గోపాలమంత్రి తనపెద్దకొడుకునకు రమణమ్మ యనుకన్యను బెండ్లి చేసెను.

వ. అప్పుడు కన్యకామణితండ్రి గోపాలున కిట్లనియె. 88

రాఘ.—కన్యకామణితండ్రి = సీతతండ్రి, గోపాలునకున్ = దశరథునకు.

లక్ష్మ.—గోపాలుఁడను తిరుపతన్నతండ్రికి, ఇట్లనియెన్ = క్రిందఁ జెప్పఁబోవురీతి గాఁ బల్కెను.

క. మారమణుఁ బట్టిఁగాఁ గని
యే రంజిలుచుంటిగాక యిట్లిత్తరి ని
న్నారిన్ శ్రీమత్కన్యక
నీరలు స్నుషఁ జేసికొనుట నే ధన్యుండన్. 89

రాఘ.—మారమణున్ = విష్ణువును, పట్టిఁగా = పుత్రునిఁగా, కనియే = కనుటచేతనే, రంజిలుచుంటిగాక = సంతోషించుచుంటిని కాని, ఇట్లు = ఈరీతిని, ఇత్తరిన్ = ఇకాలమున, ఇన్నారిన్ = ఈకన్యను, శ్రీ = మహాలక్ష్మిని, మత్కన్యకన్ = నాకూఁతును, ఈరలు = మీరు, స్నుషఁజేసికొనుటన్ = కోడలింగా నొనర్చుకొనుటవలన, ఏన్ = నేను, ధన్యుండన్ = కృతార్థుఁడను, (అయితిని.)

తా. మీరు విష్ణుమూర్తిని పుత్రునిగాఁ బడసినందుకై సంతసించుచున్నారు. లక్ష్మియైన యీనాకూఁతును మీకోడలిఁ జేసికొన్నారు కావున, ధన్యుఁడ నైతిని.

లక్ష్మ—మారమణున్ = మారమణమ్మను, పట్టిఁగాన్ = కొమార్తెనుగా కని-కాంచి, ఏన్ = నేను, రంజిలుచుంటిన్ = అనురాగాతిశయమునయుంటిని

ఇట్లు, ఇత్తఱిన్, శ్రీమత్కన్యకన్ = లక్ష్మీయుక్తురాలైన కన్యను, ఈరలం స్నుషఁ జేసికొనుటనే, ధన్యుండన్.

తా. రమణమ్మ యను సీనాకూఁతును గాంచి యెంతయో సంతసపడుచుంటిని. పైఁగా మీకోడలైన కారణమున నేను ధన్యుఁడను.

సీ. ధృతి నాసముద్రమందిరుపతిరూపుగా
రాము విచారించి రమణ మహిత
నయఁ బెండ్లి చేసి జనకుఁడు రెండవవత్స
రమయనవరత భద్రగతి నెగడ
మనమునఁ దలపోసి తనకూర్మి లాలస
మానవివాహంబు పూనిసేయ
*నగువేళ యిది యని సుగుణాలి నిందిరా
మందిరుపతి సునామజయశోభి
గీ. రామకృష్ణుతల్పముగాన రహి నొనర్ప
నౌనని సుమిత్రసంతతిలోనఁ బెద్ద
కొమరు గైకొని శుభరీతి కమరఁ జేసెఁ
బరమకల్యాణ మౌనని ప్రజలు మెచ్చ. 90

రాఘు.—ధృతిన్ = ధైర్యమున, సముద్రమందిర = విష్ణువుయొక్క, పతిరూపుగాన్ = ప్రతిరూపము గాను, రామున్ = శ్రీరాముని, విచారించి = ఆలోచించి, రమణన్ = అత్యంతము, మహితనయన్ = సీతను, పెండ్లి చేసి, జనకుఁడు = మిథిలేశ్వరుఁడు, రెండవవత్స = ఊర్మిళ, రమయనన్ = లక్ష్మివలె, వరతన్ = శ్రేష్ఠతచే, భద్రగతి = గజగమన, నెగడన్ = వృద్ధిఁబొంద, మనమునఁ

* ఈనాల్గవచరణమునకు, అర్థము వ్రాయుటలో "అవసరంబిదియని యచలమందిరుపతకం బుర్వనుపమాన ఘనయశోభి" అను పాఠమును గ్రహించినారు. అది వేఱొకప్రతిలో నుండవచ్చును.

దలపోసి, తనకు, ఊర్మిళాలసమానవివాహంబు = ఊర్మిళయొక్క ప్రాధా మానమైనపెండ్లి, పూని, చేయన్ = చేయుటకు, అగువేళ = అవసరము. ఇది యని (ఇక్కడనుండి వరుని విశేషణములు) సుగుణాళిన్ = గుణసమూహమున, ఇందిరామందిరుపతి = లక్ష్మీపతితోఁ బ్రతి, సునామజయశోభి = మంచి పేరుతోఁ జయశోభగలవాఁడు, రామకృష్ణతల్పము = సుందరమైన విష్ణుని పాన్పు (అయినవాఁడు), కాన = కాఁబట్టి (లక్ష్మణుఁడు శేషాంశ కావున) రహిన్, ఒనర్పనౌనని = పెండ్లిచేయఁదగునని, సుమిత్రసంతతిలోనన్ = సుమిత్రకొడుకులలో, పెద్దకొమరున్ = లక్ష్మణుని, కైకొని = గ్రహించి, శుభరీతికమరన్ = శుభప్రకారమున కమరినవాఁడై యుండఁగా, ఔనని ప్రజలుమెచ్చన్, కల్యాణము = వివాహమును, చేసెను.

తా. రామునికి సీత నిచ్చి పిమ్మట రామునితో సమానుఁడు శేషాంశగలవాఁడు నని యెంచి లక్ష్మణునకు తనరెండవపుత్రిక యూర్మిళను పెండ్లిచేసెను.

లక్ష్మ.—ధృతిని = ధైర్యముచేతను, ఆశన్ = ఆశచేతను, ముద్రన్ = సంతోషసంపత్తిచేత, తిరుపతి = తిరుపతియను పెద్దకొమారునియొక్క, రూపు = రూపమును, గారాము = గారామును, విచారించి = ఎంచి, రమణము = రమణత్వము, హితనయన్ = ఇష్టమైన నీతిగలదానిని, పెండ్లిచేసి, జనకుఁడు = తండ్రియైనగోపాలమంత్రి, రెండవవత్సరము = మరుసటియేఁడు, అనవరతభద్రగతి = ఎడతెగని శుభప్రవర్తనము, నెగడన్ = వృద్ధిఁబొందుటకు, మనమునం దలపోసి, తనకూర్మి = తనప్రీతి, లాలసము = కోర్కిని, అనన్ = పొందునట్లుగా, పూని, వివాహంబు సేయన్, అగువేళ యిది యని, అచలమన్ - అచల = చలింపని, మన్ = లక్ష్మిగల, తిరుపతకన్ = తిరుపతక్క, తిరుపతియొక్క (రామక్క, బ్రహ్మక్కవలె) యను (తిరుపతి + అక + అన్ - తిరుపతక్కన్) పుర్వ... శోభి - పురు = విస్తారమైన 'పురుభూఃపురుభూయిష్ఠ' మ్మని యమరము. అనుపమ = ఉపమలేని, అనఘు = పాపరహితమైన, నయశోభి = నీతిచేఁ బ్రకాశించు రామకృష్ణతల్పముగాన - రామకృష్ణ = రామకృష్ణుఁడను రెండవకుమారుని, తల్పముగాన్ + అ = భార్యగాను "తల్పం శయ్యాట్టదారేషు" అమరము. రహిన్,

బనర్పనగునని, సుమిత్రసంతతి = సుహృజ్జనము, లోనన్ = మనమున, పెద్దగా మరుగైకొని = దొడ్డతేటను అవలంబించి, శుభరీతి కమరన్ = శుభమర్యాద శాయితీముకాఁగా, జానకిప్రజలు మెచ్చఁ బరమకల్యాణమును జేసెను.

తా. గోపాలమంత్రి తిరుపతన్నకు రమణమ్మను బెండ్లిచేసి రెండవ యేఁడు రామకృష్ణునకుఁ దిరుపతమ్మను వివాహమొనర్చెను.

వ. ఇట్లిరువురకు వివాహంబు చేసి మఱియును. 91

రాఘ.—ఇరువురకున్ = సీతోర్మిలలకు.

లక్ష్మి.—ఇరువురకున్ = తిరుపతిరామకృష్ణులకు.

ఆ. అంతఁ దజ్జనకుఁడు స్వాత్మముఁ దమ్ముబి
డ్డలపయి స్సమత్వమలరఁ జేర్చి
యున్న వారిరువుర కొగిఁ బెండ్లి సేయఁగ
వరుసఁ దలఁచె హితులు గురులు మెచ్చ. 92

రాఘ.—అంతన్ = పిమ్మట, తజ్జనకుఁడు = ఆజనకరాజు, స్వాత్మమున్ = తనమనస్సును, తమ్ముబిడ్డలపయిన్ = కుశధ్వజునికొమారితలయందు, సమత్వము = స్వపుత్రియందుంచినట్లు భేదరహితముగ, అలరఁజేర్చి = ఉనిచి, ఉన్న వారిరువురకు = భరతశత్రుఘ్నులకు, హితులు, గురులు, మెచ్చ, వరుసఁ బెండ్లిసేయఁగ దలఁచె.

తా. జనకుఁడు తనయిద్దఱుపుత్రికలకుఁ బెండ్లిచేసి తనతమ్ముని బిడ్డలకుఁ గూడ భరతశత్రుఘ్నులకిచ్చి వివాహము చేయ నలుగురు మెచ్చునట్లు తలంచెను.

లక్ష్మి.—అంతన్ = పిదప, తజ్జనకుఁడు = గోపాలుఁడు, స్వాత్మము దమ్మున్ = మనస్సంతోషమును, బిడ్డలపయిన్ = పుత్రచతుష్టయముపైని, సమత్వమలరఁజేర్చి, ఉన్న వారిరువురకున్ = లక్ష్మణరాములకు, పెండ్లిచేయఁదలఁచెను.

తా. గోపాలమంత్రి తక్కినయిద్దఱుకొడుకులకుఁ బెండ్లిచేయ దలంచెను.

వ. అట్లు తలంచి యొక్కసముచితసమయంబున. 93

మ. అవునంచెన్న జగమ్మనావిలసితాఖ్యన్ మించుసామోదమా
లవి యన్మధ్యమలోకసన్నుతగుణాలంకార శృంగారసం
స్తవనీయాననవార్జనాభరతుఁడన్ సచ్చక్ర తేజస్స్ఫుర
న్నవధీశాలికి లక్ష్మణాగ్రజునకుం దాఁ బెండ్లిచేసెం దగన్.

రాఘ.—జగమ్ము = జగత్తు, ఔనంచెన్నన్ = బళీయనునట్లు, అనావిలసితాఖ్యన్ = స్వచ్ఛమైనకీర్తిచేతను, మించు = హెచ్చినట్టియు, సామోదన్ = సంతోషముతోఁగూడినట్టియు, మధ్యమలోకసన్నుతగుణాలంకారన్ = భూలోకముచే స్తోత్రముచేయఁబడినగుణములును, అలంకారములును గుట్టియును, శృంగా...ర్జను-శృంగార = సౌందర్యముచేత, సంస్తవనీయ = స్తుతిచేయఁదగిన, ఆనన=ముఖమును, వార్జను = (వాః + జ + ను) పద్మముగలిగిన మాలవియన్ = మాళవియనుదానిని, ఆ, భరతుఁడన్=భరతుఁడను, సచ్చక్రతేజస్స్ఫురన్నవధీశాలికిన్-సత్ చక్ర=విష్ణుచక్రముయొక్క, తేజః=అంశముచేత, స్ఫురత్=ప్రకాశించుచున్న, నవధీశాలికిన్ = నూతనబుద్ధిశాలికి, (భరతుఁడు విష్ణుచక్రాంశమునఁ బుట్టెను) లక్ష్మణాగ్రజునకున్=లక్ష్మణునికంటెఁ బెద్దవానికి, తగన్, పెండ్లిచేసెన్.

తా. సుందరాంగియైన మాళవిని భరతున కిచ్చి పెండ్లిచేసెను.

లక్ష్మ.—అవునంచెన్నన్, జగమ్మనా = జగమ్మయను, విలసితాఖ్యన్ = వెలసినపేరుతో, మించు, సామోదమాలన్=పరిమళించు పుష్పమాలికగలదానిని, వియన్మధ్యన్ = ఆకాశమువంటి మధ్యభాగముగల, లోకసన్నుత గుణాలంకారన్, శృంగారసంస్తవనీయాననన్, వార్జనాభరతుఁడన్-వార్జ=పద్మము, నాభ = నాభిగలవిష్ణువునందు, రతుఁడన్ = ఆసక్తుఁడను, సచ్చక్రతేజస్ఫురన్నవధీశాలికి - సచ్చక్ర = సత్పురుషసముదాయమునందు, తేజస్స్ఫురన్నవధీశాలికి, లక్ష్మణాగ్రజునకున్=లక్ష్మణుఁడను (బ్రాహ్మణునికి) వానికి, పెండ్లిచేసెను.

తా. జగ్గమ్మ యనుకన్యను మూఁడవపుత్త్రుఁడు లక్ష్మణునకుఁ బెండ్లి చేసెను.

వ. అప్పుడు. 95

గీ. ఈరుచిరమూర్తి యైనసుధీరమణికి
నీశుభరతనామోదాత్తహితమతిఁ బ్రమ
దగజగమనఁ గూరిచె నేఁడు తప్పకుండ
శుభము లొనరింప సాగె నీసుకృతి బళిర. 96

రాఘు.—ఈరుచిరమూర్తియైన=ఈసుందరదేహముగల (ఈ=లక్ష్మివలె రుచిరమూర్తి), సుధీరమణికిన్ = మంచిబుద్ధిగలస్త్రీకి, ఈశు = ప్రభువయిన, భరత...మతిన్-భరత=భరతుఁడను, నామ=పేరుగల, ఉదాత్తహితమతిన్ = అతిశయమైన 'యిష్టబుద్ధిగలవానికి, ప్రమదగజగమనన్ = మత్తేభగామినిని, కూరిచెన్ = పెండ్లిచేసెను. నేఁడు, తప్పకుండన్, (అందఱకు) ఈసుకృతి = జనకుఁడు, శుభములొనరింపసాగెన్, బళిర.

లక్ష్మ.—ఈరుచిరమూర్తియైన, సుధీరమణికిన్ = సుధీరులలో శ్రేష్ఠుఁడైనలక్ష్మణునకున్, ఈశుభరతన్-ఈ=పరిదృశ్యమానమైన, శుభరతన్=శుభములయందాసక్తిగలదానిని, ఆమోదాత్తహితమతిన్=సంతోషములో స్వీకరింపఁబడిన యిష్టమైనబుద్ధిగలదానిని, జగమనన్ = జగ్గమ్మను, ప్రమదగన్ = భార్యగా, ఏఁడుతప్పకుండన్ = ప్రతిసంవత్సరము, శుభములు = పెండ్లిండ్లు, ఈసుకృతి, ఒనరింపసాగెన్, (సుకృతి = పుణ్యాత్ముఁడు).

తా. లక్ష్మణునకు జగ్గమ్మను బెండ్లిచేసెను.

వ. అనుచుఁ దత్పురజనంబు లగ్గోపాలుం బ్రశంసించిరంతమఱియును. 97

రాఘు.—తత్పురజనంబులు = మిథిలాపురవాసులు, అగ్గోపాలున్ = జనకమహారాజును, ప్రశంసించిరి.

లక్ష్మి.—తత్పురజనంబులు=పుర్యోటివాసులు, అగ్నోపాలుర్, ప్ర
శంసించిరి.

గీ. ఘనుఁ డాజనకుఁ డనిశశ్లో
భనుఁ డాశ్రుతకీర్తిరామపరిణయ మిఁక నే
నొనరింపవలయు నీవా
యనమున నని యూహచేసె నర్హ్యమగుతతిన్. 98

రాఘ.—ఘనుఁడు, ఆజనకుఁడు, అనిశశ్లోభనుఁడు=ఎడతెగని శుభవం
తుఁడు, ఆశ్రుతకీర్తిరామ = ఆశ్రుతకీర్తియను కన్నెయొక్క, పరిణయము=
వివాహము, ఇఁక, నేను, ఈవాయనమునను = ఇచ్ఛామార్గముచేత, అని; అర్హ
మగుతతిన్=మంచితరుణమున, ఊహచేసెను.

తా. శ్రుతకీర్తి యనుకన్నెను వివాహముచేయవలయు నని జనకుఁ
డూహించెను.

లక్ష్మి.— ఆజనకుఁడు = ఆతండ్రి గోపాలమంత్రి, ఆశ్రుతకీర్తి=అంగీ
కరింపఁబడినకీర్తిగలవాఁడు "ఊరీకృతమురరీకృతమంగీకృత మాశ్రుతం" అమ
రము. రామపరిణయమున్ = రాముఁడనుకనిష్ఠపుత్రుని వివాహమును, ఈవా
యనమున = ఈసంవత్సరముననే, యని యర్హ్యమగుతతి నూహచేసెను.

తా. గోపాలమంత్రి తననాల్గవపుత్రునకుఁ బెండ్లిచేయఁ దలఁచెను.

గీ. అట్టు లూహచేసి యప్పట్టికి న్సువ
స్త్రాంగరాంగమాలికాభరణము
లాదిగాఁగఁ గలుగునట్టియలంకృతు
లొనరిచి యొకశుభముహూర్తమునను. 99

రాఘ.—అటులూహచేసి, అప్పట్టికిన్ = శ్రుతకీర్తికి, సువస్త్రా...భర
ణములు, మంచివస్త్రములు, మెఱుఁగుపూఁతలు, హారములు, నగలు, ఆది

గాఁగన్ = మొదలైన, కలుగునట్టి యలంకృతులు = కలిగినభూషణములు, ఒన రిచి, ఒకశుభముహూర్తమున = ఒకశుభలగ్నమున.

లక్ష్మి.—అప్పటికిన్ = ఆరామునకు. తక్కినది సమానము.

క. కుతుకమునఁ బెండ్లి సేసెన్
వితతాదర మొప్ప నతఁడు వేంకటలక్ష్మిన్
శ్రుతకీర్తిరామనామా
న్వితునకు శత్రుఘ్నునకు వినీతి దలిర్పన్. 100

రాఘ.—కుతుకమున=సంతోషములో, వేంకటలక్ష్మిన్ = పాపములు గొట్టివేయుం సంపత్తిచేతను, శ్రుతకీర్తిరామను= శ్రుతకీర్తియనుమగువను, ఆమా న్వితునకున్ = ఆలక్ష్మియుక్తుఁడైన, శత్రుఘ్నునకున్, వినీతిదలిర్పన్, వితతాదరమొప్పన్ = మిక్కిలియైన యనురాగములో, పెండ్లిసేసెన్.

తా. శత్రుఘ్నునకు శ్రుతకీర్తిని బెండ్లిసేసెన్.

లక్ష్మి.—శ్రుతకీర్తి=ప్రసిద్ధకీర్తిగల, వేంకటలక్ష్మిన్ = వేంకటలక్ష్మి యనుకన్యను, శత్రుఘ్నునకున్ = శత్రునాశకుఁడైన, రామనామాన్వితునకున్ = రాముఁడను పేరుగలవానికి, వినీతిదలిర్పన్ = న్యాయముగా, కుతుకమునన్, వితతాదరమొప్పం బెండ్లిసేసెను.

తా. రామునకు వేంకటలక్ష్మిని బెండ్లిసేసెన్.

వ. తత్సమయంబున. 101

క. హృద్యయములై శుభగత్యన
వద్యములై సకలలోకవర్గమనోమో
దాద్యములై పంచమహా
వాద్యము లొప్పఁగఁ జెలంగె వర్ణ్యము లగుచున్. 102

టీ. హృద్యములై = మనోహరములై, శుభగత్యనవద్యములై = శుభ శీలనిశ్రేష్ఠములై, సకల...దాద్యములై = సమస్తజనుల సంతోషమునకు

స్థానములై, పంచమహావాద్యములు = అయిదువిధములగు ప్రసిద్ధవాద్యములు, వర్ణ్యములగుచున్ = వర్ణనార్హములగుచు, ఒప్పన్ = తగునట్లు, చెలంగెన్.

(రెండువైపుల నర్థము తాత్పర్యము సమము.)

వ. అట్లు తద్వివాహమహోత్సవంబు విధ్యుక్తప్రకారంబునం బ్రవర్తిల్లుచున్నంత దినచతుష్టయానంతరంబున శృంగారప్రకారంబున రచియించిన ప్రోలియందు నవ్వధూవరులు ప్రవేశింప నాకబలి విధానంబును నయ్యె నప్పుడు. 103

రాఘు.—అట్లు, తద్వివాహమహోత్సవంబు = ఆరామలక్ష్మణభరతశత్రుఘ్నుల పెండ్లివేడుకలు, విధ్యుక్తప్రకారంబునన్ = శాస్త్రప్రకారము, ప్రవర్తిల్లుచున్నంతన్ = జరుగుచుండఁగా, దినచతుష్టయానంతరంబునన్ = నాల్గుదినములు గడచిన పిమ్మట (ఐదవనాఁడు), శృంగారప్రకారంబునన్ = శృంగారముగా నందమగురీతిని, రచియించిన = కావించిన, ప్రోలియందున్ = (నాకబలిపట్టులో) ప్రవేశింపన్, నాకబలివిధానంబును, ఆయ్యెను.

లక్ష్మ.—తద్వివాహమహోత్సవంబు = ఆనాల్గవకుమారుఁడైన రాముని వివాహసంభ్రమము. (తక్కినది సమము.)

క. రమణీచతురాకృతిమధు
రిమ సొగసగుపిండిప్రోలి శ్రీరామున కా
త్మముద మమరఁగను దమ్ముల
కు మహోత్సవ మొనరఁజేసెఁ గొసరక వరుసన్. 104

రాఘు.—రమణీచతురాకృతిమధురిమ-రమణీ = పెండ్లికుమార్తెయొక్క, చతుర = సొగసైన, ఆకృతి = ఆకారముయొక్క, మధురిమ = మాధుర్యమును, సొగసగుపిండిప్రోలి = చక్కనిరంగుల పిండిచే రచింపఁబడిన నాగవల్లిపట్టుయొక్క, శ్రీ = శోభయును, రామునకున్ = శ్రీరామునకు, ఆత్మముదము =

మనస్సంతోషమును, అమరఁగన్, తమ్ములకున్, పరుసన్ = క్రమముగా, ఒసరఁజేసెను.

తా. రామునకును, దక్కిన ముగ్గురుతమ్ములకును, భార్యలసౌందర్యమును నాగవల్లి పట్టు చమత్కారమును నానందము గలిగించెను.

లక్ష్మి.—రమణీ...మధురిమ = భార్యయొక్క సుందరాకారముయొక్క రుచి, సొగసగు పిండిప్రోలి శ్రీరామునకున్ = పిండిప్రోలివారి శ్రీరామునకు, ఆత్మ ముదము మరన్, కనుదమ్ములకున్ = నేత్రపద్మములకు, పరుసన్, కొసరక, మహోత్సవ మొసరఁజేసెన్ = ఆనందము కలిగించెననుట.

తా. వేంకటలక్ష్మిసౌందర్యము రామునకుఁ గన్నులపండువ యొనర్చెను.

వ. అప్పు డగ్గోపాలసంతతిం గనుంగొను వేడ్క నరుగుదెంచిన
జనంబులు తమలోన. 105

రాఘ.—అగ్గోపాలసంతతిన్ = దశరథపుత్త్రులు నలువురు.

లక్ష్మి.—అగ్గోపాలసంతతిన్ = గోపాలమంత్రిపుత్త్రుఁ డగు రాముని.

తా. పెండ్లిచూడవచ్చినజను లీక్రింది విధమున మాటలాడుకొనిరి.

క. కనుఁగొంటిరె శ్రీరామా
భ్యుని త్తఱిం గ్రొత్తపెండ్లి కొమరుండై మా
ల్యనవాంగరాగభూషా
ఘనవస్త్రాదికములొప్పఁ గ్రాలెడువానిన్. 106

టీక. ఇత్తఱిన్ = ఈపెండ్లిమూలమున, క్రొత్తపెండ్లికొమరుఁడై, మాల్య = పుష్పమాలలు, అంగరాగములు, భూషణములు, నూతనవస్త్రములతో, గ్రాలెడువానిన్ = ప్రకాశించువానిని, శ్రీరాముని = దశరథునిపెద్దకొడుకును, గోపాలమంత్రిసాల్గవపుత్త్రుని, కనుంగొంటిరె = చూచినారా. (కంటిరని సమానము.)

వ. అని పలికి యచ్చెరువనున్న రామునితోఁబుట్టువులం బేర్కొని
క్రమక్రమంబున నిట్లనిరి. 107

టీ. రామునితోఁబుట్టువులన్ = శ్రీరామునితమ్ములైన లక్ష్మణ భరత శత్రుఘ్నులను, పేర్కొని=పేరువెట్టి (పొగడి), ఇట్లనిరి. క్రమముగ, రామునితోఁ బుట్టువులన్ = గోపాలమంత్రిపుత్రుఁడైన రామమంత్రితోడఁబుట్టిన వారిని, తిరుపతన్నరామకృష్ణయ్యలక్ష్మణులను.

క. అవలోకింపరె లక్ష్మణు
సవిశదనీతిదృఢబుద్ధి సద్యత్నపరు
న్నవలీలాప్తవివాహో
త్సవు నీతనిఁ జూడ మదికి సంతసమయ్యెన్. 108

రాఘ.—సవిశదనీతిన్ = స్పష్టమైన న్యాయవర్తనముగలయట్టి, దృఢబుద్ధిన్=దార్ఢ్యమైన బుద్ధిగలయట్టి, సద్యత్నపరున్ = సత్కార్యములానర్ప యత్నించువానిని, నవ=నూతనమైన, లీలా=విలాసముచే, ఆప్త=పొందఁబడిన, వివాహోత్సవున్ = పెండ్లికొడుకగువానిని, లక్ష్మణునిన్=లక్ష్మణస్వామిని, అవలోకింపరె=చూడుండు. (ఆదరముచేఁ బ్రార్థించుట).

తా. పెండ్లిమహోత్సవమున నున్నయీలక్ష్మణస్వామిని చూడుఁడు. మనస్సునకు సంతోషము కలుగుచున్నది.

లక్ష్మ.—లక్ష్మణున్ = లక్ష్మణకవిని, సవిశదనీతిదృఢబుద్ధిన్, సద్యత్న ... వాహోత్సవున్ = సత్పురుషులైన బంధువులయొక్క ప్రయత్నముచే, పరుత్=నిరుడు, 'పరుత్పరార్యైషమో ఽబ్దే' అమరము. నవలీల = నూతనలీలచేతను, ఆప్త=పొందఁబడిన, వివాహోత్సవున్.

తా. నిరుడుసంవత్సరము పెండ్లియైనయీలక్ష్మణకవిని జూడఁగా సంతోషము గల్గుచున్నది.

గీ. అద్భుతం బగుఁ జూడరే యతని ఘనత
డంబుమీఱు నూతనమహోత్సవంబరారి
నవముదాత్తమాతులసుకన్యాకరుఁ బ్రచు
రధృతిమాలోలు భరతుని రామకృష్ణు. 109

రాఘు.—అద్భుతంబగుక్ = ఆశ్చర్యమగుచున్నది, ఘనతక్ = మూర్తి మంతుః దగుట చేతను, దంబుమీఱు = ప్రకాశించు, నూతనమహాశంబరిక్ = క్రొత్తమన్మథుని (శంబరరాక్షసుని మన్మథుఁడు సంహరించెను.) (దేహధారియై యున్న మన్మథుని వలె నున్నవానిని), నవ...కరుక్-వనముత్ = నూతనసంతోషముచే, ఆత్త = స్వీకరింపఁబడిన, మాతుల = లక్ష్మీసమానురాలైన, సుకన్యా = చక్కనికన్నెయొక్క, కరుక్ = హస్తముగలవానిని, ప్రచురధృతిమాలోలుక్ = తక్కువగాని ధైర్యసంపత్తియందాసక్తుని, రామకృష్ణుక్ = రామునినల్లనివానిని, భరతునిక్ = భరతుని, అతనిక్, చూడరే = చూడుండు.

తా. నవమన్మథాకారుని, రామునివలె శ్యామలవర్ణముగలవానిని పెండ్లికొడుకును భరతుని జూచుచున్నారుగదా.

లక్ష్మ.—చూడరే = చూడుండు, అతనిక్ = (రామకృష్ణయ్యను) చేయివెట్టిచూపుచున్నారు. ఘనతక్ = సాంద్రత్వముచే, దంబుమీఱు, నూతనమహాశక్ = క్రొత్తయాసచే, మహాగినవసుదాత్తమాతులసుకన్యాకరుక్-మరారి=ముందటేఁడు, నవముత్ = క్రొత్తసంతోషముతో, ఆత్త = స్వీకరింపఁబడిన, మాతులసుకన్యాకరుక్ = మేనమామకూఁతును పెండ్లిచేసికొనినవానిని, ప్రచురధృతిక్ = ప్రకటధైర్యముగలవానిని, మాలోలుభరతునిక్ - మాలోలుభ = లక్ష్మిలోలుండైన విష్ణువునందు, రతునిక్ = ఆసక్తిగలవానిని, రామకృష్ణుక్ = రామకృష్ణయ్యమంత్రిని.

తా. రామకృష్ణయ్యగారికి గతసంవత్సరమున మేనరికము వివాహమైనది యనుట.

గీ. రమణ మాధవుదరమె వర్ణనముసేయ
నవనియందు శత్రుఘ్నసమాఖ్యఁ దగుని
తండు నేతత్సువత్సత్రితయమునకును
మున్నహీమ హత్తి గార్హస్థ్యముక్ భజించె. 110

రాఘు.—రమణ=అత్యంతము, మాధవుదరమె = విష్ణుదేవునిశంఖమే, వర్ణనముసేయక్ = స్తుతిసేయుంనట్టుల, అవనియందుక్ =భూలోకమున, శత్రు

ఘ్నసమాఖ్యన్ = శత్రుఘ్నుఁడనుపేరుతో, తగున్ = ఒప్పుచున్నది. ఇతండు = ఈశత్రుఘ్నకుమారుఁడు, ఏతత్సువత్సత్రితయమునకున్ = ఈముగ్గురుచిన్నవాం డ్రకును, మున్న హిమమహత్తన్ = మహిమ హెత్తునట్లుగా, గార్హస్థ్యమున్ భజించెన్ = పెండ్లికొడుకయ్యెననుట.

తా. ఈశత్రుఘ్నుఁడు భూలోకమునం జనించిన విష్ణుశంఖావతారము. ఈతఁడు పెండ్లికొడుకగుట తక్కినముగ్గురన్నలకు సంతోషమును గల్గించుచున్నదనుట.

లక్ష్మ.—రమణమాధవున్ = రమణమ్మపెనిమిటిని (తిరుపతిమంత్రిని), వర్ణనము సేయఁదరమె, (శ్లేషప్రధానకావ్యముగాన 'రమణమాధవుఁదరమె' యని యర్థానుస్వారము నిలుపనందులకు విచారింపవలదు) వర్ణింపశక్యము గాదు. అవనియందున్, ఇతండు = తిరుపతి, శత్రుఘ్నసమాఖ్యన్ = శత్రునాశకుఁడనుకీర్తిచే, తగున్ = తగియుండును. ఏతత్ = ఈచెప్పఁబడిన, సువత్స = మంచివత్సరములయొక్క 'వత్సతర్ణకవర్షాద్యా' అమరము. త్రితయమునకును = రామలక్ష్మణరామకృష్ణులకుఁ బెండ్లిండ్లయిన మూఁడుసంవత్సరములకంటె, మున్ = పూర్వసంవత్సరమందు, మహిమమహత్తన్, గార్హస్థ్యమును భజించెన్ = గృహస్థుఁడయ్యెను.

తా. రమణమ్మ పెనిమిటి యగుతిరుపతిమంత్రికి నాల్గుసంవత్సరముల క్రిందట వివాహమైనది. ఇతనిం బొగడఁ దరముకాదు.

వ. అనుచు నల్వురం బ్రశంసించి తత్పత్నులం జూచి. 111

{ పెండ్లివేఁడుకలు చూచుచున్నపురజను లింక పెండ్లికొమార్తలను వర్ణించుచున్నారు. }

క. పక్ష్మలలోచన వేంకట
లక్ష్మి నిరాజన్మహోత్పలరుచిరవక్త్రన్
సూక్ష్మావలగ్న నీశుభ
లక్ష్మయుతన్ రాముభార్య లలిఁ గాంచితిరే. 112

రాఘ.—పక్ష్మ...లక్ష్మిని - పక్ష్మల = మంచిఱెప్పలుగల, లోచన = నేత్రములయందు, వేంకట - వేం+కట = పాపనాశకమైన, లక్ష్మిన్ = శోభ కలదానిని 'శోభాసంపత్తిపద్మాసులక్ష్మీః' అమరము. ఇరాజన్ = భూపుత్రికను, 'ఇరాభూవాక్సురాప్సుస్యాత్' అమరము. మహోత్పలరుచిరవక్త్రిన్ = పద్మమువంటిముఖముగలదానిని, సూక్ష్మావలగ్నన్ = సన్నినడుముగలదానిని, ఈశుభలక్ష్మయుతన్ = ఈశుభలక్షణములతోఁగూడిన, రాముభార్యన్ = రామునిసతియైనసీతను, లీలన్, కాంచితిరి = చూచినారుగదా !

తా. నేత్రములయందు లక్ష్మీకళగల పద్మముఖి, భూపుత్రియైన రాముని భార్య సీతను జూడుఁడు.

లక్ష్మ.—పక్ష్మలలోచనన్, వేంకటలక్ష్మినిన్ = వేంకటలక్ష్మమ్మను, రాజన్మహోత్పలరుచిరవక్త్రిన్ = ప్రకాశించుచున్న పద్మములబోలిన మోముగలదానిని, సూక్ష్మావలగ్నను, ఈశుభలక్షణయుతన్ = ఈయెదుటనున్నవివాహచిహ్నములుగల, రాముభార్యన్ = రామమంత్రిభార్యను, కాంచితిరే.

తా. రామయ్యమంత్రిభార్యను గల్యాణాలంకారములతో నున్న వేంకట లక్ష్మమ్మను జూడుఁడు.

చ. సరసతమిూఱఁ గన్గొనరె సాధ్విని లక్ష్మణపత్నిఁ గైనకుం
దరదన రమ్యలోచన నితంబిని నూర్మిల సద్వళిన్ సుకం
ధరను జగమ్మనేకమహితస్థితులం గొనియాడ నొప్పుభా
సురగుణపఙ్క్తిచే మిగుల సొంపువహించినదాని మానినిన్.

రాఘ.—సాధ్విని = పతివ్రతను, సద్వళిన్ = మంచివళులుకలదానిని, సుకంధరన్ = మంచికంఠముగలదానిని, రమ్యలోచనన్ = చక్కనినేత్రములుగలదానిని, నితంబినిన్, లక్ష్మణపత్ని = లక్ష్మణునిభార్య, ఐనకుందరదనన్ = మల్లెమొగ్గవంటి దంతములుగల, ఊర్మిలన్ = ఊర్మిళను, జగమ్ము = లోకము, అనేకమహితస్థితులన్ = పెక్కుమంచిరీతులచే, కొనియాడన్ = పొగడుటకు, భాసురగుణపఙ్క్తిచేసొంపువహించినదానిని, మానినిన్ = మానవంతురాలిని, సరసతమిూఱన్, కన్గొనరె.

తా. సర్వాంగసుందరియై సద్గుణసంపత్తిగల యూర్మిలయనులక్ష్మణ భార్యను జూడుము.

లక్ష్మ.—లక్ష్మణపత్నియైనసుందరరదనన్ = లక్ష్మణకవిభార్యను, ఊర్మిల సద్వళిన్ = తరంగములవంటి వళులుగలదానిని, జగమ్మను = జగ్గమ్మను, ఏకస హితస్థితులన్ = ముఖ్యమైనపూజ్యస్థితిచేత, కానియాడన్, ఒప్పు సుగుణ శక్తిచే మిగులసొంపువహించినదానిని, మానిని, కన్గొనర.

తా. లక్ష్మణకవిభార్యయైనజగ్గమ్మను బొగడఁదగినగుణములుగలదానిని జూడరా.

వ. అని పలికి మఱియును. 114

క. చారుతరాకృతి భరతకు
మారుని నలుఁబోలినసుకుమారుని విలస
ద్ధీరాత్ము రామకృష్ణుని
సారమతిం గూర్చినట్టి సతి యిదిసుండే. 115

రాఘ.—చారుతరాకృతిన్ = చక్కనిరూపముఁగల. భరతకుమారునిన్ = భరతుఁడనుచిన్నవానిని, నలుఁబోలినసుకుమారునిన్ = నలమహారాజువంటి సుకుమారముగలవానిని, విలసద్ధీరాత్మున్ = ప్రకాశించెడుధైర్యముగలవానిని, రామకృష్ణుని, సారమతింగూర్చినటిసతి, ఇదిసుండే = ఈమూలవిదేచుండా.

లక్ష్మ.—చారుతరాకృతిభరతకున్ = సురూపమునుభరించుటకు, మారునిన్ = మన్మథుని, నలున్ = నలచక్రవర్తిని, పోలినసుకుమారునిన్, రామకృష్ణునిన్ = రామకృష్ణయ్యాను, గూర్చినసతి = జతచేసినపతివ్రత, ఇదిసుండే — (అని హస్తనిర్దేశము.)

వ. అనుచుం దత్సతీలలామంబు గనుంగొని. 116

సీ. సరసవృత్తు లరసితిరుపమ నియ్యింతిఁ
జెప్పిచెప్పఁగలరె తీతి ననుచు గు

రత వచించి రొండొరులకు నాకచగన
వ్యసుమమాలవినయవతినిఁ జూచి. 117

రాఘ.—సరసవృత్తులు = సరసవ్యాపారముగలమీరు, అరసితిరి=చూచినారుగదాయనుట. (విమర్శించిరిి) ఉపమను=సామ్యమునందు,ఇయ్యింతిన్ =ఈమాలవిని, చెప్పిచెప్పఁగలరె = చెప్పినపిమ్మట మరలఁజెప్పుట కింకొక రున్నారా, క్షితిన్ = భూమియందు, అనుచున్, గురుతన్ = గురుత్వముచేతను, వచించిరొండొరులకు = ఒకరితోనొకరు చెప్పుకొనిరి. ఆకచగనవ్యసుమన్ = కొప్పునుబొందిన నూతనపుష్పములుగల, వనయవతిని = నీతికలదానిని, మాలవిన్ = మాలవియనుదానిని, చూచి. (వెనుకకన్వయము).

తా. ఈమాటవిని మెచ్చినపిమ్మట నీమె కుపమగా రెండవస్త్రీని జెప్పుటకు నవకాశములేదు.

లక్ష్మీ.—సరిసవృత్తులరసి = సరసములైనవ్యాపారములు విమర్శించి,ఉపమను = నిరుపతమ్మ యను, ఇయ్యింతిన్, చెప్పిచెప్పఁగలరె, క్షితి, ననుచు, వచించిరొండొరులకు, ఆకచగనవ్యసుమమాలన్, వినయవతిన్, చూచి.

తా. ఆనిరుపతమ్మను గనుంగొని యందఱును నింతచక్కనిది లేదని పొగడిరి.

వ. అందుఁ గొందఱు మఱియును. 118

గీ. చూడుఁ డీరు రమణ శ్రుతకీర్తి సశుభల
క్షణయుతముఖకమలఁజందిరు పతి
యన నభిఖ్యనొప్పునట్టిశత్రుఘ్నుని
పత్ని యైనయల్లపరమసాధ్వి. 119

రాఘ.—ఈరు = మీరు, రమణ = అత్యంతము, శ్రుతకీర్తిన్ =శ్రుతకీర్తియను చిన్నదానిని, సశుభలక్షణయుతముఖకమలన్ =శుభలక్షణములతోఁగూడుకొనినముఖపద్మముగలదానిని, చందిరున్ = చంద్రునియొక్క "చంద్ర

శ్చచందిరః” ద్విరూపకోశము. పతియనఁగా = ప్రతియగునటుల, అభిఖ్యానొప్పు = కాంతిశాలియైన, శత్రుఘ్నునియొక్క, పత్నియైన యల్ల పరమసాధ్విఁగా = పరమపతివ్రతను, చూడుండు.

తా. శత్రుఘ్నుభార్య యైనశ్రుతకీర్తిని గనుంగొనుండు.

లక్ష్మి—ఈరు, చూడుండి, రమణఁగా = రమణమ్మ యను స్త్రీని, ‘అః ఉ స్త్రీవిషయాః’ అని నన్నయభట్టీయసూత్రమువలన రమణయని ప్రయోగము. శ్రుతకీర్తిఁగా = ప్రసిద్ధకీర్తిగలదానిని, సశుభలక్షణయంతముఖకమలజఁగా = శుభలక్షణములతోఁగూడిన, ముఖపద్మముగలదానిని, (కమల = ఉదకమున, జ=పుట్టినది, పద్మము) తిరుపతియనభిఖ్యానొప్పు = తిరుపతిమంత్రి యను పేరుగల, శత్రుఘ్నుపత్ని = శత్రునాశకునిభార్య, ఐనపరమసాధ్విఁగా.

తా. తిరుపతిమంత్రిభార్యయగు నీరమణమ్మను గనుంగొనుండు.

వ. అనుచు ననేకు లనేకవిధంబుల వర్ణించుచుండ నగ్గోపాలుండు తద్వధూజనకదత్తభూషణాదిసమస్తపదార్థంబులు గైకొని కవిగాయకప్రముఖజనంబులకుఁ దగినవిధంబున సకలవస్తువు లొసంగి తనపురంబున కేగ నుద్యోగించి సపరివారుండై చనుచుండఁ బురోభాగంబున. 129

తా. దశరథుఁడును గోపాలమంత్రియుం వివాహముతైన పిమ్మట పెండ్లికూఁతురువా రిచ్చిన బహుమానములంగొని తామీయవలసిన బహుమానములు దాసదాసీజనులకుఁ బురోహితాదులకు నిచ్చి, అయోధ్యకును, (ఉయ్యూరునకును) బోవ నమకట్టిరి. అట్లు వెళ్లుచుండఁగా మార్గమధ్యమునందు.

సీ. భాస్వరైకసువర్ణపరశుభాస్యాయత
కరసుధర్మాక్షతకాండములు మ
హాదరం బొనరింప నమరి రామయమిత
తాసాధువాక్తతి వాసిగ నని.

కోర్కెఁ దెల్ప నెసంగు క్షోణీసుపర్వరా
జుల్లసద్రభసతాస్యూతబుద్ధి
రాజమానారి వరపురుషు సురుచిరా
జితనయుఁ గనుఁగొనఁ జేరునంత

గీ. సంభ్రమమున గోపాలుఁడు సముచితార్చ
లాచరింపఁగ శివధర్మహారి యగుట
నెంచి శ్రీరామునొద్దకు నేగ నాతఁ
డింపుతోడుతఁ దగునమస్కృతి యొనర్చె. 121

రాఘు.—భాస్వర = ప్రకాశించుచున్నట్టియుం, ఏక = ఒక్కటియైనట్టి, సువర్ణపరశు = సువర్ణఖచితమైన గండగొడ్డలిచేతను, భాసి = ప్రకాశించుచున్న, ఆయతకర = దీర్ఘహస్తమునందు, సుధర్మ = మంచివిల్లును, అక్షతకాండములు = కొట్టఁబడని బాణములును (అమోఘబాణములు), మహోదరంబొనరింపన్ - మహోదరంబు = భయమును, ఒనరింపన్ = కలుగఁజేయఁగా, 'చతుర్దశదరత్రాసౌ' అమరము. అమరి = అభిముఖుఁడై, రామయమి = పరశురాముఁడను. యోగి, తత + అసాధు + వాక్తతిన్ = వ్యాప్తమైన క్రూరవాక్యసముదాయమును, వాసిగన్, అనికోర్కెదెల్ప = యుద్ధమునందలి యభిలాషమును జెప్పుచుండఁగా, ఎసంగు = విజృంభించుచున్న, క్షోణీసుపర్వరాజు = విప్రశ్రేష్ఠుఁడు, ఉల్లసద్రభసతాస్యూతబుద్ధి = ఉజ్జృంభించుచున్న వేగముతోఁగూడిన బుద్ధిగలవాఁడు, రాజమానారి = రాజులమానమునకు విరోధియైనవాఁడు, పరపురుషు = పురుషోత్తముఁడైన పరశురాములు, సురుచిరాజితనయున్ = సుందరుఁడైన శ్రీరాముని, కనుఁగొనన్ = చూచుటకు, చేరునంతన్, సంభ్రమమునన్ = తొట్రుపాటుతో, గోపాలుఁడు = దశరథుఁడు, సముచితార్చలాచరింపఁగన్ = పూజింపఁగా, శివధర్మహారియగుటన్ = శివుని విల్లు విఱిచినవాఁడగుటను, ఎంచి = ఆలోచించి, శ్రీరామునొద్దకు నేగన్ — అతఁడు = దశరథరాముఁడు, ఇంపుతోడుతన్, తగునమస్కృతి = నమస్కారమును, ఒనర్చెన్.

తా. దశరథుండును మార్గమధ్యమునఁ బరశురాముఁ డెదురుపడి తనగురువులైన యీశ్వరుని ధనుస్సును విఱిచిన రామునితో యుద్ధమును గోరె ననుట.

లక్ష్మ.—భాస్వరైకసువర్ణపర - భా = కాంతిచేతను, స్వర = ఉదాత్తాదిస్వరములచేతను, ఏక = ముఖ్యములైన, సువర్ణ = శ్రేష్ఠాక్షరములు (వేదాక్షరములయందు), పర = ఆసక్తిగలవిగనుకయే, శుభ = శుభప్రదములైన, ఆస్య = ముఖములును, ఆయతకర = దీర్ఘహస్తములయందు, సుధర్మాక్షతకాండములు = శ్రేష్ఠాచారముగలయక్షతలును, మహాదరంబొనరింపన్ = మిక్కిలియాదరణచేయుచునటుల, అమరి = ఆసన్నులై, రామయ = రామయ్యయను పెండ్లికుమారుని, మితతాసాధువాక్తతిన్ = మితత్వముచేతసాధువులైన వాక్యములచే, వాసిగనని = ఆశీర్వదించి, కోర్కెలెల్పన్ = వాంఛతెల్పుటకు, ఎసంగు, క్షోణీసుపర్వరాజులు = బ్రాహ్మణసముదాయము, లసద్భద్రసతాస్యాతబుద్ధిన్ = ప్రకాశించుసంతోషముచేఁ గూర్పఁబడినబుద్ధిచేతను, రాజమా = రాజమ్మయను, నారి = స్త్రీకి, వర = భర్తయైన, పురుషున్ = మంచితేజస్సుగల, రాజితనయుఁన్ = మంచినీతిగలవానిని, కనుఁగొనఁజేరునంతన్ = చూడఁగా, సంభ్రమమునన్ = సంతోషముతో, గోపాలుఁడు = గోపాలమంత్రి, సముచితార్చలాచరింపన్ = తగినపూజలొనరింపన్, శివధర్మహారియగుటన్ - శివధర్మ = పెండ్లి చేతను, హారి = మనోహరుఁడగుటను, ఎంచి, శ్రీరామునొద్దకున్ = పెండ్లికొడుకైన రామయ్యదగ్గఱకు, ఏగన్ = వెళ్ళఁగా, అతఁడు, నమస్కృతియొనర్చెను.

తా. (రాఘవార్థమున నల్వురపెండ్లిండ్లు, నొక్కసారియైనట్లు లక్ష్మణకవియర్థమున రామయ్యపెండ్లి యొక్కటియే యైనట్లునుగవియొక్కమాటలో నిల్పుకొనుచు వచ్చుచున్నాఁడు) రామయ్యపెండ్లి యైనది; బెలుదేఱి యింటికివచ్చుచుండఁగా వేదవిదులైనబ్రాహ్మణు లాశీర్వదించి మంత్రాక్షతలిచ్చి వారికోర్కెఁ దెల్పిరి. గోపాలమంత్రి వారిం బూజించి తగినసత్కారము చేసెను. పెండ్లికొడుకు వారికి మ్రొక్కెను.

వ. అంత నాబ్రాహ్మణసంతతి రాజమాధవుని కిట్లనిరి. 122

రాఘ.—అంతట, బ్రాహ్మణసంతతి = పరశురాముఁడు, రాజమాధవునకున్ = రాజుగాఁబుట్టిన విష్ణుదేవుఁడగు శ్రీరామునకు, ఇట్లనియెన్ = ఈక్రిందఁజెప్పఁబోవునట్లు పలికెను.

లక్ష్మి.—అంత, ఆబ్రాహ్మణసంతతి = ఆవేదవిదులైనబ్రాహ్మణులు, రాజమాధవునకున్ = రాజమ్మపెనిమిటియైన గోపాలునకు, ఇట్లనిరి.

గీ. సత్స్వశక్తిదాత సర్వజ్ఞధర్ముఁడా
రామసుకృతి దివ్యధామముఖ్య
కరుఁడటంచు విన్నకతన వచ్చితి మొగి
నినుఁ గనంగ రభస మినుమడింప. 123

రాఘ.—సత్స్వ...ధర్ముఁడా - సత్ = శ్రేష్ఠమైన, స్వశక్తి - స్వసామర్థ్యముచే, దాత = ఖండింపఁబడిన, సర్వజ్ఞధర్ముఁడా = శివధనుస్సుగలవాఁడా, 'దాతం దితం' అమరము. రామ = ఓరాముఁడా, సుకృతీ = నేర్పరీ, దివ్యధామ = దివ్యతేజస్సుచే, ముఖ్య = ముఖ్యమైన, కరుఁడటంచున్ = కరములుగలవాఁడని, విన్నకతనన్ = వినియుండుటచే, ఒగిన్, నినుఁగనంగన్ = నిన్నుఁజూచుటకు, రభసము = వేగము ఇనుమడింపన్ = రెట్టింపఁగా, వచ్చితిమి, వచ్చినాము. (తనగౌరవముకొఱకు బహువచనము.)

తా. శివ ధనుర్భంగము గావించినరాముఁడా! నిన్ను మహాబలశాలి వని విని చూడవచ్చినాఁడను.

లక్ష్మి.—సత్స్వశక్తి - సత్ = ప్రశస్తమైన, స్వ = ద్రవ్యముయొక్క, శక్తి = బలముకలవాఁడు, "స్వోజ్ఞాతావాత్మనిస్వం త్రిష్వాత్మీయే స్వోఽస్త్రియాం ధనే" ఇత్యమరః. దాత = వితరణశీలుఁడు, సర్వజ్ఞధర్ముఁడు = సర్వముం దెలిసిన స్వభావముగలవాఁడు, "ధర్మాః పుణ్యయమన్యాయస్వభావాచారసోమపాః" అమరము. ఆరామ = తోఁటలు, సుకృతి = మంచిప్రబంధములు, దివ్యధామ = దేవాలయములు, ముఖ్యకరుఁడు = మొదలుగాఁగలవానిం జేసినవాఁడు, అంచున్, నిను, విన్నకతనన్ = వినుటచే, నినుఁగనన్, రభసము, ఇనుమడింపన్, వచ్చితిమి.

తా. నీవు ధనముగలవాఁడవు, ధర్మాత్ముఁడవు, సమస్తములఁ దెలిసినవాఁడవు, దాతవు నని విని నిన్నుఁ జూడ వచ్చితిమి.

వ. కావున. 124

క. ఇదె పురుషోత్తమధర్మము
పొదుపుగ దీనిఁగొను సుగుణమున నీభూరి
ప్రదరైక మిడఁగ నే మన
క దొడిన సంఖ్య మగుసుగతి గలుగుఁ మీఁదన్. 125

రాఘ.—ఇదె = ఇదిగో, పురుషోత్తమధర్మము = విష్ణుధనుస్సు, పొదుపుగన్ = పొందికగా, దీనిఁగొను = స్వీకరింపుము, సుగుణమునన్ = శ్రేష్ఠమైన యీవింటినారియందు, ఈ భూరిప్రదరైకమున్ = ఈబాణశ్రేష్ఠమును, ఇడఁగనే = సంధింపఁగనే, మనక = మనయుభయులకే, తొడిన = శీఘ్రముగ, సంఖ్యమగున్ = యుద్ధమగును. సుగతి=పుణ్యలోకము, మీఁదన్=తర్వాత, కలుగున్. (యుద్ధములో మృతినొందిన స్వర్గముగలదనుట.)

తా. ఈ విష్ణుధనుస్సు నెక్కుపెట్టి బాణమును సంధించుము. మనమిరువురము యుద్ధము చేయుదము. అని ధనుర్బాణములు పరశురాముఁడు శ్రీరామున కిచ్చెను.

లక్ష్మ.—ఇదె = ఈదాతృత్వమె, పురుషోత్తమధర్మము = పురుషులకుత్తమమైనస్వభావము, దీనిఁగొను=దీనినవలంబించిన, సుగుణమునను=సద్గుణముచే, ఈ = ఇమ్మా, భూరిప్రద = ఓసువర్ణదాతా, రైకమున్ = ధనమును, ఇడఁగన్ – ఇవ్వఁగా, (రై = ధనము, స్వార్థమున కప్రత్యయము), 'అర్థరై విభవా అపి' అమరము. ఏమనక = మాఱుపల్కక, తొడిన = శీఘ్రముగ, అసంఖ్యమగుసుగతి = గణనాతీతమైనపుణ్యలోకము, మీఁదన్ = తరువాత, కలుగున్ = చేకుఱును.

తా. దాతృత్వమే పురుషునకు ముఖ్యధర్మము. దీనివలన నక్షయపుణ్యలోకములు గలుగును.

గీ. అనిన నట్లకాక యనుచు నా ధర్మకు
శలుఁడు తదవనిసుర సంతతి గడు

గోరిన ట్లొనర్ప గురుతరాద్భుతవార్ధి
మగ్న మైనయట్టి మనసుతోడ. 126

రాఘు.—ఆధర్మకుశలుఁడు = ధనుర్విద్యానిపుణుఁడైన శ్రీరాముఁడు, అట్లేకానిమ్మని, తదవనిసురసంతతి = ఆబ్రాహ్మణుఁడైన పరశురాముఁడు, కోరినట్లొనర్పన్ = విల్లెక్కు పెట్టఁగా, గురుతర = గొప్పదైన, అద్భుతవార్ధిమగ్న = ఆశ్చర్యమను సముద్రములో మునిఁగిన, మనసుతోడన్.

తా. ఆపరశురాముఁడు చెప్పినట్ల యంద్ధమునకు సమ్మతించి విల్లెక్కు పెట్టెను. పరశురామున కాశ్చర్య మయ్యెను.

లక్ష్మ.—ఆధర్మకుశలుఁడు= న్యాయమందు నేర్పుగల గోపాలమంత్రి, అట్లకాకయని, తదవనిసురసంతతి = ఆబ్రాహ్మణబృందము, కోరినట్లొనర్పన్ = కోరినద్రవ్యదానముసేయఁగా, గురుతరాద్భుతవార్ధిమగ్నమైన యట్టిమనసుతోడ, (మిక్కిలియాశ్చర్యమునొంది.)

తా. బ్రాహ్మణులుకోరినట్లు గోపాలమంత్రి ధనమీయఁగా వారద్భుతపడి.

సీ. పొగడంగవశమె నీ బుద్ధిని యోగీశ
యనఘ శ్రీరామ కృష్ణాంశమునను
మహనీయతరసర్వమంగళానీకాశ
శాంకరీతి లసత్ప్రసవసుగంధ
వహ కోసలక్ష్మావరహితసుతతనయా
గ్రణి వై జనించిన ఘనుఁడ వీవు
శ్రీరాజమావరభూరిదానైకశీ
ల యటంచు నట్లు తెల్లముగఁ బలుకఁ
గీ. దదనుమతిధర్మమును గూర్చి తావదలిన
డంబుమీఱుసద్రవిణకదంబమహిమ

మమ్మహీసురసంతతి యన్యలోక
ములను గూర్చి యేగెడుత్రోవఁ బోవఁ ద్రోచె. 127

రాఘ.—పొగడంగవశమె నిన్ = నిన్ను స్తుతింపఁదరమా, బుద్ధిని, యోగీశ = యోగులకుఁ బ్రభువైనవాఁడ, అనఘ = పాపరహిత, శ్రీరామ, కృష్ణాంశమునను = విష్ణ్వంశముచేతను, మహనీయతరసర్వమంగళానీక = అత్యంతపూజ్యములైన సర్వశుభసమూహము కలవాఁడా, శశాంకరీతి = చంద్రునివలె, లసత్ప్రసవసుగంధవహా = ప్రకాశించుచున్న పుష్పములయొక్క గంధమువంటి సుగంధమును వహించినవాఁడా, కోసలక్ష్మావరహితసుత = కౌసల్యయొక్క, తనయాగ్రణివై = కుమారుఁడవై, జనించినఘనుఁడవు, ఈవు, శ్రీరాజ-శ్రీ = శోభాయుక్తురాలైన, ఇరాజ = భూపుత్రియొక్క, మా = లక్ష్మియొక్కయుం, వరభూరిదానైకశీల = వరములయొక్క విస్తృతదానమందు ముఖ్యస్వభావముగలవాఁడా, అటంచు, అట్లు, తెల్లముగ = స్పష్టముగా, పలుకన్, తదనుమతిన్ = పరశురామానుమతమున, ధర్మమును గూర్చి = ధనుస్సునెక్కువెట్టి, తాన్ = తాను, వదలినన్ = విడువఁగా, సద్రవిణకదంబమహిమము.- సద్రవిణ = బలముతోఁగూడిన, "ద్రవిణంతు బలేధనే" అమరము. కదంబ = బాణములయొక్క, మహిమము = సామర్థ్యము, అమ్మహీసురసంతతి = ఆపరశురామునియొక్క, అన్యలోకములను గూర్చియేగెడుత్రోవ = ఊర్ధ్వలోకమునకుఁ బోవుటకై నిర్మింపఁబడినమార్గమును, పోవఁద్రోచెన్ = కొట్టివేసెను.

తా. పరశురాముఁడు రాముని శక్తికి మెచ్చి నీవు సాక్షాద్విష్ణుదేవుఁడవు. కౌసల్యగర్భమున నుదయించితివి. యోగీశ్వరుఁడవు. ఈయమోఘబాణమును నేను స్వర్గమున కేగుటకై కట్టినసోపానమార్గమును భేదించు మనిన రాముఁ డట్లు చేసెను.

లక్ష్మి.—పొగడంగవశమె. నిన్ = బుద్ధిన్, నియోగీశ = నియోగిశ్రేష్ఠుఁడా, అనఘ, శ్రీరామకృష్ణాంశమునను = రామకృష్ణమంత్రియంశమున, మహనీయతర సర్వమంగళానీకాశ = మహనీయురాలైన పార్వతీసమానురాలైన, శాంకరీ = శాంకరియనుపేరుగల, తిలసత్ప్రసవ = నువ్వుపువ్వువంటి, సుగంధవహన్ = నాసికగలదానికి, "క్లీబేఘ్రాణంగంధవహా ఘోణానాసాచనా

సికా" అమరము. ఓసలక్ష్మా = శుభలక్షణములతోఁ గూడికొనినవాఁడా, వరహితసుతతతిన్ - వర = శ్రేష్ఠుఁడవు, హిత = ఇష్టుఁడవునైన, సుతతతిన్ = పుత్రుఁడవౌటచేతను, నయాగ్రణివై = నీతిచేతనుత్కృష్టుఁడవై, జనించిన, ఘనుండవు, ఈవు, (ఘనుఁడవు = మేఘుఁడవు. దాతృత్వమునకు) శ్రీరాజమాంబ = లక్ష్మీసమానురాలైనరాజమ్మ వరుఁడా, భూరిదానైకశీల = బంగారుసుదానము చేయువాఁడా, (భూరి = విస్తారము.) అంచున్, తెల్లముగ, పలుకన్, తదనుమతిన్ = ఆబ్రాహ్మణులయనుమతిచే, ధర్మమునుగూర్చి = పుణ్యార్థమై, కావదలిన = కానిచ్చిన, సద్రవిణకదంబమహిమము = ఉత్కృష్టమైనధనరాసుల సామర్థ్యము, అమ్మహీసురసంతతి, ఆబ్రాహ్మణులయొక్క, అన్యలోకములను గూర్చి, వేఁగను త్రోవన్ = ఇతరజనులను మరలయాచింపవలసిన మార్గము (అవసరము), పోవఁద్రోచెన్ = తొలఁగించెను.

తా. బ్రాహ్మణులు గోపాలమంత్రిని, నీవు రామకృష్ణయ్యకు, శాంకరీమానినికి జనించి రాజమ్మకుఁ బెనిమిటివైన వాఁడవు. ఘనదాతవు. అని యెంతయుఁ బొగడిరి. వారికి భూరిదానము గోపాలమంత్రి యొసంగెను. దానితో నాబ్రాహ్మణులు మఱియొకని యాచించవలసినది లేకపోయెను.

వ. తదనంతరంబ. 128

సీ. గోపాలునకుఁ బ్రేమ గూర్పంగఁ దగు రామ
రాజమహితవేషరమ్యమూర్తి
నున్న యమ్మందిరు పన్నలసన్నుతుల్
కోర్కిమీర నొనర్చి కొంతసేపు
రామకృష్ణాభిఖ్య రంజిల్లు నతనిని
లక్ష్మణాగ్రజుని నలఘుకళాభి
రాము నిరామయనాముఁ దమ్ము లపుడు
భజియించువానిని బ్రమద మొప్పఁ

గీ. గొలిచి దీవించి తదనుజ్ఞఁగొని చనియెను
సత్వరితముగ నిజనివాసమున కింపు
గను మహేంద్రపురోధస్స్థితిని సుబుద్ధి
నమరునవ్విప్రసంతతి యాదరమున. 120

రాఘ.—గోపాలునకున్ = దశరథునికి. ప్రేమన్ = సంతోషమును, కూర్పంగన్ = సమకూర్చుటకు, తగు = తగిన, రామరాజమహితవేషరమ్యమూర్తిన్ = రామనామము, రాజను ప్రాజ్యవేషము వీనిచే సుందరమైనయాకారముతో, ఉన్న, అబ్జమందిరు = ఉదకనివాసుఁడైన నారాయణుని, పన్నల = పాదపద్మములయొక్క, సన్నుతుల్ = స్తోత్రములు, కొన్నిమాఱుల్, కొంతసేపు, ఒనర్చి, రామకృష్ణాభిఖ్యరంజిల్లునతనిని = సుందరమైన నీలచ్ఛాయగల వానిని, లక్ష్మణాగ్రజున్ = లక్ష్మణునికంటెఁ బెద్దవానిని (అన్నను), సత్కళాప్రపూర్ణధామున్ = షోడశకళాపరిపూర్ణమైన దేహముగలవానిని, "గృహదేహత్విట్ప్రభావాధామాని" అమరము. నిరామయనామున్ = ఆరోగ్యనామముకలవానిని, తమ్ములపుడు భజియించువానిని = భరతాదులచేఁ గొల్వఁబడువానిని, రామున్ = రామచంద్రుని, కొలిచి = సేవించి, దీవించి, ప్రమదమొప్పన్, తదనుజ్ఞఁగొని = శ్రీరామాజ్ఞనుబొంది, మహేంద్రపు = మహేంద్రపర్వతముయొక్క, రోధః = తీరమందు (చరియయందు). స్థితిన్, సుబుద్ధినమరు = మనస్సుగలిగిన, అవ్విప్రసంతతి = పరశురాముఁడు, సత్వరితముగ, నిజనివాసమునకు, చనియెను.

తా. దశరథునకు సంతోషముగలుగునట్లు నీవు నరరూపముదాల్చితివని నీవు కేవలనారాయణుండవని పొగడి యారామునిసెలవుగొని మహేంద్రపర్వత ప్రాంతమునకుఁ దపస్సుచేసికొనఁ బరశురాముఁడు వెళ్లెను.

లక్ష్మ.—గోపాలునకున్ = గోపాలమంత్రికి, ప్రేమగూర్పంగఁదగు రామన్ = ప్రేమంబుట్టించు స్త్రీని, రాజమన్ = రాజమ్మను, హితవేషన్ = ఉచితవేషముగల, రమ్యమూర్తినున్నయమ్మన్ = చక్కనిదేహముతోనున్న యామెను, తిరుపన్నన్ = తిరుపతిమంత్రిని, లసన్నతుల్ కొన్నిమాఱులొనర్చి =

వారియిష్టము వచ్చినట్లుపొగడి, కొంతసేపు, రామకృష్ణాభిఖ్యారంజిల్లునతనిని = రామకృష్ణయ్యయను కుమారుని, సత్కళాప్రపూర్ణధాముఁ = విద్యానిధియైన, లక్ష్మణాగ్రజన్మునిఁ = లక్ష్మణకవిని, రామయ్యనా = రామయ్యయను, ముదమ్ములభజించువానిని, ప్రమదమొప్ప, కొలిచి, దీవించి, తదనుజ్ఞఁగొని = వారిసెలవుపుచ్చుకొని, మహేంద్రపురోధస్థితిఁ = బృహస్పతివలె, సుబుద్ధి నమరు = మంచిజ్ఞానముగల, అవ్విప్రసంతతి = ఆబ్రాహ్మణబృందము, సత్వరితముగ, నిజనివాసములకుఁ = స్వస్థానములకు, ఇంపుగను, చనియెను.

తా. ఆబ్రాహ్మణు లందఱును గోపాలమంత్రిని, భార్యను, బిడ్డలను, స్తుతించి, దీవించి, నిజగృహంబులకుం బోయిరి.

వ. తదనంతరంబ సమస్తజనంబులు నభినందింప ముదమ్మున
నిజపరిజనమ్ముం బురస్కరించుకొని యచ్చోటు వెల్వడి య
గ్గోపాలుండు. 130

తా. దశరథుఁడును, గోపాలమంత్రియును, పరశురాముఁడును, బ్రాహ్మణులును జనిన పిమ్మట నక్కడనుండి సకలపరిజనంబు వెంటరా బైలు వెడలి.

సీ. అక్లేగుచు నట సహస్రకరప్రభం
జనవిస్మయప్రదశక్తి నలరి
కొమరొప్ప తనపెద్దకొమరుఁ దదవరజు
లక్ష్మణుఁ దదనుజు లాలితగతి
రూఢి నిజపురికి వేడుకతో నేగి
లాజలక్షతలు నీరాజనములుఁ
గొని యెదు రేగుదెంచిన పౌరజనముల
కుత్సాహ మొందించి యుక్తరీతి
గీ. నగరు సొత్తెంచి దీనజనముల నర్థి
మండలము నుచితస్థితి మహితవృత్తిఁ

దనిపి మాన్యులం బూజించి ఘనతమీఱు
సిరులం జెన్నొందుచుండె విశేషగతుల. 131

రాఘ. అక్లేగుచున్ = ఆరీతినిబోవుచు, అటన్ = అనంతరము (అక్కడ), సహస్రకర = కార్తవీర్యార్జునుని, ప్రభంజన=కొట్టినపరశురాముని, విస్మయప్రద=ఆశ్చర్యమును జేసిన, శక్తిన్=పరాక్రమముచే (విస్మయ=గర్వమును, ప్రద = కొట్టివేసిన, శక్తిన్ = సామర్థ్యముచే), సహస్రకర = సూర్యునియొక్క, ప్రభన్ = కాంతివంటికాంతిచే, జనవిస్మయప్రదశక్తిన్= జనులకాశ్చర్యముకల్గురీతిని. అలరి, కొమరొప్పు, తనపెద్దకొమరున్ = శ్రీరాముని, తదపరజున్ = భరతుని, లక్ష్మణున్-తదనుజు = శత్రుఘ్నుని, లాలితగతిరూఢిన్ = సుందరమైనగమనరూఢిచే, నిజపురికి వేడుకతో సేగి, లాజలు= పేలాలు, అక్షతలు, పసుపుగలిపిన బియ్యము, నీరాజనములు=నివాళులు, కొని= తీసికొని, ఎదురేగుదెంచిన = ఎదుర్కొనిన, పౌరజనములకున్ = పురము నందలివారికి, ఉత్సాహమొందించి = సంతసముకలిగించి, ఉచితరీతిన్ = తగినట్లు, నగరుసొత్తెంచి = కోటలోంబ్రవేశించి, దీనజనముల = దీనులను, అర్థిమండలమును = యాచకులను, ఉచితస్థితిన్ = వారివారికిం దగినగతి, మహితవృత్తిన్ = మంచిహృదయముతో, తనిపి=తృప్తినొందించి, మాన్యులం బూజించి = పూజ్యులైనవారిని బూజించి, ఘనతమీఱు = అతిశయించిన, సిరులన్ = ఐశ్వర్యములతో, విశేషగతులన్ = పెక్కుభంగుల, చెన్నొందుచుండెన్ = విలసిల్లుచుండెను.

తా. దశరథుండు, పరశురాముని కద్భుతముగలిగించినరాముని, తక్కిన ముగ్గురుపుత్త్రులను వెంటంబెట్టుకొని మహావైభవముతో నిజపురంబున రాజమందిరము ప్రవేశించి దనజనులదైన్యము పాపి, పెద్దలం బూజించి సకలసుఖముల సానందము నొందుచుండెను.

లక్ష్మ.—తనపెద్దకొమరు=తిరుకన్నను, తదవరజు= రామకృష్ణయ్యను తదనుజున్ = రామయ్యను, సహస్రకర...శక్తినొందవలెనవానికి రాఘవార్థములోనే వ్రాయంబడినది.

వ. అప్పుడు. 132

క. కమనీయశుభాచారుఁ
గమలజకుల బంధువంశకలశాంబుధిశీ
తమయూఖు నాతనిం గని
సమధికమోదాత్ములైరి జను లెల్లెడలన్. 133

రాఘ.—కమనీయ = మనోహరమైన, శుభాచారున్ = శుభకరాచారముగలవానిని, కమలజ...మయూఖు - కమలజ = పద్మములయొక్క, కుల = వంశమునకు, బంధు = ఇష్టుఁడగుసూర్యుని, వంశ = కులమను, కలశాంబుధి = పాలసముద్రమునకు, శీతమయూఖుని = చంద్రునివంటి, ఆతనిన్ = ఆదశరథుని, కని, జనులు, ఎల్లెడలన్ = ప్రతిచోటను, సమధికమోదాత్ములైరి = అధికహర్షమును బొందిరి.

తా. సూర్యవంశశ్రేష్ఠుఁ డగుదశరథుని గాంచి జను లెల్లరు సంతసించుచుండిరి.

లక్ష్మ.—కమనీయశుభాచారున్, కమలజకుల = బ్రాహ్మణవంశమును బంధువంశ = బాంధవవంశమును (పోషించు), కలశాంబుధిశీతమయూఖున్ ఆతనిన్ = ఆగోపాలుని, కని, జను లెల్లెడ సమధికమోదాత్ములైరి.

తా. బ్రహ్మవంశశ్రేష్ఠుఁడు బంధుజనప్రియుఁడు నైనగోపాలుం గాంచి జనులు హర్షము నొందిరి.

వ. అవ్విధంబున నత్యంతవిభవసమన్వితుండై యుండి యతం డొక్కనాఁడు తనచుట్టునుం బరివేష్టించియున్నసభ్యజనుల యనుమతంబున. 134

తా. అర్థము రెండిఁటికి సమము.

క. ప్రతిభావంతుని సద్గుణ
యుతు నగ్రతనూజు నవనియోగ్యాచార
స్థితి మెఱయ నేలుచుంటకు
హితోపదేశంబు నేసి యిట్లని పలికెన్. 135

రాఘ.—ప్రతిభావంతునిన్ = బుద్ధివిశేషముగలిగినట్టియుం, "బుద్ధిర్నవనవోన్మేషశాలినీ ప్రతిభామతా" సద్గుణయుతున్ = సద్గుణములతోఁ గూడినట్టియుం, అగ్రతనూజున్ = పెద్దకొడుకును, అవనిన్ = భూమిని, యోగ్యాచారస్థితిన్ = యోగ్యమైనరాజ్యపరిపాలనమర్యాద, మెఱయన్ = ప్రకాశింప, ఏలుచుంటకు = (ఏలుచుండు) పరిపాలించుచుండునిమిత్తమై, హితోపదేశంబునేసి = హితమునుపదేశించి, ఇట్లని, పలికెన్.

తా. దశరథుఁడు గుణవంతుఁడు బుద్ధిమంతుఁడు నైనరామునికి భూపరిపాలనంబుచేయువిధం బుపదేశించి యిట్లనియెను.

లక్ష్మ.—ప్రతిభావంతుని, సద్గుణయుతు, అగ్రతనూజున్ = పెద్దకొడుకు తిరుపతిమంత్రిని, నవ = నూతనమైన, నియోగ్యాచారస్థితిన్ = నియోగులయాచారస్థితిని, మెఱయన్, ఏలుచుంటకు, హితోపదేశంబు చేసెననుట

తా. గోపాలమంత్రి తిరుపన్నకుఁ దమనియోగులు జేయవలసినరాజకీయవ్యవహారాదులను బోధించి యిట్లనియెను,

ఉ. తమ్ములు నీదుపల్కులు హితమ్ములుగాఁ గొనిచేయ నార్యజా
తమ్ములు నీదుసద్గుణశతమ్ములు సంస్తుతిసేయఁ బక్షపా
తమ్ములు లేక న్యాయకలితమ్ములుగాఁ గ్రియలొప్ప సర్వభూ
తమ్ములు విశ్వసింప సుకృతమ్ములు వర్ధిలునట్లు చేయుమీ. 136

తా. నీతమ్ములు నీవుచెప్పినచొప్పున నిష్టముగాఁ బనిచేయుచుండఁ, బెద్దలు నీగుణములను బొగడునట్లు, పక్షపాతము లేకుండ న్యాయముగాఁ గార్యము లొనర్చుచు సమస్తభూతకోటియుఁ ను నమ్మునట్లుగాఁ బుణ్యకార్యము

లోనర్చుచుండుము. అని దశరథుండు రామునకును. గోపాలుండు తిరువన్నకును బోధించిరి.

గీ. అనుచు మఱియును దగుమాట లాడుచు గరు
ణారసమ్మున నభిషేచనంబు సేయ
నాతఁ డత్యంతసంతోష మందె నప్పు
డచట వినినట్టిజనము లౌనౌననంగ. 137

రాఘు.—అనుచున్, మఱియును, తగుమాటలాడుచున్ = ఉచితవచనంబులువల్కుచు, కరుణారసమ్మునన్ = దయారసముచే, అభిషేచనంబు సేయన్ = పట్టాభిషేకము సేయుంగొఱకు, ఆతఁడు = రాముఁడు, అప్పుడచట వినినట్టిజనములు, ఔనౌననంగన్ = మేల్మేలనునట్లు, అత్యంతసంతోష మందెను,

లక్ష్మి.—అనుచు మఱియును దగుమాటలాడుచు, కరుణారసమ్మునన్ = దయారసముచే, అభిషేకము సేయన్ = చల్లఁగాఁ దయగనఁబఱుపఁగా, అతఁడు = తిరువన్న, అచట వినినట్టి జను లౌనౌనన నత్యంతసంతోషమందెను.

వ. అట్టిసమయంబున. 138

గీ. దైవవశమునఁ జేసి స్వస్థానసంస్థి
తయయి యున్నను దనయగ్రతరుణి మీఁద
దలఁపు విడిచియ రెండవతరుణిఁ గోరి
ధృతిని గోపాలుఁ డంతఁ దద్గృహము నొందె. 139

రాఘు.—దైవవశమునఁ జేసి = దైవగతివలన, స్వస్థానసంస్థితయైయున్నన్ = తనగృహమునం దున్నదియైనను, తన యగ్రతరుణిమీఁదన్ = కౌసల్యపైని, తలఁపువిడిచియ = తలంపునుమాని, రెండవతరుణిన్ = కైకను, కోరి, గోపాలుఁడు = దశరథుఁడు, తద్గృహమును = ఆమెయింటిని (గూర్చి), అంతన్, పొందెన్ = (వెళ్ళెననుట).

తా. విధివశమున దశరథుండు దగ్గఱనున్నకౌసల్యను విడిచి కైకగృహమునకుఁ జనియెను.

లక్ష్మ.—దైవవశమునఁ జేసి, స్వస్థానసంస్థితయైయున్నను = స్వర్గస్థా మందుంపఁ బడినదైయుండఁగా, తనయగ్రతరుణిమీఁదన్ = రాజమ్మయందు, తలఁపువిడిచియు = ఆసక్తిమాని, రెండవతరుణిఁ గోరి = ద్వితీయభార్యను గోరి, గోపాలుఁడు=గోపాలమంత్రి, దద్గృహమును=ఆరెండవభార్యను, "దారేచ గృహా" అమరము. పొందెన్ =వివాహమాడెను.

తా. దైవవశమున రాజమ్మ మృతినొంద గోపాలమంత్రి రెండవవివాహము చేసికొనెను.

సీ. అట్లొందియున్న యయ్యవసరంబందున
దృఢతరామోదసమృద్ధి గలయ
మందరాగోర్జితమానాధి కైకయీ
హితపటువరరూపమితగురూక్తి
ననయమచ్చ మవివేకాత్మబుద్ధివరుసం
గాలంబుగోరిన లీలహాత్తి
యారామభద్రరాజ్యాశదాఁ బట్టుట
గోపాలుసన్నిధి నేపుతోడ
గీ. నగ్రసుతుగుఱిచి మహాభవనప్రవే
శముఁ బ్రియాన్వితముగఁ జలుపు మనుచుఁ
బలుకఁ బడినమాతృభాషణ మాలించి
పెద్దతనయుఁ డపుడు ప్రీతుఁ డగుచు. 140

రాఘు.—అట్లు, ఒందియున్నన్ = కైకయింట జొచ్చియుండఁగా ఆయవసరంబున=ఆసమయమున, దృఢతరామోదసమృద్ధిన్ = మిక్కిలి దృఢమైన సంతోషాతిశయముతో, కలయన్ = కూడఁగా, మందరాగోర్జితమానాధి-మందరా=మందరయను పరిచారికయొక్క, ఆగః=అపరాధమును, ఆధి=మనోవ్యథయును గలిగిన, కైకయి=కైకచేతను, ఈహి...రూక్తి-ఈహిత=కోరఁబడినట్టియు, పటుతర = సమర్థమైనట్టియు, వరరూప = వరములరెండు,

మిత=మితమైన, గురు=దుర్భరమైన, ఉక్తి=వాక్యము, అనయ = నీతిరహిత
మైన, మచ్చెము=మీనము, అవివేకాత్మబుద్ధివరుసన్ = అవివేకమైనస్వబుద్ధి
క్రమముచే, గాలంబుఁగోరినలీలన్ =గాలమునుభక్షణార్థంబుగోరినట్లు, హత్తి,
ఆరామభద్రరాజ్యాశన్ = శ్రీరామునియొక్కరాజ్యమందలియాశను, తాఁ
బట్టుటన్ =తానుస్వీకరించుటచేతను, గోపాలునిసన్నిధిన్ = దశరథుని సమీప
మున, తదగ్రసుతుఁ గుఱిచి=దశరథునిపెద్దకొడుకునుగుఱించి, మహోభ=గొప్ప
తేజస్సుగలవాఁడ, వనప్రవేశమున్, ప్రియాన్వితముగన్ = ఇష్టములోఁ
గూడుకొనునటుల, సలుపుమంచున్ = చేయుమని, పలుకఁబడిన, మాతృభాష
ణము=తల్లిపలుకులను, ఆలించి=విని, పెద్దతనయుఁడు = రాముఁడు, అపుడు,
ప్రీతుఁడగుచున్ =(సమ్మతించి యనుట).

తా. దశరథుఁడు తనయింట నున్నపుడు కైక మందరచెప్పినదానివలన
వరమునుమిషపై భరతునకు రాజ్యము నిప్పింపఁదలఁచి రాముని వనమునకుఁ
బొమ్మనియెను. రాముఁ డామెపలుకులకుఁ బ్రీతినొందె.

లక్ష్మ.—అట్టొండియున్న యయ్యవసరంబందున = గోపాలుఁడురెం
డవభార్యనుస్వీకరించియుండఁగా, దృఢతరామోదసమృద్ధిగల, అమందరాగోర్జి
త-అమంద = తక్కువకాని, రాగ=అనురాగముచే, ఊర్జిత=ఊర్జితులైన,
మానాధికైక=అభిమానముచేనధికులైనవారిలో ముఖ్యురాలైన, ఈహిత=కోరఁ
బడిన, పటు=సమర్థమైన, వర=పెనిమిటియొక్క, రూప = రూపముగలిగినట్టి,
మితగురూక్తి=మితమైనశ్రేష్ఠవాక్యముగలిగి, అచ్చమ = అచ్చమ్మయను ద్వితీయ
భార్య, అనయము=అత్యంతము, వివేకాత్మబుద్ధిన్ =వివేకముగలతనబుద్ధిచే,
సంగాలంబున్ -సంగ=సాంగత్యమును, ఆలంబున్ = అవలంబించినట్టి, వరు=
పెనిమిటిని, కోఁకనలీలహత్తి=కలసి, ఆరామ=అచ్చమ్మ, భద్రరాజ్యాశన్ =శుభ
రాశియొక్కయాశను, తాఁబట్టుటన్ = తానుబట్టియుండుటచే, గోపాలుని
సన్నిధిన్ =గోపాలమంత్రియొద్ద, ఏపుతోన్, తదగ్రసుతుగుఱించి = పెద్దకు
మారుఁడు తిరుపన్నను గుఱించి, మహాభవనప్రవేశము=పెద్దయింటిలోఁ ప్రవే
శము, ప్రియాన్వితముగన్ =భార్యతోఁగూడ, సలుపుము=చేయుము,అనుచుఁ

బలుకఁబడిన, మాతృభాషణము = సవతితల్లిమాటలను, ఆలించి, ప్రీతుఁడగుచున్.

తా. సవతితల్లి యచ్చుమ్మ తెరువన్నను సాతనిభార్యను రెండవదుంటఁగాఁపుర ముండుమని చెప్పెను.

సీ. వినయమ్మున సుమిత్రతనయాగ్రణి సతిదా
 ను నట విహితలీల నొనరఁ బూని
ధృతిని యోగిమణివిశ్రుతవేషమునను గ
 దలి వేగమే గంగ నెలమిఁ గాంచి
గురుని భరద్వాజగోత్రు మ్రొక్కి యనుజ్ఞ
 యడిగి తదనుమతి నరిగి యవలఁ
జిత్రకూటముఁ బ్రవేశించి సముద్వృత్తి
 గామునిలీలలఁ గడఁగి యంత
గీ. ఘనతనయయుగాభీలవర్తనలు గాంచు
చుండియు దళినియమగతి నొందుటఁ గడు
విబుధలోకపూజితుఁ డయి వెలసె నంత
నంతయుఁ దలంచి తండ్రి బల్వంత గుంది. 141

రాఘ.—వినయమ్మునన్ = అడఁకువగా, సుమిత్రతనయాగ్రణి = లక్ష్మణుఁడును, సతి = సీతయును, తానును, అటవిన్ = అడవియందు, హితలీలన్ = ఇష్టమైనవిలాసమును, ఒనరన్, పూని, ధృతిని = ధైర్యము చేత, యోగిమణి = యోగిశ్రేష్ఠులయొక్క, విశ్రుత = ప్రసిద్ధమైన, వేషమునను = జటావల్కలాదులం దాల్చి, కదలి = పట్టణమునుండినడచి, వేగమే, గంగన్ = గంగానదిని, ఎలమిన్ = సంతోషముతో, కాంచి = దర్శించి, భరద్వాజగోత్రున్ = భరద్వాజుఁడను పేరుగల, గురున్ = పూజ్యుఁడగుమునిని, మ్రొక్కి = నమస్కరించి, అనుజ్ఞ యడిగి = అనుమతిం బ్రార్థించి, తదనుమతిన్ = ఆమునియనుజ్ఞాప్రకారము, అరిగి = కడచిపోయి, ఆవలన్ = ఆవల, చిత్రకూటమున్ = చిత్రకూటపర్వతమును, ప్రవేశించి = చేరి, స+ముద్వృత్తిగా = సంతోషవృత్తిచే,

మునిలీలన్ = మునివృత్తులయందు, కడఁగి = ఒప్పి. అంతన్, ఘనతన్ = శ్రేష్ఠతచే, నయయుఙ్గాఖీలవర్తనలు-నయ = నీతితో, యుఙ్ = కూడిన, అఖీల = కష్టములగు, వర్తనలు = నడవడులను, కాంచుచుండియున్ = చూచుచునుండి, తఱిన్ = సమయమందు, నియమగతిన్ = నియమప్రకారమును, ఒందుటన్ = పొందుట, కడున్ = మిగుల, విబుధలోకపూజితుఁడు = దేవజనులచేశ్లాఘింపఁబడినవాఁడు, అయి వెలసెన్. అంతన్ = ఇదియంతయును, తలఁచి = విచారించి, తండ్రి = దశరథుఁడు, బల్వంత = బలమంతయును, కుంది = నశించి.

తా. రాముఁడు సీతాలక్ష్మణసమేతుఁడై పురంబువిడిచి యోగివేషమున గంగానదిం దాఁటి భరద్వాజాశ్రమముం జేరి, చిత్రకూటమున కరిగి యిట్లు సమయపరిపాలనమునకై వనవాసమునం గుందుచుండ దశరథుఁడు చింతిల్లి నీరసించి.

లక్ష్మ.—వినేయమ్మునన్ = వినయమ్ముగానే, సు+మిత్రతనయాగ్రణి = యోగ్యస్నేహితులుగల పెద్దకొడుకైనతిరుపన్న, సతి = భార్యయును, తాన్ = తానును, అట = అచ్చట, విహితలీలన్ = నిర్ణయింపఁబడినరీతిని, ఒనరన్ = ఒప్పునట్టు, పూని = అంగీకరించి, ధృతిన్ = ధైర్యముతో, నియోగిమణివిశ్రుతవేషమునను = నియోగశ్రేష్ఠులకుచితమైన వేషముతో, కదసి, ఏగంగన్ = పోఁగా, ఎలమిన్ = ఇష్టముగా, భరద్వాజగోత్రున్ = భరద్వాజగోత్రముగల, గురున్ = ఉపాధ్యాయులను, కాంచి = చూచి, మ్రొక్కి, అనుజ్ఞన్, అడిగి, తదనుమతిన్ = ఆగురునియంగీకారముచే, అరిగి, అవల, చిత్రకూటము-చిత్ర-విచిత్రములైన, కూటము = కోట్టములు గలగృహమును, ప్రవేశించి, సముద్వృత్తిన్-సముత్ = సంతోషముతోఁగూడిన, వృత్తిన్ = జీవనముచేత, కాముకలీలలన్ = మన్మథక్రీడలయందు, కడఁగి = తేరి, అంతన్ = అంతట, ఘన..వర్తనలు-ఘన-ఘనులయిన, తనయయుంగ = ఇద్దఱుకొమరులయొక్క, అఖీల వర్తనలు = నడవడులు, కాంచుచున్ ఉండి. తఱినిన్ = కాలమునందు, యమగతిన్ = మరణమును, ఒందుటన్ = పొందుటచే, కడున్ = మిక్కిలి, విబుధలోకపూజితుఁడు = దేవ

లోకమందుఁ బూజింపఁబడినవాఁడు, అయి, వెలసెన్. అంతన్, అంతయుఁ దలంచి, తండ్రి=గోపాలుఁడు,బల్వంతన్=గొప్పదుఃఖముచే, కుంది=క్షీణించి.

తా. సవతితల్లి నియమించినట్లు భార్యతోఁ గూడఁ దిరుపతిమంత్రి వేటింటికాఁపురము చేయుచుండి యిద్దఱుపుత్రులం గని సుఖజీవనముచేయుచు నుండి దైవవశమున స్వర్గస్థుఁ డయ్యెను. ఇదియంతయుం విచారించి గోపాలుఁడు దుఃఖముచే క్షీణించి.

క. మునుపట దుర్జ్ఞానంబున
నొనరఁగ నొకపుణ్యసుతవియోగము నొందం
గ నొనర్చుటచే నివ్విధి
ననుభవమొందంగవలసినది నా కనుచున్. 142

రాఘు.—మునుపట=పూర్వము, దుర్జ్ఞానంబునన్ ఒ దుర్బుద్ధిచే, ఒకపుణ్యు=ఒకమునిని, సుతవియోగమునొందించుటన్ = కొమరుఁడు లేనివానింగాఁ జేయుటకారణముగ, ఇవ్విధిన్ = ఈరీతిగా, అది=ఆకర్మము, అనుభవమొందంగవలసెన్ = అనుభవింప వలసివచ్చినది, అనుచున్ = తలంచుచు.

తా. దశరథుఁ డొకప్పుడు వేఁటకుఁబోయి యొకమునికుమారుని మృగమనుభ్రాంతితోఁ జంపియున్నాఁడు కావున నామునిశాపముననే తనకీపుత్రవియోగము సంభవించె నని విచారించెను.

లక్ష్మి. మునుపట=పూర్వజన్మమున, దుర్జ్ఞానంబునన్=అజ్ఞానముచే, ఒనరఁగన్, ఒకపుణ్యున్=ఎవ్వరో యొకపుణ్యాత్ముని, సుతవియోగమున్=పుత్రవియోగమును, ఒందంగనొనర్చుటచే=పొందునట్లు చేయుటచే, అది = ఆపాపము, ఇవ్విధిన్=ఈప్రకారము, అనుభవమొందంగవలసెన్ = అనుభవింపవలసివచ్చినదని, అనుచున్=అని విచారించుచు.

తా. గోపాలుఁడు, "పూర్వము నేనెవ్వరిపుత్రు నెడఁ బాసితినో నాకిప్పు డాపాపమనుభవమునకు వచ్చిన"దని శోకించెననుట, కష్టములు సంభ

వించినప్పుడు నేనెవ్వరిని గష్టపెట్టితినో యది యిప్పుడు నాకుఁ బ్రాప్తించిన దనుకొనుట స్వభావము.

వ. అట్లగ్రతనయుంబాయుటకు ననేకప్రకారంబులం జింతించుచు మఱియు నప్పుడు క్రొత్తయై వగలం బుట్టించు తనయ బలాగ్రగణ్యా విలాసాద్యదర్శనంబు దుస్సహంబైన నతండు.

రాఘ.—అట్లు = ఆరీతిగా, తనయుంబాయుటకై = రాముని వీడఁబాయుటకు, అనేకప్రకారంబులన్ = పలువిధములు, చింతించుచున్ = చింత నొందుచు, మఱియున్, అప్పుడు, క్రొత్తయై = నూతనములుగావున, తనయ = పుత్రుల యొక్క, బల = బలము, అగ్రగణ్య = మొదటిదిగాఁగల, విలాసాది = విలాసాదుల యొక్క, అదర్శనంబు = కనఁబడకపోవుట, దుస్సహంబైనన్ = సహింపఁదరము కాకపోఁగా, అతండు = దశరథుఁడు.

తా. తనతనయుల విలాసాదాదులు చూచుట లేకపోవుటయే యాదశరథునకు దుస్సహమైనది.

లక్ష్మ. అట్లు, అగ్రతనయున్ = తిరుమన్నను, పాయుటకున్ = ఎడఁబాయుటకు, అనేకప్రకారంబులం జింతించుచు, మఱియున్, అప్పుడు, క్రొత్తయై, వగలంబుట్టించు, తన = తనయొక్క, అబల = పెద్దభార్య రాజమ్మయొక్క, అగ్రగణ్య = శ్రేష్ఠములగు, విలాస = చమత్కారములయొక్క. (అబలాగ్రగణ్య = మొదటిభార్య,) అదర్శనంబు = చూడకపోవుట, దుస్సహంబు = సహింపరానిది, అయినన్, అతండు = గోపాలుఁడు.

తా. తిరుమనమంత్రి కాలధర్మమునొందినంత గోపాలమంత్రికి క్రొత్తక్రొత్తగాఁ బుట్టుచున్న దుఃఖములలోఁ దనపెద్దభార్య రాజమ్మజ్ఞాపకమునకువచ్చినది. (ఆమెవిలాసములు, నామెకొడుకు తిరుమన్నవృత్తి యూతనికిభరింపరానివయ్యెను.

క. ప్రూతగుణా భాసురలీ
లాతత్పర మాన్యకీర్తి లక్ష్మీకాంతా

సీతారామ సుతా విడి
పోతే సుకుమార చనితె పొలుపుగ ననుచున్. 144

రాఘ.—పూతగుణా = పవిత్రగుణములుగలవాఁడా, భాసురలీలాతత్పర= ప్రకాశమానమైన విలాసాభిలాషముగలవాఁడా, మాన్యకీర్తి=సుయశస్సుగలవాఁడా, లక్ష్మీకాంతా = శ్రియఃపతీ, సీతారామా, సుతా=కొడుకా, విడిపోతే = ఎడఁబాసిచనితివా, సుకుమార = సౌకుమార్యముగలవాఁడా, చనితె, పొలుపుగన్, అనుచున్. (దశరథుఁడు దుఃఖించుట.)

లక్ష్మ.—(భార్యనుద్దేశించి గోపాలుఁడు)పూతగుణా,భాసురలీలాతత్పర, మాన్యకీర్తి... సుతా-మాన్య = పూజ్యులైన, కీర్తి=కీర్తివారను నింటిపేరుగల లక్ష్మీకాంతాసీతారామసుతా = లక్ష్మమ్మ సీతారామయ్యలను దంపతులపుత్రికా, సుకుమారా = మంచికుమారులను గనినదానా, విడిపోతే=చనితే, అని దుఃఖించుచున్నాఁడు.

క. తనయగ్ర భార్య వేడ్కలు
బెనిచెడు నగ్రసుతుఁ దలఁచి పెరిఁగినవగతో
డను గొన్నాళ్లకుఁ దానును
జనియె మహాత్ముం డతండు స్వర్గంబునకున్. 145

రాఘ.—తనపెద్దభార్య వేడ్కలు = కౌసల్యముచ్చటలను, పెనిచెడు తనయుగ్రసుతున్ = వృద్ధినొందించు తనపెద్దకొడుకును, తలఁచి, పెరిఁగినవగతోన్ = అతిశయించినదుఃఖముచేత, గొన్నాళ్లకున్ = మఱికొన్నిదినములకు, మహాత్ముఁడు, తానును, అతఁడు=దశరథుఁడు, స్వర్గంబునకుం జనియెను= కాలధర్మము నొందెను.

తా. పుత్రశోకమునఁ గొన్నాళ్లకు దశరథుఁడును మృతినొందెను.

లక్ష్మ. తనయగ్రభార్యను=రాజమ్మను, వేడ్కలుపెంచెడునగ్రసుతున్, తిరుపన్నను, తలఁచి=తలంచికొని, పెరిఁగినవగతోడను, గొన్నాళ్లకు దానును మహాత్ముఁడైనయతఁడును = గోపాలమంత్రియుం, స్వర్గమునకుఁ జనియెను.

వ. అట్లు పరలోకగతుం డైనతండ్రికి రెండవసుతుం డనుజసమే
తుండై పరలోకక్రియలు నిర్వర్తించి యగ్రజన్మానుమతం
బున నానందిగ్రామంబున స్వకార్యధురంధరుండై యుండె 146
నంత.

రాఘ.—అట్లు = విచారించి విచారించి, పరలోకగతుండైనతండ్రికి = మరణించిన దశరథునకు, రెండవ సుతుఁడు = భరతుండు, అనుజసమేతుండై = శత్రుఘ్నునితోఁగూడి, పరలోకక్రియలు నిర్వర్తించి = ఊర్ధ్వలోకమున కేగఁ దగినక్రియాకలాపముఁ నడపి, అగ్రజన్మానుమతంబున = అన్నయైనరాముని యంగీకారముచే, ఆనందిగ్రామమునన్ = నందిగ్రామమను గ్రామమున, స్వక = స్వవంశస్థులగు, ఆర్య = పెద్దలవలె, ధురంధరుఁడై = రాజ్యభారమును వహించి, ఉండెన్.

తా. భరతుఁడు తండ్రికి పితృలోకక్రియలు చేసి యన్నగారియనుమతిపై నందిగ్రామమున నుండి రాజ్యము చేయుచుండెను.

లక్ష్మ.—అట్లు పరలోకగతుండైన తండ్రికిన్ = గోపాలమంత్రికి, రెండవసుతుఁడు = రామకృష్ణయ్య, అనుజసమేతుఁడై = తమ్ములతోఁగూడ, పరలోకక్రియలు నిర్వర్తించి, అగ్రజన్మానుమతంబునన్ = బ్రాహ్మణులయంగీకారముచేత, (తండ్రి జీవించియుండగా అన్నకు అజ్ఞాధికారము లేదు) ఆనంది = సంతోషముకలవాఁడై, గ్రామంబునన్ = మయ్యేరులో, స్వకార్యధురంధరుండై = కరణీకభారమును వహించి, ఉండెను.

తా. రామకృష్ణయ్య తక్కినయిద్దఱుతమ్ములతోడను దండ్రికిఁ బరలోకక్రియ లాచరించి మయ్యేరుకరణీకమును బెద్దలయనుమతిచేఁ జేయుచుండెను.

సీ. అట మహోన్నతి గాన నాయాసగతి బూని
దారానుజన్మాన్వితంబుగాఁగ
నుండు లక్ష్మణపూర్వజుం డొక్కనాఁడు ప్రి
యానుజులును దాను నరిగి యొకెడ

నత్రిజగజ్జనస్తోత్రార్హ నత్రికు
ల్య ననసూయ శుభమీనాయతాక్షిఁ
గమఠపదాగ్రభాగ మకరజంఘిక
వరతరంగవళి నావర్తనాభి

గీ. సైకతశ్రోణి ఫేనహాసఘనదీర్ఘ
వేణి మంచియడుగుసొంపు వెలయుదానిఁ
బూతవృత్తి వియన్నదిఁ బోలుదాని
నఘహరస్మృతిదర్శనార్హ యగుదాని. 147

రాఘ.—లక్ష్మణపూర్వజుండు=రాముఁడు, అంతన్, మహోన్నతిన్=ఘనుఁడౌటచే, కానన్ = అడవియందు, ఆయాసగతిన్ = కష్టప్రయాణమును, పూనిదారానుజన్మాన్వితంబుఁగన్=భార్యయుఁ దమ్ముఁడు గలసిరాఁగా, ఉండు = ఉండునట్టివాఁడు, ఒక్కనాఁడు, ప్రియానుజులును = ప్రియురాలైనసీతయుఁ దమ్ముఁడు లక్ష్మణుఁడును, దానును, అరిగి= పోయి, ఒకెడన్= ఒకచోట, అత్రిన్=ఈపేరుగలమునిని, జగజ్జనస్తోత్రార్హన్ = జగత్తునందలి జనులస్తుతికిఁబాత్రురాలైన, అత్రికుల్యన్ = అత్రిమునికులకాంతయగు, అనసూయన్ = ఈపేరుగలపతివ్రతను, శుభమీనాయతాక్షిన్ - శుభ = ప్రకాశించుచున్న, మీన = మత్స్యములవలెఁ జరించుచున్న, ఆయతాక్షిన్ = విశాలనేత్రములుగలదాని, (ఇది యుపమానపూర్వపదము) ముందునిట్లే, కమఠపదాగ్రభాగన్ = తాఁబేళ్లవంటి మీఁగాళ్లుగలదాని, మకరజంఘికన్ = మొసళ్లవంటిపిక్కలుగలదాని, వరతరంగవళిన్ = తరంగములవంటి వళులుగలదాని, ఆవర్తనాభిన్ = సుడివంటిబొడ్డుగలదాని, సైకతశ్రోణిన్ = ఇసుకతిన్నెలవంటి శ్రోణులుగలదానిని, ఫేనహాసఘనదీర్ఘవేణిన్ = నురుగువలెఁ దెల్లనైననిడుదయగువేణీభారము గలదానిని, మంచియడుగుసొంపువెలయుదానిన్ =సుందరపాదములుగలదానిని,పూతవృత్తిన్ =పవిత్రతచే, వియన్నదిఁ బోలుదానిన్ = స్వర్గంగవంటిదానిని, అఘహర = పాపమునుహరించు, స్మృతిదర్శనన్ = స్మరణమును దర్శనమును గలదాని, ఆర్యయగుదాని = పూజ్యురాలైన యనసూయను.

తా. రాముఁడు భార్యయుం దమ్ముఁడును దోడరాఁ జని యత్రిమునిని నాతనిభార్యయనసూయను (దర్శించిరనుట.)

లక్ష్మ.—అటన్ = అప్పుడు, మహోన్నతిగా = అతిశయముగ, అనాయాసగతి = ఆయాసములేని గమనమును, పూని = గ్రహించి, దారానుజన్మాన్వితంబు గాన్ - దార=భార్యతో, అనుజన్మ=తమ్ములతో, అన్వితంబుగన్ = కూడుకొని, ఉండు=ఉండినట్టి, లక్ష్మణపూర్వజుండు = రామకృష్ణమ్మ (లక్ష్మణకవికంటె ముందుఁబుట్టినవాఁడు), ఒక్కనాఁడు, ప్రియా, అనుజుల్, తానును, అరిగి, ఒక్కెడన్, అత్రిజగజ్జనస్తోత్రార్హన్ - అ=అట్టి, త్రిజగత్ = మూఁడు లోకములందున్న, జన = జనుల, స్తోత్ర = స్తుతికి, అర్హన్ = తగినట్టియు, అనసూయన్ = గుణములయందు దోషమారోపించుటలేనిది. (అనఁగాఁ బ్రకరణవశమున నిచ్చట నిర్మలమైనది యని యర్థము.) అత్రి - ఈపేరుగల ఋషిచేఁ దేఁబడిన, కుల్యన్ = నదిని (అనఁగా ఆత్రేయియనుగోదావరి యేడుపాయలలో నొకదానిని), "కుల్యాకులవధూసరిత్" అనినిఘంటువు. ఈ క్రింది వాక్యములు నదికి విశేషణములు, మీనాయతాక్షిన్ = చేఁపలనెడుకన్నులు, కమఠపదాగ్రభాగన్ = తాఁబేళ్లను మీఁగాళ్లు, మకరజంఘికన్ = మకరములే జంఘలు, వలితరంగవళిన్ = తరంగములనువళులు, ఆవర్తనాభిన్ = సుడియను నాభి, సైకతశ్రోణిన్ = ఇసుకతిన్నెలను పిఱుఁదులు, ఫేనహాసన్ = నురుగను నవ్వును. ఘనదీర్ఘవేణిన్ = ప్రవాహమను దీర్ఘమైనజడలుగలదానిని, పూతవృత్తిన్, నియన్నిఁబోలుదానిన్, మంచియడుగు సొంపువెలయుదానిన్, (ఇక్కడ నదియొక్కయడుగు) క్రిందిత్రోవుగలదానిని, అఘహారస్మృతిదర్శనన్ = స్మరించినను దర్శించినను పాపములం బోఁగొట్టుదానిని, ఆర్యయగుదానిన్ = పూజ్యురాలైనదానిని.

తా. రామకృష్ణమ్మ యాత్రేయీనదిని సేవింపఁ బోయెను.

సీ. భక్తి వీక్షించి పల్మఱుఁ బ్రణతిచేసి
వారిఁ గొనియాడి తద్దేవివలనన శుభ
కరత గలయంగరాగంబుఁ గాంచి యొప్పు
మహితనయయుక్తి నొంది వారు హితలీల. 148

రాఘ.—భక్తిన్=భక్తిపూర్వకముగా, వీక్షించి=చూచి, పల్కుటన్=మాటిమాటికి, ప్రణతిచేసి = నమస్కరించి, వారిఁ గొనియాడి = అనునిదంపతులను బొగడి, తద్దేవివలనను = అనసూయవలన, శుభకరత = శుభమును జేయుట, కల = కలిగిన, అంగరాగంబున్ = చందనలేపమును, కాంచి=పొంది, ఒప్పుమహితనయయుం క్తిన్ = ఒప్పునట్టిసీతతోఁగూడి, వారు=ఆరామలక్ష్మణులు, హితలీలన్=ఇష్టరీతిచేత.

తా. అత్రిని, అనసూయను దర్శించిరి. అనసూయ సీత కొకయంగరాగ మిచ్చినది.

లక్ష్మ.—భక్తిన్, వీక్షించి, పల్కు, ప్రణతిచేసి, వారిన్ = ఉదకమును, కొనియాడి = స్తుతించి, త ద్దేవివలనను=ఆత్రేయివలన, శుభకరతన్ = శుభముచేయుటను (శుభకరశబ్దమునకు,తల్.ఈప్రత్యయము పరముకాఁబట్టి 'త్వతలోర్గుణవచనస్య' యనుసూత్రముచేఁ బుంవద్భావము) కలయంగన్ = కలియుటకొఱకు (శుభమును బొందుకొఱకు), రాగంబున్ = ఆసక్తిని, కాంచి, ఒప్పు, మహిత = పూజ్యమగు, నయ = ఉపాయముయొక్క, యుం క్తిన్ = కలియుటను, ఒంది, వారు = రామకృష్ణమ్మ మొదలైనవారు, హితలీలన్ = హితప్రకారమున.

తా. ఆత్రేయినదిని స్తోత్రముచేసి ఉదకప్రభావమును గొనియాడి.

వ. తద్దేవిని గూర్చి యి ట్లనిరి. 149

తద్దేవియన – అనసూయయుం, ఆత్రేయీనదియును.

క. భువి నినుదర్శించిన మా
నవులె కృతార్థులు జగజ్జనని యాత్రేయీ
భవదచ్యుతశివగోవర
పవిత్రగతి వశంబె నిన్నుఁ బ్రస్తుతి సేయన్. 150

రాఘ —భవ...వర-భవత్=పుట్టుచున్న, అచ్యుత =విష్ణువు, శివ=శివుఁడు, గోవర=బ్రహ్మయునుగలదానా(అనసూయయందుఁ జంద్రదత్తాత్రేయ దుర్వాసులై బ్రహ్మావిష్ణుమహేశ్వరు లుద్భవించిరని పురాణగాథ.), భువిన్ =

భూమియందు, నిను, దర్శించినమానవులె, కృతార్థులు, జగజ్జనని=లోకమాత! పవిత్రగతి = పవిత్రమగు నూర్ధ్వలోకములుగల, ఆత్రేయీ = అనసూయా, నిన్నున్, ప్రస్తుతిసేయన్=పొగడుటకు, వశంబె=తరమా.

తా. త్రిమూర్తులును బుత్రులనుగాఁగనినది కనుకయె జగజ్జననీ యని సంబోధనము, అనసూయాదేవీ నిన్నుఁజూచినవారు కృతార్థులు, నిన్నుఁ బొగడదరముగాదు.

లక్ష్మ.—జగజ్జనని, భవ...గతి-భవ = సంసారములను, దళ=ఖండించునట్టి (విష్ణుపులవలన), చ్యుత=జారిన, శివ=శుభప్రదములగు, గోవర=ఉదకశ్రేష్ఠములచేత, పవిత్ర=పవిత్రమైన, గతి=ప్రవాహములుగల, ఆత్రేయీ=ఓనదీ, భువి, నినుదర్శించినమానవులె కృతార్థులు, నిన్నుఁ బ్రస్తుతిసేయ వశముగాదు.

తా. సంసారనాశకుఁడైనవిష్ణువుపాదమునుండి యుద్భవించిన పవిత్రోదకములుగలయాత్రేయీ నీవు లోకమాతవు. నినుఁగాంచినవారు పుణ్యాత్ములు. నీచరిత్రం బప్రమేయము.

క. అని వినుతించుచు నందున్
మునిఁ గిరిధృతి నియతిఁ గొంతప్రొద్దర్ఘ్యవిధుల్
గనుచున్ సేవించిరి పెం
పెనయ ననుజ్ఞ గొని రంత నెంతయు వేడ్కన్. 151

రాఘ.—అని, వినుతించుచున్=స్తోత్రముచేయుచు, అదున్=ఆంయాశ్రమమందు, కొంతప్రొద్దు=కొంతసేపు, అర్ఘ్య=పర్ణోచితమగు, విధుల్=పూజావిధులను, కనుచున్=పొందుచు, నియతిన్ = నియమముచే, గిరిధృతిన్=పర్వతమువంటిధైర్యముగల, మునిన్=అత్రిని, సేవించిరి-పెంపెనయ-ననుజ్ఞగొనిరి=అనుజ్ఞపొందిరి. అంతన్, ఎంతయు వేడ్కన్ = మిక్కిలి యానందముతో.

తా. అత్రిముని, అనసూయను సేవించి వారియనుమతిం బొంది.

లక్ష్మ.—అని, వినుతించుచున్, అందున్=ఆనదిలో, ధృతిన్ మునిఁగిరి=స్నానము చేసిరి. (రాఘువార్థమున, మునుఁగులోని సిద్ధఖండమునకు లోపము

వచ్చినది.) నియతిన్ = నియమముగా, కొంత ప్రొద్దు, అర్ఘ్యవిధుల్ = సంధ్యావందనాదులు, కనుచున్, సేవించిరి. ఎంతయుం వేడ్కన్, అనుజ్ఞగొనిరి. ఆనదిని యనుజ్ఞ యడిగిరి. (పోవుటకు)

తా. ఆనదిలో స్నానముచేసి యచట సంధ్యాద్యనుష్ఠానములు తీర్చికొని వెడలిరి.

వ. అట్లుచటువెలువడి ప్రియానుజులు దానును వతండు. 152

రాఘ.—ప్రియా = భార్యయగు సీతయుం, అనుజులు = లక్ష్మణుండును.

లక్ష్మ.—ప్రియు = ప్రియురాలును, అనుజులు = తమ్ములును, లేక, ప్రియ = ప్రియురాలైన, అనుజులు = తమ్ములిద్దఱును.

సీ. సన్నుతమౌనివాసప్రదేశవిలోక
　　నము సేయుచును వెర వమరఁ గడఁగి
యాదండకావీథి మోదం బమర నేగి
　　యమ్ముందర నొకమహాసురారి
సకలపుణ్యజనహర్షకరు గోపాలసు
　　మూర్తిసామ్యరహితుఁ బొసఁగ నొక్క
నెలవునఁ గని నిజకులగోత్రనామముల్
　　చెప్పియున్నతితోడఁ జేరి పలికె

గీ. నీవు చిత్రతరవిఖ్యాతి విరాధా జీవి
తేశసముఁడ వగుచు దృఢత నెపుడు
మునిజనంబు చేరువను సంచరించుచు
నుందు వకుల దా మహోన్నతముగ. 153

రాఘ.—సన్నుత = స్తుతింపఁబడిన, మౌని = మునులయొక్క, వాస = నివాసములయొక్క, ప్రదేశవిలోకనము = స్థలదర్శనము, చేయుచున్, వెరవు = ఉపాయము, అమరన్, కడఁగి = ప్రయత్నించి, ఆదండకావీథిన్ = ఆదండకా

రణ్యమార్గమందు, మోదంబనురన్ = సంతోషయుక్తముగా, ఏగి = నడచి, అ+మ్ముందరన్=ఎదుట, సకలపుణ్యజనహర్షకరున్ - సకల=సమస్త, పుణ్యజన= రాక్షసులకు, హర్షకరున్ = సంతోషమును గల్గించు, కోపాలసున్ - కోప= క్రోధముచే, అలసున్=మందబుద్ధికలిగిన, మూర్తిసామ్యరహితున్ - మూర్తి= శరీరముచే, సామ్యరహితున్=సాటిలేనట్టి (గొప్ప దేహముగలవాని), మహాసురారిన్ = పెద్దరాక్షసుని, ఒక్క-సెలవునన్ = ఒక్కచోట, కని=చూచి, ప్రాసంగన్, నిజకులగోత్రనామముల్ = తమకులగోత్రనామమును, చెప్పి, ఉన్నతితోడన్ =అతిశయముగ, చేరి=సమీపించి, పలికెన్ =(రాముఁడిట్లనివానితో) అనియెను. ఓవిరాధ=విరాధనామరాక్షసుఁడా, నీవు, చిత్రతరవిహృతి=ఋషివధమొదలగు వినోదవిహారములు కలవాఁడవు, జీవితేశసముఁడవు = యమసమానుఁడవు. అగుచున్, స్ఫుటతన్, ఎప్పుడున్, మహోన్నతముగన్ = ఉన్నతుఁడవై, మునిజనంబులచేరువన్ = మౌనులసమీపమున, సంచరించుచుందువు= వారినిభక్షించుటకై మెలంగెదవు, అకుల = కులరహితుఁడా! (గృహములేని వాఁడా యనియును) దా=రా, (గమ్మనుట) దా యనునది దేశ్యపదము.

తా. అక్కడనుండి మునులయాశ్రమములం జూచుచు దండకారణ్యమార్గమునం బడిపోవుచు నొకచోట విరాధుఁడనురాక్షసుని గాంచి రాముఁడు పల్కుచున్నాఁడు.

లక్ష్మ.—సన్నుతహా = స్తోత్రముచేయఁబడునట్టి, నివాస=గృహములయొక్క, ప్రదేశవిలోకనము చేయుచున్ = స్థలములంగాంచుచు, అమరన్, వెరవున్, కడఁగి=పొంది, అదండకున్ = ఆభాగమునకు, అవీథిన్=అమార్గమున, మోదంబు = సంతోషము, అమరన్, ఏగి, అమ్ముందరన్, సకలపుణ్యజనహర్షకరున్=సమస్తపుణ్యాత్ములకు సానందమును గల్గించు, గోపాలసుమూర్తిన్=గోపాలస్వామిని, సామ్యరహితున్=సాటిలేనియట్టి, మహాసురారిన్=ఘనుఁడైనరాక్షసద్వేషిని, ప్రాసంగన్, ఒక్క-సెలవునన్=ఒక్కదేవాలయమున, కని=దర్శించి, నిజకులగోత్రనామముల్ చెప్పి, చేరి, రాధాజీవితేశ = రాధయను వనితకుఁ బ్రియుఁడా, నీవు, చిత్రవిహృతి=గోపీవస్త్రాపహారము మున్నగు

చిత్రలీలలు కలవాఁడవు, సముఁడవు=శత్రుమిత్రులయందు సమబుద్ధిగలవాఁడవు అనుచున్, దృఢతన్, మునిజనంబుల చేరువన్ = మానులయొద్ద, సంచరించుచుందువు (వారిని రక్షించుటకనుట,) వకులదామ = వకుళపుష్పమాలికల స్వామీ, హా! (ఆశ్చర్యము) ఉన్నతముగన్.

తా. రామకృష్ణమ్మ ఉయ్యేరువీధిఁబడిపోవుచు గోపాలస్వామిని దర్శించి స్తుతించెను.

వ. అని మఱియును. 154

సీ. అసురజ్యేష్ఠుఁడవై విచిత్రగతుల
నొనరసృజించుచునుండు దీవు
శూలాయుధుండవై చొచ్చి చరాచర
భూతంబుల నణంపఁ బూనుదీవు
సద్గోత్రభేదివై సత్వరితముగ నా
సవభాగములు గొన జరుగు దీవు
చండకరుండవై జగతీజనులకు నీ
వేఁడిమిఁ జూపుచు వెలయు దీవు

గీ. హేల నివ్విధి నెపుడు నిజేచ్ఛఁ జ
రించు నీలీల మాయ గావించు నేను
గోరి యివ్వేళ నినుఁ గనుఁగొన్నవాఁడ
నింక నిన్ను విడుచుటది యెట్లు గలుగు. 155

రాఘు.—అసురజ్యేష్ఠుండవై=రాక్షసులకుఁ బెద్దవై, ఈవు=నీవు, విచిత్రగతులన్ = అద్భుతరీతులను, (ఒనరన్, సృజించుచునుందువు = పుట్టించుచున్నావు, స్త్రీలను జెఱవెట్టుట,మునులభక్షించుట మొదలైనవానిం జేయుచున్నావు) శూలాయుధుండవై=శూలమునుధరించి, చొచ్చి=చొరఁబడి, చరాచరభూతలంబులన్-చర=సురమానుషగంధర్వాదులను, అచరభూతంబులన్= గిరివృక్షాదులను, అడంపన్ =నశింపఁజేయుటకు, పూనుదువు, సద్గోత్రభేదివై.

సత్ = శ్రేష్ఠములగు, గోత్ర = బ్రాహ్మణాదికులములను, భేదివై = భేదించువాఁడవై, ఆసవభాగములు = యజ్ఞభాగములు, కొనన్ = గ్రహించుటకు, జరుగుదువు = వెళ్లెదవు. జగతిన్, చండకరుండవై = భయంకర హస్తములుగలవాఁడవై, జనులకున్, నీ వేఁడిమిన్ = నీతీవ్రమును, చూపుచున్ = కనఁబఱుచుచు, వెలయుందు, హేలన్ = విలాసముచే, ఇవ్విధిన్ = ఈప్రకారముగా, నిజేచ్ఛమై = నీయిచ్చవచ్చినట్లు, చరించు = సంచరించు, నీలీలన్ = క్రియను, మాయన్ = మాసిపోవునట్లు, కావించు నేను = చేసెదు నేను, కోరి, ఇవ్వేళన్, ఇటన్, కనుఁగొన్నవాఁడన్ = చూచినవాఁడను. ఇంకన్, నినున్, విడుచుట, ఎట్లు కలుగు (కలుగదనుట.)

తా. మునులను స్త్రీలను చరాచరములను నశింపఁ జేయుచున్న నిన్ను, జంప వచ్చితిని. నీ వింకెందుఁ బోయెదవు. అని విరాధునితో రాముఁడు పలుకును.

లక్ష్మ.——ఆ. గోపాలమూర్తిని బ్రహ్మరుద్రశక్ర సూర్యరూపముగా నుతించుచున్నాఁడు.——ఆ + సురజ్యేష్ఠుండవై = బ్రహ్మవై, విచిత్రగతులన్ = దేవ తిర్యఙ్మనుష్యాది భేదవిచిత్రముగా, ప్రజలను, సృజించుచు నుండుదువు. కాలాయుధుండవై = ఈశ్వరుఁడవై, చరాచరభూతంబులన్, అణంపఁబూనెదవు = నాశముచేసెదవు, సద్గోత్రభేదివై = శ్రేష్ఠుఁడగు నింద్రుండవై, సత్వరితముగన్ = త్వరగా, ఆ + సవభాగములు = యజ్ఞభాగములను, కొనన్ = గ్రహించుటకు, జరుగుదువు. చండకరుండవై = సూర్యుఁడవై, జగతీజనులకున్, నీ వేఁడిమిన్ = ప్రతాపమును, చూపుచు, వెలయుందువు, ఇవ్విధిన్ = ఈరీతిని, నిజేచ్ఛమై, చరించునీలీలన్ = ఆచరించునట్టి నీవిలాసమును, మాయగావించున్ = మాయయనియాలక్షించుచు, కోరి, ఇవ్వేళన్, నిన్ను, కనుఁగొన్నవాఁడను, ఇఁకన్, నిన్ను విడుచుట యెట్లు కలుగున్.

తా. నీవు బ్రహ్మరూపంబున సృజింతువు, రుద్రరూపమున నశింపఁ జేసెదవు. ఇంద్రుఁడవై యజ్ఞభాగములఁ గొందువు. సూర్యుఁడవై జనుల వెలింగింతువు. నిన్ను దర్శించితిని. నిన్నిఁక విడువను. అనేకజన్మసంసిద్ధిచే గాన్పించిన నిన్ను సేవింపక విడుచువాఁడం గాను.

గీ. అనియు శ్రీధరాభవాపహారణుఁడగు
యాతు భీతికరబలాఢ్యు నిసుర
మేను రెండు నగుచు నెసఁగునంబకముల
గంటి చేసి యలయక మును గదిమి. 156

రాఘ.— భీతికరబలాఢ్యున్ = భయంకరబలముగలిగినవానిని, శ్రీధరాభవాపహారణుఁడు - శ్రీ+ధరాభవా = భూపుత్రియగుసీతను, అప హారణుఁడు = అపహరించినవాఁడు, అగుయాతున్ = రాక్షసుఁడవైన, నిసుర= నిస్సురా, (నిస్సౌరా) మేను = దేహము, రెండు, అగుచున్, ఎసఁగు, అంబ కముల = బాణములచే, గంటిచేసి = గాయముచేసి, మునుగదిమి = ముందటి కదిమి, (ముందుపద్యములోని కనఁజేసెనను క్రియతో నన్వయము.)

తా. రాముఁడు మఱియు నిట్లనును, భయంకరరాక్షసుఁడ, నీమేను రెండుగా ఖండించెదను.

లక్ష్మీ.—అనియు = పైరీతిఁబలికియు, (మఱియు) శ్రీధరా = విష్ణు దేవా! భవాపహారణుఁడు = సంసారమునపహరించువాఁడు, అగుయా...... ఢ్యున్ - అగు = అగునట్టి, యాతు = రాక్షసులకు, భీతికర = భయంకర మైన, బల = బలముచే, ఆఢ్యున్ = కూడికొనినట్టియు, రమా+ఇనున్ (రమేనున్) = లక్ష్మీకిఁబతివైన, నిన్నున్, రెండునగుచు నెసఁగునంబకములఁ గంటిన్ = రెండైనకన్నులతోఁ గనుఁగొంటిని, చేసి, అలయక మును = అపాపమును, గదిమి = తఱిమి.

తా. రాక్షసనాశకరుఁడవైననిన్ను లక్ష్మీనాథుని నారెండుకన్నులఁ గనుఁగొంటిని. పాపములం బోఁద్రోలి.

క. కనిమఱి తగుగోనికర మ
తని నంటఁగఁ జేయుచు మహితనయను దీనో
క్తినతనివలనను ముక్తిక్
గనఁ జేసె నమరవినుతులు గడుఁ బెక్కులుగాన్. 157

రాఘ.—కని, మఱి, తగుగోనికరముఁ = తగినబాణసమూహమును, ఆతనిఁ = ఆవిరాధుని, అంటఁగ = అంటునట్లు, చేయుంచుఁ, దీనోక్తిఁ = దీనవాక్యముగల, మహీతనయను = సీతను, ఆతనివలనఁ = ఆవిరాధునివలన, ముక్తిఁ = విడుచుటను, కనఁ = పొందునట్లు, అమరవినుతులు=దేవతాస్తవములు, కడుఁబెక్కులుగాఁ =విస్తారమగునట్లుగా, చేసెఁ.

తా. విరాధునిబాణపరంపరచేఁ గొట్టి సీతను విడిపించెను. దేవతలు స్తుతించిరి.

లక్ష్మ.—అని, మఱి, తగు, గోనికరముఁ = నేత్రసముదాయమును, మహీత = పూజ్యములగు, నయను = నేత్రములుగల. ఆతనిఁ = ఆగోపాలస్వామిని, అంటఁ = తగులునట్లు, చేయుంచుఁ, దీనోక్తిఁ = దీనవాక్యముచేత, ఆతనివలనఁ = స్వామివలన, ముక్తిఁ = మోక్షమును, కనఁ = చూచునట్లు, అమరఁ, వినుతులు=స్తోత్రములు, కడుఁ, పెక్కులుగాఁ జేసెన్.

తా. ఆగోపాలస్వామిని జూచి ముక్తినొందుటకై స్తుతించెను.

వ. తదనంతరంబ. 158

గీ. అమ్మహావని మండలాగ్రాంచితస్థి
తింగరమ్ముల్లసల్లీలఁ దేల భ్రాతృ
పేతుఁడై కరము లొగి నొప్పించి యతని
దండమును దగఁ గావించి తత్క్షణమున. 159

రాఘ.—అమ్మహావనిఁ = ఆదండకారణ్యమున, కరమ్ము= మిక్కిలి, మండలాగ్రాంచితస్థితిఁ - మండలాగ్ర = ఖడ్గముయొక్క, అంచిత = ఒప్పుచున్న, స్థితిఁ = స్థితిచేతను, ఉల్లసల్లీలఁ = ప్రకాశించుచున్న విలాసముచే, తేలఁ, భ్రాతృపేతుఁడై = తమ్మునితోఁగూడి, కరములు = విరాధునిహస్తములు, ఒగిఁ, నొప్పించి = పీడపెట్టి, అతనిఁ = వానిని, దండమును = శిక్షను, తగఁ, కావించి = చేసి, తత్క్షణమున = ఆసమయమున.

తా. రాముఁడు లక్ష్మణయుక్తుఁడై విరాధునిహస్తములు ఖండించి దండించి చంపెను.

లక్ష్మ.—కరమ్ములు = హస్తములు, అమ్మ...స్థితిఁ - ఆ = అట్టి, మహాత్ = గొప్పదియగు, అవనిమండల = భూమండలముయొక్క, అగ్ర = ఉపరిభాగమున, అంచిత = ప్రకాశించుచున్న, స్థితిఁ = స్థితిచే, ఉల్లసల్లీలన్, తేలన్ (రెండుహస్తములును భూమిపై మోపినవై యుండఁగా), భ్రాతృ సేతుఁడై = తమ్ములతోఁగూడి, కరములు = కానుకలు, ఒగిన్ = మిక్కిలి, క్రమముగా, ఒప్పించి = అర్పించి, అతనిన్ = ఆగోపాలస్వామిని, దండమును = నమస్కారమును, తగఁగావించి, తత్క్షణమున.

తా. రామకృష్ణమ్మ రెండుచేతులు నేలమోపి నమస్కరించి భక్తిపూర్వకముగా నైవేద్యాలు పెట్టి పూజించె నరుట.

క. ముం దతఁడు దివ్యలోకము
నం దుంబురుఁ డెన్నరానిన్యాయస్థితి నుం
డెం దగుకారణమున ధర
యం దచ్చోట్ట నట్టులుండె నని వినుకతనన్. 160

రాఘ.—ముందు = పూర్వము, అతఁడు = విరాధుఁడు, దివ్యలోకమునన్ = స్వర్గమున, తుంబురుఁడు = ఈపేరుగలగంధర్వుఁడు, ఎన్నరాని న్యాయస్థితిన్, ఉండెన్, తగుకారణమునన్ = ఒకమునిశాపముచే, ధరయందున్, అచ్చోటన్, అట్లు, ఉండెన్, అని, వినుకతనన్ = వినుటవలన.

తా. ఈవిరాధుఁడు పూర్వము స్వర్గముననుండిన గంధర్వుఁడు, తుంబుర నామముగలవాఁడు, శాపకారణమున నీరూపమున నిచటనున్నాఁడని రాముఁడు తెలిసికొని యుండుటచేత.

లక్ష్మ.—ముందు = తొల్లి, అతఁడు = గోపాలస్వామి, దివ్యలోకమునందున్ = వైకుంఠమున, పురుడు = సాటి, ఎన్నరానిన్యాయస్థితిన్ = ఎంచశక్యముగాని న్యాయస్థితితో, ఉండెన్, తగుకారణమునన్ = భక్తరక్షణమిషపై, ధరయందున్ = భూలోకమున, అట్టులుండె నని వినుకతనన్.

తా. వైకుంఠమునం దొల్లి యీగోపాలస్వామి యనంతకల్యాణగుణపరిపూర్ణుండై యుండి భక్తలోకమును రక్షింపవలయు నని భూలోకమున నీరూపమున నీకుయ్యేరులో నున్నాఁడని.

క. అమ్మేను నపుడె భృశమో
దమ్మునఁ గప్పుచు మహాద్భుత మ్మగుతద్రూ
ప మ్మొకరికొకరు చెప్పుచుఁ
గ్రమ్మఱ వర్ణించుకొనుచుఁ గణక దలిర్పన్. 161

రాఘు.—అమ్మేనున్ = విరాధునిదేహమును, అపుడె = వెంటనె, భృశమోదమ్మునన్ = నిజమైనసంతోషముతో, కప్పుచున్ = పూడ్చివైచి, (మిగిలినది రెండవయర్థమునం జూడనగును.)

లక్ష్మ.—అప్పుడె - భృశమోదమ్మునన్ = మిక్కిలిసంతసముచే, అమ్మేనున్ = ఆదివ్యమంగళవిగ్రహమును, కప్పుచున్ = కప్పివేయుచు (ధ్యానించుచు సానందపశమున హృదయమున నావరింపఁజేసి), మహాద్భుతంబు = మిక్కిలి యాశ్చర్యమును బుట్టించు, అగుతద్రూపంబున్ = అయినట్టి యాయాకారమును (గూర్చి), ఒకరికొకరు చెప్పుచున్ = ఒకరితోనొకరు చెప్పుకొనుచు, క్రమ్మఱన్ = మరలమరల, వర్ణించుకొనుచున్, కణఁక = ఆదరము, తలిర్పన్ = ప్రకాశింపఁగా.

తా. రాఘవార్థమున విరాధునిమేను భూమిలోఁ బాతిపెట్టి యాయాకారమును గుఱించి రామలక్ష్మణులు ప్రసంగించిరి. లక్ష్మణార్థమున గోపాలస్వామిని హృదయమున నిల్పి ధ్యానించి యొకరితోనొక రాయన్నదమ్ములు ముచ్చటించుచు తనివితీఱక మరలమరల వర్ణించి రనుట.

ఉ. ఆతని నాకలోకనిలయాగ్రణిగాఁగ నెఱింగి యుంటచే
నాతఁడె సర్వకృత్యకరుఁడై యటఁ బోసి మనోదృఢంబుతో
నాతతవేగయానులగు చక్కఁడి కవ్వల దక్షిణంబుగా
నేతెరు వొంది వార లటు లేగి యొకానొకసుస్థలంబునన్.

రాఘు.—ఆతనిన్ = ఆవిరాధుని, నాకలోకనిలయాగ్రణిగాఁగన్ = గంధర్వరూపముతో స్వర్గమునకుఁబోయినవానింగా, ఎఱింగియుంటచేన్ = అప్పుడే తెలిసికొనిన వారగుటచే, ఆతఱిన్ = ఆసమయమున, అర్హాకృత్యకరులై = అర్హమైనపనులంగావించి, అటఁబాసి = అచోటువిడలి, మనోదృఢంబులోన్ = మనోధైర్యంబుతో, అతతవేగయానులు = మిక్కిలివడిగలగమనము గలవారు, అగుచున్, అక్కడికిన్, అవ్వలన్, దక్షిణంబుగాన్ = దక్షిణదిశగా, ఏగి, ఒకానొకసుస్థలంబునన్ = ఒకపుణ్యస్థానమున.

తా. తోడనే విరాధుఁడు గంధర్వుఁడై యాకాశమార్గమున పోవుటఁ దెలిసి రామలక్ష్మణులు దక్షిణదిశగా నడచి వెళ్లిరి.

లక్ష్మ.—ఆతనిన్ = ఆగోపాలస్వామిని, నాకలోకనిలయాగ్రణిగాఁగన్ - నాకలోక = స్వర్గము, నిలయ = స్థానముగాఁ గలదేవతలకు అగ్రణిగాఁగన్ = శ్రేష్ఠునిగా, ఎఱింగియుంటచే = తెలిసినవారగుటచే. మిగిలినది పైదానివలెనే.

సీ. ఆశరభంగుని నార్యాంతరంగుఁ జ
టాభిశోభితుని భూరభ్యదలధర్మ
ధృతమృగాజిను వినిర్జితకాముని సుతీక్ష్ణు
భసితాంగరాగుని భద్రగమన
శరజాతగురు రూప్యగిరిపతిమల్లికా
ర్జునసమాఖ్యుని బరిశుద్ధమూర్తి
నఖిలలోకైకవిద్యావధిఁ గుంభజ
న్మని భగవంతుని బుధవరేణ్యుఁ
గీ. గాంచి వినయము భక్తి యొక్కటను మదిని
బర్వుచుండఁ బ్రదక్షిణపూర్వకముగ
నమరుసాష్టాంగదండంబులాచరించి
వినుతిచేసిరి కేల్మోడ్చి వివిధగతుల. 163

రాఘ.—ఆశరభంగునిన్ = శరభంగుఁ డనుయోగిని, ఆర్యాంతరంగున్ - ఆర్య = పూజ్యులకు, అంతరంగున్ = మనస్సువలెనిష్టుఁడయిన, జటాభిశోభితున్ = జటలచేఁ బ్రకాశించువానిని, భూర్యచలధర్మున్ = విస్తారమైనచలింపని యాచారముగలిగినవానిని, ధృతమృగాజినున్ = కృష్ణమృగచర్మముగలిగినవానిని, వినిర్జితకామున్ = జయింపఁబడిన యిచ్ఛగలవానిని, "ఇచ్ఛామనోభవౌకామౌ" అనినిఘంటు. సుతీక్ష్ణున్ = సుతీక్ష్ణుఁడను మునిని, భసితాంగరాగున్ = భస్మమైనదేహాభిమానముగలవానిని, భద్రగమనున్ - భద్ర = రామభద్రుని, గ = పొందిన, మనున్ = మంత్రముగలిగినట్టియు, శరజాతగురున్ - శరజాత = కుమారస్వామి, గురున్ = గురువుగాఁ గలిగినట్టియు ప్ర. "కుంభజాయమునీంద్రాయ ప్రణవార్థం ప్రకాశయన్, ఆస్తేమలయశైలస్యశిఖరేస్మృతికౌసుకః" అని. రూప్య...మాఖ్యున్ - రూప్యగిరిపతి = కైలాసమువలె, మల్లిక = మల్లికాపుష్పమువలె, అర్జున = తెల్లనైన, సమాఖ్యున్ = కీర్తిగలిగినట్టియు, పరిశుద్ధమూర్తిన్ - పరిశుద్ధ = యోగాంతర్యాత్రాదులచే శోధింపఁబడిన, మూర్తిన్ = శరీరముగలిగినట్టియు, అఖిలలోకైకవిద్యావిధిన్ - అఖిలలోక = సమస్తలోకములయందున్న, ఏక విద్యా = ముఖ్యవిద్యలకు, అవధిన్ = సీమయగునట్టియు, భగవంతునిన్ = భగవంతుఁడను పేరుగలయట్టియు, ప్ర. "ఉత్పత్తించ వినాశంచ భూతానామాగతింగతిం, వేత్తివిద్యామవిద్యాంచ సవాచ్యోభగవానితి." విబుధవరేణ్యున్ = విద్వాంసులలోశ్రేష్ఠుని, కుంభజన్మునిన్ = అగస్త్యమునిని, కాంచి = చూచి, వినయము, భక్తి, ఒకటఁటను, మదిని = మనస్సున, పర్వఁగన్ = ప్రసరించుచుండ, ప్రదక్షిణపూర్వకముగ-సాష్టాంగదండంబులాచరించి, కేల్మోడ్చి వివిధగతుల వినుతి చేసిరి.

తా. శరభంగుని, సుతీక్ష్ణుని, అగస్త్యుని దర్శించి నమస్కరించి రామలక్ష్మణులు వినుతించిరి.

లక్ష్మ.—ఈశ్వరునిదర్శించి వర్ణించుచున్నారు. ఆశరభంగునిన్ = రాక్షసనాశకరుని, ఆర్యాంతరంగున్ = పార్వతికిఁ బ్రియుని, జటాభిశోభితున్, భూర్యచలధర్మున్ = మేరుపర్వతము ధనుస్సుగాఁ గలవానిని, ధృతమృగాజినున్ = ధరింపఁబడిన, లేడియు, గజచర్మమునుగలవాని, వినిర్జితకామునిన్ =

మన్మథునిజయించినవాని, సుతీక్ష్ణున్ = మిక్కిలితీక్ష్ణగుణముగలవానిని, భసితాంగరాగునిన్ = భస్మలేపనముగలవానిని, భద్రగమనున్ = వృషభవాహనముగలవాని, "ఉక్షా భద్రో బలీవర్దః" అమరము. శరజాతగురున్ = కుమారస్వామికిఁ దండ్రియైనవాని, రూప్యగిరిపతిన్ = కైలాసనాథుని, మల్లికార్జునాఖ్యుని = మల్లికార్జునస్వామిని, పరిశుద్ధమూర్తిన్ = శుద్ధసత్త్వస్వరూపుఁడైనవానిని, అఖిలలోకైక విద్యావధిగున్ - అఖిలలోక = సమస్తజనులకు, ఏక = ముఖ్యముఁగు, విద్యావధిగున్ = ఉపనిషత్తులచే దెలియఁదగినవాని, భజన్మునిన్ = సేవించుచున్న మునీంద్రులుకలిగినవానిని, భగవంతున్ = ఐశ్వర్యాదిషట్కముగలవాని, ప్ర. "ఐశ్వర్యస్యసమగ్రస్య వీర్యస్యయశసశ్శ్రియః, జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాంభగ ఇతీరితః." విబుధవరేణ్యున్ = దేవతాశ్రేష్ఠుని, కాంచి = దర్శించి, ప్రదక్షిణపూర్వకము నమస్కరించిరనుట.

తా. రామకృష్ణమ్మ తమ్ములుం దాను శివాలయమునకేగి యందీశ్వరుని భజించిరి.

వ. అప్పుడు మఱియును. 164

గీ. సురుచిరాగస్తిమితవచస్స్తోత్రపూర్వ
కాచలపరధర్మశుభదాస్యాదు లొప్పఁ
గాంచి వెండియు లక్ష్మణాగ్రజుఁ డఘజల
రాశితరి నామునీశ్వరుఁ బ్రస్తుతించె. 165

టీక.—సురుచిర = మిక్కిలి యిష్టమగు, అగస్తిన్ = అగస్త్యుని, మితవచస్స్తోత్రపూర్వకముగన్ = మితమైనవాక్యములుగల స్తుతిముందుఁ గలుగునట్లుగా, అచలపర = ఇంద్రుని, ధర్మ = ధనుస్సు, శుభద = శుభప్రదమగు, అస్యాదులు - అసి+ఆదులు = ఖడ్గము మొదలగునవి, ఒప్పన్, కాంచి = పొంది, వెండియున్ - పర్యాప్త, లక్ష్మణాగ్రజుఁడు = రాముఁడు అఘజలరాశితరిన్ = పాపసముద్రముందాఁటించునావయైన, ఆమునీశ్వరున్ = ఆమునిశ్రేష్ఠుని, ప్రస్తుతించెన్ = స్తోత్రమొనరించెను.

తా. అగస్త్యుఁడు రామునకు ఇంద్రధనుస్సు ఖడ్గము మొదలైనవానినిచ్చెను.(మితవచస్స్తోత్రపూర్వకముగ)దీని ప్రభావ మిట్టిదియని తెల్పియనుట.

లక్ష్మ.—సు=యోగ్యమైన, రుచి= మాధుర్యముగలిగినట్టియుం, రాగ= ప్రేమచేత, స్తిమిత=మందమైన, వచః= వాక్యములయొక్క, స్తోత్రపూర్వక= స్తోత్రముతోఁగూడిన, అచల = చలింపని, పర = ఉత్కృష్టమైన, ధర్మ = ఆచారమును, శుభ= శుభకరమగు, దాస్యాదులు=సేవమొదలగునవి, ఒప్పన్, కాంచి, వెండియుఁన్ = మరల, లక్ష్మణాగ్రజుండు= రామకృష్ణమ్మ, అఘజల రాశితరినామున్ - అఘ = పాపములనెడు, జలరాశి = సముద్రమునకు, తరినామున్ = ఓడయను పేరుగల, ఈశ్వరున్ = శివుని, ప్రస్తుతించెన్ = కొనియాడెను.

తా. శివున కుపచారాదులొనర్చి రామకృష్ణమ్మ మరల నీక్రిందిరీతిని స్తుతించెను.

క. దీపితనిరుపమసుగుణా, లోపాముద్రాత్మనాథలోకవినుతలీ
లా పరమధర్మదిగ్వా, సాపండితసార్వభౌమ జగదుపకారీ.166

రాఘ.—దీపితనిరుపమసుగుణా = ప్రకాశించెడు, సామ్యములేని, సద్గుణములుగలవాఁడా, లోపాముద్రాత్మనాథ = లోపాముద్రయనెడు పతివ్రతకు భర్తయగువాఁడా, లోకవినుతలీలా = లోకములెల్ల స్తుతింపనర్హాములైన సముద్రపానము, వింధ్యదమనము మొదలగు విలాసములు గలవాఁడా, పరమధర్మ=ఉత్కృష్టధర్మములచేత, దిగ్వాసా=శివునితోసమానుఁడా, పండిత సార్వభౌమ, జగదుపకారీ.

తా. జగదుపకారీ యనుటలో కొంతయోయర్థమిమిడినది. జగత్తున కుపకారముచేసినవాఁడని. ఎట్లు, సూర్యచంద్రమార్గనిరోధక మైనవింధ్య పర్వతమును కూలఁద్రొక్కుట, వాతాపిని జీర్ణముచేసికొనుట, సముద్రములో డాఁగియుండు జగద్ద్రోహు లగువారిని సంహరించుటకై సముద్ర పానము చేయుట మొదలయినకార్యములు చేయుటవలన. ఇట్లని రాముఁడు అగస్త్యుని స్తుతించెను.

లక్ష్మ.—దీపిత = ప్రకాశింపఁజేయఁబడిన, నిరుపమ = సాటిలేని, సుగుణ = సుగుణములయొక్క, ఆలోపా = సమగ్రతకలవాఁడా (సమస్త గుణపరిపూర్ణుఁడనుట), ముద్రాత్మ - ముత్ = సంతోషమును, ర=గ్రహించు

నట్టి, ఆత్మ = మనస్సుకలవాఁడా, నాథా = ప్రభువా, లోకవినుతలీలా, పరమధర్మ = ఉత్కృష్టధర్మము గలవాఁడా, దిగ్వాసా = దిగంబరా, పండితసార్వభౌమ = పండితశ్రేష్ఠుఁడా, జగదుపకారీ = దుష్టశిక్షణాదులచే లోకోపకారము చేయువాఁడా. అని రామకృష్ణమ్మ శివుని స్తుతించుట.

సీ. జయచంద్రధరధీర సర్వజ్ఞ శుభకర
  వినమితాభ్రంకషావనిధరేంద్ర
తతకిల్బిషఘన వాతాపినాకివిరోధి
  పురహార నిస్తులాంభోధిజాత
విషపానసుచతుర వీతిహోత్రాలోక
  యఖిలకళాదక్ష యజ్ఞదూర
సతతసంశ్రితజనసంతానకుట భవ
  తాపసముద్ధరణా పవిత్ర
గీ. యని నుతించి యొక్కటి వేఁడెద నిఁక విను మ
ఖండమోదాప్తి బలియ నే నుండ శుభస
మున్నతి వహించునగ దేశ ముక్తి నిర్ణ
యించి చెప్పుము నాకు దయాంచితాత్మ. 167

రాఘ.—చంద్రధర = ఈశ్వరునిపలె, ధీర = ధైర్యముగలవాఁడా, సర్వజ్ఞ = సర్వమును తెలిసినవాఁడా, శుభకర = శుభప్రదమగు, హస్త = హస్తముచేత, వినమిత = వంపఁబడిన, అభ్రంకష = ఆకాశమునకుఁదగులు నట్లుపెరిఁగిన, అవనిధరేంద్ర = వింధ్యపర్వతముగలవాఁడా, తత = వ్యాప్తమైన, కిల్బిష = పాపములచేత, ఘన = అధికుఁడగు, వాతాపి = వాతాపి యను, నాకివిరోధి=రాక్షసునియొక్క, పుర= దేహమును, హర = హరించిన వాఁడా, నిస్తుల = సాటిలేని, అంభోధిజాత= సముద్రసముదాయముయొక్క, విష = ఉదకమును, పాన = త్రావుటయందు, సుచతుర = నేర్పుగలవాఁడా, వీతిహోత్రాలోక = అగ్నిహోత్రకాంతివంటి కాంతిగలవాఁడా. "ఆలోకో దర్శనేద్యుతౌ" అనుటవలన, ఆలోకమన-ద్యుతి (కాంతి), అఖిలకళాదక్ష=

సర్వవిద్యాసమర్థుఁడా, అజ్ఞదూర = మూర్ఖులకుదూరమైనవాఁడా, సతతసంశ్రితజనసంతానకుట - సతత = ఎల్లప్పుడును, సంశ్రిత = ఆశ్రయించిన, జన = జనులకు, సంతానకుట = కల్పవృక్షమువంటివాఁడా, భవతాపసముద్ధరణా-భవ = సంసారమందున్న, సంతాప = పరితాపమువలన, సముద్ధరణా = ఉద్ధరించువాఁడా, (దేహవిలక్షణ ప్రత్యగభిన్న బ్రహ్మోపదేశము చేతననుట) పవిత్ర, దయాంచితాత్మ = దయాకలితహృదయుఁడా, అని, నుతించి = స్తోత్రముగావించి, ఒక్కటి వేఁడెదన్ = ఒకవరమడిగెదను. ఇంక, వినుము. అఖండమోదాప్తి = పూర్ణహర్షప్రాప్తి, బలియన్ = వృద్ధిపొందఁగా, నేన్ = నేను, ఉండుటకు, శుభసమున్నతివహించు = శుభాతిశయమునువహించునట్టి, వరదేశము = శ్రేష్ఠస్థలమును, ఉక్తిన్ = వాక్యములచేత, నిర్ణయించి, నాకున్, చెప్పుము.

తా. రాముఁ డగస్త్యుని పొగడి నేనుసుఖముగా నుండుటకై యేతావు మంచిదో చెప్పు మనియెను.

లక్ష్మ.—చంద్రధర = చంద్రశేఖరా, ధీర = ధైర్యవంతుఁడా, సర్వజ్ఞ = ఇదిశివునికొకపేరు, శుభకర = శంకరా, వినమితాభ్రంకషావనిధరేంద్ర - వినమిత = వంపఁబడిన, అభ్రంకష = ఆకాశవ్యాపినియగు, అవనిధరేంద్ర = మేరువుకలవాఁడా, తత+కిల్బిష+ఘన+వాతా = వ్యాప్తములైన, పాపములను, మేఘములకు, వాయువువంటివాఁడా, పినాకి = పినాకమనుధనుస్సుకలవాఁడా, విరోధిపురహర - విరోధి = శత్రువులగు, పుర = త్రిపురములను, హర = హరించినవాఁడా, నిస్తు...చతుర - నిస్తుల = సాటిలేని, అంభోధిజాత = సముద్రమునంబుట్టిన, విష = హాలాహలమును, పాన = త్రావుటయందు. సుచతుర = నేర్పుకలవాఁడా, వీతిహోత్రాలోక = అగ్నినేత్రముగలవాఁడా, అఖిలకళా = సమస్తవిద్యలుగలవాఁడా, దక్షయజ్ఞదూర = దక్షుఁడొనర్చుయజ్ఞమునకు దూరమైనవాఁడా, సంతత...కుట = ఆశ్రితకల్పవృక్షమా, భవ = ఈశ్వరుఁడా, తాపసముద్ధరణా - తాప = ఆధ్యాత్మికాదితాపములను, సముద్ధరణా = ఉద్ధరించువాఁడా, పవిత్ర = పవిత్రుఁడా, అనినుతించి, ఒక్కటి వేఁడెద = నిన్నొకటి కోరెదను. వినుమ = ఆకర్ణింపుమా, ఖండమోదాప్తిన్ -

ఖండ = అఖండముకాని, మోద = విషయానందములయొక్క, ఆప్తిక్ = పొందుటచేతను, బలియక్ = వృద్ధిపొందఁగా, నేను, ఉండక్, శుభసమున్నతిక్, ఇంతకంటె శుభాతిశయమును, వహించు = వహింపుము, వరద = కోర్కులనిచ్చువాఁడా, ఈశ = ప్రభువా, దయాంచితాత్మా = దయతోఁ గూడినమనసుగలవాఁడా, ముక్తిక్ = మోక్షమును, నిర్ణయించి చెప్పుము.

తా. నీవు జయప్రదుఁడవై యుందుము. నాకు ముక్తిం గటాక్షింపుమనుట.

వ. అని ప్రార్థించి. 168

సీ. అతనినియోగపద్ధతిన పర్ణావాస
భృశయోగ్యవనభవాభీష్టసూన
దీప్రపంచవటసుస్థితివాంఛ మిక్కిలి
యొనర నేఁగంగా ధరోత్తమాంగుఁ
డవు శ్రీజటాయుతుండవలనిర్జితవైరి
వీశ్వరుం డవు నన నెన్నఁ బడుచుఁ
గ్రాలురూపంబుతోఁ గనుపింపఁ దగురీతి
మన్నింపు మన నతనిమ హితనుతులు
గీ. గాంచుచును గూడి యొక్కచోఁ గలసియుండఁ
గోరినాఁడ ననిచిన మక్కువపలుకులె
యాడుచును జని తమనివాసార్హశాల
యందు సప్రియానుజుఁడౌచు నతఁడు నిలిచె. 169

రాఘ.—అతని=అగస్త్యుని, నియోగపద్ధతిన= ఆజ్ఞాప్రకారముగానే, పర్ణావాస = పర్ణశాలలకు, భృశ= అత్యంతము, యోగ్య=ఉచితమగు, వన= వనమందు, భవ = పుట్టిన, అభీష్ట = సుందరములగు, సూన=పువ్వులచే, దీప్ర = ప్రకాశించు, పంచవట = పంచవటమును (అయిదుమఱ్ఱిచెట్లుగల)

క్షేత్రమందు, సుస్థితివాంఛన్ = నివాసేచ్ఛచేతను, మిక్కిలి, ఒనరన్ = ఒప్పునట్లు, ఏగంగాన్ = వెళ్లఁగా, ధరోత్తమాంగుఁడు - ధర = పర్వతము వంటి, ఉత్తమాంగుఁడు = శిరస్సుకలవాఁడు, తుండవలనిర్జితవైరి-తుండ = చంచువు (ముక్కు)యొక్క, వల = బలముచే, నిర్జిత=జయింపఁబడిన, వైరి=శత్రువులుగలవాఁడును, అవు=అగునట్టి, శ్రీ+జటాయుః = జటాయువనుపక్షిరాజు, వీశ్వరుండు - వి+ఈశ్వరుండు = పక్షులకు రాజైనగరుత్మంతుఁడు, అవునన్ = అగునని, ఎన్నఁబడుచు = ఎంచఁబడుచు, క్రొలురూపంబులోన్ = ప్రకాశించునాకారముతో, కనుపింపన్ = కనఁబడఁగా, తగురీతిన్ = తగినట్లు, మన్నింపుమనన్, ఆతనిమ = గౌరవముచేతను, హిత=ఇష్టములగు, నుతులు = స్తుతులు, కాంచుచున్ = పొందుచున్, అనిచినన్ = పంపఁగా, ఒక్కచోఁ గలసియుండఁగోరినాఁడన్, అనిమక్కువకలుగులై, ఆడుచును, చని, తను నివాసార్హశాలయందు=నివసింపఁదగిన పర్ణశాలయందు, సస్త్రీయానుజుఁడు= సీతాలక్ష్మణులతోఁగూడిన, అతఁడు = రాముఁడు, నిలిచెన్ = ఉండెను.

తా. అగస్త్యుని యానతిపైఁ బంచవటియందుఁ బర్ణశాలకట్టుకొనఁ బోయెను. జటాయువుకనఁబడి స్తుతించెను. వానిని గౌరవించెను. భార్యయుం దాఁ దమ్ముఁడును నచ్చట నివసించియుండెను.

లక్ష్మ.—అతనినియోగబద్ధతన్ - అతని = ఆసాంబమూర్తియొక్క, నియోగబద్ధతన్ = ప్రేరణముచేతనే(అతఁడునిలిచెననుక్రియతో నన్వయము) అపర్ణావాస-అపర్ణా=పార్వతికి, వాస=నివాసమగువాఁడా! భృశరోగ్యవన-భృశ=మిక్కిలి, రోగి = రోగులను, అవన = రక్షించువాఁడా! భవా=ఈశ్వరుఁడా! భీష్మసూ=గంగయను, "త్రిస్రోతాభీష్మసూరపి" అమరము. నదీ = నదియొక్క, ప్రపంచ=వైపుల్యమునకు (విపులభావమునకు), వట = మఱ్ఱిచెట్టు వంటివాఁడా! వటవృక్షము అనేకశాఖలు ధరించినట్లు నీవును గంగయొక్క యనేకశాఖలనుధరించితివనుట. సుస్థితివాంఛన్=చక్కఁగా నుండుటయందు వాంఛచేత, ఒనరనే=ఒప్పఁగా, గంగాధరోత్తమాంగుండవు = గంగనుదలయందుఁదాల్చినవాఁడవు, శ్రీజటాయుండవు = శోభతోఁగూడిన జడలుగలవాఁడవు, అలనిర్జితవైరివి = జయింపఁబడిన విరోధులుగలవాఁడవు, ఈశ్వరుండు =

జగదీశ్వరుఁడు, అఘనన్, ఎన్నఁబడుచున్ = వర్ణింపఁబడుచు, క్రాలురూపంబుతోన్ = ప్రకాశించుచున్నరూపముతో, కనుపింపన్=కనుపించుటకు, తగురీతిన్=తగినప్రకారముగా, మన్నింపుము=శ్లాఘింపుము. అనన్=అనఁగా, అతనిహితనుతులు = ఆయీశ్వరునిపూజ్యములగు స్తోత్రములను, కాంచుచున్ = చేయుచు, ఒక్కచోటన్ = ఒక్కచోట, కలసి=కూడి, ఉండఁగోరినాఁడన్=ఉండుటను గోరినవాఁడను; అని, చినముక్కవపలుకుచే = చిన్నవగునిష్టవాక్యములై, ఆడుచున్ = పలుకుచు, చని=వెళ్లి, తమనివాసార్హశాలయందుఁ తమయింట, సప్రియానుజుఁడు = ప్రియులైన తమ్ములతోఁగూడినవాఁడు, ఔచున్, అతఁడు=రామకృష్ణమ్మ, నిలిచెన్ = ఉండెను.

తా. రామకృష్ణయ్యగారు ఈశ్వరస్తోత్రముగావించి తమ్ములుం దాను స్వగృహమునకుఁ జని.

క. అలగౌతమిజేరువయగు
నెలవున నివ్విధి వసించి నిచ్చలునుసము
జ్జ్వలధర్మగుణకదంబం
బులు తనకు సహాయములయి పొసఁగఁగ ఘనతన్. 170

రాఘు.—ఇవ్విధిన్ = ఈరీతిని, అలగౌతమిచేరువయగు నెలవునన్= గోదావరీతీరభూమిని, వసించి=నివసించి, నిచ్చలును=ఎల్లపుడు, తనకు,సము... బులు—సముజ్జ్వల=తీక్ష్ణములైన, ధర్మ=ధనువు, గుణ=నారి, కదంబంబులు=బాణములు, సహాయములై=తోడై, పొసఁగన్ = ఉండఁగా, ఘనతన్ = గౌ వముగా.

తా. గౌతమీతీరమున ధనుర్బాణము సహాయముగా రాముఁ డుండెను

లక్ష్మ.—అలగౌతమిచేరువయగునెలవునన్ = ఆత్రేయియను గౌతమి పాయయొక్కసమీపమున, ఇవ్విధిన్ = ఈచొప్పున, వసించి = నివాసము చేసి, నిచ్చలును, సముజ్జ్వల = ప్రకాశించుచున్న, ధర్మ=ఆచారము, గుణ=గుణములు, కదంబంబులు=(వీనియొక్క) సముదాయము, ఘనతన్=గొప్పగా తనకు, సహాయమై = జతయై, పొసఁగఁగన్.

తా. రామకృష్ణమ్మ యాచారమును దాక్షిణ్యాదిగుణములును దనకు సహాయముగాఁ దననివాసమున నుండుచు.

క. సకలతపస్విసమూహము
లకు నిజశక్తిఁ దగుహిత మెలర్పఁగ రక్షో
పకృతులు సేయం బూని య
ధికముదమున నుండఁ గొన్ని దినములు జరిగెన్. 171

రాఘ.—సకలతపస్విసమూహములకున్ = సమస్తమునీంద్రకోటికిని, నిజశక్తిన్ = తనసామర్థ్యముచేతను, హితమెలర్పఁగన్ - హితమున్ = ఇష్టమును, ఎలర్పఁగన్ = అతిశయింపఁజేయుటకై, రక్షోపకృతులు = రాక్షసుల యొక్క యపకారములను (రక్షః+అపకృతి) సేయంబూని, అధికముదమునన్ = మిక్కిలి యానందముతో, ఉండన్ = వర్తిల్లఁగా, కొన్నిదినములు = కతిపయవాసరములు, జరిగెన్ = కడచెను.

తా. మునులకు మేలుచేయువలయు నని రాక్షసబాధానివారణ మొనర్చుచుండఁ గొన్నినాళ్లు చెల్లినవి.

లక్ష్మ.—సకల = సమస్తులైన, తపస్విసమూహములకున్ = దీనకోటికి, "మునిదీనౌతపస్వినౌ" అని నిఘంటు. నిజశక్తిన్ = తనశక్తికొలందిని, తగుహితమున్ = ఉచితమైనమేలును, ఎలర్పఁగన్ = ఒనరించుటకు, రక్షోపకృతులం- రక్ష = సంరక్షణము, ఉపకృతులు = ఉపకారములును, చేయన్ = చేయుటకును, పూని = ప్రతినపట్టి, అధికముదమునన్, ఉండన్, కొన్నిదినములు = కొన్నినాళ్లు, జరిగెన్ = ప్రవర్తిల్లెను.

తా. తనశక్తినిబట్టి దీనులను పోషించుట యుపకారముచేయుట యును వ్రతముగాఁ గొన్నిదినములు గడిపినాఁడు. (రామకృష్ణమ్మ)

క. జానుగ దిఙ్మండలము
న్నానాకృతినొప్పునుప్పునక ధృతి నరయం

బూని యొకప్పుడు వార
చ్చో నుండఁగ లక్ష్మణాగ్రజుని కట్టెదురన్. 172

రాఘ.—జానుగన్ = బాగుగ, నానాకృతులన్ = అనేకమాయాకారములచేత, ఒప్పు=సమర్థురాలై యున్న, సుప్పనకి=శూర్పణఖ, దిఙ్మండలమున్ = అష్టదిక్కులను, ధృతిన్ = ధైర్యముతో, అరయంబూని = వెదకుటకై వెడలి (చూడఁదలఁచి), ఒకప్పుడు=ఒకనాఁడు, వారు = ఆరాముఁడును లక్ష్మణుఁడు సీతయు, అచ్చోన్ = ఆపర్ణశాలయొద్ద (పంచవటియందు), ఉండఁగన్ = ఉన్నప్పుడు, లక్ష్మణాగ్రజునికిన్ = రామునకు, అట్టు, ఎదురన్ = ముందు భాగమున (ఎదుట).

తా. నానారూపములం బూననేర్చినచుప్పనాతి యన్నితావుల నిర్భయముగ విహరించుచు నొకప్పుడు పంచవటిలో రాముని కెదురయ్యెను.

లక్ష్మ.—జానుగన్ = క్రమముగ, తిఙ్మండలమున్ = తిఙంతసమూహమును (భవతి, యాతి యను క్రియాపదములనుట), నానాకృతులన్=అనేకరూపములచేత, ఒప్పు=ఒప్పునట్టి, సుప్పు=సుబంతపదములను (రామః, కృష్ణః, మొదలైనవి), అనకి, ధృతిన్, అరయంబూని = విచారించుట ప్రారంభించి, వారు అచ్చోనుండఁగన్=ఉయ్యూరుగ్రామములో నున్నసమయమున, లక్ష్మణాగ్రజునికిన్ = రామకృష్ణమ్మయొక్క, కట్టెదురన్ = అగ్రభాగమున.

తా. వారు సుబంతతిఙంతములతోఁ గూడినవ్యాకరణశాస్త్రవ్యాసంగము చేయుచుండఁగా రామకృష్ణమంత్రి యెదుట.

క. నిలిచి మహాభా రతి న
న్నెలమిం గైకొనుచు నీ కభీష్టార్థంబుల్
నెలకొనఁ జేసెద నేపద
ములయం దాత్మాభిలాషమున నీ వున్నన్. 173

రాఘ.—(శూర్పణఖ) నిలిచి = నిలువంబడి, మహాభా=విశేషకాంతి గలవాఁడా (రాముఁడా)! రతిన్=క్రీడయందు, నన్నుం గైకొనుము. ఎలమిన్ =

ఉత్సాహముతో, నీవు, ఏపదములయందున్ = ఏయేస్థానములయందు, ఆత్మాభిలాషమునన్ = నీయిచ్చవచ్చిన, ఉన్నన్ = ఉండినను, నీకున్ = నీకు, అభీష్టార్థంబుల్ = కోరినవానిని, నెలకొనం జేసెదన్ = కూర్చెదననుట.

తా. రామునియెదుట శూర్పణఖ నిలిచి నన్ను వరించితివా నేను గామరూపనుగాన నెక్కడికిఁ గొనిపొమ్మన్నను గొనిపోయెదను. నీకేమి కావలసిన వానినెల్ల సమకూర్చెదను. అని పలికినది.

లక్ష్మ.—మహాభారతి నిలిచి = సరస్వతినిలువంబడి, నన్నున్, ఎలమిన్ = ఇష్టముతో, కైకొనుము = స్వీకరింపుము. నీవు, ఏపదములయందున్ = సంస్కృతాంధ్రపదములలో నేనియందు, ఆత్మాభిలాషమునన్, ఉన్నన్, నీకున్, అభీష్టార్థంబుల్ = కావలసినవాక్యములయర్థమును, నెలకొనం జేసెదన్ = ఒదవునట్లు చేయుందానను.

తా. సరస్వతి, యెదుట నిలిచి నన్నంగీకరింపుము, నీకుఁ గావలసిన రీతిని పదములు వాక్యార్థములు సంస్కృతమునఁగాని తెనుఁగునఁగాని నీయిష్ట ప్రకారము పొందుపఱచెద నని రామకృష్ణమ్మను గోరెను.

వ. అనిన నతండు భ్రాతృవృత్తాంతం బంతయుం జెప్పి యద్దె
సయుం జూపి. 174

రాఘ.—అనన్ = రాక్షసస్త్రీయిట్లుపలుకఁగా, అతండు = రాముఁడు, భ్రాతృవృత్తాంతంబంతయుం జెప్పి = (నాకుభార్యయున్నది) లక్ష్మణుఁడొంటి గానున్నాఁడు; వానియొద్దకుఁబోయి వరింపుమని పలికి, అద్దెసయుంజూపి = ఆ లక్ష్మణుఁడున్నవైపునుఁ గనఁబఱిచె.

లక్ష్మ.—అనినన్ = సరస్వతికోరఁగా, అతండు = రామకృష్ణమంత్రి, భ్రాతృవృత్తాంతంబంతయుం జెప్పి = తనతమ్ముఁడగు లక్ష్మణుఁడు కవీశ్వరుఁడు, వానిం జేరుమని, అద్దెసయుం జూపి = ఆదిక్కు కనఁబఱిచె.

గీ. తమ్ము వరియింపు మనిపల్క దానవి హిత
సరణి గనమి నయ్యతివ లక్ష్మణుఁడు చేరి

యాదితత్త్వంబు నొందించె నపుడు శ్రుతులు
నాసికయుఁ బట్టి యర్థంబు వాసికెక్క. 175

రాఘ.—తమ్మున్=తనతమ్ముఁడు లక్ష్మణుని, వరియింపుము=కోరుము, అనిపల్కన్=చెప్పఁగా, దానవిన్=రాక్షసస్త్రీని, హితసరణిన్=అనుకూలరీతిని, చూడకపోవుటచేత, లక్ష్మణుఁడు, అయ్యతివన్=ఆశూర్పణఖను, చేరి=సమీపించి, శ్రుతులు=చెవులును, నాసికన్=ముక్కును, పట్టి=గ్రహించి, అర్థంబు=కార్యము, (దుష్టశిక్షణరూపకార్యమును), వాసికెక్కన్=ప్రసిద్ధికెక్కునట్లు, ఆదితత్వంబున్-ఆ=(మొదలంటయుని) దితత్వంబున్=ఖండింపబడుటను "దితం వృంతం వృక్ణం" అమరము. ఒందించెన్=పొందించెను.

తా. లక్ష్మణునిపయి నిష్టముచూపక శూర్పణఖ యుండెను. లక్ష్మణుఁడు వచ్చి దానిముక్కును, చెవులును గోసివైచెను.

లక్ష్మ.—తమ్మున్=తమ్ముఁడగు లక్ష్మణకవిని, వరియింపుమనిపల్కన్, తాన=తానే, విహితసరణిన్=శాస్త్రోక్తప్రకారమార్గమును, కనమిన్=ఎఱుఁగకపోవుటచే, లక్ష్మణుండు=లక్ష్మణకవి, అయ్యతివన్=సరస్వతిని, చేరి=సేవించి, శ్రుతులున్=వేదములను, ఆసికన్=ఆవేదములకు శిఖయగునుపనిషత్తును, పట్టి=అనుసరించి, అర్థంబు, వాసికెక్కన్=వన్నెకెక్కునట్లుగ ఆదితత్త్వంబున్=బ్రహ్మతత్త్వమును, పొందించెన్.

తా. మొదట నెఱుఁగకపోయినను, సరస్వతీప్రసాదమున శ్రుత్యర్థముఁ నారసి, వేదవేదాంతముల కన్నింటికిని బ్రత్యగభిన్నబ్రహ్మయందుఁ దాత్పర్యమని గ్రహించెను.

వ. మఱియు సత్కృతిరచనావిచక్షణుం డగునాలక్ష్మణాగ్రజుండు విబుధాభినందితాత్మీయ శ్లోకాసహిష్ణువులై యిది మహాక్రియ యనక సుప్పనక వాక్యంబు లన్నిటి దుర్బోధం బెందినకతంబున నాగ్రహించి యెదిర్చినఖరదూషణ

ముఖ్యులగువిరోధులం దనశాస్త్రబలసంపత్తిచేత జయించి
నిజసామర్థ్యంబు ప్రకటంబుగ నెఱపుచున్నంత. 176

రాఘ.——మఱియు, (ఇంతియకాక) సత్కృతి...జుండు-సత్కృతి= సాధుసత్కారమును, రచనా=కల్పించుటయందు, విచక్షణుండు=జాణ, అగులక్ష్మణాగ్రజుండు=అయినరాముఁడు, విబుధ=దేవతలచే, అభినందిత=శ్లాఘింపఁబడిన, ఆత్మీయ=తనసంబంధమైన, శ్లోక=యశస్సునకు, "పద్యే యశసి చశ్లోకః" అనినిఘంటువు. అసహిష్ణువులై=సహింపనివారై, ఇది, మహాక్రియ=గొప్పపని, అనక=అనితలంపక, సుప్పనకవాక్యంబులు=శూర్పణఖచెప్పిన మాటలు, అన్నిటన్=అన్నింటియందున్, దుర్బోధన్=తప్పుటర్థమును, (రాముఁడు మనుష్యమాత్రుఁడను నజ్ఞానమును) చెందినకతంబునన్=చెంది యుండుటచే, ఆగ్రహించి=కోపించి, ఎదిర్చినఖరదూషణముఖ్యులు=ఎదుర్కొనిన, ఖరుఁడు, దూషణుఁడు మొదలుగా, అగువిరోధులన్=అయినశత్రువులను, తనశాస్త్రబలసంపత్తిచేన్-తన, శాస్త్ర=శస్త్రసంబంధమైన, బల=బలమురొక్క, సంపత్తిచేతన్=సహాయముచే, జయించి=గెలిచి, నిజసామర్థ్యంబు=తనశక్తి, ప్రకటింపన్=ప్రసిద్ధమగునట్లు, నెఱపుచున్నంతన్=వ్యాపింపఁజేయుచుండఁగా.

తా. దేవహిత మొనర్చు రామునిచర్యను సహింపఁజాలక శూర్పణఖ చెప్పినమాటలనుబట్టి యజ్ఞానులై రాము నెదుర్చుట కష్టమని తలంపక ఖరదూషణాదు లెదిరించిన రాముఁడు వారినందఱ జయించెననుట.

లక్ష్మ.——మఱియు, సత్కృతి...జుండు-సత్కృతి=మంచిగ్రంథములను, రచనా=చేయుటలో, విచక్షణుండు=నేర్పరి, అగులక్ష్మణాగ్రజుండు=అగునట్టి లక్ష్మణుఁ డనుబ్రాహ్మణుఁడు, "బ్రాహ్మణస్తు ద్విజాత్యగ్రజన్మభూదేవబాడబాః" అనురము. విబుధ=విద్వాంసులచే, అభినందిత=కొనియాడఁబడిన, ఆత్మీయ=తానురచించిన, శ్లోక=పద్యములకు, అసహిష్ణువులై=ఓర్వలేనివారై, ఇది=ఈపదము, మహాక్రియ=గొప్పక్రియా

పదము, అనక, ఇది, సుప్పు=సుబంతము, అనక, వాక్యంబులన్నిటిఁ = అన్ని వాక్యములయందు, దురర్థతన్=అజ్ఞానమును, చెందినకతనన్, ఆగ్రహించి=కినుకచెంది, ఎదిర్చిన ఖరదూషణముఖ్యులన్-ఎదిర్చిన=ఎదిరించిన, 'ఖర=తీక్ష్ణమైన, దూషణ = దూషణమే, ముఖ్యులన్ = ముఖ్యముగాఁ గలవారు, అగువిరోధులన్=అయిన కిట్టనివారిని (ఇతరకవులను), తనశాస్త్రబలసంపత్తిచేన్=తనవ్యాకరణాదిశాస్త్ర) జన్యజ్ఞాన సహాయముచే, జయించి నిజసామర్థ్యంబు, ప్రకటంబుగ, నెఱపుచున్నంతన్=ప్రకాశింపఁజేయుచుండఁగా.

తా. లక్ష్మణకవి రచించినపద్యములలోని యభిప్రాయము తెలియక దుర్వాదములు చేసినకవులను దాను తన శాస్త్రజ్ఞానముచే నోడించుచుండెను.

గీ. శ్రీ లెసఁగులంక నా జగడాలగోతి
చే న్మొదటినుండి విని యంత జేత పుణ్య
జనపతి సుబాహు నగ్రజు శంబరపర
శోభనాకృతి గోపాలసూనుఁ జేర్చె. 177

రాఘ.—శ్రీలెసఁగులంకన్ = శోభాయుక్తమైన లంకాపట్టణమున, ఆజగడాలగోతిచేన్=ఆకయ్యాలమారియైనశూర్పణఖయను స్త్రీచే, మొదటినుండివిని=ఆద్యంతమువిని, అంతన్=అనంతరము, జేత=జయస్వభావముగల, పుణ్యజనపతి=రాక్షసరాజు (రావణుఁడు), సుబాహునగ్రజున్=సుబాహుని యన్నయగుమారీచుని, శంబర=లేడియొక్క, "కృష్ణసారరురున్యంకురంకుశంబరరౌహిషాః." అమరము. పర=అధికమైన, శోభనాకృతిన్=సుందరమయినయాకారముచేతను, గోపాలసూనున్=రాజపుత్రుఁడగు రాముని, చేర్చన్=సమీపమునకుఁ బంపెను.

తా. జగడాలజంత యగుశూర్పణఖ చెప్పిన సీతావర్ణనరూపకమైనవాక్యములచే రావణుఁడు మారీచుని మాయలేడిని గావించి రాముని యెదుటకుఁ బంపెను.

లక్ష్మ.—శ్రీలు = సంపదలు, ఎసఁగు = ఒప్పుచున్నట్లు, లంకన్ = లంకనేలను, గోతిచేన్ = గోతిచేనును, మొదటిచుండివిని, అంతన్, జేత = జయస్వభావముగల దమ్మన్న, పుణ్య = పుణ్యాత్ములగు, జన = జనులకు, పతిన్ = నాథుఁడైనట్టియుం, సుబాహున్ = దీర్ఘబాహుఁడైనట్టియుం, శంబరవర = శంబరాసురుని శత్రువైనమన్మథునివలె, శోభన = సుందరమైన, ఆకృతిన్ = రూపముగల, అగ్రజున్ = బ్రాహ్మణుఁడైన, గోపాలసూనున్ = గోపాలమంత్రితనయుఁడగు లక్ష్మణకవిని, జగడాలన్ = కయ్యములలోనికి, చేర్చెన్ = (వివాదములోనికి దింపెననుట).

తా. లక్ష్మణకవికిఁ గలలంక, గోతిచేను నను మాన్యములసంగతి విని దమ్మన్న వానింగుఱించి తగవులు పెట్టసాగెను.

వ. అట్లు చేర్చినం జూచి తత్కృష్ణసారపృథ్వీడితాకృతి కచ్చెరు
వంది దాని మాటిమాటికి శ్లాఘించుచు. 178

రాఘ.—ఇట్లు = ఆరీతిని, చేర్చినన్ = సమీపమునకుఁ బంపఁగా, తత్...కృతికిన్—తత్ = ఆ, కృష్ణసార = ఇఱ్ఱియొక్క, పృథు = విస్తారముగు, ఈడిత = స్తుతింపఁబడిన, ఆకృతికిన్ = రూపమునకు, అచ్చెరువంది = ఆశ్చర్యపడి, మాటిమాటికిన్, దానిన్ = ఆలేడిని, శ్లాఘించుచున్ = కొనియాడుచు.

తా. ఆలేడిని పలుమాఱు మెచ్చుచు.

లక్ష్మ.—అట్లు, చేర్చినన్ = తగవునకుదింపఁగా, తత్కృష్ణసార = ఆనల్లనిదియుం బలముగలదియునగు, పృథ్వీ = లంకనేలయొక్క, ఈడిత = శ్రేష్ఠమైన, ఆకృతిన్ = రూపమునుగుఱించి, (ఈట్ = అధికారముచేత, ఇత = పొందఁబడిన, ఆకృతిన్ = ఆకారముచే) అధికారబలమున ననుట, అచ్చెరువంది = వింతపడి, దానిన్ = లంకనేలను, మాటిమాటికిన్ = పెక్కుసారులు, = శ్లాఘింపుచున్ = పొగడుచు.

తా. నల్లరేవడమయిన బలముకల యాభూమిపైఁ గన్నువైచి దమ్మన్న దాని నపహరింపఁ దలఁచె ననుట.

క. ఆభూమిజ యామోదను
శోభిల్ల వరు లసమానసుస్థితిఁ దేఱం

దా భావన ననిచిన స
చ్ఛోభ దనర లక్ష్మణాగ్రజుఁడు ధృతి గనుచున్. 179

రాఘ.—అభూమిజ = ఆసీత, ఆమోదముళోభిల్లన్ = సంతోషమెక్కుడుకాఁగా, తాన్ = తాను, భావనన్ = కావలయుననుకోర్కెచే, వరున్ = పెనిమిటిని, లసమానసుస్థితిన్ = దానియాకారము చెడకుండ, తేరన్ = తెచ్చుటకు, అనిచినన్ = పంపఁగా, సచ్ఛోభన్ = చక్కని శోభతో, తనరన్, లక్ష్మణాగ్రజుఁడు = రాముఁడు, ధృతిగనుచున్ = ధైర్యమును బూని.

తా. ఆలేడిం దెమ్మని సీత కోరెను, రాముఁడు పయనమయ్యెను.

లక్ష్మ.—అభూమి = లంకనేల యొక్క, జయామోదము = గెలుచుటయందలి యానందము, శోభిల్లన్ = ప్రకాశింపఁగా, వరులు = ధాన్యవిశేషములు, అసమాన = సాటిలేని, సుస్థితిన్ = అనుకూలమైన, తేరన్ = ఒప్పఁగా, తాన్ = ధర్మారావు, భావన = భావన్నయను తమ్ముని, అనిచినన్ = అధికారియొద్దకుఁ బంపఁగా, సచ్ఛోభ = మంచి కాంతి, తనరన్ = ఒప్పఁగా, లక్ష్మణాగ్రజుఁడు = లక్ష్మణకవి, ధృతిన్, గనుచున్ = ధైర్యము వహించి.

తా. దమ్మన్న లంకమాన్యము చక్కనిపంటపండు నని యెంచి దానికై తనతమ్ముఁడు భావన్నను, అధికారియొద్దకుఁ బంపెను. లక్ష్మణకవి ధైర్యము వహించియుండెను.

వ. తదనుసారివర్తనంబులం బ్రవర్తిల్లుచుండె. 180

రాఘ.—తత్ = ఆలేడిని, అనుసారి=అనుసరించిన, వర్తనంబులన్ = నడకలచే, ప్రవర్తిల్లుచుండెన్ = దానివెంట నేగుచుండెను.

లక్ష్మ.—తత్ = ఆభావన్నను, అనుసారి = అనుసరించిన, వర్తనంబులన్ = వ్యాపారముచే, ప్రవర్తిల్లుచుండెన్ = సామోపాయము నడపుచు లక్ష్మణకవి యుండెను.

ఆశ్వాసాంతపద్యములు.

స్రగ్ధరావృత్తము - నాగబంధము.

వృత్రారాద్యైకప్రపూజ్యా విలసదుదధిదర్వీకరాంకప్రశయ్యా
పత్రీశస్యందనా దర్పకజనక నవాభా సువిభ్రాజిలోక
స్థత్రాణా శక్తిశాలీ శమవదవనతర్షా దయాపూర్ణభావా
సత్రాజిజ్జాకళత్రా క్షమి శమితపలాశా సదబ్జాతనేత్రా. 181

టీ.—వృత్రారి = ఇంద్రునిచే, ఏక = ముఖ్యముగా, ప్రపూజ్యా = మిక్కిలి పూజింపఁబడఁదగినవాఁడా, విలసత్ = ప్రకాశించుచున్న, ఉదధి = క్షీరసాగరమున, దర్వీకర = శేషుని, అంక = మీఁదను, ప్రశయ్యా = శయనము గలవాఁడా, పత్రీశస్యందనా = గరుడవాహనుఁడా, దర్పకజనక = మన్మథునకుఁ దండ్రీ, నవాభా = నూత్నశోభగలవాఁడా, సువిభ్రాజి = చక్కఁగ వెలుంగుచున్న, లోక = లోకములయందు, స్థ = ఉన్నవారలను, త్రాణా = రక్షించువాఁడా, శక్తిశాలీ = బలవంతుఁడా, శమవదవనతర్షా - శమవత్ = శాంతిగలవారిని, అవన = రక్షించుటయందు, తర్షా = కోరికగలవాఁడా, దయాపూర్ణభావా = దయతో నిండినహృదయముకలవాఁడా, సత్రాజిజ్జా = సత్యభామ, కళత్రా = భార్యగాఁగలవాఁడా, క్షమి = ఓర్పుగలవాఁడా, శమితపలాశా = రాక్షసనాశనమొనర్చినవాఁడా, సదబ్జాతనేత్రా = పద్మాక్షుఁడా, గోపాలస్వామి సంబోధనములు.

కందముణిగణనికరము.

క. మురనరకదనుజముఖమద
హరణా హరిహయనుతపద హరివరసుగుణా
కర పరదరకర కరధృత
దర శ్రీధర లలితజలజదళనిభనయనా. 182

టీ. ముర = మురాసురుఁడు, నరక = నరకాసురుఁడు, ముఖ = మొదలు గాఁగల, దనుజ = రాక్షసులయొక్క, మద = మదమును, హరణా = హరించు

వాఁడా, హరిహయనుత = ఇంద్రునిచేనుతింపఁబడిన, పద = పాదములుగల వాఁడా, హరి! వరసుగుణాకర = శ్రేష్ఠములగు కల్యాణగుణములప్రోవా, పరదరకర = శత్రుభయంకరుఁడా, కరధృతదర = చక్రహస్తుఁడా, శ్రీధరా = లక్ష్మీపతీ, లలితజలజదళనిభనయనా = తామరసాక్షా.

చతుర్విధకందము.

శ్రీరమణ భక్తజనమం
దారా కరుణాలవాల దానవహరణా
సూరిహిత సద్విహారా
శౌరీ పరమేష్ఠిముఖ్యసన్నుతచరితా. 183

టీ. శ్రీరమణ = లక్ష్మీపతీ, భక్తజనమందారా = భక్తకల్పద్రుమా, కరుణాలవాల = కరుణానిలయుఁడా, దానవహరణా = రాక్షసాంతకా, సూరిహితసద్విహారా = పండితశ్లాఘ్యమైన విహారముకలవాఁడా, శౌరీ, పరమేష్ఠిముఖ్య = బ్రహ్మాదులచే, సన్నుతచరితా = కొనియాడఁబడిన చరిత్రము కలవాఁడా.

గద్య. ఇది శ్రీమత్కుక్కుటేశ్వరగోపాలలీలాకటాక్షవీక్షణసంప్రాప్త దీప్తసాహిత్య సుకవిజనస్తుత్య శుభాపస్తంబసూత్ర భారద్వాజగోత్రపవిత్ర పిండిప్రోలిగోపాలామాత్యపుత్ర సరస కవితాలక్షణవిచక్షణ లక్ష్మణకవిప్రణీతంబైన లంకావిజయం బను ద్వ్యర్థిప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.

శ్రీమత్కుయ్యేటిపురీ
ధామా మార్తాండకోటిధామా తులసీ
దామా ప్రావృడ్జలద
శ్యామా గోపాలనామ జగదభిరామా. 1

టీ.—శ్రీమత్ = సంపదలతోనిండిన, కుయ్యేటిపురీధామా = కుయ్యేరను నగరమున నివసించువాఁడా! మార్తాండకోటిధామా = కోటిసూర్యప్రభావంతుఁడా! తులసీదామా=తులసిమాలనుధరించినవాఁడా! ప్రావృడ్జలదశ్యామా=వర్షాకాలమేఘమువలె నల్లని కాంతిగలవాఁడా! జగదభిరామా=త్రిలోకసుందరుఁడా! గోపాలనామా=గోపాలమూర్తీ!

వ. అవధరింపు మల్లక్ష్మణాగ్రజుండు. 2

రాఘు.—అవధరింపుము = చిత్తగింపుము. అల్లక్ష్మణాగ్రజుండు = లక్ష్మణుని యన్నరాముఁడు.

లక్ష్మ.—లక్ష్మణాగ్రజుండు=బ్రాహ్మశ్రేష్ఠుఁడగు లక్ష్మణకవి.

గీ. మఱియు లంకాక్షితివిభూతి మాన్యముగ వ
రించి యసముమిగుల సద్ధరిణమగుచును
సాగ దానవు భళియనుశక్తి దాన
పత్రికాయత్తదశ నొందఁ బరఁగఁ జేసె. 3.

రాఘు.—మఱియుం, లంకాక్షితివిభు=రావణుని, ఉక్తిన్=వాక్యమును, మాన్యముగన్ = పూజ్యమగురీతిని, వరించి=సమ్మతించి, యసము=కీర్తి, మిగులన్=అతిశయింపగ, సద్ధరిణము = చక్కనిలేడి, అగుచును=అవుచు, సాగన్=పోఁగా, దానవున్ = మారీచుఁడనురాక్షసుని, భళియనుశక్తిన్=పొగడఁదగిన బలముచే, తాన=తానే, పత్రికిన్=శరమునకు, ఆయత్తదశన్ = అధీనమగు స్థితిని, ఒందన్=పొందునట్లు, చేసెన్=కావించెను.

తా. రావణునియాజ్ఞ శిరసావహించి మాయలేడియై మారీచుఁడు వచ్చెను. రాముఁడు వానిని తనబాణముపాలు చేసెను.

లక్ష్మ.—మఱియుం=పిమ్మట, విభూక్తిన్ = రాజు చెప్పిన మాటవలన, లంకాక్షితిన్=లంకనేలను, మాన్యముగన్ = మాన్యమగునట్లు, వరించి=కోరి, యసము=యశస్సు, మిగులసద్ధరిణము = మిగుల+సత్+హరిణము = మిగులఁ దెల్లనిది, "హరిణః పాండురః పాండుః" అమరము, అగుచు, సాగన్=వృద్ధిపొందఁగా, తాన్=లక్ష్మణకవి, అవున్=అగును, బళి=మేలు, అనుశక్తిచేతన్=సామర్థ్యముచే, దానపత్రికా = దానశాసనమునకు, ఆయత్తదశన్=స్వాధీనదశను, ఒందన్=పొందునట్లు, పసఁగన్=ప్రకాశముగ, చేసెను.

తా. ప్రభువువలనఁ దనకు వాగ్దత్తమైనభూమికి వానివలన పట్టా వ్రాయించి పుచ్చుకొనియెను.

వ. అప్పుడు.

సీ. వరమహైశ్వర్యప్రదరసాధనంబుచే
నహహా మున్నాలక్ష్మణాగ్రజన్ము
విడువ కెల్లెడలఁ బర్విడుచును హరిణాకృ
తిం డంబుమీఱుచునుండినయస
మాశరకేసరి హరహార శైలసా
మ్యంబుమీఱినయట్టి స్వాకృతియును
స్మృతినిలఁబడుచు సద్ధృదయశత్రుఘ్నాగ్ర
జన్మసమాఖ్యాగ్రసరము నగుచు

గీ. నొనర శ్రీరామభారతియో యనంగఁ
దనరు కుయ్యేటిజేని నాదమ్మున వెఱఁ
గందఁ జేయఁగ విని యోర్వ కధికరూఢ
మన్యు వాన రసాపత్యమణియు నంత. 5

రాఘు.—పరమహాశ్చర్యప్రదరసాధనంబుచే=శ్రేష్ఠము నాశ్చర్యకరము నైనబాణ మనుసాధనముచే, అహహా = వింత, మున్న=ఎదుట, ఆలక్ష్మణాగ్రజన్మున్=ఆరాముని, విడువక=విడిచిపెట్టక, ఎల్లెడలన్ = అన్నితావులను, పర్విడుచున్=పరుగుపెట్టుచు, హరిణాకృతిన్ = మృగరూపమునను, దంబు మీఱుచున్=ప్రకాశించుచు, ఉండిన=ఉన్నయట్టి, అసమాశరకేసరి-అసమ=సమానరహితుఁడైన, ఆశరకేసరి = రాక్షసశ్రేష్ఠుఁడగు మారీచుఁడు, (ఇచ్చట కేసరశబ్దము సింహపరముగాదు, శ్రేష్ఠవాచకము) హహహ = ఎంతకష్టము! శైలసామ్యంబు = పర్వతముపోలికను, మీఱినయట్టి = అతిక్రమించిన, స్వాకృతి=తనరాక్షసరూపముయొక్క, అనుస్మృతిన్=అనుసరించుటచేత, ఇలన్ = భూమియందు, పడుచున్ = పడుచున్నసమయమునను, సద్హృదయ=మంచి మనసుగల, శత్రుఘ్నాగ్రజన్మ=లక్ష్మణుని, సమాఖ్యా=పేరు, అగ్రసరము=చివరకలది, అగుచునొనర= ఐయొప్పి, శ్రీరామభారతియో = రామునియొక్క మాటయేమో, అనంగన్=అని యెంచుటకనువగునట్లు, తనరు = ఒప్పునట్టి, కుయ్యి=ధ్వని, ఏటిజేనినాదమ్ము = సముద్రధ్వని, అనన్=అనునట్లు (ఏటి? జేనినాదము = భర్తయొక్కనాదము, అనియు) వెఱఁగంద=భయమందునట్టులు, చేయన్=ఒనర్పఁగా, విని=ఆలించి, ఓర్వక=సహింపలేక, అధికరూఢమన్యువు-అధిక=విస్తారము, రూఢ=దృఢమునైన, మన్యువు=దుఃఖము, ఆనన్=చెందఁగా, రసాపత్యమణియుం = భూమిపుత్రియగుసీత (ఆన = కపదముచే) అంతన్=అంతట.

తా. రామునియెదుటఁ బర్విడినమారీచుఁడు రామబాణముచేఁ బర్వత సమానదేహముతో నేలఁగూలుచు లక్ష్మణాయని రామునికంఠస్వరము ననుసరించి సముద్రధ్వనివలె నఱచెను. ఆకేకవినిదుఃఖించి సీతభయపడి.

లక్ష్మ.—పర...ధనంబుచే-పర-శ్రేష్ఠమైన, మహైశ్వర్యప్రద=మిక్కిలి యైశ్వర్యకరమగు, రసాధనంబుచేన్=భూమియనుధనముచేత, అహహా=ఎంత వింత! మున్ను=ముందు, అలక్ష్మణాగ్రజన్మున్ = లక్ష్మణకవిని, విడువక=వేదలక, యసము=కీర్తి, ఎల్లెడలన్=ఎప్పుడును, పర్విడుచున్=పరుగులెత్తుచు, హారినాకృతిన్=తెల్లనిరూపముతో,డంబుమీఱుచున్, ఉండినన్, అశర...సామ్యంబు-అ=అట్టి, శర=తెల్లుపువ్వు, కేసరి=సింహము, హార=శివుఁడు, హారశైల=కైలాసము (వీనితో), సామ్యంబు=సాటిని, మీఱినయట్టి = అతిక్రమించిన, స్వాకృతిన్=తనయాకారముయొక్క, అనుస్మృతిన్=అనుసరించుటచేత, నిలఁబడుచున్=నిలువంబడుచు, సద్ధృదయ=మంచిమనసుగలవియై, శత్రుఘ్నాగ్రజన్మ=లక్ష్మణునితో, సమ=సమానమగు, ఆఖ్య=పేరు, అగ్రసరము=తుదనుండునది, అగుచున్, శ్రీరామ=శోభాకలితస్త్రీయగు, భారతి=సరస్వతి, ఓయనంగన్=ఓలక్ష్మణా యని పలుకుచుండ, తనరు = ఒప్పునట్టి,, కుయ్యేటికోటిన్=కుయ్యేరు గ్రామమునకుఁ బ్రభువగు, ఆదమ్మనన్=ఆధర్మారాయని, వెఱఁగందఁగన్=భయముచెందునట్లు, చేయఁగన్=ఒనర్పఁగా, విని=ఈవృత్తాంతము తెలిసికొని, ఓర్వక=చూపోపక, అధికరూఢమన్యువు=మిగులఁ గోపమెత్తిన, ఆనరసాపత్యమణి - అ+నరసా=నరసయ్యమ్మ యనుపురంధ్రికి, అపత్య = కుమారులలో, మణి=శ్రేష్ఠుఁడగుదమ్మన్న (పెద్దవాఁడని చెప్పవచ్చును.)

తా. ఇట్లుండ లక్ష్మణకవి యాభూమికిఁ బ్రభువు వాగ్దానముచేసియున్న ప్రకారము పట్టావ్రాయించి పుచ్చుకొనియెను. లక్ష్మణకవి మంచిపేరు పొందియున్నాఁడు. సరస్వతీదేవి పిలిచిన నోయని పలుకుచున్నది. దీనింగాంచి ధర్మారాయఁడు సహింపక కోపమెత్తె.

గీ. వడిగ నాలక్ష్మణుని రఘువంశమణినిఁ
గనదురూహాంచితమతి నకారణంబ
తనకు ముందట యగు విపద్గతి యొకింత
యరయ కబ్బూమి కెడసేయ నపుడు తలఁచి. 6

రాఘ.—రఘువంశమణిని=రాముని, కనన్ = చూచివచ్చుటకు, వడిగన్=వేగముగ, అలక్ష్మణున్=లక్ష్మణస్వామిని, అబ్భ్యామికిన్=తానున్నచోటునుండి, ఎడసేయన్ = దూరముగాఁ బంపఁగానే, దురూహాంచితమతిన్ = దుష్టస్వభావముతో, అకారణంబ = నిష్కారణము, తనకు (రావణునకున్), ముందటన్ = భవిష్యత్కాలమున, అగువిపద్గతి = కాఁబోవుదుర్గతిని, ఒకింతయరయక=కొంచెమైన విచారింపక, అపుడు = ఆసమయమున, తలఁచి (రావణుఁడు) ఊహించి.

తా. సీత, రాముని చూచిరమ్మని పంపివేయఁగానే వెనుకముందులరయక దుర్బుద్ధి యగు రావణుఁ డిదియే సమయమని.

లక్ష్మ.—వడిగన్=వేగముగ, నిరఘున్—నిర్+అఘున్=దోషరహితుఁడును, వంశమణిన్ = (పిండిప్రోలు) కులశ్రేష్ఠుఁడును (అగు), అలక్ష్మణున్ = లక్ష్మణకవిని, ఇఁగను = ఇఁకనే (ఇప్పుడే), దురుహాంచితమతిన్, అకారణంబ, తనకు (దమ్మన్నకు), ముందటనగు విపద్గతి యొకింతయరయక, అబ్భ్యామికిన్ = లంకమాన్యమునకు, ఎడసేయన్ = ఎడఁబాపుటకు, అపుడు=ఆసమయంబున, తలఁచి = (దమ్మన్న) తలపోసి.

తా. తనకు ముందు రాఁబోవు నాపద విచారింపక దురూహతో నిర్దోషి యగు లక్ష్మణకవిని లంకమాన్యమునుండి తొలఁగింపవలయునని యెంచుకొని.

సీ. అవసరం బెఱిఁగి మున్న న్యమాన్యక్షేత్ర
సంచయాకర్షణాసక్తుఁ డగుచుఁ
గ్రాలు టంద మ్మన్న రావణాఖ్యైకసూ
త్రామాదివిద్వేషి తా మనమున
ననుచితత్వమున కయ్యారె వెట్టమునుబల్
కడఁక వెడలి నీరుగలసియున్న
నిప్పువోలె నొనర నిజకల్మషవిచార
మించుకంతయు నోరు లెఱుఁగకుండ

గీ. నేర్పు మెఱసి యతిగ్రామణీత్వ మమరఁ
గరకమలముఖ్యదండమూసరణి రాక
కూఁతగా వచ్చి తా మాయ నుఱక లక్ష్మ
ణాగ్రజన్మమాన్యక్షేత్ర మపహరించె. 7

రా. ఘ.—అవసరంబు=అందితరులులేని సమయమును, ఎఱిఁగి=గ్రహించి, మున్ను=ఇంతకుఁబూర్వము, అన్య...డగుచు-అన్య = పరులయొక్క, మాన్య=పూజ్యులైన, క్షేత్ర=భార్యల, సంచయ=సమూహమును, ఆకర్షణ=బలాత్కరించుటయందు, ఆసక్తుఁడు=ఇచ్ఛగలవాఁడు (అగుచున్), క్రాలుట=సంచరించుట, అందమ్ము=మంచిది, అన్న=అనినట్టి, రావణాఖ్యకసూత్రామాదివిద్వేషి=రావణుఁడనునామముగల దైత్యుఁడు, తాన్=తాను, మనమునన్ = భావమున, అనుచితత్వము=తగనిది, అనక=అనియెంచక, అయ్యారె = ఆశ్చర్యము, వెట్ట=వేఁడియగు, మున్=మునుపటి, బల్ కడఁకన్=అధికక్రోధముతో, వెడలి=బైలుదేఱి, యతిగ్రామణీత్వము = మునీంద్రవేషమును (సన్యాసులలోమేటి) "గ్రామణిర్నా సితే పుంసి శ్రేష్ఠగ్రామాధిపే త్రిషు" నిఘంటు. అమరన్=అమర్చుకొనియనుట. నీరుగలసియున్న నిప్పువోలె = ('నీఱుగలిసియున్న' అనుచో 'బూదిగప్పియున్న' యన్నబాగు) ఒనరన్, నిజకల్మష విచారము = తనదుశ్చింత, ఇంచుకంతయుఁ=కొంచెమైనను, ఒరులెఱుఁగకుండన్=పరులకుఁ దెలియరానీక, నేర్పుమెఱసి, నిపుణుండై, కరకము=కమండలువు "కరకస్తుకమండలుః" అని ని. అల = ప్రసిద్ధమైన, ముఖ్యదండము = ముఖ్యముగా సన్యాసికుండఁదగిన దండము, ఆసరణిరాకకున్=తానువచ్చు నావేషమునకు, ఊఁతగాన్ = ఆధారముగా, వచ్చి, తాన్, మాయన్=మాయచే, ఉఱక=ఊరక, లక్ష్మణాగ్రజన్మ = రాముని, మాన్యక్షేత్రమున్ = పూజ్యురాలగు భార్యను, అపహరించెన్ = ఎత్తుకొనిపోయెను.

తా. సీత యొంటిగానుండుటఁ దెలిసికొని పరదారాపహరణనిపుణుఁడైన రావణుఁడు సన్యాసివేషమున వచ్చి యెత్తుకొని పోయెను.

లక్ష్య.——అవసరము = తగుసమయము, ఎఱిఁగి=తెలిసికొని, మున్న= మునుపు, అన్య...సక్తుఁడు-అన్య=ఇతరుల, మాన్య=పన్నులేకుండ ననుభవించు భూములయొక్క, క్షేత్ర = పన్నుగలవానియొక్క, సంచయ = సంఘమును (పెక్కింటిని), ఆకర్షణ=స్వాధీనపఱచు కొనుటయందు, ఆసక్తుఁడు=అభిలాషముగలవాఁడు, అగుచున్=అయినవాఁడై, అణాఖ్య=అణాదులగు సంజ్ఞలకు, ఏక=ముఖ్యములగు, సూత్ర=మాహేశ్వర సూత్రములయందలి, అమాది=అమ్, మొదలైనవానిని, విత్=తెలిసినవారికి, ద్వేషి = విరోధి (వ్యాకరణాది శాస్త్రములు తెలిసిన పండితులకువిరోధి) అయిన, దమ్మన్నరావు=ధర్మారావు, తాన్, మనమున, అనుచితత్వము=కూడనిది, అనక, అయ్యారెపెట్టమున్ = ఆయారెపెట్టమను పేరుగల గ్రామమున, బల్ కడఁకన్=మిగులఁగోపముతో, వెడలి = వెలువడి, నీరుగలసియున్న నిప్పువోలెన్ = నీళ్లలోఁగలసియున్న నిప్పువలెనే, నిజకల్మషవిచారము = తనపాపపుఁదలంపును, ఇంచుకంతయుం, ఒరులెఱుఁగకుండన్=రెండవవానికింతయైన నెఱుఁగరాకుండ, నేర్పుమెఱసి=కుశలుఁడై, అతిగ్రామణీత్వము=గొప్పగ్రామాధికారము, అమరన్ = ఒప్పునట్లు, కరకమలముఖ్యదండము-కర=హస్తమునందుఁగల, క=చెమ్మటనీటిచే, మల=మాలిన్యము నొందిన, ముఖ్యదండము=చేపాటికఱ్ఱ (చేపట్టుకఱ్ఱ), ఆసరణిన్=ఆదారియందు, రాకకున్=వచ్చుటకు, ఊఁతగాన్ = పట్టుగా, వచ్చి=ఏతెంచి, తాన్, మాయన్=నశించుటకు, ఊరకన్=ఒక్కయుఱుకున, (ఉఱుకుధాతువునుండి. యుఱుకయగును, శ్లేషలలో లఘ్వలఘురేఫముల భేదము పట్టుదలకాదు) లక్ష్మణాగ్రజన్మ = లక్ష్మణకవియొక్క, మాన్యక్షేత్రము = మాన్యపుభూమిని(లంకనేలను), అపహరించెన్=హరించెను. రామకృష్ణమ్మ లక్ష్మణకవు లవిభక్తభ్రాతలు కావునఁ బూర్వోత్తర విరోధములేదు.

తా. ఇతరుల భూముల నెన్నింటినేని తనవశపఱుచుకొనిన ధర్మారావు తనతలం పొరులకుఁ దెలియకుండఁ (గోదావరి మండలములోనివారి కలవాటగునట్లు) చేపాటికఱ్ఱ చేతఁబట్టుకొని యాపైపునకువచ్చి లంకనేలను దన వశముచేసి కొనియెను.

వ. అవ్విధంబున దురుక్తి పురస్సరంబుగా నపహరించిన. 8

రాఘ.—అవ్విధంబునన్ = అరీతిగా, దురుక్తి పురస్సరంబుగాన్ = నీవతెమనుష్యుఁడు, నేను దేవతలం జయించితిని, లంకాధిపతిని, నన్ను వరింపుము. ఈ మొదలైన దుష్టవాక్యములు మొదలుపెట్టి, అపహరించిన=కొనిపోఁగా.

లక్ష్మ.—అవ్విధంబునన్ = అట్లు (వైరీతిని), దురుక్తి పురస్సరంబుగాన్=కాఁపఁడు నేనుండఁగా మరల నీభూమిలో నడుగుపెట్టుదా, ఏలాగునఁ బుచ్చుకొనునో చూచెదను. పట్టాలు పత్రములేమిచేయును, నాలుక గీచికొనవలయును నను రీతిగా సంభాషించి, అపహరించిన.

క. చిత్రం బజకులమాన్య
క్షేత్ర మపహరించె నింకఁ జెడు నీదుశ్చా
రిత్రుండు పుత్రమిత్రక
ళత్రాదులతోడ విగత లక్ష్మీకుండై. 9

రాఘ.—చిత్రము=అద్దిర ! అజకులమాన్యక్షేత్రము- అజ=అజమహారాజుయొక్క, కుల=వంశమందు, మాన్య=పూజ్యుఁడైన రాముని, క్షేత్రము = భార్యను, అపహరించెన్ = హరించినాఁడు. ఇంకన్=ఇక్కారణముననునట, ఈదుశ్చారిత్రుఁడు = ఈదుష్టచరిత్రుఁడు, పుత్రమిత్రకళత్రాదులతోడన్ = బిడ్డలు, చెలికాండ్రు, భార్యతోఁగూడ, విగతలక్ష్మీకుండై=సిరిచెడి, చెడున్ = నశించును.

తా. సీతాపహరణదోషమున నీరావణుఁడు, దారాపుత్రాదులతో నశించిపోవును.

లక్ష్మ.—అజకులమాన్యక్షేత్రము, అజకుల=బ్రాహ్మణుని, మాన్యక్షేత్రము=మాన్యపుఁజేను (అజకులమాన్య = బ్రాహ్మణులలోఁ బూజ్యుఁడైన లక్ష్మణకవి యొక్క, క్షేత్రము = పొలము), అపహరించెన్. తక్కినది స్పష్టము.

వ. అనుచుం జూప అనేకప్రకారంబులఁ దమలో నాడుకొను
చుండి రంత. 10

తా. (చూపఱు = చూచుచున్నవారు) ఈవృత్తాంత మంతయుం గాంచుచున్న వారనేకరీతుల నిందించిరి. (స్పష్టము)

సీ. పోసఁగు నాగతి మాన్యభూమికన్య భయంబు
        వోడమినమానసంబునను లక్ష్మ
ణాగ్రజాతుం డాశ్రితావన కృష్ణమే
        ఘశ్యామ దుష్టనిగ్రహధురీణ
యెచ్చటనున్నా విదేమి నన్నుఁ బరాభ
        వించి యీదుర్ణయోదంచితుండు
చనుచున్నవాఁ డిదె సమయం బనుచు రావు
        ధర్మమా యావిదితయశుఁ డాత
గీ. తానుకంపైకచిత్తుఁడ వగుచు వీని
శిక్షసేయు మనుచుఁ జేర్చు చింతమరలఁ
బెట్టెఁ గుయ్యేరు దయితునబ్ధివలె విడువ
కాధ్యుఁడై యేలుగోపాలునటు దలంచి. 11

రాఘ.—ఆగతిన్ = అట్లు, పోసఁగు (రావణునిచేతఁబడినట్టి), మాన్య = పూజ్యురాలగు, భూమికన్య = సీత, భయంబు = భయము, పొడమినమానసంబునన్ = పుట్టినహృదయముతో, లక్ష్మణాగ్రజుండ, ఆశ్రితావన = ఆశ్రయించినవారిని రక్షించువాఁడా, కృష్ణమేఘశ్యామ = నల్లమబ్బువంటి వర్ణముగలవాఁడా, దుష్టనిగ్రహధురీణ = దుష్టశిక్షణమున నేర్పుగలవాఁడా, ఎచ్చట నున్నావు, ఇదేమి ? నన్నున్ = నన్ను, పరాభవించి = అవమానము చేసి, ఈదుర్ణయోదంచితుండు = ఈదుష్టుఁడగు రావణుఁడు, చనుచున్నవాఁడు = పోవుచున్నవాఁడు, ఇదేసమయము = వీని సంహారించుటకు వేళ యిది, అనుచున్, రావు = రావేమి ? ధర్మమా = న్యాయమా. అవిదితయశుఁడు = అంతటను ప్రసిద్ధికెక్కిన యశస్సుగల నీవు, అతతానుకంపైకచిత్తుఁడవు = దయాపరిపూర్ణుఁడవు, అగుచున్, వీనిన్ = ఈదుష్టుని, శిక్షసేయుము = శిక్షింపుము, అనుచున్, కుయ్యేరు = ధ్వనిచేయుచునట్టియేఱు, దయితున్ =

ప్రియుండైన, అబ్ధిక్ = సముద్రమును విలిచినట్లు, విడువక = ఎడతెంపు లేకుండ, అధ్యుఁడై = రాజై, ఏలుగోపాలుక్ = పాలించురాముని, అటు తలంచి = పేర్కొని, చేర్చుచింతక్ = చేరుచునట్టి దుఃఖముచేత, మరలఁ బెట్టిక్ = మరల మరల నేడ్చెననుట.

తా. సీత, రావణునిచేతులలోఁబడి యాకాశమార్గమునఁ బోవుచు రాముని బేర్కొని నన్ను రావణుఁ డెత్తుకొనిపోవుచున్నాఁడు. నీవు దుష్ట శిక్షణ ప్రతుఁడవు రావేమి? వీనిం గొట్టి నన్ను విడిపింపవే మని మిక్కిలి దుఃఖించెను.

లక్ష్మ.—అగలి = చూచుచున్నవారు పలికినట్లు, పొసఁగుక్ = పుత్ర మిత్రకళత్రనాశనమగును. మాన్యభూమిక్ = లంకపొలమునకు, అన్య భయంబు = పరులచేబాధ, పొడమినక్ = కలుగఁగా, మానసంబునక్ = హృదయమున, లక్ష్మణాగ్రజాతుండు = లక్ష్మణకవి, ఆశ్రితావన, కృష్ణ, మేఘశ్యామ, దుష్టనిగ్రహధురీణ, ఎచ్చటనున్నావు, ఇదేమి, నన్ను, పరా భవించి, ఈదుర్ణయోదంచితుఁడు, దితయశుఁడు = ఖండింపఁబడినయశస్సు గల, రావుధర్మమాయావి = రావుధర్మారావనుమాయకాఁడు, ఇదే సమయ మనుచుక్ = మంచిసమయముదొరకినదని, చనుచున్నవాఁడు, ఆతతానుకం పైకచిత్తుఁడవు = దయామతివి, అనుచుక్, వీనిక్ = ధర్మారావును, శిక్ష సేయుఁము = దండింపుము. అనుచుక్, చేర్చుచింతక్=ధ్యానమును, మరలఁ బెట్టిక్ = మరల మరల ధ్యానించెను. (కృష్ణుని లేక గోపాలస్వామిని), కుయ్యేరుక్ = కుయ్యేరుగ్రామమున, దయిుగుక్=ఇష్టుఁడయిన, అబ్ధివలెక్= సముద్రమునువలె, విడువక, అధ్యుఁడై, ఏలుగోపాలుక్ = గోపాలస్వామిని, అటు = ఆవిధమున, తలంచి = ధ్యానించి.

తా. ఓ గోపాలస్వామీ, ఈదమ్మన్న నామాన్యమును హరించినాఁడు నీవు చూచుచు నూరకుందువా యాశ్రితావనా యనిస్తోత్రము జేసెను.

క. అప్పు డలదుర్మదాంధుం
డొప్పుఁగఁ దనసేయుకార్య మొక్కింతయు లోఁ

దప్పని తలఁపఁడు బ్రదికెడు
చొప్పెఱుఁగం డకట కాలచోదితుఁ డగుచున్. 12

రా.—ఇల.—అప్పుడు = ఆసమయమున, అలదుర్మదాంధుఁడు = ఆదుర్గర్వముచేఁ గన్నుగానకయున్న (రావణుఁడు - దమ్మన్న) వాఁడు, తన నేయుకార్యము = తాను చేయుచున్నపని, ఒప్పుగన్ = చక్కఁగా, ఒక్కింతయున్ = కొంచెమైనను, లోన్ = మనస్సులో, తప్పని, తలఁపఁడు = సీతను హరించుట తప్పని రావణుఁడును, బ్రాహ్మణమాన్యము నాక్రమించుకొనుట తప్పని దమ్మన్నయుం, దగ దని యనుకొనఁడు. కాలచోదితుఁ డగుటన్ = మృత్యువుచేతఁ బ్రేరేపింపఁ బడినవాఁ డగుటవలన, బ్రదికెడుచొప్పు = ఎట్లు కావించినఁ దానుజీవించునో, ఎఱుఁగఁడు. అకట! = అయ్యయో!

వ. అంత. 13

చ. తన కటు తేఱిచూడను స్వతంత్రత చెల్లనిమాన్యభూమినం
దన బలునిట్ట వ్రానికొన దార్కొనుపంటికి నాసనేయుపం
గుని క్రియఁ జెంద బల్మిఁ గయికొన్న సహుంకృతిరావు వారిద
మ్మన ఘనవీథి నేగ విబుధావలి గన్గొనె దానవార్యునిన్.

రాఘు.—తనకున్, అటు = ఆవైపునకు, తేఱిచూడను = కన్నెత్తిచూచుటకైనను, స్వతంత్రతచెల్లని = స్వాతంత్ర్యములేని, మాన్యభూమినందనన్ = పవిత్రయైనసీతను, బలునిట్టవ్రానికొనన్ = పెద్దపొడవైనచెట్టు చివరను, తార్కొనుపంటికిన్ = వ్రేలాడుచున్నఫలమునకై, ఆసనేయున్ = కోరునట్టి, ఆశపడునట్టి, పంగుని క్రియన్ = కుంటివానివలె, చెందన్ = పొందుటకు, బల్మిన్ = బలవంతముగా, కైకొన్నన్ = పట్టుకొనిన, సహుంకృతిన్ = హుంకారము చేయువానిని, రావున్ = రావము (ధ్వని) చేయుచున్నవాని (సహుంకృతిరావున్ = హుంకారధ్వనిచేయువానిని) వారిదమ్ము = మేఘము, అనన్ = అనురీతిని, ఘనవీథిన్ = గగనమార్గమున, ఏగన్ = పోవుచుండఁగా దానవార్యునిన్ = దానవశ్రేష్ఠుని, విబుధావళి = దేవతాసమూహము, కన్గొనెన్ = చూచెను.

తా. కంటితోఁ జూచుటకైన నధికారములేనిసీతను రావణుఁడు దుర్బుద్ధియై యాకాశమార్గమునఁ గొనిపోవుచుండ దేవతలు చూచిరి.

లక్ష్మ.—కనరన్, ఆటు=అభూమివంక, తేటిచూడను= చక్కఁగాఁ గనుఁగొనుటకైనను, స్వతంత్రత = అధికారము, చెల్లనిమాన్యభూమిన్ = లేనిలంకామాన్యమును, అందనిబలునిట్టప్రూనికొనన్ =దొరకని పొడుగైనచెట్టుకొనను, దాఁగొనుపంటికిన్, ఆససేయుపంగురిక్రియన్ = ఆశపడుకుంటి వానిరీతి, చెందన్ = తానాభూమిననుభవించుటకు, బల్మిన్ = బలమును, కైకొన్న = పుచ్చుకొనిన, హుంకృతి = హుమ్మనికోపఘూర్ణితుఁడైన, రావువారిదమ్మన = రావువారియింటివాఁడైన ధర్మరావు, ఘనవీథిన్ = రాజమార్గమున, ఏగన్ = వెళ్లుచుండఁగా, అవార్యగతిన్ = అడ్డుపెట్టశక్యముగాని వానిని, (దమ్మన్నను) విబుధావళి = వీథిలోనున్న పెద్దమనుష్యులగుంపు, తాన్ = కన్గొనెన్.

తా. లక్ష్మణకవిమాన్యమువైపునకుఁ జూచుటకైనను స్వతంత్రత లేక పోయినను, పొడవైనచెట్టుచివర నున్న పండునకై పొట్టివాఁడు ప్రయత్నించి నట్లు తా నాభూమిని హరింపవలయుం నని బలోద్రేకముచే హుంకారము చేయుచు వెంట నరుగు ధర్మారావును పదిమందిపెద్దలు జూచిరి. అధికార బలముకలవాఁడు కావున వాని నేమియనుటకును జాలరైరి.

సీ. అట్లజసంతతి య్యైనగోపాలుని
యాత్మజుం డగులక్ష్మణాగ్రజన్ము
క్షేత్రంబు నపహరించి యధర్మ రావణా
ఖ్యయమాదివిద్వేషి కలుషబుద్ధి
యాలంక యాలక్ష్మణాగ్రజక్షేత్రంబు
నేను బండెడులీల నీఁక నొనర్తు
నని యట కేగి ద్విజాగ్రయాయి జటాయు
గురుమహాధ్వయనుఁ డొక్కరుఁడు దారి
గీ. నెదురుకొనఁ దచ్చకునము భయద మగు నని
సరకుసేయక వడి నడిచి రహి లంక

జొచ్చి యొకెడ సీతాస్థితి నచ్చుపఱిచి
యచటఁ గాపుంచి తనదుగేహమున కేఁగె. 15

రాఘు.—అట్లు, అజసంతతి=అజునికొడుకు, అయినగోపాలునియాత్మ జుండు=అయినట్టి దశరథునికొడుకు, అగులక్ష్మణాగ్రజన్మక్షేత్రంబున్=అయిన శ్రీరాముని భార్యను, అపహరించి=కొనిపోయి, అధర్మ... ద్వేషి-అధర్మ=ధర్మహీనుఁడును, రావణాఖ్య=రావణుఁడను పేరుగల, యమాదివిద్వేషి=రాక్షసుఁడు(యమ=యముఁడు-ఆది=మొదలగువారికి, విద్వేషి=విరోధి యమ=యమము, ఆది=మొదలైన యోగములకు, విత్=ఎఱిఁగినవారికి విద్వేషి), కలుషబుద్ధిన్=దుష్టభావముతో, అలంకన్=అలంకయనుద్వీపమునందు, లక్ష్మణాగ్రజాక్షేత్రంబున్=సీతను, నేను, పండెదువలన్=క్రీడకొనసొనురీతిని, (పండెదువల=పండుకొనులాగున=గ్రామ్యార్థము) అని, అటకున్=అలంకకు, ఏగన్=వెళ్లుచుండఁగా, ద్విజాగ్రయాయి=పక్షివర్యుఁడును, "పక్షిసర్పాండజాద్విజాః" ని. జటాయుం=జటాయువను పేరుగలవాఁడును, గురుమహాధ్యయనుఁడు-గురు=(గొప్పదియగు) సహింపరాని, మహా=అధికమైన, ఆధి=మనోవ్యథకు, అయనుఁడు=స్థానమైనవాఁడు, ఒక్కరుఁడు=ఒక్కఁడు, దారిన్=మార్గమున, ఎదురుకొనన్=మార్కొనఁగా, తచ్ఛకునమున్=ఆపక్షిని, భయదము=భయంకరము, అగు=అయినట్టి, అనిన్=యుద్ధమున, సరకుసేయక=లక్ష్యముపెట్టక, వడిన్=ఆసిట్టయొక్క వేగమును, అడిచి=కొట్టి, వడిన్=వేగముగ, లంకఁజొచ్చి=లంకలోఁ బ్రవేశించి, ఒకెడన్=ఒక్కచోట, సీతాస్థితిన్=సీతయుండుటకు, అచ్చుపఱిచి=నిర్ణయించి, అచటన్=ఆసీతయుండుతావున, కాపుంచి=కావలియుంచి, తనదుగేహమునకున్=తనమందిరమునకు, ఏగెన్=వెళ్లెను.

తా. సీతను లంకకుఁ గొనిపోయి యచటఁ దనతో రమించునట్లొడఁబడఁ జేసెదనని తలంచి పోవుచుండ మార్గమధ్యమున జటాయుం వెదుర్కొని యుద్ధముచేయ వానిం జంపి పోయి సీత నొక్కచోట నుంచి యిచట కాపుంచి తనయింటిలోనికి రావణుండు చనియెను.

లక్ష్మ.—అట్లు, అజసంతతి=బ్రహ్మవంశస్థుఁడు, అయిన గోపాలుని=గోపాలమంత్రికి, ఆత్మజుండు=పుత్రుఁడు, అగులక్ష్మణాగ్రజన్మ క్షేత్రంబున్=లక్ష్మణకవిభూమిని, అపహరించియు=హరియించియే, అనాఖ్యాయమాదివిద్వేషి=వ్యాకరణశాస్త్రము (మొదలగుశాస్త్రములు) తెలిసినపండితులకు విరోధి, ధర్మరావు=దమ్మన్న, కలుషబుద్ధిన్ = దుష్టబుద్ధిచే, లక్ష్మణాగ్రజక్షేత్రంబున్, ఆలంకన్, నేను, పండెదులీలన్=ఇంతకంటెఁ జక్కఁగాఫలించునట్లు, ఇఁకన్, ఒనర్తున్ = బాగుచేసెదను, అని, అటకేగన్=అక్కడకుఁబోఁగా, జటాయుక్ = జటలతోఁగూడిన, ఉరు=విస్తారమగు, మహా, అధ్యయనుఁడు = వేదముచదివిన, ద్విజాగ్రయాయి = బ్రాహ్మణోత్తముఁడు, ఒక్కరుఁడు, దారిన్=ఆతఁడు వెళ్లుమార్గములలో, ఎదురుకొనన్ = ఎదురుగావచ్చినను, తచ్ఛకునమున్ = ఆయపశకునమును (ప్రయాణముచేయువారి కొంటిబ్రాహ్మణుఁ డెదురుపడిన నది దుశ్శకునము), భయదమగున్ = భయంకరమైనది (చెడ్డది), అని, సరకు సేయక = నిర్లక్ష్యముచేసి, వడినడిచి=శీఘ్రముగాపోగి, లంకఁజొచ్చి, ఒక్కెడన్, సీతాస్థితిన్ = నాఁగటిచాలును, అచ్చుపఱచి=తోలించి, (సీతాంగలపద్ధతి) అచట కాపుంచి = కాపుపెట్టి, తనదుగేహమునకేగన్.

తా. దమ్మన్నగారు లక్ష్మణకవిగారి లంకలో నెక్కుడుపంటపండించెద నని యెంచుచు దున్నించుటకై పైలుదేఱఁగానే యొంటిబాపఁ డెదురైనను దుశ్శకునమని లెక్కింపక పొలమునకేగి దున్నించి లక్ష్మణకవి వంకవారెవ్వరు నందదుగువెట్టకుండఁ గాపువెట్టెను.

ఉ. అమ్మెయి నాతఁ డేగ నిట నప్పుడ యాతనితోఁడఁబుట్టు వం
తమ్మిహికాంశుఁ *డాతపకతంబున వాఁడినరీతి దోఁప వ
క్త్రమ్ము వికాసభావదశఁ గైకొనఁ జేరఁగ డాసి యూరుపుల్
గ్రమ్మఁగ లక్ష్మణాగ్రజుఁడు కాతరతం గడు నిర్విచేష్టుఁడై.

రాఘు.—అమ్మెయిన్=అప్రకారము, ఆతఁడేగన్ =రావణుఁడు నిజగృహమునకు వెళ్లిన, ఇటన్=ఇక్కడ (పంచవటియొద్ద), ఆతనితోఁడఁబుట్టువు=

* ఆతపకతంబున ననుసమాసము చక్కఁగా లేదు.

లక్ష్మణుఁడు, అంతన్, మిహికాంశుఁడు = చంద్రుఁడు, ఆతపకలంబునన్ = ఎండచేత, వాడినరీతిన్ = మ్లానమైనట్లు, వక్త్రమ్ము = ముఖము, అవికాసభావదశఁగైకొనన్ = వికాసహీనమై, చేరఁగన్ = రామునియొద్దకుఁబోఁగా, ఊరు, పుల్లమ్మఁగ = నిట్టూర్పులతో, కాతరతన్ = భయముతో, నిశ్చేష్టుఁడై = చేష్ట లుడిగి, లక్ష్మణాగ్రజుండు = శ్రీరాముఁడు, డాసి = తమ్మునియొద్దకువచ్చి.

తా. లక్ష్మణుఁడు దీనవదనములో, లేడిని వెంటాడినరాముని యొద్దకేగెను. రాముఁడు లక్ష్మణునిఁ గాంచి భయమంది.

లక్ష్మ.—అప్డయిన్ = అపుడు, అతఁడు = ధర్మారావు, ఏగన్ = వెళ్లఁగా, ఇటన్ = ఇచ్చట, వ్వద = తత్క్షణమే, అతనితోడన్ = దమ్మన్నతో, పుట్టువంతన్ = కలుగుచున్నదుఃఖములో, మిహికాంశుఁడాతపకతమ్మున వాడినరీతిఁ, దోఁచన్, వక్త్రమ్ము, అవికాసభావదశఁగైకొనన్, ఊరుపుల్ గ్రమ్మఁగ కాతరతన్, కదునిర్విచేష్టుఁడై, చేరఁగడాసి = దమ్మన్నకడకేగి, లక్ష్మణాగ్రజుఁడు = లక్ష్మణకవి.

తా. లక్ష్మణకవి ధర్మారావునొద్ద కేగి క్రిందిరీతిని బల్కుచున్నాఁడు.

వ. అతని నుద్దేశించి. 17

రాఘు.—రాముఁడు లక్ష్మణునిగాంచి.లక్ష్మ.—లక్ష్మణకవి దమ్మన్నతో.

గీ. అగ్రజుఁడ నైననామది వ్యథఁగలంగ
నవనిజాతను విమలవృత్తి విడిచి యిట
రాఁ దగునె నీకుఁ జేరఁ గారణములేని
యట్టియిబ్బామి కోసరఁ దమ్మన్న యనుచు. 18

రాఘు.—అగ్రజుఁడనైననామది = అన్ననగునాహృదయము, వ్యథన్ = బాధచే, కలంగన్ = చెదరిపోవునట్లు, విమలవృత్తిన్ = స్వచ్ఛవర్తనముగల, అవనిజాతన్ = సీతను, విడిచి = వదలి, తమ్మన్న = తమ్ముఁడా, చేరకారణములేని యిబ్బామికిన్ = నీవు రావలసిన యవసరము కనఁబడనియిక్కడికి, రాఁదగునె = రావచ్చునా.

తా. నామనస్సు కలఁతపడుచున్నది. సీతను విడిచి యేల వచ్చితివి. నీకిక్కడకు రావలసినంత తొందర యేమి వచ్చినది. లేడికై నేను వచ్చితిని. నీవేల వచ్చితివి.

లక్ష్మ.—అగ్రజుఁడను=బ్రాహ్మణుఁడను, ఐన నామది = అయినట్టినామనస్సు, వ్యథఁగలంగఁ=దుఃఖపడునట్లు, నవ=నూతనమగు, నిజ = నీయొక్క, అతను=ఎక్కుఁడైన, విమల=తేటయైన, వృత్తిని=నడతను, విడిచి=పోఁద్రోలి, దమ్మన్న=ధర్మారాయా, నీకుఁజేరఁ గారణములేని యిబ్భూమికి=నీకుఁ బ్రవేశింప నధికారములేని యీలంకచేనులోనికి, రాఁదగునె = వచ్చుట న్యాయమా,

తా. బ్రాహ్మణునకు బాధకలిగించుట తగదు. నీన్యాయవర్తనము వీడి నాలంకమాన్యములో నన్యాయముగాఁ బ్రవేశింప వచ్చునా.

వ. బహుప్రకారంబుల విచారించుచు మఱియును. 19

తా. రెండుపక్షముల సుగమము.

సీ. ఆలక్ష్మణాగ్రజుం డంత నబ్భూమిజ
నారిగన్గొని మేలునేర మాట
లాడు టెవం డెప్పుడో యంచు మున్నున్న ప
ట్టావలనొప్ప వేవే వెదకియుఁ
బత్రి కదనభూమిఁ బడియుండఁ జేరి య
ట్లతఁడు సేయుట విని భృతధృతి యయి
తన్ముఖోక్తుల దారి తగఁబట్టి యవు డింకఁ
దనకు క్షేత్రం బబ్బ ననుచు శ్రమము

గీ. గదుర నిటు నటు చని చింత గలఁగి యంత
నొప్పుమీఱఁ గబంధుముఖోపదేశ
మొంది యాశబర్యాప్తమైయున్న యాశ్ర
మమును బంపఁ గాంచె నొకసన్మార్గముననను. 20

రాఘు:—ఆలక్ష్మణాగ్రజుండు = రాముఁడు, అంతన్, అబ్బ్యాభిజనారిన్ = పుడమికానుపుమగువయగుసీతాదేవిని, కన్గొని = చూచి, మేలుసేరన్ మాటలాడుటింకెప్పుడో = అనురాగముతోఁబల్కరించుటయెన్నఁడు గల్గునో, అంచున్ = అనివిచారించుచు, ఒప్పన్ = చక్కఁగా, ఉన్నగట్టు = ఉన్న తావునను, అవల = ఆవతల, వేవే = శీఘ్రముగ, వెదకియుం = కనుఁగొని, పత్రి = (పక్షియగు) జటాయువు, కదనభూమిన్ = యుద్ధరంగమున, పడియుండన్ = నేలఁబడియుండఁగ, చేరి = సమీపించి, అట్లు = ఆరీతినిదానుగ్రిందఁబడునట్లు, అతఁడు = రావణుఁడు, చేయుంట = వధించుట (సీతను గొనిపోవుట), విని = ఆపక్షిరాజువలననే విని, ధృతధృతియై = ధైర్యమవలంబించి, తన్ముఖోక్తులన్ = ఆజటాయువునోట వెలువడిన మాటలనుబట్టి, దారిఁబట్టి = లంకామార్గము తెలిసికొని, ఇఁకన్ = ఇంక, తనకు, క్షేత్రంబబ్బుననుచున్ = సీతలభించునని, శ్రమముగదుర = ఆయాసముదోఁప, ఇటునటు చని = అక్కడక్కడఁదిరిగి, చింతన్ = విచారమువలన, కలఁగి = కలఁతపడి, అంతన్, ఒప్పమీఱన్, కబంధుముఖ్యోపదేశము = కబంధునియొక్కముఖ్యమైన యుపదేశము (సుగ్రీవునితో సఖ్యముచేసిన సీతలభించునని యుపదేశించెననుట), ఒంది = పొంది, ఆశబర్యాప్తము = ఆశబరయను చెంచువనితచేఁబొందఁబడినది, అయియున్న యాశ్రమమును, పంపన్ = పంపాసరోవరమును, ఒకసన్మార్గమునను = ఒక్క మంచిదారిని, కాంచెన్ = చూచెను.

తా. అయ్యో సీత యేమైనదో యని తొందరపడి యక్కడక్కడ వెదకి జటాయువును గనుంగొని వానివలన సీతను రావణుఁ డెత్తుకొనిపోయినట్లు విని కబంధుని యుపదేశప్రకారముగాఁ జని శబరియాశ్రమమును పంపాసరోవరమును గాంచిరి.

లక్ష్మ.—ఆలక్ష్మణాగ్రజన్ముఁడు = లక్ష్మణకవి, అంతన్ = అంతట, అబ్బ్యాభిజనారిన్ = భూమిలోఁగల ప్రజలకందఱకును వైరియైన ధర్మారావును, కన్గొని = చూచి, మేలు = శుభము, చేరన్ = చేరునట్లు, మాటలు, ఆడుట = ఇంకన్, ఎప్పుడోకో = ఎప్పుడుకల్గురా, అంచున్, మున్నున్నపట్టాన్ =

ముందువున్న దానపత్రమును, వలనొప్పన్ = బాగుఁగా, వే = శీఘ్రముగ, పెద్ద పత్రికన్ = ఆదానపత్రమునందు, తనభూమి = లంక, పడియుండఁగన్ = వ్రాయఁబడియుండఁగా, అతఁడు = దమ్మన్న, చేరి, అట్లునేయుట = అక్రి గాఁజేయుట, విని, ధృతధృతి = ధైర్యముగలవాఁడు, అయి, (తనకుఁబట్ట యిచ్చినారు కనుక భూమి తనకుఁదక్కునను ధైర్యముతోఁడి) తన్ముఖోక్తుల దారిన్ = ఆదమ్మన్న పలికినపలుకులను, పట్టి = అనుసరించి, అపుడు, ఇంకన్, క్షేత్రంబు = లంకమాన్యము, అబ్బుననుచున్ = లభించునని, శ్రమము ఆయాసము, కదురన్ = కలుగఁగా, ఇటునటుచని = అటునిటు నడయాడి, చింతన్ = ఆలోచనచేత, కలఁగి = కలఁతపడి, అంత, ఒప్పమీఱఁగన్, బంధుముఖ్యోపదేశము = చుట్టములమంచియాలోచనము, ఒంది=పొంది, ఆశ = ఆస, పర్యాప్తమై=చాలినదియై, ఉన్నన్, ఆశ్రమమును=ఆయాయాసమును ఒకసన్మార్గమునన్ = ఒకమంచిమార్గమున, పంపఁగాంచెన్ = పంపుటకు జూచెను.

తా. ఆయొ! మాన్యము పోయెనే యెట్లోగదా యని వగచి తనకు ప్రభువు వ్రాసియిచ్చినపట్టాను దీసి చక్కఁగఁ జదివి భూమి తనకు మరల వచ్చు నను ధైర్యముతో, బంధువులందఱును, నీవుపోయి యడిగితివా దమ్మన యిచ్చివేయుఁ నని హితము చెప్పఁగా మొదట సామమార్గముననే చూత మని యట్లు చేయ నెంచెను.

వ. తదనంతరంబ. 21

తరల. చెలువుమీఱఁగ మిత్రసంతతిచేతఁ బ్రేరితుఁ డౌచు ను
జ్జ్వలతరాత్మముతోడఁ దద్వరమంత్రి కేసరిపుత్త్రుఁ డి
మ్ముల భజించెను గోపబాలకమూర్తిదారి హరి న్నుతో
జ్జ్వలగుణున్ శుభలక్షణాంచితు శాంతు రామమహావిభున్.

ప్రతి.—చెలువుమీఱఁగన్ = బాగుగానసుట, మిత్రసంతతిచేతన్ = సూర్యతనయుఁడగుసుగ్రీవునిచేత, ప్రేరితుఁడు = ప్రేరేపింపఁబడినవాఁడు, ఔ

డుఁ = అగుచు, ఉజ్జ్వలతరాత్మముతోడన్ = ప్రకాశమానమైనహృదయముతో, కేసరిపుత్త్రుఁడు = కేసరియను పేరుగలవానికొడుకు, తద్వరమంత్రి = ఆ సుగ్రీవుని శ్రేష్ఠమంత్రి (హనుమంతుఁడు), గోపబాలకమూర్తిధారిన్ = రాజపుత్త్ర వేషమును ధరియించిన, హరిన్ = విష్ణువును, సుతోజ్జ్వలగుణున్ = స్తుతింపఁబడినసద్గుణములగలవానిని, శుభలక్ష్మణాంచితున్ = శుభకరుఁడైన లక్ష్మణునితోఁ గూడినవానిని, శాంతున్ = శాంతస్వభావముగలవానిని, రామమహావిభున్ = రాముఁడనుదొడ్డరాజును, ఇమ్ములన్ = లెస్సగా, భజించెను = సేవించెను.

తా. సుగ్రీవుఁడు పంపఁగా హనుమంతుఁడు లక్ష్మణస్వామితోఁ గూడి వచ్చిన విష్ణుమూర్తియొక్కనరావతార మైన శ్రీరాముని యొద్దికి వచ్చెను.

లక్ష్మ.—చెలువు = స్నేహము, మీఱఁగన్ = ఎక్కుడగునట్లు, మిత్త్రసంతతిచేతన్ = స్నేహబృందమువలన, ప్రేరితుఁడై చున్ = పురికొల్పఁబడినవాఁడై, ఉజ్జ్వలతరాత్మముతోడన్, తద్వరమంత్రి కేసరిపుత్త్రుఁడు - తత్ = ఆగోపాలుఁడను, మంత్రి కేసరి = అమాత్యశ్రేష్ఠుని, పుత్త్రుఁడు = లక్ష్మణకవి, ఇమ్ములన్ = రహస్యముగా, గోపబాలకమూర్తిధారిన్ = గోపాలబాలవేషమును, ధారిన్ = తాల్చినవానిని, హరిన్, సుతోజ్జ్వలగుణున్, శాంతున్, శుభలక్ష్మణాంచితున్ = శుభచిహ్నములు గలవానిని, రామమహావిభున్ - రామ = మనోహరమైన, మహా = విస్తారమైన, విభున్ = కాంతిగలవానిని, భజించెను = ప్రార్థించెను.

తా. లక్ష్మణకవి, అన్నిటికిని గోపాలస్వామియే యున్నాఁడని యాతనిని ధ్యానించె ననుట.

వ. అవ్విధంబున గోపాలబాలుం డగునమ్మహామూర్తి నాశ్రయించి తద్దివ్యనామధేయగుణవ్యాపారంబులు సుమిత్రసంతతిచేత వినినవాఁ డగుటంజేసి యచ్చెరువందుచు సురుచిరవిభవుం డగుహరికి శ్రీరామావనిపతికి నత్యంతహితత్వంబు నెఱప మద్భృత్యంబు ప్రకటం బగునట్లు చేసెదంగాక యను

చుఁ దత్కార్యంబునకుం దగినసంభాషణంబులు పలుకుచు
న్నంత నాలక్ష్మణాగ్రజున కమ్మరుద్ద్వారప్రేరణంబు సేసి నిజ
మాన్యక్షేత్రంబునందలి తలంపు గాఢం బైనఁ దద్వియో
గంబు సహింపక. 23

రాఘ.—అవ్విధంబునన్ = అట్లు, గోపాలబాలుం డగునమ్మహామూర్తిన్ = రాజకుమారరూపముధరించిన యావిరాట్స్వరూపమును (రాముని) ఆశ్రయించి = కొలిచి, తద్దివ్యనామధేయగుణంబులు = ఆరాముని పేరును జేసినఘనకార్యములును, సుమిత్రసంతతిచేతన్ = లక్ష్మణుని చేత, వినినవాఁడగుటం జేసి = వినియుండినకారణమున, అచ్చెరువందుచు = వింతపడుచు, సురుచిరవిభవుఁడు-సురుచి = మంచికాంతిగల, రవి = సూర్యునివలన, భవుఁడు = పుట్టినవాఁడు, అగువారికిన్ = అయినవానరుఁడగు సుగ్రీవునకు, శ్రీరామావనిపతికిన్ = శ్రీరామరాజునకును, అత్యంతహితత్వంబు = మిక్కిలియగుచెలిమి, నెఱపన్ = కావింప, మద్భృత్యంబు = నాపనివానితనము, ప్రకటంబగునట్లు = ప్రసిద్ధమగురీతిని, చేసెదంగాక = ఒనర్పవలయును, అనుచున్, తత్కార్యంబునకున్ = వారిద్దఱికిఁ జెలిమిసమకూర్చుటకు, తగినసంభాషణములు = ఉచితవాక్యములను, పలుకుచున్నంతన్ = ఆడుచుండఁగా, ఆలక్ష్మణాగ్రజునకున్ = రామునకు, మరుద్ద్వార = (చల్లని) గాలియొక్క, ప్రేరణంబునన్ జేసి = వీచుటచేత, నిజమాన్యక్షేత్రంబునందలి = పూజ్యయగుస్వభార్యయందలి, తలంపు = కోరిక, గాఢంబైనన్ = ఎక్కుడుకాఁగా, తద్వియోగంబు = ఆవిరహమును, సహింపక.

తా. హనుమంతుఁడు వారియొద్దకేగి లక్ష్మణస్వామి చెప్పఁగా రాముని వృత్తాంతమువిని సుగ్రీవునితో రామునకు సఖ్యము చేయవలయునని యత్నించుచుండఁగా రామునకు మలయవాయుప్రేరణమున సీతావిరహదుఃఖము భరింప శక్యముగాని దయ్యెను.

లక్ష్మ.—అవ్విధంబునన్ = పైనఁ జెప్పినట్లు, గోపాలబాలకుండు = గోపబాలవేషధారి, అగునమ్మహామూర్తిన్ = అయినయాగోపాలస్వామిని, ఆశ్ర

యించి, తత్ = ఆదేవుని, నామధేయము = పేరులను (సహస్రనామములను), గుణ = దయాదాక్షిణ్యములు, దుష్టనిగ్రహపాపనాశనాదులు, సుమిత్రసంతతి చేతన్ = స్నేహితులవలన, వినినవాఁడగుటంజేసి, అచ్చెరువంది, సురుచిరవిభవుండు = ప్రకటమైనయనేకవిభవములు కలవాఁడును, శ్రీరామావనిపతికిన్ - శ్రీ = లక్ష్మీవనితకును, అవని = భూమికిని, పతికిన్ = భర్తయగు, హరికిన్ = వెన్ననకు, అత్యంతహితత్వంబు మెఱపన్ = మిక్కిలిప్రియుఁడగుటకై, మద్భృత్యత్వంబు=నాదాస్యము, ప్రకటంబగునట్లు చేసెదంగాక, అనుచున్, తత్కర్మంబునకున్ = అట్లు చేయుటకు, తగినసంభాషణంబులు = అనుకూల వాక్యములు, పలుకుచున్నంతకున్ = మాటలాడుచుండఁగా, లక్ష్మణాగ్రజునకున్ = లక్ష్మణునకు, అన్మరుద్వాగ్ప్రేరణంబునంజేసి=ఆగోపాలదేవుని ప్రేరేపణవలన (మరుత్ + వన = దేవతాశ్రేష్ఠుఁడు), నిజమాన్యక్షేత్రంబునందలి=తన మాన్యపుఁబొలములపైఁగల, తలంపు=అభిలాషము, గాఢంబైనన్ = ఎక్కుడు కాఁగా, తద్వియోగంబున్ =ఆచేను తననుండి తొలఁగిపోవుటకు, సహింపక= భరింపలేక.

తా. విష్ణుమహిమ మిత్రులుచెప్పఁగా విని యాదేవుని సేవింపఁదగునని తత్కార్యంబు చేయుచుండ మాన్యము నాక్రాంతమైనవిచారము మనస్సున వృద్ధిఁ బొందెను.

మ. భాసురవాసనాన్వితము భవ్యము నుదారము నౌచు నీద పం
పాసరసీజజాతముఖమైత్రి జగంబును జల్లగాఁ దళం [ముం
బౌసుఖ మొందఁజేయుచును బో నను క్షేత్రము వాయఁ దాప
జేసి యలంచు నం చనిరయు ప్రియజసంతతి గోపరత్నమున్.

రాఘు.—— భాసురవాసనాన్వితము = సుగంధయుక్తమును, భవ్యము= శ్రేష్ఠము, ఉదారము = మహత్తరమునైనది, ఔచున్ = అగుచు, ఈద = చల్లనిగాలి, పంపాసరసీజజాత = పంపాసరస్సులోని పద్మములసముదాయము యొక్క, ముఖ = అగ్రమునందలి, మైత్రిన్ = కూడికవలన, జగంబును = తక్కినజీవకోటిని, చల్లఁగా, దళంబౌ = సాంద్రమైన, సుఖమున్ =సౌఖ్యమును, అందఁజేయుచున్ = పొందునట్లొనర్చుచు, ననున్ =నన్నుమాత్రము,

పో = అయ్యో, క్షేత్రమువాయఁగ = భార్యనుబోఁగొట్టుకొన్నకతనఁ, తాప ముంజేసి = తాపముకలిగినందున, అలంచుఁగ = బాధించుచున్నది, అంచుఁగ, గోపరత్నము = రాజశ్రేష్ఠుఁడు, శ్రీయజసంతతి = అజవంశమునఁబుట్టిన శ్రీ రాములు, అనియెఁగ = పలికెను.

తా. సుగంధముగల యాచల్లగాలి యెల్లజగంబును సుఖపెట్టునదియై నను సీతావియోగమున నున్ననన్ను బాధించుచున్న దని రాముఁడు తలంచెను.

లక్ష్మ.—నీద=నీదియే, యైన, పంపు = ఆజ్ఞ, భాసుర = ప్రకాశించు చున్న, వాసనాన్వితము = పూర్వజన్మవాసనాయుతమును, భవ్యము = శుభ ప్రదమును, ఉదారము = గొప్పదియు, ఔచుఁగ, ఆసరసీజజాతముఖమై = బ్రహ్మదేవుఁడు మొదలుకొని, త్రిజగంబును= మూఁడులోకములను, చల్లగాఁగ, పోయిగా, దళంబౌసుఖముఁగ = ఎక్కుడగుసుఖమును, అందఁజేయుచును, పో, ననుఁగ = నన్ను, క్షేత్రమువాయఁగ = భూమిపోఁగా, తాపముంజేసి యలంచుచుఁగ = దుఃఖమున శ్రమపెట్టుచున్నది, అంచుఁగ=ఇట్లుపలుకుచు, గోపరత్నముఁగ = గోపాలమంత్రికిరత్నము వంటివాఁడును, అజసంతతి = బ్రహ్మవంశస్థుఁడునగు లక్ష్మణకవి, అనియెఁగ.

తా. ఓస్వామీ నీదయ యెల్లలోకమును పిపీలికాది బ్రహ్మపర్యంత మును సుఖపెట్టునదియే కాని, మాన్యమును బోఁగొట్టుకొని తపించునన్ను బాధించుచున్నది యని లక్ష్మణకవి గోపాలదేవప్రార్థనము చేయుచు ననియెను.

వ. అట్లు పలుకుచు 25

క. పొందమరఁగ ససుమిత్రా
నందనవాతతనయుం డనఘుఁడు నగుచుఁ బెం
పొందెడు నయ్యజవంశ్యుఁ డ
మందత నిజకార్యసిద్ధి మదిని దలఁచుచుఁగ. 26

రాఘ.—పొందమరఁగన్ = సుగ్రీవునితో సఖ్యమైనపిమ్మట, ససుమిత్రానందనవాతతనయుండు = లక్ష్మణుఁడు హనుమంతులతోఁగూడినవాఁడు, అనఘుఁడు = పాపరహితుఁడు, అగుచున్, పెంపొందెడు = అతిశయించెడు, అయ్యాజవంశ్యుఁడు = అజునివంశ్యుఁడగు రాముఁడు, అమందతన్ = శీఘ్రముగ, నిజకార్యసిద్ధిన్ = తనయొక్కపని సిద్ధియగుటను, మదిని = ఆత్మలో, తలఁచుచున్ = యోచించుచు.

తా. సుగ్రీవునితో స్నేహము కలిగినపిమ్మట రాముఁడు సీతను మరలఁ బొందుటకై శీఘ్రప్రయత్నము చేయ యోచించెను.

లక్ష్మ.—పొందమరఁగన్ = స్నేహమొప్ప, సు+మిత్ర+ఆనంద-సు = యోగ్యులగు, మిత్ర = మిత్రులను, ఆనంద = సంతోషపఱచునట్టి, నవ+ఆతత+నయుండు-నవ = క్రొత్తదియగు, ఆతత = విశేషమగు, నయుండు = నీతిమార్గము గలవాఁడు, అనఘుఁడు, అగుచున్, పెంపొందెడు, అయ్యాజవంశ్యుఁడు = బ్రాహ్మణుఁడు, (లక్ష్మణకవి) అమందతన్ = వేగముగ, నిజకార్యసిద్ధిన్ = భూమిని మరలఁబొందుటను, మదిని, తలఁచుచున్ = తలంచుకొనుచు.

తా. లక్ష్మణకవి తనమాన్యము తనకు శీఘ్రకాలములో వచ్చు నుపాయము నాలోచించుచుండెను.

సీ. నియతి దప్పక వేడ్క నెరయంగ వసచారి
వరమంత్రి గురుమంత్రసరణి నొంది
తనక్షేత్ర మపహరించినవాని గెలిచి క్షే
త్రము వెండియుఁ గొనఁ జిత్తమునఁ దలఁచి
యింపుమీఱ మది లోహితవసుదేవజ
నిజభాగ్యనగతిఁ బూని నెమ్మి నెంత
నలమిత్రసంతతి కలసి మన్ననసేసి
సముచితసద్గోష్ఠి జరుపఁ దొడఁగె

గీ. దాన వాలి యాదిత్యసంతతిని మున్ను
స్వప్రియాభోగరాజ్యలక్ష్మీప్రముఖవి
ముఖత నొందించుటఁ దలంచి భూరికరుణ
హృదయుఁ డగుచు శ్రీరామావనీశ్వరుండు. 27

రాఘు.—నియతిన్ = వనవాసనియమమును, తప్పక = విడువక, వేడ్క = సంతసము, నెరయంగన్ = వృద్ధినొందునట్లు, వనచారి = వనచరులైన కోఁతులందు, వర = అగ్రగణ్యుఁడగు, సుగ్రీవుని, మంత్రి = ప్రగ్గడయగు హనుమంతుని, గురు = గొప్పదియగు, మంత్రసరణిన్ = ఆలోచనను, ఒంది = పొంది, తనక్షేత్రమున్ = తనభార్యను, అపహరించినవానిన్ = ఎత్తుకొనిపోయిన రాక్షసుని, గెలిచి = ఓడించి, క్షేత్రమున్ = పత్నిని, వెండియును = మరల, కొనఁగన్ = తీసికొనివచ్చుటకు, చిత్తమునఁదలఁచి = ఎంచి, ఇంపుమీఱన్, మదిన్, లోహిత = ఎఱ్ఱని, వసు = కిరణములుగల, దేవ = దేవుఁడగుసూర్యుని వలన, జ = పుట్టిన సుగ్రీవుని, ధ్యానగతిన్ = ధ్యానమార్గమున, పూని, నెమ్మిన్ = మైత్రితో, అంతన్, అలసుమిత్రసంతతిన్ = ఆసూర్యసుతుని, కలసి = చేరి, మన్ననసేసి = మన్నించి, సముచితసల్లాపిన్ = ఉచితసంభాషణము, జరుపఁ బోఁడఁగెన్ = చేయసాగెను. తాన = తానే, మున్ను = మునుపు, వాలి = వాలియనువానరుఁడు, ఆదిత్యసంతతిన్ = సుగ్రీవుని, స్వప్రియా = వాని ప్రియురాలిని, భోగ = ఐశ్వర్యమును, రాజ్యలక్ష్మీ = రాజ్యసంపదను, ప్రముఖ = మొదలగువానిని, విముఖతనొందించుటన్ = లేకుండఁజేయుటను, తలఁచి = ఎంచి, శ్రీరామావనీశ్వరుండు = శ్రీరామరాజు, భూరికరుణహృదయుం డగుచున్ = జాలిం బొంది.

తా. హనుమంతునివాక్యములపై సుగ్రీవునిసహాయమున సీత నపహరించి రావణుం గొట్టి సీతను మరలఁ దేఁదలఁచి సుగ్రీవునితోఁ బ్రసంగించుచు వాలి సుగ్రీవున కొనర్చిన యపకారముం దెలిసికొని జాలిచే.

లక్ష్మ.—నియతి దప్పక = తాను జేయుచున్న కరణీకము విడువకయే, వేడుక నెరయన్ = సంతోషము మీఱునట్లు, కవనచారు = కవనము చెప్పుటలో

తెలుఁగుకవులలో, వర=మిన్నయగు, మంత్రి=లక్ష్మణకవి, గురు=గురువుచెప్పిన, మంత్రసరణిఁబొంది = ఆలోచననుసరించి, తనక్షేత్రము= తనభూమిని, అపహరించినవానిన్ = ధర్మారావును, గెల్చి = జయించి, క్షేత్రమున్, కొనన్, చిత్తమునఁదలఁచి = భూమినిమరలఁ బుచ్చుకొనవలయు ననియెంచి, ఇంపు మీఱన్, మదిలో= తలంపులో, వసుదేవజని= వాసుదేవునియొక్క (గోపాలస్వామియొక్క), ధ్యానగతిన్ = ధ్యానమార్గమును, పూని = గ్రహించి, నెమ్మిన్, అంతన్, ఆలమిత్రసంతతిన్ = తనస్నేహితులందఱను, కలసి = కూడి, మన్ననసేసి, సముచితసద్గోష్ఠిన్ = ఇష్టాలాపములను, జరుపన్ = నడపుటకు, తొడఁగెన్ = ప్రారంభించెను, దానవాళి = రాక్షససమూహము, మున్ను = పూర్వము, ఆదిత్యసంతతిన్ = దేవతలను, స్వప్రియాభోగరాజ్యలక్ష్మీప్రముఖవిముఖతన్ ఒందించుట = భాగ్యలను భోగముల నధికారములను దొలఁగించివైచుటన్ను, తలఁచి= ఊహించి, శ్రీరామావనీశ్వరుండు = విష్ణువు, భూరికరుణాహృదయుండు = మిగులదయగలవాఁడు, అగుచున్.

తా. తనకరణీకమును జేయుచునే కవిత్వవిశారదుం డైనలక్ష్మణకవి దమ్మన యపహరించిన మాన్యమును మరలఁ గొనవలయునని విష్ణుధ్యానము చేయుచుండెను. దేవతలనందఱను రాక్షసులు కకావికలు చేసినపుడు విష్ణుమూర్తి దయగలవాఁడై.

సీ. ఆహారిశత్రుసంహారంబు గావించి
యాదిత్యసంతతి కపుడు మగుడ
రాజ్యభోగాదిసర్వవిభూతుల నొసంగె
దనని రూఢవరోక్తి దనర వాలి
మహనీయసాధ్వసమరణసంధానక
దుందుభిదారకతం దనర్చె
నమితఖలోగ్రమాయావిరాత్రించర
ప్రాణనాశము చేసి ఖ్యాతి వడసె

గీ. నతని తేజఃప్రతాపశౌర్యజవకీర్తి
బలమతిస్థితి ముఖ్యముల్ ప్రస్తుతింప
నలవియే లక్ష్మణాగ్రజ యనుచు నట్లు
మిత్రసంతతి వల్కఁ నర్మిలి నతండు. 28

రాఘ.—ఆహారిశత్రుసంహారంబుగావించి = ఆసుగ్రీవుని శత్రువును వధించి, ఆదిత్యసంతతికిన్ = సుగ్రీవునకు, అపుడు = ఆసమయమున, మగుడన్ = మరల, రాజ్యభోగాదిసర్వవిభూతులన్ = పోయినరాజ్యము మొదలైన యైశ్వర్యములను, ఒసంగెదనని = ఇచ్చెదనని, రాఘవరోక్తినరన్ = అగ్నిసాక్షిగాఁ బ్రమాణముచేసి, వాలి, మహనీయ = పెద్దదియగు, సాధు = యోగ్యమైన, అసమ = సాటిలేని, రణ = యుద్ధమును, సంధానక = కూరుచునట్టి, దుందుభి = దుందుభియను రాక్షసుని, దారకతన్ = ఖండించుటను, తనర్చెన్ = ఒప్పెను, అమితఖలోగ్రమాయావి-అమిత = విస్తారమైన, ఖల = దుర్మార్గుఁడైన, ఉగ్రమాయావి = పెద్దమాయకాఁడు, (అగు) రాత్రించరప్రాణనాశముచేసి = రాక్షసునిజంపి, ఖ్యాతివడసెన్ = ప్రఖ్యాతిని సంపాదించెను, లక్ష్మణాగ్రజ = శ్రీరామా, అతని = మాయన్నయైన వాలియొక్క, తేజః ప్రతాప...ముఖ్యముల్ = శౌర్యవీర్యబలకులబుద్ధివిశేషములను, ప్రస్తుతింపన్ = పొగడుటకు, అలవియె = శక్యమా, అనుచు = ఇట్లని, మిత్రసంతతి = సుగ్రీవుఁడు, పల్కన్ = చెప్పఁగా, అర్మిలిన్ = ప్రేమతో, అతండు = శ్రీరాముఁడు.

తా. రాముఁడు సుగ్రీవునితో "వాలింజంపి నీకు రాజ్యము మొదలైన యైశ్వర్యముల నిచ్చెద" నని ప్రమాణము చేసెను. దుందుభికాయమును మీటెను. ఆవాలి బలపరాక్రమాదుల నెంచ శక్యముగా దని సుగ్రీవుఁడు రామునితోఁ జెప్పెను. రామునకుఁ బ్రేమగలిగెను.

లక్ష్మ.—ఆహారి = విష్ణుదేవుఁడు, శత్రునాశనము కావించి, రాక్షసులనుజంపి, ఆదిత్యసంతతికిన్ = దేవతలకు, అపుడు, మగుడన్, రాజ్యభోగాది సర్వవిభూతుల, నొసంగెదనని, రాఘవరోక్తిన్ = నిశ్చయమైనవరము

నిచ్చుటచే, తనరన్, వాలి = ప్రవేశించి, మహనీయ = పెద్ద, సాధ్వస = భీతిని, మరణ = చావును, సంధ = కూర్చునట్టి, ఆనకదుందుభి = వసుదేవునికి, కారకతన్ = కుమారుఁడగు గోపబాలుఁడగుటను, తనర్చున్ = ఒనరించెను. అమిత = మిక్కుటమగు, ఖల = దుష్టులను, మాయావి = మోసగాండ్రను, (అయిన) రాత్రించర = రాక్షసుల, ప్రాణనాశముచేసి = వధయొనర్చి, ఖ్యాతివడసెన్ = ప్రసిద్ధుఁడయ్యెను. లక్ష్మణాగ్రజ = లక్ష్మణకవీ! అతనితేజఃప్రతాప...ముఖ్యముల్ = బలపరాక్రమాదులు, ప్రస్తుతింపనలవియె = పొగడఁదరమా, అనుచున్ = అట్లు, మిత్రసంతతి = స్నేహబృందము, పల్కన్ = చెప్పఁగా, అర్మిలిన్ = మక్కువచేత, అతఁడు = లక్ష్మణకవి.

తా. లక్ష్మణకవితో నతనిస్నేహితులు, "దేవతలకు విరోధులగురాక్షసులను జంపి దేవతలను రక్షించుకొఱకు వసుదేవునకుఁ గృష్ణుఁడనునామమునఁ జనించిన గోపాలదేవుని పొగడుట శక్యమా?" అని చెప్పిరి. అతఁడు ప్రీతుఁడయ్యెను.

క. అతని మనస్థితసంశయ
  సృతి తనుభావం బెలర్పఁ జేయుచు లరుమా
  పతి మెచ్చఁగఁ దత్ప్రత్యయ
  మతివిశదమ్ముగ నెఱప సమాహితుఁ డగుచున్. 29

రాఘ.—అతని = సుగ్రీవుని, మనస్థిత = మనస్సులోనున్న, సంశయ = సందేహము, సృతి = జాఱిపోవుట, తనుభావంబెలర్పన్ = సన్నగిలునట్లు, చేయుచున్, అల+రుమాపతి = ఆరుమయనుదాని పెనిమిటి (సుగ్రీవుఁడు), మెచ్చఁగన్ = మెచ్చునట్టులు, తత్ప్రత్యయము = ఆతనినమ్మకము, అతివిశదమ్ముగన్ = మిగులస్పష్టముగ నుండునటుల, నెఱపన్ = ప్రసరింపఁజేయుటకు, సమాహితుఁ డగుచున్ = అంగీకరించినవాఁడై.

తా. రాజపుత్రుఁడైన యారాముఁడు వాలియంతవాని నెట్లు జయించునా యనిసందేహించు సుగ్రీవునకు నమ్మకము కలుగునట్లుగ నాతఁడు చెప్పినపనిఁ జేయుటకు రాముఁడు సంసిద్ధుఁ డయ్యెను.

లక్ష్మ.—ఆతనిమనస్స్థిత సంశయస్మృతి = లక్ష్మణునకవిద్యొక్క సందేహము, తనుభావం బెలర్పఁజేయుచున్ = స్వల్పమగునట్లు ప్రకటనచేయుచు, అలరు + మాపతి = ఒప్పునట్టి లక్ష్మీపతి (విష్ణువు), మెచ్చఁగన్ = మెచ్చునట్లు, తత్ప్రత్యయము = అజ్ఞానము, అతివిశదమ్ముగన్ = ఎక్కుడు నిర్మలముగా, నెరపన్ = ప్రకటనచేయుటకు, సమాహితుఁడు = సమాధానముగలవాఁడు, అగుచున్.

తా. విష్ణుదేవుఁ డింతమహాత్ముఁడా యనుసంశయము తీఱి లక్ష్మణునకవి మెచ్చునట్లుగా నతనికి గోపాలస్వామి జ్ఞానాభివృద్ధిని గలిగించుటకై సమాహితుఁ డయ్యెను.

క. వాలిహరి మున్నమర హిత
లీలలు వర్తిల్లఁ గడుబలిమిఁ గూల్చినది
వ్యాళిరిపుని కాయము మురి
వీలఁగఁ బడియె న్నగంబువిధమునఁ దనరన్. 30

రాఘ.—వాలిహరి = వాలియనువానరము, మున్ను = ముందు, అమరన్ = ఒప్పునట్లు, హితలీలలు = ఇష్టము లగుక్రియలు, వర్తిల్లన్ = జరుపఁగా, కడుబలిమిన్ = మిక్కిలిబలముతో, గూల్చిన = కొట్టిన, దివ్యాళిరిపుని - దివ్యాళి = దేవతాసమూహమునకు, రిపుని = విరోధియగు దుందుభియొక్క, కాయము = కళేబరము, మురివీలఁగన్ = గర్వము చితికిపోవునట్లు, నగంబువిధమునన్ = పర్వతమువలె, బడియెన్ = కూలెను.

తా. వాలి సుగ్రీవునితో నిష్టముగానున్న దినములలో దుందుభి యను రక్కసుని జంపిన నతని దేహము పర్వతసమానమై నేలఁ గూలెను.

లక్ష్మ.—వాలి - ప్రవేశించి, హరి=విష్ణువు, మున్ను = పూర్వకాలమున, అమరహితలీలలు = దేవతలకిష్టమైన విలాసములు, వర్తిల్లన్ = నడుపఁగా, కడుబలిమిన్ = మిక్కుటమైన బలముచే, గూల్చినదివ్యాళిరిపుని కాయము - గూల్చిన = పడఁగొట్టిన, దివ్యాళిరిపుకాయము = దేవతలకుశత్రువులగు రాక్షససంఘము,

నగంబువిధంబునన్ = కొండవలె, తనరన్ = ప్రకాశింపఁగా, మురి = గర్వము, వీలఁగఁబడియెన్ = ముక్కలగునట్లు పడియెను.

తా. పూర్వము దేవతలకు హితము చేయుంతలంపుతో బలిమిని రాక్షసులను సంహరించిన వారిదేహములు కొండవలె గుట్టపడియెను.

వ. అప్పు డాశ్రితవాంఛితార్థకృత ప్రయత్నుం డగు శ్రీ
రామావనీవిభుండు. 31

రాఘు.—అప్పుడు = తర్వాత, ఆశ్రిత = ఆశ్రయించిన, సుగ్రీవునియొక్క, వాంఛితార్థ = కోరఁబడిన దుందుభికళేబరమును గదల్పుటయందు, కృత = చేయఁబడిన, ప్రయత్నుండగున్ = యత్నముకలవాఁడై, శ్రీరామావనీవిభుండు = శ్రీరాములు.

తా. సుగ్రీవుఁడు, పర్వతమువలె నున్నదుందుభికళేబరమును గదలింపుమని రామునిం గోరఁగ నందు కతండు సమ్మతించి.

లక్ష్మి.—అప్పుడు, ఆశ్రితవాంఛితార్థకృత ప్రయత్నుండు = ఆశ్రితుల కోర్కులను దీర్చుటకై సిద్ధుఁడైయున్న, శ్రీరామావనీవిభుండు = లక్ష్మీపతి.

తా. సులభము.

క. క్రందుకొన మహిమ మూనక
దుందుభికాయంబు ధరముతో సరియై డా
లొంద ధృతి జనించి విది
ర్చెం దూరంబుగన కాలిప్రేలన్ లీలన్. 32

రాఘు.—మహిమ = మహత్త్వ, క్రందుకొనన్ = ప్రచురపడఁగా, మానక = విడువక, దుందుభికాయంబు = దుందుభిశరీరము, ధరముతో సరియై = పర్వతోపమానమై, డాలొందన్ = అతిశయింపఁగా, ధృతి = ధైర్యము, జనించి = ఉత్పన్నమై, లీలన్ = విలాసముచేతనే, కాలిప్రేలన్ = పాదాంగుష్ఠముతో, దూరంబుగన్ = దూరముగాఁబోయి పడునట్లు, విదర్చెన్ = మీటెను.

తా. ఆరాముఁడు దుందుభికాయమును కాలిబొట్టనవ్రేలితో దూరముగాఁ బోయి పడునట్లు మీటెను.

లక్ష్మ.—మహిమము = సామర్థ్యము, క్రందుకొనన్ = వ్యాపింపఁగా, ఆనకదుందుభికిన్ = వసుదేవునకు, ఆయంబుధరముతో = ఆనీలమేఘముతో, సరియై=పోలిన, డాలొందన్ = కాంతియతిశయింపఁగా, ధృతిన్, జనించి= పుట్టి, లీలన్=విలాసముచేత, వ్రేలన్=గొల్లలను, దూరంబు = మిక్కిలి, కన కాలిన్ = ధనరాశిచేత, విదిర్చెన్.

తా. వసుదేవునకు నీలమేఘశ్యాముఁడైన కుమారుఁడై జన్మించి,గోప కులలో గొప్పవాఁడై ప్రసిద్ధినొందెను.

వ. మఱియును.

క. ధృతి సతతాలంబుల చి
త్రతమపలాశులను జేగ దనరినవాజిన్
దితతం జెందఁగఁ జేసెన్
శ్రితహితకారికృతి మఱియుఁ జేయఁ దలఁచుచున్. 33

రాఘ.—ధృతిన్=ధైర్యముతో, చిత్రతమపలాశులను, చిత్రతమ = మిక్కిలి చిత్రములగు, పలాశులను = ఆకులుగలవానిని, సత=సప్త, తాలంబు లన్=తాళవృక్షములను (ఏడుతాటిచెట్లను), జేగన్=బలిమిచే, తనరి=ఒప్పిన, వాజిన్=బాణముచేత, దితతన్ = ఖండింపఁబడుటను, చెందఁగన్ = చెందు నట్లు, చేసెను. శ్రితహితకారికృతిన్ - శ్రిత = ఆశ్రయించిన సుగ్రీవునకు, హితకారి = హితముచేయు, కృతిన్=పనిని, మఱియును, చేయఁ దలఁచు చున్ = ఒనర్పఁ గడఁగినవాఁడై.

తా. సప్తతాళముల నొక్కబాణమునఁ గూల్చెను. మఱియు సుగ్రీ వునకు హితము చేయఁదలఁచి రాముఁడు. (అనఁగా వాలిని సంహరింపఁ బొంది యనుట.)

లక్ష్మ.——ధృతిన్, సతతాలంబులన్-సతత=ఎడతెగని, ఆలంబులన్ = యుద్ధములందు, (ఈసతతాలంబులను సమాసము విచార్యము) చిత్రతమపలాశులను = ఆశ్చర్యకరులగు రాక్షసులను, చేగదన్ = చేతనున్నగదతోను, అరిన = చక్రముతోను, వాజిన్ = బాణముచేతన్, "వాజీఖగశరాశ్వేషు" నిఘంటువు. దితతన్ = నఱకఁబడుటను, చెందఁగన్, చేసెన్, శ్రితహితకారికృతిన్ = ఆశ్రయించినవారి కిష్టములైనపనులను, మఱియున్=ఇంకను, చేయఁదలఁచుచున్ = ఒనర్పఁబూనినవాఁడై.

తా. ఎడతెగనియుద్ధములందు రాక్షసులను సంహరించి యాశ్రితులను రక్షించుటకై యత్నించిన విష్ణుమూర్తి.

సీ. అని కలయ బహూక్తులను మిత్రసంతతి
హాలి సాగించిన యాదిబుద్ధి
శిష్టరక్షణదుష్టశిక్షణుఁ డతఁ డని
దృష్టికి నలరుపూప్రియుఁడు వాలి
యొకరీతిఁ దోఁప మైత్రికి దండ మును బెట్టి
రతిన యమ్ము ననుప రవిభవాళి
నడిచి నాహతికిఁ దోడగు మటంచు నొనర్చు
నతనియానతికి నాహరియుఁ బొంగి

గీ. తనబల మతనివశముగఁ దనరఁ జేయఁ
దన్మహామంత్రి కేసరితనయుఁ డప్పు
డీశునమ్మిక యుంగరం బింపుగఁ గొని
ధర్మనామకుకడ కేగఁ దలఁచి వెడలె. 34

రాఘ.——అని=యుద్ధము, కలయన్ = మొగియుటకు, హాళిన్ =సంతోషముచే, మిత్రసంతతి=సుగ్రీవుఁడు, బహూక్తులను = పెక్కువాక్యములను, సాగించినను = మాటలాడఁగా (పలుకఁగా), ఆదిబుద్ధిన్ = మొదటిదైన సుగ్రీ

వుని రక్షించెడు తలంపుతో, శిష్టరక్షణ దుష్టశిక్షణుండు = సన్మార్గులను రక్షించుటకును, దుర్మార్గులను శిక్షించుటకును బూనినవాఁడు, అతఁడు = ఆరాముఁడు, అనిన్ = యుద్ధమున, దృష్టికిన్ = తనచూపునకు, అలరుచూపతి = సుగ్రీవుఁడును, వాలియుం = వాలియును నతఁడును, ఒకరీతిన్ = ఒక్కమాదిరిగానె, తోఁపన్ = కనఁబడఁగా, మైత్రికిన్ = మిత్రునికొడుకు మైత్రి (మిత్రుఁడు = సూర్యుఁడు, వానికొడుకు) సుగ్రీవునికి, మును = ముందుగా, దండ = పూలదండను, వెట్టి = మెడలో వైచి, రతిన్ = వేడుకచేతను, అమ్మున్ = బాణమును, అనుపన్ = పంపఁగా విడువఁగా), రవిభవాలిన్ - రవిభ = సూర్యునివలెఁ గాంతిగల, వాలిన్ = వాలిని (పికపక్షముగ, రవిభవ = సుగ్రీవునకు, (అలిన్ = అనుదానిని) రలలక భేదము చెప్పి, అనిన్ - అనిపలికి విరోధియగు వాలిని), అడిచి = కొట్టి, సంహరించి, నాపతికిన్ = నా ప్రభువైన సుగ్రీవునకు, తోడు = సాయము, అగుము = కమ్ము, ఒనర్చు = చేయుమనట్టి, ఆకనియానతికిన్ - ఆకని = ఆహనుమంతుని, ఆనతికిన్ = ఆనమస్కారమునకు, ఆహరి = సుగ్రీవుఁడు, పొంగి, తన బలము = తనసేనను, అతనివశముగన్ = ఆహనుమంతుని వశమందుండునట్లు, చేయన్ = చేయఁగా, తన్మహామంత్రి = సుగ్రీవుని పెద్దమంత్రియగు, కేసరిపుత్రుండు = ఆంజనేయుండు, అప్డు = ఆసమయమున, గీతనమ్మికయుంగరంబు = తననాథుని నమ్మించెడు ఉంగరమును, కాని = శ్రీరాముఁడీయఁగాఁ బుచ్చుకొని, ధర్మనామకకకుబున్ - ధర్మనామకు = ధర్ముఁడను పేరుగల యముని, కకుబున్ = దిక్కునకు (దక్షిణమునకు), ఏగఁదలఁచి = పోఁదలఁచి, వెడలెన్ = బైలుదేరెను.

తా. రాముఁడు సుగ్రీవుని వాలితో యుద్ధమునకుఁ బంపెను గాని వారిద్దఱిలో సుగ్రీవుఁడెవ్వఁడో వాలియెవ్వఁడో తెలిసికొనలేక సుగ్రీవుని మెడలో నొకపువ్వులదండ వైచెను. పిమ్మట వాలిని బాణమేసి కూల్చెను. హనుమంతుఁడు సుగ్రీవునిరక్షింపుమని రాముని గోరెను. సుగ్రీవుఁడు తనసేనను హనుమంతుని వెంట నిచ్చెను. రాముఁడు సీత కానవాలుగాఁజూపుమని హనుమంతుని కొకయుంగర మిచ్చెను. అతఁడు దక్షిణదిశకు బైలుదేరెను.

లక్ష్మ.—అని (స్నేహితులు) చెప్పి, కలయన్ = కూడఁగా, మిత్ర సంతతి=స్నేహబృందము, బహూక్తులను = అనేకవాక్యములను, హర్షిన్ = సంతోషముతో, సాగింపఁగన్ = నడుపఁగా, ఆదిబుద్ధిన్ = మొదటిబుద్ధిచే, శిష్టరక్షణ దుష్టశిక్షణుఁడు, అతఁడని = విష్ణుమూర్తియని, దృష్టికిన్ = జ్ఞాననేత్రమునకు, అలరు = ప్రకాశించునట్టి, సుప్రియుఁడు= లక్ష్మికి హితుఁడు, వాలి = హృదయమున ప్రవేశించి, ఒకరీతిఁదోఁపన్ = ఒక్కరీతిగాఁ గోచరింపఁగా, మైత్రికిన్ = స్నేహముకొఱకు, దండము = నమస్కారమును, పెట్టిరి = చేసిరి. అతినయమ్మునను = మిగుల నీతిచేత, పరవిభవాళిన్ = శత్రువైభవములను, అడిచి = కొట్టి, నాపతికిన్ = నాప్రభువునకు, తోడగుము= తోడ్పడుము. అటంచున్ = అనుచు, ఒనర్చునతనిసెయానతికిన్ = చేసినవాని యా నమస్కారమునకు, శ్రీహరి = విష్ణుదేవుఁడు, హాంగి = ఉప్పొంగి, తనబలము=తన సామర్థ్యమును, అతనివశముగఁ జేయన్ = లక్ష్మణకవికీయఁగా, తన్మహామంత్రికేసరితనయుఁడు=ఆయమాత్యపుత్త్రుఁడు (లక్ష్మణకవి), అపుడు= అప్పుడు, ఈశునమ్మికయున్ = ఈశ్వరుని నమ్మకమును, కరంబింపుగఁగొని = మిగుల హితముగ నవలంబించి, ధర్మధామునకడకున్ = ధర్మరావునొద్దకు, వీగఁదలఁచి విడలెన్ = వెళ్లుటకై యెంచి పయనమయ్యెను.

తా. స్నేహితులు చెప్పిన మాటలవలన విష్ణువుప్రత్యక్షుఁడనినమ్మి సంతసించి తనకా దేవుఁడిచ్చిన బుద్ధిచేత పునఃపునః ప్రణామములు చేయుచుండ విష్ణువు తనయొక్క శక్తి నాతని హృదయమునఁ బ్రవేశపెట్టెను. ఆబలముచే లక్ష్మణకవి ధర్మన్నగారియొద్దకి బైలుదేఱెను.

క. సముదితనలశేజరుచికత
కమథితనిష్కల్మషోదకవిజృంభితశా
లిమనోజ్ఞక్షేత్రవిశా
లమగుశరత్కాల ముజ్జ్వలంబై తోఁచెన్. 35

ఈపద్యము శరదృతువర్ణనము.

టీ. సముదిత = ఉదయించిన, కలశజ = అగస్త్యుని, రుచి= కాంతి యనెడు, కతక = చిల్లగింజచే, మథిత = మర్దింపఁబడినదియై, నిష్కల్మష= స్వచ్ఛమైన, ఉదక = నీటియందు, విజృంభిత=వ్యాపించిన, శాలి=వరిచేలచే, మనోజ్ఞ = సుందరమగు, క్షేత్ర = మడులచే, విశాలమగు = విరివియైన, శరత్కాలము=శరదృతువు (వర్షరుతువు తర్వాతి ఋతువు), ఉజ్జ్వలంబై=ప్రకాశమానమై, తోఁచెన్ = కన్పట్టెను.

తా. వర్షకాలమునఁగా నీరంతయుఁ గలఁగియుండును. వర్షర్తువు దాఁటునప్పటి కగస్త్యోదయమగును. ఆయగస్త్యుని కాంతి యనెడు మడ్డినీరు విఱుగఁదీయుఁ జిల్లగింజచే (ఇందుగుగింజ) వరిచేలమళ్ళలోని నీరంతయుఁ దేఱిస్వచ్ఛమైయుండె ననుట. (రెండుపక్షముల సమానము.)

వ. అట్టియెడ.

గీ. బహులహరివాహినులు సప్రభావమునను
హత్తె నప్పతి నుత్కలికాప్తి దేర
హంససంతతి ఘనమార్గ మంతఁ దెల్పె
నయగతుల్ జూప వానరాలి యటువోవ. 36

రాఘ.—బహుల= విస్తారములగు, హరివాహినులు = మర్కటసైన్యములు, సప్రభావమునన్ =వినయముతో, ఉత్కలికాప్తిదేరన్ = సంతోషయుక్తముగ, అప్పతిన్ =ఆయధిపుఁడగు సుగ్రీవుని, హత్తెన్ =చేరెను. హంససంతతి = సుగ్రీవుఁడు (హంస+సూర్యుని, సంతతి = సంతానము), ఘనమార్గము = గొప్పమార్గమును, అంతన్ = అపుడు, తెల్పెనయ = తెలిపినాఁడయ్యా. (తెల్పెన్+అ+అ= తెల్పెనయ" అనిచెప్పుటకంటె, అయ-అయ్య యొక్కరూపముగా గ్రహించుటుచితము.) వానరాలి=కపిసేన, అటువోవన్= ఆవైపునకుఁ బోవుటకు, గతుల్ = మార్గములు, చూపెన్ = కనఁబఱచెను.

తా. ఈమార్గమున నిట్టిట్టు వెళ్లుఁడని కపిసేనకు సుగ్రీవుఁడు మార్గములు తెల్పెను.

లక్ష్మ.—బహుల=అధికమగు, లహరి = తరంగములుగల, వాహినులు= నదులు, నమ్రభావమునను=తగ్గినవగుటచేత, ఉత్కలికాప్తి= సంతోషప్రాప్తి, తేరన్ = అతిశయింపఁగా, అప్పతిన్ = సముద్రమును, పొత్తెన్ =కలసెను. వాన = వర్షము, రాలి=పడి, అటువోవన్ = అట్లుపోఁగా, హంససంతతి = హంసలగుంపు, ఘనమార్గము=ఆకాశము, అంత=అంతయును, తెల్పనయన్ = తెలుపెక్కునట్లు, గతుల్ = తమనడకలను, చూపెను=చూపించెను.

తా. పెద్దతరంగములు గల నదులన్నియుఁ మెల్లగ సముద్రములోఁ బడియెను. వానలు తగ్గఁగానె హంసలు వివిధగతులతో నాకాశమునందు నిండినవి.

సీ. అలమహానీలఘనానీక మడరెన
నంతమందున నలరారె శ్వేత
తారర్క్షపతిసుకరోరుద్యుతుల్ పృథు
నలకుముదస్ఫుటవిలసనములు
పటుచక్రమేఘపుష్పగవయస్వనములు
సుముఖగజర్షభప్రమదలీల
లున్నతోహారశరభోన్మేష లుదధిము
ఖార్కగవాక్షవిహారకృతులు
గీ. పనసనవ్యశోభారంభభవ్యగతులు
ప్రబలె నాసత్యధర్మజరాజరాజ
తనుభవసుబాహువిజయయాత్రలు దనర్చె
నాశరదోద్యోగ మతివిస్మయంబు మెఱయ. 37

రాఘ.—అల=ఆ, మహాత్ = గొప్పవాఁడైన, నీల=నీలునిచేత, ఘన= మిక్కుటమైన, అనీకము = కపిసేన, అడరెన్=ఒప్పెను. అనంతమందున్= భూమియందు, శ్వేత, తార, ఋక్షపతి=జాంబవంతుఁడు, సుకర=సుకరుఁడు, వీరియొక్క, ఉరుద్యుతుల్ = విభవములు, అలరారెన్=ఒప్పెను, పృథు = గొప్పవారైన, నల = నలుని, కుముద=కుముదుని, స్ఫుటవికసనములు=ప్రకట

వికాసములు, పటు=విస్తారమైన, చక్ర, మేఘపుష్ప, గవయముల, స్వనములు=ధ్వనులును, సుముఖ-గజ-ఋషభుల-ప్రమదలీలలు = సంతోషయుక్తములైన విలాసములును, ఉన్మనోహార = మిగులఁ జక్కనివాఁడగు, శరభ = శరభుని యొక్క, ఉన్మేషలు = వికాసములును, దధిముఖ, అగ్గ=గవాక్షుల, విహార కృతులు = విహారములును (ఆటలనుట), పనస = పనసుఁడను వానరుని, నవ్య శోభ = నూతనశోభయు, రంభ=రంభుని, భవ్యగతులు = మంచినడకలు, ప్రబలెన్=వచ్చెను. నాసత్యజ=అశ్వినీదేవతలయంశమున జన్మించినమైందద్వి విదుల, ధర్మజ = యమపుత్రుఁడైన వినతుని, రాజరాజతనుభవ= కుబేరపుత్రుఁ డగు గంధమాదనునియు, సుబాహు-విజయులయు, యాత్రలు=పయనములు, తనర్చెన్ = ఒప్పెను, ఎపుడు ! ఆశరదుద్యోగము = ఆశరత్కాలముయొక్క సంభవము, అతివిస్మయంబు మెఱయన్=అత్యద్భుతము నొందించుచుండఁగా.

తా. శరత్కాలము రాఁగానే నీల శ్వేత తార జాంబవ త్సుశర నల కుముద శక్ర మేఘపుష్ప గవయ గంధమాదన మైంద ద్వివిద పనస సుబాహులు మఱియుంగల కపిసేనలు బైలుదేరెను.

లక్ష్మి.—అల, మహానీల = మిగులనల్లని, ఘనానీకము=మబ్బులగుంపు, అనంతమునందున్=ఆకాశమార్గమున, అడగెన్ = హ్రాసించెను. పృథు=గొప్ప వియగు, నల=పద్మములు, కుముద=కలువలు, వీనియొక్క, స్ఫుటవికసనములు= ప్రకాశములు, పటు=దృఢమైన, చక్ర = చక్రవాకములు, మేఘపుష్పగ=జల ములలోనుండెడునట్టి (మేఘపుష్పము = నీరు, గ=దానింబొందియుండునవి), వయః=పక్షులయొక్క, స్వనములు=కూఁతలు "ఖగ బాల్యాదినోర్వయః" నిఘంటువు. సుముఖ=మంచిముఖములుగల, గజ=ఏనుఁగుల. ఋషభ=ఎద్దుల యొక్క, ప్రమదలీలలు=సంతోషాతిశయములు, ఉన్మనోహార=అత్యంతసుందర మగు, శరభ=ఎనిమిదికాళ్ల మృగముల, ఉన్మేషలు=వికాసలును, దధి=సరళాది ధూపములయొక్క (సూర్యునికిరణములయొక్క), గవాక్ష = కిటికీలలోనుండి,

విహారకృతులు = విహారచేష్టలును, పనస=పనసచెట్లు, నవ్యశోభ = క్రొత్తచెలువునకయిన, ఆరంభ = ప్రారంభముయొక్క, భవ్య = చక్కని, గతులు = రీతులు, ప్రబలెను = విజృంభించెను, సత్యధర్మ = సత్యధర్మములవలన, జ = పుట్టిన, రా = సంపదలచే, జ = జయించునట్టి, రాజతనుభవ = రాజపుత్రుల, సుబాహు = భుజములచేత, విజయయాత్రలు = విజయప్రయాణములు, తనర్చెన్ = ఒప్పెను.

తా. వర్షములవలన సకలజంతువులకు నానందము గలిగెను. కలువలు తామరలు వికసించెను. చక్రవాకము జలపక్షులు చెలరేఁగెను, వృక్షాదులు గుబురుకొనియెను, రాజులు యుద్ధయాత్రలకు వెడలిరి.

వ. అట్లు వెడలి. 38

క. అంగదహరిముఖ్యబలము
ముంగలయై నడువ నవ్విభునిప్రేరణను
ప్పొంగుచుఁ జనియె నతఁడు ధృతి
సంగతి నల్లన రసాత్మసంతతిఁ జూడన్. 39

రాఘ.—అంగద = అంగదుఁడను, హరి = వానరుఁడు (అంగదుఁడు వాలికొడుకు), ముఖ్య = నాయకుఁడుగాఁగల, బలము = సేన, ముంగలయైనడువన్ = ముందునడచుచుండఁగా, అవ్విభునిప్రేరణన్ = ఆ సేనాపతి ప్రోత్సాహముచే, ఉప్పొంగుచున్ = ఉల్లాసమునొందుచు, అతఁడు = హనుమంతుఁడు, ధృతిసంగతిన్ = ధైర్యసంబంధమున, అల్లన = మెల్లఁగా, రసాత్మసంతతిన్ = భూపుత్రియైన సీతను, చూడన్ = చూచుటకు, (రసా+భూమి, సంతతి = బిడ్డ.

తా. అంగదుఁడు సేనాపతిగా ముందు నడువ బలముతో వెడలి యాంజనేయుఁడు సీతను వెదకఁ దలఁచెను.

లక్ష్మ.—అంగదన్ = అపదచేత, హరి=భగవంతునియొక్క, ముఖ్యబలము = ముఖ్యశక్తి, ముంగలయైనడువన్ =తనకుముందు నడచుచుండఁగా,

అవ్విభుని ప్రేరణంబునన్ = ఆ దైవప్రోత్సాహముచేతనే, ఉప్పొంగుచున్, అతఁడు = లక్ష్మణకవి, ధృతిసంగతిన్ = ధైర్యవంతుఁడై, అల్ల = ఆ, నరసాత్మసంతతిన్ = నరసయ్యమ్మగారి కుమారుఁడైన ధర్మారావును, చూడన్ = చూచుటకు.

తా. భగవంతుని ప్రేరణచే ధైర్యముగా లక్ష్మణకవి దమ్మన్నయొద్దికి బయనమయ్యెను.

చ. అరుగుచుఁ ద్రోవలో నగవనాదుల నెల్లెడ నిండుగాఁగ భా
సురరస మొప్పుచుండుసరసుల్ గలచోటుల నూళ్లఁబోళ్లస
త్వరగతి డాయుచుం జనుచుస్వాంతములోనరసాత్మసూతినే
వరుస నిఁకెప్డుగాంతు నొగి వచ్చినకార్యము వే ఫలింపఁగన్.

రాఘ.—అరుగుచున్ = పోవుచు, త్రోవలో = మార్గమధ్యమున, నగవనాదులన్ = పర్వతములును వనములు మున్నగువానిని, ఎల్లెడన్ = ప్రతిస్థలమున, నిండుగాఁగన్ = మిక్కిలిగా, భాసుర = స్వచ్ఛమైన, రసము = నీరు, ఒప్పుచుండు సరసుల్ = కలిగియుండిన కోనేరులు, గలచోటులన్ = ఉన్నతావులలో, ఊళ్లన్ = గ్రామములను, పోళ్లన్ = కొండపొదులను, పొలములను సత్వరగతిన్ = వేగముగ, డాయుచున్ = చేరుచు, చనుచు = అవలఁబోవుచు, స్వాంతములోనన్ = మనస్సునందు, రసాత్మసూతిన్ = భూపుత్రిని, వివరుసన్ = విలాగున, ఇఁక, ఎప్డు = ఎప్పుడు, నొగిన్ = క్రమముగ, వచ్చినకార్యము = నేనేపనికైవచ్చితినో యాపని, వేన్ = శీఘ్రముగా, ఫలింపఁగన్ = నెఱవేఱఁగా, కాంతును = చూచెదనో.

తా. మార్గమునఁ దగిలిన గ్రామములు చేలు తటాకములు మొదలైనవి చేరుచుఁ బాయుచు నడచుచు ఎట్లు సీతను గాంతును, ఎప్పుడు నాపని నెఱవేఱు నని యాంజనేయుఁడు తలపోయుచుండెను.

లక్ష్మ.—అరుగుచున్ = వెళ్లుచు, త్రోవలోనన్ = మార్గములో, కవనాదులన్ = కవిత్వము మున్నగువానియందు, ఎల్లెడన్ = అన్నితావులను, నిండుగాఁగ = సమృద్ధిగా, భాసురరసము = శృంగారాది కవిత్వరసము, ఒప్పుచుండు = కలిగియుండు, సరసుల్ = రసజ్ఞులు, కలచోటులన్ =

కలిగిన తావులందు, ఊళ్లఁబోళ్లన్ = ఊళ్లుపోళ్లనని యూఁతపదము. (ఇక్కడ, ఊళ్లన్ = గ్రామములను, బోళ్లన్ = స్త్రీలను, నని యర్థము చెప్పుచున్నారు గాని జోడియని స్త్రీపరముగా నర్థము కనఁబడదు, ఊళ్లఁబోళ్లననిన, ఊళ్లు, పట్టణములునని రెండుపక్షముల బాధలేనిమార్గము సిద్ధించును. గావున నాపాఠము నిష్టమున్న వాడవచ్చును) సత్వరగతిడాయుంచున్ = వేగముగఁ జేరుచు, చనుచున్ = ఆతావునుండి యేగుచు, స్వాంతములో = హృదయమున, నరసాత్మసూతిన్ = నరసయ్యమ్మగారి తనయుని (దమ్మన్నను), ఏవరుసన్ = ఎట్లు, ఇఁక, ఎప్డు, ఒగిన్ = చక్కఁగా, ఫలింపఁగన్ = వచ్చినపని శీఘ్రముగా నగునట్లు, కాంతున్ = కనుఁగొందును.

తా. (కుద్యోరునుండి. ఆ రివెస్త్రమున రేగుచు = లక్ష్మణకవి మార్గమధ్యమునఁ గల గ్రామములోఁ బండితులున్న వారిం గాంచుచుఁ బోయి యెట్లు దమ్మన్నను గాంతునా యెట్లు కార్యము నెఱవేఱునా యని తలంచుచుండెను.

క. అని తలఁచుచు నొకచో సువ
చనసంపాతి ద్విజవరసమ్యగ్గోష్ఠి
ఘనత బలి యంజనానం
దనుఁ డగునతఁ డమరరిపుని నగరికిఁ జనఁగన్. 41

రాఘు — అని = ఇట్లని, తలఁచుచున్ = తలపోయుచు, ఒకచోన్ = ఒక్కచోట, సువచన = మంచిమాటలుగల, సంపాతి = సంపాతియను, ద్విజ = వర = పక్షిరాజుయొక్క, సమ్యక్ = లెస్సయైన, గోష్ఠి = ప్రసంగముయొక్క, ఘనతన్ = అతిశయముచేత, బలి = బలముగల, అంజనానందనుఁడు = అంజనయను మర్కటస్త్రీపుత్త్రుఁడు, అగునతఁడు = అయిన హనుమంతుఁడు, అమరరిపుని = రావణుని, నగరికిన్ = లంకకు, చనఁగన్ = వెళ్లుటకు.

తా. పైనఁ జెప్పఁబడినరీతిం దలపోసికొనుచు నేగి యొక్కచో సంపాతి యనుపులుగులఱేఁడు కనఁబడి చెప్పినప్రకారము లంకాపట్టణము నాంజనేయుఁడు ప్రవేశింప నెంచుచుండఁగా.

లక్ష్మ.——అని, తలఁచుచుఁ = ఈరీతిననుకొనుచు, ఒకచోఁ = ఒకానొకచోట, సువచన = మంచిమాటలను, సంపాలి = ప్రసరించునట్టి, ద్విజవర = విప్రవరుల, సమ్యగ్గోష్ఠి = రమ్యమగు ప్రసంగసభలయొక్క, ఘనత = పెంపు, బలియఁ = మిన్నయగుచుండఁగా, జనానందనుఁడు = లోకుల కానందమిచ్చినవాఁడు, అగునతండు = లక్ష్మణకవి, అమరఁ = తగినట్లు, రిపునగరికిఁ = తన విరోధియగు దమ్మన్నయుండు నూరునకు, చనఁగఁ = వెళ్లఁగా.

తా. మార్గమధ్యమునఁ గ్రామములో విద్వద్గోష్ఠి యొనర్చుచు తన విరోధియున్న యారవెట్టమునకు లక్ష్మణకవి యేగెను.

వ. మనోమోదంబు రెట్టించుచుండె నయ్యవసరంబున. 42

టీ. మనోమోదము = హృదయానందము, రెట్టించుచుండెఁ = ఇబ్బడి యగుచుండెను. అయ్యవసరంబున = అంతట.

అర్థముఁ దాత్పర్యమును సులభము, ఉభయత్ర సమము.

సీ. విశదస్థితి సుమనోవీథ్యభిముఖములై
వడితోన భంగాళు లడరునెలవు
విలసత్ప్రథుమహోచ్ఛవిద్రుమరత్నము
క్తానీలసుమహితం బైనతావు
బహుళలహరులవెంటఁ బైకంబు లెగయుచుఁ
గలకలధ్వనిసేయఁ గ్రాలుచోటు
కచ్ఛపాళులును నాగకుమారకకదంబ
కంబులు నెడనెడఁ గలుగుపదము

గీ. సమదనక్రము కంబుపూగమిళితంబు
పరమకరకరాజీవకులరుచిరంబు
శోభితతిమిశ్రితం బురుగ్రాహి యనఁగ
నమరువనరాశి కనఁబడె నతని కెదుర. 43

రాఘ.—విశదస్థితిన్ = నిష్కళంకములై, సుమనోవీథి = దేవమార్గమగు నాకసమునకు, అభిముఖములై = ఎదురుగా, వడితోన = వేగముతో, భంగాళులు = తరంగములు, అడరు నెలవు = ఎగయుచున్న తావులును, విలసత్ = ప్రకాశించుచున్న, పృథు = విస్తారమైన, మహోచ్ఛ = మిగులఁ దేటయైన, విద్రుమ = పగడములు, రత్న = రత్నములు (మరకతాదులు), ముక్తా = ముత్తెములు, నీల = నీలములు (వీనిచే), సమహితంబైన తావు = మిక్కిలి శ్లాఘింపఁదగిన స్థానములు, బహు = అనేకములైన, లహరుల వెంటన్ = తరంగములతోఁ బాటు, పైకి = మీఁదికి, అంబులు = ఉదక బిందువులు, ఎగయుచున్ = లేచుచు, కలకలధ్వని సేయన్ = గలగలమను చప్పుడుచేయఁగా, క్రాలుచోటు = ఉన్నచోటు, కచ్ఛపాళులున్ = తాఁబేళ్లును, నాగకుమారక కదంబకమున్ = పాముపిల్లల గుంపులును, ఎడనెడన్ = అందందు, కలుగుపదము = తిరుగుచున్న తావులు, సమద = మదయుక్తమైన, నక్రము = మొసళ్లుగలది, కంబుపూగమిళితంబు—కంబు = శంఖముల, పూగ = సమూహముచే, మిళితంబు = కూడుకొన్నది, వర...రుచిరంబు—వర = ఉత్కృష్టమైన, మకరక = మకరములు, రాజీవ = ఒకదినుసు చేఁపలు (వీనియొక్క), కుల = జాతులతో, రుచిరంబు = సాంద్రమైనది, రోహిత = ఎఱ్ఱచేఁపలు, తిమి = తిమింగిలము (నూఱుయోజనముల జలచరము), ఈరీతి జలజంతువులచే, శ్రితంబు = నివసింపఁబడినది, ఉరు = గొప్పదియగు, గ్రాహ = గ్రాహములను లతాకారమత్స్యములుగలది. (సర్పవిశేషమని కొందఱు) తంతునాగమనునది, నెగడు, ఆంధ్రపదము. (ఇది నీటిలో దిగినవారిని మబ్బువలె నాక్రమించుకొని కదలకుండఁ దిగిచికొనునఁట) అనఁగన్ = అనిచెప్పుటకు, అమరు = తగిన, వనరాశి = సముద్రము (వన + రాశి = ఉదకరాశి), ఎదురన్ = ముందఱ, అతనికిన్ = హనుమంతునకు, కనఁబడెన్ = దృష్టిగోచరమయ్యెన్.

తా. ఆంజనేయునకు ముందు, అలలు పైకెగయునది, రత్నములుగలది, నీళ్లు పైకిలేచుటచేఁ గలకలధ్వనిగలది. తాఁబేళ్లు, పాములు, మొసళ్లు, గ్రాహము, పలువిధములచేఁపలు గలదియగు సముద్రము కనఁబడియె.

లక్ష్మ.—విశదస్థితి=చక్కనియునికిగల, సుమనః=పువ్వుల "స్త్రియఃసుమనసఃపుష్పం" ని. వీథి=చాలునకు, అభిముఖమై=ఎదురుపడినవై, వడితోన్=త్వరతో, అభంగ=ఎడతెగని, అళులు=తుమ్మెదలు, ఆడరుసెలవు = తిరుగుచున్నతావులు, విలసత్=ప్రకాశించు, పృథు = పెద్దవియగు, మహాచ్ఛవి=అతిశయకాంతిగల, ద్రుమరత్న=మంచివృక్షములచే, ముక్త=విడువఁబడిన, ఆనీల=తెల్లనగు, సుమ=పుష్పములచే, హితంబు=కూడిన, తావు=చోటు, బహుల=పెక్కులయిన, హారుల=చిలుకల, వెంటన్=వెంబడి, పైకంబులు=కోయిలలగుంపు, (పికము=కోయిల, పికములసముదాయమునకు, పైకమని పేరు(ఎగయుచున్=ఎగురుచు, కలకల=మిగుల నవ్యక్తమధురమైన, ధ్వనిసేయన్=కూఁతలిడుచుండ, కాల్=సుందరమగు, చోటు, కచ్ఛ = పచ్చికలయొక్క, పాళులు = సమూహములు, నాగకుమార=ఏనుఁగుపిల్లలయొక్క, కదంబకంబులును=మందలును, (కదంబకము = కడిమిచెట్టనియు) ఎడనెడన్=నడుమనడుమ, కలుగుపదము=కలిగినచోటు, సమదన=మంగచెట్లతోఁగూడిన (పిండీతకవృక్షము), క్రముకంబు = ఎఱ్ఱలొద్దుగ చెట్లుగలది, పూగ=పోఁకమ్రాఁకులచే, మిళితంబు=కలసియున్నది, పర=మేలైన, కరక = కరకకాయచెట్టుల, రాజి=వరుసలతోను, నకుల=పొగడచెట్లచే, రుచిరంబు=అందమైనది, రోహి=ములుమోదుగుల, తతి=సమూహముచే, మిశ్రితంబు=కూడినది, ఉరు=విస్తారమైన, గ్రాహి=వెలఁగచెట్టులు గలది, అనఁగన్ = అనునట్లు, అమరు=ఒప్పిన, వనరాశి=వనసమూహము, అతని కెదురన్=లక్ష్మణకవికి ముందు, కనఁబడెన్=పొడకట్టెను.

తా. లక్ష్మణకవికి మార్గములో వివిధవృక్షములు పక్షులు పుష్పములు గల వనము కనఁబడియెను.

వ. అట్లు కాన్పించినం జూచి యచ్చెరువందుచు నవ్వనరాశి గడచి పోనుద్యోగించి చనుసమయంబున. 44

తా. అహానుమంతుఁడాసముద్రముం దాఁటి పోవలయుననియు, లక్ష్మణకవి యీవనము గడచి పోవలయుననియుం యత్నించిపోవుచుండఁగా.

గీ. అట్టివనరాశిలోఁ గాననయ్యెఁ బృథుల
తార్హ్యమైనాకనగము నానాయతతరు
వదియె యతని మార్గశ్రమం బపనయింపఁ
దనసుసహాకారభావ మంతయును జూపె. 45

రాఘ.— నానాయతతరువు=అనేకములు, పొడవైన వృక్షములుగల, పృథులతా=వైశాల్యముచేత, అర్హ్య=తగిన, మైనాకనగము=మైనాకపర్వతము, అట్టివనరాశిలోన్ = మీఁద వర్ణింపఁబడిన సముద్రములో, గాననయ్యెన్ = కనవచ్చెను. అదియె = ఆపర్వతమే, అతనిమార్గశ్రమంబు = ఆహనుమంతుని యలసతను, అపనయింపన్ = పోఁగొట్టుటకు, తనసుసహాకారభావము=తన యొక్కమంచి చెలిమిని, అంతయునుజూపెన్ = పూర్ణముగఁ గనఁబఱచెను.

తా. సముద్రమధ్యమున మైనాకపర్వతము హనుమంతుని కగపడి తనపై నొక్కింతసేపు కూర్చుండి శ్రమతీఱిన పిదపఁ బొమ్మని స్నేహభావమును చూపించెను.

లక్ష్మి.— అట్టి వనరాశిలోన్=అవృక్షసముదాయములో (వనములో), పృథు=పెద్దపెద్ద, లతా=శాఖలచే (సమేశాఖాలతే) అర్హ్యమై=ఒప్పి, నాకనగము నాన్=కల్పవృక్షమువలె, ఆయతతరువు=పెద్దచెట్టు, గాననయ్యెన్=చూపట్టెను. అదియె=అవృక్షమే, అతనిమార్గశ్రమంబు=ఆలక్ష్మణకవి గమనాయాసమును, అపనయింపన్=తగ్గించుటకు, తనసుసహాకారభావము = తానొనర్చు మంచిసహాయమును (తాను తీయమామిడి చెట్టగుటను), చూపెన్ = చూపించెను.

తా. ఆవనములోఁ బడి నడచుచున్న లక్ష్మణకవికిఁ గలిగిన మార్గశ్రమముం బోఁగొట్టుటకుఁ బెద్దమామిడి చెట్టొకటి కనఁబడినది. అక్కడఁ గొంతసేపు కూర్చుండి పిమ్మట వెళ్లెననుట.

క. వెసనచ్చో గదలి చనుచు
ను సురసనానాగమాతను సకలసుమనో

విసరవిహిత సారంగగ
తి సమాదరమొప్పఁ జూచె దృఢత నతఁ డొగిన్. 46

రాఘ.—అతఁడు=ఆంజనేయుఁడు, వెసన్=వేగముగా, అచ్ఛోన్=అచ్ఛోటనుండి, కదలి=పయనమై, చనుచున్=దాఁటుచు, సకలసుమనోవిసర=దేవతలందఱిచే, విహితన్=పంపఁబడిన దానిని, నాగమాతను=సర్పజననియగు, సురసనా=సురసయను నామముగల, సారంగగతిన్=గజగామినిని (స్త్రీయనుట), సమాదరమొప్పన్=ఆదరపూర్వకముగా, దృఢతన్=చక్కఁగా, చూచెన్=వీక్షించెను.

తా. మైనాకపర్వతమునుండి యవలఁ జని హనుమంతుఁడు దేవతలచేఁ బంపఁబడిన సురస యను నాగమాతను చూచెను.

లక్ష్మ.—అతఁడు=లక్ష్మణకవి, వెసన్=త్వరగా, అచ్ఛోఁగదలి=ఆ చెట్టునువిడిచి, చనుచు=పోవుచు, సురస=మంచి పువ్వు రసముగలిగిన, నానాగమ=అనేకవృక్షములయొక్క, అతను=విస్తారమగు, సకలసుమనోవిసర=సమస్త పుష్పములయందు, విహిత=చేయఁబడిన, సారంగ=తుమ్మెదల, గతిన్=సంచారమును, సమాదరమొప్పన్=ఆసక్తితో, దృఢతన్=బాగుగా, చూచెన్=కనుంగొనియెను.

తా. ఆమావిడిచెట్టు నొద్దనుండి పోవుచు ననేకవిధవృక్షములం గల పెక్కుపూవులపై వ్రాలుచున్న తుమ్మెదలను గనుఁగొని లక్ష్మణకవి సంతసించె ననుట.

వ. తదనంతరంబ తద్గర్భంబు విమర్శించి యవ్వలికిం జనుచు
న్నంత. 47

రాఘ.—తదనంతరంబ=పిమ్మట, తద్గర్భంబు=ఆసురసగర్భమును, విమర్శించి=పరిశీలించి, అవ్వలికిన్=బైటికి, చనుచున్నంతన్=వెడలుచుండఁగా, (సురసకడుపులోనుండి యీవలకుఁ బోవుచుండఁగా.)

లక్ష్మ.—తద్గర్భంబు=ఆవనముయొక్క మధ్యప్రదేశమును, విమర్శించి=చక్కఁగాఁజూచి, అవ్వలికిం జనుచున్నంతక్ = వనముదాఁటి తెలుపిలోనికి వచ్చుచుండఁగా.

గీ. ప్రీతిదృఢతఁ జేరుపవనప్రియకుమారుఁ
డేపు మీఱంగ ఘనరసాలోపమాన
రహితసుపలాశనవపుష్కరమణి కల్ల
సింహికకు మారకుం డయ్యె జేరి మ్రింగ. 48

రాఘ.—ప్రీతిదృఢతక్=ప్రేమదార్ఢ్యముచే, చేరు=సమీపించుచున్న, పవనప్రియకుమారుఁడు = హనుమంతుఁడు, ఏపుమీఱఁగక్=విజృంభించుచుండఁగా, ఘనరసాల = పెద్దనాలుకగల (రసాలా...జిహ్వానాత్వక్షుచూతయోః) ఉపమానరహిత=సామ్యములేని, సుపలాశన=రక్కసుల, వపుష్క = శరీరముగల, రమణికిక్ = ఆఁడుదియగు, అల్లసింహికకుక్=సింహికయనుదానికి, చేరి డాసి మ్రింగక్ = పైఁబడి మ్రింగఁగా, మారకుఁ డయ్యెక్ = చంపెడువాఁడయ్యెను.

తా. తన్ను మ్రింగిన సింహిక యను రాక్షసస్త్రీని హనుమంతుఁడు చంపెను.

లక్ష్మ.—ప్రీతిదృఢతక్ = ప్రేమాతిశయమును, చేయుక్ = చేర్చుటకు వనప్రియకుమారుఁడు=కోయిలపిల్ల ('వనప్రియః పరభృతః కోకిలః పికః' అనియమరము) ఏపుమీఱంగక్=అతిశయించఁగా, ఘనరసాల=పెద్దమామిడిచెట్టుయొక్క, ఉపమానరహిత=సాటిలేని, సుపలాశ=మంచియాకులసౌదు, నవ=నూతనుఁడైన, పుష్కరమణికిక్=సూర్యునకు, (పుష్కరము=ఆకాశము-ఆకాశముననుండు మణి పుష్కరమణి) బాలసూర్యునకు, చేరి=డాసి, మ్రింగక్=మ్రింగుటకు, అల్లసింహిక కుమారకుండు=రాహువు, అయ్యెక్. ఈపద్యమునందలి వనప్రియకుమారుఁడు అనుచో, అమహాత్మునకు దువచ్చినను కుమారుఁడని యొత్వము రాఁగూడదదు. కాని శ్రీనాథుఁడు "గమికర్మీకృత నైకనీవృతుఁడ

నై" యని హంసకు విశేషణముగాఁ బ్రయోగించి యున్నాఁడు కావున సమాధానపడవలయును.

తా. ఒకకోయిలపిల్ల యెఱ్ఱని మామిడిచిగుళ్లను బట్టి మ్రింగుచుండఁగా నది బాలసూర్యుని గబళించుచున్న రాహువువలె దోఁచె ననుట.

వ. అట్లాశ్చర్యకర జంతుసంతాననిదానం బగునవ్వనరాశి నతిక్రమించి యతండు ముందట. 49

రాఘు.—అట్లు, ఆశ్చర్యకరజంతుసంతాననిదానంబు = అద్భుతజంతువులకు నివాసమైన, అవ్వనరాశిన్ = ఆసముద్రమును, అతిక్రమించి = దాఁటి, ఆతండు = హనుమంతుండు, ముందట = తన కెదురుగా.

లక్ష్మ.—అట్లు, ఆశ్చర్యకరములైన పక్షులు మొదలగు ప్రాణికోటి నిలుచుటకు నాధారమైన, అవ్వనరాశిన్ = చెట్లతోఁపును, అడవిని, దాఁటి = కడచిపోయి, అతండు = లక్ష్మణకవి, ముందట = ముందు, అగ్రభాగమున.

సీ. లలి నొక్కచో మహాలంక రణవసుధా
ర్యరుసన్నుతబలభాసురజనాన్వి
తమ్ము విస్మయరుచిదమ్ము నగారివు
రములీల నలకాపురమ్ము నట్లు
వెలయఁగ నందుఁ బ్రవేశించి యచ్చోటఁ
గలవిచిత్రత లెల్లఁ గాంచి వెఱఁగు
పడుచు గాఢగతి నక్కడ మాటలాడువా
రల పల్కులువినుచు రహిని రాదు
గీ. హితమ్మృదూక్తి లంక ధృతిమీఱ నరయఁగఁ
దనకు నెందుఁ గనఁగ వినఁగఁ బడదు
మహితనయ సుచర్య యహితునిచేఁ జిక్కి
యడఁగిపోయెనో యటంచు నడలె. 50

రాఘు.—లలిన్=ఒప్పుగా, ఒక్కచో=ఒక్కతావున, మహాలంక=పెద్ద
లంకాద్వీపము, రణ=యుద్ధములోసంపాదించిన, వసు=ధనమును, ధారి=కలిగి
యున్నది. ఉరు=మిక్కిలిగా, సన్నుత=కొనియాడఁబడిన, బల=బలము, భ=
కాంతి(యునుగల), అసురజన=రక్కసులతో, అన్వితమ్ము=నిండినది. విస్మయ
రుచిదమ్ము=అద్భుతమునుగలిగించునదియే (కనుక), లీలన్=విలాసముచే, నగారి
పురము=ఇంద్రపట్టణమువలె, అలకాపురమునట్టు=కుబేరుని పట్టణమువలె, వెల
యంగన్=ప్రకాశింపఁగా, అందున్=ఆలంకలో, ప్రవేశించి=చొచ్చి,
ఆచ్చోటఁగలవిచిత్రతలెల్లఁగాంచి, అక్కడనున్నచిత్రములంగనుంగొని, వెఱఁ
గుపడుచు=వింతపడుచు, గూఢగతిన్=ఒరులకుఁగనరానివిధమున, అక్కడమా
టలాడువారల పల్కులువినుచున్ (ఎందైనసీతావృత్తాంతము వినఁబడునేమో
యని), రహిని=బాగుగ, రాడుహితమృదూక్తి-రాడుహిత=రాచకూఁతురగు సీత
యొక్క, మృదూక్తి=మృదువాక్యమును, లంకన్=లంకాపురిలో, ధృతిమీఱన్
=ధైర్యముగా, అరయంగన్=వెదకుటకు, తనకు, ఎందున్=ఎక్కడను, కనఁగ
వినఁగఁబడదు=కనఁబడదు, ఒరులుచెప్పుకొనుమాటలలో వినఁబడదు. మహిత
నయ=సీతయొక్క, సుచర్య=సాధువృత్తి, అహితునిచేఁజిక్కి=శత్రువుచేతిలోఁ
బడి, అడఁగిపోయెనో=నశించినదా? అటంచు నడలెన్=అనిభయింపడియెను.

తా. ఇంద్రపట్టణము అలకాపురముతోఁ దుల్యమైన ధనవంతమైన లంకాపురము చొచ్చి రహస్యముగా నుండి పరులేమనుకొనుచున్నారో యని వినుచు వెదకసాగెను. ఎక్కడను సీత కనఁబడలేదు. ఎవ్వరును చెప్పుకొనుట లేదు. అయ్యో శత్రువుచేఁ జిక్కినకతన సీతాదేవి సాధువృత్తి యడఁగిపోయెనేమోయని హనుమంతుఁడు విచారించెను.

లక్ష్మ.—లలిన్,ఒక్కచోన్=ఒకతావున, మహా=గొప్పదియగు, అలం
కరణ=అలంకారమును, వసు=ద్రవ్యమును, ధారి=ధరించినదియు, ఉరు=అధిక
ముగా, సన్నుత=నుతింపఁబడిన, బలభాసుర=బలముచేఁబ్రకాశించు, జన=
మనుష్యులతో, అన్వితమ్ము=చేరియున్నదియు, విస్మయరుచి-విస్మయ=ఆశ్చర్య
కరమును, రుచి=కాంతిగలదియు నగు, దమ్మనగారిపురము=ధర్మరాజు గారుండు.

ఆరవెట్టము, అలకాపురమునట్లు=కుబేరపురమురీతి, వెలయఁగన్, అందుఁ బ్రవేశించి, ఆచ్చోటఁగలవిచిత్రతలెల్లఁగాంచి, వెఱగుపడుచు, గూఢగతిన్=రహస్యముగా, అక్కడమాటలాడువారలపలుకులు వినుచు, రహిని=మిగుల, లంక=లంకనేల, హితమృదూక్తిన్=హితవాక్యముల మృదువాక్యములతో, రాదు=మరలరాదు. ధృతిమీఱన్, ఆరయన్, ఎందున్=ఎక్కడను, మహితనయసుచర్య=న్యాయమన్నమాట, కనఁగవినఁగఁబడదు=కనఁబడదు, వినఁబడదు, అహితునిచేన్=పగవానిచే, చిక్కి=క్షీణించి, అడఁగిపోయెనో యటంచు నడలెను.

తా. ఆరవెట్టముపెల్లి పలువురుమాటలాడుకొనుచుండ రహస్యముగా వినెను. న్యాయమార్గమునఁగాని మెత్తమెత్తనిమాటలతో లంకభూమి మరల స్వాధీనము కాదని విచారించెను.

వ. అట్లు తలంచి యొక్కింతసేపు డోలాయమానమానసుండై
యంతలో దృఢబుద్ధినిశ్చయించి మున్నతిప్రయత్నంబున
నే నిచ్చోటికి వచ్చి యేన రసాసంతతిఁ జూచి మాటలాడక
పోవం దగదు. అని యూహించి చనిచని పురోభాగంబున
నొక్కచోట. 51

రాఘ.—అట్లు=ఆప్రకారము, తలంచి=విచారించి, ఒక్కింతసేపు=కించితాకాలము, డోలాయమానమానసుండై = మనస్సు ఉయ్యేలవలెనూఁగి, యంతలో, దృఢబుద్ధినిశ్చయించి=ధైర్యముగా నిశ్చయముచేసికొని, మున్ను=ఇంతకుముందు, అతిప్రయత్నంబున=ఎంతోకష్టమైనయత్నముచేసి, ఏన్=నేను, ఇచ్చోటికివచ్చి, ఏన=నేనే, రసాసంతతిన్=సీతను, చూచి, మాటలాడక, పోవందగదు, అని, ఊహించి, చనిచని, పురోభాగంబున = ఎదుట, ఒక్కచోట, (హనుమంతుఁడు.)

లక్ష్మి.—అంతయు సమమే-నరసాసంతతిన్ = దమ్మన్నగారిని, చూచి మాటలాడకపోవఁదగదని విచారించి (లక్ష్మణకవి) ఎదుట నొక్కస్థానమున.

గీ. ప్రబలపదవి నాశుభవనమం దున్నర
సాత్మసూతిఁ గాంచి యాతఁ డటనుఁ
జని తదాశ్రయం బయినసాల మతిధృతి
యొదవఁ జేరి యొకెడ నొదిఁగి యుండె. 52

రాఘ.—ప్రబలపదవిన్ = అత్యంతమైన సద్వృత్తితో, ఆశుభవనమందున్ = ఆయశోకవనములో, ఉన్నరసాత్మసూతిన్ = ఉండినసీతను, కాంచి = కనుఁగొని, ఆతఁడు = హనుమంతుఁడు, అటనున్, జని = సీతయున్నతావునకేగి, తదాశ్రయంబయినసాలము = ఆమె కూర్చుండుట కాధారమైనచెట్టును, అతిధృతియొదవన్ = మిక్కిలి ధైర్యముగా, చేరి = ఎక్కి, ఒకెడన్ = ఒకమూల, ఒదిఁగియుండెన్ = డాఁగెను.

తా. అశోకవనములో నొకచెట్టుక్రిందఁ గూరుచున్న పవిత్రురాలగు సీతను గాంచి యాచెట్టుమీఁద గూఢముగా హనుమంతుఁ డొదిఁగి యుండెను.

లక్ష్మ.—ప్రబలపదవినాశున్ = ప్రకృష్టమైన ధర్మమార్గమునుఁ జెడఁగొట్టునట్టి, నరసాత్మసూతిన్ = దమ్మన్నను, భవనమందున్ = ఇంటిలో, కాంచి = చూచి, ఆతఁడు = కవీంద్రుఁడు, అటనున్ = చని, తదాశ్రయంబు = ఆదమ్మన్నకాధారము, అయినసాలమున్ = అయినట్టిప్రాకారమును, అతిధృతి = మిక్కిలి ధైర్యము, ఒదవన్ = కలుగఁగా, చేరి = చొచ్చి, ఒకెడ నొదిగియుండెను.

తా. అన్యాయప్రవర్తనుఁ డైనదమ్మన్న గృహములోని కేగి యొకచో గూఢముగా నుండెను.

వ. అట్లతండు గూఢభావంబున నచ్చట నుండె. అంతకుము
న్న రసాసంతతిచుట్టునుం బరివేష్టించి యున్న దుర్మానవా
దులు కొన్నిదురాలాపంబులు ప్రేలి ప్రేలి యూరకున్న తద
నంతరంబున. 53

రాఘ.—అట్లతండు, గూఢభావంబునన్ = ప్రచ్ఛన్నముగ, అచ్చట నుండెను. అంతకుమున్న=హనుమంతుఁడా చెట్టుమీఁది కెక్కకముందే, రసాసంతతిచుట్టును = సీతకన్ని ప్రక్కలను, బరివేష్టించి=చుట్టుకొని, ఉన్నదుర్మానవాదులు=ఉన్నట్టి దుష్టులగు రాక్షసులు, కొన్నిదురాలాపంబులు = కొన్ని యనుచితవాక్యంబులను, ప్రేలిప్రేలి=సీతకిష్టములేనిరీతి వాఁగివాఁగి, ఉండునన్ = పలుకఁదున్నంత, తదనంతరంబున = తర్వాత.

లక్ష్మ.—అట్లు, అతండు, గూఢభావంబునన్ = రహస్యముగ, అచ్చటన్ ఉండెను. అంతకుమున్ =లక్ష్మణకవి వచ్చుటకుఁ బూర్వమే, నరసాసంతతిచుట్టును బరివేష్టించియున్న = దమ్మున్న యెద్దనున్నట్టి, దుర్మానవాదులు=దురభిమానవాదము చేయువారు, కొన్నిదురాలాపంబులు = లక్ష్మణకవింగూర్చి యొకకొన్ని చెడుపలుకులు, ప్రేలిప్రేలి యూరకున్నంతన్ = మరల బ్రాహ్మణునకీయవలదను మొదలైన సంభాషణము చేసిచేసి మిన్నకున్నంతట.

క. ధృతమతితోన రసాసం
తతితోఁ దనమాటలాడుతలఁపున లంకా
పతి యగువరకవిశిష్య
ప్రతతినియంత దరిఁ జేరి పల్కఁ దొడంగెన్. 54

రాఘ.—ధృతమతితోన = స్థైర్యముగా, రసాసంతతితోన్ = సీతతోడ, తనమాటలాడుతలఁపునన్ =తన యభిప్రాయవాక్యములను బల్కనిచ్ఛతో, లంకాపతి = లంకకుఁ బ్రభువు, అగువరకవిశిష్యప్రతతినియంత-అగు = అయినట్టి, వర=శ్రేష్ఠుఁడైన, కవి=శుక్రునకు, శిష్యప్రతతి = శిష్యులైన రాక్షసులకు, నియంత = నాయకుఁడైనరావణుఁడు, దరిఁజేరి = సీతయొద్దికివచ్చి, పల్కఁదొడంగెన్ = మాటలాడసాగెను.

తా. సీతతోఁ దనయభిప్రాయము చెప్పవలయు నని రావణుఁడామె కడకు వచ్చి యిట్లు పల్క మొదలుపెట్టెను.

కవి యర్థములో "ఇఁక" లోని యకరమున్నను ప్రోచివైచి, ఒద్దికయనుదానిని "వద్దిక" యని పూర్వ ముద్రిత ప్రతిలో వ్రాయుట మఱియుం విరుద్ధము. అంతవిపరీతార్థముచెప్పకున్న నిచ్చటఁ జెడునదిలేదు.) మాని=ఆమత్సరమును మాని(విడిచి), దమ్మన=దమ్మన్నా! నిరూఢసత్కృపను = నిశ్చయమైనదయను, ఇమ్ముమీఱఁగన్ = రహస్యమతిశయించునట్లుగా, మన్పుము = వృద్ధిఁబొందింపుము. తాత్పర్యము సులభము.

క. నగుమొగముతోడ నను దయ
యిగురొత్తఁగఁ జూచి తాల్మి నెద వేడుక మీ
ఱఁగ లంకవిడచి యానం
దగరిమ మానఁ దగ దీవ నను బొందఁగదే. 56

రాఘ.—నగుమొగముతోడన్ = నవ్వుచున్నముఖముతో, దయ యిగురొత్తన్ = కరుణయంకురింపఁగా, ననున్, జూచి, తాల్మిన్ = శాంతముగా, ఎదన్ = హృదయమున, వేడుకమీఱఁగన్ = సంతోషముప్పతిల్లగా, లంకవిడిచి = లంకాద్వీపమునుదాఁటిపోయి, ఆనందగరిమము = సంతోషమును, ఆనఁదగదు=పొందరాదు. ఈవ=నీవే, ననుఁబొందఁగదే.

తా. నవ్వుచు నన్నుఁ జూడుము. దయఁ జూపుము. లంకలో లేని యానందము వేఱుతావున లేదు. నీవే నన్నుఁ బొందుము, నిన్ను నేను బలాత్కారము చేయననుట.

లక్ష్మ.—నగుమొగముతోడన్, దయయిగురొత్తఁగఁజూచి, తాల్మి= ఓరిమితో, ఎదన్=మనస్సున, వేడుక=కుతూహలము, మీఱఁగన్=లంకపాలమును, విడిచి=వదలి, ఆనందగరిమము = సంతోషాతిశయమును, ఆనన్=పొందుటకు, తగన్=తగిన, దీవనను=ఆశీర్వాదమును, పొందఁగదే=పొందవయ్యా.

తా. నన్ను దయతోఁ జూచి సంతోషముగా నాలంకమాన్యమును నాకు విడిచి నావలన నాశీర్వాదమును బొందు మయ్యా యని లక్ష్మణకవి కోరుచున్నాఁడు (ధర్మారావును).

క. విను నీవు నాదుక్షేత్రం
బనఁగా నుండఁ దగు లంక ననయంబున న
మ్మనుసంతతిలీలం గై
కొని భోగింపఁ దలపోయఁ గూడదు సుమ్మీ. 57

రాఘు.—విను = వినుము, నీవు, నాదుక్షేత్రంబనఁగాన్ = నాభార్యవయి, లంకన్ = లంకాపట్టణమునందు, ఉండఁదగున్ = ఉండవలయును, అనయంబునన్ = నీతిమాలి, అమ్మనుసంతతిలీలంగైకొని = ఆమానవజాతిదైన రామునివిలాసంబుల ననుసరించి (అతనితో), భోగింపన్ = రమించుటకు, తలపోయఁగూడదుసుమ్మీ = రామునితో విహరింపవలయుననుతలంపును మానుము. (రావణుఁడుసీతతోనను వాక్యము.)

లక్ష్మ.—విను = ఆకర్ణింపుము, అమ్మనుసంతతి-ఆ+మను+సంతతి = అట్టి వృద్ధిపొందుచున్న సంతానముగలనీవు, నాదుక్షేత్రంబున్ = నాభూమి, అనఁగాన్ = ప్రసిద్ధికెక్కి, ఉండఁదగులంకన్ = ఉండవలసినలంకభూమిని, అనయంబునన్ = అన్యాయముచే, లీలంగైకొని = తేలికగహరించి, భోగింపన్ = అనుభవించుటకు, తలపోయఁగూడదుసుమ్మీ.

తా. పిల్లలుగలవాఁడవు. బ్రాహ్మణమాన్యమును నీ వన్యాయముగా హరించి యనుభవింపవలయుం నని తలంపకుము. (లక్ష్మణకవి దమ్మన్నతో ననిన మాట.)

వ. అని పలికి నిజసామర్థ్యంబు ప్రకటించువాఁడై యి ట్లనియె.

రాఘు.—రావణుఁడు తనశక్తిని దెలియఁజేయుటకై క్రిందిరీతిని సీతతోఁ బల్కుచున్నాఁడు.

లక్ష్మ.—లక్ష్మణుఁడు తాను గవీశ్వరుఁడ నని తనప్రభావము ప్రకటింపనేవో కొన్నిమాటలు చెప్పుచున్నాఁడు.

గీ. ఒనరుమద్వాక్కులం దెలుంగునకు బద్ధుఁ
డగును వాగనుశాసనుఁ డైన నన్ను

మలఘుమద్దివ్యగోచయంబులకు బద్ధుఁ
డగును శ్రీమనోవసుచోరుఁడైన నిజము. 59

రాఘు.—ఒనరుమద్వాక్యములందున్ = సరిగా నేను మాటలాడితినా వానియందలి, ఎలుంగునకున్ = ధ్వనికి, వాగనుశాసనుండైనన్ = బ్రహ్మదేవుఁడయినను, బద్ధుఁడగును = కట్టువడిపోవును. భయపడుననుట, నమ్ముము = విశ్వసింపుము. ఇందేమియు నసత్యము లేదనుట. అలఘు = గొప్పవియగు, మద్దివ్యగోచయంబులకున్ = నాదివ్యబాణములకు, శ్రీమనోవసుచోరుఁడైనను = లక్ష్మీమనోధనమును హరించెడు విష్ణుదేవుఁడైనను, బద్ధుఁడగును = ఓడును, నిజము = సత్యము.

తా. నే నెలుఁగెత్తి మాటాడితినేని బ్రహ్మ భయమందును, నేను బాణమును వదలితినేని నారాయణమూర్తి కట్టువడి పోవలయును.

లక్ష్మి.—ఒనరు = ఒప్పునట్టి, మద్వాక్యములన్ = నామాటలలో, తెలుంగునకున్ = ఆంధ్రభాషాపదములకు, వాగనుశాసనుండైనన్ = నన్నయభట్టారకుఁడైనను, బద్ధుఁడగును = మాఱుమాటయాడఁజాలఁడు. అలఘు = విస్తారమైన, మత్ = నాయొక్క, దివ్య = దేవతాసంబంధమైన, గోచయంబునకున్ = వాక్యజాలమునకు, (అనఁగా సంస్కృతపదములకనుట) శ్రీమనోవసుచోరుఁడైనన్ - శ్రీ = శోభాయుతమైన, మనః = మనస్సను, వసు = ధనముగల, చోరుఁడైనన్ = చోరుఁడనుకవియైనను, నిజము = నిశ్చయము, బద్ధుఁడగును.

తా. నేను తెనుఁగుకవిత్వము చెప్పితినా, ఆంధ్రవ్యాకరణకర్త, భారతాంధ్రీకరణము చేసినవాఁడునైన నన్నయభట్టంతటివాఁడు సమ్మతించును. సంస్కృతపదప్రయోగము గావించితినా దానికి మహాకవిచోరుఁడంతటి వాఁడు మాఱాడఁజాలఁడు. తప్పుపట్టఁ జాలఁ డనుట.

వ. అని మఱియు ని ట్లనిరి. 60

తా. ఉభయత్ర స్పష్టము.

క. తెలియ విను రామ కవ్యా
దులు సూరకవిప్రముఖపృథుప్రతిభావం

తులు భీమశ్రీనాథులు
వెలయఁగ నాకరణి దిట్టలే రూఢధృతిన్. 61

రాఘ.—రామ = ఓ కాంతా! తెలియవిను = స్పష్టముగా వినుము. కవ్యాదులు = హవ్యకవ్యములలోఁ గవ్యమును దినువారు (అనఁగా) పితృదేవతలును, సూర = సూర్యుఁడు, కవి = శుక్రుఁడు, ప్రముఖ = మొదలైన, పృథుప్రతిభావంతులు = గొప్పతేజశ్శాలులును (సూర్యుఁడు = శుక్రుఁడు నాకసమున కాంతిల్లుట ప్రసిద్ధము), భీమశ్రీనాథులు-భీమ = శివుఁడు, శ్రీనాథులు = విష్ణుదేవుఁడు) వారివారలైనను), రూఢధృతిన్ = నిర్భరధైర్యమున, వెలయఁగన్ = ప్రసిద్ధముగ, నాకరణిన్ = నావలె, దిట్టలే = దార్ఢ్యముగలవారా, దిట్టతనము లేనివారనుట.

తా. పితృదేవతలు, సూర్యుఁడు శుక్రుఁడు మొదలగువారు శివకేశవులు నాయంతటిదంటలు కారు సుమీ.

లక్ష్మ.—తెలియు, వినుము = బాగుగవినుము. రామకవ్యాదులు = తురగా రామకవి మొదలైనవారు, సూరకవి = అడిదము సూరకవియుం, ప్రముఖ = ఆదిగాఁగల, పృథుప్రతిభావంతులు = అధికబుద్ధిశాలులు, భీమశ్రీనాథులు = వేములవాడ భీమకవి, శ్రీనాథకవియును, రూఢధృతిన్ = సాహసించియనుట, నాకరణిన్ = నావలె (నేను దిట్టినట్లు), తిట్టలేరు = దిట్టుపద్యములం జెప్పలేరు.

తా. తురగా రామకవి అడిదము సూరకవి భీమకవి తిట్టుకవులు. "ఉంగుటూరిండ్ల రాకాసులుండవచ్చు" నని చెప్పినది రామకవియే యందురు. "రామకవిబొబ్బ పెద్దపిరంగిదెబ్బ" యని ప్రసిద్ధిగలదు. అడిదము సూరక "కదలుమిటమాని దివిజగంగాధవాని" యని చెఱువుగట్టు తెగునట్లు పద్యములు చెప్పినవాఁడు. "సూరకవితిట్టు కమసాలి సుత్తిపెట్టు" అని ప్రసిద్ధము. వేములవాఁడ భీమన రాజకళింగగంగును జోగిని జేసినవాఁడు. పైవారెవ్వరును నారీతిగా శపింపఁజాలరనుట. అనఁగా వారికంటెఁ బద్యములలో నింద్యాక్షరములుంచి పద్యములు టక్కునఁ దగులునట్లు చెప్పెద ననుట.

వ. అని సామభేదోక్తు లాడినం గణింపక తృణీకరించుచు నత
నితోన రసాసంతతి యిట్లనియె. 62

రాఘు.—అని=ఇట్లని, సామ=సాంత్వనవాక్యములు "వినిను సాశ్ర
యించి" యనుపద్యములోఁ జెప్పినట్లు, భేదోక్తులు=భేదకారణమైనమాటలు,
"ఒనరుమదాన్వయక్కలందు" అనుపద్యములోఁ జెప్పినట్లు, ఆడినన్ = పలికిన,
గణింపక = లక్ష్యముచేయక (రావణుని), తృణీకరించుచున్ = తేలికగాఁ
జూచుచు (గడ్డిపఱకచేతఁ బట్టుకొని), అతనితోన = రావణునితో, రసా
సంతతి = భూమికన్య, ఇట్లనియెన్ = క్రిందిరీతిం బల్కెను.

తా. మెల్లఁగాఁ జెప్పినను గట్టిగాఁ జెప్పినను సీత రావణుని లక్ష్యము
చేయక యిట్లనుచున్నది.

లక్ష్మ. అని, సామభేదోక్తులాడినను = సామమున, భేదమున (నయ
భయములతో) మాటలాడినను, గణింపక=లెక్కింపక, అతనితోన్=అలక్ష్మణ
కవితో, నరసాసంతతి = ధర్మారాఘు, తృణీకరించుచున్ = ఆదరింపక, ఇట్ల
నియెన్ = ఇట్లు పలికెను.

చ. అజకులకాంతనన్నయయొ యారసిచోరుఁడోనాఁగగాఢవృ
త్తిఁ జెలఁగి పట్టి యాత్మవసతిం గృతిచే నరికట్టినాఁడ నం
* చు జడిమ రజ్జువిప్పగిది నాడెద వోకవిశిష్య లక్ష్మణా
గ్రజపటుగోజ్ఝతం బ్రబలుఁగా కవినేనియుఁ బోల నేర్తువే.

రాఘు.—అజకులకాంత = బ్రహ్మకులాంతకుఁడా! (లేక) అజకుల
కాంతన్=అజునికులములోనికాంతను, నన్నున్=నన్ను, అయ్యయో! ఆరసి=
సమయముచేచి, చోరుఁడోనాఁగ = దొంగయనునట్లు, గాఢవృత్తిన్=
పరమాస్యముగ, చెలఁగిపట్టి = సంతోషముగాఁబట్టుగొని, ఆత్మవసతిన్=నీయిం

* ఈచరణమున యతిభంగము కనఁబడుచున్నది. కవియభిప్రాయము
తెలియలేదు.

టిలో, కృతిచేతన్ = నేర్పుగా, అరికట్టినాఁడన్ = నిర్బంధించితి, అంచున్ = అనికొనుచు, లక్ష్మణాగ్రజపటుగోజ్ఞతన్ = రామునియొక్క దృఢమైన బాణములసంగతి తెలియనివాఁడవై, ప్రబలుగాన్ = అధికుఁడవుగా, ఇప్పగిదిన్ = ఇట్లు, జడిమన్ = బుద్ధిమాంద్యముచే, రజ్జులు = తప్పులు, ఆడెదవు = పల్కుచున్నావు. ఓకవిశిష్య = ఓశుక్రశిష్యుఁడా! (రాక్షసుఁడా) కవిసేనియంఁ బోలసేర్తువే = శుక్రునియొద్దశుశ్రూష చేసినను వానిసుగుణము నీకబ్బలేదనుట.

తా. నీవు కులకాంతను నన్ను దొంగతనమున దెచ్చి యింటఁ బెట్టుకొని గర్వించి కాఱులు ప్రేలుచున్నావు. నీవు రాముని బాణములశక్తి యెఱుంగవు. ఓరావణా! శుక్రశిష్యుఁడవైనందుకు గురువుగారిసుగుణములు నీకేమియుఁ బట్టుపడలేదే. యనిసీత నిందించుచున్నది.

లక్ష్మ.—అజకులకాంత-అజకులక = బ్రాహ్మణకులమునకు, అంత = కడపటివాఁడా! నికృష్టబ్రాహ్మణుఁడా! నన్నయదాయ = నన్నయభట్టా, చోరుఁడో = చోరకవియో, నాఁగన్ = అనునట్లు, గూఢవృత్తిన్ = ప్రచ్ఛన్నవేషమున. చెలఁగి = ఒప్పి, పట్టి = పట్టుకొని, ఆత్మవసతిన్ = తనమాన్యమును, కృతిచేన్ = గ్రంథముచే, అరికట్టినాఁడన్ = పోకుండఁ బట్టినాను, అని, జడిమన్ = జడత్వముచే, ఓకవిశిష్య = కవులకుశిష్యుఁడా, పటుగోజ్ఞతన్-పటు = మంచి, గో = పదములను, అజ్ఞతన్ = తెలియకపోవుటచేత, ప్రబలుగాన్ = గొప్పవానినిగా, లక్ష్మణాగ్రజ = లక్ష్మణుఁడను బ్రాహ్మణుఁడా! రజ్జులు = ప్రగల్భవాక్యములను, ఇప్పగిదిన్ = ఈరీతిని, ఆడెదవు = పల్కెదవు. కవిసేనియం = కవీశ్వరునొకనిసేని, పోలసేర్తువే = పోలఁగలవా.

తా. ఓబ్రాహ్మణాధమ! నన్నయ్యయో మఱియెవ్వరో పెద్దకవివలె మాటలాడెదవు. నీమాన్యమును బుచ్చుకొన్నాఁడ నని పద్దెములు చెప్పినంతనె యైనదా. నీవు కవివిగావు. కవులకు శిష్యుఁడవు. తిన్నఁగా మాటలు నేరనికారణమున నధికుఁడ నని రజ్జులాడుచున్నావు. తొల్లింటికవులలో నీ వెవ్వరిని బోలుదువు.

క. ఖరదూషణముఖ్యులు కవి
గురులు నడచినట్టిత్రోవ గోరి నడువ ను
ద్ధురుఁడ వగునీదువాక్యవి
సరపరుషత్వమున కేను జంకుదునె మదిన్. 64

రాఘ.—ఖరదూషణముఖ్యులు = ఖరుఁడు, దూషణుఁడు మొదలగు, కవిగురులు = శుక్రుఁడుగురువుగాఁగలవారు, నడచినట్టిత్రోవన్ = వెళ్లినమార్గమునసే, కోరి = ఆసించి, నడువన్ = నడచుటకు, ఉద్ధురుఁడవు = తొందరపడుచున్నవాఁడవు, అగునీదువాక్యవిసరపరుషత్వమునకున్ = అయిననీయొక్క పరుషవాక్యములకు, ఏను, మదిని, జంకదునె; ఎంతమాత్రమును జంకను.

తా. రామబాణములచే ఖరదూషణాదులు యమలోకమార్గముం బట్టిరి. వారు నడచినత్రోవనే నీవును నడచుటకు (చచ్చుటకు) సిద్ధమైయున్న నీపరుషవాక్యములకు నేను భయపడుదానను గాను.

లక్ష్మ.—ఖర = (ఖల) దుష్టమైనట్టియుం, దూషణముఖ్యులు = దూషణమే ముఖ్యముగాఁ గలట్టియుం, కవిగురులు = కవిశ్రేష్ఠులు, నడచినట్టిత్రోవన్ = వర్తించినమార్గమునసె, కోరి, నడువ, ఉద్ధురుఁడవు, పెద్దపెద్ద కవీశ్వరులవలె నడువఁ జూచెదవనుట. నీదువాక్యవిసర = నీమాటయొక్క, పరుషత్వమునకున్ = కాఠిన్యమునకు, మదిన్ - ఏను, జంకుదునె = భయపడువాఁడనా.

తా. నీ వెన్నిపరుషవాక్యములం బలికినను నాకు భయములేదు. నెమలి పిట్టంజూచి విఱ్ఱవీఁగిన పిచ్చుకవలె నీవు నడచినంతనే యేమయ్యె నని దమ్మన్న లక్ష్మణకవిని దిరస్కరించెను.

వ. వేయు నేటికిం జెప్పెద. 65

తా. పెక్కుమాట లేమి పని. ఒక్కటియే చెప్పెదను. రెండుపక్షముల సమము.

ఆ. విన్ము లక్ష్మణాగ్రజన్మ మాన్యక్షేత్ర
మేను విడువ నెపుడు మానగుణము
మద్వరోగ్రశక్తి మఱి యింక లంక నే
లఁగలవాఁడ వగుచు నెగడ వీవు. 66

రాఘ.—విన్ము=వినుము. ఏను=నేను, లక్ష్మణాగ్రజన్ము=రామునియొక్క, మాన్యక్షేత్రము=భార్యను, ఎపుడున్=ఎన్నఁడును, మానగుణము=అభిమానధనగుణము, పాతివ్రత్యము, విడువన్=వదలను. ఈవు=నీవు, మద్వరోగ్రశక్తిన్=నాభర్తయొక్క తీవ్రశక్తిచేతను, మఱి=ఇంక, లంకన్=లంకాద్వీపమును, ఏలఁగలవాఁడవు=ఏలఁజాలినవాఁడవు, అగుచున్, నెగడవు=ప్రసిద్ధికెక్కవు.

తా. నేను రాముభార్యను; పాతివ్రత్యమును వీడను. నాపెనిమిటి బాణశక్తిచే నింకమీఁద నీవు లంకారాజ్యాధిపత్యమును బోఁగొట్టుకొందువు. అనఁగా చత్తువనుట.

లక్ష్మ.—లక్ష్మణాగ్రజన్మ=లక్ష్మణకవీ, విన్ము=వినుము, ఏను=నేను, మాన్యక్షేత్రము=నీమాన్యపుభూమిని, ఎపుడు=ఎప్పుడును, విడువను. గుణమున్=నాపుట్టెనుబుట్టిన గుణమును, మాన=వదలను. మద్వరోగ్రశక్తిన్=నాయొక్క భయంకర సామర్థ్యముచే, మఱి-ఇంకన్=ఇంకమీఁద, లంకనేలన్=లంకచేనును, కలవాఁడవు=పొందినవాఁడవు, అగుచున్=నెగడవు.

తా. నేను నాగుణమును విడువను. నీమాన్యమును వదలను. నేనేసామర్థ్యము గలవాఁడ నేని యింక నీకు లంకచేల దొరకదు. నీకీయ ననుట.

వ. అని పెంపుమీఱం బలికిన విని యతం డత్యంతకుపితస్వాం
తుండై యప్పుడ నిజసాయకవనాగ్నిచేత నరసాసంతతిం ద
హింతు నంచు నుద్యోగించుటయు నంతలో నతని స్వజనం
బులు ప్రార్థింప నప్పటికిఁ గోపోద్ధతి మరలిపోయె నంత. 67

రాఘు.—అని, పెంపుమీఱర్ = నిర్భయముగ ననుట, పలికినర్ = చెప్పఁగా, విని=ఆలించి, అతండు=రావణుఁడు, అత్యంత కుపితస్వాంతుండై = మిగులఁ గోపించి, అప్పుడ=తత్క్షణమే, నిజసాయక = తనబాణముల వలనఁ బుట్టిన, వనాగ్ని చేతన = దవానలమూలముగ, రసాసంతతిర్ =సీతను, దహింతుర్ = కాల్చివైచెదను. అంచు నుద్యోగించుటయుఁ=అనియత్నించుట తోనె, అంతలోర్ = ఈలోఁగా, అతనిస్వజనంబులు=రావణపరిజనము, ప్రార్థింపర్ = వలదని బతిమాలఁగా, అప్పటికిర్ =ఆసమయమునకు, కోపోద్ధతి=కోపవేగము, మరలిపోయెర్ = తిరిగిపోయెను-తగ్గెననుట కోపోద్ధతిమరలి, పోయెర్ = ఇంటికిఁబోయెను. (అనికూడ.)

తా. సీత తన్ను నిర్లక్ష్యభావమునఁ జూచిన సీతను రావణుఁడు చంపఁబోయి తనవారు వారింపఁగాఁ గోప ముడిగి యక్కడనుండి యేగెను.

లక్ష్మ.—అని, ఇట్లని, పెంపుమీఱర్ =గర్వముతో ననుట, పలికినర్ = తిరస్కరింపఁగా, విని, ఆకర్ణించి,అతండు = లక్ష్మణకవి, అత్యంతకుపితస్వాంతుండై=మిగుల మనసునొచ్చి, అప్పుడ = అప్పుడే, నిజ+సాయ+కవన+అగ్ని చేత-నిజ=తన, సాయ=శుభావహావిధితోఁగూడిన (ఆయః=శుభావహో విధిః), కవన=కవిత్వమనెడు, అగ్ని చేత=నిప్పుతో,నరసాసంతతిర్ =దమ్మన్నను, దహింతునంచుర్ =తగులఁ బెట్టెదనని, ఉద్యోగించుటయుంర్ = ప్రయత్నింపఁగా, అంతలోర్ =లిట్టుపద్యములు మొదలు పెట్టులోపునసె, అతనిస్వజనంబులు= దమ్మన్నగారివంకవారు, ప్రార్థింపర్ = వేఁడుకొనఁగా, అప్పటికిర్ =తత్కాలమునకు, కోపోద్ధతి మరలిపోయెర్ = ఆకవీశ్వరునకు శాంతముకలిగెను.

తా. దమ్మన్న తన్ను దూషించినం గోపించి పద్యములుచెప్పి వాని దోషగణముచేతనే వానిం జంపఁ జూచియుం లక్ష్మణకవి పరులు వలదని ప్రార్థించుటచేఁ గోపమును దగ్గించుకొని శాంతచిత్తుఁ డయ్యెను.

గీ. చెలఁగి యంతకము న్నధిష్ఠించి యాఘు
నతరువాకులలోన సూక్ష్మత వహించి

యున్న యాహరి సాక్షియై యుండె లక్ష్మ
ణాగ్రజక్షేత్రహార్త్తి మౌర్ఖ్యంబునకును. 68

రాఘ.—చెలఁగి = సంతసించి, అంతకమున్న = రావణుఁడు వచ్చుటకుఁబూర్వమే, ఆఘనతరువున్ = ఆపెద్ద (దట్టమైన) చెట్టును, అధిష్ఠించి = ఆకులలోన = పత్రములనడుమ, సూక్ష్మతన్ = సూక్ష్మరూపమును, వహించి = పొంది, ఉన్నయాహరి = డాఁగియున్న యావానరశ్రేష్ఠము, లక్ష్మణాగ్రజ = రాముని, క్షేత్రహార్త = భార్యనుహరించిన రావణుని, మౌర్ఖ్యంబునకున్ = మూర్ఖకృత్యమునకు, సాక్షియైయుండెన్ = సాక్షిగానుండెను.

తా. చెట్టుమీఁదఁ జిన్నయాకారమున డాఁగి యున్నహనుమంతుఁడు సీతతో రావణుఁడు చేయు దుస్సంభాషణమును ఆమెను జంపఁబోవుటకు సాక్షియై యుండెను. అనఁగా, ఆమాటలు వినియెను. ఆకృత్యమునుజూచెను.

లక్ష్మ.—చెలఁగి, అంతకుమున్ = ఇతఁడు (కవి) యత్నింపకమున్నె, ఘనతరు = గొప్పవాఁడైన లక్ష్మణకవియొక్క, (ఘన = గొప్పవాఁడు, ఘనతరుఁడు = అంతకంటె (గొప్పవానికంటె) గొప్పవాఁడు. ఘనతముఁడు = అందఱికంటె గొప్పవాఁడు) వాకులలోన్ = వాక్కులయందు, అధిష్ఠించి = ఆవేశించి, సూక్ష్మతవహించి = కనఁబడకుండడాఁగి, ఉన్నయాహరి = ఉన్నట్టి యా విష్ణుదేవుఁడు, లక్ష్మణాగ్రజ = లక్ష్మణకవి, క్షేత్ర = భూమిని, హార్త = అపహరించినదమ్మన్న, మౌర్ఖ్యమునకున్ = మోటుఁదనమునకు, సాక్షియై యుండెన్ = చూచుచుండె ననుట.

తా. దమ్మన మూర్ఖత్వమునకు లక్ష్మణకవివాక్కులలో లీనమై యున్న భగవంతుఁడే సాక్షియనుట.

వ. తదనంతరంబ హరిప్రసాదలబ్ధ విద్యాధురంధరుం డగు నా
నిర్భీకవనచారి తనయున్నచోటు గదలి యల్లన రసాసం
తతిం జేరి సాధువాక్యంబుల ని ట్లనియె. 69

రాఘ.—తదనంతరంబ = పిమ్మట, హరిప్రసాద = సూర్యునియను గ్రహమున, లబ్ధవిద్యాధురంధరుండు = పొందఁబడిన విద్యలుగలవాఁడు (అగు) ఆనిర్భీక = అభయరహితుఁడగు, వనచారి = వనచరుఁడు (హనుమంతుఁడు), తనయున్నచోటుగదలి = ఆకులలోనుండి బైటికివచ్చి; అల్లనన్ = మెల్లగా, రసాసంతతింజేరి = సీతకడకువచ్చి, సాధువాక్యంబులన్ = చక్కని మాటలతో, ఇట్లనియెన్ = ఇట్లుచెప్పెను.

తా. రావణుఁ డేగినపిమ్మట హనుమంతుఁడు సీతయొద్దికి వచ్చి నెమ్మదిగా నిట్లనుచున్నాఁడు. (సూర్యునియొద్ద హనుమంతుఁడు విద్యాభ్యాసము చేసినాఁడు, అను విషయ మిందు సూచించినాఁడు.)

లక్ష్మ.—తదనంతరంబ = తర్వాత, హరిప్రసాదలబ్ధవిద్యాధురంధరుండగు = భగవత్ప్రసాదముచే సమస్తవిద్యలును నేర్చినవాఁడైన, అనిర్భీకవనచారి—అ, నిర్భీ = నిర్భయుఁడైన, కవనచారి = కవిత్వమార్గమునం దిరుగువాఁడు (అనఁగా నిరాఘాట కవిత్వముం జెప్పు కవీశ్వరుఁడనుట), తనయున్నచోటుగదలి = కూరుచుండిన తావునుండిలేచి, అల్ల = ఆ, నరసాసంతతిన్ = ధర్మారావును, చేరి = సమీపించి, సాధువాక్యంబుల నిట్లనియె.

తా. కోపముడిగినపిదప లక్ష్మణకవి ధర్మన్నయొద్దికేగి సాధువాక్యములతో నిట్లనుచున్నాఁడు.

గీ. ఆలకింపు లక్ష్మణాగ్రజన్ముఁ డనుప
శమము గూర్ప వచ్చితి మిముఁ జేరఁ
గా వడి నిట కేను బావని సూర్యాద
రాప్తవిద్యగలదు హరిగురుండు. 70

రాఘ.—ఆలకింపు = సీతా! వినుము. లక్ష్మణాగ్రజన్ముఁడు = శ్రీరాముఁడు, అనుపన్ = పంపఁగా, శమముఁగూర్పన్ = నీకు శోక మునశ మిల్లఁజేయుటకై, ఇటకున్ = ఇక్కడకు, మిముఁజేరన్ = మీయొద్దికి, వచ్చితి = వచ్చినవాఁడను. ఏను = నేను, పావనిన్ = వాయుపుత్త్రుఁడను;

సూర్యాదరాప్త విద్యగలదు = సూర్యునియొద్దఁ జదువుకొంటిని (సూర్యశిష్యుఁడను.) హరి = సుగ్రీవుఁడు, గురుండు = నాకుఁ బ్రభువు.

తా. నేను వాయుపుత్రుఁడగుహనుమంతుఁడను. రాముఁడు నీచిత్తశాంతికై నన్ను నీవున్నతావునకుఁ బంపినాఁడు. నేను సూర్యశిష్యుఁడను. సుగ్రీవుఁడు మాకు రాజు. అని నమ్మకమునకై పలుకుచున్నాఁడు.

లక్ష్మ.—ఆలకింపుము = వినుము, లక్ష్మణాగ్రజన్ముండు = నాయన్నయగు రామకృష్ణయ్య, అనుపన్ = పంపఁగా, శమమున్ = ఓర్పును, కూర్పన్ = కూర్చుటకు, మిముఁ జేరన్, ఇటకు, వచ్చితి = వచ్చితిని. ఏను = నేను, పావని = పవిత్రయగు, సూర్యాదరాప్త విద్యగలదు-సూరి = పండితుల, ఆదరాప్త = దయవలనఁగలిగిన, విద్య= చదువు, కలదు= నాయొద్దనున్నది. హరిగురుండు = ఈశ్వరుఁడే నాకుపదేశించువాఁడు.

తా. నేను మాయన్న పంపిన కారణమున మీకోపము తగ్గించుటకై వచ్చితిని. నేను బెద్దలదయవలన భగవంతుఁడే గురువుగా సమస్తవిద్యలు నేర్చినవాఁడను. అని లక్ష్మణకవి దమ్మన్నతో ననియెను.

వ. అని యనేకప్రకారంబుల వినయపూర్వకంబుగాఁ బలుకుచున్న వినుచున్న రసాసంతతి యతని హితభావంబున నిరీక్షింపక యిట్లను. లంకాపతి యైననీవు నను భంగింతునని యొకవనచారివేషంబున నిట్లు కపటంబుతో మెల్లన మాటలాడవచ్చినాఁడవు దీన నయ్యెడుపురుషార్థం బేది? నీకు సత్ఫలకారణమేది ? నీవాంఛ కొఱగాదు దుస్సహ ప్రకారంబునను గష్టదశంబొందింపక విపత్తిం గుందింపక యేఁ జెప్పెద నూరకపొమ్మని విస్పష్టంబుగా నాడిన విని యాపటుశేముషీకవనౌకసుండు తదింగితం బుపలక్షించి సముచితంబుగా నిట్లనియె.

రాఘ.—అని, అనేకప్రకారంబులన్ = పలువిధములు, వినయపూర్వకంబుగాన్ = మిగుల నడఁకువతో, పలుకుచున్నన్ = చెప్పుచుండఁగా, వినుచున్న + రసాసంతతి = ఆలకించుచున్న సీత, అతనిన్ = అట్లుపలుకుచున్న హనుమంతుని, హితభావంబునన్ = స్నేహభావమున, నిరీక్షింపక = చూడక, ఇట్లనున్ = ఇట్లుచెప్పుచున్నది. లంకాపతివైన నీవు = నీవేరావణుఁడవు అనుట. ననున్ = నన్ను, భంగింతునని = = మోసపుచ్చుటకై, ఒక వనచారివేషంబున = ఒక కోఁతిరూపుదాల్చి, ఇట్లు = ఈప్రకారము, కపటంబులోన్ = మిషపెట్టి, మెల్లన, మాటలాడవచ్చినాఁడవు. దీనన్ = ఈ మోసకృత్యమున, అయ్యెడుపురుషార్థంబు = కాఁబోయెడు ప్రయోజనము, ఏది = ఏమున్నది. నీకు, సత్ఫలకారణమేది = కృతార్థుఁడవగుటకేమి కారణమున్నది. నీవాంఛ = నీకోరిక, కొఱగాదు = తగినది కాదు. దుస్సహప్రకారంబునన్ = నాకు సహింపరానిగతి. కష్టదశంబొందింపక = నన్నుఁ గష్టములపాలుసేయక, విపత్తిం గుందింపక = దుఃఖముచే వందురనీక, ఊరకపొమ్ము, (అని) ఏఁజెప్పెదన్ = నేను చెప్పుచున్నదానను. అని, విస్పష్టంబుగాన్ = ప్రకాశముగా, ఆడినన్ = పలుకఁగా, విని = ఆంజనేయుఁడు విని, ఆ, పటుశేముషీక = మిక్కిలి బుద్ధిమంతుఁడైన, వనౌకసుండు = వానరశ్రేష్ఠుఁడు (వన+ఓకసుఁడు = అడవి యిల్లుగాఁగలవాఁడు) హనుమంతుఁడు, తదింగితంబున్ = ఆమెయభిప్రాయమును, ఉపలక్షించి = తెలిసికొని, సముచితంబుగన్ = దానికిఁదగినట్లు, ఇట్లనియెన్ = ఈక్రిందిరీతిని పలుకుచున్నాఁడు.

తా. సీత యాంజనేయుని నమ్మక రావణచేష్టితమేయని, దీనివలన నీకేమికోరిక తీఱినది?, మోసముచేసినందున నీకేమైనలాభము కలుగునా పొమ్మనియెను. ఆమెమనస్సు కనిపెట్టి బుద్ధిశాలియగుటచే నాంజనేయుఁడామెకు హితవగునట్లు పలుకుచున్నాఁడు.

లక్ష్మ.—అని యనేకప్రకారంబుల, వినయపూర్వకంబుగాఁ బలుకుచున్నన్ = లక్ష్మణ కవిమాటలాడుచుండ, నరసాసుతలి = దమ్మన్న, లంకాపతియైననీవు = లంకనేలకధికారివైననీవు, ననుభంగింతుననియో = నన్నుభంగపెట్టఁదలఁచియా, కవనచారివేషంబునన్ = కపివేషముఁదాల్చి, ఇట్లు కపటంబులోన్ మెల్లన

మాటలాడ వచ్చినాఁడవు...అపటుశేముషీ = అవిస్తారమైనబుద్ధిచే, కవనైక సుందు=కవిత్వమునకు నివాసస్థానమయిన లక్ష్మణకవి, తదింగితంబుపలక్షించి = వానియూహ తెలిసికొని, సముచితంబుగా నిట్లనియెను.

క. ధర శ్రీరామేడ్భక్తుఁడ
గరిమ న్నమ్ము విని నాదుకతన రసాజా
ని రయంబున నినుఁ జేర్చున్
దురిత మణఁచి నెమ్మి రాదు దొసఁగొంద నిఁకన్. 72

రాఘ.—ధరన్ = ఈభూమియందు, శ్రీరామ+ఈట్+భక్తుఁడన్ = రాముఁడను, రాజును, సేవకుఁడను, గరిమన్ = గౌరవమున, నమ్ము=నన్ను విశ్వసింపుము. నాదుకతన్ = నామూలమున, విని = నీవిక్కడనున్నట్లు తెలిసికొని, రసాజాని=రాముఁడు (భూపతియనుట), దురితమణఁచి = రావణరూపమైన పాపమునుబోఁగొట్టి, నినున్=నిన్ను, రయంబునన్ = శీఘ్రముగా, నెమ్మిన్, చేర్చున్=సుఖమును బొందించును. ఇఁకన్=ఇంక, దొసఁగొందన్= కష్టపడుటను, రాదు=నీకు లేదు. నీకేమియు హానిరాదు.

తా. నేను రామభక్తుఁడను. నేను నీవృత్తాంతము చెప్పఁగనే రాముఁడు రావణుని సంహారించి నిన్ను గొనిపోవును. ఇఁక నీకు భయములేదు.

లక్ష్మ—ధరన్, (నేను) శ్రీరామేడ్భక్తుఁడన్ = విష్ణుభక్తుఁడను, గరిమన్, నాదుకతన్ = నాచరిత్రమును, విని, నమ్ము. నరసాజా=పద్మన్నా, దురితము = ఈమాన్యముహరించినపాపము, నినున్=నిన్ను, అణఁచి = చంపి, నిరయంబునన్ = నరకములో, చేర్చున్=ప్రవేశపెట్టును. దొసఁగున్ = ఆపదను, ఒందన్=పొందుటచే, నెమ్మి=ఇష్టము, ఇఁకన్, రాదు.

తా. నేను భగవద్భక్తుఁడను, నాభూమిని హరించితివి. నీకు నరకము తప్పదు. "స్వదత్తాం పరదత్తాం వా యో హరేత వసుంధరామ్, షష్టిర్వర్ష సహస్రాణి విష్టాయాం జాయతే క్రిమిః" అను న్యాయముచొప్పున నీ కాపదయేకాని సౌఖ్యము రాదు. అని లక్ష్మణకవి చెప్పుచున్నాఁడు.

క. లే దమ్మా కష్టము నీ
కేదమ్మా సేగి భీతి ఘృణ నీ వొందన్
రాదమ్మా యింక మిన్నక
పోదమ్మ మదుక్తి నిజము పొలుపు గదమ్మా. 73

రాఘ.—అమ్మా=ఓతల్లీ! నీకున్, కష్టము, లేదు=ఇంకమీఁద నీకుఁ గష్టము రాదనుట. సేగి=కీడును, భీతి = భయమును, ఏదమ్మా = ఎక్కడమ్మా! ఎక్కడను లేదు. నీవు, ఘృణనొందన్, రాదమ్మా = నీకు నింద రాఁగూడదు. ఇంకన్, మదుక్తి = నామాట, నిజముపొలుపుగదమ్మా = సత్యస్వరూపమైనదిగదమ్మా, మిన్నకపోదమ్మా = సత్యవాక్యము నిష్ఫలము కాదమ్మా.

తా. స్పష్టము.

లక్ష్మ.—దమ్మా=దమ్మన్నా, లే=లెమ్ము. నీకే కష్టము; దమ్మా? సేగి=అనుభవము, భీతి=భయము, నీకే = నీకే వచ్చును. నీవు, ఘృణన్ = జుగుప్సను "ఘృణాజుగుప్సాకృపయోః" అని నిఘంటువు. ఒందన్ = అనుభవించుటకు, దమ్మా=దమ్మన్నా, రా=రమ్ము. ఇంకన్, మిన్నక=ఊరక, పో=పొమ్ము. మదుక్తి = నామాట, నిజము=నిశ్చయము. పొలుపుగన్=చక్కఁగా.

తా. నామాటలు సత్యముగలవి కాఁబట్టి, నీకుఁ గష్టము వచ్చును. కీడు, భయము నీకుఁ గలుగును. నింద నీకుఁ గలుగును. అని యొకరీతి శాప మిచ్చెననుట.

క. అని యి ట్లనేకములు పెం
పెనయంగాఁ బలికి జీవితేశునికడకుం
జనుసమయము నీ కిదె వ
చ్చెను వేగిరపడకు మనుచుఁ జెప్పుచు మఱియున్. 74

రాఘ.—అని, ఇట్లు, అనేకములు = పెక్కులు, పెంపెనయంగాఁ బలికి = ఆమెకు సంతోషము కలుగునట్లుచెప్పి, నీకున్, నీకు, జీవితేశునికడ

ఘన్ = భర్తయొద్దకు, చనుసమయమువచ్చెను = వెళ్లు కాలము సమీపించినది. ఇదె=ఇదిగో (అతిశీఘ్రముగాననుట), వేగిరపడకుము=నీవుతొందరపడి ప్రాణాపాయప్రయత్నములు చేసికొనకుము, అనుచున్, చెప్పుచున్, మఱియున్.

తా. అమ్మా నీపెనిమిటియొద్దికి నీవు త్వరలోనె వెళ్లఁ గలవు. నీవు శాంతము వహించి యుండుము.

లక్ష్మి.—అని, యిట్లు, అనేకములు=ఎన్నో వాక్యములు, పెంపెనయంగాఁబలికి, చక్కఁగాఁజెప్పి (తనయతిశయము కొలఁది నిందించి) నీకు, జీవితేశునికడకున్ = యమసన్నిధానమును. "జీవితేశోయమప్రియా" నిఘంటు. జీవితేశుఁడన యముఁడు, భర్తయనర్థమే. చనుసమయము = పోయెడు కాలము, ఇదెవచ్చెన్=మిక్కిలి సమీపించెను. వేగిరపడకుము=నీకేల? తొందరపడకుము. అనుచున్, చెప్పుచు, మఱియున్.

తా. నీవు యమలోకమునకుం బోవుదినములు సమీపించినవి. కొంచె మోపిక పట్టుము.

క. నీపతితత్త్వం బంతయు
వ్యాపకతం జెందునట్లు వర్ణించెద నే
నోపికవాణీ రచనా
నైపుణి నీమదికి నొప్పి నాటుకొనంగన్. 75

రాఘ.—ఓపికవాణీ=సీతమ్మా! నేను, రచనానైపుణిన్ = కల్పనాచమత్కారము. నీమదికిన్ = నీహృదయమునకు, ఒప్పి=ఇష్టమై, నాటుకొనంగన్ = చక్కఁగా మనస్సునకెక్కునట్లు, నీపతితత్త్వంబు = నీభర్తయైనరాముని వాస్తవ చరిత్రమంతయును, వ్యాపకతం జెందునట్లు = ప్రకటమగునట్లు, వర్ణించెదన్ = నీయెదుట నిపుడు చెప్పుచున్నవాఁడను.

తా. అమ్మా, నావాక్యచమత్కారమున శ్రీరామునిగుణములు నీమనస్సున కెక్కునట్లు కొన్ని వర్ణించెదను. అప్పుడైనను నన్ను నమ్మెదవా యనుట.

లక్ష్మ.—నీపతితత్వంబంతయున్ = నీ పాపకృత్యముల ననుట, నేను, ఓపికన్ = శ్రద్ధతో, వాణీరచనానైపుణిన్ = మాటలపొందిక చేత, నీమదిన్ = నీయుల్లమునకు, నొప్పిపాటుకొనంగన్ = బాధతగులునట్లు, వ్యాపకతం జెందునట్లు, నీవు పాపాత్ముఁడ వని యెల్లవారికిఁ దెలియునట్లు వర్ణించెదను.

తా. నీపాపకృత్యము లోకులకందఱకు విశదమగునట్లును దానివలన నీమనసు నొచ్చునట్లును నావాక్యచమత్కారముచే వర్ణించుచున్నాఁడ నని దమ్మన్నతో లక్ష్మణుఁడు పలుకును.

వ. అని తద్గుణంబులు కొన్ని యుగ్గడించుచుం గరంబు మహాదరస్ఫూర్తిఁ జూపినం జూచి తలయూఁచి యప్పు డయ్యమరాట్సన్నిధి యబ్బినట్లు పరవశత్వంబునొంది తనతోఁ బల్కినపల్కులకుం దగుమాటలాడె. మఱియు నతండు మున్నెలం గైకొన్న యన్నరసమాజవరునకుఁ దనయందు హితవిశ్వాసంబుపుట్టుటకై ప్రార్థనాపూర్వకంబుగాఁ దద్భిరుశిరోమణి దక్షిణపాణి నవలంబించి హితవచనంబులు చెప్పి కొంత నిజశక్తి తేటపఱుపక పోరా దనుచు నూహించి పూనిక వనంబు బయలుచేసిన నవ్విబుధవిరోధి ముందే జంబుమాలిముఖ్యభటులం బిలిచి మీర లిప్పుడ వని మరుత్కుమారు నవ్వలికిం ద్రోచి రం డని పంచినం బెచ్చు పెరిఁగి వచ్చినవారలం జిరికిఁగొనక హుంకరించి యెదిర్చినఁ దత్సామర్థ్యంబున నిశ్చేష్టులై యందఱు నాథస్స్వాఖ్యు నాశ్రయించి రంత నతండు తదీయాజ్ఞయాతుల సత్సమాఖ్య యణంచి యెదురులేక కొంతవడినిలిచి వెండియుం దల్లంకాస్థలంబునం దాశముఖ్యాయత్తప్రవృత్తిరై చేరుటకతన నాలంకాపతి సభాస్థానంబు గదిసి కూర్చుండి తదభిముఖంబుగా నిట్లనియె. 76

రాఘు.—అని, తద్గుణంబులు=రామగుణములను, కొన్ని=కొన్నింటిని, ఉగ్గడించుచున్=కొనియాడుచు, (ఉదాహరణరూపమునఁ జెప్పుచు) ఉంగరంబు=రాముఁడిచ్చిన యుంగరమును, మహాదరస్ఫూర్తిన్ = మిక్కిలి యాదరాతిశయమున, చూపినన్=కనఁబఱుపఁగా, చూచి=వీక్షించి, తలయూఁచి= ఇదినిజముగ రాముని యుంగరమె రాక్షసకృత్యము కాదని యెంచి, అప్పుడు=ఆసమయమునందే, అయ్యమ=ఆయమ్మ, సీత, రాట్సన్నిధి = పెనిమిటిదగ్గఱ తావు, అబ్బినట్లు=దొరకినట్లు, పరవశత్వంబునొంది=సంతోషముచే నొడలు తెలియక, తనతోఁ బల్కినపల్కులకున్=తనతో నాడినమాటలకు. తగుమాటలాడెన్ = ప్రత్యుత్తర మిచ్చెను. మఱియుం, అతండు=హనుమంతుఁడు, మున్ను=పూర్వము, ఏలన్=రక్షించుటకై, కైకొన్న=పూనిన, అన్నరసమాజవరునకున్=ఆమనుష్యశ్రేష్ఠుఁడైన రామునకు, తనయందున్=తనవిషయమై, హితవిశ్వాసంబుపుట్టుటకై = ఇష్టమగు నమ్మిక కలుగుటకై, ప్రార్థనాపూర్వకంబుగాన్=ప్రార్థించుచు, తద్భీరుశిరోమణి.= ఆ స్త్రీరత్నము, దక్షిణపాణిన్ =కుడిచేయి, అవలంబించి=పట్టుకొని (బతిమాలుచుఁ జేయిపట్టుకొని), హితవచనంబులుచెప్పి = ఆమెకిష్టమైనమాటలు పలికి, కొంత, నిజశక్తి = తనసామర్థ్యము, తేటపఱుపక=బైలుచేయక (తెల్పక), పోరాదనుచున్ = పోఁగూడదని, ఊహించి=ఎంచి, పూనికన్=ప్రజ్ఞచే, వనంబున్ = అశోకవనమును, బయలుచేసినన్ = చెట్టుచేమలు విఱుఁగఁగొట్టివేయఁగా, అవ్విబుధవిరోధి = రావణుఁడు, ముందే=ప్రథమమునందు, జంబుమాలిముఖ్య = జంబుమాలిమొదలైన, భటులన్=పరివారమును, పిలిచి=రప్పించి, మీరలు=మీరు, ఇప్పుడు, వనిన్ = వనములోనుండి, మరుత్కుమారున్=హనుమంతుని, అవ్వలికిం ద్రోచిరండు = అవతలకు గెంటిరండు, అని, పంచినన్=పంపఁగా, పెచ్చుపెరిఁగి = విజృంభించి, వచ్చినవారలన్ = అక్కడకరుదెంచిన జంబుమాలి మున్నగువారిని, చీరికిఁగొనక=లక్ష్యముసేయక, హుంకరించి = గద్దించి, ఎదిర్చినన్=తిరుగఁబడఁగా, (హనుమంతుఁడు) తత్సామర్థ్యంబునన్=హనుమంతుని శక్తిచేత, నిశ్చేష్టులై = ఏమియుం జేయఁజాలక, ధర్మాఖ్యునిన్ = యమధర్మరాజును,

ఆశ్రయించిరి = శరణుచొచ్చిరి (వచ్చిరియనుట). అంతఱ్ = తర్వాత, అతండు = వానరవీరుఁడు, తదీయ = రావణునియొక్క, అక్ష = అక్షుఁడను, యాతు = రాక్షసుని, లసత్సమాఖ్యయణంచి = పెద్దపేరు నీరుచేసి (అక్షునిజంపి), ఎదురులేక = ఎవ్వరును దనకడ్డు వచ్చువారు లేనికారణమున, తల్లంకాస్థలంబునందుఱ్ = లంకలో, కొంతవడినిలిచి = ఒక్కించుకసేపువిశ్రమించి, ఆశముఖ్యాయత్తవృత్తియై = (చూడవలయుననుట) ఆశముఖ్యముగాఁ గలవాఁడగుటచే, లంకాపతిసభాస్థానంబుగదిసి = రావణుని కొల్వుకూటమునకేగి, కూర్చుండి తదభిముఖంబుగాఱ్ = ఆరావణునికెదురుగా (నిలిచి) ఇట్లనియె.

తా. సీతను నమ్మించి యుంగరము జూపి యామె సంతసించిన పిమ్మటఁదన ప్రభావము కొంత జూపఁ దలఁచి తోఁటగానిచెట్టులన్నియుం విఱిచివైచెను. రావణప్రేరితులై జంబుమాలి అక్షుఁడు మొదలగువారు హనుమంతునిపైఁ గడిసి యేమియుం జేయఁ జాలక మడిసిరి. పిమ్మట నాతఁడు చూడవలె నని యిచ్ఛపడి రావణునియెదుట కేగి యిట్లనియె.

లక్ష్మ.—అని-తద్గుణంబులు = దమ్మన్నగుణములు, ఉగ్గడించుచుఱ్ = నిందాపూర్వకముగఁ బ్రకటించుచు, కరంబు = మిగుల, మహా = విస్తారమగు, దర = భయముయొక్క, స్ఫూర్తిఱ్ = స్ఫురణను, చూపించినఱ్ = కనఁబడునట్లు చేయఁగా, చూచి = దమ్మన్నచూచి, తలయూఁచి, అప్పుడు, అయ్యమరాట్సన్నిధియబ్బినట్లు = ఆయమధర్మరాజును సమీపించినట్లు (వచ్చినట్లు) పరవశత్వంబునొంది = పరవశమైనశరీరముతో, తనతోఁబలికినపలుకులకుఁ దగుమాటలాడెను. (లక్ష్మణకవికి సమాధానముచెప్పెను.) మఱియుఱ్ - అతండు = లక్ష్మణకవి, మున్ = మునుపు, నేలఱ్ = భూమిని, కైకొన్న = పుచ్చుకొనిన, అన్నరసమాజవరునకుఱ్ = నరసయ్యమ్మ పుత్త్రులలో జ్యేష్ఠుఁడైన దమ్మన్నకు, తనయందు, హితవిశ్వాసంబు = ఇష్టమగునమ్మకము, పుట్టుటకై = కలుగుటకు, ప్రార్థనాపూర్వకంబుగఱ్ = వేఁడుకొనుచు, తద్భీరుశిరోమణి = భయశీలుఁడైన దమ్మన్నయొక్క, దక్షిణహస్తంబు = కుడిచేయి, అవలంబించి = పట్టుకొని, హితవచనంబులుచెప్పి = నీకునాకువాదమెందుకు, విరోధమువలన ఫలములేదని పలికి, కొంత = కొంచెము, నిజశక్తిఱ్ = తనసామర్థ్యమును, తేటపఱుపకపోరా

వని = ప్రకటింపకుండ వెళ్లుట తగదని, ఊహించి=ఆలోచించి, ప్రూని=య త్నించి, కినసంబుబయలు చేసినన్ = తనకవిత్వమును బైటఁబెట్టఁగా, నవ్వి = హాసించి, (అంతకోసించినవాఁడు చేయిపట్టిబలిమాలుటయేమని) బుధవిరోధి= పండితద్వేషి (దమ్మన్న), ముందేజంబు=మున్నుగలప్రకాశమును, మాలి=తగ్గి, ముఖ్యభటులఁబిలిచి = సేవకులంబిలిచి, మీరలు = మీరందఱును, ఇప్పుడు = ఇప్పుడే, అవనిమరుత్కుమారున్ -అవని=భూమియందున్న, మరుత్=దేవతలగు బ్రాహ్మణులు, అవనిమరుత్తులు, భూదేవులు. అవనిమరుత్కుమారున్ = లక్ష్మణ కవిని, అవ్వలికిం ద్రోచిరండనిపనిచినన్ = బైటికిఁదఱిమివేయుఁడని, పలికి నన్ =ఆజ్ఞ వెట్టఁగా, పెచ్చుపెరిఁగి = ఆభటులుగర్వించి, వచ్చినన్, వారలన్ = వారిని, చీరికింగొనక = గణింపక, హుంకరించి = ఉహ్హాని, ఎదిర్చినన్ = ఎదుర్కొనఁగా, తత్సామర్థ్యంబునన్ =ఆలక్ష్మణకవిశక్తికి, నిశ్చేష్టులై = చేష్ట లుడిగి, అందఱున్ =భటులు, ఆధర్మాఖ్యున్ =ధర్మారాయుని, ఆశ్రయించిరి = అనుసరించిరి. ఎదురులేక అంతన్, అతండు = లక్ష్మణకవి, తదీయ = దమ్మన్న యొక్క, అక్షయ=నిస్సారమైన, అతుల=సామ్యములేని, పత్సమాఖ్యనడంచి = ప్రఖ్యాతినిక్షీణింపఁజేసి, కొంతవడినిలిచి = కొంచెమునేపూరకుండి, (కొంత వడిన్ =కొంతత్వరగా) వెండియున్ = మఱియు, తల్లంకాస్థలంబునందున్ = లంకమాన్యమునందు, ఆశముఖ్యాయత్తవృత్తియై-ఆశ=అసక్తి, ముఖ్య=ముఖ్య ముగా, ఆయత్త = అధీనమైన, వృత్తియై = వ్యాపారముకలదియై, చేరుటక తనన్ =చేరినందున, ఆలంకాపతి=లక్ష్మణకవి, సభాస్థానంబుగదిసి = సభలోనికి వచ్చి, కూర్చుండి-తదభిముఖంబుగాన్ = ఆదమ్మనకుఁ బ్రత్యక్షముగా, ఇట్లని యెన్ = ఈరీతింబలికెను.

తా. లక్ష్మణకవి భయపెట్టియుం బతిమాలియుఁ దమ్మన్నతోఁ జెప్ప లక్ష్య పెట్టలేదు. మఱియు నవ్వెను. హితవచనంబులు పలికిన మనస్సున కెక్కలేదు. లక్ష్మణకవికొన్ని పద్యములు చదివినఁ గోపించి సేవకులం బిలిచి వీనిని బైటికిఁ దఱుముఁడని యాజ్ఞాపించెను. కాని యాభటు లాతని నేమిచేయుంటకును జాలరైరి. కొల్వులోనికి వచ్చి దమ్మన యెదురుగా నిలిచి కవీశ్వరుఁడు మఱి యు నేమో చెప్పుచున్నాఁడు.

ఆ. చలము వలదు బాలిశ మనుష్యధర్మావ
ర జన రాశిదూష్యవృజినచరిత
చెడనిబుద్ధి యేను జెప్పెద నావచ
నములు హితవుగాఁగ నమ్మి మనుము. 77

రాఘ.—చలమువలదు = పట్టుదలమానుము. బాలిశ=మూర్ఖుఁడ! మనుష్యధర్మావర = కుబేరునితమ్ముఁడా, జనరాశిదూష్యవృజినచరిత = జనులచేదూషింపఁదగిన పాపచరిత్రముగలవాఁడా ! చెడనిబుద్ధి = నాశనముకలుగనిమార్గమును, ఏనుచెప్పెదన్ = నేనుచెప్పుచున్నాఁడను. నావచనములు = నాపలుకులు, హితవుగాఁగ=హితముగ, నమ్మి=విశ్వసించి, మనుము = బ్రతుకుము.

తా. రావణా నీకు నేనుజెప్పెడుహితబోధవలన మేలు కలుగును. నామాటలు విని యట్లు చేయుము.

లక్ష్మి.—బాలిశమనుష్య=మూర్ఖుఁడా ! ధర్మా=ధర్మారామా ! చలము వలదు=మత్సరింపకుము. వరజనరాశి=మంచివారలచేత, దూష్య=దూషింపఁదగినవాఁడా! వృజినచరిత=పాపచరిత్రము కలవాఁడా! చెడనిబుద్ధి = నీవుచెడిపోకుండునుపాయము, ఏనుజెప్పెదన్=చెప్పుదును. నావచనములు = నాబుద్ధులు, హితవుగాఁగ=ఇష్టముగా, నమ్మి, మనుము=జీవింపుము.

తా. నాబుద్ధులు వింటివా నీకుఁ జెఱుగు వాటిల్లదు.విననేని చెడెదవని దమ్మన్నతో కవీశ్వరుఁ డనియెను.

క. సతతము రావుల సద్వం
శతిలకరాజుల వనిం గుశలతరులను సు
స్థితి వడి దిరుగఁగ వనచరు
నితరునివలె ననుఁ జులుకఁగ నెంచి చెడకుమీ. 78

రాఘ.—సతతము = ఎప్పుడును, రావుల=రావిచెట్లులలో, సద్వంశ=వెదురుపొదలలో, తిలకరాజులన్=బొట్టుగచెట్లులుమొదలగు, వనిన్=వనము

లలోనుండు, కుశలన్ = పర్వులలో, తరులన్ = వృక్షములలో, సుస్థితిన్ = సుఖముగా వడిన్ = వేగముగా, తిరుగఁగన్ = తిరుగువాఁడని, ననున్ = నన్ను, వనచరుని = వానరుని, ఇతరునివలె = నీచునివలె, చులుకగ నెంచి, చెడకుమీ = నిరాదరించి చెడి పోకుము. (కుశలతరులన్ = సౌఖ్యముగలిగించు వృక్షములలో ననినను లెస్స.)

తా. నన్ను సామాన్యవానరమువలె నెంచి చెట్టులు చేమలలోఁ దిరుగు నీ క్రోఁతిమాటల కేమి యని నిర్లక్ష్యముగాఁ జూడకుము.

లక్ష్మ.—సతతము = నిచ్చలు, రావులసద్వంశతిలకరాజులు = రావువారి వంశస్థులగు భూపతులు, (రావు + లసద్వంశతిలక) అవనిన్ = లోకములో, కుశలతరులు = నేర్పరులు, అనుసుస్థితిన్ = అనునట్టిమంచిస్థితినే, వడిన్, తిరుగన్ = తిరుగువాఁడను, కవనచరుని = కవిత్వవృత్తియందుఁ జరించువానిని, ననున్, ఇతరునివలె = పెఱవానినిగా, చులుకఁగ నెంచి = తేలికచేసి, చెడకుమీ = చెడ వలదు. "ఇతర స్త్వన్యనీచయోః" అని నిఘంటువు.

తా. నేను రావువంశస్థు లగు ప్రభువుల ప్రఖ్యాతి ప్రకటించుచుఁ దిరుగు కవీశ్వరుఁడను. నన్నుఁ బరునిగా నెంచవలదు.

క. తివిరి మును లంక కరమై
దువరా లటుగాకయుండఁ దుది కీ విపుడ
య్యవనిజ ననింద్య దుర్గా
ని వగుచుఁ గైకొనుట హానినిం జెందుఁ జుమీ. 79

రాఘ.—తివిరి = కుతూహలమున, మును = మునుపు, లంక = ఈలంకా ద్వీపము, కరము = మిక్కిలి, ఐదువరాలు = ముత్తైదువ, అటుగాకయుండగన్ = ముత్తైదువ ముండయగుటకే, తుదికిన్ = నీయంత్యకాలమునకు, ఈవు = నీవు, ఇపుడు, అనింద్యన్ = పూజ్యురాలైన, అయ్యవనిజన్ = సీతను, కైకొనుట = గ్రహించుట, హానిని = మోసమును, చెందుఁజుమీ = లంకకు మోసమువచ్చును సుమా.

తా. నీవు లంకాపతివగుటచే లంక యిపుడు పుణ్యస్త్రీవలెఁ గళకళ లాడుచున్నది. నీవు సీతను దెచ్చుటచే నీకు మరణము తప్పదు. అపుడు లంక వైధవ్యముం జెందును.

లక్ష్మ.—తివిరి=యత్నము చేసి, మును = పూర్వము, లంకకరము=లంక నేలపన్ను, ఏదువరాలు=ఇరువదిరూపాయలు, (గోదావరీమండలమున వరా నాల్గురూపాయలు) అటు కాకయుండఁగ = అట్లు కాకుండునట్లు, జననింద్య= జనులచే నిందింపఁబడఁదగినవాఁడా! దుర్మానివగుచుఁగ=దురభిమానముంబూని, తుదికిఁగ=నీ అంతమునకు, ఈవు = నీవు, ఇపుడు=ఇప్పుడు, అయ్యవనిఁగ=అ భూమినే, కైకొనుటఁగ=పుచ్చుకొనుటవలన, హాని=కీడు, నింజెందుఁజుమీ= నిన్నుఁ బొందును.

తా. ఎంతయత్నము చేయఁగాఁ జేయఁగా లంకనేలకు అయిదువరాల పన్ను పెరిఁగినది. ఇప్పు డదియును రాకుండ నీవు భూమినే హరించితివి. నీకేదో ముందు కీడు రాఁగలదు.

గీ. ఏడు పందు ముల్లోకంబు లెఱుఁగ లంక
నేలకొల పరక్షేత్రాప్తి మేలుగాదు
పేర్మి నాభూమిజాత సంప్రీతితోడ
వీడు మదియె సౌఖ్యము లిచ్చు వేయునేల. 80

రాఘ.—లంకనేల=ఈలంకాద్వీపము, కొలఁగ=హింసచేత, ముల్లో కము లెఱుఁగఁగ=స్వర్గమర్త్యపాతాళములకువినఁబడునట్లు, ఏడుపుఁగ=రోద నధ్వనిని, అందుఁగ=పొందును, పరక్షేత్రాప్తి= పరభార్యలనుహరించుట, మేలు గాదు=మంచిదికాదు. ఆభూమిజాతఁగ = సీతాదేవిని, సంప్రీతితోడవీడుము= ప్రియముగా విడిచిపెట్టుము, పేర్మిఁగ=గౌరవమున, అదియె = ఆసీతనువిడు చుటయే, సౌఖ్యములిచ్చుఁగ=మేలుకలిగించును, వేయునేల=పలుమాటలతో నేమిలాభము.

తా. సీతను నీవు దెచ్చితివి కావున గొప్ప యుద్ధము జరగును. అపుడు లంకాద్వీపముయొక్క యేడుపు మూఁడులోకములకు వ్యాపించును. పరదా రను హరింపఁ గూడదు. వేయిమాటలేల సీతను విడిచిపెట్టుము. నీకు మేలు కలుగును.

లక్ష్మి.—లంకనేలకొల=నాభూమికొలత, లోకంబెఱుఁగన్ = అందఱు నెఱిఁగినంతవఱకు, (ప్రసిద్ధముగ) ఏడుపందుముల్ =మూఁడుపుట్ల పందుము; పరక్షేత్రాప్తి=ఇతరులభూములను స్వీకరించుట, మేలుగాదు. నాభూమి =నాలంకను, జాతసంప్రీతితోడన్ = పుట్టుచున్నయానందముతో, వీడుము= నాకువదలివేయుము. పేర్మిన్ =అతిశయముచే, అదియె=నాదినాకిచ్చుటయే, వేయునేల, సౌఖ్యములిచ్చున్ =సుఖమును గలిగించును.

తా. ఏడుపందులకొలత గలనాభూమిని నీవు హరింపఁ దలఁచుట లగ్గుగాదు. మాది మాకిచ్చిన మడిమాన్యము లిచ్చునంతటి ఫలము గలుగును. లేదేని యెగ్గును బొందెదవు.

ఉ. ఏకత లోకగర్హితపుఁగృత్యము లన్నియు మాని ధర్మరా
యాకర మర్హకామమున కాస్పదమైన సువృత్తి నెమ్మెయిం
గైకొను టొప్పుఁగాక భుజగర్వమునం బరక్షేత్రమీఁగతిం
జేకొనినన్ యశంబు విలసిల్లునె సద్గతి కేగ వచ్చునే. ౮౧

రాఘ.—ఏకతన్ =ముఖ్యముగా, లోకగర్హితపుఁగృత్యములు=లోకముచే నిందింపఁబడుపనులు, అన్నియున్ =అన్నింటిని, మాని=ఉజ్జగించి, ధర్మ= ధర్మమునకు, రై=సంపదకు, ఆకరము = నివాసమును, అర్హకామమునకున్ = ఉచితకామమునకు, ఆస్పదము = ఆధారమును, ఐనసువృత్తిన్ = అయినట్టి మంచివృత్తిని, కైకొనుట = అవలంబించుట, ఎమ్మెయిన్ =ఎట్లయినను (అన్ని విధముల), ఒప్పుఁగాని=తగునుగాని, భుజగర్వమునన్ = బాహుబలగర్వముచే, పరక్షేత్రమున్ =ఇతరులకాంతను, ఈఁగతిన్ =ఈరీతిగా, చేకొనినన్ =గ్రహించినంతనె, యశంబు విలసిల్లునె = కీర్తివ్యాపించునా? సద్గతికేగవచ్చునా= పుణ్యలోకములు కలుగునా?

తా. పరులు నిందించుకార్యములను విడిచి న్యాయముగా సత్కార్యములం జేయవలయును. గాని గర్వముచే నితరకాంతలను దెచ్చి పొందినంతనే యేమిలాభము అని యాంజనేయుని వాక్యము.

లక్ష్మ.—ధర్మరాయా=దమ్మన్నా, ఏకతన్=ఒక్కఁడవై, లోకగర్హితపుఁ గృత్యములు=జనులునిందించుకార్యములను, ఎల్లనుమాని=అన్నిటినివదలి, కరము=మిక్కిలిగా, అర్హకామమునకున్ = తగినవాంఛకు, ఆస్పదము=స్థానము, ఐనసువృత్తిన్=అయినట్టి సద్వర్తనమును, కైకొనుట = అంగీకరించుట, ఒప్పఁగాక=యోగ్యలక్షణముగాని, భుజగర్వమునన్ = బాహుబలమునం గలిగిన యహంకారముచే, పరక్షేత్రమున్ = ఇతరులభూములను, ఈగతిన్=నీవలె, చేకొనినన్ = పట్టుకొనినంతనె, యశంబువిలసిల్లునె = కీర్తికలుగునా, సద్గతికేగవచ్చునా=స్వర్గము దొరకునా.

తా. సద్వృత్తి విడిచి బాహుబలముచే గర్వించి యితరులమాన్యముం గొనినంతనె పుణ్యమా పురుషార్థమా. బొందెతోఁ గైలాసమున కేగెదవా యని కవీంద్రుఁడు పల్కును.

ఉ. తమ్ములు సద్గృహమ్ములు సుతప్రకరమ్ములు సొమ్ము లిష్టవ
ర్గమ్ములు వైభవమ్ములు జగమ్ములు గ్రమ్మఁగ నెమ్మి నుండి పా
పమ్మనిశమ్మొనర్చుట నెపమ్ముగఁ గీడగు నాదుపల్కు వే
దమ్మని రూఢి నమ్ము విహితమ్ము కులమ్ము బలమ్ము నిమ్మగున్.

రాఘ.—తమ్ములు=సోదరులు, సద్గృహమ్ములు = మంచియిండ్లు, సుతప్రకరమ్ములు=గంపెఁడుబిడ్డలు, సొమ్ములు=ధనము, నగలు మొ॥ వైభవమ్ములు=భోగములు, (ఇవియన్నియుం) జగమ్ములు గ్రమ్మఁగన్ = జగద్వ్యాప్తమగునట్లు, నెమ్మినుండి=హాయిగానుండి, పాపమ్ము = పాపకార్యము, అనిశమ్మున్=ఎల్లపుడును, ఒనర్చుట నెపముగన్ = చేయుటయనుమిషచే, కీడగున్ = హానికలుగును. నాదుపల్కు=నామాట, వేదమ్మని=వేదవాక్యమని, రూఢిన్=నిశ్చయముగ, నమ్ము=నమ్ముము. (నమ్మితివేని) కులమ్ము=వంశము, బలమ్ము = బలమును, ఇమ్మగున్=కుదురుపడును. విహితమ్ము=నిశ్చయము.

తా. ఇండ్లు, బిడ్డలు, తమ్ములు, ధనము, పశ్వాదులు, భోగములు గలిగిన నీవు పాపకార్యములు చేయుచున్నందునఁ జెడెదవు. నామాట వేదవాక్యముగ నమ్ముము. నామాట వింటివా నీకు కులము బలము వృద్ధియగును.

లక్ష్మ.—ఈయర్థమునను సర్వము సమానమ కాని - నాదుపల్కు= నావాక్యమును, వే=వేగము దమ్మ=దమ్మన్నా, నిరూఢినమ్ము = నిశ్చయముగా నమ్ముము. అని పదవిభాగము నర్థమును జెప్పవలయును.

ఉ. గాసిగ నెల్లలోకములఁ గాఱియవెట్టుట నీతిగాదు రా
కాసులబల్మి ధర్మహితకార్యము లొప్పఁగఁ జేసి నీ వనం
తాసురకోటిఁ బ్రోచుచును దారమహావిభవం బెలర్ప నెం
తేసుఖలీల నుండుటయెనీతియుఖ్యాతియుభూతిహేతువుల్.

రాక్ష.—రాకాసులబల్మిన్ = రాక్షసబలముచే, ఎల్లలోకములన్ = ప్రపంచమునంతను, గాసిగ=కష్టపడునట్లు, కాఱియవెట్టుట = యాతననొందించుట, నీతిగాదు=న్యాయముగాదు. ధర్మహితకార్యములు=పుణ్యకార్య హితకార్యములను, ఒప్పుగన్=బాగుగ, చేసి=ఒనర్చి, నీవు, అనంత=అంతములేని (లెక్కలేని), అసురకోటిన్=రాక్షసబలమును, ప్రోచుచును=రక్షించుచు, దారమహావిభవంబెలర్పన్ = భార్యవలన లభించిన మంచిభోగముతో, ఎంతేసుఖలీలన్=మిక్కిలిసుఖమును బొందుచును, ఉండుటయె=వర్తించుటయె, నీతియుం =నీతి. ఖ్యాతియు=ఖ్యాతి. భూతిహేతువుల్=ఐశ్వర్య సాధనమార్గమును.

తా. రాక్షసుఁడనుగదా యని లోకములను బాధింప రాదు. దానిని నీతి యనరు. ధర్మకార్యము లొనర్చుచు నీవారిని రక్షించుకొనుము. నీభార్యతో నీవు చరింపుము. ఇదియె నీతి. నీతివలన ఖ్యాతి గలుగును.

లక్ష్మ.—గాసిగన్=కష్టముగ, ఎల్లలోకముల, ఏలోకమునందును, కాఱియవెట్టుట=బాధపెట్టుట, నీతికాదురా=న్యాయముకాదుచుమా. ధర్మ=ధర్మరాయా, కాసులబల్మిన్ = ధనబలమువలన, హితకార్యములు = ఇష్టములైన పనులను, ఒప్పఁగఁజేసి=తగునట్లొనరించి, నీవు, అనంతాసురకోటిన్ = భూదేవతలైనబ్రాహ్మణులను, ప్రోచుచున్ = పోషించుచు, ఉదార=దాతల, మహా= గొప్పదియగు, విభవంబెలర్పన్=వైభవము విశదమగురీతిని, ఎంతేసుఖలీలన్= మిగులసౌఖ్యముగా, ఉండుటయె, నీతియుం, ఖ్యాతియుం, భూతిహేతువుల్=

ఐశ్వర్యమునకు గారణమును. (భూరిహేతువు అనుపాఠమున, భూరి=బంగారు అని చెప్పుకొనవలయును.)

తా. అందఱిని బాధించుట నీతిగాదు. ధనమున్నందుకు మంచిపనులొనర్చి బ్రాహ్మణులను బోషించుట వైభమున దానధర్మము లాచరించుట నీతి అదియే సమస్తమునకుఁ గుదురు.

మ. రతి నెవ్వారలు నిట్టికార్యము లధర్మా చేయరా రావుసం
తతి శార్దూలమువోలె నీవొకఁడ వుద్యత్ప్రౌఢిరతిఁ లంకనా
శ్రీతిసంతానము దివ్యధేను వనసంసేవా పర స్వాశ్రితే
ష్టతరాంచత్ఫల మిచ్చు దాని నరికట్టం జూచి తజ్ఞుండవై.

రాఘు.—రతిఁ=ఆసక్తితో, ఎవ్వారలున్ = ఎవ్వరును, ఇట్టికార్యములు=ఈరీతిపనులు, అధర్మా = ధర్మబాహ్యుఁడా (రావణా), చేయరాదు=చేయఁగడఁగరు. ఆవుసంతతిఁ = ఆవుకూడలు, శార్దూలమువోలె=పులివలె, నీవు, ఒకఁడవు, ఉద్యత్ప్రౌఢిరతిఁ=మిగులఁగాఢ్యమున, లంకఁ=లంకాపట్టణమున, ఆశ్రీతిసంతానమున్=సీతను, దివ్య...దానిని-దివ్యధేను=కామధేనువు, వన=కల్పవృక్షములు (వీనియొక్క), సంసేవా=సేవించుటవలనె, పర=అత్యంతము, స్వాశ్రిత=తన్నుశరణుపొందినవారికి, ఇష్టతర=ఇష్టములైన, అంచత్=తగిన, ఫలమున్=కోరకను, ఇచ్చుదానిని=ఒసంగునట్టిదానిని (సీతకువిశేషణము), అజ్ఞుండవై=బుద్ధిమాలి, అరికట్టంజూచితి=నిర్బంధింప నెంచుచున్నావు.

తా. ఇట్టి దుష్కార్యము లెవ్వరును చేయరు, ఆవుదూడను బెద్దపులివలె నెత్తుకొనివచ్చి కామధేనుకల్పవృక్షములం బోలిన సీతను లంకలోఁ బెట్టుకొనఁ జూచుచున్నావు.

లక్ష్మ.—ధర్మా=ధర్మారాయా, రతిఁ=కోరికతో, ఎవ్వారలును=ఎట్టివారును, ఇట్టికార్యములన్=ఇటువంటి చేతను, చేయరు, ఒనర్పరు. ఆరావుసంతతిఁ=ఆరావువారివంశమున, శార్దూలమువోలెఁ=పెద్దపులిరీతిని, నీవొకఁడవు=నీవుమాత్రము, ఉద్యత్ప్రౌఢిరతిఁ = పుట్టుచున్న ప్రౌఢగుణముకలవాఁ

నీవయి, నాయుంర్వరన్=నాథూమిని, మానక=విడువక, ఇట్లుసంపదున్న లెవిహీనత్వంబు=ఐశ్వర్యనాశనము, నింకెందుచుంటవునై=నీకుఁగలుగుటకై, కైకొంటివి=గ్రహించితి. నానాదుర్గుణగ్రామణీ=నను స్తదుర్గుణములను గుత్తకుఁగొన్న వాఁడా, (నానాదుర్గుణ గ్రామణీ=గ్రామములను గుత్తగొన్న వాఁడా), ఏమనం గలదు.

తా. నీవంశములో నెవ్వరు నీవంటి ధర్మబాహ్యులు లేరు.నీవు నాథూమిని హరించుటకై జన్మించితివి. నిన్నేమనినఁ బ్రయోజనము గలదు-లేదనుట.

క. సచ్చర్య లుడిగి యఘములు
  గ్రచ్చుక గావించునిన్నుఁ గాంచినకతనన్
  హెచ్చణఁగియు నీగోత్రం
  బుచ్చయశోభారహితసమున్నతి నొందున్. 86

రాఘ.—సచ్చర్యలు=సత్కర్మములు, ఉడిగి=మాని, అఘములు=పాపకార్యములు, క్రచ్చుక=చుట్టుకొని, కావించు=చేయుచున్నట్టి, నిన్ను, కాంకాంచినకతనన్ = చూచుటచేత, నీగోత్రము=నీవంశస్థులు, హెచ్చణఁగి=ఔన్నత్యము తగ్గి, ఉచ్చ=ఉన్నతమైన, యశః=కీర్తిచేతను, భా=కాంతిచేతను, రహితసమున్నతిన్ = అతిశయముతగ్గుటను, ఒందున్=పొందును.

తా. నీవు పాపకార్యములు మెండుగఁ జేయుచున్నకతన నిన్నుఁ గాంచి నీవంశమువారు కళకాంతులు తఱిగియున్నారని యాంజనేయుఁడు రావణునితోఁ బల్కెను.

లక్ష్మ.—సచ్చర్యలు = మంచిపనులు, ఉడిగి=విడిచి, అఘములు=పాపములు, క్రచ్చుక=ఆవరించుకొని, కావించునిన్నున్=ఒనర్చునట్టినిన్ను, కాంచినకతనన్=చూచినందున, బుచ్చయ = బుచ్చయగారనునీతండ్రి, హెచ్చు, అణఁగి=మంచిపుత్రులు గల రను నిశ్చయమును వదలి, ఈగోత్రన్ = ఈజగత్తులో, శోభా=కాంతి, రహిత=శూన్యమగు, సమున్నతిన్ = గొప్పదనమును, ఒందున్=చెందును.

తా. నీపలుకులకు నిన్నుం గాంచి నీతండ్రి విన్నఁదనము నొందుచున్నవాఁ డని దమ్మన్నతో లక్ష్మణకవి పలుకుచున్నాఁడు.

ఉ. ప్రాజ్ఞత నెవ్విధంబునను రామునకుం దగుసాటిరావు స
ర్వజ్ఞనృసింహుఁ డాయన సువంశమునన్ జనియించి చెడ్డదు
ష్ప్రాజ్ఞుఁడవీవు కానఁ గువిచారము లన్నియు మాని ధర్మగో
ష్ఠిజ్ఞులు మెచ్చుచొప్పుగని సీతను వేవిడు మంత మేలగున్.

రాఘ.—ప్రాజ్ఞతన్=జ్ఞానమున, ఎవ్విధంబునను = ఏరీతింజూచినను, రామునకున్ = శ్రీరామునకు, తగుసాటిరావు = నీవుసామ్యమునకుఁ దగవు. ఆయన = ఆరాముఁడు, సర్వజ్ఞనృసింహుఁడు = సర్వముం దెలిసిన నరసింహస్వామియే. (తొల్లి నిన్ను హిరణ్యకశిపునిం జంపినవాఁడు) ఈవు=నీవు, సువంశమునన్ = బ్రహ్మవంశమునందనుట, జనించి=పుట్టి, చెడ్డ=చెడిన, దుష్ప్రాజ్ఞుఁడవు = దుష్పాండిత్యముగలవాఁడవు, కానన్=కాఁబట్టి, కువిచారముమాని = దురాలోచనలనువదలి, ధర్మగోష్ఠిజ్ఞులు = ధర్మవేత్తలు, మెచ్చుచొప్పుగని = పొగడురీతినాలోచించి, సీతను = జానకిని, వే=వేగముగ, విడువుము = విడిచిపెట్టుము, అంతన్ = అంతటితోన్, మేలగున్=లాభమగును.

తా. రామునకు నీవు సాటియే లేవు.నీవు మంచివంశమునం బుట్టి చెడుపాండిత్యములు నేర్చితివి. ఇట్టిపనులు మాని సీతను రామున కిచ్చివేయుము.

లక్ష్మ.—ప్రాజ్ఞతన్ = పాండిత్యమున, ఎవ్విధంబునను,రావు సర్వజ్ఞనృసింహుఁడు = రావుసర్వజ్ఞసింగమనీఁడు, రామునకున్=రామునకుజోడు, తగున్=ఒప్పును. ఈవు=నీవు, ఆయనసువంశమునన్ = ఆసర్వజ్ఞసింగమనీఁడుగారిమంచివంశమున, జనియించి=పొడమియును, చెడ్డదుష్ప్రాజ్ఞుఁడవు = చెడ్డబుద్ధిగలవాఁడవు, కానన్=కాఁబట్టి, కువిచారము = కుత్సితాలోచనము, మాని, ధర్మ=ధర్మారాయా, గోష్ఠిజ్ఞులు=సజ్జనసల్లాపములు తెలిసినవారు, మెచ్చుచొప్పనన్ = మెచ్చుకొనులాగున, కని=కనుఁగొని, సీ=ఛీ, తనువే = దేహమే, విడుము=వదలివేయుము, అంతన్=అనంతరము, మేలగున్=లగ్గుగల్గును.

తా. రావుసర్వజ్ఞసింగమనీనివంశమునం దుద్భవించి చెడుపనులు కావించుచుంటివి. నీ విట్టిపనులను మానుము. ఇంతకంటె నీకు మరణము మేలు.

డవై,లంక=లంకభూమిని, సంతాన...త్ఫలము=చక్కఁబఱిచి సేద్యము చేసికొను వారికి కల్పవృక్షాదులవలె మంచిపంటను, ఇచ్చుదానిని, నాత్మీతిక్ = నామూన్యమ్ము; అజ్ఞుండవై = తెలియనితనంబున, అరికట్టంజూచితి = నీపుస్వాధీనము చేసికొనఁ దలంచితివి.

తా. రావువారివంశములో నీవంటివాఁ డెవ్వఁడును లేఁడు. ఇట్టిపని నీవే చేయుచున్నాఁడవు.

మ. అకటా లంకకుఁ గీడుసేయ జననంబై యొప్పుశ్రీపద్మ నా
యక గోత్రోద్భవ ధర్మదూష్యమతివీవై యిట్లుగై కొంటిమా
నక నాయుర్వరసంపదున్నతి విహీనత్వంబు నిం జెందుచుం
టకునై నిన్నిఁక నేమనం గలదు నానాదుర్గుణగ్రామణీ. 85

రాఘు.—అకటా=అయ్యయో, నానాదుర్గుణగ్రామణీ = అనేకదుర్గుణముల్గలవాఁడా, నాయక=లంకాపతీ, లంకకున్ = లంకాద్వీపమునకు, కీడుచేయన్ = హానిచేయుంటకు, జననంబై=పుట్టి, ఒప్పు=తగియున్న, గోత్రోద్భవన్=పుడమియందుదయించిన, శ్రీపద్మను = శోభాయుక్తురాలైనలక్ష్మిని, జానకిని, ధర్మదూష్యమతివై = అధర్మవ్యాపారయుఁడవై, ఈవు = నీవు, ఇట్లు=ఈవిధమున, కైకొంటి=పుచ్చుకొంటివి. (ఏలకైకొంటివనఁగా) మానక= ఉడుగక, ఆయుః=ఆయువు, వరసంపదున్నతి - వర=శ్రేష్ఠమైన, సంపత్= ఐశ్వర్యముయొక్క, ఉన్నతి=అతిశయము, విహీనత్వంబు=లేకపోవుట, నిం జెందుచుంటకునై = నీకాయుస్సంపదలుచెడుటకై, నిన్ను, ఇఁకన్, ఏమనం గలదు = ఏమనవలసినది. ఈపద్యములో మానకయనువ్యతిరేకక్త్వార్థకము ద్రుతాంతముగ వాడఁబడినది.

తా. నీయాయుఁరైశ్వర్యంబులు నశించుటకై లంకకుఁ కీడుచేయఁ బుట్టినసీతను హరించితివి. నిన్నేమనువాఁడను.

లక్ష్మ.—అకటా, లంకకు=లంకభూమికి, కీడుసేయన్=హానిం దెచ్చుటకై, జననంబై=ఉద్భవించి, ఒప్పుశ్రీపద్మనాయకగోత్రోద్భవ=శ్రీకరంబైన పద్మనాయకవంశంబునంబుట్టిన, ధర్మదూష్యమతివి=ధర్మబాహ్యుఁడవు, ఈవై =

చ. అమరుపితామహుండజుఁడు హంసకులప్రభువాజియప్పయో
జము జగ దేకవర్ణ్యము లసచ్ఛుభపీఠ ముదారవాణియై
సమధికలీల భాసిలు ప్రజాపతి నిన్నిఁక మన్న కుండఁ జే
యుమదికి నాదుప ల్కొకటియైన రుచింప దిఁ కేమిసేయుదున్.

రాఘ.—అజుఁడు = అజమహారాజు, అమరు=తగిన, పితామహుండు = తండ్రితండ్రి, హంసకులప్రభువు = సూర్యవంశమువాఁడైన, ఆజి=దశరథుఁడు, అప్ప=తండ్రి, ఓజము=ప్రభావము, జగదేకవర్ణ్యము = జనులచే ముఖ్యముగాఁ గొనియాడఁబడఁదగినది. (లసచ్ఛుభపీఠము = మంచిమూలముగలది.) ఉదారవాణియై=గంభీరవాక్కులుగలవాఁడుగా, సమధికలీలన్ = అధికవిలాసముతో, భాసిలు = ప్రకాశించు, ప్రజాపతి = ప్రజానాథుఁడగు రాముఁడు, నిన్నిఁకమన్నకుండఁజేయన్ = నిన్నుబ్రదుకునందాశలేనివానిఁ జేయుచుండఁగా, నాదుపల్కు = నాహితవాక్యము, మదికిన్ = నీమనస్సునకు, ఒకటియైనరుచింపదు = నీకిష్టముగాదు. ఏమిసేయుదున్.

తా. అజుని మనుమఁడు దశరథుని పుత్త్రుఁడు ప్రతాపశాలి యగు రామునిచే నీవు నాశనముం బొందఁబోవుచున్నకారణమున నీకు నాహితవాక్యమొక్కటియును నచ్చుటలేదు.

లక్ష్మ.—అజుఁడు = విష్ణుపుత్త్రుఁడు, హంసకులప్రభువాజి=రాజహంస గుఱ్ఱముగాఁగలవాఁడు, పితామహుండు=బ్రహ్మ. అమరున్=పిమ్మట. జగదేకవర్ణ్యము, అప్పయోజము=ఆపద్మము, లసచ్ఛుభపీఠము = ఆబ్రహ్మకు మంచి యాసనము, వాణి = సరస్వతి, దార = భార్యయై, సమధికలీలన్, భాసిలు, ప్రజాపతి = బ్రహ్మ, ఇఁక, నిన్ను మన్నకుండఁజేయ మదికిన్, నాదుపలుకు, ఒకటియైనను రుచింపదు. ఏమిసేయుదును.

మ. ధృతి నీ కబ్బినయవ్వరాలు లసదుత్కృష్టప్రభావాప్తి మే
లతి గావించుటచే నయో పరమహేలం జేరి తీరితి నా
క్షితికన్యాయతకోపవాక్పటిమ నిన్ శీఘ్రంబె నిశ్శ్రీకుఁగా
మృతునింగా నొనరించుటల్ నిజముసుమ్మీమాటలిం కేటికిన్.

రా. — ధృతిఁ = ధైర్యముగ, నీకబ్బినయవ్వరాలు = నీకు బ్రహ్మాదులిచ్చినవరములు, లసదుత్కృష్టప్రభావాప్తిఁ = ఎక్కుడుప్రతాపప్రాప్తిని, మేల్గతిఁ = బాగుగ, గావించుటచేఁ = చేయుంటచే, అహో = అయ్యయ్యో, ఈరీతిఁ = ఈవిధమున, పరమహేలన్ - పర = ఇతరుని, మహేలన్ = భార్యను, చేరితివి. అక్షితికన్యా = అసీతయొక్క, ఆయతకోప = అధికకోపముతోఁగూడిన, వాక్పటిమ = వాక్యపటుత్వము, నిన్ = నిన్ను, శీఘ్రంబె = వెంటనే, నిశ్శ్రీకుఁగాన్ = దరిద్రునిగా, మృతునింగా = చచ్చినవానింగా, ఒనరించుటల్ = చేయుంట, నిజముసుమ్మీ = సత్యముసుమీ, మాటలింకేటికిన్ = పలుమాటలతోఁ బనిలేదు.

తా. బ్రహ్మాదులిచ్చిన వరముల ధైర్యమున గర్వించి పరదారాపహరణము గావించితివి. సీతయొక్క కోపముచేత నీవు మృతినొందెదవు. ఇది నిశ్చయము.

లక్ష్మ. — ధృతిఁ = నీకు, అబ్బిన = దొరకిన, అవ్వరాలు = (అయిదువరాలు) ఇరువదిరూపాయలు, లసదుత్కృష్టప్రభావాప్తిమేల్గతి గావించుటచేఁ = నీకుఁ బెద్దయైశ్వర్యమును మేడలు మిద్దెలు కలిగించుటచే, అహో, ఈరీతిఁ, క్షాక్షితికిఁ = నాలంకకొఱకు, పరమహేలంజేరితివి = మిక్కిలివిలాసముతో వచ్చితివి, అన్యా...పటిమ - అన్య = ఇతరులకంటె, ఆయత = ఎక్కుడైన, కోప = కోపమువలనఁబుట్టిన, వాక్పటిమ = నావాక్యదార్ఢ్యముచే, నిన్ = నిన్ను, శీఘ్రంబె, నిశ్శ్రీకున్ = పేదవానిని, మృతునిన్ = మరణించినవానిని, కాన్ = అగునట్లు, ఒనరించుటలు, నిజము. మాటలింకేటికిన్.

తా. నాభూమిమీఁద వచ్చిన యైదువరాలు నిన్నుఁ బెద్దకాఁపురము చేయనిచ్చునా. ఏల నాభూమినిగొంటివి. నాకోపమువలన నీవు చెడిపోదువు.

మ. పగనాభూమిజనాతినిందితచరిత్రత్వంబు దోఁపన్ హరించిగుణాఢ్యుండనుచుబోలెఁ గ్రోలెదవు రాజీవాక్షులో కేశ్వరున్
జగతీస్తుత్యు సులక్ష్మణున్ సుజనరక్షాదక్షు నాయీశు నే
మిగ భావించితివో దురాత్మ సరి మేల్మే లేవిచారస్థితుల్.

రాఘ.—దురాత్మ, తగన్ =ఒప్పునట్లు, ఆభూమిజన్ =జానకిని, నాతి నిందితచరిత్రత్వంబు=మిగులనిందింపఁబడని చారిత్రముకలుగుట, తోఁచన్ = కనఁబడఁగా (నాతి= స్త్రీని, నిందితచరిత్రత్వంబుదోఁపన్, నాతినిన్ = స్త్రీని, దిత = ఖండింపఁబడిన,) హరించి = అపహరించి, గుణాఢ్యుంబునుబోలెన్ = గుణవంతునివలెనే, క్రాలెదవు = వర్తించుచున్నాఁడవు, రాజీవాక్షున్ = పద్మనయనుని, లోకేశ్వరున్ = లోకనాథుని, జగతీస్తుత్యు = విశ్వముచే స్తుతింపఁబడదగినవానిని, సులక్షణున్ = మంచిచిహ్నములు గలవానిని, సుజనరక్షాదక్షున్ =సుజనపరిపాలకుని, ఆయీశున్ =ఆరాముని, ఏమిగభావించితివో = ఎవ్వఁడనుకొనుచున్నావో సరి, మేలుమేలు, విచారస్థితుల్ = నీతలంపులు చక్కగానున్నవి.

తా. సీత నపహరించి బుద్ధిమంతునివలెఁ దిరుగుచున్నావు. ఆరాముఁడనఁగా నీవు, సామాన్యమానవుఁడని తలఁచుచున్నట్లున్నది. సరిసరి.

లక్ష్మ.—జన=జనులచే, అతినిందిత = మిక్కిలినిందింపఁబడి, చరిత్రత్వంబు=నీచరిత్రగలుగుట, తోఁచన్ =తోఁచుటవలన, నాభూమిన్ = సామాన్యమును, తగ, హరించి, గుణాఢ్యుండునుంబోలెన్ =గుణముగలవానివలె, క్రాలెదవు = నటించుచున్నాఁడవు, రాజీవాక్షున్, లోకేశ్వరున్, జగతీస్తుత్యున్, సులక్షణున్ = లక్ష్మీవంతుని, సుజనరక్షాదక్షున్, నాయీశ్వరున్ = నాదేవుండగుభగవంతుని, ఏమిగభావించితివో = ఏమని యెంచుచున్నావో. దురాత్మ, సరి, మేల్మేలు. విచారస్థితుల్.

తా. నాభూమిని జనులెల్ల నిందించురీతిని హరించి యెఱుఁగనివానివలెఁ దిరుగుచున్నావా? నాయిష్టదైవమగు శ్రీవిష్ణువును నీ వెఱుఁగవా?

మ. ఘృణమేల్ చెప్పితిధర్మసూక్తుల పరక్షేత్రాపహార్యాదికా
రణమృత్యర్హుఁడ వౌట మద్విభుఁడు శ్రీరామావనీజానిప్రే
రణసేయంగనెనీదుప్రాణములు జాఱన్ మీటుదుం గోటరా
వణ సర్పంబులఁ దార్క్ష్యుఁడుం బలెను నవ్యశ్లోకసంపాదినై.

రాఘ.—రావణ, ఘృణ = దయచేత, ధర్మసూక్తులన్ = న్యాయమైనమాటలతో, మేల్ = నీకు మేలుమాటను, చెప్పితిని = పల్కినాను. పరక్షేత్ర = పరభార్యలను, అపహృతి=హరించుట, ఆది= మొదలైన, కారణ= హేతువులచే (ఆదికారణ=మొదటిహేతువగుటచే), మృత్యర్హుఁడవౌటన్= చచ్చుటకుఁ దగినవాఁడ వగుటచేత, మద్విభుఁడు=నాయేలికయైన, శ్రీరామావనీజాని = శ్రీరామరాజు, ప్రేరణచేయంగనె= పురికొల్పఁగానె, నీదుప్రాణములు = నీయుసురులను, గోటన్=గోరుతో, నవ్యశ్లోకసంపాదిన్నై = క్రొత్తకీర్తిని సంపాదించినవాఁడనై, తార్క్ష్యుండు = గరుత్మంతుఁడు, సర్పంబులం బలెను = పాములనుజంపినట్లు, జాఱన్ మీటుదున్ = జాఱిపోవునట్లు చిమ్మెదను.

తా. నీమీఁదిదయచేఁ గొన్నిధర్మవాక్యములు చెప్పితిని. పరస్త్రీలను హరించినకారణమున నీకుఁ జావు నిక్కము. మాయేలికయైనరాముని సెలవు పొంది నీప్రాణములను నేనే గరుడుఁడు సర్పములఁ గొనినట్లు కొందును.

లక్ష్మ—ధర్మ= ధర్మారాయా, ఘృణన్ = జాలివొడమి, సూక్తులన్ = మంచిమాటలను, చెప్పితిన్ = చెప్పి బోధించినాఁడను. పరక్షేత్రాపహృతి = ఇతరులభూములను గైకొనుటయే, ఆదికారణ=ముఖ్యమైన హేతువుగాఁగల, మృతి = మృతినొందుటకు, అర్హుఁడవు = తగినవాఁడవు; ఔటన్ = అగుట చేత, మద్విభుఁడు = నాస్వామియైన, శ్రీరామావనీజాని = విష్ణుదేవుఁడు, (శ్రీరామా = లక్ష్మికిని, అవనీజాని = భూమికిని భర్త.) ప్రేరణచేయంగనె= ప్రోత్సాహము చేయఁగనే తోడనె, రావణ = రోదనముచేయించునట్టి, సర్పంబులన్ = పాములను, తార్క్ష్యుండుబలె = గరుత్మంతుఁడురీతిని, నవ్యశ్లోకసంపాదిన్నై = క్రొత్తపద్యములను రచించి, గోటన్ = నఖాగ్రమున, నీదుప్రాణములన్, జాఱమీటుదున్ = మీటెంతు.

తా. నీవు చెడిపోకుండ హితబోధ చేసితిని. నీవు కావించినపరమాన్యాపహారణమునకుఁ జావు శిక్ష. ఎప్పుడు నాభగవంతుఁడు నన్నుఁ బురికొల్పునో యపుడు నీమీఁదఁ గ్రొత్తగాఁ దిట్టుపద్యములు చెప్పి నిన్నుఁ జంపెదను.

వ. అని మిట్టనాడినం గోపించి. 92

తా. రెండుపక్షములను సుగమము. ముట్టనాడినన్ = మనస్సునొచ్చునట్లు పలికినకారణమున.

క. అంతం గ్రూరతతో హను
మంతుమహావాల మతఁ డమరుతీక్ష్ణత బ
ల్వింతగను జూపుశిఖశిఖ
లెంతయు నుప్పతిలునట్టు లెసఁగం జేసెన్. 93

రాఘ.—అంతన్ = కోపించినపిమ్మట, క్రూరతతో = క్రూరత్వముచే, హనుమంతు= ఆంజనేయుని, మహావాలము=పెద్దతోఁకను, అమరుతీక్ష్ణతన్ = మిగులవేఁడిని, బల్వింతగనుజూపు = మిక్కిలి వింతగాఁ గనఁబడుచు, శిఖశిఖలు= అగ్నిజ్వాలలు, ఎంతయున్=మిక్కిలి, ఉప్పతిలునట్టులు = పొడమునట్లు, ఎసఁగంజేసెన్ = చక్కఁగా నొనర్చెను.

తా. కోపించి రావణుఁడు హనుమంతునితోఁకకు నిప్పుముట్టింపించెను.

లక్ష్మ.—అంతన్ = తర్వాత, మంతు = అపరాధములకు, మహా+ఆవాలము = పెద్దయాధారమైన, అతఁడు = ధర్మారావు, క్రూర+తత + ఊహను = క్రూరమగు, విస్తారమైన, యాలోచనతో, బల్వింతగన్ = మిగుల నచ్చెరువుగ, చూపుశిఖ = నేత్రాగ్నియొక్క, శిఖలు=మంటలు, ఎంతయున్, ఉప్పతిలునట్టులు = పుట్టునట్లు, అమరుతీక్ష్ణతన్ = అమరినవేఁడిని, ఎసఁగన్, చేసెన్.

తా. లక్ష్మణకవిపై ధర్మారావునకుఁ గోపమువచ్చి కన్ను లెఱ్ఱఁజేసెనఁట.

గీ. అప్పు డయ్యారె వెట్ట మాయావి చిత్ర
గతి గనుచునుండ నాకవిమతమతిభయ
జనకముగ నొప్పె లంకదెసను గణంగి
తగులుకొనుచింత నంత నెంతయు ఘనముగ. 94

రాఘ.—అప్పుడు= ఆసమయమున, అయ్యారె = అద్దిరా, కణంగి= ప్రయత్నమొనర్చి, లంకదెసను = లంకవైపున, తగులుకొనుచింతన్ = లగ్న

మగు విచారముతో, అంత = అంతట, ఎంతయుఁన్ = మిక్కిలి, ఘనముగన్ = గొప్పదిగా, మాయావి = మాయలుగల రావణుఁడు, చిత్రగతిన్ = బొమ్మరీతిని, కనుఁగొనుచుండఁన్ = చూచుచుండఁగా, వెట్ట = వేఁడి, నాక = స్వర్గమునకు, విమత = విరోధులయిన, రాక్షసుల, మతి = మనస్సునకు, భయజనకముగన్ = భయము గల్గించునదియై, ఒప్పెన్ = కనఁబడియెను.

తా. లంకాపట్టణము తోఁకనుండి వెడలినమంటచేఁ గాలుచుండ రావణుఁడు నిశ్చేష్టుఁడై బొమ్మవలెఁ గాంచుచుండెను. తక్కినరాక్షసు లందఱును భయపడిరి.

లక్ష్మ.—అప్పుడు = దమ్మన్నగారు కోపింపఁగా, అయ్యారెవెట్టము = ఆర్యవటము, ఆరెవెట్టము, ఆరాటము నను పేరులుగల యాగ్రామము, ఆయావిచిత్రగతిన్ = ఆవిచిత్రమైనవిధమును, కనుచుండన్ = చూచుచుండఁగా, ఆకవిమతము = ఆలక్ష్మణకవి యభిప్రాయము, లంక దెసన్ = లంకమాన్యము వంకకే, కణంగి = కడఁగి, తగులుకొనుచింతన్ = చిక్కుకొనిన విచారముచే, ఎంతయుం ఘనముగ, అతిభయజనకముగన్ = మిక్కిలి భయోత్పాతకారణమై, ఒప్పెన్.

తా. ధర్మారాయునికోపమును ఆర్యవటగ్రామవాసు లందఱుం గనుచుండిరి. లక్ష్మణకవికి లంకమీఁదితలంపు విడువలేదు.

వ. తదనంతరంబ.

క. కొమరొప్ప నపుడు విబుధజ
నము లచ్చెరువొంది కనుఁగొనఁగ హేలన వి
క్రమసుస్థితి నవ్వానర
సమాజమణి యందు వెడలె స్వజనమ్ము గనన్. 95

రాఘ.—కొమరు + ఒప్పన్ = తగినట్లు (బాగుగ), అపుడు = అప్పుడు, విబుధజనములు = దేవతలు, అచ్చెరువొంది = వింతపడి, కనుఁగొనన్ = చూచుచుండఁగా, హేలన = విలాసముగానే, విక్రమసుస్థితిన్ = మంచిపరాక్రమస్థితిచే, అవ్వానరసమాజమణి = ఆవానరసమూహశ్రేష్ఠుఁడైన హనుమం

తుఁడు, అందుక = ఆయుగ్నిలోనుండి ఆలంకలోనుండి, స్వజనమ్ముగనక = రావణునిజనులందఱుఁ జూచుచుండఁగా, వెడలెక = బైలుదేఱెను.

తా. దేవతల కాశ్చర్యము కలుగునట్లు లంకలోనుండి హనుమంతుఁడు బైటికి వచ్చెను.

లక్ష్మ.—కొమరు = అందము, ఒప్పక = ఒప్పునట్లు, అపుడు, విబుధజనమఃలు = విద్వాంసులు, అచ్చెరువొందికనుఁగొనక = ఆశ్చర్యముతోఁ గాంచుచునుండఁగా, హేలన = హేళనముగ, విక్రమస్థితిక = పరాక్రమముతో, నవ్వి = పరిహాసించి, అనరసమాజమణి = అనరసాంబాపుత్రులలో శ్రేష్ఠుఁడు, దమ్మన్న, స్వజనమ్ము=తనవారు,కనక =చూచుచుండఁగా, అందుక = ఆకొలువుసావడిలోనుండి, వెడలెక = బైలుదేఱెను.

తా. దమ్మన్న లక్ష్మణకవిం గాంచి పరిహాసించి కొలువులోనుండి లేచెను. ఈపద్యములో నీరెండవయర్థమున, నవ్వి+అనరసమాజమణి యను తావున, నవ్వానరసమాజమణి యని స్వార్థకేకారమునకు సంధిగలదు.

96

వ. అవ్విధంబున.

క. తను నాద మ్మనయాహిత
ఘననికృతిం జేయుచును సగర్వోక్తుల బ
ల్మిని మీఱఁగఁ గణఁగి వడిగ
వననిధియు త్తరమునకు నవారణఁ జొచ్చెక. 97

రాఘ.—తనునాదమ్ము = శరీరధ్వని, అనయ = నయరహితమై, ఆహిత = కూర్పఁబడిన, ఘన = మేఘముల, నికృతిక = తిరస్కారమును, చేయుచును, సగర్వోక్తులబల్మిని = గర్వయుక్తవాక్యములతో, మీఱఁగక = అతిశయించునట్లు, కణఁగి = పూని, వడిగక =శీఘ్రముగ, వననిధియుత్తరమునకుక =సముద్రపుటుత్తరదిశకు, అవారణక = నిరాటంకముగా,చొచ్చెక = ప్రవేశించెను.

తా. మేఘగంభీరమై తిరస్కారముం గావించు వేగముతో హనుమంతుఁడు గర్వోక్తు లాడుచు సముద్రముయొక్క ఉత్తరభాగమునకుఁ బోయెను.

లక్ష్మ.—ఆదమ్మన = ఆధర్మ్యారావు, తనను (లక్ష్మణకవిని,) ఆహిత = చేయఁబడిన, ఘన = అధికమైన, నికృతిన్ = పరాభవముగలవానింగా, చేయుచును (అనఁగాఁ దిరస్కరించుచు), సగర్వోక్తులన్ = అహంకార వాక్యములచే, బల్మిని = బలముతో, మీఱఁగన్, కడఁగి = యత్నించి, వడిన్ = త్వరగా, కవననిధిన్ = కవిత్వమునకు నిధానమైనలక్ష్మణకవితో, ఉత్తరమునకున్ = ప్రతివాదమునకు, చొచ్చెన్ = ఆరంభించెను.

తా. లక్ష్మణకవిని దిరస్కారభావమునం జూచుచు సగర్వముగ నాతనికిఁ బ్రత్యుత్తర మిచ్చుటకు మొదలిడెను.

వ. అప్పు డానిర్భీకవనచారితో మున్ను చ్చటఁ గొల్వు దీర్చి
యున్న సమీపస్థితబంధువానరసమాజవరుం డాభూమినం
దినీనిరూఢప్రసంగంబు సేయుచుండ నంత నక్కొల్వువా
రందఱు నొక్కుమ్మడి వివిధవాక్యమ్ములు పల్కుచుండి రంతఁ
గొంతతడవునకు మఱియును. 98

రాఘు.—అప్పుడు, ఆనిర్భీక = నిర్భయుఁడైన, వనచారితోన్ = వానరునితో, మున్ను = తొల్లి, కొల్వుదీర్చియున్న = కొలువున్న, సమీపస్థితబంధువానర సమాజవరుండు-సమీప = తనయొద్ద, స్థిత = ఉండిన, బంధువానర = బందుగులయిన క్రోఁతుల, సమాజ = సంఘములో, వరుండు = మిన్నయైనయంగదుఁడు, ఆభూమినందినీ = ఆసీతాదేవింగూర్చిన, నిరూఢ = నిశ్చయమైన, ప్రసంగంబు = ప్రస్తావన, చేయుచుండన్ = చేయుచునుండఁగా, అంతన్ = అంతట, అక్కొల్వువారందఱును, ఒక్కుమ్మడిన్ = ఉవ్వెత్తుగ, వివిధవాక్యమ్ములు = పలుమాటలు, పల్కుచుండిరి = ఆడుచుండిరి, అంతన్, కొంతతడవునకున్ = మఱికొంతసేపునకు, తాత్పర్యము సులభము.

లక్ష్మ.—అప్పుడు = ఆసమయమున, నిర్భీ = భయరహితుఁడైన, కవన చారితోన్ = లక్ష్మణకవితో, మున్ను = ముందు, అచ్చటన్ = అక్కడ కొల్వుదీర్చియున్న, సమీపస్థిత = దాపునఁగూర్చుండిన, బంధువు = చుట్టాలు

గల, ఆనరసమాజవరుండు = దమ్మన్న, అభ్యామిక్ = ఆలంకనేలను, అందు నీని=దొరకుండఁజేయుఁనట్టి, రూఢప్రసంగంబు = రూఢియైన ప్రసంగమును, చేయుచుండక్, అంతక్, అక్కొల్వువారందఱుక్, ఒక్కుమ్మడిక్ = ఒక్క సారిగా, వివిధవాక్యమ్ములు = అనేకవిధములగుపలుకులను, పల్కుచుండిరి = వచించుచుండిరి, అంతక్ = అంతట, కొంతతడవునకుక్ = మఱికొంతజాగు చేయుటకు, మఱియుఁక్ = ఇంకను.

క. వారకలంకాపేక్షో
దారత రా జాంబవత్సమాహితబుద్ధి
ప్రేరణ మెఱయఁగఁ బావని
తారాసంతతి సుకీర్తి దనుముందటికిక్. 99

రాఘు.—వారు = ఆవానరులు, అకలంక = స్వచ్ఛమైన, అపేక్షా= చూడవలెననుకోరికయొక్క, ఉదారతక్ = అతిశయముచే, రాక్=రాఁగా, జాంబవ... ప్రేరణ-జాంబవత్ = జాంబవంతుని, సమాహిత = సమాధానము గల, బుద్ధి = తెలివియొక్క, ప్రేరణ = ప్రేరేపణ, మెఱయక్ = ప్రకాశిం పఁగా, పావని= ఆంజనేయుఁడు, సుకీర్తి = మంచికీర్తిగల, తారాసంతతి = అంగదుఁడు, ముందటికిక్ = ఎదుటికి.

తా. వానరులందఱును జూడవలె నని కోరుచుండఁగా, జాంబవంతుఁడును అంగదుఁడు ముందటికేఁ బనుమని సాగించుచుండఁగా నని తాత్పర్యము.

లక్ష్మ.—మాహితబుద్ధిప్రేరణక్ - మాహిత = లక్ష్మీప్రియుఁడైన దేవుని, బుద్ధిప్రేరణక్ = తనబుద్ధిని ప్రేరేపించుటచే, లంకా = లంకభూమి యందలి, అపేక్షా = ఆశయొక్క, ఉదారతక్ = మిక్కుటమగుటచే, రాజాంబవత్స = లక్ష్మణకవి, వారక = మానక, మెఱయక్ = ప్రకాశిం పఁగా, పావని = పవిత్రమైన, తారాసంతతి = నక్షత్రములవంటి, సుకీర్తి= సుయశస్సు, తనుక్ = తన్ను, ముందటికిక్ = ముందునకు.

తా. ఈశ్వరుఁడు తనభూమిపై యాశయొక్కుడు నేయఁగా లక్ష్మణకవి (క్రియ క్రిందిపద్యములో నున్నది.)

గీ. సాగనిచ్చుచుండ నరిగెఁ జాయమివుల
సొంపుమీఱునాలోకరాజు లసమాన
దృఢతరస్థితి నెరయ దర్శింప నంత
నమర నరసమ్మతనయుండు నతని జూచె. 100

రాఘ.—సాగనిచ్చుచుండన్ = సాగించుచుండఁగా, అరిగెన్ = ఆంజనేయుఁడెదుటికి వెళ్లెను. (సుగ్రీవునియెదుటికి), చాయమివులన్ = కాంతియతిశయించునట్లు, సొంపుమీఱు, ఆలోకరాజు=దర్శనప్రధానుఁడగు సుగ్రీవుఁడు, లసమాన = ప్రకాశించునట్టి, దృఢతరస్థితి = దార్ఢ్యము, నెరయన్ = వ్యాపించునట్లు, దర్శింపన్ = చూపింపఁగా, అంతన్, అమరన్, నరసమ్మతనయుండు - నరసమ్మత = జనులకిష్టమైన, నయుండు = న్యాయము గలవాఁడు (రాముఁడు), అతనిన్ = ఆహనుమంతుని, చూచెన్ = కనుఁగొనియెను.

తా. జాంబవంతుఁడును, అంగదుఁడును, ఆంజనేయుని, సుగ్రీవుని యెదుటం బెట్టిరి. సుగ్రీవుఁ డాతని రామునిసన్నిధికిం గొనిపోయెను.

లక్ష్మ.—సాగనిచ్చుచుండన్ = (సుకీర్తితన్ను) ముందటికిఁ ద్రోయుచుండఁగా, అరిగెన్ = వెళ్లెను. చాయమివులన్, సొంపుమీఱు, ఆలోకరాజులు = ఆవెలమదొరలు, అసమాన= సాటిలేని, దృఢతరస్థితి, నెరయన్ = ప్రకాశింపఁగా, దర్శింపఁగా = దర్శనముచేయింపఁగా, అంతన్, అమరన్, నరసమ్మతనయుండు = నరసాంబగారిపుత్రుఁడు (ధర్మారావు), అతనిన్ = ఆలక్ష్మణకవిని, చూచెన్.

వ. అప్పు డానిర్భీకవనచారి యన్నరసమాజవర్యున కిట్లనియె.

రాఘ.—అప్పుడు = ఆసమయమున, ఆనిర్భీకవనచారి = భయములేనియావానరుఁడు, అన్నరసమాజవర్యునకున్ = ఆజనులకురాజైనరామునకు, ఇట్లనియెన్.

లక్ష్మ.—అప్పుడు - ఆనిర్భీకవనచారి = భయరహితుఁడైనకవీంద్రుఁడు (లక్ష్మణకవి), అన్నరసమాజవర్యునకున్ = దమ్మన్నగారికి, ఇట్లనియెన్.

క. కనుఁగొంటిని సీతారమ
ణిని భవిశదకీర్తి వాసి నెరయ ననయ మా
త్మ నిను వదలకున్నది లం
కను బ్రాణముతోడ నీని కామమహిమచేన్. 102

రాఘ.—భ = నక్షత్రములవలె, విశద = స్వచ్ఛమైన, కీర్తిన్ = యశస్సుగలిగిన, సీతారమణిని = సీతాదేవిని, కనుఁగొంటిని = దర్శించితిని. వాసి = ప్రసిద్ధి, నెరయన్ = అతిశయింపఁగా, ఆత్మన్ = హృదయములో, అనయమ్మున్ = ఎల్లప్పుడును, నినువదలక = నిన్నేస్మరించుచుననుట, లంకన్ = లంకాద్వీపములో, నీనికామ మహిమచేన్ = ఎల్లప్పుడునిన్నుస్మరించుచున్న కారణమున నీయతిశయప్రభావమున, ప్రాణముతోడనున్నది = బ్రదికియున్నది.

తా. సీతను జూచితిని రాక్షసులనడుమ నీస్మరణమాత్రముచేతఁ బ్రాణములు నిల్పుకొని యున్నది గాని లేకున్న జీవింప నేరదు.

లక్ష్మ.—కనుఁగొంటిన్ = జూచితిని; సీ = ఇస్సిరో, తార = స్వచ్ఛమైనముత్తెములలో, మణి = వజ్రములలో, నిభ = సమానమైన, శరద = ప్రకాశమానమైన, కీర్తిన్ = కీర్తిని, వాసి = పోఁగొట్టుకొని, నెరయన్, అనయము = అన్యాయవృత్తి, నిన్నున్, ఆత్మన్ వదలకున్నది = నిన్నువిడుచుటలేదు. ఏల ? లంకను = నామాన్యమును, ప్రాణముతోడన్ = నీకంఠములోఁ బ్రాణముండఁగా, ఈని = ఈయనట్టి, కామ = దురాశయొక్క, మహిమచేన్ = ప్రభావమువలన.

తా. నాభూమి నాకిచ్చుట కిచ్చవోడమని కారణమున నిన్ను అన్యాయదేవత యాశ్రయించినది. నీకీర్తిని ధ్వంసముచేయును. ఇది నేను దెలిసికొంటిని.

గీ. అని నయము నొందుధర్మసమాఖ్యుఁడు హరి
కరుణ నొప్పారు లక్ష్మణాగ్రజునితోడఁ
జెప్పఁగలమాట లన్నియుఁ జెప్ప నతఁడు
సేన నడిపించె లంకపై చిత్తము నిడి. 103

రాఘు.—అని = ఇట్లుచెప్పి, నయమున్ = మంచిని, ఒందు = పొందు నట్టి, ధర్మముచేతనైన, సమాఖ్యుఁడు = యశస్సుగల, హరి = వానరశ్రేష్ఠుఁడైన హనుమంతుఁడు, కరుణన్ = దయతో, ఒప్పారు = కూడుకొనిన, లక్ష్మణాగ్రజు నితోడన్ = రామునితో, చెప్పఁగలమాటలన్నియుఁ జెప్పన్, అతఁడు = ఆరాముఁడు, లంకపై, చిత్తమునిడి = లంకాద్వీపమునకుఁ బోవలయునని, సేననడిపించెన్ = కపిసైన్యమును గదలించెను.

తా. హనుమంతుఁడు లంకలోని కెట్లుపోవలయునో మొదలైన సంగతులు తెల్పఁగా నట్లే రాముఁడు సేనతో లంకకై ప్రయాణమును సాగించెను.

లక్ష్మ.—అనినన్ = అనఁగా, యమునొందు = యమునిఁజేరనున్న, ధర్మసమాఖ్యుఁడు = ధర్మారావు, హరికరుణన్ = ఈశ్వరునికటాక్షముతో, ఒప్పారు, లక్ష్మణాగ్రజునితోడన్ = లక్ష్మణకవితో, చెప్పఁగలమాటలన్నియున్, చెప్పన్, అతఁడు = ఆలక్ష్మణకవి, లంకపైచిత్తమునిడి = లంకభూమిపై మన స్సుంచి, సేననడిపించెన్ = చాలసంవాదమును (ప్రసంగమును) జరిగించెను. (సేనయనునది చాలననునర్థమిచ్చునది)

తా. చెప్పఁగలమాటలన్నియుఁ గాలముసమీపించిన దమ్మన్న యీశ్వరానుగ్రహముగల లక్ష్మణకవితోఁ జెప్పెను. ఆకవియుఁ దనభూమివిషయమై చాల సంభాషించెను.

క. వడి నటు నడిపించియుఁ ద
జ్జడధిం దగ దాఁటఁ జేయునదుపాయం బే
ర్పడ గోరుచుఁ గడు సద్విధి
నుడుగక యచ్చోట నాతఁ డుండెం బేర్మిన్. 104

రాఘు.—వడిన్ = వేగముగా, అటు = ఆలంకవైపునకు, నడిపించియుం = కపిసేనను దరలించియుం, తజ్జడనిధిన్ = ఆయక్కడనున్న సముద్రమును, తగన్ దాఁటఁ జేయునుపాయంబున్ = తేలికగానవతలియొడ్డునకుఁ బోవుమార్గమును, ఏర్పడన్ = కనఁబడుచునట్లు, గోరుచున్ = ప్రార్థించుచు, సద్విధిన్ = మంచినియమప్రకారము, ఉడుగక = నిశ్చలుఁడై, అతఁడు = రాముఁడు,

అచ్చోటన్ = ఆకడలియొడ్డున, పేర్మిన్ = గంభీరముగా, ఉండెన్ = సముద్రునిం బ్రార్థించుచు నిష్ఠతో నుండెను.

తా. నేనను సముద్రసమీపమునకుఁ గొనిపోయి సముద్రము దాఁటుటకై యుపాయముం దెల్పుమని శ్రీరాముఁడు సముద్రునిం గోరుచుండెను.

లక్ష్మ.—అతఁడు = లక్ష్మణకవి, వడిన్ = వడిగా, నడిపించియుంన్ = చాల ప్రసంగము జరగించి, తత్+జడ+ధిన్ = ఆ మందబుద్ధిని (దమ్మన్నను), తగన్ = బాగుగ, దాఁటఁజేయు నుపాయంబు = అతిక్రమించుటకైన యుపాయమును, ఏర్పడఁగోరుచున్ = చక్కఁగ వేఁడుచు, సద్విధిన్ = సదాచారమును, ఉడుగక = విడువక, అచ్చోటన్ = ఆధర్మారాయనివాసమున, పేర్మిన్, ఉండెన్.

తా. కొంత ప్రసంగము చేసి దమ్మన్నగారిను క్షిప్రత్యుక్తులతో నతిక్రమింపవలె నని యెంచుచుండెను.

వ. అంత నచ్చటఁ దద్వృత్తాంతం బంతయు వినినవాఁ డగుటం
జేసి. 105

తా. ఈసంగతియంతయుం వినియున్న వాఁడు కావున. (రెంటికిసమము)

క. లోకాహితు భ్రాత బుధా
నీకభయదచరితు ధర్మనిధనాసక్తున్
వే కనుఁగొని భద్రసమా
ఖ్యాకారి విభీషణుండు కడఁకం బలికెన్. 106

రాఘ.—భద్ర = శుభప్రదమగు, సమాఖ్యా = కీర్తిని, కారి = చేసెడు, విభీషణుఁడు, లోకాహితుభ్రాత = లోకకంటకుఁడైనవాని (రావణుని) తమ్ముఁడు, బుధానీకభయదచరితున్ = దేవతలకు భయముగలిగించుచరిత్రము గలవానిని, ధర్మనిధనాసక్తున్ = ధర్మనాశనపరుని (అన్నను), వేకనుఁగొని = వేగముగ వచ్చిచూచి, కడఁకన్ = పట్టుదలతో, పలికెన్ = ఈక్రిందిరీతిం బలికెను.

తా. హనుమంతునిచరిత్రము విని విభీషణుఁడు తనయన్నయొద్దికి వచ్చి యీక్రిందిరీతిగా బుద్ధులు చెప్పెను.

లక్ష్మ.—విభీషణుండు (వి+భీషణుండు) నిర్భయుండును, భద్రసమాఖ్యా+ఆకారి = భద్రయ్యయని, పిలువఁబడుచున్నవాఁడును, (దమ్మన్నతమ్ముఁడు) లోకాహితున్ = అందఱకును విరోధియైన దమ్మన్నను, బుధానీకభయదచరితున్ = పెద్దలకు బెదరుపుట్టించు స్వభావముగలవానిని, ధనాసక్తున్ = ధనాపేక్షకలవానిని, ధర్మనిన్ = దమ్మన్నను (ధర్మునిన్ అని యుండవలెను. కాని, ఎల్లఁడు, పుల్లఁడునను తెనుఁగుపదములనువలె నిప్పటిపండితులు కొందఱు గరుడఁడు, ఇత్యాదుల ప్రయోగించుచున్నందునను, శ్లేషలోవచ్చుటచేతను, నిందయందుఁగొందఱు సమ్మతించుటచేతను వ్యుత్పత్తిసంస్కార దోషమనరాదు) భ్రాతన్ = తనయన్నను, వేకనుఁగొని = తొందరగాఁజూచి, కదఁకన్ = ధైర్యముగా, పలికెన్ = ఇట్లు హితముచెప్పెను.

తా. దమ్మన్నతమ్ముఁడు భద్రయ్య యనునాయన యన్నతో నిట్లు హితవచనములు ముచ్చటించెను. ఈయర్థములో "ధర్మనిన్" అని యెట్లో సాధించుటకంటె, "ధర్మనిధనాసక్తున్" అనియే చెప్పినమేలు.

గీ. జ్యేష్ఠుఁడా లక్ష్మణాగ్రజక్షేత్ర మీవు
వదలకుండిన మోసంబు వచ్చు నింకఁ
జండనిర్భీకవనచారి పిండి ప్రోలి
కవికులవరుతో రిపుత ముఖ్యముగ వలదు. 107

రాఘ.—జ్యేష్ఠుఁడా = ఓయన్నా ! లక్ష్మణాగ్రజక్షేత్రము = రాముని భార్యను, ఈవు = నీవు, వదలకుండుటన్ = విడిచిపెట్టని కారణమున, మోసంబు = హాని, (వచ్చును) ఇంకన్ = ఇంకమీఁద, చండ = యమభటులవంటి, నిర్భీక = భయములేని, వనచారిపిండి = కోఁతిమూఁక, ప్రోలికిన్ = లంకాపట్టణమునకు, వచ్చున్ = రానైయున్నది. (కావున) అవికులవరుతోన్ = సూర్యకులశ్రేష్ఠుఁడైన రామునితో, "అవిశ్శైకలేరవామేషే" యని. రిపుత = విరోధము, ముఖ్యముగ = నిశ్చయముగ, వలదు = మానుమనుట.

తా. రావణా ! సీతను నీవు రామున కీయకుంటివా మోస మగును. కపిసేన లంకాపట్టణముమీఁదికి వచ్చును. నీవు రామునితో వైరమును బెట్టుకొనవలదు. (అని విభీషణోక్తి.)

లక్ష్మ.—జ్యేష్ఠుఁడా = ఓయన్నయ్యా! లక్ష్మణాగ్రజక్షేత్రము = లక్ష్మణకవి మాన్యమును, ఈవు, వదలకుండినన్ = ఆకవి కిచ్చివేయవేని, మోసంబువచ్చున్ = కీడు వాటిల్లును. ఇంకన్, చండ = అత్యంతకోపనుఁడైన, (ని. 'చండోదైత్యవిశేషేయమదాసేత్రిభు తీవ్రకోపనయోః' అని.) నిర్భీ = జంకులేని, కవనచారి = కవియైన, పిండిప్రోలికవికులవరుతోన్ = పిండిప్రోలియను నింటిపేరుగల కవిశ్రేష్ఠునితో, రిపుత = వైరము, ముఖ్యముగ పలదు = ముమ్మాటికి నీకుఁ దగదు.

తా. పిండిప్రోలిలక్ష్మణకవితో నీకు విరోధము కూడదు. ఆయన లంక మాన్యము నాయన కిచ్చివేయకుంటివా నీకు హాని వచ్చును.

వ. ఏమంటేని. 108

సీ. లలి భూతలంబునం దెలుఁగులరా జాంబ
వత్సమాఖ్య ప్రసిద్ధి వఱలెడునిపు
ణుండు వాగనుశాసనుఁడు తిమ్మఁడోకఁడు ధూ
ర్జటి రామలింగసంజ్ఞా ప్రథితుఁడు
బుధవరుల్ భాస్కరపోతనలాదిక
వనచారులు మఱియు ననుపమాన
కృతి రామభద్రుండు శ్రీనాథుఁడు గణింపఁ
దత్సముల్ తదధికుల్ ధరణి లేరు
తే. కళలసోముండు పెద్దన్నకరణి వెలయు
చుండు రెండవవీరుఁ డనూనమతి ని
రూపణముసేయఁ గుండలీంద్రుండు సుమ్ము
లక్ష్మణాఖ్యుఁడు గానఁ జలంబు విడుము. 109

రాఘ.—లలిన్, భూతలమునందున్ = ఈభూలోకమున, ఎలుంగుల రా=ఎలుఁగుబంట్లకురాజైన, జాంబవత్సమాఖ్యప్రసిద్ధిన్ = జాంబవంతుఁడను పేరుప్రసిద్ధిగా, వఱలెడునిపుణుండు=వన్నెకెక్కినవాఁడు, వాగనుశాసనుఁడు=

బ్రహ్మయే (బ్రహ్మయొక్కయంశచే నీయుద్ధము నిమిత్తము పుట్టెననుట), తెమ్మఁడొకఁడు = ఒక వానరుఁడు (హనుమంతుఁడనుట), ధూర్జటి = శివుని యంశమునఁ బుట్టినవాఁడు. ('పురారాతికిఁ గోతిపుట్టె రఘురామునికై వడి సీతకై వడిన్' అని ప్రసిద్ధి) కావున, రామలింగసంజ్ఞాప్రథితుఁడు = రామలింగేశ్వరుఁడే యనుట, రామ=శ్రీరాముఁ డిచ్చిన, లింగ=చిహ్నమైన యంగరమను, సంజ్ఞా=సన్నతో, ప్రథితుఁడు=ప్రసిద్ధికెక్కినవాఁడు, భాస్కరపోత=సూర్యపుత్త్రుఁడైన సుగ్రీవుఁడు, నల = నలుఁడు, ఆదిక = మొదలైన, వనచారులు= వానరులు, బుధుల్=దేవతాంశములనఁ బుట్టినవారు, మఱియున్ = వీరుగాక, అనుపమానకృతి = ఉపమానరహితుఁడైన కుశలుఁడు (నేర్పరి). రామభద్రుండు = శ్రీరాముఁడు, శ్రీనాథుఁడు= విష్ణుదేవుఁడే, తత్సముల్ = ఆతనితో సమానులు, తదధికుల్ = వానికంటెఁ గొప్పవారు, గణింపన్ = వెదుకఁగా, ధరణిన్ లేరు = భూలోకమున లేరు. రెండవవీరుఁడు=ఆ రాముని తోనున్న రెండవశూరుఁడు, కళలసోముండు=షోడశకలాపూర్ణుఁడైన చంద్రుని వంటివాఁడు, లక్ష్మణాఖ్యుఁడు = లక్ష్మణుఁడు, పెద్దన్నకరణిన్ = తన పెద్ద యన్నయైన రామునివలెనే, వెలయుచుండున్, అనూనమతిన్ = విశేషబుద్ధి చేతను, నిరూపణముసేయన్ = ఆలోచింపఁగా, కుండలీంద్రుండుసుమ్ము = ఈలక్ష్మణుఁ డాదిశేషావతారము సుమా, కానన్ = కాఁబట్టి, చలంబు విడుము= పట్టుదల వదలుము.

తా. రామునికి సహాయముచేయుటకై బ్రహ్మ జాంబవంతుఁడుగ, శంకరుఁ డాంజనేయుఁడుగ, దేవతలు తక్కిన కోఁతులుగ, ఆదిశేషుఁడు లక్ష్మణుఁడుగఁ బుట్టిరి. రాముఁడు కేవల విష్ణువే. కావున నీవు వారితో వైరముం గొనుట తగదని హితోపదేశము.

లక్ష్మ.—లలిన్ =క్రమముగా, భూతలమునన్ =భూమిలో, రాజాంబవత్స = లక్ష్మణకవి, తెలుఁగునన్ =ఆంధ్రభాషయందు, మాఖ్య = మల్లెపువ్వులవలె స్వచ్ఛమైన, ప్రసిద్ధిన్ =యశస్సుచే, వఱలెడు నిపుణుండు, (ఇచ్చట మాఖ్యయనునది మాఘ్యయని యుండవలెను. "మాఘ్యంకుందం రత్నకస్తు" అని కలదు. రాఘవార్థములో శ్లేషలో "జాంబవత్సమాఖ్య" యని "సమాఖ్య"

యనుసర్గము గనుక "ఖ్య" యుండి తీఱవలయును.) వాగనుశాసనుండు = నన్నయభట్టారకుఁడును, తిమ్మఁడు = ముక్కుతిమ్మన్న (ఒకఁడు), ధూర్జటి = ధూర్జటికవి, రామలింగసంజ్ఞాప్రథితుఁడు = రామలింగకవియును, భాస్కర = అళక్కి (వాళక్కి) భాస్కరకవియు, పోతనలు = బమ్మెరపోతరాజకవియుం, ఆదికవనచారులు = తొల్లింటికవీంద్రులు, అనుపమానకృతి= సాటిలేని గ్రంథముగల, రామభద్రుఁడు = అయ్యలరాజురామభద్రుఁడును, శ్రీనాథుఁడు = శ్రీనాథకవియుం, గణింపన్, బుధవరుల్ = పండితులు, తత్సముల్ = వారిం బోలినవారు, తదధికుల్ = వారినిమించినవారు, ధరణిలేరు, కళలన్ = విద్యలచే, సోముండు = నాచనసోముఁడు, పెద్దన్నకరణిన్ = అల్లసానిపెద్దనవలె, వెలయుచుండున్, రెండవవీరుండు= ఇద్దఱువీరన్నలలో రెండవవాఁడు (పిల్లలమఱ్ఱిపినవీరన్నకవి), అనూనమతి = మంచిజ్ఞానముకలవాఁడు. నిరూపణము సేయన్ = నిశ్చయింపఁగా, లక్ష్మణాఖ్యుఁడు=ఈలక్ష్మణకవి, కుండలీంద్రుండు సుమ్ము = తిక్కనసోమయాజియే. (అనఁగా సోమయాజికిఁ దుల్యుఁడనుట) కానన్ = ఈకారణములచే, చలంబువిడుము=వానితోఁ బంతము మానుము.

తా. నన్నయభట్టు, తిక్కనసోమయాజి మొదలగు పైనఁ జెప్పఁబడిన గొప్పగొప్ప కవీశ్వరులు పూర్వముండిరి. ఇపుడాంధ్రమున నీలక్ష్మణకవిని మించినవారులేరు. మఱియు నీతఁడు తొల్లింటి కవీంద్రులం బోలినవాఁడు. కాఁబట్టి వీనితో నీవు మత్సరించుట తగదు.

వ. అదియునుంగాక. 110

తా. ఇంతియకాదు. మఱియును విశేషము వినుము. (రెండుపక్షముల సమము).

సీ. సకలగోత్రాపకారకత వర్తిలువాని
  నర్హాతనూనపాదాఖ్యవాని
ధర్మనామమ్మునఁ దనరెడువానిఁ బు
  ణ్యజనాధికారినా నమరువాని

శ్రీమత్సముద్రభూరిపరిపాలనదక్షు
గంధవహుండనఁ గ్రాలువానిఁ
బ్రకటమహాకిన్నరసమాజవినియంతఁ
నంధకారాత్యభిఖ్య గలవాని

గీ. నినుఁ గలంకిని జీరికిఁ గొననివాఁడ
వును విబుధహితచరితుండు ఘనుఁడు లక్ష్మ
ణాగ్రజుఁడు ధర్మసంప్రయుక్తాత్యమోఘ
గోవితతిఁ గూల్చు క్షేత్రంబుఁ గొనునెపమున. 111

టీ.— సకల...వాని-సకల=సమస్తమైన, గోత్ర=పర్వతములకు, అపకారకతన్ = అపకారముచేయుటయందు, వర్తిలువానిన్ = ప్రవర్తించువాఁడైన యింద్రుని, అర్హతనూనపాదాఖ్యవాని = (తగిన) తనూనపాత్తని బిలువఁబడునగ్నిని, ధర్మనామమునఁ దనరెడువానిన్ = ధర్ముఁడనుపేరుచే నొప్పుయముని, పుణ్యజనాధికారినాన్ = రాక్షసులకురాజని, అమరువానిన్ = ప్రసిద్ధుఁడైన నిర్ఋతిని, శ్రీమత్సముద్ర భూరిపరిపాలనదక్షున్ = సముద్రములపైనధికారము నడిపించుచున్న వరుణుని, గంధవహుండు = పరిమళమును వహించినవాఁడు, అనఁగ్రాలువాని=అని ప్రసిద్ధుఁడైన వాయువును, ప్రకటమహాకిన్నరసమాజ వినియంతన్ = సమస్తకిన్నరులకు నియామకుఁడైన కుబేరుని. అంధకారాత్యభిఖ్యగలవానిన్ = అంధకాసురునిజంపినవాఁడని పేరుగలశివుని, ఇనున్ = సూర్యుని, కళంకిని = మచ్చగలచంద్రుని, జీరికింగొననివాఁడవును= లక్ష్యముచేయనివాఁడవును, విబుధహితచరితుండు = దేవహితమైన చారిత్రము గలవాఁడు, ఘనుఁడు = అధికుఁడు, లక్ష్మణాగ్రజుఁడు = రాముఁడు, ధర్మసంప్రయుక్త = ధనుస్సు ప్రయోగింపఁబడిన, అత్యమోఘ=మిక్కిలి నిశ్చయముతైన (తిరుగులేని), గోవితతిన్ = బాణపరంపరచే, క్షేత్రంబుఁగొను నెపమున = సీతనుహరించినాఁడవనుమిషచే, కూల్చున్ = చంపును.

తా. దిక్పాలకులను సూర్యచంద్రులను గణింపఁడు. అమోఘబాణములుగలవాఁడు కావున రాముఁడు తనభార్యను హరించిననిన్నుఁ దప్పక చంపును.

లక్ష్మ.— సకల = పెక్కు, గోత్ర = భూములకు, అపకారకతన్ = అపకృతిచేయుటలో, వర్తిలువానిన్ = ప్రవర్తిల్లునట్టివానిని, అర్హతన్ = యోగ్యతచే, ఊన = తక్కువయైన, పాద = చరణములుగలవాఁడు, (అను) ఆఖ్యవానిన్ = పేరుపొందినవానిని (కుంటికాలివాఁడనుట), ధర్మనామమ్మునన్ = దమ్మన్నయను నామమున, తనరెడువానిన్, పుణ్యజనాధికారినాన్ - పుణ్యజన = సత్పురుషులకు, అధిక = అధికమైన, అరినాన్ = విరోధియనునట్లు, అమరువానిన్, శ్రీమత్సముద్రభూరి పరిపాలనదక్షున్ = శ్రీమంతమైన, ముద్రలతోఁ గూడిన, బంగారును రక్షించుటయందుసమర్థుని, గంధవహుండనన్ గ్రాలువానిన్ =గర్వమువహించినవాఁడని ప్రసిద్ధికెక్కినవాని, ప్రకట, మహా = విశేషమైన, అఘున్ = పాపముగలవానిని, నరసమాజ=నరసాంఘికుమాళ్లకు, వినియంతన్ = నియామకుఁడైనవానిని, అంధకార=చీఁకటియట్టి, అతి మిక్కుటమైన, అభిఖ్యగలవానిన్ = కీర్తిగలవానిని, కళంకిన్= కళంకముగలవానిని, నినున్ = నిన్ను, చీరికింగొనని వాఁడు= సరకుసేయఁడు, అవును. విబుధ=విద్వాంసులకు, హిత=హితమైన, చరితుండు=నడవడికలవాఁడు, ఘనుఁడు, లక్ష్మణాగ్రజుండు = లక్ష్మణకవి, ధర్మ= దమ్మన్నా, సంప్రయుక్త= చక్కఁగాఁ గూర్పఁబడిన, అతి = విస్తారమైన, అమోఘ = అడ్డులేని, గో = మాటలయొక్క, వితతిన్ =సంఘముచే, క్షేత్రంబున్ =లంకభూమిని, కొనుసెపమునన్ = హరించినకారణమున, కూల్చున్ = తిట్టుపద్యములుచెప్పి నశింపఁజేయును.

లక్ష్మ.— లక్ష్మణకవి నిన్ను సరకుసేయఁడు. అతని భూమిహరించితివి. కవీశ్వరుఁడుగావున నిందావాక్యములతోఁ బద్యములం జెప్పి నిన్నుఁ జంపును

చ. అరయఁగలక్ష్మణాగ్రజుఁడుదారుఁడు తద్వరశక్తియున్నఁగాఁ
దరమె యతండు ప్రాణిని హితంబగునట్టిసుదర్శనంబుచేఁ
బరుల జయించుప్రౌఢ హరిభక్తిహితుం డరివీకరుండు నై
ధరణిని యోగవృత్తియునుధర్మసువిద్యయునొప్పఁద్రిమ్మరున్.

రాఘ.—అరయఁగన్ = ఆలోచింపఁగా, లక్ష్మణాగ్రజుఁడు = రాముఁడు, ఉదారుఁడు = ఔదార్యముగలవాఁడు, తద్వరశక్తిన్ = అతని బలము, ఎన్నఁగాఁదరమె = చెప్పఁదరమా! అతండు = ఆశ్రీరాముఁడు, పాణినిహితంబు = చేతనున్నది, అగునట్టిసుదర్శనంబుచే = ఐనచక్రముతో, పరులన్ = వైరులను, జయించుప్రోఢ = ఓడించునట్టిప్రౌఢుఁడు (అయిన), హరి = విష్ణువు, భక్తహితుండు = భక్తులకుఁ బ్రియమైనవాఁడు, అరిభీకరుండు = శత్రుభయంకరుఁడును ఐ, ధరణిని = భూమిలో, యోగవృత్తియును = యోగీశ్వరవ్యాపారమును, ధర్మసువిద్యయంను = ధనుర్విద్యయందును, ఒప్పన్ = అతిశయింపఁగా, త్రిమ్మరున్ = సంచరించును.

తా. రాముఁడు కేవలవిష్ణుదేవుఁడే. భూలోకమున యోగవృత్తి గలిగి ధనుర్విద్యావిలాసము గలిగి తిరుగుచున్నాఁడు.

లక్ష్మ.—అరయఁగన్, లక్ష్మణాగ్రజుఁడు = లక్ష్మణకవి, ఉదారుఁడు, తద్వరశక్తి = అతనికవిత్వశక్తి, ఎన్నఁగాఁదరమె = గణింపవలనుపడునా! అతండు, పాణిని = పాణినివ్యాచార్యునకు, హితం = ప్రియము, అగునట్టి సుదర్శనంబుచేన్ = ఐనవ్యాకరణశాస్త్రముచే, పరులన్ = ఇతరపండితులను, జయించునట్టివాఁడు, హరిభక్తిహితుండు = హరిభక్తులకుహితుఁడు, అరిభీకరుండు= విరోధులకు భీకరమైనవాఁడునై, ధరణిన్, నియోగవృత్తియును= కరణికమును, ధర్మసువిద్యయంన్ = ధర్మశాస్త్రమును (ధర్మ= ధర్మారాదూ! సువిద్యయంన్ = మంచిచదువును), ఒప్పన్ = కలిగి, త్రిమ్మరున్ = పర్యటనము చేయుచున్నాఁడు.

తా. లక్ష్మణాగ్రజుఁడు వ్యాకరణశాస్త్రములో వాక్యార్థమున నితరులం జయింపంగలశక్తి గలవాఁడు. విష్ణుభక్తుఁడు. నియోగవృత్తియును, గవిత్వ వ్యాపారమునుగూడఁ గలిగినవాఁడు.

సీ. దృఢధామధృతి వినిర్జితసహస్రకరార్జు
నమహీభృన్ముఖ్యుఁ డైనగురుబుద్ధి
బలశాలి గోపాలకులదారకుం డైన
బ్రాహ్మణరాజవర్తను బరశుచి

ప్తానఘశ్రీకరు మానుగ దర్మసు
జ్యాకర్షణము చేసి యపుడు పరిభ
వించినవాఁ డవు విమలు నాలక్ష్మణా
గ్రజు నిప్పుడేనియుఁ గలసి ప్రణతి
గీ. యొసఁగ నీ వలంకారసహితముగాఁగఁ
నొప్పు కానుక ల్మున్నుగ నొసఁగుము మహి
తనయ సద్బుద్ధి జనులు స్తోత్రంబు సేయఁ
బటిమ నామాట వింటేని బ్రదుకు దన్న. 113

రాఘ.—దృఢధామ=దృఢమైనతేజమును, ధృతి=ధైర్యమును గలవాఁడును, వినిర్జిత = నిర్జింపఁబడిన, సహస్రకర=వేయిచేతులుగల, అర్జున=కార్తవీర్యార్జునుఁడను, మహిభృన్ముఖ్యుఁడు=రాజవరుఁడుగలవాఁడు, అయిన=అయినట్టి, గురుబుద్ధిబలశాలి=అధికబుద్ధిబలముచేశోభిల్లువాఁడును, గోపాలకులకున్= భూపతులకు, దారకుండు = ఖండించువాఁడును, బ్రాహ్మణరాజవర్తనుఁడును = బ్రాహ్మణుఁడయ్యు రాజులనడవడిగలవాఁడును, పరశు= గండగొడ్డలిచే, చిత= వ్యాప్తమైన, అనఘ = శ్రేష్ఠమైన, శ్రీ = శోభను, కరున్ = ఒనర్చునట్టి వానిని (పరశురాముని), మానుగన్ = ఒప్పునట్లు, ధర్మ = ధనస్సునందు, సు= బలమైన, జ్యా = నారియొక్క, ఆకర్షణముచేసి = లాగి (ఎక్కుపెట్టి), అపుడు = జనకునిపురినుండివివాహమై వచ్చునపుడు, పరిభవించినవాఁడు = పరాభవముఁజేసినవాఁడు, అవు=అగునట్టియు, విమలున్ = స్వచ్ఛమైనవానిని, లక్ష్మణాగ్రజున్=రాముని, ఇప్పుడేనియున్ = ఇప్పుడైనను (ఇంకనుమించలేదనుట.), కలసి=కూడి, ప్రణతియొసఁగన్ = నమస్కరించుచు, నీవు, అలంకారసహితముగాఁగన్ = భూషణములతోనిండి, ఒప్పు, కానుకలు=కట్నములు, మున్నుగన్=మొదలైనవానితో, సద్బుద్ధిన్=మంచిబుద్ధితో, జనులు, స్తోత్రంబుసేయన్=నిన్నుఁబొగడునట్లు, పటిమన్ = పటుత్వముతో, మహితనయన్

=సీతను, ఒసఁగుము = రామునకిమ్ము. నామాటవింటేని=నాహితమునువింటివా, అన్న=అన్నయ్యా, బ్రదుకుదు = జీవింతువు.

తా. సహస్రబాహువులుగల యర్జునుం జయించినపరశురాముని బరిభవించినవాఁడీశ్రీరాముఁడు; నామాట విని ఇపుడైనను సీతను భూషణాదులతోఁ గొనిపోయి యీరామున కర్పింపుము.

లక్ష్మ.—దృఢ=దార్ఢ్యముగల, ధామ = కాంతిచేతను, ధృతిన్ = ధీరత్వముచేతను, వినిర్జిత = జయింపఁబడిన, సహస్రకర = సూర్యుఁడును, అర్జున = తెల్లనైన, మహీభృన్ముఖ్యుఁడు = పర్వతశ్రేష్ఠమును (కైలాసము), కలవాఁడు, ఐన = అయిన, గురు = బృహస్పతివంటి, బుద్ధిబలశాలి = బుద్ధిబలముగలవాఁడును, గోపాలకుల = గోపాలమంత్రివలనఁ జనించినవారికి, తారకుండు = తరింపఁజేయువాఁడు, అయిన, బ్రాహ్మణరాజవర్తనన్ = బ్రాహ్మణోత్తముల వ్యాపారముగలట్టియు, పర = శ్రేష్ఠమైన, శుచితా = పరిశుభ్రముచే, అనఘ = దోషరహితమైన, శ్రీకరున్ = శోభాయుంతుని, మానుగన్ = చక్కఁగ, ధర్మ = ధర్మారాయా ! సు = మంచి, జ్యా = భూమినిని, ఆకర్షణముచేసి = అపహరించి, అపుడు = ఆనాఁడు, పరిభవించినవాఁడవు = పరాభవముగావించితివి. ఇప్పుడేనియున్ = ఇంకనైన, విమలున్ = పవిత్రుఁడగు, లక్ష్మణాగ్రజున్ = లక్ష్మణకవిని, కలసి = కూడి (స్నేహముచేసి), ప్రణతియొసఁగన్ = దండముపెట్టుచు, నీవ = నీవే, లంకారసన్ = లంకయనుపేరుగలభూమిని, హితముగాన్ = హితమగురీతిని, ఒప్పుకానుకలు = తగినబహుమానములు, మున్నుఁగన్ = మొదలైనవి, ఒసఁగుము = ఇమ్ము. మహిత = కొనియాడఁదగిన, నయ = న్యాయముగల, అన్న = అన్నా, సద్బుద్ధి = మంచిబుద్ధిగలవాఁడ, జనులు, స్తోత్రంబుసేయన్ = పొగడునట్లు పటిమన్ = గట్టిగా, నామాటవింటేని = నాబుద్ధిని పాటించితివా, బ్రదికెదు = బ్రతికియుందువు.

తా. గోపాలమంత్రికుమారుఁడైన లక్ష్మణుని మాన్యము హరించి మున్ను పరాభవించితివి. ఇపుడైనను బహుమానపూర్వకముగ నాతనిభూమిని యాతని కిచ్చి స్నేహముచేసికొంటివా నీకు మేలు. నామాట వినుము.

వ. అని మఱియు నిట్లనియె. 114

ఉ. బాణుని భారవిన్ ఘనసుబంధుని నాభవభూతి సర్వగీ
ర్వాణపదంబులం గొనినవారిఁ దదన్యుల విందుమే కదా
క్షోణిని వారికన్న మతిసూక్ష్ముఁడవారణవిద్య నిన్ను ని
ష్ప్రాణునిఁ జేయునాతఁడరయంబురుషోత్తముఁడౌకతంబునన్.

రాఘ.—భారవిన్ = కాంతికి సూర్యునివంటివానిని, ఘనసుబంధుని= గొప్పవారగు మంచిచుట్టములు గలుగువానిని,: ఆభవభూతిన్ = ఆయీశ్వరుని దయచేఁగల్గిన యైశ్వర్యముగలవాని, బాణుని = బాణాసురుని, సర్వగీర్వాణపదంబులన్ = సమస్తదేవతానిలయములను (అధికారములను), కొనినవారిన్ = అపహరించినవారిని, తదన్యులన్ = వారికంటె నితరులను, విందుమేకదా = వినుచున్నారముగదా. క్షోణిన్ = భూమియందు, వారికిన్ = వారికంటెను, మతిసూక్ష్ముఁడవా = సూక్ష్మబుద్ధిగలవాఁడవా! అతఁడు = ఆరాముఁడు, అరయన్, పురుషోత్తముఁడౌ కతంబునన్ = విష్ణుదేవుఁడే యగుటచే, రణవిద్యన్ = రణసంబంధమైన కళచేత, నిన్ను, నిష్ప్రాణునిఁ జేయున్ = చంపును.

తా. ఈశ్వరవరమునంబడసిన బాణాసురుని, దేవతలయధికారములం గొనిన హిరణ్యాక్ష హిరణ్యకశిపులు మొదలైనరాక్షసులను మనము వినుచున్నాముగదా! వారు హరియెదుట నేమైరి. వారికంటె నీవు బలశాలివా! నిన్ను యుద్ధములో శ్రీరాముఁడు సాక్షాన్నారాయణావతారుఁడే గనుక చంపును.

లక్ష్మ—సర్వగీర్వాణపదంబులన్ = అన్నిసంస్కృతపదములను, కొనినవారిన్ = ప్రయోగించినవారిని (లేక నేర్చినవారిని), బాణ = బాణకవి, భారవిన్ = భారవికవిని, సుబంధుని= సుబంధుఁడను కవిని, ఆభవభూతిన్ = ఆభవభూతియను కవీశ్వరుని, తదన్యులన్ = మఱియితరులను, విందుమేకదా = తెలిసికొని యున్నాముగాదా! క్షోణిని, వారికన్నన్ = వారికంటెను, మతిసూక్ష్ముఁడు = సుబుద్ధి, (ఎందు?) అవారణవిద్యన్ = నిరాటంకమైన కవిత్వమందు, అతఁడు, పురుషోత్తముఁడు =పురుషశ్రేష్ఠుఁడు, ఔకతంబునన్ =అగు

టుచే, అరయన్ = చక్కఁగా నాలోచింపఁగా, నిన్ను, నిష్ప్రాణునిఁ జేయుంన్ = ప్రాణరహితుంగా నొనర్చును.

తా. పూర్వసంస్కృతకవుల నెందఱినో మనము చెప్పుకొనుచున్నాము. కవిత్వవిద్యలో నీలక్ష్మణకవి వారికంటె గట్టివాఁడు; నిన్నితఁడు పద్యములతో నిందించి చంపును.

ఉ. వేయును జెప్ప నేమిటికి వి న్మొకవాక్యము నీవు క్రొత్తగా
నాయనకాలిదాసుఁడవు నాటకు లోనను మాన మొందక కా
ధీయుతు క్షేత్ర మాతనికిఁ దెల్వి నొసంగెద వేని నిత్యభూ
త్యాయురుదారకీర్తు లలరారఁగ నుందువు భోగసంపదన్.

రాఘ.—వేయును జెప్ప నేమిటికిన్ = వేయుమాటలతోఁ బనిలేదు, ఒకవాక్యము = ఒక్కమాటనుమాత్రమే, నీవు, వినుము. క్రొత్తగా = నూతనముగా, ఆయన కాలిదాసుఁడవు = ఆరాముని పాదభక్తుఁడవు, నొటకున్ = అగుటకు, లోన్ = మనస్సులో, అనుమాన మొందకు = సందేహపడకుము ఆధీయుతు క్షేత్రము = ఆ బుద్ధిశాలియగు రాముని భార్యను, ఆతనికిన్, తెల్విన్ = బుద్ధి తెచ్చికొని, ఒసంగెదవేని = సమర్పించితివా, నిత్యభూతి = నిత్యైశ్వర్యము, ఆయుః = దీర్ఘాయువు, ఉదారకీర్తులు = గొప్పయశస్సును, అలరారఁగన్ = ప్రకాశించునట్లు, భోగసంపదన్, ఉందువు = ఉండఁగలవు.

తా. పదిమాటలు పనిలేదు. నీవు రామునికిఁ బాదసేవకుఁడవై సీతను సమర్పించితివా నీకు దీర్ఘాయువు గలుగును.

లక్ష్మ.—వేయును జెప్ప నేమిటికిన్ = పెక్కేల, ఒక్కమాట, విన్ము = వినుము. నీవు, క్రొత్తగా, ఆయన కాలిదాసుఁడవున్ = ఆలక్ష్మణకవి నూతన కాళిదాస కవివంటివాఁడు, నొటకున్ = కాళిదాసు నంతవాఁడగునను టకు, లో ననుమాన మొందకు = నీకు సంశయముతోఁ బనిలేదు. ఆధీయుతు క్షేత్రము = ఆపండితుని మాన్యమును, ఆతనికిన్, తెల్వి = పూర్వాపరజ్ఞానము కలవాఁ

డవై, ఒసంగెదవేని = ఇచ్చితివా! నిత్యభూత్యాయురుదారకీర్తు లలరారఁగ నుందువు = ఐశ్వర్యముగలిగి కలకాలము బ్రదికెదవు.

తా. ఆలక్ష్మణకవిని గాళిదాసునితో సమానునిఁగా నెన్నుము. అట్టి వాని కపకారము చేయరాదు. తెలివితెచ్చుకొని యాతనిభూమి నిచ్చితివేని నీకు దీర్ఘాయువు, నైశ్వర్యముఁ గీర్తియుఁ గలుగు.

వ. అని యనేకప్రకారంబుల సామాద్యుపాయపూర్వకంబుగా
హితవచనంబు లుపదేశించినతమ్మునిపల్కు లాదరింపక
ద్రవిణమదాంధుం డగుటం జేసి గర్వోద్రేకంబున నతం
డిట్లనియె. 117

రాఘు.—అని = పైరీతిగా, అనేకప్రకారంబులన్ = పెక్కువిధములుగా, సామాద్యుపాయపూర్వకంబుగా = మంచిమాటలతో నేర్పుమీఱ, హితవచనంబులు=ఇష్టమైనవాక్యములు, ఉపదేశించిన= తెల్పిన, తమ్మునిపల్కులు= విభీషణునివాక్యములు, ఆదరింపక = కైకొనక, ద్రవిణమదాంధుండగుట జేసి= పరాక్రమవంతుఁడ ననుగర్వాంధకారము కప్పినవాఁడుకావున, గర్వోద్రేకంబునన్ = అహంభావమున, అతండు = రావణుఁడు, ఇట్లనియెన్.

లక్ష్మ.—తమ్మునిపల్కులు = భద్రయ్యగారిమాటలను, ఆదరింపక = అంగీకరింపక, ద్రవిణమదాంధుండగుటం జేసి= ధనమువలనఁ గలిగిన గర్వాంధకారమావరించినవాఁడగుటచే, అతండు = ధర్మారావు, గర్వోద్రేకంబునన్ = అహంకారాతిశయముతో, నిట్లనియెన్. ద్రవిణశబ్దమునకు - బలమనియుం, ధనమనియు నర్థముకలదు. 'ని. ద్రవిణం గేహే విత్తే స్వర్ణే పరాక్రమే' అని. తక్కినది పైదానివలెనే.

మ. పొలుపొ నొక్కొకచోటులం దమరగోపుచ్ఛంబులం దత్స
మం, బుల వేఱొక్కపదంబులం దెలుఁగులన్ ముఖ్యంబు
గాఁ గూర్చును, జ్జ్వలచాతుర్యగ మాట సేనదృఢతన్

సర్వార్థము ల్సేయ భాసిలుచున్నంతనె లక్ష్మణాగ్రజునకుఁ
క్షేత్రంబు నేనిత్తునే. 118

రాఘ.—పొలుపౌ = సుందరమగు, గోపుచ్ఛంబులఁ = (నల్లము తైరగుం నావుతోఁకవంటితోఁకయుంగల) కోఁతులను, ఒక్కొకచోటులఁ = ఒక్కొక్క తావునను, అమరఁ = తగినట్లు, తత్సమంబులఁ = ఆకోఁతులకుసమానమైన వేఱొకజాతివానరములను, వేఱొక్కపదంబునఁ = ఇంకొకతావునను, ఎలుంగులఁ = భల్లూకములను, ముఖ్యముగా = ముఖభాగమునందును, కూర్చ = నిలుపునట్టి, ఉజ్జ్వలచాతుర్యగము, ప్రకాశమానమై నేర్పుతోఁగూడినది, ఔటఁ = ఐనంతనే, సేనదృఢతఁ = సేనయొక్కవిస్తారముచే, సర్వార్థము ల్సేయఁ = యుద్ధాదిసర్వకార్యములను జేయఁదగి, భాసిలుచున్నంతనె = ఒప్పుచున్నంతనె, లక్ష్మణాగ్రజునకుఁ = రామునకు, నేను, క్షేత్రంబుఁ = భార్యను (సీతను), ఇత్తునే = ఇచ్చువాఁడనుగాను.

తా. క్రోఁతులు, కొండముచ్చులు, నెలుఁగులం గూర్చుకొని మనుష్యులచేఁ జేయింపఁదగిన యుద్ధాదికము వానిచేఁ జేయింప సమర్థుఁడైనంత నే భయపడి రామునకు నేను సీత నిచ్చెద ననుకొంటివా. (రావణవాక్యము.)

లక్ష్మ.—పొలుపౌ = ఇష్టములయిన, ఒక్కొకచోటులఁ = కొన్నికొన్ని తావులలో, అమరగో = గీర్వాణవాక్యముల, పుచ్ఛంబులఁ = వెనుకభాగమున, తత్సమంబులఁ = తత్సమశబ్దములను (సంస్కృతప్రాకృతములవలనం బొడమినపదములను) వేఱొక్కపదంబులఁ = సంస్కృతమును, దత్సమమును గాని పదములను, (తద్భవములననుట.) తెలుఁగులఁ = దేశ్యశబ్దములను, ముఖ్యముగా = విశేషముగా, కూర్చఁ = కవిత్వమందుఁగూర్చును (కావున), ఉజ్జ్వల = స్ఫుటమైన, చాతుర్యగ = చమత్కారమునొందినది, ఔటఁ = అయినంతనే, సేన = ఎక్కుడుగ, దృఢతఁ = బలముగా, సర్వార్థముల్ = అనేకార్థములు (వాచ్యలక్ష్యవ్యంగ్యార్థములను), చేయఁ = చేయుటకు (ఇచ్చుటకు), భాసిలుచున్నంతనె = ఆకవిత్వమట్లు చిత్రముగానుండిన కారణముచేత నే, లక్ష్మణాగ్రజునకుఁ = లక్ష్మణకవికి, క్షేత్రంబుఁ = మాన్యమును, నేనిత్తునే = నేనీయను.

తా. సంస్కృతపదములతోఁగూడ, తత్సమతద్భవదేశ్యపదములం గూర్చి చిత్రచిత్రముగఁ బలువితము లగునర్థములిచ్చునట్టిపద్యము లల్లినంతనే లక్ష్మణకవికి నేను లంకనేల నిచ్చువాఁడను గాను.

వ. అని దురాగ్రహంబున మఱియు నిట్లనియె. 119

తా. ఈమాటలేకాక, చెడుకోపమును వహించి యింకను బల్కు చున్నాఁడు. రెండుపక్షముల సమానమే.

క. అనుజ కళానిధిసూరన
యనమూర్తియనఁ బ్రసిద్ధుఁ డగు సాయకవి
త్వనిపుణుఁడు లక్ష్మణాగ్రజుఁ
డు నిజం బటులైన నేవిడుతునె చలంబున్. 120

రాఘ.—అనుజ = తమ్ముఁడా! లక్ష్మణాగ్రజుఁడు= రాముఁడు, కళానిధి = చంద్రుఁడు, సూర=సూర్యుఁడు, నయన= నేత్రములు గాఁగల, మూర్తియనన్ = విష్ణుమూర్తియొక్కయవతారమని, ప్రసిద్ధుఁడగున్ = ప్రసిద్ధికెక్కినవాఁడే, సాయకవిత్వ = బాణవిద్యను దెలిసికొనుటలో, నిపుణుఁడు= నేర్పరియే, నిజము = యథార్థమే, అటులైనన్ = అంతటివాఁడైనంతనే, నేన్ = నేను, చలంబున్ =మత్సరమును, విడుతునే=విడుచువాఁడనా! (కాను.)

తా. రాముఁడుసూర్యచంద్రనేత్రములుగల భగవంతునియవతారమే, ధనుర్వేదము చక్కఁగానెఱిఁగినవాఁడే, అయినంతనే నేను వానిపైఁ బంతమును విడుచువాఁడనా!

లక్ష్మ.—అనుజ=తమ్ముఁడా!(భద్రయ్య,)లక్ష్మణాగ్రజుఁడు=లక్ష్మణకవి, కళానిధి=విద్యలకునికిపట్టు, సూరనయనన్=పింగళిసూరన్న యనఁగా, మూర్తియనన్=బట్టుమూర్తియనునట్లు,(ఇక్కడహరిశ్చంద్రనలోపాఖ్యానమును రెండర్థముల కావ్యమును జెప్పిన రామరాజభూషణుఁడే మూర్తికవి యనునభిప్రాయము లక్ష్మణకవికిఁ గలదని తెలియవచ్చుచున్నది. తొల్లిటివారు రామరాజభూ

షణుఁడే బట్టుమూర్తియను తలంపుగలవారు మూర్తికవి ద్వ్యర్థికావ్యముం జెప్పలేదు కావున రామరాజభూషణకవి యని మనము చెప్పకొందము.) ప్రసిద్ధుఁడగుచు = పైయిద్దఱు ద్వ్యర్థికావ్యకవులంబోలినవాఁడే. సాయ= శుభావహమైన (దైవప్రేరణనితమైన), కవిత్వ = కవిత్వమునందు, నిపుణుఁడు=సమర్థుఁడే. నిజంబు=నిజమే, అటులైనన్ = అట్లయినంతనే, నేను, చలంబు విడువవలసిన పనియేమి?

తా. లక్ష్మణకవి ద్వ్యర్థికావ్యములం జెప్పిన (రాఘవపాండవీయకృతికర్త)సూరకవివలె, రామరాజభూషణుని (వసుచరిత్రము, హరిశ్చంద్రనలోపాఖ్యానములం జెప్పినకవి)వలె దైవబలముచే సంగ్రహించిన కవిత్వపటుత్వము కలవాఁడే కావచ్చును. ఇట్లయినంతనే నేను వానికి భూమి యేల యీవలయును. రెండుతావులయందునుగూడ వారివారి సామర్థ్యము నే నెఱుంగుదును. ఎఱిఁగిచేసిన పనికిఁ బౌరుషముమాలి మరల నేల యిందమని చేతికం దీయవలయునని మత్సరముం జూపుచున్నాఁడు.

వ. అట్లుంగాక. 121

ఉ. దండి ధనంజయుండనునతండును రా జితమూర్తియై నభో
జుండుఁ గవిప్రధానగురు శుభ్రగుఁడౌనమరార్యుఁడుం బ్రచే
తుం డలశంకరుండుఁ బ్రథితుండు మురారియులక్ష్మణాగ్రజ
న్ముండననొక్కరూపయిననున్ భయమందుదునే మనంబునన్.

రాఘ.—దండి=యముఁడు,ధనంజయుండనునతండును=అగ్నిదేవుఁడు, రాజు=కుబేరుఁడు, ఇతమూర్తియై = చలించెడురూపముగలిగి, నభోజుండు=ఆకాశమునందుజనియించిన వాయుదేవుఁడు, కవిప్రధానగురు = శుక్రుఁడు ప్రధాన గురువుగాఁగల నిరృతి, (కవిప్రధానమణియనిపాఠాంతముచే గురుశబ్దము కడ వుకారములేనిదోషమును బరిహరించుచున్నారు) శుభ్రగుఁడు - శుభ్ర=తెల్లని, గో=వజ్రాయుధముగల, అమరార్యుఁడున్ = ఇంద్రుఁడును, ప్రచేతుండు=వరుణుఁడు, అలశంకరుండు=ఈశానుఁడు, ప్రథితుండు=ప్రఖ్యాతివహించిన, మురారి=విష్ణువును, లక్ష్మణానుజన్ముండు = రాముఁడును, ఒక్క

రూపు=వీరందఱును దుల్యమాహాత్మ్యముగలవారే, అయినన్=అయినప్పటికిని, మనంబునన్=మనస్సున, భయమందుదునే = వెఱతునా ?

తా. రాముఁ డష్టదిక్పాలురతో, విష్ణువుతోఁ దుల్యుఁడే కానిమ్ము నేను భయపడి సీత నిచ్చువాఁడను గాను.

లక్ష్మ.—దండి=దండికవి, ధనంజయుండను నతండును=ధనంజయకవి, రాజితమూర్తి = ప్రకాశించెడు నాకారముగలిగిన, భోజుండున్=భోజరాజును, కవిప్రధానగురు = కవీంద్రులకు ముఖ్యోపాధ్యాయుఁడును, శుభ్రగుఁడున్=శుద్ధమైన వాక్యమును గలవాఁడును (అయిన), అమరార్యుండున్= అమరమ్ముం జెప్పినయమరసింహుఁడును, ప్రచేతుండు=మంచిమనస్సుగల, అల శంకరుండును = శంకరకవియు, ప్రథితుండు=ప్రసిద్ధిఁగనిన, మురారియు= మురారికవియు, లక్ష్మణాగ్రజన్ముండు = లక్ష్మణకవి, అనన్=అనునట్లు, ఒక్కరూపయినను=ఒక్కరూపమేదైనను, మనంబునన్, భయమందుదునే.

తా. పై చెప్పినకవీశ్వరు లందఱును గట్టికట్టుకొని లక్ష్మణకవి యనురూపముం దాల్చి వచ్చినా రనుకొనుము. నేను భయంపడువాఁడను గాను.

వ. అనిన విని కటకటంబడి యతండన్న కి ట్లనియె. 123

తా. ఇట్లు తనమాట వినక యేమేమో చెప్పు నన్నతో దుఃఖపడుచుఁ దమ్ముఁడు పల్కుచున్నాఁడు. రెండుపక్షముల సమము.

పంచచామరము. మహద్విరోధమెల్లభంగి మానుమంచు నిట్లు నే
బహుప్రకారనీతియుక్తభాషల న్వచింప నా
గ్రహమ్ము పూనినట్టు లుంటి కాని మాన బుద్ధి లే
దహో యడంగు దీవు లక్ష్మణాగ్రజన్ము కాఁకచేన్. 124

రాఘు; ల.—మహద్విరోధము = గొప్పవారితో వైరము, ఎల్లభంగి= అన్నివిధముల, మానుమంచున్=వదలుమని, ఇట్లు, నే=నేను, బహుప్రకార= అనేక రీతులుగల, నీతియుక్త=న్యాయముతోఁగూడిన, భాషలన్=మాటలను,

వచింపఁగ=పలుకఁగా, ఆగ్రహమ్మ=కోపమే, పూనినట్టు=కొనినట్లు (ఆగ్రహమ్మపూనినట్టులు = ఆగ్రహమునిన్నావేశించినట్లు) ఉంటివికాని=వర్తించుచుంటివిగాని, మానఁగ = విరోధమును మానుటకు, బుద్ధిలేదు=నీకు మనస్సుకొలుపదు. అహో=అయ్యయో! ఈవు=నీవు, లక్ష్మణాగ్రజన్ము = రామునియొక్క (లక్ష్మణకవియొక్క), కాఁకచేఁ=క్రోధముచేత, అడంగుదు=నశింతువు.

తా. బలవద్విరోధము కూడ దని యెన్నివిధములం జెప్పినను నీచెవికెక్కుటలేదు. కావున నీ వాతనిక్రోధముచే నశింతువు. నే నేమిచేయుదును.

వ. అని మఱియు రోషంబున నిట్లనియె. 125

తా. (విభీషణుఁడు, భద్రయ్యయు) కోపముతో నన్నులవంకఁ జూచి యీక్రిందివిధమున ననుచున్నారు.

గీ. దంట లక్ష్మణాగ్రజుఁడు క్షేత్రంబుఁ గొనక
విడిచియుండునె నీకు నాకడలి గట్టి
కినుక వచ్చెనేనియును నీవనితతాళి
బొట్టు ఖండములుం జేయఁ బూనుఁగాక. 126

రాఘ.—దంట=దిట్ట, లక్ష్మణాగ్రజుఁడు = రాముఁడు, ఆకడలిగట్టి=సముద్రముంగట్టి, కినుకఁ = కోపముతో, వచ్చెనేని = వచ్చినట్లాయెనా, క్షేత్రంబుఁగొనక = భార్యనుగ్రహింపక, నీకువిడిచియుండునె=నీకువదలివేసిపోవునా! నీవనితతాళిబొట్టు =నీభార్యమంగళసూత్రము, ఖండములుంజేయఁ బూనుఁగాక=త్రెంపఁజూచునుగాని.

తా. కోపించి యారాముఁడు సముద్రమును బంధించి లంకలోనికి వచ్చెనా; నిన్నుఁ జంపునుగాని నీకు సీతను విడిచిపోవువాఁడు కాఁడు,

లక్ష్మ.—దంట=దిట్టయైన (సమర్థుఁడు), లక్ష్మణాగ్రజుఁడు=లక్ష్మణకవి, క్షేత్రంబుఁ=తనలంనేలను, కొనక=పుచ్చుకొనక; నీకుఁ, విడిచియుండునె=వదలియూరకుండునా! ఆకడలి=ఆకవి యనుసముద్రము, గట్టి కినుకఁ=

గట్టిక్రోధముతో, వచ్చేనేని=నీవనితతాళిబొట్టు ఖండములుం జేయఁబూనును గాక. (నీకు+నాకు+అడలి=నీకును నాకును భయపడి, విడిచియుండునె యని యుం జెప్పవచ్చును.)

తా. సుగమము.

క. అని పల్కినయనుజన్ముని
గనుఁగొని దుష్టాత్ముఁ డతఁడు కనలుచు నిట లె
మ్మని కొల్వు వెడలనడిచిన
జననికడకు నేగె నతఁడు సత్వరితముగన్. 127

రాఘు; లక్ష్మ.—అనిపల్కిన యనుజన్మునిన్=ఈప్రకారముగా నయ భయముల హితోపదేశముచేసిన విభీషణుని, భద్రయ్యను, కనుఁగొని=చూచి, దుష్టాత్ముఁడు = చెడుతలంపుగల, అతఁడు=రావణుఁడు, దమ్మన్న, కనలుచు=కోపించుచు, ఇటలెమ్మని = ఇక్కడినుండిపొమ్మని, కొల్వువెడలనడిచినన్ = కొల్వుకూటములోనుండి యావలకుఁ దఱిమివైచినందున(కొల్వులోనుండి యావలకుఁ దానేనడుపఁగా యనియుం), అతఁడు=విభీషణుఁడు, భద్రయ్యయుం, సత్వరితముగన్=శీఘ్రముగ, జననికడకున్ = తల్లియొద్దికి, ఏగెన్=వెళ్లెను.

తా. అన్నగారు తనమాటలు వినక నిరాదరణముతోఁ బొమ్మనఁగాఁ దల్లియొద్దికిఁ బోయెను. (రెండుపక్షముల సమము.)

వ. అట్లు సని యుచితగోష్ఠి నున్నతల్లింగని దండప్రణామంబు లాచరించి తల్లీ విను మిటమీఁద లక్ష్మణాగ్రజన్మరోషా నల ప్రాప్త పరాభూతి ధర్మరావణ గజగమనాక్రందనస్థితి నెగడుట నిశ్చయం బనితలంచి యాసన్నమరణుం డగు నగ్రభ్రాతపొత్తు విడిచి శ్రీరామపదారవిందసేవాతత్పరుం డనై యుండం దలంచి నీకెఱింగింప వచ్చితి నని చెప్పెన. 128

రాఘు —అట్లు=ఆరీతిగా, చని=పోయి, ఉచితగోష్ఠిన్=తగిన ప్రసంగాదికమున, ఉన్నతల్లింగని=కాంతాజనముతో సల్లాపించుచున్నజననిం జూచి,

దండప్రణామంబులాచరించి = నమస్కారములొనర్చి, తల్లీ, వినుము = నా మాటలాలకింపుము. ఇటమీఁదట = ఇంక, లక్ష్మణాగ్రజన్మరోషానలప్రాప్త = రామునికోపమనునగ్ని వలనఁ గలిగిన, పరాభూతి = పరిభవమనెడు, ధర్మ = స్వభావముగల, రావణ=రావణునియొక్క, గజగమనః=భార్యల, ఆక్రందనస్థితి = ఏడ్పులు, నెగడుట=వ్యాపించుట, నిశ్చయంబు=నిజము. అనితలంచి= నేను తలఁచుకొని, ఆసన్నమరణుండు = చావుసమీపమునకువచ్చిన, అగ్రభ్రాతృతపోత్తు=అన్నగారిస్నేహము, విడిచి = వదలి, శ్రీరామపదారవింద సేవాతత్పరుండునై=ఆరామునిగొల్చుటయందాసక్తి కలిగి, నీకుఁ ఎఱిఁగింపవచ్చితిని= తెలుపుటకు వచ్చినవాఁడ. అనిచెప్పిన = ఇట్లుపలుకఁగా.

కృష్ణ.—లక్ష్మణాగ్రజన్మ = లక్ష్మణకవియొక్క, రోషానలప్రాప్త పరాభూతిచే = కోపాగ్నిచేనైన పరాభవముచే, ధర్మరావు=దమ్మన్న, అణఁగ = అడఁగిపోవగా, (ఇచ్చట అణఁగు - అనుక్రియలోని, సిద్ధఖండానుస్వారము పోయెనని.) జగము=లోకము, అనాక్రందనస్థితిచే = ఏడ్పుడిగినదై, నెగడుట నిశ్చయము; (ఈతఁడు చచ్చిన లోకము సుఖపడు ననుట.) శ్రీరామపదారవింద సేవాతత్పరుండనై =భగవద్ధ్యానము చేసికొనుచు, రామా! కృష్ణా! యని యుండఁదలఁచి, నీకెఱిఁగింప వచ్చితి. తక్కినభాగము పై వలెనే.

తా. మాయన్న నామాటలు వినలేదు. కావున నీతనికి హాని కలుగును. నేనీతనియొద్ద నుండను. శ్రీరామసేవ నాకుచితము. ఈవృత్తాంతము నీకుఁ జెప్పి నీయనుజ్ఞఁ బడయవచ్చితిని- (రెండుపక్షముల సమము.)

క. అవిరతపరమాన్యక్షే
త్రవితత్యపహారి ధర్మరావణు మాత్రా
యువుగలవాఁ డని తలఁచుచుఁ
దవిలి యతనితోడఁ దల్లి తా నిట్లనియెన్. 129

రాఘ.—అవిరత=ఎల్లప్పుడును, పరమ=శ్రేష్ఠులైనట్టి, అన్య = ఇతరుల, క్షేత్ర=కాంతల, వితతి=సమూహమును, అపహారి = అపహరించిటి

చ్చునట్టి, ధర్మ=నైజముగల, రావణుణ్=రావణుని, మాత్రాయువు కలవాఁడని =స్వల్పాయువుగలవానిగా,తలఁచుచుణ్=ఎంచుచు, తవిలి=విడువక, అతనితోడణ్ = విభీషణునితో, తల్లి, తాణ్, ఇట్లనియెణ్.

తా. పరదారాపహరణదోషముచేతనే రావణుఁ డింకఁ జిరకాలము జీవింపఁ డని తలంచి తల్లి విభీషణునితో నేమో చెప్పుచున్నది.

లక్ష్మ.—అవిరత=ఎడతెగకుండ, పర=పరుల, మాన్యక్షేత్ర = మాన్య భూములగు, వితతిణ్=సంఘమును, (ఈధర్మరావు లక్ష్మణకవి మాన్యముగాక వేఱొకమాన్యము హరించిన ట్లింతవఱకుఁ గనఁబడదు.) అపహారి=పుచ్చుకొను నట్టి, ధర్మరావు=దమ్మన్న, అణుమాత్ర=కొంచెమైన, ఆయువు = ఆయుర్దా యముకలవాఁడని, తలఁచుచుణ్=తలపోయుచు, అతనితోడణ్ = భద్రయ్య తో, తల్లి, తాణ్ ఇట్లనియెణ్.

తా. సుగమము.

క. ఆలక్ష్మణాగ్రజన్ముని
పాల భయము భక్తి గలిగి బ్రదుకుము నీకుణ్
మేలగు నీయగ్రజునకుఁ
జాలంగాఁ గీడు లెల్ల సన్నిహితమగుణ్. 130

రాఘ; లక్ష్మ.—ఆలక్ష్మణాగ్రజన్మునిపాలణ్ = ఆరామునియందు, లక్ష్మణకవియందు, భయము, భక్తి, కలిగి, బ్రదుకుము, నీకుణ్, మేలగుణ్, నీయగ్రజునకుణ్ = నీయన్నయగు రావణునకు, దమ్మన్నకు, చాలంగాణ్ = మిక్కిలిగా, కీడులు, ఎల్లణ్=హానులు, సన్నిహితమగుణ్ = దగ్గఱకువచ్చును.

తా. స్పష్టము.

వ. అని వీడ్కొలిపిన నతండు లక్ష్మణాగ్రజుం గలసి సఖ్యంబు నొంది యుండె నంత. 131

తా. ఇట్లని తల్లి పంపఁగా, విభీషణుఁడు రామునితో సఖ్యము గావించి కొనియెను. భద్రయ్య లక్ష్మణకవితో హితభావమున నుండెను.

క. కొమరొప్ప నలహరిబలము
సమత న్నడువఁగ వననిధి సదుపాయప్రౌ
ఢి మహాళి నిలుప వెడలె జ
యముఁ గోరి యతఁడ యకల్పితాహితభయుఁడై. 132

రాఘ.—కొమరొప్పన్=ఏపుగా, అలహరిబలము=ఆ వానరసైన్యము, సమతన్=సమానముగ, నడువఁగన్ = పోవుచుండఁగా, వననిధిన్ = సముద్రమందు, సదుపాయప్రౌఢిన్=మంచియుపాయముచే, మహాళిన్ = పెద్దకట్టను (సేతువును), నిలుపన్=కట్టఁగా, అకల్పితాహితభయుఁడై=విరోధులభయములేనివాఁడై, జయముఁగోరి = గెల్పు నపేక్షించి, వెడలెన్ = బయలుదేఱెను. అతఁడు.

తా. సముద్రబంధనము చేసి లంకాధిపతిని జయింపవలయు నని కపిసేనతో రాముఁడు వెడలెను.

లక్ష్మ.—అలహరిబలము =ఆవిష్ణుదేవునిబలము, సమతన్=సమముగా, నడువన్=నడుచుచుండఁగా, కవననిధి=కవీశ్వరుఁడు, సత్ =శ్రేష్ఠమైన, ఉపాయ = పరవంచనోపాయముయొక్క, ప్రౌఢిమన్ = ప్రౌఢత్వమును, హాళిన్ = క్రమముగ, నిలుపన్=నిల్పుటకు, జయముఁగోరియ=జయమును గాంక్షించియే, తడయక=ఆలస్యము చేయక, అల్పిత=అల్పముగాఁ జేయఁబడిన, అహితభయుండై=శత్రువులభీతిగలవాఁడై, వెడలెను.

తా. తన్ను విష్ణుసేవాబలము పురికొల్పుచుండఁగా నిర్భయముగా జయకాంక్షియై సన్నద్ధుఁ డయ్యెను.

గీ. పెంపెసఁగం *దమాచారిపిండిప్రోలి
కవికులవరుఁడు నడచి సౌఖ్యదసువేల

---

* 'దమీచారి' అని పాఠాంతరము.

నగరచిత సంప్రవేశుఁ డయ్యె గురుమంత్ర
సన్నిహితహరిబలముతోఁ జెన్ను మీఱి. 133

రాఘ.—పెంపెసఁగన్ = మహోచ్ఛ్రదశతో, తమాచారిపిండిప్రోలికిన్ -తమాచారి = నిశాచరులయొక్క, పిండి=సమూహముయొక్క, ప్రోలికిన్ =లంకాపట్టణమునకు, అవికులవరుఁడు=రాముఁడు, నడచి=వెళ్లి, గురు...బలముతోన్ -గురు=మహత్తరమైన, మంత్ర=ఆలోచనచేత, సన్నిహిత=సమీపించిన, హరిబలముతోన్=కపిసైన్యముతో, చెన్నుమీఱన్ = సౌఖ్యద=సుఖమునొసంగు, సువేలనగ = సువేలపర్వతమందు, రచిత = చేయఁబడిన, సంప్రవేశుఁడు=ప్రవేశముగలవాఁడు, అయ్యెన్ = ప్రవేశించెననుట.

తా. రాముఁడు కపిసేనతో లంకాపట్టణముకడ నున్న సువేలపర్వతముపై కేగి విడిసెను.

లక్ష్మ.—పెంపెసఁగన్=వృద్ధియతిశయించునట్లు, తమాచారి=ఇంద్రియనిగ్రహమే స్వభావముగాఁగల, పిండిప్రోలికవికులవరుఁడు = పిండిప్రోలివారి లక్ష్మణకవి, నడచి, గురు=గురువుగారి, మంత్ర = మంత్రశక్తిచే, సన్నిహిత = సంప్రాప్తమైన, హరిబలముతోన్ = హరిసేవాసహాయముగ, చెన్నుమీఱన్ = చక్కఁగా, సౌఖ్యద=సుఖకరమగు, సువేలన్ =మంచివేళయందు, నగర = స్వగ్రామమైనకుద్యోటియందు, చితసంప్రవేశుఁడు = వ్యాప్తప్రవేశముగలవాఁడు, అయ్యెను = తనయింటికేగెను.

తా. ఇంద్రియనిగ్రహముగలవాఁడు కావునఁ(నే కోపము తగ్గించుకొని) విష్ణుభక్తిబలసం గలిగినసహాయమును నమ్మి తనస్వగ్రామ మగుకుద్యోరునకు. ఆరెవెట్టమునుండి తిరిగివచ్చెను.

వ. అవ్విధంబున. 134

క. విలసిల్లునాత్మ నగరా
మలసత్కూటస్థితిన్ సమాహితధృతి యై
యలలక్ష్మణాగ్రజన్ముం
డు లంక సాధించు టెట్లనుచుఁ గడుఁ దలఁచెన్. 135

రాఘ.—విలసిల్లునాత్మన్ = విజృంభించుచున్న తనమనస్సున, నగ = సువేలపర్వతపు, రామ = మనోహరమైన, లసత్కూటస్థితిన్ = మంచిచఱియలయందుండి, సమాహితధృతియై = ధైర్యమవలంబించి, అలలక్ష్మణాగ్రజన్ముండు = ఆరాముఁడు, లంకసాధించుటెట్లనుచున్ = లంకాపట్టనమును బట్టుకొనుటయేరీతినని, కడున్, తలంచెన్ = ఎంతయుం నాలోచించెను.

తా. రాముఁడు సువేలపర్వతముమీఁదనుండి లంకాపట్టణమును సాధించుటకై యోజించెను.

లక్ష్మ.—విలసిల్లునాత్మన్ = ప్రకాశించుమనస్సున, నగర= కుయ్యేరుయొక్క, అమల = నిర్మలమైన, సత్ = యోగ్యమైన, కూట = గృహమునందు, స్థితిన్ = ఉండుటవలన, సమ = లక్ష్మీయుంతుఁడైన విష్ణువుచే, ఆహిత = కూర్పఁబడిన, ధృతియై = ధీరత్వమునవలంబించి, అలలక్ష్మణాగ్రజన్ముండు = లక్ష్మణకవి, లంకన్ = లంకమాన్యమును, సాధించుట = తిరుగఁగొనుట, ఎట్లనుచున్ = ఎట్లుసాధింపవచ్చునని, కడున్, తలఁచెన్.

తా. కుయ్యేరులోనుండి లక్ష్మణకవి తనలంకను రాఁబట్టుకొనుటకై తనలో నాలోచించెను.

క. ఘనమతి నట్లు తలంచియుఁ
దనకీశబలంబె ముఖ్యతం దనరుచు గొ
బ్బున వైరిపురము భంగం
బొనరింపఁగఁ జాలు ననుచు నూహించు చొగిన్. 136

రాఘ.—అట్లు = పైరీతిగ, ఘనమతిన్ = చక్కనిబుద్ధితో, తలంచియున్ = ఆలోచించియుం, తన = తానుదెచ్చిన, కీశబలమె = వానరసేనయే, ముఖ్యతందనరుచున్ = ముఖ్యసాహాయ్యముగానుండి, గొబ్బునన్ = శీఘ్రముగ, వైరిపురము= విరోధినగరమును, భంగంబొనరింపఁగన్ = భంగముచేయుంటకు, చాలున్ = సమర్థమగును, అనుచున్ =ఇట్లని, ఒగిన్, ఊహించుచున్.

తా. లంకాపురమును బట్టుకొనుటకై కపిసేనయే ముఖ్యాధార మని యెంచెను.

లక్ష్మ.—అట్లు = ఆప్రకారము, ఘనమతిన్ = గొప్పయూహతో, తలంచియుం, తనకు, ఈశబలమె = ఈశ్వరశక్తియె, ముఖ్యతందనెరుచున్ = ముఖ్యమైనదగుచు, గొబ్బునన్ = త్వరగా, వైరిపురము = తనశత్రువుని దేహము, ని. 'దేహేనగరీతుపురంపురీ' అని, భంగంబొనరింపఁగన్ = నశింపఁ జేయుటకు, చాలుననుచున్, ఒగిన్, ఊహించెన్.

తా. దమ్మన్న నడంచుటకుఁ దనకు విష్ణుదేవునిబలమే ముఖ్యమైన దెంచెను.

ఉ. సరసపలాశిజాలవిలసద్వివిధోన్నతవప్రమండితం
బురుతృణకాష్ఠవారియుతి యోగ్యత జేర్చిన సుస్థలంబునన్
గరిమ సెలంగునట్టిదియుఁ గావున గట్టిగ లంక సాధ్యమౌ
వెరవుఘటింపఁ జేసికొని వేడ్కను దారసుఖాప్తిఁ జొక్కెదన్.

రాఘ.—సరస = వీరరసముతోఁగూడిన, పలాశిజాల = రక్కసి మూఁకలచే, విలసత్ = ప్రకాశించుచున్న, వివిధ = పలుతెఱంగులుగల, ఉన్నత = ఎత్తయిన, వప్ర = ప్రాకారములచే, మండితంబు = అలంకరింపఁబడినది, ఉరు = విస్తారమైన, తృణ = గడ్డి, కాష్ఠ= కట్టెలు, వారి= ఉదకము (వీనితో), యుతియోగ్యతన్ = కూడియుండుటను, చేర్చినసుస్థలంబున్ = కలిగించిన మంచితావులవలన, గరిమ = గౌరవము, చెలంగునట్టిదియుఁ=ఒప్పునట్టిదియును కావునన్ = కాఁబట్టి, గట్టిగ = ముఖ్యముగ, లంక, సాధ్యమౌ వెరవు=చేపడునట్టియుపాయము, ఘటింపఁ జేసికొని= కూర్చుకొని, వేడ్కను=సంతోషముతో, దారసుఖాప్తిన్-దార = భార్యయొక్క, సుఖ =తేలికగా,ఆప్తిన్ = పొందుటను, చొక్కెదన్=అనుభవించెదను. (భార్యయొక్క సౌఖ్యప్రాప్తిని చొక్కెదను.)

తా. ప్రతిప్రాకారమునందును రాక్షసులు నిల్చి కాపాడుచున్నదియుం, తృణకాష్ఠజలసమృద్ధి కలదియుం నైనలంకను జొచ్చి సాధించి పిమ్మట సీతను తేలికగా గ్రహించి సుఖింతును.

లక్ష్మ.—సరస = ద్రవయుక్తములగు, పలాశి = చెట్టుల, జాల = తోఁపులతో, విలసత్ = విలసిల్లుచున్న, వివిధ = బహుప్రకారములగు, ఉన్నత = ప్రొడుగైన, వప్ర = గట్టులచే, మండితంబు = ఒప్పుచున్నదియు, ఉరుతృణకాష్ఠవారియుతిన్ = వలసినంత, గడ్డి, కట్టెలు, నీరునుంగలిగినదై, యోగ్యతనుజేర్చిన = అనుకూలతనుబొందిన, సుస్థలంబులన్ = మంచిచోటులచే, గరిమ సెలంగునట్టిదియుం= గౌరవముగలిగినదియును, కావునన్ = కనుక, గట్టిగన్ = దృఢముగా, లంక = మాన్యము, సాధ్యమావెఱవు=సాధ్యమగును పాయము, ఘటింపఁజేసికొని = చేకూర్చుకొని, వేడ్కన్ = వేడుకతో, ఉదార = అధికమైన, సుఖాప్తిన్ = సుఖమునొక్క పొందుటచేతను, చొక్కెదన్ = ఒప్పెదను.

తా. చెట్టులు, గట్టులు, నీరు, గడ్డి మొదలగువానిచే మనోహరమైన నాభూమిని నేను సంపాదించికొన్నవాఁడనై సుఖించెదను.

క. అనియంత లంక నరిక
ట్టి నయజ్ఞుం డగుట బల్విడి న్నే నాశ
త్రునిఁ జంపక మత్క్షేత్రము
గొన నొప్పునె యంచుఁ గోపఘూర్ణహృదయుఁడై. 138

రాఘ.—అనియంత= నియామకుఁడు లేని రాముఁడు, (తనపైగొప్పవాఁడును, దన్ను వారించువాఁడును లేఁడనుట) లంకనరికట్టి = లంకాపట్టణమును జుట్టుముట్టి, నయజ్ఞుండగుటన్ = న్యాయము తెలిసినవాఁడుకావున, నే = నేను, బల్విడిన్ = బలాత్కారముగ, శత్రుని = రావణుని, చంపక= వధింపక, మత్క్షేత్రము = నాభార్యను, కొననొప్పునె = పుచ్చుకొనవచ్చునా, అంచున్ = అనితలఁచి, కోపఘూర్ణహృదయుఁడై = కోపముచే క్షోభించిన మనసుగలవాఁడై.

తా. రాముఁడు న్యాయవేత్త కావున విరోధిని జంపకుండ నావిరోధి హరించిన తనభార్యను గ్రహించుట మంచిది కాదని మిగులఁ గినుక వొందెను.

లక్ష్మ.—అని = ఇట్లుతలఁచి, అంతట = తర్వాత, లంకన్ = మాన్యమును, అరికట్టినయజ్ఞుఁడు=స్వాధీన పఱుచుకొన్న తెలివిలేనివాఁడు, అగుటన్ = కావుటంబట్టి, బల్విడిన్=బలవంతముగ! నేను, ఆశత్రుని=ఆవైరిని, చంపక= చంపినంగాని, మత్క్షేత్రంబున్ = భూమిని, కొనననొప్పునె = పుచ్చుకొన వశమగునె, అంచున్ = అనికొనుచు, కోపఘూర్ణహృదయుఁడై.

తా. అజ్ఞానముచే నాలంకను హరించినవాఁడుతాను బ్రదికియుండఁగా నీయఁడని వానిం జంప యత్నించి కోపముం గొనియెం.

క. ఒనరఁగ నంత నొకించుక
మనమునఁ గృపపుట్టివైరి మడియకయుండం
దకార్యము చొప్పడునొకొ
యనుతలఁపు దలిర్ప లక్ష్మణాగ్రజుఁ డంతన్. 139

రాఘు.—లక్ష్మ.—ఒనరఁగన్ = ఒప్పునట్టు, అంతన్ = అంతలోనె ఒకించుక = స్వల్పముగ, మనమునన్ = హృదయమున, కృపపుట్టి = జాలి కలిగి, వైరిమడియకయుండగన్ = శత్రువు మృతినొందకయుండఁగనే, తన కార్యము చొప్పడునొకొ=తనపని నెఱవేఱునేమో, అనుతలఁపు దలిర్పన్ = అనునట్టి యూహాయుద్భవింపఁగా, లక్ష్మణాగ్రజుండు = రాముఁడు, (లక్ష్మణకవియుం) అంతన్.

తా. ఒకించుకజాలిపుట్టి శత్రువు మృతినొందకుండఁ దనవచ్చినపని కొనసాగునేమో యని (రెండుపక్షముల సమాసము.)

చ. అరుదగురాయబార మపు డంపె విరోధిభయంబు సేయుబ
ల్వరుసగ నంగదుం డగములం జరియించెడువారిలోన నే
ర్పరి యని శుభ్రవర్ణముఖపత్త్రి కనంతరయంబునం దగం
దొరయగునాతఁడుం గణకతోడుత లేఖసృతిం జనం గనెన్.

రాఘ.—అరుదగు=అపురూపమైన, రాయబారము=దౌత్యము, (రాయబారినిబంపెను) అపుడు, అంపెన్=పంపెను. (ఎవరిని?) అంగదుండు=వాలికొడుకు, విరోధి భయంబు సేయు బల్వరుసగన్=శత్రుభీకరలీలగా, అగములన్=వృక్షములయందు, చరియించెడు వారిలోన్=తిరిగెడు వారియందు, నేర్పరియని=నిపుణుఁడని, దొరయగు నాతఁడున్=సేనాధిపతియైన యాయంగదుఁడును, శుభ్ర = స్వచ్ఛమైన, ముఖ = మోముగల, పత్రి = పక్షి (గరుత్మంతుఁడు), కనంతరయంబునన్=కనునంతటి వడిగా, కణఁకతోడుతన్ = పూనికతో, లేఖసృతిన్ = గగనమార్గమున, (లేఖ = దేవతలు, సృతి=మార్గము, దేవమార్గము, ఆకాశము) చనన్ = పోఁగా, కనెన్ = చూచెను.

తా. కపిసేనాపతి యైనయంగదుని రావణుని యొద్దికి రాయబారము చేయఁ బంపెను. అతఁడు గరుత్మంతుని వేగమువంటి వేగముతో నాకాశ మార్గమున నేగెను.

లక్ష్మ.—రుస = రోషము, కనంగన్ = పొందునిమిత్తము, విరోధి భయంబు సేయుంపల్వన్ = శత్రుభయంకరుఁడైన క్రూరుని, (పలువయొక్క రూపాంతరము పల్వ) దుండగములం జరియించెడు వారిలోన = కొంటెతనముగాఁ దిరుగువారిలో, నేర్పరియని = కుశలుఁడని, అరుదగు రాయబారము= ఒక్క కొంటెమనుష్యునిచేత రాయబారపు టుత్తరమును, అపుడు, అంపెన్= పంపెను. దొరయగునాతఁడున్ = వెలమదొరయైన దమ్మన్నయును, కణఁకతోన్ = క్రోధముతో, శుభ్రవర్ణ = శుద్ధాక్షరములు, ముఖ = ముఖమునందు, కల=కలిగిన, పత్రికన్=జాబును, లేఖసృతిన్ = ఉత్తరముయొక్క సరణిని, చూచెను.

తా. ఏమన్నను భయపడనివాఁడును గొంటెవాఁడు నైనయొకనిని దమ్మన్నయొద్దికి రాయబారము వ్రాసిపంపెను. దమ్మన్న కోపముతో దానిం జదివెను.

క. మానితనీత్యుపదేశవి
ధాన మమరఁగ వనచారి తతహితఘనప
ద్యానుగతి లేఖరిపుసభ
లో నప్పుడు గదిసి కడుఁ జెలువు మీఱంగన్. 141

రాఘు.—వనచారి = అంగదుఁడు, తతహిత = మిగులనిష్టమైన, ఘనపద్యా = మేఘమార్గముయొక్క, సరణిన్ = దారిని, అనుసృతిన్ = అనుసరించి (గగనమునుండియనుట), మానితనీత్యుపదేశ విధానము=కొనియాడఁదగిన నీతి నుపదేశించుట, అమరన్ = ఒప్పఁగా, అప్పుడు, లేఖరిపు=దేవవైరి యగు రావణుని, సభలోన్ = కొల్వులో, కదిసి=చేరి, కడున్ = మిక్కిలి, చెలువుమీఱంగన్ = సుందరమగునట్లు.

తా. రావణుని కొల్వులో గగనమార్గమునుండి యంగదుఁడు నీతిహితము నుపదేశింప నెంచెను.

లక్ష్మ.—మానిత= పూజ్యమగు, నీతి=న్యాయముయొక్క, ఉపదేశ= ఉపదేశముయొక్క, విధానము = ప్రకారము, అమరన్ = ఒప్పునట్లుగా, కవనచారి = లక్ష్మణకవియొక్క, తత=విస్తారమైన, హిత = ఇష్టమగు, ఘన= ఉత్కృష్టమగు, పద్య = పద్యములయొక్క, అనుగతిన్=అనుసరించుటచేత, లేఖ = పత్రిక, రిపుసభలోన్ = దమ్మన్నగారుకొల్వుకూటములో, అప్పుడు, కదిసి, కడుచెలువుమీఱంగన్.

తా. ఉపదేశపూర్వకముగా వ్రాసిన లక్ష్మణకవిపద్యముల జాబును దమ్మనరావు సభలోఁ గాంచెను.

గీ. అపుర జాబిల్లి పినయయ్యె నధికరమ్య
మిమ్మొగంబు సభవ్యవర్ణమిది యిట్టు
లొప్పునే యంచుఁ జూపరు లొకరికొకరు
ప్రౌఢిఁ దద్దర్శనము చేసి పల్కుచుండ. 142

రాఘు.—అధికరమ్యము=మిగులసుందరమైనది, ఇమ్మొగంబు= ఈయంగదునిమోము, సభవ్యవర్ణము = మంచికాంతిగలది (కావుననె), జాబిల్లి = చంద్రబింబము, పినయయ్యెన్ = ఈమోమునందముకడఁ జిన్నఁబోయినది. (తగ్గినది), ఇది = ఈకాంతి, ఇట్టుల = ఈప్రకారముఁ ఒప్పునే=ఆహా! ఎంత సుందరమైనది. అంచున్ = అనుచు, చూపరులు = చూచుచున్నవారు. (చూపఱు, అనియుండవలయును) ఒకరికొకరు= ఒకరితోనొకరు, తద్దర్శనము

చేసి = అంగదునిగాంచి, ప్రౌఢిఁ = ప్రౌఢతనమున, పల్కుచుండఁ = చెప్పుకొనుచుండఁగా.

తా. ఈయంగదుని ముఖము చంద్రుని మించియున్నది. ఎంతకాంతిగ నున్నది! ఈతఁడు రావణున కనిష్టుఁడౌనేకాని నచ్చుఁడుచుడీ యని సభలోని వారు తమలోఁదామనుకొనుచుండిరి.

లక్ష్మ.—అపుర = అద్దిరా, జాబు= ఉత్తరము, ఇల్లిపిన = (ఈలిపిన) ఈవ్రాఁతచేతచే, అధికరమ్యము = మిక్కిలిచక్కఁగనున్నది. ఇమ్మొగంబు = ఈయుత్తరముయొక్కముఖము అనఁగా ప్రారంభము, సభవ్యవర్ణము= మంచి యక్షరములతోనున్నది. ఇట్టులొప్పునే = మనకిష్టముగానున్నట్లు, ఈతనికి (దమ్మన్నకు) ఇష్టముగాగనఁబడదుగదా! అంచుఁ = అనుచు, చూపరులు= చూచువారు, తద్దర్శనముచేసి = ఆపత్రికంగాంచి, ప్రౌఢిఁ = ఒకరికొకరు, పల్కుచుండఁ = చెప్పుచుండఁగా.

తా. ఈలక్ష్మణకవి వ్రాసినజాబు, అక్షరములు చక్కఁగా నున్నవని యక్కడివారు పొగడుచుండిరి.

క. అటిమటి నాసభ వారం
దటు నల్గడ డాసియుండఁ దగ నద్దొరముం
దటఁ దన్ముఖోక్తు లన్నియు
వెటఁగొందఁగ సముచితముగ వినఁబడె నంతన్. 143

రాఘ.—ఆసభ కారందటున్ = ఆసభ్యులు, నల్గడలడాసి = అన్ని వైపులనుజేరి, అటిమటిన్ = పర్యాయులముగ, ఉండన్=ఉండఁగా, తగన్, అద్దొరముందటన్= రావణునిసముఖమున, తన్ముఖోక్తులన్నియుఁ=ఆయంగ దునినోటవెలువడిన మాటలన్నియును, వెటఁగొందఁగన్ = ఆశ్చర్యకరముగ, సముచితముగ = ఎవ్వరికిఁదగినట్లువారికి (దగ్గఱనున్నవారికి స్పష్టముగ, దూరముననున్నవారికిమెల్లఁగ), వినఁబడెన్ = వినవచ్చెను. అంతన్.

తా. అంగదుఁ డెల్లవారు విన రావణునితోఁ గొన్నిమాటలు చెప్పెను.

లక్ష్మ.—అతిముఖర్ = సంభ్రమముతో, ఆసభవారందఱున్, నల్లడ డాసి = నలుతట్లం జేరి, ఉండన్, తగన్, అద్ధోరముందరన్ = ఆవెలమదొర గారియెదుట, తన్ముఖోక్తులు= ఆపత్రికలోనిమొదటిమాటలు, అన్నియున్, వెలిఁగొందఁగన్, సముచితముగన్ = ఉచితరీతిని, వినఁబడెన్, అంతన్.

తా. ఆలక్ష్మణకవి వ్రాసిన జాబులోనికొన్నిమాటలు సభవారత్యాతురులై వినిరి.

వ. ఎట్లనిన. 144

తా. అంగదుఁడు చెప్పినమాటలును, దమ్మన్నకు లక్ష్మణకవివ్రాసిన యుత్తరములోని వాక్యములును గ్రిందఁ జెప్పఁబోవుచున్నాఁడు.

ఉ. నీతి యొకింత లేక ధరణీజ ననిందిత లంక రుద్ధ మా
రీతి పొసంగునట్లుగ హరించితి వేటికిఁ బోరరావు వం
శాతియశోపహారి విబుధాహిత పద్ధతి దుష్ట ధర్మరా
యాతత ఘోరగోతతి సమగ్రత నిన్ దెగటార్చి వైచెదన్.

రాఘు.—అనిందితన్ = స్తోత్రార్హయైన. ధరణీజన్ = సీతను, నీతి యొకింతలేక = నీతిమాలి, లంకన్ = లంకలో, రుద్ధమారీతి = అరికట్టఁబడిన రీతి, పొసంగునట్లు=చెల్లునట్లు, హరించితివి=అపహరించితివి,ఏటికిఁబోరరావు= యుద్ధమునకింకనురావేమి? వంశాతియశోపహారిన్=నీవంశము సుకీర్తినిహరించు నట్టియు, విబుధాహితపద్ధతిన్=దేవవిరోధమార్గముగలిగినట్టియు, నిన్=నిన్ను, దుష్ట=ఓరిదుష్టుఁడా! ధర్మరై = ధనుర్లక్ష్మిచే, ఆతత = వ్యాప్తములగు, ఘోర= భయంకరములగు, గోతతిన్=బాణపరంపరచే, సమగ్రతన్=నాసామర్థ్యమున, తెగటార్చివై చెదన్ = ఖండించివైతును.

తా. పవిత్రురాలైనసీతను హరించితివి. నీపుల స్త్యవంశముకీర్తిని బాడు చేసితివి. రా యుద్ధమునకు రమ్ము, నిన్ను ఖండించెదను.

లక్ష్మ.—నీతియొకింతలేక =న్యాయమునువిడిచి, ధరణీజననిందిత=భూమిలోనిజనులచేదూషింపఁబడఁదగినవాఁడా, లంకన్=నాభూమిని = రుద్ధము= అరికట్టఁబడినది, ఔరీతిన్= అగునట్టిప్రకారము, పొసంగునట్లుగన్= కూడు

నట్టులు; హరించితివి=పుచ్చుకొంటివి, ఏటికి=ఎందులకనిహరించితివి, పోర=పోమ్ము. రావువంశాలియశోపహారి= రావువారికీర్తిని జెఱచువాఁడా! విబుధాహితపద్ధతి = పెద్దలకిష్టముకానిమార్గముననడచువాఁడా, దుష్ట, ధర్మరాయా! తత = వ్యాప్తమైన ఘోర = ఘోరములైన, గోతలిసమర్థతన్ = పదములపొందిక వలన, నిన్ = నిన్ను, తెగటార్చివైచెదన్.

తా. అన్యాయముగ నాలంకను హరించినాఁడవు, నీవంశకీర్తిని జెఱచితివి. నీపైఁ బద్యములం జెప్పి యడఁచెద.

గీ. శ్రీయు నాయు వొప్పఁ బ్రియబంధుయుతి మన
నిచ్చ గలిగియుండెనేని విడువు
పూజ్య సుపృథులాంక భూమిజ నాతత
సన్నుతప్రబలయశం బెసంగ. 146

రాఘ.—సుపృథులాంక= పెక్కుబిరుదములుగలరావణా! శ్రీయున్ = ఐశ్వర్యమును, ఆయువున్ = జీవితమును, ఒప్పన్ = కూడియుండునట్లు, ప్రియబంధుయుతిన్ = స్నేహితులుబంధువులుఁగలసియుండురీతిని, మనన్ = బ్రదుకుటయందు, ఇచ్చగలిగియుండెనేని = నీకిష్టముండినచో, ఆతత=విస్తారమైన, సన్నుత=కొనియాడఁదగిన, ప్రబల = అధికమైన, యశంబెసంగన్ = కీర్తియొప్పునట్లు, పూజ్యన్ = పూజ్యురాలైన, భూమిజన్=సీతను, విడువు = విడిచిపెట్టుము.

తా. నీకు బ్రదుకుపై మనస్సుండెనా, పదిమందిచుట్టములు చెలికాండ్రతోఁ దిరుగనిష్టముండెనేని సీతనువిడిచిపెట్టుము. (విడువవేని చావు తప్పదు)

లక్ష్మ.—శ్రీయున్ ఆయువున్ ఒప్పన్=ధనాద్యైశ్వర్యములు దీర్ఘాయువును, గలిగి, ప్రియబంధుయుతిన్ = ప్రియులైనచుట్టములతోఁగూడి, మననిచ్చగలిగియుండెనేని = నీకుఁ బ్రదుకవలయుననుతలంపున్నయెడల, జనాతతసన్నుత ప్రబలయశంబు = జనులచే మిక్కిలికొనియాడఁబడుకీర్తిగలిగి, ఎసంగన్ = పెంపొందుటకు, పూజ్య=దివ్యమైన, సుపృథు = సారవంతమైన, లాంకభూమి = లంకభూమిని, విడువు.

తా. సులభము.

క. అని లక్ష్మణాగ్రజన్మువ
చనములుగాఁ దన్ముఖమున సర్వము విని గొ
బ్బునఁ దనవారికిఁ జెప్పె న
తని మహితక్రోధసరణిఁ దగఁ బట్టుకొనన్. 147

రాఘ.—అని=ఈప్రకారము, లక్ష్మణాగ్రజన్మువచనములుగాన్ = రాముఁడు చెప్పినట్లుగా, తన్ముఖమునన్ = అంగదునిద్వారా, సర్వము=సకలము, విని=ఆలించి, గొబ్బునన్ = శీఘ్రముగా, మహితక్రోధసరణిన్ = అధికకోపముతో, తగన్, అతనిన్ = అంగదుని, పట్టుకొనన్ = పట్టుకొండని, తనవారికిన్ = తనపరివారమునకు, చెప్పెన్ = ఆనతిచ్చెను.

తా. అంగదునిముఖమున రాముఁడు వలసినరాయబారమును విని కోపించి యంగదుని బట్టుకొండని తనవారికి రావణుఁడు కట్టడచేసెను.

లక్ష్మ.—అని, సర్వమును = వినఁదగినదంతయును, తన్ముఖమునన్ = ఆజాబువలన, లక్ష్మణాగ్రజన్మువచనములుగన్ = లక్ష్మణకవిమాటలుగా, విని, గొబ్బునన్ = వేగముగ, అతనిమన్ = గౌరవముచే, హిత = విడువఁబడిన, క్రోధసరణి = కోపము, తగన్, పట్టుకొనన్ = నాటుకొనఁగా, తనవారికిఁ జెప్పెన్ = తనకుసంబంధించినవారితోఁ జెప్పెను.

తా. ఆజాబుచదువుకొని కోపముతోఁ దనవారిం గాంచి యందలివిష యమంతయుఁ దెల్పెను.

సీ. వారును నాలేఖవైరిపంపునఁ జేర
వచ్చుటంత యెఱింగి వారితోన
తా రూఢరుష వినుదారిన వట్టి యా
ఘనపద్య దృఢశక్తిఁ గాంచి చిమ్మి
వైచిన నాలేఖవైరులు నశియింపఁ
దగుశ్లోకసంగతి మగిడి లక్ష్మ
ణాగ్రజన్మునికడ కరుదేర నంతవృ
త్తాంతంబు దెలిసి యతండు మృదుతఁ

గీ. బని యొకింతయుఁ గాదింక బలియుఁ డైన
యహితుఁ జంపక తదధీన మైనయట్టి
లంక సాధింప నొండు తలంపు గలదె
హరిబలంబె తత్క్రియకుఁ దో డరయ నాకు. 148

రాఘ.—వారును = ఆరావణునిపంపునఁ దన్నుఁ బట్టుకొనవచ్చినవారును, ఆలేఖవైరిపంపునన్ = రావణుఁడుపంపఁగా, చేరవచ్చుట=తనదగ్గఱకు వచ్చిరని, అంతన్ = ఆసమయమున, ఎఱింగి = తెలిసికొని, తాన్ = అంగదుఁడు, వారితోన్ = పట్టవచ్చినవారితోనే, ఉద్ధురుఁడై=కోపమెత్తి, వినుదారినపట్టి = ఆకాశమున కెగిరి, దృఢశక్తిన్ = మిక్కుటమైనబలిమిచే, అఘునపద్యగాంచి = గగనమార్గమునుబొంది, చిమ్మివైవన్=తన్నుఁబట్టుకొనిన రాక్షసులను విసరివేయఁగా, ఆలేఖవైరులు=రాక్షసులు, నశింపన్ =నాశనమునొందఁగా, తగుశ్లోకసంగతిన్ = తగినకీర్తినిబొంది, మగిడి=మరలి, లక్ష్మణాగ్రజునికడకున్ = రామునిసన్నిధికి, అరుదేరన్ = రాఁగారాఁగా, అతఁడు = రాముఁడు, ఆంతవృత్తాంతంబున్ దెలిసి = సమస్తవిషయములు నంగదుఁడు చెప్పఁగావిని, మృదుతన్=మెత్తనిమాటలతో, పని=కార్యము, ఒకింతయును గాదు = కించిత్తయినను నెఱవేఱదు. ఇంకన్=ఇంకమీఁద, బలియుఁడైనయహితున్ = బలవంతుఁడగు విరోధిని, చంపక = వధింపక, తదధీనమైనయట్టిలంకన్ = వానియాధీనములోని లంకాపట్టణమును, సాధింపన్ = ముట్టడించుటకు, ఒండుతలఁపుగలదె = రెండవయుపాయమున్నదా,లేదు. తత్క్రియకున్ = లంకనుసాధించుటకు, తోడు=సహాయము, హరిబలంబె = వానరసేనయే.

తా. తన్నుఁబట్టుకొనఁ బోయిన రక్కసులతోఁగూడ నంగదుఁడు గగనమున కెగసి యచ్చటనుండి వారిని క్రిందికి విసరి చంపి రామసన్నిధికి వచ్చియంతయుఁ జెప్పెను. లంకను సాధించుటకు కపిసేన నాకు సహాయ మొనర్చును. రావణుని జంపవలసినదేగాని మృదువాక్యములతోఁ జక్కఁబడ దని రాముఁడు నిశ్చయించుకొనె ననుట.

లక్ష్మ.—వారును=దమ్మన్న పక్షమువారును, ఆలేఖ=ఆజాబు, వైరిపంపున = విరోధియగుకవిపంపుటచే, వచ్చుట = వచ్చినదని, అంతన్, ఎఱింగి, వానితోన = దమ్మన్నతో, తాను=ఆరాజబంధువులు, ఉగ్రరుషన్ = కోపముంగొని, వినుదారిన = వినుచున్నమార్గముచే, పట్టి=అవలంబించి, అఘనపద్యదృఢశక్తిన్ = ఆజాబులోని పద్యములపటుత్వమును, కాంచి=విచారించి, ఆలేఖన్=జాబును, చిమ్మకువైచినన్ = విసరివేయఁగా, వైరులునశింపఁదగుశ్లోకసంగతి = విరోధినాశనమునవలనయిన పద్యముల కూర్పుగలదియై, మగిడి = తిరిగి, లక్ష్మణాగ్రజన్ముకడకున్ = లక్ష్మణకవియొద్దకి, అరుదేరన్=తిరిగిరాఁగా, అంతవృత్తాంతంబున్, అతఁడు, తెలిసి=సమస్తముం దెలిసికొని, మృదుతన్ = మార్దవముచే, పనియొకింతయుంగాదు = పనియించుకంతయైన సాధ్యముకాదు. తదధీనమైనలంక, అహితుఁజంపక, సాధింప, ఒండుతలఁపుగలదె = రెండవయాలోచనకనఁబడదు. తత్క్రియన్ = విరోధినిచంపుటకు లంకనుసాధించుటకు, నాకు, హరిబలమె = ఈశ్వరసహాయమే. తోడు = సాధనమనుట.

తా. జాబు చదువుకొని కోపముతో వారు దానిం గ్రిందఁ బాఱవైచిరి. ఆవార్త వార్తాహరుఁడు వచ్చి చెప్పెను. లక్ష్మణకవి విరోధిజయమునకై హరిప్రసాదమే కాని వేఱొకటి లే దని యెంచుకొనియె ననుట.

వ. అని మఱియును. 149

సీ. సువిపులోన్నతభుజాశోభ నలపనస
వనధిపతితనూజవినతసుముఖ
శరభకేసరిమరుజ్జాతర్క్షగజహా
రకుముదతారర్క్షరాజగోము
ఖశ్వేతపృథుసమాఖ్యాసముదంచన్మ
హాబలకలితనీలాంగదారు

ణాతనుభవద్రవిణస్ఫూర్తి మద్వైరి
బలహాతి సేయఁ దోడ్పాటుగాఁగఁ
గీ. బూని నాదుమాన్యక్షేత్ర మైనభూమి
జ నవినిందిత దుర్మార్గచరితుఁ డగుచు
నపహరించినవాని దుష్ణుఁతు నుగ్ర
బహుళగోతతి సచ్ఛ్లోకపటిమ వెలయ. 150

రాఘు.—సువిపులోన్నతభుజాశోభ=మిక్కిలివిశాలమును, పొడవును గల భుజసౌందర్యముచే (నొప్పు), నల=నలుఁడు, పనస=పనసుఁడు, వనధిపతితనూజ=(వరుణపుత్త్రుఁడైన) సుషేణుఁడు, వినత = వినతుఁడు, సుముఖ=సుముఖుఁడు, శరభ=శరభుఁడు, కేసరి = కేసరియనునతఁడు, మరుజ్జాత = ఆంజనేయుఁడు, ఋషభ, గజ, హర, కుముద, తార, ఋక్షరాజ=జాంబవంతుఁడు, గోముఖ, శ్వేత, పృథు, సమాఖ్యాసముదంచత్ = అనువైపేరులచే నొప్పుచున్న, మహాబలకలిత=గొప్పబలముతోఁగూడిన నీల, అంగద, అరుణతనుభవ=(సూర్యపుత్త్రుఁడైన) సుగ్రీవుఁడు, (ఈమొదలైనవారి) ద్రవిణస్ఫూర్తి=బలాతిశయము, మద్వైరిబలనిహాతి సేయఁగ = నాశత్రువులను ఖండించుటకు, తోడ్పాటుగాఁగన్ = సహాయముకాఁగా, పూని=ప్రయత్నించి, అవినిందితన్=పొగడ్తకెక్కిన, నాదు=నాయొక్క, మాన్యక్షేత్రము=పూజ్యురాలైనభార్య, ఐనభూమిజన్=అయినట్టి భూపుత్త్రిని, దుర్మార్గచరితుఁడగుచున్, అపహరించినవానిన్=ఎత్తుకొనిపోయిన రక్కసుని, ఉగ్ర=ఉగ్రమైన, బహుళ=విస్తారమైన, గోతతిన్=వరసమూహముచే, సత్+శ్లోక+పటిమ వెలయన్ = సద్యశము చెందునట్లుగా, దుష్ణుఁతున్ = వానిమిట్టిపాటును దగ్గించెదను.

తా. పైనఁ జేర్కొనఁబడిన కపుల సహాయమున సీతాపహరణము గావించి త్రుళ్లిపడుచున్న రావణుని సంహారించెదను.

లక్ష్మ.—లక్ష్మణకవి యిష్టదేవతను బ్రార్థించుచున్నాఁడు. ఎట్లన:— సువిపులోన్నతభుజా=విస్తారములు నున్నతములునైన భుజములుగలవాఁడా, సప

నధిపతితనూజ = లక్ష్మీదేవితోఁగూడినవాఁడా, (వనధిపతి=సముద్రుఁడు-అతని కూఁతురు, వనధిపతితనూజ) వినత = నమస్కరించినవారికి, సుముఖ=శుభంకరుఁడా, శర=తెల్లనిపూవు, భ=నక్షత్రములు, కేసరి=సింహము, మరుజ్జాతశ్రేష్ఠభ=దేవశ్రేష్ఠుఁడైనయింద్రుని, గజ=ఏనుఁగు (ఐరావతము), కుముద = కలువలు, తార=ముత్తెము, ఋక్షరాజ=చంద్రుఁడు, గో=వజ్రము, ముఖ=ఈపైనిచెప్పినవానివలె, శ్వేత=శుభ్రమైన, పృథు=విస్తారమగు, సమాఖ్యా=కీర్తిగలవాఁడా, సముదంచత్ = అతిశయించుచున్న, మహా=గొప్పదియగు, బలకలిత=బలముతోఁగూడిన, నీలాంగ=నల్లనియవయవములుగల, దారుణతను=గొప్పదేహముగలవాఁడా, భవత్ = నీవనెడు, ద్రవిణ=బలముయొక్క (భవద్ద్రవిణ యని దకారద్విత్వముండఁదగును) స్ఫూర్తి=ప్రకాశము,చుక్కైరిబలనిహతి సేయన్=శాత్రులసంహారముచేయుటకు, తోడ్పాటు=సహాయము, కాఁగన్=కాఁగా, పూని=గ్రహించి, నాదుమాన్యక్షేత్రమైనభూమిన్ = నాయొక్కమాన్యపుభూమిని, జననినిందితదుర్మార్గచరితుఁడు, అగుచున్, అపహరించినవానిన్=ధర్మారావును, ఉగ్ర, బహుళ, గోతతి = పరుషాక్షరములు, విషమాక్షరములుగలిగిన వాక్యములుగల, సత్ + శ్లోకపటిమవెలయన్ = చక్కనిపద్యములు చెప్పి, త్రుళ్లణఁతున్=ఉద్ధతిని మాన్పుదును.

చ. అని తలపోయుచో నలప్రజాపతి చేసినమేర దప్పకం
బనివడి యద్రిచారు లసమానమహారుణధామయుక్తితో
డన పరవాహినీశనికటంబున కేగ నరివ్రజంబు సే
యునతనుసంగరంబునకు నోపక పాఱెను జోళ్లు వీడఁగన్.

రాఘ,—అని, తలపోయుచోన్=ఇట్లని యాలోచించుచుండఁగా, అలప్రజాపతిని=ఆరాజు(రాముఁడు), చేసిన=ఏఱుపఱిచిన, మేర=హద్దు, తప్పకన్=దాఁటకయే, (ఇక్కడ, తప్పకయనికళగానుండుటమంచిది, తప్పకేవనివడియని సవరించితిమా విశ్రుమభంగమగుచున్నది) పనివడి = పూని, అద్రిచారులు=కొండలందిరుగువానరులు, అసమాన=సాటిలేని, మహారుణ=మిక్కిలియెఱ్ఱనైన, ధామ=కాంతియొక్క, యుక్తితోడన=కూడికతో, పరవాహినీశ

నికటంబునకు = శత్రుసేనానాయకులసమీపమునకు, ఏఁగన్ = పోఁగా, అరివ్రజంబు=శత్రుసంఘము, చేయుచుండునట్టి సంగరంబునకున్ = చేయుచున్నట్టి గొప్పయుద్ధమునకు, ఓపక తాళలేక, జోళ్లువీడఁగన్ = కవచంబులూడిపోవునట్లు, పాఱెను=పరువెత్తెను.

తా. రాముని కట్టడప్రకారము కపిసేన రాక్షససేనతోఁ దాఁకి యుద్ధము చేయఁగా నోపలేక కవచములూడిపోవునట్లు రాక్షససేన పరుగెత్తిపోయెను.

లక్ష్మ.—అనితలపోయుచోన్ = తలంచుచుండఁగా, అలప్రజాపతి=బ్రహ్మ, చేసినమేరన్=నిల్పినహద్దును, తప్పకన్=అతిక్రమింపకయే, పనివడి శీఘ్రముగ, అద్రి = సూర్యుఁడు, ని. 'రవిరద్రీరవిర్హేళి' యని. చారు=చక్కనైన, లసమాన=ప్రకాశించెడు, మహో=గొప్పదియగు, అరుణ=ఎఱ్ఱని, ధామ=తేజముయొక్క, యుక్తితోన్ = కలయికతో, అపర=పడమరఁగల, వాహినీశ=సముద్రునియొక్క, నికటంబునకున్=చేరువునకు, ఏఁగన్=వెళ్లఁగా (సూర్యాస్తమయము కాఁగా), అరివ్రజంబు = చక్రవాకములసమూహము, చేయుచునతనుసంగరంబునకున్ =ఒనర్చునట్టి మన్మథక్రీడలకు, ఓపక=తాళక, జోళ్లు=జతలు, వీఁడగన్=వీడిపోవునట్లు, పాఱెన్=చెదరిపోయెను.

తా. బ్రహ్మదేవుని నియమప్రకారము సూర్యుఁ డెఱ్ఱనికాంతితోఁ బడమటిసముద్రమునఁ జొచ్చెను. చక్రవాకములు జతలు విడిపోయినవి. ఈ చక్రవాకపక్షులు, పగలుకూడియుండి, రాత్రులలో జతలువిడిపోవునని ప్రసిద్ధము.

చ. అవికి రణాభిముఖ్య మపు డందక నూఱును వేయు నై కరం
బు వెలయకుండునట్టిదళముల్ గలయాశరజాతముల్ చెడం
గువలయ మంతలోఁ దెలివిగాఁ డెను రాజమహోదయార్థివ
స్తువునకు మేలుగాదె మఱిపొంపఱిపంకజముల్ కృశించుటల్.

రాఘ.—అపుడు=ఆ వేళ, అవికి=భయపడి, రణాభిముఖ్యము=యుద్ధమున కెదురొక్కనుటను, అందక=పొందక, నూఱును వేయును ఐ=నూరులు,

వేలుగా, కరంబు=అత్యంతము, వెలయకుండునట్టి దళముల్ గల=భీతిచే వెనుదీయుచున్న సేనలుగల, ఆశరజాతముల్ = రక్కసిగుంపులు, చెడన్=నశింపఁగా, కువలయము=భూమి, అంతఁగాన్=ఆసమయమున, తెలివిగూడెను=ప్రకాశించెను. రాజమహోదయార్థి వస్తువునకున్=రాజుయొక్క యభ్యుదయముఁగోరిన దానికి (భూమికి), మఱి, సొంపఱి=ఏపుచెడి, పంకజనుల్=పాపసహితులైన జనులు, కృశించుటల్=నశించుట, మేలుగాదె=సంతసముకాదా?

తా. రాక్షసులు నూర్లు, వేలు గుంపులుగుంపులుగా, ధయపడి యుద్ధము చేయలేక నశించిరి. లోకము సంతసించెను. రాజునకు మేలుగోరువారికి సంతసము కలుగుట తగినదే కదా.

లక్ష్మ.—అపుడు = ఆసమయమున, అవి=సూర్యుని, కిరణ=కిరణములకు, అభిముఖ్యము=ఎదురుపడుట, అందక=చెందక, నూఱును, వేయును,ఐ, వెలయకుండునట్టి దళముల్ గల=సూర్యాస్తమానముచే, శతపత్త్రములు, సహస్రపత్త్రములునుగలిగి సొంపుచెడిన, ఆశరజాతముల్=ఆపద్మములు, చెడన్=ముకుళింపఁగా, కువలయము=కలువ, అంతఁగాన్, తెలివిగూడెను = వికసించెను, రాజ=చంద్రుని, మహోదయ = ఉదయించుటకు, అర్థి=కోరుచున్న, వస్తువునకున్=ఏవస్తువునకైనను, మేలుకాదా=శుభమే కాదా. సొంపఱి=అందముచెడి, మఱి, పంకజనుల్=పద్మములు (పంక=బురదలో, జని=పుట్టుకగలవి-పంకజనులు), కృశించుటల్ = వికాసముచెడుట, మేలుగాదె=మేలుగదా!

(తమవృద్ధికంటెఁ బరులక్షయము మిగుల మేలనుట.)

తా. సూర్యకాంతి తగులక పద్మములు ముకుళించినవి. చంద్రునిరాకచే కలువలు వికసించినవి.

క. తనజగడాల్మునుపగ లణఁ
గ నెగడి లోహితత మెఱయఁగాఁ జేరుపసం
జన నలద్యుతిచే వింతగ
తి నిడుపలాశవరసంతతి ఘనత గాంచెన్. 153

రాఘు.—తనజగడాలు=తన యుద్ధములు, మునుపగలు=మునుపటి పగటియందే, అణఁగన్=అడఁగిపోఁగా, నెగడి, లోహితతన్ = వ్రణములచే నెఱ్ఱపడుట, మెఱయఁగాన్=అతిశయింపఁగా, చేరుపసన్=చేరిన కాంతితో, చనన్=వెళ్లఁగా, అలద్యుతిచేన్=ఆకాంతిచేత, వింతగతినిడు=చోద్యమును గూర్చు, పలాశవర = రాక్షసశ్రేష్ఠుల, సంతతి=సమూహము, ఘనతన్ కాంచెన్=యుద్ధములో గాయములుపడి ఘనతం గాంచెననుట.

తా. చేసినయుద్ధములో గాయములు తగిలినరాక్షసుల మూఁక యాగాయముల యెఱుపుచే వింతగాఁ గానఁబడుచుండెను.

లక్ష్మ.—తనజగడాలు=తనగొప్పకాంతి, (జగ+డాలు) మునుపగలు=మునుపటిదినమందు, అణఁగన్=తగ్గిపోఁగా, నెగడి=ఒప్పి, సంజ=సంధ్యాకాలము, మెఱయఁగా=మెఱయునట్లు, రోహితతన్=ఎఱుపురంగును, చేరుపన్ = చేర్పఁగా, ననలద్యుతిచేన్ = పుష్పములవంటి కాంతిచేత, వింతగతిన్ = వింతయగునట్టివిధమును, ఇడు=కల్గించు, పలాశవగసంతతి = మోదుగులగుంపు యొక్క, ఘనతన్=అతిశయమును, కాంచెన్=పొందెను. (ఇందు, సంజను+అనలద్యుతి-సంజను=సంధ్యయును (కర్త) అనలద్యుతిచేన్ = నిప్పువంటికాంతి చేతనని యొకపాఠమున్నది. కాని సంజను = సంధ్యను, అని యర్థము కల్గుచున్నది.

తా. సంధ్యాకాలము,ఎఱ్ఱని కాంతిచే మోదుగులవలె బ్రకాశించెననుట

వ. ఇవ్విధంబునం బశ్చిమదిగ్భాగంబున బయలుదేఱి క్రమ
క్రమంబున వ్యాపించి. 154

తా. ఉభయపక్షంబుల సుగమము.

మ. ఒకయాసం జని రూఢి గ్రమ్మఁ గుముద ప్రోత్సాహముల్
దస్యూహ్రా, త్సుకరశ్రీప్రృథునీలభీకరతమస్స్ఫూర్త్యున్నతుల్
శ్వేతతా, రకపీనప్రభలున్ మహోతనుతఁ జేరం దోడనే
ఋక్షరా, జుకళల్ కొంచెముగాఁగఁ గానఁబడె నచ్చో
నెంతయున్ వింతగాన్. 155

రాఘ.—ఒకయాసఁ = ఒక్కదిక్కునకు, జని=వెళ్లి, రూఢిఁ = రూఢిచే, క్రమ్మఁ=వ్యాపింపఁగా, కుముద = కుముదుఁడనువానరుని, ప్రోత్సాహముఁ = సంతోషమును, దస్యు=శత్రులను, హృత్ = హరించునట్టి, ని. "దస్యుశాత్రవశత్రవః"అని. సుకర=సులభమగు, శ్రీ=శోభచే, పృథు=గొప్పవాఁడగు, నీల=నీలుఁడనువానరుని, భీకరతమ=మిగులభయంకరమైన, స్ఫూర్త్యున్నతుల్=ప్రకాశాధిక్యములును, శ్వేతతార = శ్వేతుఁడు, తారుఁడునను, కపీనప్రభలుఁ = కపిరాజులకాంతులును, మహా+అతనుతఁ = అత్యంతాధిక్యముగా, చేరఁ=చేరఁగా, తోడనే=వెంటనే, ఋక్షరాజు = జాంబవంతుని, కళల్=కౌశలము, అచోఁ = ఆయుద్ధరంగమున, ఎంతయుఁ వింతగాఁ=మిక్కిలిచమత్కారముగ, కొంచెముగాఁగఁ = తక్కువయై, కానఁబడెఁ = కనంబడియెను.

తా. కుముదుఁడు, నీలుఁడు, శ్వేతుఁడు, తారుఁడు నను వానరవీరులుగ్రముగా రణ మొనరించుచుండ జాంబవంతుఁ డంతకుమున్ను చేయుచున్న యుద్ధము తగ్గించెను.

లక్ష్మ.—ఒకయాసంజ = ఒకటియగునాసంధ్య, నిరూఢిఁ = నిశ్చయముగా, క్రమ్మఁ=క్రమ్ముకొనఁగా, కుముదప్రోత్సాహముఁ = కలువలసంతోషమును, దస్యు=దొంగల, (ని,'దస్యుతస్కరమోషకాః' అని.) హృత్ = మనస్సులకు, సుకర=సులభమగు, శ్రీ=కాంతిచే, పృథు=విస్తారమైన, నీల=నల్లని, భీకర = భయంకరమైన, తమః = అంధకారముయొక్క, స్ఫూర్త్యున్నతుల్= ప్రకాశాతిశయములును, శ్వేత=తెల్లని, తారక=నక్షత్రముల, పీనప్రభలుఁ = పెద్దకాంతులును, మహాతనుతఁ = మిక్కిలియతిశయమును, చేరఁ=పొందఁగా, తోడనే=వెంటనే, ఋక్షరాజుకళల్=నక్షత్రాధిపతియైన చంద్రుని కాంతులు, ఎంతయుఁ, వింతగాఁ, కొంచెముగాఁగఁ, కానఁబడెఁ.

తా. అపుడు కలువలు వికసించినవి. దొంగల కిష్టమైననల్లని చీఁకట్లలమినవి. చుక్కలతెల్లనికాంతి హెచ్చెను. ఇట్టితరుణమునఁ జంద్రకాంతి కొంచెమయినట్లు వింతగా నగపడెను.

చ. తదవసరంబునందు బుధదారకుఁ డారజనీచరుండు సొం
పొదవఁగ మింటనుండి తనయుద్ధతిఁ జూపఁగ నేమిచెప్ప నం
గదనలమైందవాతిసుముఖప్రముఖార్హహరివ్రజంబు మే
లుదనకుఁ గాంచరామి తనలోపసమాలి ముడింగె నెంతయున్.

రాఘ.—తదవసరంబునందున్ = ఆసమయంబున, బుధదారకుఁడు= దేవతలను భేదించువాఁడు, ఆరజనీచరుండు=రాక్షసుఁడు (ఇంద్రజిత్తు), సొంపొదవఁగన్, మింటనుండి=గగనముననిలిచి, తనయుద్ధతిన్=తన, యుంత్ + హతి = యుద్ధమందుకొట్టుటను, చూపఁగన్, తనయుద్ధతిచూపఁగన్=బౌద్ధత్యమును గనఁబఱపఁగా, ఏమిచెప్పన్ = చెప్పుటకేమిగలదు, చెప్పనలవిగాదు. అంగద = వాలిపుత్రుఁడు, నల=నలుఁడు, మైంద=మైందుఁడు, వాతి = వాతపుత్త్రుఁడు (ఆంజనేయుఁడు), సుముఖ=సుముఖుఁడు, ప్రముఖ = ముఖ్యులుగాఁగల, అర్హ=ఉచితమైన, హరివ్రజంబు=కపిసేన, మేలు=శుభము, తనకు, కాంచరామిన్=కనఁబడకపోవుటచే, తన+లో+పస+మాలి = తనయందున్నబలముడిగి, ముడింగెన్ = ఖిన్నత్వమునొందెను, ఎంతయున్ = మిగులవికాసహీనమైయుండె ననుట.

తా. అపు డింద్రజిత్తు వినువీథినుండి యుద్ధముచేయ మొదలుపెట్టిన కపిసేన కేమితోఁచ వలనుగాక సంకోచించెను.

లక్ష్మ.—తదవసరంబునందున్ = అప్పుడు, బుధదారకుఁడు=బుధుఁడు కుమారుఁడుగాఁగల, ఆరజనీచరుండు = చంద్రుఁడు, సొంపొదవఁగన్ = మనోహరాకారముతో, మింటనుండి = ఆకాశముమీఁదవెలుంగుచు, తనయుద్ధతిన్ = తనప్రతాపమును, చూపఁగన్ = కనఁబడునట్లు చేయఁగా, అంగదన్=ఆపదచే, నలము=పద్మము, ఐందవ=చంద్రునియొక్క, అతిసుముఖ = మిక్కిలిసుందరములగువానిలో, ప్రముఖ=శ్రేష్ఠమైన, అర్హ = తగిన, హరివ్రజంబు మేలు = కిరణావళియొక్క యుపయోగము, ని. "హరిర్యమానిలేంద్రేందు విష్ణ్వింద్రాంశుశుకేషు" అని. తనకుఁ గాంచరామిన్=తనకుఁ గనఁబడనికారణమున, తనలోపసమాలి=తనకాంతిచెడి, ముడింగెన్, ఎంతయున్= మిగుల ముకుళించెను.

తా. అంతట చంద్రుఁడు గగనమున వెలుంగుటచేఁ బద్మము చంద్రకిరణముల కాంతికి సహింపక ముకుళించుకొని పోయెను.

వ. అంత. 157

సీ. తగ నగోచరవృత్తిఁ దాల్చి యెద్దెసఁ దాన
యగుచు నొప్పి నింగి శబ్దగుణముఖ్య
సాక్షియై రావణసంతాన మహిజాత
లక్ష్యగోసితరామలక్ష్మణంబు
నగుచు నవ్వేళ సొంపుగ విజృంభింపంగ
రూఢి నారాత్రిచారు లసమాన
శోభావిభూతి నచ్చుగ మించనంతఁ గ
మలజసంతతి మేలు దెలుపుచుండు
గీ. నట్టిదియగు నానాపత్ప్రహరణవాక్య
రాశి నాలించి యజవంశరత్న ముల్ల
సద్విధిఁ బతంగముఖ్యదర్శనము గోరి
తన్నిమిత్తవిచారతత్పరత నుండ. 158

రాఘు.—రావణసంతానము=ఇంద్రజిత్తు, తగన్=తగునట్లు, అగోచరవృత్తిన్=కనఁబడకుండ నుండుటను, దాల్చి=ధరించి, ఎద్దెసన్+తాన+అగుచున్=ఏ ప్రక్కను జూచినను దానేయున్నట్లు తోఁచించుచు, ఒప్పి=విజృంభించి, నింగిన్=ఆకాశమున, శబ్దగుణసాక్షియై=ఆకాశమునఁ దానున్నందులకు సాక్ష్యముగాఁ దన ధనుష్టంకారమాత్రముగాఁ దెల్పుచు, అహిజాత=సర్పములని, లక్ష్య=ఊహింపఁదగిన, గో=బాణములచే, అసిత=చిమ్మఁబడిన, రామలక్ష్మణంబు=రామలక్ష్మణులు గలవాఁడు. (నాగబాణములచే రామలక్ష్మణులను బంధించి) అగుచున్, అవ్వేళన్-సొంపుగన్, విజృంభింపఁగన్=వ్యాపింపఁగా, (సామర్థ్యమును గనఁబఱుపఁగా) ఆరాత్రిచరులు=రక్షసులు, అసమానశోభా

విభూతిన్=సాటిలేనిశోభ, అచ్ఛగన్=స్పష్టముగ, మించునంతన్ = రాక్షసులను జయము ప్రకటమగుచుండఁగా, కమలజసంతతి=బ్రహ్మకుమారుఁడు(నారదుఁడు), వీనియొక్క, నానా=అనేకములగు, ఆపత్=ఆపదలను, ప్రహారణ=హరించునట్టిదియు, మేలు, తెలుపుచుండునట్టియు, అగు, వాక్యరాజిన్ = మాటలను, ఆలించి=విని, అజవంశరత్నము=రాముఁడు, ఉల్లసద్విధిన్=ధ్యానమార్గమున, పతంగ+ముఖ్య+దర్శనముఁగోరి = పక్షిశ్రేష్ఠుఁడగు గరుత్మంతుని జూడవలయునని, తన్నిమిత్తవిచారతత్పరతన్=ఆగరుత్మంతుఁడు తనయొద్దకే రీతిని వచ్చునాయను నాలోచనలో, ఉండన్=ఉండఁగా.

తా. ఇంద్రజిత్తు నాగబాణములచే రామలక్ష్మణులను బంధించెను. నారదుఁడపుడు రామునియొద్దికివచ్చి నాగపాశబంధనములను విప్పుటకు గరుత్మంతుని బిలిపింపు మని చెప్పెను. రాముఁ డట్లు తలంచుకొనుచుండెను.

లక్ష్మ.—తగన్ - అగోచరవృత్తిఁదాల్చి=కనఁబడని రూపముంగొని, ఎద్దెసన్ దానయగుచొప్పి=ఏదిక్కునను తానేయై, శబ్దగుణముఖ్యసాక్షియై=శబ్ద=ధ్వనియనెడు, గుణ=గుణము, ముఖ్యసాక్షి = ముఖ్యమైన సాక్షికలది, ఆకాశమును దెలిపికొనుటకు దానికి రూపములేదు అదియున్నట్లు తెలియును. శబ్దమేసాక్షియనుట. ''శబ్దగుణకమాకాశమ్'' అని. ఐరావణ=ఇంద్రునియేనుఁగురీతిని, సంతానమహీజాత = కల్పవృక్షమువలెను, లక్ష్య=చూడఁదగిన, గో=చంద్రునిచే, ని. 'గాః క్రతావృషభేచంద్రే' అని. సిత=తెల్లనిదియు, రామ=సుందరమైన, లక్ష్మణంబు=శోభగలదియై, ని. ''లక్ష్మీవాన్ లక్ష్మణశ్శ్రీమాన్' అని. అగుచున్, అవ్వేళన్ = ఆరాత్రియందు, సొంపుగన్, విజృంభింపన్=వెలుఁగఁగా,ఆరాత్రి,చారుశోభావిభూతిన్—చారు=సుందరమైన, శోభా=కాంతియొక్క, విభూతిన్ = సంపదచే, అచ్ఛగన్=ప్రకాశముతో, మించన్=ఉండఁగా, అంతన్=అంతట, కమలజసంతతి=బ్రహ్మవంశపులగు బ్రాహ్మణులకు - లేక-పద్మములకు, మేలు=శుభమును, తెలుపుచుండునట్టిది=తెలియఁజేయుచున్నది, అగు=ఐన, నానా=అనేకవిధములగు, పత్ప్రహారణవాక్యరాజిన్ = కోడి కూఁతలను, (పత్ప్రహారణము = చరణాయుధము, కాలితోఁగొట్టునది, కోడి) ఆలించి=విని, అజవంశరత్నము = లక్ష్మణకవి.

ఉల్లసద్విధిన్=ప్రకాశించుచున్న విధానముచే, పతంగ=సూర్యుని, ముఖ్య=శ్రేష్ఠమైన, దర్శనముగోరి=ఉదయమునపేక్షించి, తన్నిమిత్త=ఆసూర్యుని చూచుటకై, విచార తత్పరతనుండన్ = విచారించుచుండఁగా, ఆసక్తికలవాఁడై యుండెననుట.

తా. ఆకాశమున జంద్రుఁడు స్వచ్ఛముగా వెలుఁగుచుండెను. కొంత సేపటికిఁ బద్మములకును బ్రాహ్మణులకును మేలును సూచించుకోఁడికూఁతలు వినఁబడియెను. లక్ష్మణకవిగారు సూర్యోదయమునకై యెదురుచూచుచుండిరి.

క. వినతాతనూజుఁ డప్పుడు
తనముందట నిలిచి హారులఁ దద్దయుఁ దోలన్
మును దమ్ములసత్ప్రభ డా
య నొనర నుదయంబు నొందె నయ్యినుఁ డంతన్. 159

రాఘ.—అప్పుడు, వినతాతనూజుఁడు=గరుత్మంతుఁడు, తనముందట నిలిచి=ఆరాముని యెదుట నిలువంబడిన, హారులన్=పాములను, తద్దయుఁ దోలన్=చక్కఁగాఁ దఱిమివేయఁగా, మును = ముందుగా, తమ్మున్=తమ్ముఁడైన లక్ష్మణుని, లసత్ప్రభ = మంచికాంతి, డాయన్=చేరఁగా, ఇనుఁడు=రాజైనరాముఁడు, ఉదయంబున్=వృద్ధిని, ఒనరన్ = తగునట్లు, అంతన్=అంతట, ఒందెన్=చెందెను.

తా. గరుత్మంతుఁడు రాఁగానే నాగపాశములు వీడినవి. లక్ష్మణుని వికాసముం గాంచి రాముఁడు సంతసించెను.

లక్ష్మ.—అప్పుడు=తెల్లవాఱుచుండఁగా, వినతాతనూజుఁడు = అనూరుఁడు, తనముందట నిలిచి=సూర్యుని యెదుటనుండి, తద్దన్=బాగుగ, హారులందోలన్ = గుఱ్ఱములను దోలుచుండఁగా, మున్=ముందుగా, తమ్ము=పద్మములయందు, సత్ప్రభ=మంచికాంతి, డాయన్=పొందునట్లు, ఇనుఁడు = సూర్యుఁడు, అంతన్, ఒనరన్, ఉదయంబునొందెన్ = ఉదయించెను.

తా. అనూరుఁడను తనసారథి గుఱ్ఱములం దోలుచుండఁగా సూర్యుఁ డుదయించెను. పద్మములు వికసించినవి.

మ. లలి నచ్చో హరిమండలాభిముఖలీలావిస్ఫురద్గౌరతో, జ్జ్వ
లపత్రప్రచరచ్ఛిలీముఖచయాంచద్ధామధూమ్రాక్షయా
తులసత్సారసమాహితస్థితియుఁ దోడ్తో నొప్పె నాప్రాపునం
గలచక్రంబులునుం గరం బతనుసంగ్రామంబు గావింపఁగన్.

రాఘ.—లలిన్, అచ్చోన్=ఆయుద్ధభూమిని, హరిమండల=వానర సేనకు, అభిముఖ = ఎదురగునట్టియు, లీలా=విలాసముచేతనే, విస్ఫురత్= ప్రకాశించుచున్నట్టియు, గౌరతా = గౌరవర్ణముచే, ఉజ్జ్వల=ప్రకాశించు చున్న, పత్ర=గఱులచే, ప్రచరత్=తిరుగుచున్న, శిలీముఖ=బాణముల, చయ= సముదాయము గలిగినట్టియు, అంచత్ = ఒప్పుచున్న, ధామ=తేజస్సుగలిగి నట్టియు, ధూమ్రాక్ష=ధూమ్రాక్షుఁడను పేరుగల, యాతు=రాక్షసుని, లస త్సార=మిన్నయైనబలముచే, సమాహిత = ఇష్టమగు, స్థితి=ఉనికి, తోడ్తోన్= వెంటనే, ఒప్పెన్-ప్రాపునంగలచక్రంబులును=ఆతోడ్పాటుననున్న సేనలును, కరంబు=మిక్కిలి, అతను సంగ్రామంబు=గొప్పయుద్ధమును, గావింపఁగన్= చేయఁగా.

తా. వానరసమూహము నెదిరించి బాణపరంపరలచేతను బరాక్రమమునుం చేతను ధూమ్రాక్షుఁడు యుద్ధముచేయుచుండఁగా రాక్షససేనలు వాని ప్రాపునఁ బెద్దయుద్ధముగావించెను.

లక్ష్మ—లలిన్, అచ్చోన్=అచ్చట, హరిమండల=సూర్యమండలము నకు, అభిముఖ=ఎదురగునట్టియు, లీలా=చమత్కారముచే, విస్ఫురత్=ప్రకా శించుచున్నట్టి, పత్ర=రేకులయందు, ప్రచరత్=విహరించుచున్న, శిలీముఖ= తుమ్మెదల, చయ = గుంపుయొక్క, అంచత్ = ఒప్పుచున్న, ధామ=(నల్లని) కాంతిచేత, ధూమ్ర=నలుపుతోఁగలసిన యెఱ్ఱరంగుగల యట్టియు, అక్షయ= నాశనములేని, అతుల=సాటిలేని, లసత్=సుందరమైన, సారసము = పద్మము, ఆహిత=కూర్పఁబడిన, స్థితియుఁ=ఉనికిగలదిగా, తోడ్తోన్=వెంబడిసే, ప్రాపు

నంగల=సమీపముననున్న, చక్రంబులును = చక్రవాకపక్షులును, కరంబు= అత్యంతము, అతనుసంగ్రామంబు గావింపఁగన్ = మిక్కుటమైన కేళీలోలత నుండఁగా, ఒప్పెన్.

తా. సూర్యుని కభిముఖముగాఁ బద్మదళములు లేచినవి. వానియందుఁ దేంట్లు విహరించుచున్నవి. పద్మముల సమీపమునం గల చక్రవాకములు జోడుగూడి క్రీడించుచున్నవి.

గీ. అహహా! యేమిచెప్పఁగవచ్చు నపు డలహరి
కొమరు రాయని శితకరకూటనిహతి
పూనికలు వలనొప్పువిస్ఫూర్తి నణఁచెఁ
దత్పలాశశక్తి దృఢత దఱిఁగిపోవ. 161

రాఘ —అహహా=ఆశ్చర్యము, ఏమిచెప్పఁగవచ్చున్=ఏమిచెప్పుట కును సాధ్యముకాదు. అపుడు = ఆసమయమున, అలహరికొమరురాయని= వాయుపుత్రుఁడైనహనుమంతుని, శిత...పూనికలు—శిత = తీక్ష్ణమైన, కర కూట=పిడికిండ్ల, నిహతి=కొట్టుటయొక్క, పూనికలు=యత్నములు, తత్పలాశ శక్తి దృఢతన్ = ఆరాక్షసులబలదర్పములు, తఱిఁగిపోవన్=తగ్గునట్లు, వల నొప్పు విస్ఫూర్తిన్ = ఉచితవిజృంభణముచే, అణఁచెన్=అడఁగించెను.

తా. ఆంజనేయుని దృఢముష్టిఘాతములు రాక్షసులబలమును దర్పము నడంచివైచెను.

లక్ష్మి.—అలహరి = ఆసూర్యుఁడనియెడు, కొమరురాయని=చక్కని ప్రభువుయొక్క, శితకరకూటనిహతిపూని=తీక్ష్ణకిరణములు తాఁకుటచే, కలు వలన్=కలువపూవులయందు, ఒప్పు = అంతవఱకుఁగల, విస్ఫూర్తిన్=కాం తిని, అణఁచెన్=తగ్గించెను, తత్పలాశ=ఆకలువరేకుల, శక్తి=సత్తువయొక్క, దృఢత=దార్ఢ్యము, తఱిఁగిపోవన్=తక్కువయగునట్లు, (అణఁచెను) అహహా =ఏమిచెప్పఁగవచ్చును.

తా. సూర్యకిరణముల తీక్ష్ణత కలువలయొక్కవికాసమును గొంచె పఱిచినది.

వ. అట్టి సమయంబున. 162

క. తనరూపము గనఁబడ న
ల్లన యాకరజాతముల దళంబులు విచ్చన్
దనరెన్ ధామనిధి ప్రభ
జనసంతతి యప్పు డెదను సంతస మొందన్. 163

రాఘ — తనరూపము కనఁబడన్ = తనయాకృతి తెలియునట్లు, అల్లన = మెల్లన, ఆకరజాతములన్ = వానరులగోళ్లచే, దళంబులు = రక్కసిమూఁకలు, (ఇక్కడ, ఆకరజాతంబుల దళంబులను పాఠాంతరముగలదు. అపుడు, రాక్షస దళములని చెప్పుకొన వలయును.) రెండవయర్థమున ఆకరజాతంబులదళంబులు = ఆఉరుకమునబుట్టిన పద్మములరేకులు అనిచెప్పుకొనవలయును. విచ్చన్ = విడిపోఁగా, ధామనిధి = ప్రతాపనిధియైన, ప్రభంజనసంతతి = ఆంజనేయుఁడు, అప్పుడు, ఎదను, సంతసమొందన్ = సంతోషించునట్లు, తనరెన్ = ఒప్పెను.

తా. వానరులగోళ్ల వాఁడిమిచే రాక్షససమూహములు విడిపోవుచుండఁగా హనుమంతుఁడు సంతసించెను.

లక్ష్మ. — తనరూపము, కనఁబడన్, అల్లనన్ = నెమ్మదిగా, ఆకరజాతములు = కొలంకులంబుట్టిన పద్మముల, దళంబులు = రేకులు, విడన్ = వికసింపఁగా, ధామనిధి = సూర్యుఁడు, ని. 'ధామస్థాన ప్రభాజన్మ ప్రభావసుఖజన్మసు' అని. ప్రభన్ = కాంతిచే, జనసంతతి = జనసమూహము, అపుడు, ఎదను = మనస్సులో, సంతసమందన్ = సంతోషమందునట్లు, తనరెన్ = వెలిఁగెను.

తా. సూర్యుఁడు కనఁబడఁగానే పద్మములు వికసించెను. జనులు తెలివి నొందిరి.

సీ. దీప్రధర్మమహోచ్ఛవి ప్రహాస్తవిముక్త
శరనికరములు తీక్ష్ణత వహించి
ప్రౌఢిమం దేహనిర్మథనంబు సేయఁ బ్రా
గ్భాగమందుననుండి ప్రస్ఫురన్మ

హానలజాతుండు హర్యనీకాధినా
యకుఁడు నైరయొప్వనాహరి వెస దను
జగతివారితలీల సరవి గాంచఁగఁ జేసి
యలఘుసన్నుతులతోఁ నలరె నిట్లు
గీ. ఖ్యాతుఁ డాభంగి రణమహిఁ మాతులుండు
నీలఘనత మోహితుఁడు నామూలసంహృ
తపరమహిముఁడు నౌటచేఁ దాన వర్యుఁ
డయ్యినుం డాయ నంత యాత్రాప్తిఁ గాంచె. 164

రాఘు.—దీప్ర=ప్రకాశించునట్టి,ధర్మ=ధనుస్సుగల,మహోచ్ఛవి=గొప్ప కాంతిగల, ప్రహస్తవిముక్త=ప్రహస్తుఁడనురాక్షసుని చేవిడువఁబడిన, శరనికరములు=బాణపరంపర,తీక్ష్ణతవహించి=వాఁడిఁజెంది, ప్రాథిమన్=దిట్టతనముచే దేహనిర్మథనంబుసేయన్=అంగములను మర్దింపఁగా,ప్రాగ్భాగమందుననుండి=లంకకుఁ దూర్పుదెసనుండి, ప్రస్ఫురత్=మిక్కిలివెలుఁగుచున్న, మహానలజాతుండు=అధికుఁడైన యగ్నిపుత్త్రుండును, హర్యనీకాధినాయకుండు=కపిసైన్యమునకధిపతియును, ఐ-డిప్వనాహరి=ఆనీలుఁడనువానరుఁడు, వెసన్=వేగముగ, దనుజగతి=రాక్షసునిగతిని,వారితలీలన్=నివారింపఁబడినదానినిగా,సరవి=వేగ, గాంచఁగఁజేసి=అనఁగా ప్రహస్తునినివారించియనుట. అలఘు=విస్తారమైన, సన్నుతులతోన్=స్తోత్రములతో, అలరెన్,ఇట్లు,ఆభంగిన్,రణమహిన్=యుద్ధభూమియందు, ఖ్యాతుఁడు,=ప్రసిద్ధుఁడును, మాతులుండు=రావణునకు మేనమామయును, నీల=నీలునియొక్క, ఘనతన్=గౌరవముచే, మోహితుండు=మూర్ఛనొందినవాఁడు (అయ్యెను), ఆమూల=మొట్టమొదటనుండియు,సంహృత=హరింపఁబడిన, పరమహిముండు = శత్రుసామర్థ్యముగలవాఁడు ఔటచేన్= అయినవాఁడుకావున,తాన=తానే, వర్యుఁడు=శ్రేష్ఠుఁడగు రావణుఁడు, అయ్యినున్=ఆరాముని, డాయన్=సమీపించుటకు, అంతన్, యాత్రాప్తిఁగాంచె=ప్రయాణముచేసెను.

తా. ప్రహస్తుఁడు యుద్ధమున విజృంభించెను. వానరులసేనాధిపతి యైననలుఁడు వాని నడ్డుకొని యుద్ధముచేయఁగా మూర్ఛనొందెను. రావణుఁడు రాముని నెదుర్కొన వెడలెను. ఈప్రహస్తుఁడు రావణుని మేనమామ.

లక్ష్మ.—దీప్రధర్మ=మంచియాచారములుకల, మహోచ్ఛ=మిగులస్వచ్ఛమైన, విప్రహస్తవిముక్త=బ్రాహ్మణులచేతులనుండివిడువఁబడిన, శరనికరములు=ఉదకధారలు, తీక్ష్ణతవహించి=తీవ్రమై, ప్రౌఢిన్=శక్తిచే,మందేహానిర్మథనంబుసేయన్=మందేహులనురాక్షసులను మర్దింపఁగా, ప్రాగ్భాగమందుననుండి=తూరుపుదిక్కునుండి, ప్రస్ఫురత్ = వికసించిన, మహా=గొప్పవియగు, నలజాతుండు=పద్మజాసమూహముగలవాఁడును,వార్యనీకాధినాయకుఁడు=వారి+అనీక+అధినాయకుఁడు=గుఱ్ఱములసమూహమునకుఁబ్రభువు (సప్తాశ్వుఁడు), ఐయొప్పునాహరి=ఆరీతిగలసూర్యుఁడు,వెసన్=త్వరగా, తనున్=తన్ను,జగతి=భూమిని (భూమియందలిజనులను), వారితలీలసరవిగాంచఁగఁజేసి=నివారింపఁబడినరీతిగాఁజూచునట్లుజేసి, అలఘుసన్నుతులతోన్=గొప్పస్తోత్రములతో,అలరెన్=ఒప్పెను, వెలిఁగెను, ఇట్లు, ఆభన్=కాంతిచే, ఖ్యాతుఁడు=ప్రసిద్ధుఁడును, కిరణమహిమన్=కిరణములమహత్త్వముచే, అతులుండు = సాటిలేనివాఁడును, నీల=నల్లనయిన, ఘన=దట్టమైన, తమః=చీఁకటికి, అహితుండు=విరోధియును, ఆమూల=మూలముట్టుగ, సంహృత=హరింపఁబడిన, పరమ=గొప్పదియగు, హిముండు=మంచుగలవాఁడును, ఔటచేన్-తాన=తానే, వర్యుండు=శ్రేష్ఠుఁడు, అయ్యినుండు=ఆసూర్యుఁడు, ఆ=ఆయట్టి, అనంతయాత్రాప్తిన్=గగనమార్గప్రయాణమును, కాంచెన్=కావించెను.

తా. బ్రాహ్మణులచే నీయఁబడినయర్ఘ్యములచే మందేహారాక్షసులను ఖండించుచుఁ దూర్పుదెసనుండి సూర్యుఁ డుదయించి పద్మములను వికసింపఁజేయుచుఁ గ్రమక్రమముగఁ దన్ను జనులు చూచుటకు వలనుగాని యంతటి తీక్ష్ణత వహించి చీకటులను బోఁదఱిమి యాకాశమార్గమున వెలుఁగుచుండెను.

వ. అట్లు వెడలి యనుపమానైకతురంగసూతచక్రంబు సహీ
నరశ్మివిరాజితంబును సమస్తదివ్యాయుధసమేతంబు నగు

రథంబు విలసిల్ల నత్యంతప్రతాపశాలి యగునతండు తన
కరంబులవేఁడిమిం జూపుచు విజృంభించుసమయంబున. 165

రాఘ.—అట్లు వెడలి=ఆరీతిని బైలుదేఱి, అనుపమాన=ఉపమానరహితమైన, ఏక=ముఖ్యములైన, తురంగ=గుఱ్ఱములు, సూత=సూతుఁడు, చక్రంబుల్=చక్రములును గలిగినట్టియు, అహీన=బలమైన, రశ్మి విరాజితంబును=పగ్గములచేనొప్పునదియు, (రశ్మి=పగ్గము, గుఱ్ఱమునకుఁ బెట్టుకళ్లెపుఁదోలు మొ.) సమస్త దివ్యాయుధసమేతంబును = అనేకవిధములైన దివ్యబాణములతో నాయుధములతో నిండినదియు, అగురథంబు విలసిల్లన్=గగనమునందుఁ గూర్చుండియనుట. అత్యంత పరాక్రమశాలియగు నతండు=ఆరావణుండు, తనకరంబులవేఁడిమిం జూపుచు=తనబాహుబలమును గనఁబఱచుచు, విజృంభించుసమయంబున=యుద్ధము చేయునప్పుడు.

తా. మంచిగుఱ్ఱములు సూతుఁడు నానాయుధంబులుగలరథముపై రావణుఁడు రామునితో యుద్ధమునకు వచ్చి తనబాణములవేఁడిని జూపుచుండెననుట.

లక్ష్మ.—అట్లు వెడలి=ఉదయించి, ఏకతురంగసూతచక్రంబును=ఒక్కగుఱ్ఱము, నొక్కసూతుఁడు, నొక్కచక్రమును గలది కావుననే, అనుపమాన=సాటిలేనిదియు, అహీన=సర్పశ్రేష్ఠములే, రశ్మి=కళ్లెములు పగ్గములునై, విరాజితంబు= ప్రకాశింపఁ జేయఁబడినదియు, సమస్త దివ్యాయుధసమేతంబును, అగు రథంబు విలసిల్లన్, అత్యంతప్రతాపశాలి (అగు)=మిగులఁ బ్రతాపము శోభిల్ల, అతండు=ఆసూర్యుఁడు, తనకరంబుల వేఁడిమిం జూపుచున్=కిరణములవేఁడినిగనఁబఱచుచు, విజృంభించుసమయంబున=వెలుఁగుచుండఁగా.

తా. స్పష్టము.

సీ. ఆలక్ష్మణాగ్రజుం డధికతతో హాను
మన్ముఖ్యహారిశక్తిమహిమ మిగుల

బాసటయై యొప్ప బహులో గ్రగోవ్యాప్త
ఘనపద్యత నెసంగుకడఁకతోడఁ
బగతు సాధింతు నంచుఁ గడంగి విమతభ
యంకరాజిహ్మగుం డైనయతని
సచ్ఛ్లోకవిస్ఫూర్తి సకలదిక్కులయందు
విబుధకీర్తితమయి విస్తరిల్లె
గీ. నప్పు డదియెల్లఁ దలపోసి యల్ల వైరి
ధర్మ రావాత్తభయుఁ డౌటఁ దానవాధి
నేత దా లోచనంబు లనేకగతులఁ
జెదరుచుండఁగ లంకలోఁ జేరి పలికె 166

రాఘ.—ఆలక్ష్మణాగ్రజుండు = రాముఁడు, అధికతతోన్ = ఆధిక్యముతో, హనుమన్ముఖ్య = హనుమంతుఁడు మొదలయిన, హరి = వానరుల, శక్తిమహిమ = సామర్థ్యముయొక్క యతిశయము, మిగులన్, బాసటయై యొప్పన్ = అత్యంతసహకారి కాఁగా, బహుల = అగ్నివలె, (ని. 'బహుల ఉగ్నౌ కృష్ణపక్షే' నానార్థరత్నమాల) ఉగ్ర = ఉగ్రమైన, గో=బాణములచే, వ్యాప్త = వ్యాపింపఁబడిన, ఘనపద్య = మేఘమార్గము గలుగుటచే, ఎసంగు = వృద్ధియగుచున్న, కడఁకతోడన్ = పట్టుదలతో, పగతున్ = విరోధిని, సాధింతునంచున్ = జయించెదనని, కడంగి= (రావణునిగ్రహింప) యత్నించి, విమతభయంకర = శత్రువులకు భయమునుబుట్టించు, అజిహ్మగుండైన = బాణములుగలిగిన, అతని=ఆరామునియొక్క, సత్ + శ్లోకవిస్ఫూర్తి = సత్కీర్తి స్ఫురణము, సకలదిక్కులయందున్ = అన్నిదెసల, విబుధకీర్తితమై= దేవతలచేఁ గొనియాడఁబడినదియై, విస్తరిల్లెన్ = వ్యాపించెను. అప్పుడు, అదియెల్లఁ దలపోసి = అదియంతయుం నాలోచించి, అల్ల = ఆ, వైరిధర్మ= విరోధియైన రాముని ధనుస్సునుండిపుట్టిన, రావ = ధ్వనిచే, ఆత్తభయుం డౌటన్ = భయమును జెందినవాఁడై, దానవాధినేత=రావణుఁడు, తాన్ = తాను, లోచనంబులు = నేత్రములు, అనేకగతులన్ = పలువిధముల, చెదరు

చుండంగన్ = చెదరిపోవు చుండఁగా, లంకలోఁజేరి = లంకకుఁబోయి, పలికెన్ = క్రిందిరీతిని బలికెను.

తా. హనుమంతుఁడు మొదలైన కపులసాహాయ్యమున రావణు నెదిరించి రాముఁ డాగ్నేయబాణాదులను బ్రయోగించి విరోధిని సాధించెద నని ప్రతినచేయఁగా నతనితో యుద్ధముచేయలేక రావణుఁడు భయపడి లంకలోఁ బ్రవేశించి యి ట్లనుచున్నాఁడు..

లక్ష్మ.—ఆలక్ష్మణాగ్రజుండు = లక్ష్మణకవి, అధికతతోహాను=అధిక+తత+ఊహాను = అధికముగునట్లు వ్యాపించిన యూహచే, మన్ముఖ్యహరిశక్తి మహిమ = నాకుముఖ్యుఁడైన శ్రీహరియొక్క సామర్థ్యము, మిగులన్ = ఎక్కుడుగా, బాసటయై యొప్పన్=తోడురాఁగా, బహుల = విస్తారమైన, ఉగ్ర = కఠినములైన, గో = వాక్యములచే, వ్యాప్త = వ్యాపించిన, ఘనపద్యత = ఘనమైనపద్యములు గలుగుటచే, ఎసంగుకడఁకతోడన్ = ఒప్పుచున్న పూనికతో, పగతుసాధింతునంచుఁ గడంగి = వైరియైన ధర్మారావును జయింతునని యత్నించి, విమత...యతని-విమత = విరోధియైన దమ్మన్నకు, భయంకర = భయమునుగల్గించు, అజిహ్మగుండు = ఋజువులయిన వాక్యముగల, అతని = ఆలక్ష్మణకవియొక్క, సత్+శ్లోకవిస్ఫూర్తి = ఉత్కృష్టములైన పద్యముల స్ఫురణము, సకలదిక్కులయందు=ఎల్లతావుల, విబుధకీర్తితమయి= పండితులచేఁ బొగడఁబడినదియై, విస్తరిల్లెను = వ్యాపించెను, అప్పుడు, అదియెల్లన్ = ఈసంగతి యంతయుం, తలపోసి, అల్లవైరధర్మరావు = ఆశత్రువైన దమ్మన్నగారు, ఆత్తభయుండౌటన్ = భయము చెందినవాఁడై, తాన్ = తాను, నవ+ఆర్తిన్ = నూతనముగాఁ బుట్టిన మనోవ్యథచే, ఏతదాలోచనంబులు = ఈసంబంధమైన యాలోచనములు, అనేకగతులన్ = పెక్కురీతుల, చెదరుచుండ=ఒక యాలోచనమును స్థిరముగాఁగుదురక, కలంక=వైకల్యము, లోఁజేరి = మనస్సులోనాటి, పలికెన్ = ఇట్లనియెను.

తా. లక్ష్మణకవి దమ్మన్నగారిపైని చక్కఁగా నాలోచించి కొన్నిపద్యములను జెప్పి యందఱియొద్దఁ జదువ సాగెను. ఆసంగతి యంతయును దెలిసి

కాని భీతిఁ జెంది మనస్సు వికలత్వమునొందఁగా నేమిచేయుటకును దోఁపక యిట్లనుచున్నాఁడు.

తే. అలసితిఁ నవాప్తపటులక్ష్మణాగ్రజన్మ
చండగోతతిఁ గుంభకర్ణుం డనయి వి
రోధిధృతిఁ గలనను జంప రూఢి దిట్ట
గాన నర్హము లేపఁగఁ బూనుట లిఁక. 167

రాఘ.—అవాప్త = పొందఁబడిన, పటు=సమర్థములైన, లక్ష్మణాగ్రజన్మ = రాముని, చండ=తీవ్రములైన, గోతతిన్ = బాణములచే, అలసితిన్ = ఆయాసపడితిని, కుంభకర్ణుండు = తమ్ముఁడైన కుంభకర్ణుఁడు, అనయి = నయరహితుఁడైన, విరోధిన్ = రాముని, ధృతిన్ = ధైర్యముతో, కలనను = యుద్ధములో, చంపన్ = చంపుటకు, రూఢిన్ = నిశ్చయముగా, దిట్ట = శక్తి గలవాఁడు, కానన్ = కాఁబట్టి, లేపఁగఁబూనుటలు=నిద్ర మేల్కొలుపఁ జేయుం బ్రయత్నములు, ఇఁక = ఇంకమీఁద, అర్హము = తగినది.

తా. నేను రామబాణములచే మిగుల నొచ్చియున్నవాఁడను. కుంభకర్ణుఁడా రాముని జంపుటకుఁ జాలినవాఁడు. కావున వానిని లేపుటకుఁ దగిన ప్రయత్నములు జేయవలయును.

లక్ష్మ.—నవాప్తపటులక్ష్మణాగ్రజన్మ—నవ = నూతనముగ, ఆప్త = పొందఁబడిన, పటు = పటుత్వముగల, లక్ష్మణాగ్రజన్మ = లక్ష్మణకవియొక్క, చండగోతతి = తీక్ష్ణవాక్యములచే, గుంభ= కూర్పఁబడిన, కర్ణుఁడనై = చెవులు కలవాఁడనై, (గుంభమనఁగ, ని. 'గ్రథనం గ్రంథనం గుంభస్సందర్భో రచనా' అమరము.) అలసితిన్ = అలసటనొందితిని. విరోధి = లక్ష్మణకవి, ధృతిన్= ధైర్యముచే, కల = విద్యలచే, ననుఁజంపన్ = నన్నుఁజంపుటకు, రూఢిన్ = రూఢిగా, తిట్టఁగాన్ =దూషించుటకు, మొదలుపెట్టఁగా (తిట్టఁగా నని యీ యర్థమున నరసున్న వేయవలసి వచ్చినది పద్యములో లేదు) ఇఁకన్ = ఇంకమీఁదట, (నేను) పగఁబూనుటలు = వైరభావమును వహించుటలు (ఇచ్చటఁ బగఁబూనుటలు-అని పద్యములో నున్న, పఁగఁబూనుననుచోటఁబ, గలనదుమ

నున్న యరసున్న యొత్తివేయవలసి వచ్చినది), అనర్హములే=అర్హములైనవియే గదా యనుట.

తా. లక్ష్మణకవి నామీఁదఁ గొన్ని పద్యములు చెప్పి యందఱియొద్దవిని పించుచున్నాఁడు. వానిని నేనును వింటిని. నాకు విసుగును బుట్టించినవి. నన్నుఁ దిట్టుటకును జంపుటకును లక్ష్మణకవి ప్రయత్నించుచుండఁగా నేను వానితో వైరమును వహించినఁ దప్పులేదు గదా.

వ. అని తత్కృత్యంబునందు బద్ధాదరుండై పరిజనంబులతోఁ జెప్పి తజ్జనాతియత్నాహూయమాననిజాంతికాగతానుపమానాంగస్వానుజాభిముఖుండై. 168

రాఘ.—అని = ఇట్లుచెప్పి, తత్కృత్యంబునందున్ = ఆకుంభకర్ణుని లేపుటయను పనియందు, బద్ధాదరుండై = అభిలాషముకలవాఁడై, పరిజనంబులతోన్ = పరివారజనులకు, చెప్పి=అనతియిచ్చి, తజ్జన= ఆపరిజనులయొక్క, అతియత్న= అధిప్రయత్నముమీఁద, ఆహూయమాన=పిలువంబడిన (అనఁగా లేపఁబడి), నిజాంతిక = తనయొద్దికి, ఆగత = వచ్చిన, అనుపమానాంగ = సాటిలేని పెద్దశరీరముగల, స్వానుజ = తనతమ్ముఁడైన కుంభకర్ణునకు, అభిముఖుండై=ఎదురుగానుండి.

తా. ఎంతో శ్రమపడి సేవకులు లేపఁగా లేచి వచ్చినతమ్ముని గుంభకర్ణుని గాంచి రావణుఁ డేమో చెప్పుచున్నాఁడు.

లక్ష్మ.—అని, తత్కృత్యంబునందున్ = లక్ష్మణకవితోఁ బగఁబూనుటయందు, బద్ధాదరుండై = అభిప్రాయముగలిగి, పరిజనంబులతోఁజెప్పి =సేవకులను బంపియనుట, తజ్జనాతియత్నాహూయమాన = ఆసేవకులచేఁ బిలువంబడినవారును, నిజాంతికాగత= తనదగ్గఱకు వచ్చినవారును, అనుపమాన=సాటిలేని, అంగ = స్నేహ పరికరములుగల, స్వానుజన్మాభిముఖుఁడై = తన తమ్ములంగాంచి.

తా. దమ్మన్నగారు తమతమ్ములం బిలిపించి యిట్లనుచున్నారు.

సీ. విబుధాపకృతులు గావించు టందమ్మన్న
తనకు హితుండు గామిని నిజేచ్ఛ

మును లక్ష్మణాగ్రజన్మహిత మొందినతమ్ము
కంటె నన్య్వ లసత్ప్రకారము నెడఁ
గనుఁగొని యపరమదనుజరాజగ్గత
మ్మాభావమును లక్ష్మణాగ్రజుస్థితి
వినిపించియు భవద్వచనములచొప్పున
నడిపింపఁ దలఁచి యున్నాఁడ ననికృ
గీ. తంబు సర్వంబు నెఱిఁగించి తన్ముఖంబు
నందుఁ గొన్నిసూక్తులు వినియంతకోప
మానభీకరతం దమ్ము మఱి దురుక్తు
లాడజడిసి రచ్చోవార లప్పుడంత. 169

రాఘ.—విబుధాపకృతులు గావించుట=దేవతలకపకారముచేయుట, అందమ్మన్న=మంచిదియనిపలుకఁగా, తనకు హితుండుగామిని=(రావణునకు) ఇష్టుఁడు కాకపోవుటవలన, నిజేచ్ఛన్=తనయిచ్చచొప్పున, మును=పూర్వము, లక్ష్మణాగ్రజన్ము=రాముని, హితమొందిన=ఇష్టమునుబొందిన, తమ్ముకంటెన్=విభీషణునికంటె, అన్య్వ=ఇతరుని (కుంభకర్ణుని), లసత్ప్రకారము నెడన్=ప్రకాశించెడురీతిచెడుటకై, కనుఁగొని=చూచి, అపరమదనుజరాజ=శ్రేష్ఠుఁడుకాని రాక్షసరాజు (రావణుఁడు), అగ్గతమ్ము=అప్పటికి జరిగిపోయిన వృత్తాంతమును (గడించిన), ఆభావమును=ఆయభిప్రాయమును (సీతను వదలుటకిష్టము లేకపోవుట), లక్ష్మణాగ్రజన్ము=రాముని, స్థితి=యుద్ధస్థితియు, వినిపించి=తెల్పి, భవద్వచనంబులచొప్పున నడిపింపఁదలఁచి యున్నాఁడన్=నీవెట్లు చెప్పిన నట్లు చేయఁదలఁచి యున్నవాఁడను, అని, కృతంబు సర్వంబు నెఱిఁగించి=కడచిన కార్యమంతయును దెల్పి, తన్ముఖంబునందున్=ఆకుంభకర్ణుని నోటినుండి, కొన్నిసూక్తులువిని=కొన్నిమంచినీతులు విని, అంతకోపమానభీకరతన్=యమునివలె భయంకరరూపముతో, తమ్మున్=తమ్ముని, మఱి, దురు

క్తులాడఁగ = నిందింపఁగా, అచ్చోవారలు = అక్కడివారు, అప్పుడు=ఆసమయమున, జడిసిరి = బెదరిరి. అంతట.

తా. తనకుహితబోధచేసినవిభీషణుని మెచ్చనికారణమున నతఁడు రామునిం జేరఁగా మిగిలినతమ్ముఁడైన కుంభకర్ణునితో జరిగిన సంగతియంతయుం జెప్పి యిఁకమీఁద నీవుచెప్పినట్లు చేసెదనని రావణుఁడువలుక, కుంభకర్ణుఁడు రామునితో వైరమువలదని కొన్ని సూక్తులు తెల్పిన రావణుఁడు తమ్ముని దురుక్తులాడెను. అందఱును బెదరిరి.

లక్ష్మ.—దమ్మన్న=ధర్మారావు, విబుధానుకృతులుగావించుటఁ = పెద్దల కుపకారనుచేయుంటచే, తనకు హితుండుగామిని = తనకు వానితోఁ బొత్తు కలయక, నిజేచ్ఛఁ = తనయిష్టప్రకారము, మును=ఇంతకుఁబూర్వము, లక్ష్మణాగ్రజన్ముహితమొందిన తమ్ముకంటెఁ = లక్ష్మణకవికి స్నేహితుఁడై యున్న భద్రయ్య యనుతమ్మునికంటె, అన్యులఁ=తక్కినతమ్ములను, లసత్ = ఒప్పుచున్న, ప్రకారము = రీతి, చెడఁ = నశించునట్లు, కనుఁగొని=కాంచి, అపరమదనుజ = నారెండవతమ్ముఁడా! రా=రమ్ము; జగ్గయ్య! భావ=భావయ్యా! (ఇట్లని ముగ్గురుతమ్ములనుబిలిచి) తమ్ము=తమ్మయ్యా, మును=ముందుగా, లక్ష్మణాగ్రజుస్థితి = లక్ష్మణకవియొనర్చినసంగతిని, వినిపించియుం=తెలిపి, భవద్వచనంబులచొప్పున నడపింపఁదలఁచియున్నాఁడను అని = మీరుచెప్పినట్లు చేసెదనని, కృతంబుసర్వంబు నెఱింగించి = జరిగిపోయినకథచెప్పి, తన్ముఖంబునఁగొన్ని సూక్తులువిని=ఇది మంచిదికాదని యాతమ్ములు చెప్పినమంచిమాటలను గొన్నిటిని విని, అంతకోపమానభీకరతన్ = యమునివలెభయంకరుఁడై, తమ్ముఁ=ఆముగురుతమ్ములను, మఱి=కొన్ని, దురుక్తులాడఁ=వాడుసూక్తులుచెప్పఁగాఁదాను దురుక్తులాడినందున, అచ్చోవారలు, అప్పుడు, అంతట, జడిసిరి.

తా. భద్రయ్య యనుతమ్ముఁ డిదివఱకే తన కీయన్నచేయుంపను లిష్టములుగాక లక్ష్మణకవికి స్నేహితుఁడుగా నున్నాఁడు. తక్కిన జగ్గయ్య, తమ్మయ్య, భావయ్య లనుముగ్గురు తమ్ములం బిలిచి చరిత్రమంతయుం దెల్పి, వారి

వలనఁగొన్నిమంచిమాటలు విని కోపించెను.(దమ్మన్న పిలువఁగా మిగిలినతమ్ములను భద్రయ్యవలెనే హితోక్తులు చెప్పిరి.)

తే. అవ్విధంబున నాలక్ష్మణాగ్రజునిమ
హత్త్వ మెఱుఁగక సాధింప నతఁడు తమ్ము
నంచి తత్త్రాసకరగోచయములఁ గ్రుంగఁ
జేసె నని వారి తామోద సిద్ధి బెఱయ. 170

రాఘ.—అవ్విధంబునన్ = ఆరీతిని, ఆలక్ష్మణాగ్రజునిమహత్త్వమెఱుఁగక = రాముని శక్తితెలిసికొనంజాలక, అతఁడు = రావణుఁడు, సాధింపన్ = రామునినిగ్రహించుటకు, తమ్మునంచి = తమ్ముఁడైన కుంభకర్ణునిరణమునకుఁ బంపి, తత్త్రాసకరగోచయములన్ - తత్ + త్రాసకర + గోచయములన్ = ఆరాముని భయంకరబాణసమూహముచే, (ఇచ్చట తత్త్రాసయనియుండినబాగు) ఆనిన్ = యుద్ధమందు, వారిత = అడ్డుకొనఁబడిన, ఆమోద = సంతోషము యొక్క, సిద్ధిబెఱయన్ = ప్రాప్తిపొందఁగా (తనసంతోషమునకు విరోధముగా), గ్రుంగఁజేసెన్ = చంపించెను.

తా. కుంభకర్ణుని రామునితో యుద్ధముసేయఁ బంపి రామునిచే వానిం జంపించెను.

లక్ష్మ.—అవ్విధంబున్ = ఆప్రకారముగా, ఆలక్ష్మణాగ్రజునిమహత్త్వమెఱుఁగక = లక్ష్మణకవిప్రభావముతెలిసికొనలేక, సాధింపన్ = సాదించుటకు, అతఁడు = దమ్మన్న, తమ్మున్ = వారిని (తమ్ములను), అచింతత్త్రాసకర = మిగుల భయముంగొల్పు, గోచయములన్ = మాటలతో, వారు + ఇత + అమోదసిద్ధి - వారు = ఆతమ్ములు, ఇత = పొందఁబడిన, అమోదసిద్ధిన్ = మోదములేకపోవుటను (దుఃఖమును), బెఱయన్ = పొందునట్లు, గ్రుంగఁజేసెన్ = చిన్నవుచ్చెను.

తా. లక్ష్మణకవిప్రభావము తానెఱుఁగక ఆకవితో విరోధముకూడదని హితబోధచేసి తమ్ములకుఁ జిన్నతనము కలుగునట్లు దమ్మన్న దూషించెను.

ఉ. అట్టియెడన్ బుధారిచతురాత్మజు లల్ల మహోదరాదులై
నట్టిపితృవ్యులం గలసి యభ్రముగా సమితిస్థలంబునన్
గట్టిగ డాసి ధర్మగుణకాండములం బ్రకటింప నీసొగిం
బట్టుగ నంగదానలకుమారకముఖ్యుల నంత ధీరతన్.

రాఘ.—అట్టియెడన్ = అప్పుడు, బుధారిచతురాత్మజులు=దేవవైరియగురావణునినలుగురు కొడుకులు (అతికాయుఁడు మొదలైనవారు), అల్ల = ఆ, మహోదరాదులైనట్టి = మహోదరుఁడు మొదలుగాఁగల, పితృవ్యులుగలసి=పిన్నతండ్రులతోఁగూడి, అభ్రముగాన్=వింతగా, సమితిస్థలంబునన్=రణరంగమున, గట్టిగ, డాసి=చేరి, ధర్మగుణకాండములన్=విల్లు, నారి, వీనిచేవిడువఁబడిన బాణములను, ప్రకటింపన్=ప్రయోగింపఁగా, ఈసు=ఈర్ష్య, ఒగిన్=క్రమముగా, పట్టుగన్ = నెలకొనఁగా, అంగద=అంగదుఁడు, అనలకుమారక=నీలుఁడు, ముఖ్యులు = మొదలైనవారు, అనంతధీరతన్=విశేషధైర్యముతో.

తా. అపుడు అతికాయాదులైనరావణుని, నలుగురుపుత్రులు మహోదరాదులైన పిన్నతండ్రులతోఁ గలసి యుద్ధమునకు వచ్చిరి. అంగదనీలాదులు వారి నెదిరింపవచ్చిరి.

లక్ష్మ.—అట్టియెడన్=అట్లుండఁగా, బుధారిచతురాత్మజులు-బుధారి = దమ్మన్నయొక్క, చతుర = నేర్పరులైన, ఆత్మజులు = కొడుకులు, అల్ల మహోదరాదులైనట్టి పితృవ్యులంగలసి = ఆ జగ్గయ్య, తమ్మయ్య, భావయ్యలను పిన్నతండ్రులతోఁజేరి, (ఇందు తమ్మయ్య మొదలైనతమ్ములకు మహోదరశబ్దముచే బొజ్జలున్నట్లు తెల్పుచున్నాఁడు.) అభ్రముగాన్, సమితిస్థలంబునన్=సభలో, డాసి=చేరి, గట్టిగ = దృఢముగా, ధర్మగుణకాండములన్ = న్యాయముతో సంబంధించిన గుణములను, ప్రకటింపన్ = తెల్పఁగా, ఈసొగింబట్టుగనన్ = ఈర్ష్యాబలముగాఁగా, తాన్ = దమ్మన్న, అలకుమారకముఖ్యులన్ = ఆపుత్రులుమొదలైనవారిని, అంతన్, ధీరతన్.

తా. దమ్మన్నకుమారులుగూడఁ బినతండ్రులవలెనే సద్బుద్ధులు చెప్పఁగా దమ్మన్న యసూయ నొందెను.

క. గదిమి యము న్వడిఁ గనఁ జే
య దృఢత నందు మిగిలి యొక యతికాయుఁడు గో
విదుఁ డగులక్ష్మణుచే నీ
ల్గె దవానలకీల మిడుతలీల నని వెసన్. 172

రాఘ.—గదిమి=అదిలించి(తఱిమి), యమున్=యముని, వడిన్ = వేగముగా, కనఁజేయన్ = చూచునట్లు పంపఁగా (చంపఁగా), దృఢతన్=సామర్థ్యముచే, అందు = ఆరాక్షసులలో, మిగిలి = శేషించి, ఒక, అతికాయుఁడు=అతికాయుఁడను రావణపుత్రుఁడు, గోవిదుఁడు = బాణవేత్తయైన లక్ష్మణకుమారునిచే, దవానలకీలన్=కార్చిచ్చులో, మిడుతలీలన్=శలభము వలె, అనిన్=యుద్ధములో, వెసన్, ఈల్గెను=చచ్చెను.

తా. అతికాయుఁడుగాక మిగిలినవారు మొదటఁ జచ్చిరి. పిదప లక్ష్మణుని చేతఁ బడి యతికాయుఁడును గూలెను.

లక్ష్మ.—గదిమియ = అదల్చియే, మున్=ముందుగా, వడిన్=శౌర్యమును, కనఁజేయన్=చూచునట్లుచేయఁగా, దృఢతన్=దార్ఢ్యముచే, అందు=వారిలో, మిగిలి=అతిక్రమించి, ఒకయతికాయుఁడు=పెద్దశరీరముగల తమ్మయ్యయనునాయన, కోవిదుఁడు=వాక్యవేత్త (పండితుఁడు), అగులక్ష్మణుచేన్=లక్ష్మణకవిచేత, అనలకీలమిడుతలీలన్=అగ్నిజ్వాలలోమిడుతవలె, వెసన్=శీఘ్రముగ, ఈల్గెదవని=చత్తువని (ముందుపద్యముతో నన్వయము.)

తా. వారిలోఁ దమ్మయ్య యనుధైర్యశాలి దమ్మన్నగారితో నీవు లక్ష్మణకవికోపాగ్నికి మిడుత వగుదు వనిబదులు చెప్పెను.

తే. చెప్ప నరుదుగ నట్లు డాసియు నతనికిఁ
గలుగువారెల్ల నని వారితులయి తూల

నాడ బుధవైరి మొదలఁ గన్నట్టి పట్టి
వెండియు ననుపమానవాగ్వితతి నెఱయ. 173

రాఘ.—చెప్పనరుదుగన్ = చెప్పుటకువింతయగురీతిని, అట్లు డాసి యుం=ఆవిధమునయుద్ధమునకుఁ జొచ్చియుం, అతనికిఁగలుగువారెల్లన్=రావణ పక్షమున వారందఱును (రావణునికిఁబుట్టినవారెల్లననియు), అనిన్=రణమున, వారితులై తూలన్ = వైరులచేనడ్డఁ బడిమృతినొందఁగా, ఆడన్=అలంకలో, బుధవైరి=రావణుఁడు, మొదలఁగన్నట్టిపట్టిన్ = ఇంద్రజిత్తును (జ్యేష్ఠపుత్త్రుఁడు), వెండియుంననుపన్=మరలయుద్ధమునకుఁబంపుటకు, మానవాగ్వితతి నెఱయన్=అభిమానముపుట్టు వాక్యములు ప్రకటించుచు.

తా. యుద్ధములోఁ దనవారెల్లను గ్రమక్రమముగ డాసి మృతులగు చుండ రావణుఁడు, పెద్దకొడు కైనయింద్రజిత్తును మరల రణమునకుఁ బంపు టకై ప్రోత్సాహముచేసి.

లక్ష్మ.—చెప్పన్=అట్లుతమ్మయ్యచెప్పినపిమ్మట, అరుదగునట్లు=అద్భుత ముగా, డాసియుం=దగ్గఱకువచ్చి, అతనికిఁగలుగువారెల్ల=దమ్మన్నగారిబంధువు లందఱును, అనివారితులై = అడ్డములేకుండ, తూలనాడన్=దూషింపఁగా, బుధవైరి మొదలఁగన్నట్టిపట్టి = ధర్మరాయని పెద్దకొడుకు, వెండియుంన్=ఇం కొకసారి, అనుపమానవాగ్వితతి నెఱయన్ = ఉపమానరహితమైనమాటలతో ననుట.

తా. దమ్మయ్యగారుచెప్పినపిదపఁ బదిమందియును నీకీపనితగ దని గట్టిగాఁజెప్పిరి. ఇంకొకసారి దమ్మన్నగారి జ్యేష్ఠపుత్త్రుఁడు, తండ్రితో మాట లాడఁ బోవుచున్నాఁడు.

వ. చుట్టునుం బరివేష్టించియున్న వారందఱు విన నతని కిట్లనిరి.

తా. ఇంద్రజిత్తుతో రావణుఁడును, దమ్మన్నగారితో నాతని పెద్ద కొడుకును దగ్గఱనున్న యెల్లవారు వినునట్లు పలుకుచున్నారు.

క. మను గోపాలసుతునిలం
క నొనర నరికట్టి యుండుకై వేఁడఁగ వ

చ్చిన యవ్వాక్పతిచే నిం
ద నెఱయఁగా వరము నపుడు దాల్చితి తండ్రీ. 174

రాఘ.—మును = పూర్వకాలమున, గోపాలసుతుని-గో=దేవతలను, పాల=పాలించు, సుతుని=రాజును (ఇంద్రుని), 'పార్థివేతనయేసుతః' అమరము. లంకను = లంకాపట్టణమునందు, ఒనరఁగ=ఒప్పునట్లు, అరికట్టి=బంధించి, అందుకై = ఆయింద్రు నివిడిపించుటకై, వేఁడఁగఁగ=నన్నుఁ బ్రార్థించుటకై, వచ్చిన, అవ్వాక్పతిచేఁగ = ఇక్కడవచ్చిన బ్రహ్మచేత, ఇంద=ఇక్కడనే, నెఱయఁగాఁగ=ప్రకటముగా, వరమును=అంతర్ధానమందుండి యుద్ధముచేయువరమును, తండ్రీ = కుమారా! (వాత్సల్యముచేఁ బుత్రునిసంబోధనము), దాల్చితి=పుచ్చుకొంటివి గదా.

తా. కుమారా! వెనుక నింద్రునితెచ్చి లంకలోఁ బడవైచితివి. ఆయింద్రుని విడిపించుటకై బ్రహ్మ యిక్కడకువచ్చి అంతరాళమందుండి యుద్ధముచేయువరము నీ కిచ్చినాఁడుగదా.

లక్ష్మ.—మును=ఇంతకుఁ బూర్వము, గోపాలసుతుని=గోపాలమంత్రి కొడుకైన లక్ష్మణకవియొక్క, లంకఁగ=భూమిని, అరికట్టి = నీస్వాధీనముచేసికొని, ఒనరఁగ = ఒప్పునట్లు, అందుకై=నాభూమి నాకిమ్మని యడుగుటకై, వేఁడఁగ, వచ్చిన=కోరవచ్చిన, అవ్వాక్పతిచేఁగ=ఆకవిచే, నిందనెఱయఁగ= అతనికిఁ బ్రతికూలుఁడవై నిందప్రకటమగునట్లు, తండ్రీ! కావరముఁగ = గర్వమును, అపుడు దాల్చితివి=నీవపుడు వహించితివి.

తా. లక్ష్మణకవి మాన్యమును బుచ్చుకొంటివి. కోరినను వానిని గర్వముచే నిర్లక్ష్యముచేసి నిందఁ బడుచుంటివి.

వ. కావున. 175

తా ఉభయత్ర సమము.

గీ. మిత్రు లెల్ల నిన్ను మెచ్చరే చరలస
ద్గోత్రమన సుదృఢత గొనబుమీఱ

సాగి ప్రబలుచున్న శఠచిత్తరిపుల జ
యించితేని యశము హెచ్చకున్నె. 176

రాఘ.—చరలసద్గోత్రమునన్ - చర=నడచుచున్న, లసత్=పెద్దదియగు, గోత్రమునన్=పర్వతమో యనునట్లు, సువృఢత=మంచిదృఢభావము, గొనబుమీఱిసాగి=అతిశయించునట్లు వెడలి, ప్రబలుచున్న=వృద్ధిపొందుచున్న, శఠచిత్త=తిరస్కార స్వభావముగల, రిపులన్ = వైరులను, జయించితేని= గెల్చితివా, యశము హెచ్చకున్నె = నీకీర్తి హెచ్చునుగదా, మిత్రులెల్లన్= స్నేహితులందఱు, నిన్ను మెచ్చరే=మెత్తురుగదా

తా. ఆయంతరాళమందు మేఘములలో నుండి యుద్ధముచేసి శత్రువులను గెల్చితివా నీచెలికాండ్రు నిన్ను మెత్తురు. నీకుఁ గీర్తి ప్రబలమగును. కావున నడగొండవలె వెళ్లి వారిమీఁదఁ బడుము. (రావణుఁడు చెప్పుమాట)

లక్ష్మ.—మిత్రులెల్లన్ నిన్ను మెచ్చన్ = స్నేహితులు నిన్నుఁ బొగడునట్లు, ఖేచరలసద్గోత్ర=ఖేచర్లగోత్రశ్రేష్ఠుఁడా, మనసుదృఢత = మనోబలము, గొనబుమీఱన్=కొనలుసాగునట్లు, సాగి, ప్రబలుచున్న = ఉద్రేకించుచున్న, శఠ=శాఠ్యమును వహించిన, చిత్తరిపులన్ =అంతశ్శత్రువులను (కామక్రోధాదులను), జయించితేని = నిగ్రహించితివా, యశము హెచ్చకున్నె = నీకుఁ గీర్తి రాదా. (తప్పక వచ్చును.)

తా. తండ్రీ, ఖేచర్లగోత్రపావనుఁడా, నీవు కామక్రోధాదులైన యంతశ్శత్రువులను జయింపుము. లేక, ధనాశాగ్రస్తుఁడవైతివేని పరద్రవ్యాదులంగోరితివేని నిన్ను మెచ్చరు. ఇంద్రియనిగ్రహము లేకున్న నిట్టియన్యాయ కార్యములకుఁ బోదువు.

క. అని కింక నెవ్వరున్నా
రొనర నరులలోపల నిను నొగి వారింపం
దనయుఁడ నీవు మదుక్తిని
గొనవలయుంగాక సమితి గోవిదు లెంచన్. 177

రాఘు.—అనికి=యుద్ధమునకు, ఇంకన్=నీవుగాక, ఎవ్వరున్నారు? దిట్టలు లేరనుట; నరులలోపలన్=రామునిపక్షమునంగలనరులలో, నినున్=నిన్ను, ఒగిన్=సామర్థ్యముచే, వారింపన్=అడ్డుకొనుటకు, తనయుండ=పుత్త్రా! ఎవ్వరున్నారు? నీవు, మదుక్తిని=నామాటను, గొనవలయుంగాక=నమ్మవలయునుగాని (నిన్నుమించువారు లేరనుట), సమితిన్=యుద్ధములో, గోవిదులు=బాణవేత్తలు ఎంచన్=కొనియాడునట్లు, నీవు మదుక్తిని యుద్ధమునకు వెళ్ళవలయునుగాని నిన్ను గెల్చువారు నరులలో లేరు. వెళ్లితివేని తప్పక గెల్తువని తాత్పర్యము.

లక్ష్మ.—అని=ఇట్లుచెప్పి, కింకను=కోపముచే, నరులలోపలన్=మనుష్యులలో, నినువారింపన్=నిన్నుఁగాదనుటకు, ఒగిన్, ఎవ్వరున్నారో=ఎవ్వరైననున్నారా (లేరు), తనయుండన్=నీపుత్త్రుఁడను, మదుక్తిని=నాప్రార్థనమును, సమితిన్=సభలో, కోవిదులెంచన్=పండితులుమెచ్చునట్లు, నీవు, కొనవలయుంగాక=అంగీకరింపవలసినదే కాని.

తా. నీకోపమున కడ్డుగావచ్చి మనుష్యమాత్రుఁడు నిన్ను నివారింపలేఁడు. నీకుమారుఁడను గనుక నామాటలు విని లక్ష్మణకవితో వైరము మానవలసినదే కాని వేఱుపాయము లేదు. నిన్నెవ్వరును వారింపలే (అనుట). రు

మ. అనుచుండ న్విని మేఘనాదుఁడు సరోషాత్ముండు గర్వైక
మం, డనుడుం దానయి లేచి హుంకృతులు వింటన్ గాఢ
ముల్గాఁ బరుల్, మునుము న్విస్మయరోషసంభ్రమములం
బొందన్ సదస్త్రాసమూ,ననిరూఢోద్ధతి వారల న్వివశులం
గావించెనత్యంతమున్. 178

రాఘు.—అనుచుండన్=ఇట్లురావణుఁడు చెప్పుచుండఁగా, మేఘనాదుఁడు=ఇంద్రజిత్తు, విని, సరోషాత్ముండున్=కోపచిత్తముగలవాఁడు, గర్వైకమండనుఁడున్=గర్వమేముఖ్యాలంకారముగాఁగలవాఁడును, తానయి=తానుగావున, లేచి=బయలుదేఱి, హుంకృతులు=హుంకారములు, వింటన్=ఆకాశమునందు, గాఢముల్గాన్=దట్టమగునట్లు, పరుల్=విరోధులు, మునుమున్

=ముందు ముందుగా (ప్రప్రథమమున), విస్మయ=అద్భుతమును, రోష=క్రోధ-
మును, సంభ్రమము=తొందరయును, పొందన్=పొందుచుండఁగా, సదస్త్రా-
సమాన నిరూఢోద్ధతి-సదస్త్ర=బ్రహ్మాస్త్రముయొక్క, అసమాన=సాటిలేని,
నిరూఢ=రూఢియైన, ఉద్ధతిన్=ఔద్ధత్యము చేతను, వారలన్=రామాదులను
అత్యంతమున్=మిక్కిలి, వివశులంగావించెన్=మూర్ఛనొందించెను.

తా. తండ్రి పొగడ్త నుబ్బి యింద్రజిత్తు రణంబునకు వచ్చి బ్రహ్మాస్త్ర ప్రయోగమున నందఱను మూర్ఛనొందించెను.

లక్ష్మ.—అనుచుండన్=ఇట్లుచెప్పుచుండఁగావిని, (దమ్మన్న) యాలకించి, మేఘనాదుఁడు, మేఘములవలెధ్వని చేయుచున్నవాఁడు, సరోషాత్ముఁడు =రోషముతోఁ గూడినవాఁడు, గర్వైకమండనుఁడున్ = గర్వమొక్కటియే భూషణము గాఁగలవాఁడును, (అగుదమ్మన్న) తానయిలేచి=తనంతట తానులేచి, హుంకృతులు=హుమ్మనుధ్వనులు, వింటన్=వినుటచే, గాఢములుగా=సాంద్రములుగా, పరుల్=ఇతరులు, మునుమున్=ముందుముందుగా, విస్మయ, రోష, సంభ్రమములను, పొందన్, సదస్త్రాసము=సభాకంపము, అనన్=పొందునట్లును, నిరూఢోద్ధతిన్=నిశ్చలమగునౌద్ధత్యముచే, వారలన్=అక్కడవారలను, అత్యంతము, వివశులఁగావించెన్=పరవశులంజేసెను.

తా. కుమారుఁడు చెప్పినమాటలపైఁ గోపించి దమ్మన్న మేఘగంభీరమైన హుంకారము చేసెను. దాని కక్కడనున్నవారు వెఱపునొంది వింతపడి సభాకంపమునొంది పరవశులైరి.

గీ. అంత వారు హితమహాశ్వాసనిభృతౌష
ధాప్తిఁ దేఱి రాబుధారి మఱియు
గురు హితార్థులు దనకుంభాసురముఖుల
సోదరసుతుల వినయాదియుతుల. 179

రాఘ.—అంతన్=అంతట, వారు=రామాదులు, హిత...ధాప్తిన్ హిత=ఇష్టమైన, మహా=గొప్పదియైన, శ్వాసని=హనుమంతునిచే (శ్వసనుఁడు=

వాయువు, శ్వసనునికొడుకు, శ్వాసని), భృత=తేఁబడిన ఔషధ=సంజీవనియను ఔషధముయొక్క, ఆప్తిన్=ప్రాప్తిచే, దేఱిరి=మూర్ఛఁదెలిసిరి. ఆబుధారి=రావణుఁడు, మఱియున్=ఇంకను, గురుహితార్థులన్=తండ్రియైనతనకు మేలుగోరెడు, తన=తనయొక్క, కుంభాసురముఖులన్=కుంభుఁడు మొదలైనవారిని, సోదరసుతులన్=కుంభకర్ణపుత్రులను, వినయాదియుతులన్ = వినయాదిగుణములుగలవారిని (ముందుపద్యముతో నన్వయము.)

తా. హనుమంతుఁడు తెచ్చిన సంజీవప్రభావమున వారు మూర్ఛఁదెలిసిరి. ఇంద్రజిత్తునకుఁ దోడుగ రావణుఁడు కుంభుఁడు మొదలైన తనతమ్ముని పుత్రులను యుద్ధమునకుఁ బంపెను.

లక్ష్మి.—అంతన్, వారు=దమ్మన్నకుమారులు మున్నగువారు, హిత=ఇష్టులయొక్క, మహోశ్వాస=అధికమైనయూఱడింపులనెడు, నిభృతౌషధాప్తిన్=మంచియౌషధముదొరకుటచే, తేఱిరి=శాంతించిరి. ఆబుధారి=దమ్మన్న, మఱియున్=మిగుల, తనకున్=తనకు, గురుహితార్థులన్=గొప్పమేలుకోరునట్టియు, భాసురముఖులన్=ప్రకాశించెడుముఖముగలట్టియు, వినయాదియుతులన్=వినయాదిసద్గుణములతోఁగూడినట్టియు, సోదరసుతులన్=తమ్ములను, కొమాళ్లను, (ముందఱిపద్యముతో నన్వయము.)

తా. ఆసభలోనిహితులు వారి నూఱడింపఁగా శాంతించి యుండిరి. తనమేలు కోరిచెప్పుచున్న యాతమ్ములను గొడుకులను గాంచి దమ్మన్న.

క. తనకుహితమైనసూక్తుల
ననిలోనికి వీడుకొలుప నచటఁ గదలి య
ల్లన వారు తాపనిశ్వా
సనివారితసత్త్వులగుచు స్వస్థలి కరుగన్. 180

రాఘ.—తనకుహితమైనసూక్తులన్=తనకిష్టమయినపలుకులచే, అనిలోనికిన్=యుద్ధమునకు, వీడుకొలుపన్=పంపఁగా, అల్లనన్=మెల్లఁగా, వారు=ఆకుంభాదులు, అచటఁగదలి=అక్కడినుండిపోయి (లంకనుండి వెలుదేఱి),

తాపని=తపనుఁడు, సూర్యుఁడు, అతనికుమారుఁడు తాపని=సుగ్రీవుఁడు, శ్వాసని=వాయుపుత్త్రుఁడైనహనుమంతుఁడు, వీరియిద్దఱిచేతను, వారిత=నిగ్రహింపఁబడిన, సత్త్వలగుచున్=బలముకలవారై, స్వస్థలికరుగన్=స్వర్గమున కేగఁగా.

తా. మంచిమాటలు చెప్పి రావణుఁడు కుంభనికుంభాదులను యుద్ధమునకుఁ బంపెను. వారు, సుగ్రీవునిచే హనుమంతునిచే నిహతులై స్వర్గలోకమునకుఁ బోయినంత.

లక్ష్మ.——తనకుహితమైనసూక్తులన్=తనకుపయోగించుమాటలను, అని=పలికి, లోనికిన్=ఇంటిలోనికి, వీడుకొలుపన్=పంపఁగా, అచటఁగదలి=ఆసభనుండిలేచి, అల్లన=మెల్లగా, వారు=దమ్మన్నసోదరాదులు, తాపనిశ్వాస=వేఁడినిట్టూర్పులచే, నివారింపఁబడినబలముకలవారై, స్వస్థలికరుగన్=తమతమయిండ్లకుఁ జనినపిమ్మట.

తా. వారికిఁ గోపము రాకుండ నేవో మంచిమాటలాడి మీరిండ్లకుఁ బొండు ఈగొడవ మీకేల యనిపంపివైచెను. వారు, అయ్యో! ఎంతచెప్పినను వినలేదే యని విచారించుచు నిండ్ల కేగిరి. తర్వాత.

క. అలలంకాపతి కపిశి
ష్యులచే నవ్వార్తయంతయు న్విని యిఁకనే
సులువున సాధించెదనో
వలనొప్పఁగ నరసమాజవర్యుని ననుచున్. 181

రాఘ.——అలలంకాపతి=రావణుఁడు, కపిశిష్యులచేన్=మిగిలినరాక్షసులచే, అవ్వార్త=ఆకుంభనికుంభాదులుచచ్చుట, అంతయున్, విని, ఇఁక=ఇంకమీఁదట, నరసమాజవర్యుని=మానవశ్రేష్ఠుఁడైనరాముని, వలనొప్పఁగన్=ఉపాయముమీఱ, సులువునన్=సరీతిని, సాధించెదనో=సాధింతునా, అనుచున్=అనితలంచుచు.

తా. కుంభనికుంభులు మడిసిరి. ఇంక రాము నెట్లుసాధింతునా, ఏయుపాయము పన్నుదునా యని రావణుఁడు విచారించుచుండెను.

లక్ష్మ.—కవి=కవీశ్వరుఁడైన, అలలంకాపతి=లక్ష్మణకవి, శిష్యులచేన్=తనయొద్దఁ జదువుకొను విద్యార్థులవలన, అవ్వార్తయంతయున్, విని, ఇఁక, నరసమాజవర్యుని=నరసయ్యమ్మగారిపుత్త్రుఁడైన దమ్మన్నను, ఏసులువున, వలనొప్పసాధింతునో యనుచు, ఊహించెను.

తా. తనవా రెంతచెప్పినను వినలేదు, నే నెంతచెప్పినను వినలేదు. దమ్మన్న నిఁక నేయుపాయమున సాధింపవచ్చునో యని యూహించెను.

క. ఊహించి యంత మది ను
త్సాహ మొదవఁ బలికె నాకుఁ దగ దివ్యకలా
దాహిమకరాక్షుఁ డుండఁగ
నాహారిపరవధ యొనర్చు టబ్బుర మగునే. 182

రాఘ.—ఊహించి = ఆలోచించి, అంతన్, మదికి = మనస్సునకు, ఉత్సాహమొదవన్ = సంతోషముకలిగి, నాకున్, తగన్, దివ్యకలాదాహి= దేవతలనేర్పులను దగులఁబెట్టినట్టి, మకరాక్షుఁ డుండఁగన్=మకరాక్షుఁడను రాక్షసుఁడుండఁగా, ఆహారిపరవధ=ప్రసిద్ధులయినవానరులను విరోధులనుజంపుట, లేక, ఆవిష్ణువుయొక్కయవతారమైన విరోధియగురామునిజంపుట, ఒనర్చుట=చేయుట, అబ్బురమగునే=ఏమికష్టము? (అని), పలికెన్=చెప్పెను.

తా. నాకు, దేవతలను వంచించుశక్తి గలమకరాక్షుఁ డున్నాఁడు. వానింబంపించితినా వానరులను రాముని జయించు నని సంతోషముగా రావణుఁడు చెప్పెను.

లక్ష్మ.—ఊహించి = లక్ష్మణకవి తలంచి (ఉపాయమును), నాకున్, తగన్, దివ్యకలాద=దేవతలకుఁ గళలనిచ్చెడు చంద్రుఁడును, అహిమకర=సూర్యుఁడును, అక్షుఁడు=నేత్రములుగాగలవాఁడు(విష్ణువు), ఉండఁగన్=ఉండఁగా, ఆహారి=ఆదేవుఁడు, పరవధ=శత్రువధను,ఒనర్చుట=చేయుట,అబ్బురమా, అనుచున్, అంతన్, మదికిన్=మనస్సునకు, ఉత్సాహమొదవన్=ఆనందము పుట్టఁగా, పలికెన్=చెప్పెను.

తా. ఎట్లు దమ్మన్నను సాధింతునా యని యెంచి, ఇంక నేమి ఆసూర్య చంద్ర నేత్రుండైనభగవంతుం డుండంగా నా కబ్బురమేమికల దని సంతోషించెను.

వ. అని తద్వ్యాపారం బంతయు నతనియందుం బెట్టి యాధర్మనాశక పద్యానుసారిబుద్ధి నిశ్చలుండై యుండెం దదనంతరంబ. 183

రాఘ.—అని=అట్లుచెప్పి, తద్వ్యాపారంబంతయుఁ=ఆ యుద్ధవ్యాపారమంతయును, అతనియందుఁ బెట్టి=ఆమకరాక్షునిబిలిచియా తనిపై మోపి,ఆధర్మ నాశకపద్యానుసారిబుద్ధి=ధర్మమును నశింపఁజేసెడుమార్గమునుబట్టి తిరుగునట్టి బుద్ధిగలరావణుఁడు,నిశ్చలుండై=నిర్భయముగ, ఉండెన్. తదనంతరంబ=తర్వాత.

తా. మకరాక్షునిపై యుద్ధవ్యాపారమంతయుఁబెట్టి యా యన్యాయ మార్గప్రవర్తకుఁ డైనరావణుఁడు నిశ్చలుఁడైయుండెను. తర్వాత.

లక్ష్మ.—అని,తద్వ్యాపారంబు=దమ్మన్ననుసాధించుపని, అతనియందుఁ బెట్టి =ఆహారియందునుంచి, ఆధర్మ=ఆదమ్మన్నను, నాశక=నశింపఁజేయు, పద్య=పద్యములను, అనుసారి=అనుసరించిన, బుద్ధినిశ్చలుండై=నిశ్చలబుద్ధికలవాఁడై, ఉండెన్, తదనంతరంబ.

తా.దమ్మన్ననుసాధించుపని శ్రీహరిపైనిడి తా నాతనిపైఁ దిట్టుపద్యములం జెప్పుటలో మనస్సుపెట్టుకొని లక్ష్మణకవి యుండెను.

సీ. ఘనకుంభకర్ణాతికాయకుంభులఁ బట్టి
క్రమమునఁ ద్రుంచినరామలక్ష్మ
ణహరిసంతతు లట్ల రహిమీఱుచుండంగ
వన చారిసమితి సద్వినుతవిస్ఫు
టశ్లోకములు దిక్తటవ్యాప్తముగఁ గ్రమ్మి
తదహితద్రవిణసంపదలు కొంచె

మగునట్లు సేయంగ నంతట నమ్మక
రాక్షసారాతిశౌర్యమ్ము వోదువ
గీ. నంతనాలక్ష్మణాగ్రజుం డమలినగతి
మెఱయ నవ్విరోధిని జంప మేఘనాదుఁ
డయ్యనంతపద్యవిలసితాత్మశక్తిఁ
జూప నరుదయ్యెఁ దద్ఘనస్ఫూర్తి యపుడు. 184

రాఘ.—ఘన=గొప్పవారైన, కుంభకర్ణ, అతికాయ, కుంభులన్ = మువ్వురురాక్షసులను, పట్టి=పట్టుకొని, క్రమమునఁ ద్రుంచిన = వరుసఁగాఁ జంపినట్టి, రామలక్ష్మణహరిసంతతులు=రాముఁడు, లక్ష్మణుఁడు, సుగ్రీవుఁడును, అట్లు=అప్రకారము, రహిమీఱుచుండంగన్ = తేజస్ఫూర్తినొప్పుచుండఁగా, వనచారిసమితి=వానరసంఘము, సద్వినుతవిస్ఫుటశ్లోకములు = సజ్జనులచేఁ గొనియాడఁబడునట్టివిశదకీర్తులు, దిక్తటవ్యాప్తముగన్=నలుదిక్కులకుఁ బ్రసరించునట్లు, క్రమ్మి=క్రమ్ముకొని, తదహితద్రవిణసంపదలు=ఆశత్రువుల బలసంపత్తిని, కొంచెమగునట్లు సేయంగన్=తగ్గిపోవునట్లొనర్పఁగా, అంతన్, అమ్మకరాక్షసారాతిశౌర్యమ్మువోదువన్ - అమ్మకరాక్ష=మకరాక్షుని, సార=బలమును, అతిశౌర్యమ్ము=ఘనపరాక్రమమును, పోదువన్=అరుముకొనఁగా,అంతన్, ఆలక్ష్మణాగ్రజుఁడు=రాముఁడు,అమలినగతి మెఱయన్=నిర్మలమైనరీతిప్రకాశించునట్లు, అవ్విరోధిని=ఆమకరాక్షుని,జంపఁగా, మేఘనాదుఁడు=ఇంద్రజిత్తు, అయ్యనంతపద్యన్=ఆకాశమార్గమున, విలసితాత్మశక్తిన్=ప్రకాశించెడుతనసామర్థ్యము, చూపన్=చూపఁగా, అపుడు = ఆసమయమందు, తద్ఘనవిస్ఫూర్తి=ఆయింద్రజిత్తుమేఘములవిజృంభణము, అరుదయ్యెన్=ఆశ్చర్యమునుగలిగించెను.

తా. కుంభకర్ణుని రాముఁడు, అతికాయుని లక్ష్మణుఁడు, కుంభుని సుగ్రీవుఁడును జంపిరి. వానరవీరులు వారివారికిఁ దగినట్లు సంతసమునఁ బోరుచుండిరి. మకరాక్షుని రాముఁడు సంహరించెను. ఇంద్రజిత్తు మేఘమండలములోనుండి యుద్ధ మారంభించెను.

లక్ష్మి.—ఘనకుంభకర్ణాతికాయకుంభులఁబట్టి-ఘన=పెద్ద, కుంభ=కుంభస్థలములు, కర్ణ=చెవులు, అతికాయ=పెద్దదేహములుగల, కుంభులఁబట్టి=ఏనుఁగులంబట్టుకొని, క్రమమునన్, ద్రుంచిన=చంపిన, రామలక్ష్మణహరిసంతతులట్లు-రామ=సుందరమైన, లక్ష్మణ=చిహ్నములుగల, హరిసంతతులట్లు=సింహములవలె, రహిమీఱుచుండఁగ, కవనచారిసమితి=లక్ష్మణకవియొక్క, సద్వినుత=పండితులచేఁగొనియాడఁబడు, విస్ఫుటశ్లోకములు=స్పష్టమైనపద్యములు, దిక్తటవ్యాప్తముగన్=నలుదిక్కులవ్యాపించునట్లు, క్రమ్మి=అలముకొని, తదహిత ద్రవిణసంపదలు=ఆదమ్మన్నగారి బలసంపదలు, కొంచెముగునట్లు సేయుంగన్ = క్షయింపఁజేయఁగా, అంతటన్, నమ్మక=విశ్వసింపక, రాక్షసారాతికార్యమ్ము వోదుపన్=విష్ణుదేవునిబలమందుఁ బ్రవేశించిన, అంతన్, ఆలక్ష్మణాగ్రజాండు=లక్ష్మణకవి, అమలినగతిమెఱయన్, అప్పిరోధినిజంపన్=తనవైరినణఁచుటకు, మేఘనాదుఁడయి=మేఘమువలెగర్జించి, అనంతపద్యవిలసిత = వెక్కుపద్యములతోఁగూడిన, ఆత్మశక్తిఁజూపన్=తనసామర్థ్యముగనంబడఁజేయఁగా, అప్పుడు, తద్ఘనస్ఫూర్తి=అతనిపద్యాతిశయము, అరుపయ్యెన్.

తా. సింహసంతతివలె లక్ష్మణకవిపద్యములు జగద్వ్యాప్తములయి దమ్మన్నగారిహృదయ మందలకు: చెల్చుచున్నవి. ఆపద్యములబలము చాలకుండునని భగవంతునిసాహాయ్యముకూడ నాపద్యములలోఁ బ్రవేశించెను.

వ. తదనంతరంబ. 185

స్పష్టము.

క. వరసాయకవిత్వపటు
స్ఫురణుం డాలక్ష్మణుండు సొంపు దలిర్పన్
పరిపంధికొమరు నడఁచెన్
స్థిరనిర్మలలసదమోఘ దృఢగోత్రతులన్. 186

రాఘ.—వరసాయకవిత్వపటు-వర=శ్రేష్ఠమైన, సాయక=బాణవిద్యయొక్క, విత్త్వపటుస్ఫురణుండు=పరిజ్ఞానమునమిగులఁబొల్చువాఁడగు, ఆలక్ష్మ

ణుండు సొంపుదలిర్పన్, పరిపంథిగొమరునిన్ = రావణుపుత్రుఁడగునింద్ర జిత్తును, స్థిరనిర్మలలసదమోఘదృఢ = స్థిరము, నిర్మలము, ఔజ్జ్వల్యము, శుభ్రము, వ్యర్థముకానివియుఁనగు, గోతతులన్ = శరములచే, అణంచెన్ = చంపెను.

తా. లక్ష్మణుఁ డింద్రజిత్తును అమోఘదివ్యాస్త్రప్రయోగమునఁ జంపెను.

లక్ష్మ.—వర = చక్కని, సాయ = శుభావహావిధితోఁగూడిన, కవిత్వపటుస్ఫురణుండు= కవిత్వపాటవముగలవాఁడు, ఆలక్ష్మణుండు=కవి,సొంపు దలిర్పన్, పరిపంథిగొమరు=తనవిరోధియొక్క యొప్పిదమును, స్థిర, నిర్మల, లసత్, అమోఘ, గోతతిన్=వాక్యసముదాయముచే, అడఁచెన్=తగ్గించెను.

తా. దమ్మన్నగారు లక్ష్మణకవిపద్యములచేఁ గొంత విన్నఁదనముం బొందెను.

గీ. అప్పటికిఁ దనమది రోష ముప్పతిల్ల
వఱలుధర్మనిందితకీర్తి మఱియు నద్భు
తమయశక్తి వదలె దానఁ దత్సుమిత్ర
సంతతికి నంటికొనె మానసవ్యథాప్తి. 187

రాఘ.—అప్పటికిన్ = ఇంద్రజిత్తుమృతినొందునప్పటికి, తనమదిన్, రోషముప్పతిల్లన్ = క్రోధముపుట్టి, వఱలు = ప్రకాశించుచున్న, ధర్మనిందిత కీర్తి = ధర్మముచే నిరసింపఁబడిన కీర్తిగలరావణుఁడు, మఱియున్, అద్భుత మయశక్తివదలెన్=అద్భుతమైన మయనామకశక్తిని ప్రయోగించెను. దాన్= దానివలన, తత్సుమిత్రసంతతికిన్ =లక్ష్మణునకు, మానసవ్యథాప్తియంటికొనె= మనస్సునందు బాధ యంకురించెను.

తా. రావణుఁడు కోపముతో యుద్ధమునకు వచ్చి మయనామముగల యొకశక్తిబాణమును విడిచెను. అది లక్ష్మణునికిఁ దగిలెను.

లక్ష్మ.—అప్పటికిన్ = ఒప్పిదముపోవునప్పటికి, తనమదిన్, రోష ముప్పతిల్లన్, వఱలు, ధర్మనిందితకీర్తి=ధర్మరావునునిందితయశుని, మఱియున్,

అయశక్తివదలెన్ = దైవబలముతగ్గెను, అద్భుతము! దాన=దానిచే, తత్సుమిత్ర సంతతికిన్ = అతనిస్నేహితులకు, మానసవ్యాధాప్తియంటెకొనె = మనోవ్యథ కలిగెను.

తా. ధర్మరాయనికిఁగోపముపుట్టినది. దానితోదైవబలము తగ్గినది, దానితో మిత్రులందఱకు మనస్సంతాపము కలిగెను.

వ. అంతఁ గొంతతడవునకు మఱియును. 188

తా. స్పష్టము.

క. పావని హరిదయ మృతసం
జీవని నాసన్నయవిలసితు లక్ష్మణు నెం
తే వెలయఁ జేసెఁ దద్రిపు
భావం బడల ననుజనుల పలుకులు నెసఁగెన్. 189

రాఘ.—పావని=పవనపుత్రుఁడగు,హరి=ఆంజనేయుఁడనుట, దయన్ = కరుణచే, మృతసంజీవనిన్ =మృతసంజీవనియనునోషధిచే,ఆ+సత్+నయ+ విలసితున్ =ప్రసిద్ధమగుసత్యముచే నీతిచేఁబ్రకాశించు, ని. "సన్ సన్యేవిదుషి శ్రేష్ఠేసాధౌ" నానా. లక్ష్మణున్ = లక్ష్మణుని, ఎంతేవెలయఁజేసెన్ = మిగులఁ దేజోవంతుంగావించెను. (బ్రదికించెను) తద్రిపుభావంబడలన్= విరోధికి భయముకలుగునట్లు, అను = పలుకునట్లి, జనులపలుకులునెసఁగెన్= జనులవాక్యములు ప్రబలెను.

తా. హనుమంతుఁడు మృతసంజీవనిం దెచ్చి లక్ష్మణుని బ్రదికించెను. రావణునికి భయము పుట్టెను. (మనసుకలఁగెను)

లక్ష్మ.—పావనిహరిదయ = పావనమైనయీశ్వరకటాక్షము, మృతసంజీవనినా = మృతినొందినవారిని బ్రదికించునది యనునట్లు, సన్నయవిలసితున్= సత్స్వభావముగల, లక్ష్మణున్=కవిని, ఎంతేవెలయఁజేసెన్ =అత్యంతముఁబ్రకాశింపఁజేసెను, తద్రిపుభావంబడలన్ = దమ్మన్నహృదయమడలునట్లు, అనుజనులపలుకులునెసఁగెన్ = తన్ననుసరించిన జనులవాక్యములును ప్రబలెను.

వ. అంత. 190

తా. సులభము.

సీ. తివిరి యాలంకాపతికవి గురూపది
ష్టసుమంత్రుఁ డగుట గూఢముగఁ బరమ
హోమాప్తి నొప్పుచునున్న ఘనగతి స
త్పదవి ధూమము నిండఁ బ్రౌఢిఁ గాంచి
నెఱయ శ్రీరామావనిపతి విభీషణ
వరమంత్రసంగతి హరిబలంబు
చేతఁ దద్రిపుఁ డొనర్చెడు కార్య మంతయుఁ
జెడిపోవునట్లుగఁ జేసి యతని

గీ. క్షేత్ర మంగదసంప్రాప్తఖేద మగుచు
భూమిఁ బొరలాడఁ జేసినఁ బ్రోవు మనుచు
సురుచిమయతను భవభయహరణఘను
నాత్మవిభు నాసురశ్రేష్ఠు నాశ్రయించె. 191

రాఘ.—తివిరి=కోరి, ఆలంకాపతి = రావణుఁడు, కవిగురూపదిష్ట=గురువైనశుక్రునిచే నుపదేశింపఁబడిన, సుమంత్రుఁడగుటన్ = మంచిమంత్రము తనయొద్దనుండుటచే, గూఢముగన్ = రహస్యముగ, పరమహోమాప్తిన్ = ఉత్కృష్టమగు, అభిచారిక = హోమముయొక్క పొందుటచే, ఒప్పుచున్నన్, ఘనగతి = మేఘమువలె, సత్పదవిన్ = ఆకాశమున, ధూమమునిండన్ = పొగయలుముకొనఁగా, ప్రౌఢిఁగాంచి = నేర్పుతోఁజూచి, నెఱయన్ = స్పష్టముగా, శ్రీరామావనిపతి = రాముఁడు, విభీషణవరమంత్రసంగతిన్ = విభీషణుఁడు చెప్పిన యాలోచన ననుసరించి, హరిబలంబుచేత = కపిసమూహమును బంపి, తద్రిపుఁడొనర్చెడుకార్యమంతయుఁ జెడిపోవునట్లుగఁ జేసి = ఆరావణుఁడు చేయుచున్న హోమమునకు విఘ్నము కలిగించి, అతనిక్షేత్రము = ఆరావణుని భార్య మండోదరిని, అంగదసంప్రాప్తఖేదమగు = అంగదునిచేఁ బ్రాప్తించిన

దుఃఖముగలదియై, భూమిఁ బొరలాడఁ జేసినన్ = నేలంబడి దొర్లునట్లొనర్పఁగా, బ్రోవుమనుచు = రక్షింపుమని, సురుచిమయతనుభవ=సత్కాంతిగల శరీరము గలది (సత్కాంతిగలమయునికూఁతురు), భయహరణదక్షున్ = భయముం బోఁగొట్టఁదగిన, ఆత్మవిభున్=తనపతిని (అసురశ్రేష్ఠున్), ఆశ్రయించెన్= చేరెను.

తా. శుక్రాచార్యులు చెప్పినప్రకారము రావణుఁడు శత్రుసంహారము కొఱకు అభిచారికహోమమును మొదలుపెట్టెను. దానిపొగ మీఁదికి లేచిన విభీషణుఁడు కనిపెట్టి రామునకుఁ దెల్పెను. రాముఁడు కపులం బంపి హోమము చెడఁ గొట్టెను. అంగదుఁడు మందోదరినిఁ బట్టి యీడ్వఁగా రావణుని యొద్దకిఁ బోయి యామె మొఱ్ఱవెట్టెను. ఎంతనిష్ఠలోనున్నను భార్యాపరిభవముం గాంచినవానికిఁ గ్రోధము రాకమానదు.

లక్ష్మి.——ఆలంకాపతికవి = లంకనేలకధిపతియైన (లక్ష్మణ) కవీశ్వరుఁడు, గురూపదిష్టసుమంత్రుఁడగుటన్ = గురువుచేనుపదేశింపఁబడిన మంత్రముగలవాఁడగుటచే, గూఢముగన్ = రహస్యముగ, పరమహోమాప్తిన్ - పర = శ్రేష్ఠమైన, మహః = కాంతియొక్క, మా = లక్ష్మిని, ఆప్తిన్ = పొందుటచే, ఒప్పుచున్న = ప్రకాశించుచున్న, ఘనగతిసత్పద = యోగ్యులకు సద్గతినిచ్చెడు మంచిపాదముగలవాఁడా! విధూ = హరీ, "విధుశ్శ్రీవత్సలాంఛనః" అమరము. ఇచ్చట ప్లుతముచే, విధుశబ్దము విధూయనియైనది. మము నిండన్ ప్రౌఢిన్ కాంచి=మమ్ముపూర్ణదృష్టిచేఁ జూచి, శ్రీరామావనీపతి = లక్ష్మికిని భూమికిని ప్రియుఁడా; విభీషణవరమంత్రసంగతి - వి= విగతములైన పోయిన, భీ=భయమును, ఈషణ=ఈషణత్రయమునుగల, వర= శ్రేష్ఠములగు, మంత్రసంగతి = మంత్రములసాంగత్యముగలవాఁడా! హరి! బలంబుచేత, తద్రిపుఁడు = ఆనావిరోధి, ఒనర్చెడుకార్యమంతయుఁ జెడిపోవునట్లుగఁ జేసి, అతనిక్షేత్రము=అతనిదేహము, "క్షేత్రంశరీరే కేదారేసిద్ధస్థానకళత్రయోః" అంగదన్=అపదచే, సంప్రాప్తఖేదమగుచున్ = దుఃఖ

పడి, భూమిఁబొరలాడఁజేసి, ప్రోవుము = మమ్మురక్షింపుము. అనుచున్, సురుచిరమయతను = తేజోమయ దేహముగల, భవభయ హారణదక్షు = సంసారభయమునుబోఁగొట్టు, ఆత్మవిభు=ఆత్మాధిపతిని, అసురశ్రేష్ఠున్ = దేవతా వరేణ్యుని, ఆశ్రయించెన్=కొలిచెను.

తా. లక్ష్మణకవి శత్రుసంహారమునకై యొకమంత్రముచే రహస్యముగ విష్ణుదేవుని నారాధించుచుండెను.

వ. అట్లాశ్రయించి యనేక ప్రకారంబులఁ గరుణంబుగాఁ బలుకుచుండ విమతబలాకర్షితాత్మక్షేత్రుఁ డగునాలంకాపతి కప్పుడు మనంబునం గోపం బినుమడించిన నమ్మహామన్యు వానరసమాజబలం బడంచి నిజక్షేత్రంబు వదలించి యెప్పుడింక నాత్మీయగోశక్తి యొసంగ నమ్మహాసద్ధర్మ నరవరభంజనుండను పేరువహించెదనో యనుచుఁ దచ్చింతాపరుండై యుండె నంత నాలక్ష్మణాగ్రజక్షేత్రహర్తయంతగపురజనంబులు తమలోన. 192

రాఘ.—అట్లాశ్రయించి = ఆప్రకారము మగనియొద్దఁజేరి, అనేక ప్రకారంబులన్=బహువిధంబుల, కరుణంబుగాఁ బలుకుచుండన్=కనికరము కలుగునట్లు ప్రార్థించుచుండఁగా, విమత...పతికి - విమత=శత్రుసేనచే, బలాకర్షిత=బలవంతముగా లాగఁబడిన, ఆత్మక్షేత్రుండు = స్వభార్యగల, (అగు) ఆలంకాపతికి=రావణునకు, అప్పుడు, మనంబునకున్, కోపంబు, ఇనుమడించినన్=కోపమువృద్ధికాఁగా, అమ్మహామన్యు=అధికరోషము గలయతఁడు, వానరసమాజబలంబడంచి = కోతులంగొట్టి, నిజక్షేత్రంబువదలించి=భార్యనువిడిపించి, ఆత్మీయగోశక్తియొసఁగన్=తనబాణముమీఁఱునట్లు, అమ్మహాసద్ధర్మ నరవర భంజనుండు-ఆ+మహా+సద్ధర్మ=అగొప్పధనుర్ధారియైన, నరవర=రాజైన రాముని, భంజనుండు=కొట్టినవాఁడు, అను పేరు=అనునట్టిబిరుదును, ఇఁకన్, ఎప్పుడు వహించెదనో-రామునిగొట్టినవాఁడనను పేరు నాకెప్పుడువచ్చునో, అనుచున్, తచ్చింతాపరుండైయుండెన్ = ఆయాలోచనలోనే యుండెను.

అంతన్, ఆలక్ష్మణాగ్రజక్షేత్రహర్త=రావణునియొక్క, అంతఃపురజనంబులు=స్త్రీలు, తమలోన.

తా. ఏడ్చుచున్నమందోదరిని విడిపించి కోపించి యెపుడు రామునిఁ జంపెదనా యనునాలోచనలో రావణుఁ డుండెను, రావణభార్యలు మనంబునం జింతించుచుండి రనుట.

లక్ష్మ.—అట్లాశ్రయించి=అట్లువిష్ణుదేవుఁగొలిచి, కరుణంబుగాఁ బలుకుచుండన్=దీనముగాఁ బ్రార్థించుచుండఁగా, విమతబలాకర్షితాత్మక్షేత్రుఁడగునాలంకాపతికి=శత్రువగుదమ్మన్నచే నపహరింపఁబడిన లంకనేలగలలక్ష్మణకవికి, అప్పుడు, మనంబునన్, కోపంబినుమడింపన్=అధికకోపముపుట్టి, అమ్మహామన్యువు=కోపముం జెందిన యాలక్ష్మణకవి, ఆనరసమాజబలంబడంచి=ధర్మారాయునిసామర్థ్యమును దగ్గించి, నిజక్షేత్రంబు వదలించి=తనభూమిని వదలించుకొని, ఎప్పుడు = ఏనాఁటికి, ఇంకన్, ఆత్మీయగోశక్తి యొసంగన్=నాయొక్క వాక్యసామర్థ్యముచే, అమ్మహా... పేరు-అ+మహా+అసహ్యర్థ=ఆగ్రప్పయస్వాయ వర్తియగు, నరవర = నరశ్రేష్ఠుఁడైనదమ్మన్నను, భంజనుండు=నిగ్రహించినవాఁడు, అను పేరు=అనునట్టిఖ్యాతిని, ఎప్పుడు వహింతునో, అనుచున్, తచ్చింతాపరుండై=అదియేధ్యానముగా, ఉండెన్. అంతన్, ఆలక్ష్మణాగ్రజక్షేత్రహర్త = దమ్మన్నయొక్క, అంతఃపురజనంబులు, తమలోనన్

తా. ఎప్పుడు దమ్మన్ననుసాధించి తనభూమిని దాను గ్రహింతునా యని యాతలంపుననే లక్ష్మణకవియుండెను.

మ. కలితామోఘసుమంత్రలక్ష్మణమహాకవ్యుక్త సద్వాగ్గణం,బుల
హోమమ్మును బూని యంగదభయంబుం బొందఁగాఁ జేసెఁ
గాం,తల సచ్ఛ్రీదలుఁగంగ నిక్కుటిలచేతస్కుండు నేఁ
డైన నీఁ, దలఁపం డక్కట లక్ష్మణాగ్రజునిక్షేత్రంబుల కు
భాకాంతుఁడై. 193

రాఘ.—కలిత=ఒప్పుచున్న, అమోఘ = వ్యర్థముకాని, సుమంత్ర= సన్మంత్రముయొక్క, లక్షణ=చిహ్నములచేత, మహా=ఉత్కృష్టుఁడగు. కవి= శుక్రునిచే, ఉక్త=పలుకఁబడిన, సద్వాగ్గణంబుల=ప్రశస్తవాక్యసముదాయములచే, హోమమ్ముఁబూని=హోమకార్యమును, అవలంబించి, సచ్ఛ్రీదఱుఁగంగన్=శోభతగ్గిపోవుటకు, కాంతలన్=స్త్రీలను, అంగద = అంగదునివలన, భయంబున్=భయమును, పొందఁగాఁజేసెన్ = పొందునట్లొనర్చెను. ఇకుటిలచేతస్కుండు = ఈకుటిలాత్ముఁడు (రావణుఁడు), అలక్ష్మణాగ్రజుక్షేత్రంబున్=సీతాదేవిని, శుభాకాంక్షియై=మేలుఁగోరి, నేఁడైనఁదలంపఁడు=ఈనాఁడైన నిచ్చుటకుఁ దలఁపఁడుగదా, అక్కటా=అయ్యయో.

తా. శుక్రాచార్యోపదేశమువలన హోమముప్రారంభించి యంగదునిచేత స్త్రీలను భంగపడునట్లు గావించెను, కాని యీకుటిలాత్ముఁ డిన్ని యవమానములం బొందియుం నింకను సీతను రామున కిచ్చుట కూహింపఁడే. అయ్యోయని యంతఃపురస్త్రీలవాక్యము.

లక్ష్మ.—కలిత=కూడుకొనిన, అమోఘ=అడ్డులేని, సుమంత్ర=చక్కని యాలోచన (లేకజపము) కలిగిన, లక్ష్మణమహాకవ్యుక్త=లక్ష్మణుఁడను మహాకవిచేఁ జెప్పఁబడిన, సద్వాగ్గణంబులు = పద్యములు, మమ్మున్, పూని, అంగదన్ = ఆపదను, భయంబున్ = భీతిని, పొందునటులఁజేసెను. అహో=ఆశ్చర్యము! కాంత+లసచ్ఛ్రీ+దఱుఁగంగన్ = వృద్ధిగానున్నతన సంపదయంతయుం నశించునట్లు, ఇకుటిలచేతస్కుఁడు = ఈదుస్స్వభావుఁడు, లక్ష్మణాగ్రజునిక్షేత్రంబున్ = లక్ష్మణకవిభూమిని, శుభాకాంక్షియై=శుభము నపేక్షించి, నేఁడైననీదలంపఁడు = ఇప్పటికిని వానికిచ్చుట కొప్పుకొనఁడు. అక్కట!

తా. దైవవరముగలవాఁడు సత్కవీశ్వరుఁడు నైనలక్ష్మణకవిగారి పద్యములు దేశవిఖ్యాతము లైనవి. మాకెల్లరకు భయమును గల్గించుచున్నవి. ఇంతయప్రఖ్యాతిని బొంది పదిమందిలోఁ బడినను వానిమాన్యమును వాని కిచ్చుట కిష్టపడఁడే అయ్యో యేమిచేయఁగలము?

వ. అని యనేకు లనేకప్రకారంబుల దీనాలాపంబులు వల్కుచుండి రప్పు డబ్బుధారిం జేరి సునీతి మిగులం బెద్దయైన భార్య యిట్లనియె. 194

రాఘ.—అని=పూర్వోక్తప్రకారముగా, అనేకులు=పలువురు, అనేకప్రకారంబులన్=పెక్కుభంగుల, దీనాలాపంబులు=దీనవాక్యములను, పల్కుచుండిరి=అనుచుండిరి. అప్పుడు=ఆసమయమున, అబ్బుధారిం జేరి=ఆరావణుని యొద్దికిం బోయి, సునీతిమిగులన్ = న్యాయమార్గమున, పెద్దయైనభార్య=పెద్దపెండ్లము (మందోదరి), ఇట్లనియెన్.

లక్ష్మ.—అని = ఇట్లుగా, అనేకులు, అనేకప్రకారంబుల=పలువురు పలుతెఱంగుల, దీనాలాపంబులు=దైన్యవాక్యములను, పల్కుచుండిరి.అప్పుడు, అబ్బుధారిన్ జేరి=ఆసజ్జనవిరోధియగువమ్మన్నతో, సునీతిన్=నీతిమార్గమందు, మిగులం బెద్దయైన=మిక్కిలి నిపుణురాలయిన, భార్య యిట్లనియెన్.

తా. రెండుపక్షముల సులభము.

ఉ. ధన్యుని లక్ష్మణాగ్రజు సుధర్ము నెఱుంగఁగలేక మర్త్యసా
మాన్యునిగా మదిం దలఁచి మానుగ నమ్మహనీయు క్షేత్ర
మున్, మాన్యముఁ గొంకులేక నెరిమారి వారించితి వెం
దుఁ గామమున్, మనుష్యవు లోభమాత్మఁగలమానిసి ధర్మ
పథం బెఱుంగునే. 195

రాఘ.—ధన్యుని=పుణ్యుఁడగునట్టి, సుధర్మున్ = గొప్పవిలుకాఁడైన, లక్ష్మణాగ్రజుని=రాముని, ఎఱుంగఁగలేక=తెలిసికొనఁజాలక, మర్త్యసామాన్యునిగాఁ మదిందలఁచి=సాధారణమనుష్యుఁడని, మానుగన్, (ఇదివ్యర్థపదము) అమ్మహనీయుక్షేత్రమున్=అమ్మహాత్మునిభార్యను, మాన్యమున్=పూజ్యురాలిని, కొంకులేక = సందేహింపక, నెఱిమాలి = నీతివిడిచి, హరించితి = అపహరించి వాఁడవు, ఎందున్ = ఎక్కడసైనను, కామమున్=కాముకత్వమును, మన్యు

వున్ = క్రోధమును, లోభమున్=లోభగుణమును, ఆత్మఁగలమానిసి = తన యందున్నవాఁడు, ధర్మపథంబెఱుంగునే = ధర్మమార్గమును గణించునా?

తా. రాముని సాధారణులైన నలువురు నరులను జూచుచున్నట్లే చూచి యామహాత్మునిసీతను నీవు హరించితివి. వెనుకముందు నాలోచించినాఁడవు కావు. ఎట్లాలోచింతువు. లోకములోఁ గామక్రోధలోభములు గలవారికి న్యాయమార్గమిది యన్యాయమార్గమిదియను విచారము చేయుబుద్ధి యుండదుగదా.

లక్ష్మ.—ధన్యుని, సుధర్ముని = ధర్మమెఱిఁగినవానిని, లక్ష్మణాగ్రజుని= లక్ష్మణకవిని, ఎఱుంగఁగలేక = వానిసంగతెందెలిసికొనలేక, మర్త్యసామాన్యునిగా మదిందలఁచి, మానుగన్,(ఈపదముసత్కార్యముచేసినపు డుపయోగింపవలెను) ఆమ్మహనీయుంక్షేత్రమున్ = వానిభూమిని, మాన్యమున్ = లంకమాన్యమును, నెగిమాలి, కొంకులేక, హరించితివి, ఎందున్=ఎక్కడనైన, కామమున్ మన్యువున్ లోభమున్ ఆత్మ గలమానిసి = కామక్రోధలోభయుతుఁడు, ధర్మపథం బెఱుంగునే = న్యాయమార్గముదెలిసికొనునా. (భార్యచెప్పుచున్న నీతిలోనిది కావునఁ గొందఱుతలంచునట్లు, ధర్మ=దమ్మన్నా, పథంబెఱుంగునే=మార్గమెఱుంగునా యనునట్లు విడఁదీయుట యంతమంచిదిగాదు.)

తా. లక్ష్మణకవి సాధారణమానవునిగా నెంచితివి. అట్లు కాదు. అతఁడు వరకవి. వాని భూమిని నీవుహరించుట తగినది కాదు. కామక్రోధాదులు గలవారు మంచిచెడ్డల నాలోచింపరు గదా?

క. విను లక్ష్మణాగ్రజుఁ డరయ
ఘనవర్ణుఁ డనన్యభేద్యకవచస్ఫురణుం
డును గావునఁ దత్క్షేత్రముఁ
గొని బ్రదుకవశమె తదుగ్రగోగణములచేన్. 196

రాఘ.—విను=వినుము. లక్ష్మణాగ్రజుఁడు = రాముఁడు, అరయన్ = బాగుగానాలోచింపఁగా, ఘనవర్ణుఁడు = నీలమేఘ వర్ణుఁడైన శ్రీమహావిష్ణువు, అనన్యభేద్య = ఇతరులకు భేదింపశక్తిచాలని, కవచ=మైమఱువుయొక్క, స్ఫుర

ణుఁడు = ప్రకాశముగలవాఁడు, కావున = కాఁబట్టి, తత్క్షేత్రమున్ = ఆతనిభార్యను, కొని=హరించి, తత్+ఉగ్రగోగణములచేన్ = ఆతనియుగ్రబాణసమూహాయమునుండఁ, బ్రదుకవశమె = బ్రతుకువాఁ డున్నాఁడా ?

తా. రాముఁడు సాక్షాద్విష్ణుదేవుఁడు. వానిమార్కొనువారు లేరు. ఆతనిభార్యను హరించినవాఁ డతనిబాణములచేఁ జావకుండఁ గలఁడా ?

లక్ష్మ—విను. లక్ష్మణాగ్రజుఁడు = కవి, అరయన్, ఘనవర్ణుఁడు = ఉత్తమకులముగలవాఁడు, అనఁగా బ్రాహ్మణుఁడు, అనన్యభేద్యక = ఇతరులు భేదింపఁజాలని (అనఁగా, ఆతనిపద్యముల కితరు లర్థముచెప్పఁజాలరనుట), వచస్ఫురణుండు = పదములజ్ఞప్తికిఁ దెచ్చుకొనువాఁడు, కావున, తత్+క్షేత్రముంగొని = వానిలంక నేలను పుచ్చుకొని, తదుగ్రగోగణములచేన్ = ఆతని కఠినములైనపద్యములలోని మాటలంబడి, బ్రదుకవశమే = బ్రదుకవచ్చునా?

తా. లక్ష్మణకవి కఠినకవిత్వముం జెప్పును. వానిపద్యముల కితరు లర్థము చెప్పఁజాలరు. అంతటిపండితునిభూమిని హరించి వానిచెట్టుపద్యములం బడి యెట్లు నీవు బ్రదుకవచ్చును?

వ. అట్లు కావున. 197

తా. స్పష్టము.

చ. అమరఁగ లక్ష్మణాగ్రజున కాయనక్షేత్రము నిప్పుడేని యి
చ్చి మనుట మేలు నీకిది రుచింపకయుండిన నీవు సావఁ గో
పముఖభయంకరుం డలప్రభాకరసంతతి ధర్మరాజు దుర్దమ
తమచండకాండపటుదండితుఁ జేయుఁగృతాఘునిన్ వడిన్.

రాఘు.—అమరఁగన్, లక్ష్మణాగ్రజునకున్ = రామునకు, ఆయనక్షేత్రమున్ = ఆయనభార్యయగుసీతను, ఇప్పుడేని = ఇంకనుమించలేదు గనుక, ఇచ్చి = సమర్పించి, మనుట=బ్రదుకుట, మేలు = మంచిది. నీకిదిరుచింపక యుండినన్ = నేనుచెప్పినట్టిసమయమున రామునకు సీతనిచ్చుట యిష్టములేదేని, కోపముఖభయంకరుండు = ముఖమునంగోపము కుదిరియుండుటచే

భయముం గల్గించునట్టి, అలప్రభాకరసంతతిధర్మరాజు = ఆసూర్యవంశమందుఁ బుట్టినధర్మప్రభువు, రాముఁడు, (అల+ప్రభాకర = సూర్యునిసంతతి గోత్రజుఁడైన) నీవుపావక్ = నీవుచచ్చునట్లు, కృతాఘుఁక్ = పాపకార్యమొనర్చి, నిక్ = నిన్ను, వడిక్ = వేగమున, దుర్దమతమచండకాండ = సహింపఁ దరముకానిఘోరబాణములచే, పటు దండితుఁక్ = కఠినశిక్షను బొందినవానినిగ, చేయుఁక్ = ఒనర్చును.

తా. ఇప్పుడైనను మిగిలినది లేదు. ఎందఱుచచ్చినను నీప్రాణములు నిల్చియున్నవి. కావున సీత నిమ్ము. లేదా రాముఁడు నిన్నుఁ జంపకమానఁడు.

లక్ష్మ.—అమరఁగక్ = ఒప్పునట్లు, లక్ష్మణాగ్రజునకుఁక్ = లక్ష్మణకవికి, ఆయనక్షేత్రమును = ఆతనిమాన్యమును, ఇప్పుడేని = ఇప్పుడైనను, ఇచ్చి = మరలనిచ్చి, మనుట = జీవించుట, మేలు = తగినది. నీకిదిరుచింపకయుండినక్ = అట్లిచ్చుటకిష్టములేకుండినయెడల, నీవుపావక్ = నీవుమృతినొందఁగా, కోపముఖభయంకరుండు, అలప్రభాకరసంతతి = ఆసూర్యపుత్రుఁడైన, ధర్మరాజు = యముఁడు, కృతాఘుఁక్ = పాపముచేసిన, నిక్ = నిన్ను, వడిక్, దుర్దమతమ = సహింపరాని, చండకాండపటుదండితుఁ జేయుఁక్ = తీవ్రయమదండముచే దండించును, (ఇచ్చటచండకాండ = ప్రచండమైనదండము, “కాండో స్త్రీ దండబాణార్వ” అనినిఘంటువు)

తా. నీవు లక్ష్మణకవికి వానిభూమి యివ్వకుంటివా నీవు మృతినొందిన పిదప యముఁడు నిన్ను దండించును.

వ. నాతెఱంగు వినుము. 199

తా. సులభము.

ఉ. నిక్కపుఁ బాపశీలునకు నీకుఁ గళత్రము నోట నాత్మలోఁ
బొక్కుచునుండు నాకరయఁ బుణ్యసతీత్వము లేదు లేదిఁకక్
దిక్కయొ యనంగ గురుదివ్యకళాంచితుఁడౌచు ధాత్రిఁ
బెం, పెక్కినలక్ష్మణాగ్రజున కింపగు క్షేత్రము నీవొసంగమిక్..

రాఘు.—నిక్కపుఁబాపశీలునకుఁ =నిజమైనపాపస్వభావముగలనీకు, కళత్రమునాటచేత, ఆత్మలోన్ = మనస్సున, పొక్కుచునుందున్ = దుఃఖించుచున్నదానను, అనంగగురు = విష్ణుదేవుని, దివ్యకళాంచితుఁజొచ్చున్ = దివ్యకళచేనొప్పు, ధాత్రిఁబెంపెక్కిన = లోకమునఁ బ్రసిద్ధుఁడైన, లక్ష్మణాగ్రజునకున్ = రామునకు, ఇంపగుక్షేత్రమున్ = ప్రియభార్యను, నీవొసంగమిన్ = నీవీయకపోవుటచేత, నాకు, అరయున్ =విచారింపఁగా, పుణ్యసతీత్వములేదు, ఇఁకన్, దిక్కులేదు. అయయయో.

తా. పాపాత్మునకు నీకు భార్యనైనకారణమున విచారించుచున్నదానను. నీవు సీతను రామునకీయకపోవుటచే నాకుఁ బుణ్యస్త్రీస్వభావము పోయినది. నాకిఁక దిక్కు లేదు. నే నేమి చేయఁగలను ?

లక్ష్మ.—నిక్కపుఁబాపశీలునకు నీకుఁ గళత్రము (భార్య) నాటచే, ఆత్మలోఁ బొక్కుచునుందు. తిక్కయయో=ఇతఁడు తిక్కనసోమయాజియేమో, అనంగన్ = అనితలంచునట్లు, గురుదివ్యకళాంచితుఁ జొచ్చున్=అధికవిద్యలచేఁబూజ్యుఁడగుచు, ధాత్రిన్, పెంపెక్కిన=ప్రఖ్యాతినొందిన, లక్ష్మణకవికి, ఇంపగు=ఇష్టమైన, క్షేత్రమున్ = మాన్యమును, నీవొసంగమిన్ = ఈయకపోవుటచే, నాకు, అరయన్, పుణ్యసతీత్వములేదు=నేను బుణ్యస్త్రీగానుండునదృష్టము నాకులేదు, లేదు, ఇఁకన్=ఇఁకలేనేలేదు.

తా. నీవు పాపస్వభావుఁడవు. నీకు భార్యనై దుఃఖము లనుభవించుచున్నదానను. తిక్కనసోమయాజివంటి పండితుని మాన్యమును హరించితివి. ఈకారణమున నీవు జీవింపవు. నేను విధవనగుయోగము పట్టును. అయ్యయో.

క. అని సతి బోధించినఁ జ
  య్యన నొడఁబడఁ డయ్యె లక్ష్మణాగ్రజుక్షేత్రం
  బు నొసంగ నాతఁ డంతం
  బనుగతమైనట్టివార లట్టుల కారే. 201

రాఘ.—అని=ఇట్లని, సతి=భార్య మందోదరి, బోధించినన్=బోధ చేయఁగా, అతండు = రావణుఁడు, చయ్యనన్=శీఘ్రముగా, లక్ష్మణాగ్రజుక్షేత్రంబున్=సీతను, ఒసంగన్=రామునకిచ్చుటకు,ఒడంబడఁడయ్యెన్=సమ్మతించినవాఁడు కాఁడు, అంతంబు=చావు, అనుగతమైనట్టివారు=వెన్నాడివచ్చుచున్నవారలు, అట్టులకారే=అట్లే యగుదురుగదా.

తా. మందోదరిబోధించి తర్వాతను సీత నిచ్చుటకు రావణుఁడు సమ్మతింపలేదు. మృత్యువు వెనుకనుండి తఱిమికొనివచ్చుచుండఁగా, నెవ్వరికైనను సద్బోధలు రుచింపవుగదా.

లక్ష్మ.—అని సతి=దమ్మన్నగారిభార్య, బోధించినన్=సద్బోధ చేసినను, అతఁడు=భర్తారావు,చయ్యననొడఁబడఁడయ్యె=చట్టున నొప్పుకొనలేదు. ఎందుకు? లక్ష్మణాగ్రజుక్షేత్రంబునొసంగుటకున్=లక్ష్మణకవిమాన్యము నిచ్చివేయుటకు అంతం బనుగతమైనట్టివారలు = చావుసమీపించినవారలు, అట్టులకారే=చెప్పినమాటవినరుగదా. తాత్పర్యము సులభము.

వ. తదనంతరంబ నిజవిజయంబుఁ గోరుచుం బయలుదేఱిన యాలంకాపతి పటుతరగోశక్తి హారిబలంబున దృఢతగలయంగదాదులలీలనాక్రమించి సుదర్శనహస్త నాభివత్సజఘనదృఢత్వం బడంచుచుఁ బృథుజంఘాతిశయబలంబులఁద్రుంచుచు సుబాహుగంధవహాత్మజానుతాపం బొనరించుచు నీలతారకోపస్థితి విఫలంబు సేయుచు సుముఖసుగ్రీవాదులకు వివర్ణతం బుట్టించుచుం జేరి యన్నరసమాజవర్యు నొక్కింత వివశత నొందింప నాలక్ష్మణాగ్రజుం డంత ముఖ్యశత్రువధార్థంబుగా ననుసమానాగస్తిమిత వచనాంగీకృత హారిమంత్రుండై కమలాప్తుం డగు భగవంతు వేదవిధ్యుక్తంబుగా నిశ్చలభావంబున ధ్యానంబుసేసి తత్ప్రసాదలబ్ధ దివ్యతేజోబల

విరాజితుండై యాత్మీయామోఘశక్తి ప్రకటంబగు
నట్లుగా విజృంభించిన. 202

రాఘ.—తదనంతరంబ=పిమ్మట, నిజవిజయంబున్=స్వకీయజయమును, కోరుచున్=కాంక్షించుచు, బయలుదేఱిన=యుద్ధమునకువచ్చిన, అలంకాపతి=రావణుఁడు, పటుతరశక్తిన్=సమర్థములగు బాణములబలము చే, హరిబలంబున=వానరసేనలోని, దృఢతగల=దార్ఢ్యముగల, అంగదాదులన్=అంగదుఁడు మొదలైనవారిని, లీలనాక్రమించి=యుద్ధవిలాసముచేతనరికట్టి, సుదర్శన... బడంచుచు—సుదర్శన=చక్రమును, హస్త=హస్తమునధరించిన, (భగవంతుని) నాభివత్స=బొడ్డునఁబుట్టినబాలుఁడగు బ్రహ్మకు, జ=సంభవించినజాంబవంతుని, దృఢత్వంబడంచుచున్=బలిమిఁబోఁగొట్టుచు, పృథుజంఘాతిశయబలంబున్=పృథుజంఘుఁడను వానరునివిస్తారమైనబలమును, త్రుంచుచున్=హరించుచు, సుబాహు...బొనరించుచు—సుబాహు=సుబాహునకు, గంధవహాత్మజ=హనుమంతునకు, అనుతాపంబొనగించుచున్=బాధగలిగించుచు, నీల...సేయుచు—నీల=నీలుని, తార=తారుని, కోపస్థితి=కోపమును, విఫలంబుసేయుచు=కోపించి తనపైకి వచ్చినవారిని వ్యర్థులం జేయుచు, సుముఖ=సుముఖునకు, సుగ్రీవ=సుగ్రీవుఁడు, ఆదులకున్=మొదలగువారికి, వివర్ణంబుపుట్టించుచున్=వైవర్ణ్యంబుఁగలిగించుచు, చేరి=సమీపించి, అన్నరసమాజవర్యుని=మానవశ్రేష్ఠుఁడగురాముని, ఒకింత=కొంచెము, వివశతనొందింపన్=మూర్ఛనొందినవానిం జేయఁగా, అలక్ష్మణాగ్రజుండు=రాముఁడు, అంతన్, ముఖ్యశత్రువధార్థంబుగాన్=తనకుముఖ్యవిరోధియైనరావణుంజంపుటకై, అనుప...మంత్రుడై...అనుపమాన=సాటిలేని, అగస్తి=అగస్త్యమునియొక్క, మిత=పరిమితిగల, వచన=వచనములచే, అంగీకృత=అంగీకరింపఁబడిన, హరిమంత్రుండై=సూర్యమంత్రముగలవాఁడయి, కమలాప్తుండగుభగవంతున్=పద్మహితుఁడైనసూర్యుని, వేదవిధ్యుక్తంబుగా=వేదవిధానప్రకారమున, నిశ్చలభావంబునన్=చలింపనిమనస్సుతో, ధ్యానంబుచేసి=స్తోత్రముచేసి (ధ్యానించి), తత్ప్రసాద=ఆసూర్యునిదయచే, లబ్ధ=పొందఁబడిన, దివ్యతేజోబలవిరాజితుండై=ఆమా

నుష తేజస్సును బలమును వహించి, ఆత్మీయ=తనసంబంధమైన, గోశక్తి=బాణ బలము, ప్రకటంబగునట్లు = ప్రచురముగురీతిని, విజృంభించిన= ఏపుమీఱిన.

తా. రావణుఁడు యుద్ధమునకు వచ్చి యావానరసేన నంతను జీకాకు పఱిచి రాముని మూర్ఛనొందించెను. రాముఁడు కొంతసేపటికిఁదెలిసి అగస్త్యముని యుపదేశించినసూర్యమంత్రముచే తేజోవంతుఁడై.

లక్ష్మ.—తదనంతరంబ = తర్వాత, నిజవిజయంబుఁ గోరుచున్ = తనకుజయముకావలయునని, బయలుదేఱినట్టి = బయలువెడలిన, ఆలంకాపతి =లక్ష్మణకవియొక్క, పటుతర = విస్తారమైన, గోశక్తి = వాక్యసామర్థ్యము, హారిబలంబున = విష్ణుదేవునిసహాయముచే, దృఢతగలయట్ = మఱింతదార్ఢ్యమునుబొందఁగా,గదాదులలీలన్ = రోగములుమొదలగువానివలె, (ని. 'వ్యాధిరోగగదామయాః' అని.) ఆక్రమించి = ఆవరించి, సుదర్శన = శుభదర్శనముయొక్క, హస్త = చేతులయొక్క, నాభి = పొక్కిలియొక్క, వత్స = వక్షముయొక్క, జఘన = పిఱుఁదులయొక్క, దృఢత్వంబడంచుచున్ = శక్తినిపోఁగొట్టుచు, పృథు = విశాలమయిన, జంఘ = పిక్కలయొక్క,అతిశయబలంబున్ = విస్తారమగుబలమును,త్రుంచుచున్ = ఖండించుచు, సుబాహు = మంచిబాహువులకు, గంధవహ = ముక్కునకు, ఆత్మ = మనస్సునకు,జాను = మోఁకాళ్లకు, అనుతాపంబొనరించుచున్ = బాధనుబుట్టించుచు, నీలతారకోపస్థితి = నల్లనికనుగ్రుడ్లులయొక్కయునికికి, విఫలంబుసేయుచున్ = ప్రయోజనరాహిత్యమొనరించుచు, సుముఖ = మంచిమొగమునకు, సుగ్రీవ = మంచికంఠమునకు, వివర్ణతంబుట్టించుచు = వికారభావమును గలిగించుచు, చేరి, అన్నరసమాజవర్య = దమ్మన్నను, ఒక్కింత, వివశతనొందింపన్ = పరవశునిఁగాఁజేయఁగా, ఆలక్ష్మణాగ్రజుండు = కవి, అంతటన్, ముఖ్యశత్రువధార్థంబుగాన్ = తనవిరోధివధకొఱకు, అనుపమ= ఉపమానములేని, అనాగ = దోషములేని,స్థిమిత = నిశ్చలమైన, వచన = వచనములచే, అంగీకృత = కూర్పఁబడిన, హరిమంత్రుండై = విష్ణుమంత్రముగలవాఁడై, కమలాప్తుండు = లక్ష్మికిఁబ్రియుఁడైన, భగవంతున్ = దేవుని,వేదవిధ్యుక్తంబుగాన్ = వేదోక్తవిధానమున, నిశ్చలభావంబున = చలింపనితలంపుతో, ధ్యానంబుసేసి, తత్ప్రసాదలబ్ధదివ్యతేజోబలవిరాజితుండై=ఆలక్ష్మీపతి

దయవలనఁ దేజశ్శాలియై, ఆత్మీయూర్జోసుగోశక్తి=తనయద్భుతలేఖకవిత్వము, ప్రకటంబుగ=ఎల్లవారికిఁ దెలియునట్లు, విజృంభించెన్=లేచెను.

తా. లక్ష్మణకవి కవిత్వబలమునకు దైవబలముకూడఁ దోడుపడఁగా నొనర్చినపద్యములచే దమ్మన్నకు శరీరపటుత్వము తప్పి కరచరణాదుల శక్తి యుండిగినది.

క. లలి మున్నలబుధవైరికిఁ
బొలుపు నెఱియ నాభి ముఖ్యముగ నున్నసుధా
తులసద్బల మడఁగెను పే
ర్చులక్ష్మణాగ్రజునిదివ్యశుచిగోశక్తిన్. 203

రాఘ.—లలిన్, మున్ను, అలబుధవైరికిన్ = రావణునకు, పొలుపు నెఱియన్, నాభిన్ = బొడ్డులో, ముఖ్యముగ, ఉన్న, సుధాతులసద్బలము= అమృతముయొక్కమిక్కుటమైనబలము, పేర్చు = అతిశయించుచున్న, లక్ష్మణాగ్రజు = రాముని, దివ్య = శ్రేష్ఠమగు, శుచిగోశక్తిన్ = ఆగ్నేయబాణముచే, అడఁగెను = నశించెను.

తా. రావణునిబొడ్డులో నున్నయమృతకలశమును రాముఁడు అగ్ని బాణముచేఁ గొట్టివైచెను.

లక్ష్మ.—లలిన్, మున్ను, అలబుధవైరికిన్ = దమ్మన్నకు, పొలుపు నెఱియన్=సుందరమగునట్లు, అభిముఖ్యముగన్=స్వభావసిద్ధముగా, ఉన్న= ఉండిన,సుధాతులసద్బలము=ధాతువులపుష్టి (అవయవపటుత్వము), పేర్చులక్ష్మణాగ్రజునిదివ్యశుచిగోశక్తిన్ = వృద్ధినొందుచున్నకవీశ్వరునిపవిత్ర వాక్యముల వలన, అడంగెన్ = తగ్గెను.

దమ్మన్నగారికి మునుపున్నశరీరపటుత్వము లక్ష్మణకవిపద్యప్రభావముచే సన్నగిల్లెను.

వ. తదనంతరంబ. 204

క. ఏపుచెడి నవకము లడఁగి
గోపాలతనూజునతనుగురువాణీశా
స్త్రోపాసనము సఫలముగ
నాపరుఁడు హృదయము సెదరి యసువులఁ బాసెన్. 205

రాఘ.—ఏపుచెడి = హెచ్చుతగ్గి, నవకములడఁగి- నవ = తొమ్మిది, కములు = తలలు, అడఁగి = తెగి (ని. 'కంశిరోంబునోః' అని), గోపాల తనూజు = రామునియొక్క, అతను = విస్తారమైన, గురు = శ్రేష్ఠమగు, వాణీశాస్త్రోపాసనము = బ్రహ్మాస్త్రప్రయోగమునకై చేసినధ్యానము, సఫలముగన్ = సార్థకముగ, ఆపరుఁడు = ఆవిరోధి (రావణుఁడు), హృదయము సెదరి = వక్షము బ్రద్దలై, అసువులఁబాసెన్ = మృతినొందెను.

తా. తొమ్మిదితలలుతెగి రావణుఁడు రాముని బ్రహ్మాస్త్రప్రయోగమున గుండెపగిలి మృతినొందెను.

లక్ష్మ.—ఏపుచెడి = అతిశయముతగ్గి, నవకములడఁగి = శరీరమునఁ గలకోమల గుణముపోయి, గోపాలతనూజు= లక్ష్మణకవియొక్క, అతనుగురు= నారాయణునిగూర్చినట్టి (అతను = మన్మథునకు, గురు = తండ్రి), వాణీ = సరస్వతినిగూర్చినట్టి, శాస్త్రోపాసనము = శాస్త్రాభ్యాసము, సఫలముగన్ = ఫలముఁజెందునట్లు, ఆపరుఁడు = దమ్మన్న, హృదయమునెదరి=మనస్సుకలఁగి, అసువులఁబాసెన్ = ప్రాణములను విడిచెను.

తా. మేని నవకము చెడి లక్ష్మణకవిప్రభావముచే దమ్మన్న స్వర్గమున కేగెను.

వ. తదనంతరంబ. 206

తా. సులభము.

క. శ్రితు సరమాకాంతుని బుధ
నుతు నాసురవర్యు లక్ష్మణుం డాలంకా

పతిగా రాము నెఱయునా
నతిఁ జేసి గభీరభాషణంబులఁ బలికెన్. 207

రాఘ.—శ్రితు = ఆశ్రయించికొనిన, సరమాకాంతుని = సరమయను స్త్రీకి భర్తను, బుధనుతున్ = దేవతలచేఁ గొనియాడఁ బడినవానిని, అసురవర్యు = రాక్షసశ్రేష్ఠుఁడగు విభీషణుని, లక్ష్మణుండు = లక్ష్మణస్వామి, రాము = శ్రీరామునియొక్క, నెఱయు = ప్రకాశించెడు, ఆనతిన్ = ఆజ్ఞచొప్పున, లంకాపతిగాన్ = లంకకు రాజునుగా, చేసి = అభిషేకించి, గభీరభాషణంబులన్ = గంభీరవాక్యములతోఁ గ్రిందిరీతిని పలికెను.

తా. తన్నాశ్రయించినవిభీషణుని లంకాపట్టణమునకు రామునియాజ్ఞపై లక్ష్మణుండు రాజుం గావించి యిట్లనుచున్నాఁడు.

లక్ష్మ.—శ్రితు = ఆశ్రయింపఁబడునట్టియు, సరమాకాంతుని = లక్ష్మీసహితుఁడగునట్టియుం, బుధనుతున్ = దేవవంద్యుఁడగునట్టియుం, అసురవర్యు = సురశ్రేష్ఠుఁడగు విష్ణుంగూర్చి, లంకాపతి = లంక నేలకధికారియగు, ఆలక్ష్మణుండు = లక్ష్మణకవి, గా రాము నెఱయన్ = ప్రీతిపూర్వకముగా, ఆనతిఁ జేసి = నమస్కరించి, గభీరభాషణంబులన్ పలికెన్ = పెద్దగొంతెత్తి యిట్లనియెను.

తా. లక్ష్మణకవి లక్ష్మీపతికి నమస్కారముచేసి యిట్లనుచున్నాఁడు.

వ. ఎట్టులనిన. 208

తా. సులభము.

క. రవియును శశియును దారలు
నవనియు రామకథ యుండునన్నాళ్లును దా
నవనాథ విభీషణ లం
క విమతభయవిరహితంబుగా నేలు మిఁకన్. 209

రాఘ.—రవియుం = సూర్యుఁడును, శశియుం = చంద్రుఁడును, తారలు = నక్షత్రములు, అవని = భూమియుం, రామకథయున్ = ఈరాముని చరిత్ర

మును, ఉండునన్నాళ్లు = ఉండునన్నిదినములు, దానవనాథ= రాక్షసేశ్వరా, విభీషణ = విభీషణుఁడా, విమతభయవిరహితంబుగాన్ = విరోధిభయము లేకుండ, ఇ·కన్ = ఇంతటినుండి, లంకన్ = ఈలంకాద్వీపమును, ఏలుము= పాలింపుము.

తా. సూర్యుఁడు, చంద్రుఁడు, నక్షత్రములు, భూమి, రామకథ యెంతకాలముండునో యంతకాలము నిర్భయముగా లంకారాజ్యమును బాలింపుము.

లక్ష్మ.—దానవనాథవిభీషణ= రాక్షసులకుభయంకరుఁడా, రవియును, శశియుం, తారలు, అవని, రామకథ యుండునన్నాళ్లును, లంకన్ = లంకపాలమును, ఏలుము = రక్షించుము.

తా. ఆచంద్రార్కముగా లంకను స్వామీ రక్షింపు మని లక్ష్మణకవి వాక్యము.

వ. అని లంకాపరిపాలనార్థం బమ్మహాత్ము నియోగించె నప్పుడు సకలవిబుధజనంబులు ననేకవిధంబుల నప్పనికి మెచ్చి సంస్తుతించి రంత నాలక్ష్మణాగ్రజుండు మఱియును. 210

రాఘు.—అని, లంకాపరిపాలనార్థంబు = లంకాపట్టణము నేలుటకై, అమ్మహాత్మున్ = ఆవిభీషణుని, నియోగించెన్=నియమించెను. అప్పుడు, సకలవిబుధజనంబులును = సమస్తదేవతలును, అప్పనికిన్ = రావణునిసంహరించి విభీషణుని లంకాధిపతిం జేయుటకు, మెచ్చి = మెచ్చుకొని, అనేకవిధంబులన్ = బహుప్రకారములను, సంస్తుతించిరి = పొగడిరి. (రామునిఁ బొగడిరనుట) అంతన్, తర్వాత, ఆలక్ష్మణాగ్రజుండు = రాముఁడు, మఱియున్ = మఱల.

తా. విభీషణునికి లంకారాజ్య మిచ్చినందుకై రాముని దేవతలు మెచ్చుకొనిరి.

లక్ష్మ.—అని. లంకాపరిపాలనార్థంబు = తనలంకనేలను గాపాడుటకై, అమ్మహాత్మున్ = ఆభగవంతుని, నియోగించెన్ = నియమించెను.

అప్పుడు, సకలవిబుధజనంబులున్ = అందఱుపెద్దలును, అప్పనికి, అనేకవిధంబుల మెచ్చి సంస్తుతించిరి. అంతన్, ఆలక్ష్మణాగ్రజుండు = కవీశ్వరుఁడు, మఱియున్.

సీ. పాదపాళులసొంపు ప్రకటించుగతి నంది
యలవిరావంబు లందంద చెలఁగ
మధ్యభాగమున రమ్యతఁ గాంచిగోవులు
బలసి యెల్లెడలను మెలఁగుచుండఁ
జనుగట్టులను గ్రమ్ముకొనినభూరికలమా
లికలచేత విచిత్రలీల మెఱయ
సద్రూపకంఠదేశమ్మున నానుతీ
వలసద్రుచులు సముజ్జ్వలత నొనర

గీ. నమరి మంజుభావయవ సరమ యలంక
రింప నొప్పు క్షేత్రము లంక ధృతిని గాంచి
యప్పు డబ్భూమిసంతాన మట్టులుంట
నాత్మ నెంచి తదభిముఖుం డగుచుఁ బలికె. 211

రాఘ.—పాదపాళులసొంపు ప్రకటించుగతిన్ - పాద = అంగుల, పాళుల = చిహ్నముల, ('పాళిః కేశ్యగ్ర్యశ్ర్యఙ్కపఙ్క్తిషు' అమరము) సొంపు = సౌందర్యమును, ప్రకటించుగతిన్ = ప్రచురము చేయు రీతిని, అందియలరావంబులు = అందె లనుపాదభూషల ధ్వనులు, అందంద = అచ్చటచ్చట, చెలఁగన్ = వినఁబడుచుండఁగా, మధ్యభాగమున = నడుమున, రమ్యతన్ = సొగసుచే, కాంచి = ఒడ్డాణముయొక్క, గోవులు = కాంతులు, (ని. 'ద్యుమ్నాస్త్రగార్చ్ఛిపుంస్యగ్నిశ్చ తేజోధామ మహోవిభా' అమరశేషము) బలసి = చుట్టుకొని, ఎల్లెడలను = అంతటను, మెలఁగుచుండన్ = వ్యాపించుచుండఁగా, చనుగట్టులన్ = స్తనములయందు, క్రమ్ముకొనిన = వ్యాపించిన, భూరికలమాలికలచేతన్ = బంగారుసరములచే, విచిత్రలీల మెఱయన్ = అబ్బురముగు

విలాసము నొప్పుచుండఁగా, సద్రూపకంఠదేశమున = మంచియాకారముగల గళసీమను, నానుతీవలసద్రుచులు = నానుతీఁగెయొక్క చకచకలు, సముజ్జ్వలతనొనర = మిక్కిలి ప్రకాశమానమైయుండఁగా, అమరి, మంజుభావయవసరమ - మంజు = మృదువైన, భా = కాంతితోఁగూడిన, అవయవ=అంగములుగల, సరమ = విభీషణభార్య, అలంకరింపన్ =శృంగారింపఁగా, ఒప్పు, క్షేత్రము = భార్యయగుసీతను, లంకన్ = లంకయందు, ధృతినిగాంచి = ధైర్యముగాఁ జూచి, అప్పుడు, అబ్భూమి సంతానము = ఆసీత, అట్టులుంట= అక్కడనుండుటను, ఆత్మనెంచి = విచారించి, తదభిముఖుం డగుచున్ = ఆమెకెదురుగాఁ దిరిగి, పలికెన్ = రాముఁడు క్రిందిరీతిగా మాటలాడెను.

తా. విభీషణునిభార్యయైన సరమాదేవి సీతాదేవిని చక్కఁగా నలంకరించి రామునియెదుటికిఁ దెచ్చినది. ఆసీతనుగాంచి రాముఁడిట్లనుచున్నాఁడు.

లక్ష్మ.—పాదపాళులసొంపు = చెట్టులబారుల చక్కదనమును, ప్రకటించుగతినంది = తెలుపునట్టి స్థితినిబొంది, అల = ఆ, వి = పక్షుల, రావంబులు = ధ్వనులు, అందందచెలఁగన్ = అందందు వినఁబడుచుండఁగా, మధ్యభాగమునన్ = లంకయొక్కనడుమ, రమ్యతఁగాంచి= చక్కఁగా, గోవులు = పశువులు, బలసియొల్లెడలను మెలఁగుచుండన్ = మందలుమందలుగా నంతటఁ దిరుగుచుండఁగా, చనుగట్టులను = నడచెడుగట్టులపై, క్రమ్ముకొనిన = నెఱసియున్న, భూరి=విస్తారమగు, కలమాలికలచేతన్=రాజనపుచేలచేతను, విచిత్రలీలమెఱయన్, సద్రూపకంఠదేశమ్మున - సత్ = మంచి, ద్రు = చెట్టుల, ఉపకంఠదేశమ్మునన్ = దగ్గఱగా, ఆను = హత్తియున్న, తీవెల = తీఁగెల, సద్రుచులు = కాంతులు, సముజ్జ్వలతనొనరన్ = ప్రకాశించుచుండఁగా, అమరి-మంజుభావ = మృదుస్వభావముకలిగిన, యవస= గడ్డియొక్క, రమ= శోభ, అలంకరింపన్, = ఒప్పు, క్షేత్రము = మళ్లుగలిగిన, లంక= లక్ష్మణకవిమాన్యమును, ధృతినిగాంచి=ధీరుఁడైచూచి, (సంతోషముగాఁజూచి యనుట.) అప్పుడు, అభ్భూమి = ఆలంక, సంతానమట్టులుండుటన్=కల్పవృక్షమువలెఁ గనఁబడుట, ఆత్మనెంచి = భావించి, తదభిముఖుం డగుచున్ = ఆభూమి వంకదిరిగి, పలికెను = లక్ష్మణకవి చెప్పుచున్నాఁడు.

తా. చెట్టులపై నున్నపిట్టలు కూయుచుండఁగా, పశువు లానందము మేయుచుండఁగా మళ్లగట్టులమీఁదికి వరియెన్నులు పడి నడచుచున్నవారి కాళ్లకుఁ దగులుచుండఁగా, చెట్టులు, తీవలు గలతనలంకను లక్ష్మణకవిచూచి తనమనస్సున కది కల్పవృక్షమువలెఁ గనఁబడఁగా దానితో నిట్లనుచున్నాఁడు.

గీ. నాదుక్షేత్రంబ వైనని న్బరుఁడు గొన మ
నమున నోర్వక విడిపించినాఁడఁ గానఁ
గలయఁదగినవరుల హత్తి గలసినట్లు
లుండు మిటమీఁద నా కిది యుచితహితము. 212

రాఘ.—నాదుక్షేత్రంబవైననిన్ = నాభాగ్యవగునిన్ను, పరుఁడు = ఇతరుఁడు, కొనన్ = తీసికొనఁగా, మనముననోర్వక = సహింపఁజాలక, విడిపించినాఁడన్ = నిన్ను విడిపించితిని, కానన్ = కావున, కలయఁదగినవరులన్ = నీకుఁ గూడనిష్టముగల పెనిమిటులను, హత్తి = కూడి, ఇటమీఁద = ఇంక మీఁదట, వలసినట్లు = నీయిష్టమువచ్చినరీతిని, ఉండుము. ఇదియ = ఇదియే నాకు, ఉచితహితము = ప్రియమైనది, నాయభిప్రాయ మిది.

తా. పరుండు నిన్ను హరించినాఁడని యోర్వఁజాలక వానిం జంపి నిన్ను వదలించినాఁడను. కాని నాకొఱకుఁ గాదు. నీయిష్టము వచ్చినచోటికిఁ బొమ్ము.

లక్ష్మ.—నాదుక్షేత్రంబవైననిన్ = సామాన్యమవైన నిన్ను, పరుఁడు గొనన్ = వేఱొకఁడు తీసికొనఁగా, మనముననోర్వక = = తాళఁజాలక, విడిపించినాఁడఁగాన = నిన్ను వానినుండి విముక్తనుగాఁ జేసితిఁగాన, కలయఁదగిన వరులహత్తి = నీకుచితమైన ధాన్యవిశేషములతోఁగూడి, ఇటమీఁదః వలసినట్టు లుండుము. నాకిది యుచితమును హితమును.

తా. నాభూమి నితరులు హరించినారని పట్టుదలతో నిన్ను విడిపించినాఁడను కావున నీవు నీయిష్టం దేయేధాన్యములు పండునో ఆయాధాన్యముల చేలతో యథేచ్ఛముగా నుండుము.

సీ. అని పల్కుచుండంగ నచ్చట నున్నయ
వనిజ శిఖల నొప్పుననలముం బ్ర
వేశించి యందులో విలసిల్లె నప్పు డ
య్యిందిందిరంబు లనేకము లగు
రాగమ్ము లెసఁగఁ గారవము లొనర్చెను
జిత్రభానుండు రుచిరమహాచ్ఛ
వితతి తచ్ఛుచి సువిహితవాక్కులాలించు
చు నతండు క్షేత్రంబుఁ గొనియె మగుడఁ
గీ. దనపిత యగుగోపాలుఁడు తాతశాంక
రీశ్వరుండు నాతి ష్మాఖ్య నెనయుతాత
* తండ్రియన్న మొదలగు సన్మార్గచారి
పిండిప్రోలివిభులు దివినుండి పొగడ. 213

రాఘ.—అని, పల్కుచుండంగన్ = సీతతో రాముఁడు మాటలాడుచుండఁగా, అచ్చటనున్న. అవనిజ= సీత, శిఖలనొప్పుననలమున్ బ్రవేశించి= ప్రజ్వరిల్లుచున్న యగ్నిలోఁజొచ్చి, అందులో విలసిల్లెన్ = ఆయగ్నిలోఁ గనఁబడియెను. అప్పుడు, అయ్యిందిన్ = ఆలక్ష్మిని (ఇందిరకు రెండవరూపము ఇంది), తిరమ్ములు = స్థిరములు, అనేకములు = బహుళములు, అగురాగమ్ము లెసఁగన్ = అనురాగములు ప్రకాశించునట్లు, గారవము లొనర్చెను = గారవించెను. రుచిరమహాచ్ఛవితతి = సుందరమగు గొప్పకాంతిగలవాఁడు, చిత్రభానుండు = అగ్నిదేవుఁడు, తచ్ఛుచి = ఆయగ్నియొక్క, సువిహితవాక్కులు = ఇష్టములైన పలుకులను, ఆలించుచున్ = వినుచు, అతండు = రాముఁడు, తనపితయగుగోపాలుఁడు = తనతండ్రి దశరథుఁ డనురాజును, తాత = చతుర్ముఖుండును, శాంకరీశ్వరుండు = శివుఁడును, నాతిష్మాఖ్యన్ - నాతిన్+మాఖ్యన్ = స్త్రీయైన లక్ష్మిని, ఎనయు= కూడునట్టి, తాతతండ్రి

* తండ్రిలోనితకారమునకు సన్మార్గలోని "న్మా" యతి చెల్లునా ?

= బ్రహ్మతండ్రియగు నారాయణుని, అన్న = ఇంద్రుఁడు (విష్ణుని కుపేంద్రుఁడను పేరుండుటచే నింద్రుఁడు విష్ణునియన్నయయ్యెను.), మొదలగు = మొదలైన, సన్మార్గచారిపిండి = గగనమందు సంచరించువారి సమూహముయొక్క, ప్రోలి = పట్టణమైన స్వర్గముయొక్క, విభులు = దేవతలును, దివినుండి = ఆకసముపైనుండి, పొగడన్ = స్తోత్రము చేయఁగా, మగుడన్ = తిరుగ, క్షేత్రంబుఁ గొనియెన్ = భార్యను స్వీకరించెను.

తా. రాముని సందేహవాక్యములకు సీత యగ్నిలోఁ జొచ్చి ప్రమాణముచేసెను. అగ్నిదేవుఁడు సీత పరిశుద్ధురాలని పలికెను. మృతినొందిన దశరథుఁడు, బ్రహ్మ, శివుఁడు, ఇంద్రుఁడు, దేవతలును స్తుతించుచుండఁగా రాముఁడు సీతను మరలఁ గైకొనియె.

లక్ష్మ.—అని పల్కుచుండంగన్ = లక్ష్మణకవిభూమింగూర్చి పల్కుచున్నపుడు, అచ్చటనున్న = అక్కడంగల, అవనిజశిఖలన్ = చెట్లకొమ్మలయగ్రములయందు, ఒప్పు, ననలన్ = పువ్వులయందు, మున్ ప్రవేశించి = ముందుగాఁ బ్రవేశించి, అందులో = ఆపూవులరాశిలో, అయ్యిందిందిరములు = తుమ్మెదలు, అనేకములగురాగమ్ము లెసఁగన్ = శ్రావ్యములగు బహురాగములు విస్తరిల్ల విలసిల్లెన్. అప్పుడు, చిత్ర = విచిత్రమగు, భాన్ = కాంతిచే, ఉండు = ఉండునట్టి, రుచిర = సుందరమైన, మహా = ఘనమైన, అచ్ఛ = స్వచ్ఛమైన, వి+తతి = పక్షిసమూహము, రవములొనర్చెను = కూసెను. తచ్ఛ్రుతిసువిహితవాక్కులు = లేటయైన యిష్టమైన గూాపిట్టల కూఁతలు, ఆలించుచున్ = వినుచు, అతండు = లక్ష్మణకవి, తనపిత = తనతండ్రి, అగు గోపాలుఁడు = గోపాలమంత్రియు, తాతశాంకరీశ్వరుండు-తాత = తాతయైన, శాంకరీశ్వరుండు = శాంకరియనునామె భర్తయగు రామకృష్ణ మంత్రియుం, ఆతిమ్మాఖ్యనెనయుం తాతతండ్రి = తిమ్మయ్యయను తాత తండ్రియును, అన్న = అన్నయగుతిరుపన్న, మొదలగు, సన్మార్గచారి = సన్మార్గవర్తులైన, పిండిప్రోలివిభులు = పిండిప్రోలివంశపుపెద్దలు, దివినుండి = స్వర్గమునుండి, పొగడన్ = కొనియాడురీతిఁగా, మగుడన్ = మరల, క్షేత్రంబున్ = లంకమాన్యమును, కొనియెన్ = స్వాధీనపఱిచి కొనియెను.

తా. తుమ్మెదలు పాడుచుండఁ బక్షులు కూయుచుండ తనతండ్రి, తాత, తాతతాత, అన్న మొదలగుతన పెద్దలు సాధించినాఁడయ్యా యని తన్ను మెచ్చుకొనునట్లు, లక్ష్మణకవి మరల లంకను గొనియెను.

వ. తదనంతరంబ నిజపురస్థాయియై యొప్పుచున్నలక్ష్మణాగ్ర
జున కభిముఖంబై సకలవిబుధసముదయంబు నొక్కుమ్మడి
నిట్లనియె. 214

రాఘ.—తదనంతరంబ=తర్వాత (సీతను స్వీకరించిన తర్వాత), నిజపురస్థాయియై=తమయెదుటను, ఒప్పుచున్న = ఉన్న, లక్ష్మణాగ్రజునకున్ = రామునకు, అభిముఖంబై=ఎదురుగానిల్చి, సకలవిబుధ సముదయంబు=సమస్త దేవసమూహమును, ఒక్కుమ్మడిన్=ఒక్కసారిగా, ఇట్లనియెన్.

తా. తమయెదుటం గనఁబడుచున్న రాముంగని దేవతలిట్లనుచున్నారు.

లక్ష్మ.—తదనంతరంబ=పిమ్మట (లంకను స్వాధీనముచేసికొనిన పిమ్మట) నిజపురస్థాయియై యొప్పుచున్న=తనయింటిలోఁ గూరుచుండిన, (ని. 'అగారేనగరేపురః') లక్ష్మణాగ్రజునకున్=లక్ష్మణకవికి, అభిముఖంబై = ఎదురుగా వచ్చి, సకలవిబుధసముదయంబు=అందఱుపెద్దమనుష్యులును, ఒక్కుమ్మడిన్ = ఏకవాక్యముగా, ఇట్లనియెన్=ఇట్లుచెప్పిరి.

క. క్షేత్రాపహర్తయగుదు
శ్శాత్రవునిఁ గోబలమున సకలజనపటు
స్తోత్రం బెసఁగ నడఁచి నీ
క్షేత్రముఁ గైకొనుట నుల్లసిల్లితి కీర్తిన్. 215

రాఘ.—క్షేత్రాపహర్త=భార్యనుహరించిన, దుశ్శాత్రవునిన్ = దుష్టవైరిని, గోబలమున=బాణశక్తిచే, సకలజనపటుస్తోత్రంబెసఁగన్ = ఎల్లవారు మిక్కిలిఁబొగడునట్లు, అడఁచి=సంహరించి, నీక్షేత్రముఁగైకొనుటన్ = నీభార్యను నీవుస్వీకరించుటచే, కీర్తిన్=యశస్సుచే, ఉల్లసిల్లితి=ప్రకాశించితివి.

తా. భార్యను హరించిన దుష్టుఁడగురావణుం జంపి మరల నీభార్యను గైకొని వచ్చితివి. దీనిచే నీఖ్యాతియు యతిశయమగుచున్నది.

లక్ష్మ.—క్షేత్రాపహర్తయగు=లంకనుపుచ్చుకొనిన, దుశ్శాత్రవుఁ=అత్యంతవిరోధిని, గోబలమున=నీకవిత్వమహిమచే, సకలజనపటుస్తోత్రంబెసఁగన్=అందఱును మేలని మెచ్చుచుండఁగా, అడఁచి=అణఁగించి, నీక్షేత్రంబున్=నీమాన్యమును, కైకొనుటను=పుచ్చుకొనుటచే, కీర్తిన్=ఖ్యాతిచే, ఉల్లసిల్లితి=ప్రసిద్ధుఁడవైతివి.

తా. నీవిరోధింగెల్చి నీమాన్యమును నీవు నీకవిత్వపటుత్వమున సాధించితివి కావున నీకీర్తి హెచ్చుచున్నది.

వ. కావున. 216

గీ. లక్ష్మణాగ్రజా యలఘుమాన నీయయో
ధ్యానగరి మహార్షితాచ్యుతసుఖ
దశభరతుని నీతిధను రామకృష్ణ స
భ్రాతృకునిని గూడి ప్రబలు మింక. 217

రాఘ.—అలఘుమాన=ఘనమైనమానముగలిగిన, లక్ష్మణాగ్రజా,=రామా, నీయయోధ్యానగరి=నీయుయోధ్యాపట్టణమందు, మహార్షితాచ్యుతసుఖదశు-మహార్షితా=మహార్షియగుటచే, చ్యుత=జాఱిపోయిన,సుఖదశ=సుఖావస్థగల, నీతిధను=నీతియనుధనముగల,రామకృష్ణ=మనోహరమైన నల్లనిరంగుగల, సభ్రాతృకుని=తమ్ముడగుశత్రుఘ్నునితోఁగూడిన, భరతుని = భరతుఁడనునీపెద్ద తమ్ముని, కూడి=చేరి, ఇంకన్=ఇంక, ప్రబలుము=అతిశయిల్లుము.

తా. అభిమానధనుఁడవైనరామా! యోగివలె సమస్తసంసారసుఖములను విడిచియున్నయాభరతుని గూడి నీవు రాజ్యము చేయుచుండుము.

లక్ష్మ.—అలఘుమాననీయా=ఘనులచేమన్నింపఁబడఁదగిన, ఓధ్యానగరిమహార్షితాచ్యుత-ఓ, ధ్యాన=ధ్యానముయొక్క, గరిమ=గౌరవముచే, హార్షిత=

సంతోషింపఁబడిన, అచ్యుత=నారాయణుఁడుగల, లక్ష్మణాగ్రజా = ఓలక్ష్మణా
కవీ, సుఖదశుభరతుని=సుఖకరుఁడు, శుభాసక్తుఁడు, నీతిధనుఁడు=వివేకమే
ధనముగాఁగల్లవాఁడు, సభ్రాతృకునిని=తమ్ములతోఁగూడిన, రామకృష్ణుంగూడి=
రామకృష్ణయ్యతోఁ జేరి, ప్రబలుమింక=ఇంకవృద్ధిఁబొందుము.

తా. నారాయణభక్తిపరుఁడా! నీవు నీయన్నయుఁ దమ్ములను గూడి సుఖముగా నుండుము.

సీ. రామ జగ న్మనురక్తి నేలుచు నవ
నిజ కవనాదుల నెమ్మిఁ గూర్చు
చు మొదల నీసంతతిమన సుబ్బ న్నర
విభుఁడు ధర్మాత్ముఁడన్ విన్నుతిఁగని
వెలయఁ గొన్నాళ్లకా వెనుకను గుశలవా
ఖ్యాతిరమ్యులైన యాత్మజులను
శ్రీరాజ గోపాలకృష్ణమహాభిఖ్య
లను గాంచి మాకు నెలమిఁ గదురఁగ
గీ. మేధముఖ్యవిధుల మితము లొనర్చి య
మరగురూ హారాజమాధవాత్మ
తను భవభయదూర తగ నొప్పు మని పల్కు-
స్వస్థలమునకు బుధసమితి యరిగె. 218

రాఘు — రామ=రాముఁడా! జగన్మనురక్తినేలుచున్=లోకమును బ్రీ
తిగాఁబాలించుచు, అవనిజకున్=సీతకు, అవనాదులన్=రక్షణమొదలగుక్రియ
లచే,నెమ్మిఁగూర్చుచున్=ప్రియము సేయుచు, మొదలనీసంతతి=ఆదియందు నీ
యొక్క వంశమువారి, మనసుబ్బన్=ఆత్మ యలరునట్లు,నరవిభుఁడు=రాజు,ధర్మా
త్ముఁడనన్=ధర్మాత్ముఁడనునటుల, విన్నుతిఁగని-విట్+నుతిన్+గని=జనులచేఁ
బొగడ్తనొంది,వెలయన్=ప్రకాశించునట్లుగా,కొన్నాళ్లకు ఆవెనుకను=కొన్ని

దినములుగడచినపిమ్మట, కుశలవాఖ్యాతిరమ్యులైన=కుశలవులను పేరుచే మిగుల సుందరమైన,యాత్మజాలను=పుత్రులను, శ్రీరాజ=శోభాయుక్తుఁడవైన రాజా, గోపాలకృష్ణమహాభిముఖ్యులను-గోపాల=స్వర్గపాలకుఁడైనయింద్రుని,కృష్ణ=ఉపేంద్రుని, మహాభిఖ్యులను=ఉత్కృష్టశోభలవంటి శోభలుగలవారిని,కాంచి=కని, మాకున్=మాకు, ఎలమిగన్=ఆనందముకలుగునట్లు, తురగమేధముఖ్యవిధులు=అశ్వమేధము మొదలైనయాగవిధులను, అమితముగానర్చి=పెక్కులు చేసి, అమరగురూ=దేవతలలో శ్రేష్ఠుఁడా, హారాజమాధవాత్మతను-హర+అజ+మాధవాత్మ+తను=హరుఁడు, బ్రహ్మ, విష్ణురూపకమయినశరీరముగలవాఁడా భవభయదూర=సంసారభయము లేనివాఁడా, తగన్, ఒప్పుము, అని, పల్కి, బుధసమితి=దేవతలయొక్క సమూహము, స్వస్థలమునకున్=స్వర్గమునకు, అరిగెన్=పోయెను.

తా. జగమ్మునకుఁ బ్రియముగ మీ పెద్దల కానందముగ భూమి నేలుము. కుశలవు లనుసిద్ధపుత్రులను గాంచుము. మాకు సంతోషముగ నశ్వమేధాది క్రతువు లొనర్పుము. నీవు త్రిమూర్త్యాత్మకుఁడవు. భవబంధరహితుఁడవు. అని దేవతలు పొగడి తమతావులకుఁ బోయిరి.

లక్ష్మి.—రామన్=మనోహరాంగి యగు, జగమ్మను = జగ్గమ్మ యను కాంతను (ఇచ్చట జగ్గమ్మ,జగ్గమయగును వెంకన్న, వెంకనయగును) గాని జగ్గమ్మ యనుచో గకారము క్రింది ద్విత్వ మెట్టుపోవునో),రక్తి సేలుచున్=అనురాగముగా నేలుచు,నవనిజకవనానులన్=నూతనములైనస్వకవిత్వము మొదలగువానిని, సెమ్మిగూర్పుచున్=ప్రియముచేనొనర్పుచు, మొదలన్=ప్రథమమున, నీసంతతి=నీపెద్దకుమారుఁడు, మన సుబ్బన్న = (మన యనునది యిక్కడఁ బ్రేమార్థకము) మనయొక్క సుబ్బన్న యనువాఁడు, రవిభా = సూర్యకాంతి వంటి కాంతిగలవాఁడు(కనుక రవిభుఁడు), ధర్మాత్ముఁడు=ధర్మబుద్ధిగలవాఁడు, అన్ = అనునట్టి, వినుతిఁగని = జనస్తోత్రమునుబొంది, వెలయన్=ప్రకాశించుచుండఁగా, కొన్నాళ్లకా వెనుకను = మఱికొంత కాలము గడచినపిదప, కుశల+వాక్ ఖ్యాతిరమ్యులయిన = కుశలములైన వాక్యముల చేత ఖ్యాతిచేత

రమ్యులయిన, ఆత్మజులను = తనయులను, శ్రీరాజగోపాలకృష్ణమహాభిఖ్యులను-శ్రీరాజ = నీతల్లియగురాజమ్మ, గోపాలకృష్ణ = నీతండ్రియగు గోపాలకృష్ణునియొక్కయు, మహాభిఖ్యులను = దొడ్డపేరులుగలవారిని, కాంచి = కనినవాఁడవై, మాకుఁ = మాకెల్లరకు, ఎలమిగదురఁ = సంతోషము హత్తునట్లు, (ఇచట ఎలమిగఁ+తురగమేధ - రాఘువార్థమున, ఎలమిగదుర-ఈయర్థమున. ఈరెండవయర్థమున గదురలో నఱుసున్న యొట్లుపోయినది) మేధ= బుద్ధిచేతను, ముఖ్యవిధులు=ముఖ్య వేదవిహిత కార్యములను, అమితములొనర్చి= చాలగనొనరించి, అమరఁ, గురూహ = గొప్పదగు గురూపదిష్టజ్ఞానముచే, రాజమాధవాత్మతనుభవ - రాజమాధవా=రాజమ్మకుఁ బెనిమిటివైన, గోపాలునకు, ఆత్మతనుభవ = స్వకీయకుమారుఁడా, (ఈసమాసము మృదువుగాలేదు. దీనివలన గోపాలునకె యితఁడుపుట్టినట్లు స్ఫురించును) మాధవాత్మజయనిన మన్మథుఁడనుకొనినట్లు, (లక్ష్మిపెనిమిటికొడుకు) తగనొప్పుమనిపల్కి, స్వస్థలమునకు = తమతమయిండ్లకు, బుధసమితి = పెద్దమనుష్యులు, అరిగెఁ = వెళ్లిరియనుట.

తా. జగ్గమ్మ యనుభార్యతోఁ గూడి నూతనకవిత్వము ప్రబలించుచు నిప్పుడు పుట్టియున్ననీశుఁడు సుబ్బన్నకూడ సజ్జనుఁడు ధర్మాత్ముఁడు ననుఖ్యాతిని సంపాదించుచుండఁగా మఱి యిద్దఱు సంతానముకలిగి వారికి నీతనిదండ్రులపేరులు గలిగి వెలయుచుండఁగా వారిం గాంచి మేమందఱము సంతసిల్లునట్లు లక్ష్మణకవీ నీవు వర్ధిల్లు మని పల్కి పెద్దమనుష్యులు తమయిండ్లకుఁ జనిరి.

వ. అవ్విధంబున. 219

క. పత్త్రికలోరూఢం బగు
క్షేత్రము బుధసమ్మతముగఁ జేకొని యెలమిఁ
మిత్రతనయాదు లెసఁగ న
మిత్రభయదతేజుఁ డతఁడు మెఱసె నటువడిఁ. 220

రాఘ.—పత్రికల-పత్రి = బాణములయొక్క, కల = విద్యయందు, ఊరూఢంబగు - ఊరు = విస్తారముగా, ఊఢంబగు = వహించినట్టి, క్షేత్రమును=భార్యను, బుధసమ్మతముగన్ = దేవసమ్మతముగా, చేకొని = గ్రహించి, ఎలమిన్ = సంతోషముతో, మిత్రతనయాదులు = సూర్యపుత్రుఁడగు సుగ్రీవుఁడు మొదలగువారు, ఎసఁగన్ = ఆనందించునట్లు, అమిత్రభయదతేజుఁడు= విరోధిభయంకరుఁడు, అతఁడు = రాముఁడు, అటు = అట్లు, వడిన్ = ప్రతాపముచే, మెఱసెన్ = వెలింగెను.

తా. బాణవిద్యచేతను సీతను మరలసంపాదించికొని దేవహితముగ సుగ్రీవాదులం గూడి శత్రుభయంకరతేజశ్శాలి యగు రాముఁడు ప్రకాశించెను.

లక్ష్మ.—పత్రికలో = దానపత్రికలో, రూఢంబగు = రూఢియైన, క్షేత్రమున్ = మాన్యమును, బుధసమ్మతముగన్ = పెద్దలయంగీకారముతో, ఎలమిన్ = సంతసమున, మిత్రతనయాదులు = స్నేహితులుకుమారులు మొదలైనవారు, ఎసఁగన్ = ఆనందించునట్లు, చేకొని=స్వీకరించి, అమిత్రభయదతేజుఁడు = విరోధులకు భీతిపుట్టించుప్రభావముగల, అతఁడు = లక్ష్మణకవి, మెఱసెన్.

తా. తనకిచ్చినపట్టాలో నిర్ణయప్రకారము తనభూమిఁ దాను బదిమందికి సమ్మతముగ మరల స్వాధీనపఱిచికొని పుత్రులు మిత్రులతో సుఖముగనుండెను.

గీ. సరవి నట్లు లంకసాధించి మహిజ నా
దృతిని గొనియు నిజపురికిని బోవ
నంత సాధ్వసమరయగ విమానోన్నత
గతిని బెఱసె నాప్తకలితుఁ డగుచు. 221

రాఘ.—సరవిన్ = క్రమముగా, అట్లు = ఆరీతిని, లంకసాధించి= లంకాపట్టణమును నిగ్రహించి, మహిజను=సీతను, ఆదృతిని = ఆదరముచే, కొనియుం = గ్రహించి, నిజపురికినిబోవన్ = తనయయోధ్యానగరమునకు వెళ్లుటకై, అంతన్, సాధు = సుందరమైన, అసమ = సమానములేని, రయగ =

శీఘ్ర)గతిగలిగిన, విమాన = పుష్పకముచే, ఉన్నతగతిని = గగనమార్గమును, ఆప్తకలితుఁడగుచున్ = తనకుఁ బ్రియమైనవారితోఁగూడి, బెఱసెన్ = పొందెను.

తా. సీతను గొని పుష్పకము నెక్కి స్నేహితులు మొదలగు నాప్తులం గూడి సాకేతపట్టణమునకుఁ బోవుటకై యాకాశమునకుఁ జనియెను.

లక్ష్మ.—సరవిన్ = క్రమముగా, అట్లు, లంకసాధించి= లంకమాన్య మునుసాధించి, మహిజనాదృతినిగొనియుం = భూజనుల యాదరమును స్వీక రించి, నిజపురికిన్ = తనకుయ్యేరునకు, అంతసాధ్వసము = సర్వభయమును, పోవన్ = పోవునట్లు, అరయన్, కవి= లక్ష్మణకవి, ఆప్తకలితుఁ డగుచున్= ఆప్తులతోఁగూడి, విమానోన్నతగతినిబెఱసెన్ = = విశేషబహుమానాతి శయమును బొందెను.

తా. లంకభూమిని సాధించి తనయూరికేగి యెల్లజనులచే సర్వబహు మానముల నొందెను.

సీ. అట్లురుగంగ పౌఖ్యమున నొప్పారుచు
　　　రాజిల్లునాయన రాక నిండు
　జాబిల్లిగతి మోదజలధి నుప్పొంగింప
　　　లలి డాసి తమడెందములను బొదలు
　సత్ప్రేమరస మొప్పెసఁగఁ బిండి ప్రోలివా
　　　రలు భార్తలు గురుమంత్రులు వలికిరి
　నిజగురుసత్యవాఙ్నిష్ఠ దీపింప నే
　　　కవనచర్య నడిపి కడఁగి భృశము
గీ. దమ్మన్నయముఁ జేరఁ దగ లంకసాధించి
　జయము దార యశము గయికొని యిటు
　రా జితపరశక్తి వౌజిష్ణు నినుఁ గన
　హర్ష మయ్యె లక్ష్మణాగ్రజన్మ.

రాఘ.—అట్లరుగంగన్ = ఆప్రకారముచనఁగా, సౌఖ్యమున నొప్పారుచు = సుఖలీలలం దనరుచు, రాజిల్లు = ప్రకాశించు, ఆయనరాక = ఆరాముని రాగమనము, నిండుజాబిల్లిగతిన్ = పూర్ణచంద్రోదయమును వలె, మోదజలధిన్ = ఆనందసముద్రమును, ఉప్పొంగింపన్ = ఉప్పొంగునట్లు చేయఁగా, లలిన్, డాసి=దగ్గఱకువచ్చి, తమడెందములన్ = తమచిత్తములహృదయములలో, పొదలు = వృద్ధిపొందు, సత్ప్రేమరసము = యోగ్యమగుప్రీతి రసమును, ఒప్పెనఁగన్, పిండి = పిడిచి, ప్రోలివారలు = అయోధ్యాపుర వాసులు, భ్రాతలు = భరతుఁడు శత్రుఘ్నుఁడును, గురు = వసిష్ఠుఁడు, మంత్రులు = సుమంత్రాదులును, నిజగురుసత్యవాక్ప్రథదీపింపన్ = నీతండ్రి యొక్కసత్యవాక్యము రూఢియగునట్లు, ఏకవనచర్యనడిపి = ముఖ్యమగువన వాసమునుగడపి, కడఁగి = పూని, భృశ+ముదమ్ము = మిగులసంతోషము, అనయముఁజేరన్ = ఎల్లపుడును జేరునటుల, తగన్, లంకసాధించి, జయము= జయమును, దారన్ = భార్యను, యశమున్ = కీర్తిని, కయికొని= గ్రహించి, ఇటురాన్ = ఈరీతిగా రాఁగా, జితపరశక్తివి=జయింపఁబడిన శత్రుసారము గలవాఁడవు, ఔజిష్ఠున్ = అయినజయస్వభావముగల, నినుఁగనన్= నిన్నుఁ జూడఁగా, లక్ష్మణాగ్రజన్మ = రామా, హర్షమయ్యెన్ = సంతసమయ్యె (నని), పలికిరి = చెప్పిరి.

తా. రాముని రాక విని అయోధ్యలోని భరతశత్రుఘ్నులు, వసిష్ఠుఁడు, మంత్రులు, తక్కినజనులును ప్రేమమీఱ వచ్చి సముద్రము చంద్రునిరాకచేఁ బొంగినట్లు పొంగి నీవు తండ్రిసత్యవాక్యమును బరిపాలించి వనవాసము గావించి విరోధులం జంపి కీర్తిని వహించివచ్చుటచే మాకెంతయుఁ సంతోష మయ్యెనని పల్కిరి.

లక్ష్మ.—అట్లు = ఆప్రకారము, అరుక్ = రోగరహితమగు, అంగ= దేహముయొక్క, సౌఖ్యమున = సౌఖ్యముచేత, ఒప్పారుచు = ఒప్పుచును, రాజిల్లు = ప్రకాశించుచున్నట్టి, ఆయన=లక్ష్మణకవి, రాకనిండు జాబిల్లిగతి= పూర్ణిమయందైన పూర్ణచంద్రునివలె, మోదజలధినుప్పొంగింప = ఆనంద సముద్రము నుప్పొంగునట్లుచేయ, లలిన్, డాసి = చేరి, తమడెందములను= తమచిత్తములందు, పొదలునత్ప్రేమరసము = వృద్ధిపొందుచున్న ప్రేమయను

రసము, ఒప్పెసఁగన్=పిండిప్రోలివంశజాతులు=పిండిప్రోలివంశమువారు, భ్రాతలు=అన్నదమ్ములు, గురుమంత్రులు=గురువులు మంత్రులును, నిజగురు=నీయొక్క గొప్పదియగునట్టి,సత్యవాఙ్నిష్ఠ=సత్యవాక్యముయొక్క నిష్ఠ,దీపింపసే=ప్రకాశించుటచే, కవనచర్యనడపి=కవిత్వవ్యాపారమునుజరపి, కడఁగి=పూని,భృశము=అత్యంతము, దమ్మన్న=ధర్మరాజు, యముఁజేరన్=యమునిజేరఁగా, తగన్, లంకసాధించి, జయము=జయమును, ఉదారయశమును=అధికకీర్తిని, కైకొని=స్వీకరించి, ఇట=ఈరీతిగా, రాజిత=ప్రకాశించు, పరశక్తిని=పరులబలము గలవాఁడవు, జౌజిష్ణున్=అయినజయస్వభావముగల, నినుఁగనన్==నిన్నుఁజూడఁగా, లక్ష్మణాగ్రజన్మ=లక్ష్మణకవీ,హర్షమయ్యెన్=మాకుసంతోషమయ్యె (నని). పలికిరి.

తా. ఏవిధమయినబాధయును లేకుండ దృఢశరీరముతో లంక సాధించి వచ్చిన లక్ష్మణకవిం గాంచి కుయ్యేరులోని పిండిప్రోలివారెల్లవారును, అన్నదమ్ములును గురువులు మొదలగువారును వచ్చి నీరాక మాకుఁ జాలసంతోషమును గలిగించినది. లంక సాధించితివి. శత్రుజయముం గావించితివి. అని పలికిరి.

క. అని పల్కుచు వారల గొ
బ్బునఁ బూర్ణానందబాష్పపూరంబుల నా
తని నభిషేకించిరి మహి
మను నీతిభరించి యేలు మము నీవనుచున్. 223

రాఘ.—అనిపల్కుచున్=ఇట్లనిచెప్పుచు, వారలు=ఆదేవతులు, గొబ్బునన్=శీఘ్రముగ,పూర్ణానందబాష్పపూరంబులన్=పరిపూర్ణములగు,సంతోషబాష్పపూరములచే,అతనిన్=ఆరాముని,మహిన్=భూమియందు, మనునీతి=మనువుయొక్క నీతివంటినీతిని, భరించి=వహించి, మమున్ = మమ్మందఱను, నీవు, ఏలుము, అనుచున్, అభిషేకించిరి=పట్టాభిషేకముచేసిరి.

తా. ఆదేవతలు పైరీతిగాఁ బల్కి సంతోషపూర్వకముగా రామునికిఁ దమయానందబాష్పములచేఁ బట్టాభిషేకము గావించిరి.

లక్ష్మ.—అనిపల్కుచున్ = ఈప్రకారముగాఁ బల్కినవారై, వారలు= లక్ష్మణకవియొక్క కుర్యేటిప్రజలందఱును, పూర్ణానందబాష్పపూరంబులన్ = నిండుసంతోషముచేఁ గలిగిన కన్నీటియుదకము చేత నే,అతనిన్ =ఆలక్ష్మణకవిని, మహిమను=మహిమ చేత, నీతిఘటించి=న్యాయమార్గము గైకొని,నీవు, గొబ్బునన్ = వేగముగ, మమ్మున్ =మమ్ము, ఏలుమనుచున్ = కాపాడుమని, అభిషేకించిరి= తడిపిరి.

తా. సంతోషముచే వచ్చు బాష్పములతోనే లక్ష్మణకవిని, నీవు మమ్ము న్యాయమార్గమున గాంచుచుండు మని అభిషేకము చేసిరి.

వ. అప్పుడు. 224

క. ఆలక్ష్మణాగ్రజన్మవి
శాలసమాఖ్యాసమానసద్రుచి యాప
ట్టాలంకారసహితత భ
ళీ లెస్సయి యొప్పు నని పలికి రెల్లజనుల్. 225

రాఘ.—ఆలక్ష్మణాగ్రజన్మ = ఆరామునియొక్క, విశాలసమాఖ్యా= విశాలమైనకీర్తియొక్క,అసమానసద్రుచి=సమానరహితమైనకాంతియుం,ఆపట్టా లంకారసహితత=ప్రసిద్ధమైనలలాటపట్టముతోఁగూడినదై, భళీ=మేలు,లెస్స= తగియున్నది, అని, ఎల్లజనులున్ =సమస్తప్రజలును, పలికిరి=స్తోత్రముచేసిరి.

తా. ఆహా! రాముని సత్కీర్తియుం, దానికిఁ దగిన ట్లీలలాటమునందలి పట్టమును దగిపడి యున్నవి. భళీ! మేలని జనులు పొగడిరి.

లక్ష్మ.—ఆలక్ష్మణాగ్రజన్మ=లక్ష్మణకవియొక్క, విశాల=విస్తారమైన, సమాఖ్యా=కీర్తితో, అసమాన=సమానములేని, సద్రుచి=కాంతిగలిగినట్టి, ఆప ట్టా=ప్రసిద్ధమైనదానపట్టమును; (పట్టాయనునది యన్యదేశ్యము కావచ్చును) లంకారస=లంకభూమియుం, హితత=ఇష్టమగుటచేత, భళీ=మేలు, లెస్స=ఒప్పు ను, అని, ఎల్లజనులు, పలికిరి=కొనియాడిరి.

తా. లక్ష్మణకవికీర్తివలెనే నిరాటంక మైనయాతనిదానశాసనపత్రము స్వచ్ఛమై యున్నది యని జను లనుకొనిరి.

క. తనభూమి నేలుచును బెం
పున భ్రాతృకళత్రపుత్రముఖ్యులతో నిం
పెనసి వరుస సకలసుఖము
లొనర నతం డనుభవించుచుండెం బ్రీతిన్. 226

రాఘు-లక్ష్మ.—తన=తనయొక్క, భూమిని=రాజ్యమును (రాముఁడు), భూమిని=లంకను (లక్ష్మణకవి), ఏలుచున్=పాలించుచు, పెంపునన్=అతిశయముచే, భ్రాతృ=తమ్ములు (రామునిపక్షమున), భ్రాతృ=అన్నదమ్ములు (లక్ష్మణకవి), కళత్ర=భార్య, పుత్ర=కొమరులు, ముఖ్యులతో=ఈ మొదలైనవారింగలసికొని, ఇం పెనసి=సంతోషముతో, వరుసన్=క్రమముగా, సకలసుఖములొనరన్=సమస్తభోగములుగలిగి, అతండు=రాముఁడు, లక్ష్మణకవియు, ప్రీతిన్=ప్రేమచే, అనుభవించుచుండెన్=భోగించుచుండెను.

తా. తనభూమిని బాలించుచుఁ బుత్రమిత్రకళత్రాదులతోఁ గలసిమెలసి సమస్తసుఖములుగల్గి రాముఁడును లక్ష్మణకవియు హాయిగానుండిరి.

క. ఈలంకావిజయంబును
హాళిఁ జదివిన వినిన జను లలఘుచిరాయు
శ్శ్రీలాభసమన్వితులై
శ్రీలక్ష్మీశ్వరునికడ వసింతు రఁటఁ దుదిన్. 227

టీ. ఈలంకావిజయంబును = లంకావిజయమను పేరుగలగ్రంథమును, హాళిన్=సంతోషముగా, చదివిన=పఠించినను, వినినను=ఎవ్వరైనఁజదువుచుండినయెడ నాలకించినను, జనులు=మనుష్యులు, అలఘు=విస్తారమైన, చిరాయుః=దీర్ఘాయువును, శ్రీ=ఐశ్వర్యమును, లాభ=లాభమును, (వీనితో) సమన్వితులై=కూడినవారై, తుదిన్=అంతమున, శ్రీలక్ష్మీశ్వరునికడన్ = విష్ణుసాన్నిధ్యమున, అటన్=ఆవైకుంఠములో, వసింతురు=కాఁపురముందురు.

తా. ఈలంకా విజయమును జదివినఁ గాని వినినఁగాని సకలైశ్వర్యములుగల్గి భూలోకమునఁ జిరకాలము జీవించి తుదకు వైకుంఠప్రాప్తిని సుఖింతురు.రామకథ యిందుండుటచే నట్టిమహిమ గలదనుట. (రాముఁడు లంకలోను విజయమందుటచేతను లక్ష్మణకవి తనలంకమాన్యమును గెల్చుకొనుటచేతను దీనికి లంకావిజయమనుపేరు కలిగినది.దీనికే రావణదమ్మీయ మను ప్రసిద్ధనామము గలదు.అదిరావణునితో దమ్మన్నను బోల్చి సీతాపహరణబ్రాహ్మణమాన్యాపహరణములు సమానభావములుగాఁ గూర్చినందునఁ గలిగినది.)

స్రగ్ధరాపుష్పగుచ్ఛబంధము.

క్ష్మానారీనాథ నాళీకనయన కనదాకార ధీరస్ఫురద్ధ్రా
ఘ్యానాధీనాత్మ నారాయణ గుణగణపూర్ణా విధూ విఙ్ఙ విష్వ
క్సేనా దీనావనా సుస్థిరతర వరదా శ్రీపతీ పక్షిపత్రా
నానారీనాసునాశా నరసురవరవర్ణ్యా నవానల్పవర్ష్మా. 228

టీ. క్ష్మానారీనాథ=భూదేవికినాథుఁడా! నాళీకనయన=పద్మాక్షా! కనదాకార=ప్రకాశమానరూపముగలవాఁడా!ధీర=ధైర్యముచే, స్ఫురత్=ప్రకాశించుచుండు,శ్లాఘ్యనా=శ్లాఘ్యముగా ధాన్యముగలవారికి, అధీనాత్మ = స్వాధీనమైనవాఁడా! నారాయణ, గుణగణపూర్ణా = సకలసద్గుణములుగలవాఁడా! విధూ! (విధుశబ్దమునకుఁ బ్లుతమువచ్చినది. ఇదివిష్ణునికొకనామము.)విఙ్ఙ=విశేషముగ నెఱింగినవాఁడా! విష్వక్సేనా! (ఇదియుఁ బ్రసిద్ధనామమే.) దీనావనా=దీనరక్షకా! సుస్థిరతర = నాశనరహితుఁడా! వరదా = వరములిచ్చువాఁడా! (సుస్థిరతరవరదాయనియైనను) శ్రీపతీ=లక్ష్మీనాయకా! పక్షిపత్రా = గరుడవాహనా! నానారీనాసునాశా=సమస్తవిరోధిరాజప్రాణనాశకా! నరసురవరవర్ణ్యా=నరులచేతను, సురలచేతను వర్ణింపఁబడఁదగినవాఁడా! నవానల్పవర్ష్మా=నూతనమును ఘనమైనదియుం నగువర్ష్మముగలవాఁడా!

శ్రీరామకృష్ణపట్టాభిషేకసమయపరిజనస్త్రీసహితవర్ణనము.

సీ. భానుండు గురుఁడుగాఁ బరఁగె నెయ్యమున ము
న్నట్టియాపావని యగ్రదిశను
శోభనాకృతి లక్ష్మణాభిఖ్య నొప్పును
నీతివిందు సహాజనియె వెనుకను
అలసత్యభామహార్యబ్జాపరావతా
రములే మహితతఁ జేరఁ గుడినెడమఁ
దారాదిహారాంకితసువత్ససుగ్రీవ
భద్రసద్ధృతిమహీమాద్రికలుష
గీ. భావహృద్విభీషణసుదంతావలశుభ
కరలసద్భుజాంగదభల్లుకవరజాత
నాధు లయ్యనిలాదికోణముల వెలయ
నడుమ సమహితయనత నున్న విభుఁ గొల్తు. 229

రామార్థము.—భానుండుగురుఁడుగాఁబరఁగెన్ = సూర్యుఁడుగురువుగానొప్పెను. నెయ్యమునన్ = స్నేహముచే, మున్ను, అట్టిపావని = అటువంటిహనుమంతుఁడు, అగ్రదిశను = పురోభాగమందును, శోభనాకృతి = శుభాకారముగల, లక్ష్మణాభిఖ్యనొప్పు = లక్ష్మణనామముచేనొప్పుచున్నట్టియుం, సునీతివిందు = నీతిపరిజ్ఞానముగలిగినట్టియు, సహాజనియె = తమ్ముఁడే, వెనుకను = పశ్చాద్భాగమునను, అల = ప్రసిద్ధమగు, సత్యభా = సత్యమగుతేజస్సుచే, మహా = ఉత్కృష్టమగు, అరి = సుదర్శనచక్రముయొక్కయుం, అబ్జ = పాంచజన్యమనుశంఖముయొక్కయుం, అపరావతారములుపి = రెండవయవతారములైనభరతశత్రుఘ్నులే, మహితతఁజేరన్ = పూజ్యతచేఁజేరునటుల, కుడినెడమన్-కుడి = కుడివైపున, ఎడమన్ = ఎడమవైపున, తారాదిహారాంకితసువత్ససుగ్రీవ = తారమొదలగుకాంతలయొక్క ముక్తాహారములచేతఁ

చిహ్నితమగువక్షఃస్థలముఁగలిగినసుగ్రీవుఁడు, భద్రసద్ధృతిమహీమాద్రి = శుభకరమగునట్టియు ఘనమగునట్టియు ధైర్యమహిమకుపర్వతమగునట్టియు, కలుషభావహృత్ = పాపభావమునుహరించునట్టియు, విభీషణ = విభీషణుఁడును, సుదంతావలశుభకరలసద్భుజ = మదపుటేనుంగులతుండములవంటి భుజములు గలిగినట్టి, అంగద = అంగదుఁడు, భల్లూకవరజాతనాథులు = జాంబవంతుఁడును, అయ్యనిలాదికోణములన్ = వాయవ్యాదిదిక్కులయందు, వెలయన్, నడుమ = మధ్యప్రదేశమున, సమహితనయతన్ = సీతాదేవితోఁగూడుకొని, ఉన్న = కూర్చుండిన, విభున్ = ప్రభువును, గొల్తున్ = సేవింతును.

తా. పూర్వము సూర్యునిశిష్యుఁడైనహనుమంతుఁడు ముందును (తూర్పున) లక్ష్మణుఁడు వెనుకను, (పడమర) భరతశత్రుఘ్నులు కుడియెడమలను, (ఉత్తరదక్షిణముల) సుగ్రీవ, విభీషణ, అంగద, జాంబవంతులు, వాయవ్యదిశను, ఈశాన్యదిశను, ఆగ్నేయదిక్కున, నిర్ఋతిమూలను నిలువఁగా మధ్యభాగమున సింహాసనముపై సీతతోఁ గొలువున్న రాముని సేవించెదను.

కృష్ణార్థము.—ఎయ్యమున = ఏకాళింది, భానుండుగురుఁడుగాఁ బరఁగన్ = సూర్యుండు తండ్రిగానొప్పెనో, అట్టిపావని = అటువంటి పవిత్రురాలు, అగ్రదిశను = తూర్పుదిక్కున, శోభనాకృతి = శుభాకారము గల, లక్ష్మణాభిఖ్యనొప్ప = లక్ష్మణయనుపేరుగల, సునీతివిందు = యోగ్యమగు నీతిగల, విందుఁడనురాజుయొక్క, సహజని = చెల్లెలుమిత్రవిందయు, అల సత్యభామయు, హార్యబ్జాపరావతారములేమ = లక్ష్మీస్వరూపమైనరుక్మిణియు, హితతఁజేరన్, కుడియెడమను = ఉత్తరదక్షిణములను, తారాదిహారాంకిత సువత్ససుగ్రీవ = హృదయమునఁ గంఠమున ముత్తెములహారములుగల, భద్ర = భద్రయు, సద్ధృతిమహీమాద్రి = భూదేవివంటి లక్ష్మణయు, కలుషభావహృద్విభీషణ = పాపాత్ములకు భయముంగల్గించు, సుదంతావల = సుదంతయనెడునబలయు, శుభకరసద్భుజాంగద = మంచిభుజకీర్తులుగల, భల్లూకవరజాత=జాంబవతియు, సాధ్వులై = ఆధిలేనివారై, అనిలాదికోణములన్ = తక్కిననాల్గుమూలలను, వెలయన్, సమహితనయుతన్ = సమమైనయిష్టము

నీతిగలుగుటచేత, నడచుక్, ఉన్న = నిలిచిన, విభుక్ = దేవుని, కొల్తుక్ = భజింతును.

తా: ఎనమండ్రుభార్యలు నెనిమిదిదిక్కులను నిల్వఁగా మధ్యభాగమునన్నాసీనుఁడైన శ్రీకృష్ణునిగొల్తును. (ఇప్పద్యమున విశేషణములు కొన్ని యావిశేష్యములకుఁ దగినట్లులేవు.)

ఉభయభాషాకందము.

క. రా మము దేవర కావవ
యా మాజేజే యనయ మయామున్నలజే
జే మదిని నారదేమయి
తేముద్దామోదర యదితేలం దానిక్.

టీ. * * * *

మ. హరి భక్తప్రియ పూరుషోత్తమ మహా
త్మా హంసరాజాంబకా
దరసంయుక్తసుదర్శనాదుల హితా
ర్థం బెల్ల నీడేర్చు శ్రీ
వరుఁడా తండ్రి వికుంఠవాసుఁడ చతు
ర్వక్త్రాత్మజోత్పత్తికృ
ద్వరుఁడా చెప్పితిఁ జిత్తగింపు కృతి సం
తోషాత్మ గోపాలుఁడా.

టీ. హరి, భక్తప్రియ = భక్తులయందుఁ బ్రేమకలవాఁడా, పూరుషోత్తమ = పురుషోత్తమనామధారీ, మహాత్మా, హంసరాజాంబకా = సూర్యచంద్రులు నేత్రములు గలవాఁడా, దరసంయుక్త = శంఖముతోఁగూడిన, సుదర్శనాదులక్ = చక్రము మొదలయినవానిచేత, హితార్థంబెల్లక్ = కోరిక

లన్నియుఁగ్, ఈడేర్చు = నెఱవేర్చునట్టి, శ్రీవరుఁడా=లక్ష్మీనాథా, తండ్రీ, వికుంఠవాసుఁడ = వైకుంఠనివాసీ, చతుర్వక్త్రాత్మజ = నాలుగు మొగములుగల కుమారుని, ఉత్పత్తికృద్గురుఁడా = పుట్టించిన గొప్పతండ్రీ, చెప్పితిఁ గృతిని= ఈ గ్రంథమును రచించితిని, సంతోషాత్మ=ఆనందమయుఁడా, గోపాలుఁడా= కుయ్యేరులో వేంచేసినగోపాలకృష్ణా, చిత్తగింపుము.

గద్యము. ఇది శ్రీమత్కుయ్యేటిగోపాలలీలాకటాక్షవీక్షణాసం
ప్రాప్తసాహిత్య సుకవిజనస్తుత్య శుభాపస్తంబసూత్ర భార
ద్వాజగోత్ర పిండిప్రోలిగోపాలామాత్యపుత్ర సరసకవితా
లక్షణవిచక్షణ లక్ష్మణకవి ప్రణీతం బైనలంకావిజయం బను
ద్వ్యర్థిప్రబంధంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

సంపూర్ణము.

2(941)
23.3.73

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము:—1927.

ఆంధ్ర గ్రంథములు.

		ప్రతి 1-కి రూ.	అ.
అచ్చ తెనుఁగురామాయణము, శుద్ధప్రతి	...	1	4
డిటో కాలికోబైండు	...	1	10
అడవిమల్లెలు, ఎనమండ్ర నారాయణమూర్తి	...	0	8
అధ్యాత్మరామాయణము, క్రొత్తకూర్పు	...	1	8
అనంతునిఛందము, ఛందోదర్పణము	...	0	14
అనిరుద్ధచరిత్రము, కనుపర్తి అబ్బయామాత్యప్రణీతము	...	0	8
డిటో కాలికోబైండు	...	0	14
అప్పకవీయము, శ్రీగిడుగురామమూర్తి పంతులుగారి విమర్శతో నున్నది	...	2	8
అంబరీషోపాఖ్యానము, సటీక (భాగవతము)	...	0	4
ఆముక్తమాల్యద వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో మేలుకాకితములమీఁద చక్కఁగా మరల ముద్రించియున్నారము.		3	8
ఆంజనేయదండకము, హనుమద్దండకము	...	0	2
ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇదివఱకు ముద్రితమైనప్రతులకన్న అన్నివిధములబాగుగనున్నది		5	8
డిటో అత్యుత్తమప్రతి, రెండుసంపుటములు	...	7	8
డిటో 3 సంపుటములు	...	9	0
శ్రీమదాంధ్రభారతము-పద్యకావ్యము:—			
7 సంపుటముల ప్రతి	...	14	0
3 సంపుటముల ప్రతి	...	13	0
ఆది, సభాపర్వములుగల సంపుటము	...	2	0
ఆరణ్యపర్వము ,,	...	2	0
విరాటోద్యోగపర్వములు ,,	...	2	0
భీష్మద్రోణపర్వములు ,,	...	2	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు ,,	...	2	0
శాంతిపర్వము	...	2	0

	ప్రతి 1-కి రూ.	అ.
ఆనుశాసనిక, ఆశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక స్వర్గారోహణపర్వములుగల సంపుటము ...	2	0
ఆదిపంచకము, ఒకటేసంపుటము ...	5	8
యుద్ధపంచకము ,, ...	3	12
శాంతిసప్తకము ,, ...	3	12
ఆదిపర్వము మాత్రము,. పెద్దచ్చు, చిన్నసైజు ...	1	8
ఆంధ్రభారతవిమర్శనము,మల్లాది సూర్యనారాయణశాస్త్రి ...	0	8
ఆనందరంగరాట్ఛందము, కాలికోబైండు ...	1	8
ఆంధ్రశ్రీమద్రామాయణము, కావ్యస్మృతితీర్థ: జనమంచి శేషాద్రి శర్మకృతము, 3 సంపుటములు ...	12	0
ఆంధ్రబ్రహ్మాండపురాణము ...	5	0
ఆంధ్రలలితోపాఖ్యానము ...	1	8
ఆంధ్రభాషాభూషణము ...	0	2
ఆంధ్రభాషార్ణవము, అట్టబైండు ...	0	12
,, కాలికోబైండు ...	1	2
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీకానుక్రమణికాసహితము ...	0	12
డిటో కాలికోబైండు ...	1	0
ఆంధ్రచంద్రాలోకము, సటీక ...	0	8
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము చక్కనికూర్పు	2	0
ఉత్తరహరివంశము, నాచనసోమనాథకృతము ...	1	8
కవికర్ణరసాయనము, (మాంధాతచరిత్ర) ...	1	8
డిటో మేలుప్రతి, కాలికోబైండు ...	1	14
కళాపూర్ణోదయము, దళసరికాగితములు ...	2	4
కాశీఖండము, చక్కనిక్రొత్తకూర్పు ...	1	8
డిటో కాలికోబైండు ...	1	12
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము) ...	0	4
డిటో గట్టుప్రభుకృతము ...	0	6

	ప్రతి 1-కి రూ.	అ.
కృష్ణరాయవిజయము, కుమారధూర్జటికృతము ...	0	8
గజేంద్రమోక్షము, సటీక, చక్కానికూర్పు ...	0	6
డిటో కాలికోబైండు ...	0	8
గణికాగుణప్రవర్తనతారావళి ...	0	2
గరుడాచలము, యక్షగానము, పెద్దచ్చు ...	0	2
గోపీనాథరామాయణము, 2, సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యము, కవనముమిక్కిలిసొంపు; పీఠిక అతివిపులము	7	8
చాటుపద్యమణిమంజరి, క్రొత్తకూర్పు, ప్రథమభాగము ...	1	4
డిటో రెండవభాగము, సాధారణప్రతి ...	1	6
డిటో మేలుప్రతి, గ్లేజుకాకితములది ...	1	10
చెన్నబసవపురాణము, పాపకవికృతము ...	1	2
ఛందోదర్పణము (అనంతునిఛందము) ...	0	14
జైమినిభారతము, అశ్వమేధపర్వము, చక్కానికూర్పు ...	1	0
డిటో కాలికోబైండు ...	1	6
తారాశశాంకవిజయము, చక్కానికూర్పు ...	0	12
డిటో కాలికోబైండు ...	1	4
తెనుగుసమస్యలు ...	0	2
దశకుమారచరిత్రము, పద్యకావ్యము, కేతనకవికృతము చక్కానిప్రతి	1	8
దశావతారచరిత్ర, నూతనముద్రితము ...	2	0
దసరాపద్యములు ...	0	2
నరసభూపాలీయము, అట్టబైండు ...	0	10
డిటో మేలుప్రతి, కాలికోబైండు ...	1	0
నలోపాఖ్యానము, సటీక, చిన్నసైజు ...	0	6
నలచరిత్ర, ద్విపద ...	0	14
నిర్వచనోత్తరరామాయణము ...	0	12
నిరంకుశోపాఖ్యానము, రుద్రకవికృతము ...	0	6
నీతిపద్యసంగ్రహము, సటిప్పణము ...	0	4

		ప్రతి 1-కి రూ.	అ.
నీలాసుందరీపరిణయము, కూచిమంచి తిమ్మకవికృతము	...	0	4
డిటో కాలికోబైండు	...	0	8
నృసింహపురాణము, ఎఱ్ఱాప్రగ్గడ, క్రొత్తకూర్పు	...	1	0
డిటో కాలికోబైండు	...	1	6
పంచతంత్రము, నారాయణకవికృతము	...	0	12
డిటో కాలికోబైండు	...	1	2
డిటో వేంకటనాథరాజకవికృతము	...	1	4
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు	...	0	10
డిటో కాలికోబైండు	...	0	14
పారిజాతాపహరణము, చిన్నసైజు, క్రొత్తకూర్పు	...	0	8
బసవపురాణము, పిడుపర్తిసోమనాథప్రణీతము	...	2	4
బ్రహ్మోత్తరఖండము	...	1	0
బిల్హణీయము, చక్కనికూర్పు	...	0	8
భాస్కరరామాయణము, చక్కనిక్రొత్తకూర్పు	...	4	0
భోజరాజీయము, అనంతామాత్యకృతము	...	1	2
భోగినీదండకము	...	0	1
మనుచరిత్ర, సటీక, వావిళ్ల. రామస్వామిశాస్త్రులుగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాకితములమీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కఁగ ముద్రించియున్నారము.	...	2	0
మార్కండేయపురాణము, మారనకృతము	...	1	12
డిటో కాలికోబైండు	...	2	2
మొల్లరామాయణము, చిన్నసైజు, పెద్దక్షరములు	...	0	10
రసికజనమనోభిరామము	...	0	12
డిటో కాలికోబైండు	...	1	0
రంగనాథరామాయణము, ద్విపద, చక్కనిక్రొత్తకూర్పు	...	2	8

	ప్రతి 1-కి రూ.	అ.
రంగరాయచరిత్రము, దిట్టకవి నారాయణకవి ప్రణీతము ...	0	8
డిటో కాలికోబైండు ...	0	12
రత్నపరీక్ష, సాంధ్రతాత్పర్యము ...	0	3
రాఘవపాండవీయము, సటీక, చక్కనికూర్పు ...	2	0
రాజశేఖరవిలాసము ...	0	8
డిటో కాలికోబైండు ...	0	12
రామాభ్యుదయము ...	1	4
డిటో కాలికోబైండు ...	1	10
రుక్మిణీకల్యాణము, సటీక, చక్కనిప్రతి ...	0	6
,, కాలికోబైండు ...	0	8
రుక్మిణీపరిణయము, శుద్ధప్రతి ...	0	8
డిటో కాలికోబైండు ...	0	12
రుక్మాంగదచరిత్రము, ఏకాదశీమాహాత్మ్యము ...	0	10
డిటో కాలికోబైండు ...	0	14
రూపవలి, రాజపుత్రస్త్రీసాహసపుకథ శ్రీ ఏనమంద్ర నారాయణమూర్తిగారిది ...	0	8
లంకావిజయము, (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలు లక్ష్మణకవికృతము ...	1	4
డిటో కాలికోబైండు ...	1	8
వసుచరిత్ర, సటీక, అనేకనూతనాంశములుగల చక్కనిక్రొత్తకూర్పు	4	0
వసుచరిత్ర విమర్శనము, శ్రీ చినసీతారామస్వామిశాస్త్రికృతము, అత్యద్భుతములగు క్రొత్తవిషయము లనేకము లిందుగలవు	1	0
వసిష్ఠజనకసంవాదము, పద్యకావ్యము ...	0	8
వాసిష్ఠరామాయణము, ద్విపద, తరిగొండ వెంకమ్మది ...	1	4
విక్రమార్కచరిత్ర, జక్కనకవిప్రణీతము ...	1	4
డిటో కాలికోబైండు ...	1	10
విజయవిలాసము, చేమకూర వేంకటకవికృతము ...	0	8
డిటో కాలికోబైండు ...	0	12
విదురనీతి, సటీక, ఆంధ్రభారతములోనిది ...	0	5

	ప్రతి 1-కి	రూ.	అ.
విరాటపర్వము, పద్యకావ్యము, ప్రథమాశ్వాసము	...	0	8
డిటో ,, ద్వితీయాశ్వాసము	...	0	8
డిటో ,, తృతీయాశ్వాసము	...	0	12
వీరభద్రవిజయము, బమ్మెర పోతరాజకృతము	...	0	12
వేంకటాచలమాహాత్మ్యము, తరిగొండ వెంకమ్మది	...	1	0
డిటో కాలికోబైండు	...	1	6
వేమనపద్యములు, చక్కనికూర్పు	...	0	6
డిటో బ్రౌనుదొరగారి ఇంగ్లీషుతో	...	1	4
డిటో 2728 పద్యములు, కాలికోబైండు	...	1	12
వేమనపద్యములు, 2728 పద్యములు, తాత్పర్యసహితము, ఇందు గ్రంథవిమర్శ, కవిజీవితము మొదలగునవి చేర్పఁబడినవి, చక్కని క్రొత్తకూర్పు		3	8
వైజయంతీవిలాసము	...	0	8
శతకంఠరామాయణము, క్రొత్తకూర్పు	...	0	10
శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము	...	0	12
శశిరేఖాపరిణయము, అప్పప్పకవికృతము	...	0	12
శివలీలావిలాసము, కూచిమంచితిమ్మకవిప్రణీతము	...	0	6
శ్రీనాథుని వీథినాటకము	...	0	2
శేషధర్మము, పద్యకావ్యము, క్రొత్తకూర్పు	...	0	12
సహస్రకంఠరామాయణము	...	0	12
సప్తమస్కంధము, సాధారణప్రతి, (భాగవతము)	...	0	6
డిటో సటీక, చిన్నసైజు	...	1	0
డిటో కాలికోబైండు	...	1	4
సాంబనిఘంటువు, సటీక	...	0	8
సారంగధరచరిత్రము, చేమకూర వేంకటకవికృతము	...	0	8
సానందోపాఖ్యానము, శ్రీశివరామకవి విరచితము	...	1	0
సులక్షణసారము, సటీక	...	0	10
డిటో కాలికోబైండు	...	0	14

		ప్రతి 1-కి రూ.	అ.
సీతారామాంజనేయ సంవాదము, సటీక, అనేక నూతనాంశములు చేర్చి చిన్న సైజున ముద్రించినారము. టీక. వివరణము మిక్కిలి విపులము. ఈవఱకు ప్రకటితమైన ప్రతులకన్న బాగుగనున్నది.			
సాధారణప్రతి	...	2	0
డిటో మేలుకాగితములు, గిల్టుపేరు, కాలికోబైండు	...	3	8
హరవిలాసము, శ్రీనాథకవి	...	0	12
డిటో కాలికోబైండు	...	1	2
హరివంశము, క్రొత్తకూర్పు	...	3	0
,, మేలుకాగితములు	...	4	0
హరిశ్చంద్రనలోపాఖ్యానము, సటీక	...	2	8
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవి ప్రణీతము	...	0	12
డిటో మేలుప్రతి, కాలికోబైండు	...	1	2
హరిశ్చంద్రోపాఖ్యానము, ద్విపద గౌరనకృతము	...	1	4
హంసవింశతి, నారాయణప్రణీతము	...	0	14
డిటో కాలికోబైండు	...	1	4
హాలాస్యమాహాత్మ్యము, పద్యకావ్యము	...	1	0

శతకములు.

ఆంధ్రనాయకశతకము	...	0	4
ఉద్దండరాయశతకము	...	0	2
ఒంటిమిట్టరఘువీరశతకము	...	0	2
కలువాయిశతకము, సటీక	...	0	4
కవిచౌడప్పశతకము	...	0	2
కాళహస్తిశతకము	...	0	2
కాళహస్తీశ్వరశతకము, ధూర్జటికవిది	...	0	2
,, శ్రీనాగపూడి కుప్పుస్వామయ్యగారిది	...	0	4
కాంతాలలామశతకము	...	0	4
కామేశ్వరీశతకము	...	0	2

		ప్రతి 1-కి రూ.	అ.
కుమారీశతకము, సటీక	...	0	3
కుక్కుటేశ్వరశతకము	...	0	3
కృష్ణశతకము	...	0	2
గోట్టుముక్కలరాజగోపాలశతకము	...	0	2
చంద్రశేఖరశతకము	...	0	2
చిత్తబోధశతకము, సటీక	...	0	3
చెన్నమల్లుసీసములు	...	0	2
జగన్నాయకశతకము	...	0	2
జానకీపతిశతకము	...	0	2
జ్ఞానప్రసూనాంబికాశతకము	...	0	2
దాశరథిశతకము, సటీక	...	0	4
దేవకీనందనశతకము	...	0	2
నారాయణశతకము	...	0	2
నృసింహశతకము	...	0	3
పార్థసారథిశతకము, పానకాలరాయవిరచితము	...	0	2
ప్రబోధశతకము	...	0	3
ప్రసన్నరాఘవశతకము	...	0	3
భక్తచింతామణిశతకము	...	0	2
భద్రాద్రిరామశతకము	...	0	2
భాస్కరశతకము, సటీక	...	0	4
మహిజామనోహరశతకము	...	0	2
మహిషాసురమర్దనిశతకము	...	0	2
మాతృశతకము	...	0	1
మాధవశతకము	...	0	2
మానసబోధశతకము, సటీక	...	0	3

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.